ва́хтенный 1. [నౌకమీద] కాపలా; ~ офице́р కావలి (కాపలా) ఆఫీసరు 2. *в знач. сущ. м* కావలి వాడు, కాపలావాడు ◇ ~ журна́л ఓడ రిపోర్టు పుస్తకం

вахтёр *м* కావలివాడు

ваш *мест. м притяж.*; **ва́ша** *ж*, **ва́ше** *с*, **ва́ши** *мн.* 1. మీ; తమ (*вежл.*); ~ дом మీ (తమ) ఇల్లు; భవదీయుడు (*в письме*) 2.: ~е *в знач. сущ. с разг.* మీది; э́то ~е? ఇది మీదా? 3.: ~и *в знач. сущ. мн. разг.* (*родные*) మీ వాళ్ళు (చుట్టాలు)

ва́ша *мест. ж см.* ваш

ва́ше *мест. с см.* ваш

ва́ши *мест. мн. см.* ваш

ва́яние *с* శిల్పం, శిల్ప కళ (విద్య)

ва́ятель *м* శిల్పి

ва́ять, изва́ять (*вн.*) శిల్పం (విగ్రహం) చెక్కు

вбега́ть, вбежа́ть లోపలికి పరుగెత్తు; లోపలికి పరుగున వచ్చు (*тк. сов.*)

вбежа́ть *сов. см.* вбега́ть

вбива́ть, вбить (*вн.*) దిగగొట్టు; ~ гвоздь в сте́ну గోడలో చీలను కొట్టు, మేకును దిగగొట్టు ◇ ~ кому́-л что́-л. в го́лову *разг.* ఒకరి చెవినిల్లు కట్టుకు చెప్పు; я не могу́ вбить ему́ э́то в го́лову *разг.* నేను యెంత చెప్పినా అతని చెవికెక్కలేదు

вбира́ть, вобра́ть (*вн.*) పీల్చు, శోషించు ◇ ~ в себя́ స్వాయత్తం (జీర్ణం) చేసుకొను

вбить *сов. см.* вбива́ть

вблизи́ 1. *нареч.* దగ్గరగా; ~ разда́лся крик దగ్గరగా కేక వినపడింది; рассма́тривать ~ దగ్గరకు

తీసుకొని పరిశీలించు, దగ్గరనుంచి పరిశీలించు 2. *предлог* (*рд.*) సమీపాన (సమీపంలో, దగ్గరగా) వున్న; ~ го́рода నగరానికి సమీపాన వున్న, నగరం దగ్గరగా వున్న

вбок *нареч.* పక్కకు

вброд *нареч.*: переходи́ть ре́ку ~ నదిని నడకన దాటించు (దాటు)

вва́ливаться, ввали́ться 1. (*становиться впалым*) [కండ్లు] గుంటపడు (*о глазах*); [బుగ్గలు] సొట్టలు పడు (*о щеках*) 2. *разг.* (в *вн.*; *входить*) లోపలికి విరుచుకుపడు (చొరబడు)

ввали́ться *сов. см.* вва́ливаться

введе́ние *с* 1. ప్రవేశం, ప్రవేశపెట్టడం, తేవడం; ~ всео́бщего обуче́ния సార్వత్రిక విద్యా విధానం ప్రవేశపెట్టడం; ~ чрезвыча́йного положе́ния అత్యవసర పరిస్థితి ప్రకటన 2. (*вступление, предисловие*) ఉపోద్ఘాతము, పీఠిక, ముందుమాట 3. (*отдел науки*) ప్రవేశిక; ~ в языкозна́ние భాషాశాస్త్రానికి ప్రవేశిక

ввезти́ *сов. см.* ввози́ть

ввек *нареч. разг.* ఎన్నడూ; ~ э́того не забу́ду దీన్ని గురించి ఎన్నడూ మరచిపోను, నేను బతికి ఉన్నంత కాలం దీన్ని మరచిపోను

вверга́ть, вве́ргнуть (*вн.* в *вн.*): ~ кого́-л. в отча́яние ఒకరిని నిరాశలో ముంచివేయు, ఒకరికి నిరాశ కలిగించు

вве́ргнуть *сов. см.* вверга́ть

вве́рить *сов. см.* вверя́ть

вверну́ть *сов. см.* ввёртывать

ввёртывать, вверну́ть (*вн.*) మరబిగించు

вверх *нареч.* 1. పైకి; подбро́сить мяч ~ బంతి ఎగరవేయు; поднима́ться ~ по ле́стнице మెట్లు ఎక్కు; подня́ть ~ పైకి ఎక్కించు 2. (*к истоку*) ఎగువకు; ~ по реке́ నది ఎగువకు

вверху́ *нареч.* పైన, మీద, పైభాగాన

вверя́ть, вве́рить (*вн. дт.*) అధీనం (పరం) చేయు, అప్పగించు, అప్పగింత పెట్టు; ~ кому́-л. та́йну ఒకరిని నమ్మి రహస్యం చెప్పు

ввести́ *сов. см.* вводи́ть

ввиду́ *предлог* (*рд.*) దృష్ట్యా; ~ угро́зы войны́ యుద్ధ ప్రమాదం దృష్ట్యా; ~ того́, что గనుక, కారణంగా

ввинти́ть *сов. см.* вви́нчивать

вви́нчивать, ввинти́ть (*вн.*) మరబిగించు

вводи́ть, ввести́ (*вн.*) 1. (в *вн.*; *заставлять войти*) (లోకి, లోపలికి) నడిపించు, ప్రవేశించు, తీసుకువచ్చు; ~ кого́-л. в ко́мнату ఒకరిని గదిలోపలికి నడిపించు (తీసుకువచ్చు); ~ войска́ в страну́ దేశంలోకి సైన్యాలను తీసుకువచ్చు (ప్రవేశపెట్టు) 2. (в *вн.*; *вовлекать*) కలిగించు; ~ кого́-л. в заблужде́ние ఒకరిని భ్రమపరచు (భ్రమింపజేయు); ~ кого́-л. в расхо́ды ఒకరికి ఖర్చు కలిగించు 3. (*учреждать*) ప్రవేశపెట్టు, ప్రవేశించు, ప్రకటించు; ~ чрезвыча́йное положе́ние అత్యవసర పరిస్థితి ప్రకటించు ◇ ~ в де́йствие అమలులో పెట్టు, అమలుపరచు; ~ в курс де́ла వ్యవహారాలు తెలుపు; ~ в употребле́ние వాడుకలోకి తెచ్చు

вво́дн||ый 1. పీఠికగా వుండే; ~ая статья́ పీఠిక, తొలి పలుకు, ముందుమాట 2. *грам.* ~ое предложе́ние కుండలీకృత వాక్యం; ~ое сло́во కుండలీకృత పదం

ввоз *м* 1. దిగుమతి 2. (*товары*) దిగుమతులు

ввози́ть, ввезти́ (*вн.*) దిగుమతి చేయు

ввозн||ый: ~ая по́шлина దిగుమతి సుంకం; ~ые това́ры దిగుమతి చేసిన (చేయబడిన) సరుకులు

вво́лю *нареч. разг. см.* вдо́воль

ввысь *нареч. см.* вверх

ввяза́ться *сов. см.* ввя́зываться

ввя́зываться, ввяза́ться *разг.* (в *вн.*) (కు) తలపడు, తగులుకొను; (లో) చిక్కుకొను, చిక్కుపడు; ~ в э́то де́ло ఈ సంగతిలో (విషయంలో) చిక్కుకొను; ~ в ссо́ру సంఘర్షణకు తలపడు, సంఘర్షణలో చిక్కుకొను

вглубь *нареч.* లోతుకు; он нырну́л ~ మునిగి నిండా లోతుకు పోయాడు

вгляде́ться *сов. см.* вгля́дываться

вгля́дываться, вгляде́ться (в *вн.*) సూక్ష్మ దృష్టితో చూచు, (లో) తొంగిచూచు; ~ в темноту́ చీకటిలో కళ్లు చించుకొని చూచు

вгоня́ть, вогна́ть (*вн.* в *вн.*) *разг.* 1. (*вбивать*) దిగగొట్టు; ~ гвоздь в сте́ну గోడలో మేకును దిగగొట్టు 2. *перен.* పడేటట్లు చేయు; ~ кого́-л. в кра́ску ఒకరిని సిగ్గుపడేటట్లు చేయు; ~ кого́-л. в тоску́ ఒకరికి బెంగ (విసుగు) కలిగించు

вдава́ться, вда́ться (в *вн.*) (లో) చొచ్చుకొని (ఉండు) వచ్చు; здесь мо́ре далеко́ вдаётся в су́шу ఇక్కడ సముద్రం భూమిలోకి దూరంగా చొచ్చుకొని వచ్చింది

вдави́ть *сов. см.* вда́вливать

вда́вливать, вдави́ть (*вн.* в *вн.*) లోపలికి (లోతుగా) అణచు, నెట్టు

вдалеке́ *нареч. см.* вдали́

вдали́ *нареч.* దూరంగా, ఎడంగా; ~ от ро́дины స్వదేశంనుంచి దూరంగా (ఎడంగా)

вдаль *нареч.* దూరంలోకి; смотре́ть ~ దూరంలోకి చూచు

вда́ться *сов. см.* вдава́ться

вдвига́ть, вдви́нуть (*вн.* в *вн.*) లోపలికి జరుగు (తోయు)

вдви́нуть *сов. см.* вдвига́ть

вдво́е *нареч.* రెండంతలు, రెట్టిగా, రెట్టింపుగా; ~ бо́льше రెట్టింపు, రెండింతలు; ~ ме́ньше రెండింతలు తక్కువ; увели́чивать ~ రెండింతలు పెంచు; скла́дывать ~ సగానికి మడుచు

вдвоём *нареч.* ఇద్దరు; мы ~ మేము ఇద్దరము; они́ ~ వారు ఇద్దరు

вдвойне́ *нареч.* రెట్టింపు; плати́ть ~ రెట్టింపు చెల్లించు; э́то ~ ва́жно ఇది ప్రత్యేకించి ముఖ్యం

вдева́ть, вдеть (*вн.* в *вн.*) గుచ్చు; ~ ни́тку в иго́лку సూదిలో దారాన్ని గుచ్చు, సూదిలో దారం ఎక్కించు

вде́сятеро *нареч.* పదింతలు, పది రెట్లు

вдеть *сов. см.* вдева́ть

вдоба́вок *нареч. разг.* దీనికి తోడు, అంతే గాక

вдова́ *ж* వితంతువు, విధవ, తలచెడిన స్త్రీ ◇ соло́менная ~ మగడు తనవద్ద లేని స్త్రీ

вдове́ц *м* విధురుడు, అపత్నీకుడు

вдо́воль *нареч. разг.* 1. నిండా, తృప్తిగా, బాగా; нае́сться ~ తృప్తిగా (కడుపు నిండా) తిను; вы́спаться ~ బాగా నిద్రపోవు 2. *в знач. сказ.* సమృద్ధిగా (కొల్లలుగా, బోలెడు) ఉండు; у нас всего́ ~ మాకు అన్నీ కొల్లలుగా (సమృద్ధిగా, బోలెడు) వున్నాయి

вдого́нку *нареч.* వెంట, వెంబడే, వెనక; бежа́ть за ке́м-л. ~ ఒకరి వెంట పరుగెత్తు; крича́ть ~ వెనకనుంచి కేకవేయు (అరుచు); посыла́ть письмо́ ~ వెనక ఉత్తరం పంపు

вдоль 1. *нареч.* నిడివికి; разреза́ть ткань ~ గుడ్డను నిడివికి కత్తిరించు 2. *предлог* (*рд.*) వెంబడే; идти́ ~ бе́рега мо́ря తీరం వెంబడే వెళ్లు; ~ бе́рега реки́ ఒడ్డు వెంబడిన ◇ ~ и поперёк а) (*во всех направлениях*) సర్వత్రా, నాలుగు తట్టులా (వెరగులా) б) (*досконально*) సమగ్రంగా, కూలంకషంగా

вдох *м* ఊపిరి; де́лать глубо́кий ~ బాగా ఊపిరి తీయు

вдохнове́ние *с* ఆవేశం, ఉత్తేజం; поэти́ческое ~ కవితావేశం

вдохнове́нн||ый ఉత్తేజకరమైన; ~ый поэ́т ఉత్తేజితుడైన కవి; ~ая поэ́ма ఉత్తేజకరమైన కావ్యం

вдохнови́тель *м* ఉత్తేజకుడు, ఉత్తేజకారి

вдохнови́ть *сов. см.* вдохновля́ть

вдохновля́ть, вдохнови́ть (*вн.*) ఉత్తేజపరచు; ~ на по́двиг వీరకృత్యానికి (వీరకృత్యం చేసేటట్టు) ఉత్తేజపరచు

вдохну́ть *сов.* 1. *см.* вдыха́ть 2. *перен.* (*вн.* в *вн.*) కలిగించు; ~ жизнь в кого́-л. ఒకరిలో నూతన జీవం పోయు; ~ в кого́-л. му́жество ఒకరికి ధైర్య సాహసాలు కలిగించు

вдре́безги *нареч.* ముక్కముక్కలుగా, తునాతునకలుగా; разбива́ть что́-л. ~ దేనినైనా ముక్కముక్కలుగా పగలగొట్టు

вдруг *нареч.* 1. (*неожиданно*) హఠాత్తుగా, చటుక్కున, అకస్మాత్తుగా 2. *в знач. частицы разг.* (*что если*): а ~ он не придёт? అతను రాక పోతే?; ~ он ей ска́жет? అతను ఆమెతో చెప్తే?

вду́маться *сов. см.* вду́мываться

вду́мываться, вду́маться (в *вн.*) (గురించి) తలపోసుకొను, యోచించు, పర్యాలోచన చేయు

вдыха́ние *с* గాలి పీల్పు

вдыха́ть, вдохну́ть (*вн.*) పీల్చు; ~ арома́т ఆఘ్రాణించు; ~ све́жий во́здух స్వచ్ఛమైన (తాజా) గాలి పీల్చు

вегетариа́нец *м* శాకాహారి, వెజిటేరియన్

вегетариа́нск||ий శాకాహార; ~ая пи́ща శాకాహార భోజనం

ве́да||ть *несов.* 1. (*тв.*; *заведовать*) నిర్వహించు, వ్యవహరించు 2. *уст.* (*вн.*; *знать*) తెలుసు; он не ~ет об э́том అతనికి దాన్ని గురించి తెలియదు

ве́дени||е *с*: э́то в его́ ~и ఇది అతని చేతిలోని పని

веде́ние *с* నిర్వహణ; ~ де́ла పని నిర్వహణ; ~ заседа́ния సభకు అధ్యక్షత వహించడం

ве́дом||о: с моего́ ~а నాకు తెలిసే; без моего́ ~а నాకు తెలియకుండా

ве́домост||ь *ж* 1. (*список*) జాబితా, రిజిస్టరు 2.: ~и *мн.* (*периодическое издание*) దస్తావేజు, పత్రిక

ве́домство *с* శాఖ, డిపార్ట్‌మెంటు

ведро́ *с* చేద, బాల్చీ

веду́щ||ий 1. (*головной*) నడిపే 2. (*главный*) ప్రధాన, ముఖ్యమైన; ~ие о́трасли промы́шленности

ప్రధాన (ముఖ్యమైన) పరిశ్రమలు (పారిశ్రామిక శాఖలు); ~ая роль ప్రధాన పాత్ర

ведь 1. *частица* కద, గదా, సరికదా; ~ это всем извéстно ఇది అందరికీ తెలిసినది, కదా; ~ этого не случи́лось ఇది జరగలేదు, కదా 2. *союз* కనుక; не спорь с ним, ~ он прав అతను చెప్పిందే నిజం, అతనితో వాదించకు

вéдьма *ж* మంత్రకత్తె, మంత్రాలమారిది

вéер *м* విసనకర్ర

вéжливо *нареч.* వినయంగా, మర్యాదగా

вéжливость *ж* మర్యాద, మన్నన

вéжлив||ый మర్యాదగల (*о человеке*); మర్యాదపూర్వకమైన, మర్యాదకరమైన (*о вопросе, обращении*); быть ~ым మన్ననగా (మర్యాదగా) వ్యవహరించు

вездé *нареч.* ప్రతి చోటా, అన్ని చోట్లా, సర్వత్రా, ఎక్కడైనా

вездесу́щий సర్వవ్యాపకమైన, సర్వాంతర్యామి

вездехóд *м* క్రాస్ కంట్రీ వెహికిల్

везéние *с* అదృష్టం, సౌభాగ్యం

везти́ I *несов. см.* вози́ть

везти́ II, повезти́ *безл. разг.*: емý везёт అతనికి అదృష్టం కలిసివస్తోంది, అతను అదృష్టవంతుడు; емý не везёт అతనికి అదృష్టం లేదు!, అతని కర్మ బాగు లేదు!; как мне повезлó! నాకు ఎంత అదృష్టం!

век *м* 1. (*столетие*) శతాబ్దం, శతాబ్ది 2. (*эпоха*) యుగం, శకం; кáменный ~ రాతి యుగం; срéдние ~á మధ్య యుగాలు; మధ్య శకాలు 3. (*жизнь*) జీవితం, జీవితకాలం 4. *в знач. нареч. разг.* (*длительное время*) యుగాల తరబడి, చాలా కాలం; ~ не забу́ду జీవితమంతా (జీవితాంతం) మరచిపోను; мы ~ не ви́делись మనం కలుసుకుని చాలా కాలమైంది ◇ во вéки ~óв యుగయుగాలుగా, తరతరాలుగా; в кóи-то ~и ఎప్పుడో ఒకసారి; на ~и вéчные ఎల్లకాలం, శాశ్వతంగా; пáмять бýдет жить в ~áх స్మృతి యుగాల తరబడి నిలుస్తుంది

вéко *с* కనురెప్ప

веков||óй పురాతన, చిరకాల, తరతరాల, యుగయుగాల; ~óй дуб పురాతన ఓక్ వృక్షం; ~áя мечтá తరతరాలుగా వుంటున్న కల

вéксел||ь *м* ప్రామిసరీ నోటు, బిల్; плати́ть по ~ю బిల్ చెల్లించు

велéни||е *с* పిలుపు, ఆదేశం; ~е врéмени కాల ఆదేశం, కాలం పిలుపు; по ~ю сéрдца అంతరాత్మ ఆదేశం ప్రకారం

велé||ть *несов. и сов.* చెప్పు; он ~л мне прийти́ నన్ను రమ్మన్నాడు; онá ~ла емý сдéлать эту рабóту ఆ పని చేయమని చెప్పింది

великáн *м* భీమకాయుడు, మహాకాయుడు

вели́к||ий 1. మహా, మహత్తర, గొప్ప, అగ్ర; Вели́кая Октя́брьская социалисти́ческая революция అక్టోబరు సోషలిస్టు మహా విప్లవం, మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవం; ~ое откры́тие గొప్ప అన్వేషణ (ఆవిష్కరణ) 2. *тк. кратк. ф.* (*слишком большой*): это пальтó мне великó ఈ కోటు నాకు పెద్దదిగా (లూజుగా) ఉంది 3. (*гениальный*) మహనీయుడైన, మహోన్నతుడైన

великодержáвный అగ్ర జాతి; ~ шовини́зм అగ్ర జాతి దురహంకారవాదం (దురహంకారం)

великоду́шие *с* ఔదార్యం, ఉదారత

великоду́шный ఔదార్యమైన, ఉదారమైన; ~ постýпок ఉదారమైన ధర్మం; ~ человéк ఉదారుడు, ఔదార్యంగల మనిషి

великолéпие *с* శోభ, వైభవం

великолéпный 1. (*роскошный, пышный*) శోభ, బ్రహ్మాండమైన, ఆడంబరమైన, కన్నుల పండుగగా వున్న 2. *разг.* (*очень хороший*) శ్రేష్ఠమైన, ఉన్నతమైన; ~ рабóтник శ్రేష్ఠమైన కార్మికుడు (ఉద్యోగి)

величáйш||ий మహోన్నతమైన, మహోత్తమమైన; మహోన్నతుడైన (*о человеке*); дéло ~ей вáжности మహోత్తమమైన పని (ఆశయం); ~ее зло మహా (అపారమైన) కీడు

вели́чественн||ый వైభవోపేతమైన, ఔన్నత్యంగల; ~ое зрéлище వైభోవపేతమైన దృశ్యం

вели́чество *с*: егó ~ రాజుగారు, ఘనత వహించిన ప్రభువు; вáше ~ మహాప్రభూ, మహారాజ రాజశ్రీ

вели́чи||е *с* ఔన్నత్యం, వైభవం, ఉదీర్ణత; во всём своём ~и తన సమస్త వైభవంలో

величин||á *ж* 1. ప్రమాణం; кáмень большóй ~ы́ ఎంతో పెద్ద రాయి 2. *мат.*: отрицáтельная ~á రుణరాశి, రుణాంకం; постоя́нная ~á స్థిరాంకం

велогóнка *ж* సైకిలు పందెం

велогóнщик *м* సైకిలు పందెగాడు

велосипéд *м* సైకిలు, బైసికిలు; éздить на ~е సైకిలు తొక్కు

велосипеди́ст *м* సైకిలు తొక్కేవాడు, సైక్లిస్టు

велосипéдный సైకిలు; ~ спорт సైకిల్ క్రీడ

велотрéк *м* సైకిల్ ట్రాక్

вельве́т *м* కార్డ్యురాయ్

ве́на *ж анат.* సిర, మలిన రక్తనాళం

венге́рский హంగేరియన్

венгр *м* హంగేరియన్ [దేశస్థుడు]

Вене́ра *ж* 1. *астр.* శుక్రుడు 2. (*богиня*) సౌందర్య దేవత

венери́ческ||ий: ~ая боле́знь సుఖ వ్యాధి

вене́ц *м* 1. *уст. см.* вено́к 2. (*корона*) మకుటం, కిరీటం 3. (*ореол*) కిరీటం

ве́нзель *м* మోనోగ్రామ్

ве́ник *м* చీపురు [కట్ట], పొరక

вено́к *м* దండ, మాలిక

вентиля́тор *м* వెంటిలేటర్

вентиля́ция *ж* 1. (*действие*) గాలికి తెరిపిగా చేయడం 2. (*система*) ధారాళంగా గాలి ప్రసరింపజేసే ఏర్పాట్లు (సాధనం)

ве́р||а *ж* 1. నమ్మకం, విశ్వాసం; ~а в побе́ду విజయంలో విశ్వాసం; вселя́ть ~у в кого́-л. ఒకరికి విశ్వాసాన్ని కలిగించు 2. (*религия*) మతం; христиа́нская ~а క్రిస్టియన్ (క్రైస్తవ) మతం ◇ принима́ть на ~у మాట నమ్ము

вера́нда *ж* వసారా, వరండా

верблю́д *м* ఒంటె

верблю́ж||ий: ~ья шерсть ఒంటె ఉన్ని

вербова́ть, завербова́ть (*вн.*) రిక్రూట్ చేయు

вербо́вка *ж* రిక్రూటింగ్, సిబ్బంది భర్తీ

верёвка *ж* తాడు

верёвочн||ый తాడు; ~ая ле́стница తాడు నిచ్చెన

верени́ца *ж* వరుస, బారు

вери́тельн||ый: ~ые гра́моты *дип.* నియామక పత్రాలు

ве́рить, пове́рить 1. (*дт.*, в *вн.*) (లో, పట్ల) నమ్మకం (విశ్వాసం) కలిగివుండు; ~ в побе́ду విజయంలో (విజయంపట్ల) విశ్వాసం కలిగివుండు; я в э́то не ве́рю దానిలో నాకు నమ్మకం [కలగ] లేదు 2.(*быть религиозным*) భగవంతునిలో విశ్వాసం కలిగివుండు, భగవంతుని విశ్వసించు 3. (*дт.*; *доверять*) విశ్వసించు, నమ్ము

ве́рит||ься *несов. безл.*: мне не ~ся, что... ...అని (అట్టు) నేను నమ్మను (అనుకోను)

вермише́ль *ж* సేమియా, సేమ్యా

верне́е 1. *сравн. ст. к* ве́рный: нет ~ челове́ка అతను మిక్కిలి విధేయుడు 2. *сравн. ст. к* ве́рно మరింత సరిగా 3. *в знач. вводн. сл.* ఖచ్చితంగా చెప్పాలంటే

ве́рно *нареч.* 1. (*преданно*) విధేయంగా, భక్తివిశ్వాసంతో 2. (*правильно*) ఖచ్చితంగా, సరిగా; ~ скопи́ровать ఖచ్చితంగా (సరిగా) కాపీ చేయు; ~ петь సరిగా [పాట] పాడు 3. *в знач. вводн. сл.* (*вероятно*) బహుశా; он, ~, не придёт అతడు బహుశా రాడు, అతడు రాడనిపిస్తోంది; он, ~, уже́ ушёл అతడు వెళ్లిపోయాడేమో 4. *безл. в знач. сказ.*: э́то ~ ఇది నిజం

ве́рность *ж* 1. (*преданность*) విధేయత, విధేయతా విశ్వాసాలు, భక్తి విశ్వాసాలు 2. (*истинность*) నిజం, వాస్తవం, తప్పులేకుండా (సరిగా) ఉండడం; ~ э́того утвержде́ния ఈ ఉద్ఘాటన సరిదనం

верну́ть *сов.* (*вн.*) తిరిగి ఇచ్చు; ~ долг అప్పు తీర్చు[కొను]

верну́ться *сов.* తిరిగి వచ్చు

ве́рн||ый 1. విధేయ; ~ый друг విధేయ మిత్రుడు; ~ый челове́к విధేయుడు; быть ~ым кля́тве ప్రమాణానికి కట్టుబడు 2. (*правильный*) సరియైన; ~ый отве́т సరియైన సమాధానం 3. (*несомненный*) రూఢమైన, నిస్సందేహమైన 4. (*надёжный*) విశ్వసనీయమైన, నమ్మదగిన; ~ое сре́дство నమ్మదగిన సాధనం

ве́рования *мн.* (*ед.* ве́рование *с*) మత విశ్వాసాలు

вероисповеда́ни||е *с* మతం; свобо́да ~я మత స్వాతంత్ర్యం

вероло́мн||ый విద్రోహకర, ద్రోహపూరితమైన, ద్రోహియైన; ~ый челове́к ద్రోహి; ~ое нападе́ние ద్రోహపూరితమైన దాడి

вероло́мство *с* విశ్వాసఘాతుకం

вероя́тно *вводн. сл.* బహుశా, కాబోలు; он, ~, уже́ здесь అతను వచ్చాడని అనుకుంటాను, అతను వచ్చి ఉంటాడు

вероя́тност||ь *ж* సంభావ్యత ◇ тео́рия ~ей *мат.* సంభావ్యతా సిద్ధాంతం; по всей ~и *инф.* + వచ్చు; по всей ~и, он прие́дет в январе́ అతను జనవరిలో రావచ్చు

вероя́тный సాధ్యమైన, ప్రాయికమైన; вполне́ ~ слу́чай ఇది ప్రాయికం

ве́рсия *ж* కథనం

верста́к *м* వడ్రంగి (టర్నరు) బల్ల

верте́ть *несов.* 1. (*вн.*, *тв.*) తిప్పు; ~ что́-л. в рука́х *разг.* దేనినైనా చేతుల్లో తిప్పు; ~ голово́й తల అటు ఇటు తిప్పు[కొను] 2. *перен. разг.* (*тв.*; *командовать*) వేలిమీద తిప్పు; она́ им ве́ртит, как хо́чет ఆమె అతనిని తన వేలిమీద తిప్పుతోంది

вертéться *несов.* 1. (*вращаться*) చుట్టు తిరుగు, పరిభ్రమించు; вертя́щееся крéсло తిరుగుడు కుర్చీ, రివాల్వింగ్ ఛైర్ 2. (*беспокойно поворачиваться*) ముళ్లమీద కూర్చున్నట్లు ఉండు ◇ разговóр вéртится вокрýг однóй тéмы సంభాషణ ఒకే విషయంమీద చుట్టు తిరుగుతోంది; ~ под ногáми అడ్డంగా వుండు, ఇబ్బంది కలిగించు; ~ на кóнчике языкá నోట్లో ఆడుతూ వుండు

вертикáль *ж* నిట్రం, ఊర్ధ్వం, నిలువు

вертикáльно *нареч.* నిట్రంగా, ఊర్ధ్వంగా; ~ вверх ఊర్ధ్వ ముఖంగా

вертикáльн||ый నిట్రమైన, ఊర్ధ్వ, నిటారు; ~ая ли́ния ఊర్ధ్వ రేఖ

вертолёт *м* హెలికాప్టర్

вéрующий *м* ఆస్తికుడు, మతస్థుడు, మత విశ్వాసం గలవాడు

верфь *ж* డాకు, నౌకా నిర్మాణ కేంద్రం

верх *м* 1. (*верхняя часть*) పైభాగం; в ~ý страни́цы పేజి పైభాగాన 2. (*верхняя часть дома*) మేడ 3. *перен.* (*высшая степень*) పరమ; ~ несправедли́вости పరమ అన్యాయం 4.: ~и́, ~á *мн. разг.* (*руководящие круги*) పై వర్గాలు; совещáние в ~áх అగ్ర వర్గాల సమావేశం ◇ одéрживать (брать) ~ над кéм-л. ఒకరి పైచేయిగా వుండు; егó мнéние взя́ло ~ అతని అభిప్రాయం పైచేయిగా వుంది, అతని అభిప్రాయానిది పైచేయి

вéрхн||ий 1. పై, మీది, శిరో; ~ий этáж ఆఖరి అంతస్తు; ~яя часть ఎగువ (పై, శిరో) భాగం 2.: ~ее течéние реки́ నది ఎగువ ప్రవాహం 3. (*об одежде*) ఉత్తరీయం, పై దుస్తులు

верхóвный ఉన్నత, సుప్రీమ్; ~ главнокомáндующий సర్వసేనాధిపతి, కమాండర్ ఇన్ ఛీఫ్; ~ суд సుప్రీమ్ కోర్టు

верхов||óй 1. స్వారీ; ~áя ездá గుర్రపు స్వారీ; ~áя лóшадь స్వారీ గుర్రం 2. *в знач. сущ. м* స్వారీచేసేవాడు

верхóвье *с*: ~ реки́ నది ఎగువ భాగం, ఎగుదల

верхóм *нареч.*: éздить ~ స్వారీచేయు; сидéть ~ పంగటించి కూర్చొను

верхýшка *ж* 1. కొన, శిరం; ~ дéрева చెట్టు కొన, వృక్షాగ్రం 2. *перен. разг.* పైవర్గాలు, అగ్ర వర్గాలు

верши́на *ж прям., перен.* శిఖరం; ~ горы́ పర్వత శిఖరం; ~ слáвы కీర్తి (ప్రసిద్ధి) శిఖరం ◇ ~ углá *мат.* అగ్రం, శీర్షం

вес I *м* 1. బరువు, భారం; ~ом в два килогрáмма రెండు కిలోగ్రాముల బరువు 2. *перен.* ఘనత్వం, ప్రాముఖ్యత, ప్రబలం; человéк, имéющий большóй ~ ప్రముఖుడు, గొప్పవాడు ◇ полулёгкий ~ *спорт.* మిడిల్ లైట్ వెయిట్

вес II *м*: на ~ý వేలాడవేయబడ్డ, వేలాడకట్టబడ్డ, వేలాడదీయబడ్డ

весели́ть, развесели́ть (*вн.*) ఆనందపరచు, ఉల్లాస పరచు, సంతోషపెట్టు; (కి) వేడుక కలిగించు

весели́ться *несов.* ఉల్లాసంగా కాలక్షేపం చేయు, ఖుషీ చేసుకొను

вéсело *нареч.* 1. హుషారుగా, మంచి ఉత్సాహంతో, సరదాగా 2. *безл. в знач. сказ.*: мне ~ నాకు మంచి హుషారుగా వుంది; там бы́ло ~ అక్కడ సరదాగా వుంది

весёл||ый 1. ఉల్లాస, విలాస; ~ый человéк విలాస పురుషుడు (పరుడు), ఉల్లాసపరుడు; ~ое лицó ముచ్చటైన ముఖం; ~ое настроéние ఉల్లాస మనోస్థితి 2. (*вызывающий веселье*) ఆనందకరమైన, సంతోషం కలిగించే, ఉల్లాసకరమైన

весéлье *с* 1. (*настроение*) సంతోషం, ఆనందం 2. (*развлечение*) విలాసం, ఉల్లాసం, వినోదం

весельчáк *м разг.* సంతోష స్వాంతుడు, ఆనందమయుడు, నవ్వులబండి

весéнн||ий వసంత [కాలపు]; ~яя погóда వసంత వాతావరణం; ~ие кани́кулы వసంత కాలపు సెలవులు

вéс||ить *несов.* తూగు; скóлько ~ит э́та посы́лка? ఈ పార్సెల్ బరువు ఎంత?, ఈ పార్సెల్ ఎంత తూగుతోంది?; э́ти фрýкты ~ят пять килогрáммов ఈ పండ్లు అయిదు కిలోగ్రాములు తూగుతున్నాయి

вéск||ий బలమైన, గట్టి, ఘనమైన; ~ий дóвод ఘనమైన (గట్టి) వాదన; ~ое доказáтельство బలమైన (గట్టి) రుజువు

весло́ *с* తెడ్డు

весна́ *ж* వసంతం, వసంత రుతువు

веснóй *нареч.* వసంతంలో, వసంత కాలంలో (రుతువులో)

веснýшки *мн.* (*ед.* веснýшка *ж*) చిన్న మచ్చలు

весовóй తూకం ప్రకారం [అమ్మే]

весóмый (*ощутимый, значимый*) గణనీయమైన

вести́ *несов.* 1. (*вн.*) నడిపించు, తీసుకుపోవు (తీసుక వెళ్లు); ~ вперёд ముందుకు తీసుకుపోవు (తీసుకవెళ్లు); ~ с собóй తనతోపాటు తీసుకవెళ్లు (తీసుకుపోవు) 2. (*вн.*; *управлять*) నడిపించు; ~ самолёт విమానాన్ని

నడిపించు 3. (*вн.*; *руководить*) నడిపించు, నిర్వహించు; ~ кружóк ఒక బృందం నిర్వహించు; ~ урóк పాఠం చెప్పు; ~ собрáние సభకి అధ్యక్షత వహించు 4. (*служить путём*) పోవు; దారి తీయు (*тж. перен.*); э́та дорóга ведёт в гóрод ఈ దారి పట్టణానికి (పట్టణంలోకి) పోతున్నది (తీసుకుపోతున్నది); э́то ведёт к кри́зису ఇది సంక్షోభానికి దారితీస్తున్నది ◇ ~ бесéду (разговóр) సంభాషించు, సంభాషణ జరుపు; ~ лёгкую жизнь సుఖజీవనం చేయు; ~ начáло от чегó-л. ఏదో ఒకదాని నుంచి పుట్టు (ఉత్పన్నమగు, ఆరంభమగు); ~ пропагáнду ప్రచారం చేయు

вестибуля́рный: ~ аппарáт *анат.* కర్ణ (దేహళియ) కుహరం

вестибю́ль *м* [కింద] హాలు

вéстник *м* దూత, వార్తావహుడు

весть *ж* వార్త ◇ пропáсть бéз вести జాడ లేకుండా [తప్పి]పోవు, కనిపించకపోవు

весы́ *мн.* త్రాసు, తక్కెడ (*безмен*); నారాచి (*ювелирные*)

весь *мест. м*, вся *ж*, всё *с*, все *мн.* 1. అంతా, యావత్తు, సకల, సర్వ, మొత్తం, సమస్త; ~ год సంవత్సరం పొడవునా; ~ день రోజంతా; на ~ мир ప్రపంచ వ్యాప్త; вся власть సర్వాధికారమూ, అధికారమంతా; вся странá సర్వదేశమూ; по всей странé దేశవ్యాపితంగా; все лю́ди యావన్మంది ప్రజానీకం, ప్రజలందరూ; все си́лы యావచ్ఛక్తి; все стрáны అన్ని (సకల) దేశాలు 2.: всё *в знач. сущ. с* సర్వస్వం, అంతా; он сдéлал всё, что мог అతను చేయగలిగినదంతా చేశాడు; он потеря́л всё సర్వస్వమూ పోగొట్టుకొన్నాడు; он ест всё, что попадётся ఏది పడితే అది తింటాడు; он читáет всё, что попадётся అడ్డమైనవన్నీ చదువుతాడు 3.: все *в знач. сущ. мн.* అందరూ (*о людях*); అన్ని (*о животных и предметах*) ◇ во всю мочь శక్తి అంతటితో; все и вся అంతా, సర్వత్రా; всё равнó не скажу́ ససేమిరా (చచ్చినా) చెప్పను

весьмá *нареч.* మిక్కిలి, చాలా, బాగా

ветви́стый శాఖోపశాఖలుగా వున్న

ветвь *ж* 1. కొమ్మ, శాఖ 2. *перен.* (*отрасль*) శాఖ

вéтер *м* గాలి, వాయువు, పవనం; встрéчный ~ ఎదురు గాలి; прони́зывающий ~ ఈదర గాలి; си́льный ~ గాలి దుమారం ◇ бросáть словá на ~ మాటలు గాలికి వదలివేయు

ветерáн *м* 1. (*опытный воин*) యుద్ధంలో కాకలు తీరిన యోధుడు, కాకలు తీరిన యుద్ధవీరుడు 2. *перен.*: ~ пáртии చిరకాలం పార్టీ సేవచేసిన సభ్యుడు; ~ трудá శ్రమయోధుడు

ветеринáр *м* పశు (పశువుల) వైద్యుడు, పశువుల డాక్టరు, వెటర్నరీ డాక్టరు

ветеринáрия *ж* పశు వైద్యశాస్త్రం

ветерóк *м* మంద మారుతం, పిల్లగాలి

вéтка *ж* 1. కొమ్మ, శాఖ; слóманная ~ విరిగిన కొమ్మ, తుంట 2. *ж.-д.* శాఖ

вéто *с нескл.* వీటో; прáво ~ వీటో హక్కు; наложи́ть ~ వీటో చేయు

вéтреный 1. గాలిగా వుండే, గాలి వీచే 2. *перен.* (*легкомысленный*) ఆషా మాషీ, చిల్లరమల్లర (*о человеке*); అవివేకమైన (*о поведении и т.п.*)

ветрян||óй గాలి; ~áя мéльница గాలి మిల్లు, విండ్ మిల్

вéтхий 1. శిథిల (*о здании*); బాగా పాడైపోయిన, అరిగిపోయిన, జీర్ణమైన (*об одежде*) 2. (*о человеке*) శుష్కించిపోయిన

ветчинá *ж* హామ్

ветшáть, обветшáть శిథిలమగు, జీర్ణమగు

вéх||а *ж* 1. గట్టు, సరిహద్దు 2. *перен.* దశలు; ~и истóрии చారిత్రక దశలు

вéчер *м* 1. సాయంత్రం, సాయంకాలం (*ранний*); రాత్రి (*поздний*); по вечерáм సాయంకాలంవేళ; к ~у రాత్రికల్లా 2. (*собрание*) సమావేశం, సభ; ~ пáмяти когó-л. ఒకరి సంస్మరణ సభ; литератýрный ~ సాహిత్య సమావేశం

вечéрн||ий రాత్రి, సాయంకాలపు; ~яя шкóла సాయంకాల పాఠశాల ◇ ~ее плáтье విందు గౌను

вéчером *нареч.* సాయంత్రం, సాయంకాలం, రాత్రి; сегóдня ~ ఈ వేళ సాయంకాలం, ఈ రాత్రి; зáвтра ~ రేపు సాయంకాలం; пóздно ~ పొద్దు పోయాక

вéчно *нареч.* 1. (*бесконечно*) శాశ్వతంగా 2. *разг.* (*постоянно*) నిత్యం[గా], నిరంతరం[గా], ఎప్పుడూ

вечнозелён||ый సతతహరిత; ~ое растéние సతత హరిత వృక్షం

вéчность *ж* 1. నిత్యం, శాశ్వతం 2. *разг.* (*долгое время*) యుగాలు, వెయ్యేండ్లు, లక్షయేండ్లు

вéчн||ый 1. (*бесконечный*; *тж. филос.*) శాశ్వతమైన 2. (*никогда не прекращающийся*) నిత్యమైన, శాశ్వతమైన ◇ ~ая пáмять комý-л. ఒకరి చిరస్మరణ, ఒకరి స్మృతి శాశ్వతంగా ఉంటుంది; ~ое перó ఫౌంటెన్ పెన్

ве́шалка *ж* 1. చిలక్కొయ్య, హేంగరు; కోటు స్టాండు (*стоячая*) 2. *разг.* (*помещение*) క్లోక్ రూమ్ 3. (*петля*) కొక్కెం

ве́шать I, пове́сить (*вн.*) 1. వేలాడదీయు, తగిలించు (*ковёр, картину*); తగిలించు (*пальто*) 2. (*казнить*) ఉరితీయు

ве́шать II, све́шать (*вн.*) తూచు

ве́шаться, пове́ситься ఉరిపోసుకొని చనిపోవు, ఉరివేసుకొను ◇ ~ кому́-л. на ше́ю *разг.* ఒకరి వెంటపడు, వెంటాడు

веща́ние *с радио* [రేడియో] ప్రసారం

веща́ть *несов. радио* ప్రసరించు, ప్రసారం చేయు

веще́ственн||ый వస్తు; ~ое доказа́тельство వస్తు సాక్ష్యం

вещество́ *с* ద్రవ్యం, పదార్థం

вещь *ж* 1. వస్తువు 2.: ве́щи *мн.* సామగ్రి; సామాను (*тк. багаж*) 3. (*произведение*) సరుకు, [కళా] కృతి 4. *разг.* (*явление, факт*) విషయం ◇ э́то в поря́дке веще́й ఇది మామూలు, ఇవి మామూలు విషయాలు

ве́ялка *ж* తూరుపెత్తే (తూర్పారబట్టే) యంత్రం; చేట (*ручная*)

ве́яни||е *с* 1. (*дуновение*) పిల్ల గాలి విసరు 2. *перен.* (*направление*) ధోరణి, పోబడి, ఆశాభావాలు; но́вые ~я కొత్త ఆశాభావాలు (ధోరణులు)

ве́ять *несов.* 1. (*о ветре*) వీచు, కొట్టు 2. (*развеваться*) ఎగురవేయు, రెపరెపలాడు 3. (*вн.*; *зерно*) తూర్పెత్తు

взад *нареч. разг.*: ~ и вперёд అటు ఇటు

взаи́мность *ж* అన్యోన్యత

взаи́мн||ый పరస్పర; ~ое дове́рие పరస్పర విశ్వాసం; ~ые услу́ги ఇచ్చిపుచ్చుకోళ్లు

взаимовы́годн||ый: ~ое сотру́дничество పరస్పర లాభదాయక[మైన] సహకారం

взаимоде́йствие *с* పరస్పర ప్రతివర్తన [చర్య] (*взаимная связь, обусловленность*); సమీకృత చర్య, సమన్వయం (*согласованность действий*)

взаимоде́йствовать *несов.* ప్రతిస్పందించు, ప్రతివర్తించు (*взаимно влиять*); సమన్వయపరచు (*действовать согласованно*)

взаимообусло́вленность *ж* పరస్పర ఆధారం

взаимоотноше́ние *с* సంబంధం

взаимопо́мощ||ь *ж* [పరస్పర] సహకారం, పరస్పర సహాయం; догово́р о ~и సహకార ఒప్పందం; Сове́т Экономи́ческой Взаимопо́мощи పరస్పర ఆర్థిక సహాయ సమితి

взаимопонима́ние *с* పరస్పర అవగాహన (సదవగాహన)

взаимосвя́зь *ж* సహసంబంధం, అంతస్సంబంధం

взаймы́ *нареч.*: брать ~ అప్పు తీసుకొను (పుచ్చుకొను) (*деньги*); అరువు తీసుకొను (*вещь*); дава́ть ~ అప్పు పెట్టు (*деньги*); అరువు ఇచ్చు (*вещь*); кни́га, взя́тая ~ ఎరువు పుస్తకం

взаме́н *нареч. и предлог* (*рд.*) బదులు, మారుగా, ప్రత్యామ్నాయ; ~ э́той кни́ги да́йте мне другу́ю ఈ పుస్తకం (పుస్తకానికి) బదులు మరొక పుస్తకం ఇవ్వండి; предоставля́ть ~ друго́е жильё ప్రత్యామ్నాయ గృహవసతి కల్పించు (చూపించు); возьми́ э́то ~ దీనికి బదులు ఇది తీసుకో

взаперти́ *нареч.* ఏకాంతంగా; сиде́ть ~ ఏకాంత వాసం గడుపు; держа́ть кого́-л. ~ ఏకాంతంగా (ఒకరి కంట పడకుండా) ఉంచు, ఒకరిని గదిలో మూసి ఉంచు

взба́лтывать, взболта́ть (*вн.*) కదిలించు, కలుచు, కదుపు

взбега́ть, взбежа́ть పైకి పరుగెత్తు; ~ по ле́стнице మేడ మెట్ల మీదుగా పరుగెత్తు

взбежа́ть *сов. см.* взбега́ть

взбеси́ть(ся) *сов. см.* беси́ть(ся)

взбива́ть, взбить (*вн.*) 1. (*делать пышным*) కుదుపు (*подушку*); రేపుకొను (*волосы*) 2. (*вспенивать*) చిలుకు, గిలక్కొట్టు

взбира́ться, взобра́ться ఎక్కు; ~ на́ гору కొండ[మీదికి] ఎక్కు; ~ на де́рево చెట్టుమీదికి ఎక్కు; ~ по ле́стнице మెట్లు ఎక్కు; взобра́ться на стол బల్ల[మీదికి] ఎక్కు

взбить *сов. см.* взбива́ть

взболта́ть *сов. см.* взба́лтывать

взбрести́ *сов.*: ~ в го́лову (на ум) *разг.* (కి) తోచు, స్ఫురించు

взбудора́жить *сов. см.* будора́жить

взбунтова́ться *сов.* (మీద, వ్యతిరేకంగా) తిరుగుబాటు చేయు

взбу́чк||а *ж разг.* తిట్లు, చీవాట్లు; зада́ть хоро́шую ~у బాగా తిట్టు (చీవాట్లు) పెట్టు, నాలుగు తగిలించు, దెబ్బలు కొట్టు

взва́ливать, взвали́ть (на *вн.*) (మీద) 1. ఎత్తి [భుజాన, వీపు మీద] వేసుకొను 2. *перен. разг.*: ~ вину́ నింద వేయు (మోపు); ~ рабо́ту పని [భారం] మోపు

взвали́ть *сов. см.* взва́ливать

взве́сить *сов. см.* взве́шивать

взве́шивать, взве́сить (*вн.*) 1. (*определять вес*) తూచు, తూనిక వేయు, బరువు చూచు 2. *перен.* పర్యాలోచించు, బాగా అంచనావేయు; ~ все «за» и «про́тив» అనుకూల ప్రతికూల విషయాలను (సంగతులను) పర్యాలోచించు (అంచనా వేయు)

взвива́ться, взви́ться పైకి ఎగరవేయు (*о птице*); [జండా] ఎగరవేయు (*о флаге*)

взви́згивать, взви́згнуть కిచకిచ మను, కిచకిచలాడు

взви́згнуть *сов. см.* взви́згивать

взвинти́ть *сов. см.* взви́нчивать

взви́нченный ఆందోళిత, ఉద్రేకపడిన, కలవరపడిన, కలత చెందిన

взви́нчивать, взвинти́ть *разг.* (*вн.*): ~ це́ны ధరలను పెంచు; ~ кому́-л. не́рвы ఒకరిని ఉద్రేకపరచు; ~ себе́ не́рвы తనను తాను ఉద్రేకపరచుకొను

взви́ться *сов. см.* взвива́ться

взвод *м воен.* ప్లటూన్, దళం

взволно́ванно *нареч.* ఆందోళనగా, ఆందోళన (కంగారు, ఉద్రేకం)పడుతూ

взволно́ванный ఆందోళిత, కంగారుపడిన, ఉద్రేకం (కలత) చెందిన

взволнова́ть(ся) *сов. см.* волнова́ть(ся)

взгляд *м* 1. చూపు, దృష్టి; хму́рый ~ ధుమధుమ చూపు; броса́ть ~ на кого́-л. (что́-л.) ఒకరిమీద (దేనిమీద) అయినా చూపు విసురు, దృష్టి సారించు 2. (*точка зрения*) దృక్పథం, అభిప్రాయం; расхожде́ние во ~ах అభిప్రాయభేదాలు, భేదాభిప్రాయాలు ◇ на мой ~ నా అభిప్రాయంలో; на пе́рвый ~ మొదట చూడగానే (చూడడానికి, చూపుకు); с пе́рвого ~а మొదటి చూపులోనే, చూసీ చూడగానే; косо́й ~ క్రీగంటి చూపు

взгля́дывать, взгляну́ть (на *вн.*) (మీద) దృష్టి సారించు, చూపు విసురు

взгляну́ть *сов. см.* взгля́дывать

взгрустну́||ться *сов. безл. разг.*: ему́ ~лось అతను వ్యాకులపడ్డాడు (వ్యసనపడ్డాడు, విషణ్ణుడయ్యాడు)

вздор *м разг.* బుద్ధిలేని (అర్థంలేని) మాట

вздо́рный 1. (*нелепый*) అసంగతమైన, అసందర్భమైన 2. *разг.* (*сварливый*) జగడగొండియైన, కలహ స్వభావంగల, కలహప్రియుడైన

вздорожа́ние *с* ధరల పెంపు (పెరుగుదల)

вздох *м* ఊపిరి, శ్వాసం; глубо́кий ~ దీర్ఘ శ్వాసం, ఊరుపు, నిట్టూర్పు ◇ до после́днего ~а కొన ఊపిరి దాకా

вздохну́ть *сов. см.* вздыха́ть 1

вздра́гивать, вздро́гнуть అదిరిపడు; ఉలికిపడు, తుళ్ళిపడు (*от испуга*)

вздремну́ть *сов. разг.* కునుకు [తీయు]

вздро́гнуть *сов. см.* вздра́гивать

вздува́ть I, вздуть (*вн.*) 1. (*поднимать — о ветре*) లేవగొట్టు, ఎగరగొట్టు 2. *перен. разг.* (*цены*) హెచ్చించు, పెంచు

вздува́ть II, вздуть *разг.* (*вн.*) (*избивать*) దేహశుద్ధి చేయు, బాదు

вздува́ться, взду́ться 1. (*распухать*) వాచు, ఉబ్బు 2. *перен. разг.* (*о ценах*) హెచ్చు

взду́ма||ться *сов. безл. разг.* తోచు; что э́то ему́ ~лось? అది అతనికి ఎందుకు తోచింది?; как ему́ ~ется అతనికి ఇష్టంవచ్చినట్లు; ему́ ~лось пойти́ в кино́ సినిమాకు వెళ్లాలని అతనికి తోచింది

вздуть I, II *сов. см.* вздува́ть I, II

взду́ться *сов. см.* вздува́ться

вздыма́ть *несов.* (*вн.*): ~ во́лны అలలు రేపు; ~ пыль ధూళి (దుమ్ము) రేపు

вздыма́ться *несов.* [అలలు] పొంగి వచ్చు (*о волнах*); [రొమ్ము] ఎగసి ఎగసిపడు (*о груди*)

вздыха́ть, вздохну́ть 1. నిట్టూర్పు విడుచు; глубоко́ ~ బాగా ఊపిరి తీయు; ~ с облегче́нием అమ్మయ్యా అని ఊపిరి విడుచు 2. *тк. несов.* (о, по *пр.*; *тосковать*) (దేనినైనా, తలచుకొని) నిట్టూర్పు, (ఒకరి కోసం) పరితపించు, బెంగగొను (బెంగ పెట్టుకొను)

взима́ть *несов.* (*вн.*) వసూలు చేయు; ~ нало́ги పన్నులు వసూలు చేయు; ~ пла́ту за что́-л. దేనికైనా రుసుము వసూలు చేయు

взира́ть *несов.* (на *вн.*) (మీద, వైపు) చూచు

взла́мывать, взлома́ть (*вн.*) పగలకొట్టు, పగలకొట్టి తెరచు, అగల్చు

взлёт *м* పైకి లేవడం (ఎగరడం) (*птицы*); పైకి లేవడం (*самолёта*)

взлета́ть, взлете́ть పైకి ఎగురు, పైకి లేచు, లేచు ◇ ~ на во́здух పేలిపోవు

взлете́ть *сов. см.* взлета́ть

взлётн||ый: ~ая доро́жка (полоса́) రన్‌వే

взлом *м* పగలగొట్టడం, కన్నం వేయడం; кра́жа со взло́мом [తలుపు] పగలగొట్టి దొంగిలించడం (దొంగతనం చేయడం)

взлома́ть *сов. см.* взла́мывать

взмах *м* ఒక్కసారి [చేతులు] పైకి ఎత్తడం

взмáхивать, взмахнýть (*тв.*) ఆడించు, పైకి ఎత్తు

взмахнýть *сов. см.* взмáхивать

взмóрье *с* కోస్తా, సముద్ర తీరం (*побережье*); సముద్రపు ఒడ్డు (*море у берега*)

взнос *м* చెల్లింపు, రుసుము, కిస్తీ; ежемéсячный ~ నెలసరి వాయిదా చెల్లింపు; члéнский ~ ఫీజు, రుసుము, లెవీ

взобрáться *сов. см.* взбирáться

взойти́ *сов. см.* всходи́ть

взор *м* చూపు, దృష్టి; устремля́ть ~ на чтó-л. దేని మీద (వైపు) అయినా చూపు సారించు

взорвáть(ся) *сов. см.* взрывáть(ся)

взрасти́ть *сов. см.* взрáщивать

взрáщивать, взрасти́ть (*вн.*) పెంచు

взрóсл||ый 1. వయస్కుడైన; он ~ый అతను వయస్కుడు; ~ое населéние వయస్కులు; ~ые мужчи́ны и жéнщины వయోజనులైన పురుషులు, స్త్రీలు **2.** *в знач. сущ. м* వయస్కుడు, పెద్దవాడు

взрыв *м* **1.** పేలుడు, పగులు; ~ áтомной бóмбы అణుబాంబు పేలుడు; производи́ть ~ పేల్చు **2.** (*разрушение*) పేల్చివేత; ~ завóда ఫాక్టరీ పేల్చివేత **3.** *перен.*: ~ аплодисмéнтов పెద్ద కరతాళధ్వనులు; ~ негодовáния ఆగ్రహావేశాలు, కట్టలు తెంచుకోవడం; ~ смéха పకపక నవ్వులు, పకాలున నవ్వుట

взрывáтель *м тех.* పేల్చే వత్తి

взрывáть, взорвáть (*вн.*) ప్రేలుచు, పేల్చు, పేల్చివేయు, బద్దలుచేయు

взрывáться, взорвáться *разг.* పేలు, పేలిపోవు

взрывн||óй పేలుడు, పేలే; ~áя волнá విస్ఫోటన తరంగం

взры́вчат||ый పేలుడు; ~ое веществó పేలుడు పదార్థం

взъерóшенный *разг.* చింపిరిగా వున్న, విరబోసికొని వున్న

взъерóшить *сов. см.* ерóшить

взывáть *несов.* (к *дт.*) (కి) విజ్ఞప్తి చేయు, పిలుపు యిచ్చు; ~ к чемý-л. దేనికోసమైనా విజ్ఞప్తి చేయు (పిలుపు ఇచ్చు); ~ к комý-л. ఒకరికి విజ్ఞప్తి చేయు (పిలుపు ఇచ్చు); ~ о пóмощи రక్షించమని అరుచు (మొరపెట్టు)

взыскáние *с* **1.** (*взимание*) [వసూలు] చేయడం, తిరిగి రాబట్టుకోవడం **2.** (*наказание*) శిక్ష, శాస్తి; మందలింపు (*выговор*); налагáть ~ శిక్ష వేయు (విధించు)

взыскáтельн||ый ఒళ్లు దాచుకోని; быть ~ым к себé и други́м ఒళ్లు దాచుకోక పోవడం, ఇతరులని ఒళ్లు దాచుకోనివ్వక పోవడం

взыскáть *сов. см.* взы́скивать

взы́скивать, взыскáть **1.** (*вн.* с *рд.*) చెల్లించేటట్లు చేయు, చెల్లు పెట్టించుకొను; ~ долги́ с когó-л. ఒకరిచేత అప్పులు చెల్లు పెట్టించుకొను **2.** (с *рд.* *и без доп.*; *подвергать наказанию*) శిక్షించు

взя́тие *с* స్వాధీనం, హస్తగతం చేయడం

взя́тк||а *ж* లంచం; брать ~у లంచం తీసుకొను (పుచ్చుకొను, తిను); давáть ~у లంచం ఇచ్చు

взя́точник *м* లంచగొండి

взя́точничество *с* లంచగొండితనం

взять(ся) *сов. см.* брáть(ся)

вибрáция *ж* కంపనం

вибри́ровать *несов.* కంపించు

вид I *м* **1.** బాహ్య స్వరూపం; బయట రూపం (*облик*); на ~ он здорóв ఆరోగ్యంగా ఉన్నాడు, ఆరోగ్యంగా కనిపిస్తున్నాడు; у неё был серьёзный ~ ఆమె గంభీరంగా అగుపడింది; с учёным ~ом మహా పండిత భంగిమతో; у э́той вéщи нóвый ~ అది కొత్త దానిలా కనిపిస్తుంది **2.** (*состояние*) స్థితి; кни́га в хорóшем ~е ఈ పుస్తకం మంచి స్థితిలో వుంది; вещь в испрáвном ~е అది పనిచేసే స్థితిలో వుంది; вещь в неиспрáвном ~е అది పని చేయని స్థితిలో వుంది **3.** (*пейзаж, перспектива*) దృశ్యం; краси́вый ~ అందమైన దృశ్యం; ~ нá мóре సముద్ర దృశ్యం; ~ спéреди ముందు (ఎదుటి) దృశ్యం; откры́тка с ~ом Москвы́ మాస్కో దృశ్యం పోస్టు కార్డు **4.**: ~ы *мн. перен.* (*предположения, планы*) అవకాశాలు; ~ы на хорóший урожáй మంచి పంటకు అవకాశాలు; ~ы на бýдущее భవిష్యదవకాశాలు, ఆశలు ◇ скрывáться и́з виду (из ~а) కను దృష్టికి మించిపోవు, అగపడక పోవు, అదృశ్యమగు; в ~е *чего-л.* ఆకారంగల, రూపం గల; имéть в ~ý а) (*учитывать*) దృష్టిలో (మనస్సులో) పెట్టుకొను, దృష్టిలో ఉంచుకొను б) (*подразумевать*) ఉద్దేశం; что вы имéете в ~ý? మీ ఉద్దేశమేమిటి? в) (*иметь намерение*) ఉద్దేశించు; упускáть и́з виду (из ~у) ఉపేక్షించు; э́того нельзя́ упускáть и́з виду దీన్ని ఉపేక్ష చేయకూడదు, ఇది ఉపేక్షచేయ దగినది కాదు; под ~ом వేషంతో; под ~ом крестья́нина రైతు వేషంతో; ни под каки́м ~ом [не

сде́лаю] ససేమిరా [చేయను]; он де́лает ~, что ему́ ве́село తను ఉల్లాసంగా ఉన్నట్టు నటిస్తున్నాడు; не подава́ть ~у చలించకుండా ఉండు, తొట్రుపడకుండా వుండు; поста́вить кому́-л. на ~ ఒకరిని మందలించు (చీవాట్లు పెట్టు)

вид II *м* 1. రకం, విధం; ~ ору́жия ఆయుధపు రకం; ~ иску́сства కళా రూపం; 2. *биол.* జాతి 3. *грам.* క్రియాజన్య విశేషణం

ви́деть, уви́деть 1. *тк. несов.* చూచు; хорошо́ ~ బాగా చూడగలుగు 2. (*вн.*; *воспринимать зрением*) చూచు 3. (*вн.*; *испытывать*) చూచు, అనుభవించు; он мно́го[е] ви́дел на своём веку́ అతను చాలా చూశాడు (అనుభవించాడు)

ви́д||еться, уви́деться (с *тв.* и *без доп.*) కలుసుకొను; мы ре́дко ~имся మేము అరుదుగా కలుసుకుంటున్నాం

ви́димо *вводн. сл.* అట్టు (అట్లు) ఉండు; он, ~, был о́чень за́нят అతనికి తొందరపని ఉన్నట్టుంది; ~, моё письмо́ не дошло́ నా ఉత్తరం చేరినట్లు లేదు

ви́димо-неви́димо *нареч. разг.* కోలెడు, అసంఖ్యాకం

ви́димост||ь *ж* 1. దృగ్గోచరత్వం, దృశ్యత్వం, ప్రత్యక్షత; по́ле ~и కండ్లకు అగుపడే, కనుచూపు మేర; плоха́я ~ь [దారి]సరిగా కనిపించడం లేదు; ~ь 500 ме́тров కనబడే దూరం 500 మీటర్లు 2. (*кажущееся подобие*) బూటకం, మాయ; э́то то́лько ~ь ఇది వట్టి మాయ; для ~и పైకి ◇ по всей ~и లా (అని) అనిపించు

ви́дим||ый 1. (*доступный зрению*) దృష్టమైన, దృగ్గోచర, అగుపడే 2. (*явный*) స్పష్టమైన, ప్రత్యక్ష; без ~ой причи́ны ఏ స్పష్టమైన కారణం లేకుండా

видне́||ться *несов.* కనపడు; вдали́ ~ются го́ры దూరంలో పర్వతాలు కనపడతాయి

ви́дно 1. *безл. в знач. сказ.* కనిపించు; мне хорошо́ ~ నాకు బాగా కనిపిస్తుంది; несмотря́ на су́мерки бы́ло ещё хорошо́ ~ చీకటి పడినప్పటికీ స్పష్టంగా కనిపిస్తూ వుంది; его́ давно́ не ~ చాలా కాలంనుంచి అతను కనిపించడం లేదు; по всему́ ~, что... స్పష్టం... అనే (అనేది) 2. *вводн. сл. разг.* అట్టు, అట్లు; он, ~, заболе́л అతనికి జబ్బు చేసినట్టుంది

ви́дный 1. కనపడే; дом ви́ден и́здали ఇల్లు చాలా దూరంనుంచి కనపడుతుంది 2. *перен.* (*выдающийся*) ప్రసిద్ధి పొందిన, ప్రసిద్ధి కెక్కిన, ప్రసిద్ధ; ~ де́ятель ప్రముఖుడు; ~ учёный ప్రసిద్ధ (ప్రసిద్ధి పొందిన) శాస్త్రజ్ఞుడు

видов||о́й *биол.* జాతికి సంబంధించిన; ~ы́е разли́чия జాతికి సంబంధించిన భేదాలు

видоизмене́ние *с* 1. (*действие*) రూపాంతరీకరణం 2. (*разновидность*) రూపాంతరం

ви́з||а *ж* 1. (*разрешение*) వీసా; получа́ть ~у వీసా పొందు 2. (*пометка на документе*) ఆమోదం, సంతకం; получа́ть ~у дире́ктора డైరెక్టరు ఆమోదం పొందు

визг *м* కిచకిచ (కిలకిల) ధ్వని, కీచుకీచు, కుయ్‌కుయ్

визгли́вый: ~ го́лос కీచు గొంతు

визжа́ть *несов.* కుయ్‌కుయ్ లాడు (*о собаке*); కీచుకీచుమను (*о свинье*); కేక వేయు, కుయ్యోమొర్రో మను (*о человеке*); కీచుకీచు శబ్దం చేయు (*о тормозах и т.п.*)

визи́т *м* సందర్శన; పర్యటన (*тк. поездка*); официа́льный ~ అధికార పర్యటన; отве́тный ~ బదులు (మారు) పర్యటన (సందర్శన); наноси́ть ~ సందర్శించు

визи́тн||ый: ~ая ка́рточка విజిటింగ్ కార్డు

ви́лка *ж* 1. (*столовая*) ఫోర్కు 2. *тех.* ఎలెక్ట్రిక్ ప్లగ్

ви́л||ы *мн.* పంగటి కర్ర ◇ [э́то ещё] ~ами на (по) воде́ пи́сано *погов.* ≅ ఇది అగమ్యగోచరంగా వుంది

вильну́ть *сов. см.* виля́ть 1, 2

виля́ть, вильну́ть 1.: ~ хвосто́м తోకను ఆడించు 2. *разг.* (*идти зигзагами*) తూగాడుతూ (మెలికలుగా) నడుచు 3. *тк. несов. перен. разг.* (*уклоняться от прямого ответа*) బుకాయించు

вин||а́ *ж* 1. తప్పు, నేరం, దోషం; э́то моя́ ~а́ తప్పు నాది; ста́вить что́-л. в ~у́ кому́-л. ఒకరిమీద నేరం ఆరోపించు; его́ ~а́ дока́зана అతని నేరం రుజువైంది; признава́ть свою́ ~у́ తన తప్పును ఒప్పుకొను 2. *тк. ед.* (*причина*) మూలం[గా], కారణం; э́тому ~о́ю దీనికి కారణం, దీని మూలంగా ◇ по ~е́ кого́-л. ఒకరి వల్ల

винегре́т *м* రష్యన్ సాలడ్ (కూరగాయ ముక్కలు కలిపి, నూనె వేసిన వంటకం)

вини́тельный: ~ паде́ж *грам.* కర్మార్థక విభక్తి

вини́ть *несов.* (*вн.* в *пр.*) ఆక్షేపించు, ఆరోపించు,

(మీద) తప్పు (నింద) మోపు; ~ себя́ తనను తాను నిందించుకొను, [విషయంలో] ఆత్మాధిక్షేపణ చేసుకొను

вино́ *с* వైను, సారాయి

винова́т||ый 1.: я ~ తప్పు నాది; они́ ~ы తప్పు వాళ్లది; он не ~ ఇది అతని తప్పు కాదు, అతను నిర్దోషి **2.** (*выражающий сознание вины*) తప్పు చేసినట్లు కనపడే; говори́ть ~ым то́ном నేరం ఒప్పుకునే స్వరంతో మాట్లాడు ◇ ~! క్షమించండి!

вино́вник *м* అపరాధి, నేరస్థుడు ◇ [он] ~ торжества́ [అతను] విందుకి (ఉత్సవానికి) ముఖ్యుడు

вино́вность *ж* దోషం, నేరం; его́ ~ была́ дока́зана అతని దోషం (నేరం) రుజువైంది

вино́вны||й 1. దోషి; признава́ть кого́-л. ~м ఒకరిని దోషి అని చెప్పు; признава́ть себя́ ~м తనను తాను దోషి అని ఒప్పుకొను **2.** *в знач. сущ. м* నేరస్థుడు, అపరాధి, దోషి

виногра́д *м* **1.** (*растение*) ద్రాక్ష తీగ **2.** *собир.* (*плоды*) ద్రాక్ష [పండ్లు]

виногра́дник *м* ద్రాక్ష తోట

виногра́дный ద్రాక్ష; ~ сок ద్రాక్ష రసం (జ్యూస్)

винт *м* **1.** [మర]చుట్టు **2.** (*лопастный*) ప్రొపెల్లర్, ప్రచోదకం

ви́нтик *м уменьш. к* винт 1

винто́вка *ж* తుపాకి, రైఫిల్

винтов||о́й తిరుగుడు, సుళ్లుగల, సుడి; ~а́я ле́стница సుడి (సుళ్లు తిరిగే) మెట్లు; ~а́я наре́зка ద్రూవ్లు

виолончели́ст *м* వయొలిన్ సోలోయిస్ట్

виолонче́ль *ж* వయొలిన్ సోలో

виртуо́з *м* ఆరితేరినవాడు, చేయితిరిగినవాడు

виртуо́зный ఆరితేరిన, చేయి తిరిగిన

ви́рус *м* వైరస్

ви́русн||ый వైరస్; ~ое заболева́ние వైరస్ (వైరస్ కారణంగా వచ్చిన) వ్యాధి

ви́селица *ж* ఉరిమాను, ఉరికొయ్య, ఉరికంబం

висе́ть *несов.* వేలాడవేయబడు, వేలాడు, వేలాడకట్టబడు ◇ ~ в во́здухе అపరిష్కృతంగా ఉండు

виско́за *ж* కృత్రిమ సిల్కు

висо́к *м* కణత

високо́сный: ~ год లీప్ సంవత్సరం

вися́ч||ий వేలాడే, వేలాడవేయబడే, లంబితమైన; ~ий мост లంబమాన వంతెన; ~ая ла́мпа వేలాడే లాంపు

витами́н *м* విటమిన్

вита́ть *несов.* [పైన] ఎగురు, విహరించు ◇ ~ в облака́х మబ్బులో ఉండు, ఆకాశంలో విహరించు (బతుకు)

витиева́тый ఆలంకారిక

вит||о́й: ~а́я ле́стница సుడి (సుళ్లు తిరిగే) మెట్లు

вито́к *м* **1.** (*оборот спирали*) చుట్టు **2.** *косм.* ప్రదక్షిణం

витри́на *ж* **1.** (*в магазине*) షోకేసు **2.** (*в музее и т.п.*) ప్రదర్శన అలమర

вить *сов. см.* свить

ви́ться *несов.* **1.** (*о волосах*) చుట్టలు పడు, ఉంగరాలు తిరుగు **2.** (*о растениях*) మెలిపడు, అల్లుకొను **3.** (*о реке, дороге*) వంకరటింకరగా పడు **4.** (*о пыли*) సుడిపడు

вихо́р *м* నిక్కబొడిచిన జుట్టు; у него́ во́лосы торча́т вихра́ми అతని జుట్టు చింపిరిగా వుంది

вихрь *м* సుడిగాలి; сне́жный ~ మంచు తుపాను

вице-адмира́л *м* వైస్ అడ్మిరల్

вице-президе́нт *м* ఉపాధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంటు; ఉపరాష్ట్రపతి (*в Индии*)

вишнёвый 1. చెర్రీ; ~ сад చెర్రీ తోట **2.** (*о цвете*) చెర్రీ రంగు

ви́шня *ж* **1.** (*растение*) చెర్రీ చెట్టు **2.** (*плод*) చెర్రీ పండు

вкати́ть *сов. см.* вка́тывать

вка́тывать, вкати́ть (*вн.*) లోపలికి దొలుపు (దొర్లించు)

вклад *м* **1.** (*сумма*) డిపాజిట్, వాటా, పెట్టుబడి **2.** *перен.* సేవ, తోడ్పాటు, చేర్పు; ~ в нау́ку విజ్ఞాన శాస్త్రానికి తోడ్పాటు (చేర్పు)

вкла́дчик *м* డిపాజిటరు

вкла́дывать, вложи́ть (*вн.* в *вн.*) **1.** (లో) పెట్టు, వేయు, బిడాయించు; ~ письмо́ в конве́рт కవరులో జాబు పెట్టు (వేయు) **2.** *перен.* (లో) కృషి చేయు, శ్రమపడు; он вложи́л в э́то де́ло мно́го труда́ ఈ విషయంలో చాలా కృషి చేశాడు (శ్రమపడ్డాడు) **3.** (*деньги*) (లో) పెట్టు, ఉంచు

вкле́ивать, вкле́ить (*вн.*) అంటించు; అంటించివేయు (*сов.*)

вкле́ить *сов. см.* вкле́ивать

включа́ть, включи́ть (*вн.*) **1.** (в *вн.*) (లో) చేర్చు, కలుపు; ~ в спи́сок జాబితాలో చేర్చు (కలుపు) **2.** *тк. несов.* (в *вн.*; *охватывать*) (లో) ఇమిడి వుండు **3.** (*приводить в действие*) స్విచ్ ఆన్ చేయు;

~ рáдио రేడియో స్విచ్ ఆన్ చేయు; ~ станóк యంత్రం స్విచ్ ఆన్ చేయు

включáться, включи́ться 1. (в *вн.*) (లో) చేరు, (కి) పూనుకొను; ~ в борьбý за мир శాంతి పోరాటంలో చేరు; ~ в рабóту పనికి పూనుకొను 2. (*начинать действовать*) స్విచ్ ఆన్ అయి వుండు

включáя *предлог* (*вн.*) (తో) సహా

включéние *с* 1. (*в состав, число*) చేర్పు, ప్రవేశ పెట్టడం, చేరుట 2. (*приведение в действие*) స్విచ్ ఆన్ చేయడం

включи́тельно *нареч.*: с 15-го по 20-е ~ 15నుండి 20వరకూ; по 13-ю страни́цу ~ 13వ పేజీవరకూ

включи́ть *сов. см.* включáть 1 *и* 3

включи́ться *сов. см.* включáться

вколáчивать, вколоти́ть *разг.* (*вн.*) (లో) దిగ గొట్టు

вколоти́ть *сов. см.* вколáчивать

вконéц *нареч. разг.* పూర్తిగా

вкóпанный: останови́ться как ~ మ్రాన్పడి (స్థాణువులా) నిలబడి పోవు

вкось *нареч.* వంకరగా

вкрáдчивый లయలుగా వ్యవహరించే (*о человеке*); బుజ్జగించే, లాలించే (*о голосе, манерах*)

вкрá||дываться, вкрáсться 1. (*проникать тайком*) తెలియకుండా వచ్చు, దొంగతనంగా ప్రవేశించు (చొరబడు) 2. (*попадать по недосмотру*) దొర్లు; ~лась оши́бка పొరపాటు దొర్లింది ◇ ~дываться в довéрие к комý-л. ఎలాగో ఒకరి విశ్వాసాన్ని చూరగొను

вкрáсться *сов. см.* вкрáдываться

вкрáтце *нареч.* క్లుప్తంగా, స్థూలంగా

вкривь *нареч. разг.* వంకరగా ◇ ~ и вкось а) (*беспорядочно*) వంకరటింకరగా б) (*искажённо*) వక్రంగా

вкрутýю *нареч.*: яйцó ~ హార్డ్ బాయిల్డ్ గుడ్డు

вкус *м* 1. రుచి, చవి; гóрький на ~ చేదైన, చేదు; прóбовать на ~ రుచి చూచు; приходи́ться по ~у *прям., перен.* (కి) నచ్చు; емý э́то не по ~у అతనికి ఇది గిట్టదు (నచ్చదు) 2. (*чувство прекрасного*) అభిరుచి, రసం, రసజ్ఞత; человéк с хорóшим ~ом రసికుడు, మంచి అభిరుచులు కలిగినవాడు 3. (*склонность*) అభిరుచి, ఇష్టం ◇ входи́ть во ~ ఇష్టపడు

вкýсно *нареч.*: ~ готóвить బాగా వండు; ~ поéсть మంచి (రుచికరమైన) తిండి తిను; как ~! చాలా బాగుంది (రుచిగా వుంది)!

вкýсн||ый: ~ая пи́ща తిండి బాగుంది (రుచిగా ఉంది); ~ое блю́до భోజనం బాగుంది

влáга *ж* నీరు, నీళ్ళు (*вода, жидкость*); తడి, చెమ్మ, ఈమిరి (*сырость*)

владéлец *м* స్వామి, యజమాని

владéни||е *с* 1. (*обладание*) స్వామ్యం, యాజమాన్యం, అధీనం 2. (*умение обращаться с чем-л.*) ఆరితేరిన చేయి 3. *уст.* (*собственность*) ఆస్తి, ప్రాపర్టీ; земéльные ~я భూస్వామ్యం, ఎస్టేట్లు; колониáльные ~я వలసలు, వలస దేశాలు

владé||ть *несов.* (*тв.*) 1. ఉండు; ~ть имýществом (కి) ఆస్తి ఉంది 2. (*держать в своей власти, управлять*) అధీనంలో ఉంచుకొను, పరిపాలించు 3. *перен.* వశం చేసుకొను, ఆకట్టుకొను; ~ть умáми మనస్సులను వశం చేసుకొను 4. (*уметь пользоваться, знать*) వచ్చు; он ~ет инострáнными языкáми అతనికి విదేశ భాషలు వచ్చు ◇ ~ть собóй తనను తాను అదుపులో ఉంచుకొను, తమాయించుకొను; не ~ть собóй ఒళ్ళు మరచు (మైమరచు)

влады́ка *м высок.* రాజు, మహారాజు

влады́чество *с* పరిపాలనం

влáжность *ж* తడి, చెమ్మ, తేమ

влáжный తడి, తడుపు, నానుడు; ~ кли́мат తడి (అత్యధిక వర్షపాత) వాతావరణం

влáмываться, вломи́ться (в *вн.*) (లోపలికి) చొరబడు, చొరబారు

влáствовать *несов.* (над *тв.* и *без доп.*) పరిపాలించు, పాలనసాగు

властели́н *м* రాజు, మహారాజు

влáстный దాష్టికమైన (*о человеке*); ఆజ్ఞాపూర్వక (*о тоне и т.п.*)

властолюби́вый అధికారకాంక్ష

власт||ь *ж* 1. అధికారం, ఆధిపత్యం; верхóвная ~ь ఉన్నత అధికారం (ఆధిపత్యం), సార్వభౌమాధికారం; госудáрственная ~ь రాజ్యాధికారం; Совéтская ~ь సోవియట్ అధికారం; захвáтывать ~ь అధికారం స్వాధీనం (వశం, హస్తగతం) చేసుకొను; находи́ться у ~и అధికారంలో వుండు; приходи́ть к ~и అధికారంలోకి వచ్చు 2. (*правительство*) ప్రభుత్వం 3.: ~и *мн.* (*администрация*) పరిపాలన; мéстные ~и స్థానిక పరిపాలన (అధికారులు) 4. (*право распо-*

ряжаться) హక్కు, అధికారం; ~ь родителей తల్లితం డ్రుల అధికారం (హక్కు) ◇ это в моéй ~и ఇది నా చేతుల్లో వుంది; это не в моéй ~и ఇది నా చేతుల్లో (అధీనంలో) లేదు

влéво *нареч.* వామ దిశకు, ఎడమకు, ఎడమ వైపుకు (*куда*); ఎడమ వైపున (పక్కన) (*где*)

влезá||ть, влезть 1. (на *вн.*) పైకి (మీదికి) ఎక్కు; ~ть на дéрево చెట్టు [మీదికి] ఎక్కు 2. (в *вн.*; *проникать*) చొరబడు ~ть в окнó కిటికీలో (నుంచి) చొరబడు 3. *разг.* (в *вн.*; *умещаться*) సరిపోవు; кни́ги не ~ют в портфéль పుస్తకాలు సంచిలో పట్టవు ◇ ~ть в долги́ అప్పులలో మునుగు

влезть *сов. см.* влезáть

влет||áть, влетéть 1. (в *вн.*) (లోపలికి) ఎగిరివచ్చు; пти́ца ~éла в кóмнату పక్షి లోపలికి ఎగిరివచ్చింది; пти́ца ~éла в окнó పక్షి కిటికీ గుండా ఎగిరివచ్చింది 2. *разг.* (в *вн.*; *быстро вбегать*) (లో) దూసుకుపోవు 3. *безл. разг.* (*дт.*; *доставаться*) చీవాట్లు తిను; емý ~éло అతను చీవాట్లు తిన్నాడు

влетéть *сов. см.* влетáть

влечéние *с* (పట్ల) అభిలాష, అపేక్ష, వ్యామోహం

влечь *несов.* (*вн.*) అభిలాష కలిగివుండు; егó влечёт мýзыка అతను సంగీత అభిలాష కలిగినవాడు, అతను సంగీతమంటే చెవి కోసుకుంటాడు

влива́ние *с мед.* ఇంజెక్షను; дéлать ~ (కి) ఇంజెక్షను ఎక్కించు (చేయు)

влива́ть, влить (*вн.* в *вн.*) 1. (*тж. рд.*; *жидкость*) [నూరి] పోయు 2. *перен.*: ~ бóдрость (కి) ధైర్యం కలిగించు; ~ си́лы (కి) శక్తినిచ్చు 3. *перен.* (*включать в состав*) (లో) చేర్చు

влива́ться, вли́ться 1. (*втекать*) (లో) పడు 2. *перен.* (*включаться*) (లో) చేరు[కొను]

вли́ть(ся) *сов. см.* влива́ть(ся)

влия́ние *с* ప్రభావం, పలుకుబడి; быть под ~м когó-л. ఒకరి ప్రభావంకింద వుండు, ఒకరిచేత ప్రభావితుడై వుండు; окáзывать ~ на когó-л. ఒకరిని ప్రభావితం చేయు; пóльзоваться бóльшим ~м గొప్ప పలుకుబడి కలుగు

влия́тельн||ый పలుకుబడిగల, పలుకుబడి వున్న, ప్రభావం గల; ~ое лицó ప్రముఖుడు

влия́ть, повлия́ть (на *вн.*) ప్రభావితం చేయు, (మీద) ప్రభావం కలిగించు

ВЛКСМ (Всесою́зный Лéнинский Коммунисти́ческий Сою́з Молодёжи) అఖిల యూనియన్ యువజన కమ్యూనిస్టు లీగు, సోవియట్ యూనియన్ లెనినిస్టు యువజన కమ్యూనిస్టు సంఘం

вложéние *с* 1. (*действие*) పెట్టడం, వేయడం 2. (*сумма*) పెట్టుబడి 3. (*то, что помещено внутрь*) లోపల ఉన్నది

вложи́ть *сов. см.* вкла́дывать

вломи́ться *сов. см.* вла́мываться

влюби́ться *сов. см.* влюбля́ться

влюблённы||й 1.: быть ~м ప్రేమించు, (పట్ల) ప్రేమ కలిగివుండు 2.: ~е *в знач. сущ. мн.* ప్రేమికులు

влюбля́ться, влюби́ться (в *вн.*) ప్రేమించు, మోహించు

вмени́ть *сов. см.* вменя́ть

вменя́емы||й స్థిరబుద్ధిగల; признавáть когó-л. ~м ఒకరిని స్థిరమనస్కుడుగా ప్రకటించు

вменя́ть, вмени́ть (*вн.*): ~ комý-л. в заслýгу ఒకరికి అర్హత (యోగ్యత) కలిగించు; ~ комý-л. в винý ఒకరిమీద నింద వేయు (ఆరోపించు, మోపు); ~ комý-л. в обя́занность ఒకరిపై బాధ్యత మోపు

вмéсте *нареч.* కలిసి, కలిసిమెలిసి, కలిసికట్టుగా; мы дéлаем э́ту рабóту ~ మేము కలిసి (కలిసిమెలిసి, అంతా కలిసికట్టుగా) ఈ పని చేస్తున్నాం ◇ ~ с тем అదే సమయంలో, దీనికి తోడుగా

вмести́мост||ь *ж* వైశాల్యం; ~ь зáла హాలు వైశాల్యం; сýдно большóй ~и బాగా విశాలమైన ఓడ, మంచి ఇమిడికగల ఓడ

вмести́тельный విశాలమైన

вмести́ть *сов. см.* вмещáть 2

вмести́ться *сов. см.* вмещáться

вмéсто *предлог* (*рд.*) బదులు[గా], (కి) మారుగా; я подежýрю ~ тебя́ నీ బదులు (నీకు మారుగా) నేను డ్యూటీ చేస్తాను; ~ э́той кни́ги дáйте другýю ఈ పుస్తకానికి బదులు[గా] (మారుగా) మరొకటి ఇవ్వండి; ~ э́того దాని స్థానే

вмешáтельство *с* జోక్యం; вооружённое ~ సైనిక జోక్యం

вмешáться *сов. см.* вмéшиваться

вмéшиваться, вмешáться (в *вн.*) (లో) జోక్యం చేసుకొను, కలుగజేసుకొను, వేలు పెట్టు (దూర్చు); (ఒకరి) జోలికి పోవు (వచ్చు); ~ в чужи́е делá ఇతరుల వ్యవహారాల్లో కలుగజేసుకొను (తల దూర్చు, వేలు పెట్టు)

вмещá||ть, вмести́ть (*вн.*) 1. *тк. несов.* పట్టు; э́тот зал ~ет три ты́сячи человéк ఈ

హాలులో మూడు వేలమంది పట్టుతారు 2. (*умещать в себе*) ఇమిడివుండు

вмещá||ться, вмести́ться (в *вн.*) పట్టు, ఇముడు; все кни́ги ~ются в шкаф అల్మారలో పుస్తకాలన్నీ పడతాయి

вмиг *нареч.* ఒక క్షణంలో

вмя́тина *ж* సొట్ట, చొట్ట

внаём *нареч.*: брать ~ అద్దెకు తీసుకొను; сдава́ть ~ అద్దెకి ఇచ్చు

внаймы́ *нареч. см.* внаём

внача́ле *нареч.* మొట్టమొదట, మొదట్లో

вне *предлог* (*рд.*) 1. (*за пределами*) బైట, వెలుపల, అతీతంగా; ~ го́рода ఊరు బైట; он ~ опа́сности అతను ప్రమాదంనుంచి బయటపడ్డాడు 2. (*минуя что-л., помимо чего-л.*) లేకుండా; ~ ко́нкурса పరీక్ష లేకుండా; ~ о́череди వంతు తప్పించి, క్యూలో నిలబడకుండా; мате́рия существу́ет ~ созна́ния పదార్థం చైతన్యానికి అతీతంగా వుంది ◇ ~ сомне́ния సందేహం లేకుండా, నిస్సందేహం[గా]; он ~ зако́на చట్ట బహిష్కృతుడు; объявля́ть кого́-л. ~ зако́на ఒకరిని చట్ట బహిష్కృతునిగా ప్రకటించు; он ~ себя́ అతను ఒళ్ళు మరచిపోయాడు

внебра́чный: ~ ребёнок అక్రమ సంతానం, వివాహం లేకుండా పుట్టిన బిడ్డ

внедре́ние *с* ప్రవేశపెట్టడం; ~ но́вой те́хники కొత్త సాంకేతిక సాధనాలను ప్రవేశపెట్టడం

внедри́ть(ся) *сов. см.* внедря́ть(ся)

внедря́ть, внедри́ть (*вн.* в *вн.*) (లో) ప్రవేశపెట్టు

внедря́ться, внедри́ться తిష్ఠవేయు

внеза́пно *нареч.* అకస్మాత్తుగా, ఆకస్మికంగా, తటాలున

внеза́пный అకస్మాత్తైన, ఆకస్మికమైన, తటాలున జరిగే, హఠాత్తుగా

внеочередно́й అత్యవసర, అసాధారణ; ~ съезд అత్యవసర (అసాధారణ) మహాసభ

внепарла́ментский పార్లమెంటరీయేతర

внепла́новый ప్రణాళికను పైగా (మించి)

внесе́ние *с* చేర్చడం; ~ измене́ний సవరణలు చేయడం

внести́ *сов. см.* вноси́ть

внешко́льн||ый పాఠశాలేతర, స్కూలు అనంతర; ~ая рабо́та с детьми́ పిల్లల మధ్య పాఠశాలేతర పని (స్కూలు అనంతర కార్యకలాపాలు)

вне́шне *нареч.* పై చూపులకి; измени́ться ~ పై చూపులకి [ఒకరిలో] మార్పు వచ్చింది

внешнеполити́ческий విదేశ; ~ курс విదేశ (విదేశాంగ) విధానం

вне́шн||ий 1. బాహ్య, వెలుపల; ~ий вид బాహ్య రూపం, ఆకారం; ~ий осмо́тр బాహ్య పరిశీలన; ~яя среда́ పరిసరావరణ, పరిసరాలు 2. (*выражающийся наружно; показной*) పైకి కనిపించే 3. (*иностранный*) విదేశ, విదేశీ; ~ий ры́нок విదేశీ మార్కెట్ (మార్కెట్టు); ~яя торго́вля విదేశ వర్తకం, విదేశీ వాణిజ్యం

вне́шность *ж* వాలకం; челове́к с привлека́тельной ~ю ఆకర్షణీయమైన (ఆనందమైన) మనిషి

внешта́тный సిబ్బంది యేతర

вниз *нареч.* 1. కిందికి, దిగువకు; спуска́ться ~ దిగు 2. (*тж.* ~ по реке́) నది దిగువకు

внизу́ *нареч.* 1. కింద, దిగువ 2. *в знач. предлога* (*рд.*) కింద; ~ до́ма ఇంటి కింద భాగంలో

вника́ть, вни́кнуть (в *вн.*) లోతుగా చూచు, లోతుగా (గాఢంగా) పరిశీలించు; ~ в суть де́ла విషయాన్ని గాఢంగా పరిశీలించు

вни́кнуть *сов. см.* вника́ть

внима́ни||е *с* 1. శ్రద్ధ, దృష్టి; сосредото́чивать ~е на чём-л. దేనిమీదనైనా శ్రద్ధాసక్తులు (దృష్టిని) కేంద్రీకరించు; отвлека́ть чьё-л. ~е ఒకరి దృష్టి మళ్లించు; обраща́ть чьё-л. ~е на [пробле́му] [సమస్యను] ఒకరి దృష్టికి తీసుకువచ్చు (తెచ్చు) 2. (*забота*) శ్రద్ధ, ఆదరం, ఆదరణ; проявля́ть ~е к кому́-л. ఒకరిపట్ల శ్రద్ధ చూపించు (వహించు); относи́ться с ~ем к кому́-л. ఒకరికి శ్రద్ధను అర్పించు ◇ принима́ть что́-л. во ~е దేన్నైనా దృష్టిలో పెట్టుకొను; не принима́ть что́-л. во ~е దేనినైనా పట్టించుకోకుండా తృణీకరించు; обраща́ть ~е на что́-л. దేనిపట్ల అయినా శ్రద్ధ చూపించు, దేన్ని లక్ష్యం చేయు; не обраща́ть ~я на что́-л. దేనినైనా అలక్ష్యం చేయు; не обраща́й ~я! పట్టించుకోకు!

внима́тельно *нареч.* శ్రద్ధతో, శ్రద్ధగా, నిశితంగా, జాగ్రత్తగా; ~ смотре́ть నిశితంగా చూచు; ~ следи́ть за че́м-л. దేనినైనా సన్నిహితంగా (జాగ్రత్తగా, శ్రద్ధగా) గమనించు; ~ слу́шать చెవి ఒగ్గి విను

внима́тельный 1. నిశితమైన; ~ взгляд నిశితమైన చూపు 2. (*забо́тливый, чу́ткий*) దయాపరుడైన; ~ челове́к శ్రద్ధాళువు

вничью́ *нареч.* డ్రా; ока́нчиваться ~ డ్రాగా ముగియు; игра́ зако́нчилась ~ ఆట డ్రా అయింది, ఆట డ్రాగా ముగిసింది

вновь *нареч.* 1. (*снова*) మళ్ళీ 2. (*недавно*) ఇటీవల; ~ прибы́вший ఇటీవల వచ్చిన[వాడు]; ~ назна́ченный ఇటీవల (కొత్తగా) నియమింపబడిన[వాడు]

вы́сосать *сов. см.* высáсывать

высот||á *ж* **1.** ఎత్తు; ~á дóма ఇంటి ఎత్తు; ~á над ýровнем мóря సముద్ర మట్టానికి (సముద్రమట్టంమీద) ఎత్తు; ~á полёта ఎగిరే ఎత్తు; летéть на небольшóй ~é అతి తక్కువ ఎత్తులో ఎగురు; ~óй в три мéтра మూడు మీటర్ల ఎత్తుగల **2.** (*возвышенность*) కొండ, దిబ్బ, ఉన్నత స్థానం **3.** (*величина, уровень*) స్థాయి; ~á давлéния పీడన [స్థాయి] **4.** *мат.* ఎత్తు

высóтн||ый: ~ое здáние బహు అంతస్తుల భవనం

вы́сохнуть *сов. см.* высыхáть

вы́спаться *сов. см.* высыпáться II

выспрáшивать, вы́спросить *разг.* (*вн.*) విచారించు, అడుగు, సమాచారం బయటికి లాగు

вы́спросить *сов. см.* выспрáшивать

вы́ставить *сов. см.* выставля́ть

вы́ставка *ж* ప్రదర్శన, ఎగ్జిబిషన్

выставля́ть, вы́ставить (*вн.*) **1.** (*наружу*) బైట పెట్టు **2.** *разг.* (*выгонять*) వెళ్లగొట్టు; ~ когó-л. из кóмнаты ఒకరిని బయటకు పంపించు, గది నుంచి వెళ్లగొట్టు **3.** (*выдвигать вперёд*) ముందుకు జరుపు (జాపు); ~ нóгу కాలు ముందుకు జాపు **4.** (*предлагать*) ప్రతిపాదించు, ప్రతిపాదన చేయు (ముందుకు తెచ్చు); ~ кандидáтов అభ్యర్థులను నియమించు (నామినేట్ చేయు); ~ предложéние ప్రతిపాదన ముందుకు తెచ్చు **5.** (*для обозрения*) ప్రదర్శించు, తెరచు, బయట పెట్టు **6.** (*проставлять*) రాసిపెట్టుకొను, రాసుకొను; ~ ци́фры అంకెలు వేయు **7.** (*охрану и т.п.*) [కాపలావారిని] నియమించు, నిలబెట్టు **8.** *разг.* (*изображать*) వర్ణించు, చిత్రించు, ప్రదర్శించు; ~ когó-л. герóем ఒకరిని వీరుడుగా చిత్రించు (ప్రదర్శించు)

вы́ставочный: ~ зал ప్రదర్శన శాల

выстáивать, вы́стоять **1.** (*вн.*) నిలుచు, నిలబడు, నిలిచి ఉండు; ~ два часá в óчереди రెండు గంటల సేపు క్యూలో నిలబడు **2.** (*не разваливаться*) నిలుచు; э́то здáние вы́стоит ещё мнóго лет ఈ ఇల్లు ఇంకా చాలా ఏళ్లు నిలుస్తుంది **3.** (*выдерживать*) (కు) నిలుచు[కొను], (కు) తట్టుకొను, సహించు; вы́стоять бýрю తుపానుకు తట్టుకొను

вы́стирать *сов. см.* стирáть II

вы́стоять *сов. см.* выстáивать

вы́страдать *сов.* **1.** (*много страдать*) చాలా బాధపడు (నష్టకష్టాలు అనుభవించు) **2.** (*вн.*; *достичь страданиями*) చాలా బాధపడి సాధించు (పొందు)

выстрáивать, вы́строить (*вн.*; *располагать*) [వరుసలుగా, శ్రేణులుగా] నిలుపు, నిలబెట్టు

выстрáиваться, вы́строиться (*становиться в строй*) బారులు తీరు

вы́стрел *м* కాల్పు; ружéйный ~ తుపాకి కాల్పు

вы́стрелить *сов.* కాల్పు కాల్చు (పేల్చు); ~ из ружья́ తుపాకి కాల్చు

вы́строить *сов. см.* выстрáивать *и* стрóить

вы́строиться *сов. см.* выстрáиваться

вы́ступ *м* ఉబికి వున్న (ముందరికి పొడుచుకొని వచ్చిన) భాగం

выступа́ть, вы́ступить 1. (*выходить вперёд*) ముందుకు వచ్చు 2. (*отправляться*) బయలుదేరు, తరలివెళ్ళు 3. (*проступать*): у него́ пот вы́ступил на лбу́ అతని నుదురు చెమ్మగిలి వుంది, అతని నుదురు చెమటలు పట్టింది; слёзы вы́ступили на глаза́х కన్నీళ్ళు తిరిగాయి 4. (*публично*): ~ в печа́ти పత్రికలో రాయు; ~ за что́-л. దేనికైనా అనుకూలంగా చెప్పు; ~ на собра́нии సభలో ప్రసంగించు (మాట్లాడు); ~ на сце́не ప్రదర్శన ఇచ్చు, నటించు; ~ по ра́дио రేడియోలో ప్రసంగించు; ~ про́тив чего́-л. దేనినైనా వ్యతిరేకించు; ~ с ле́кцией ఉపన్యాసం ఇచ్చు, ఉపన్యసించు; ~ с ре́чью ప్రసంగించు 5. *тк. несов.* (*выдаваться вперёд*) ఉబుకు, ముందుకు వచ్చు 6. *тк. несов.* (*важно шагать*) నిక్కుతూ (అతి గర్వంగా) నడుచు

вы́ступить *сов. см.* выступа́ть 1—4

выступле́ние *с* 1. ఉద్యమం, కార్యాచరణ; ~ масс ప్రజా కార్యాచరణ (ఉద్యమం) 2. (*отправление*) బయలుదేరడం 3. (*на сцене*) ప్రదర్శన; కచేరీ (*певца, музыканта*) 4. (*речь*) ఉపన్యాసం, ప్రసంగం

вы́сунуть(ся) *сов. см.* высо́вывать(ся)

вы́сушить(ся) *сов. см.* суши́ть(ся)

вы́считать *сов. см.* высчи́тывать

высчи́тывать, вы́считать (*вн.*) లెక్క పెట్టు, గణించు

вы́сш||ий 1. (*превосх. ст. к* высо́кий 2—5) అత్యున్నత; ~ий при́нцип అత్యున్నత సూత్రం; ~ее ка́чество అత్యున్నత నాణ్యం; достига́ть ~ей то́чки తారా స్థాయికి చేరు, పరాకాష్ఠనందుకొను 2. (*самый главный, руководящий*) సర్వ, సుప్రీం, అత్యున్నత; ~ий о́рган госуда́рственной вла́сти ప్రభుత్వ సుప్రీం పరిపాలనా సంస్థ, అత్యున్నత అధికార సంస్థ; ~ее кома́ндование సర్వాధిపత్యం ◇ ~ая матема́тика ఉన్నత గణితశాస్త్రం; в ~ей сте́пени మిక్కిలి, అమితంగా, చాలా; ~ее образова́ние ఉన్నత విద్య; ~ее уче́бное заведе́ние ఉన్నత విద్యా సంస్థ, ఇన్‌స్టిట్యూట్, కాలేజీ

высыла́ть, вы́слать (*вн.*) 1. (*посылать*) పంపించు 2. (*удалять*) (నుంచి) వెళ్లగొట్టు, బహిష్కరించు; ~ вон బయటికి పంపించు (వెళ్లగొట్టు); ~ из страны́ దేశంనుంచి బహిష్కరించు

вы́сылка *ж* 1. (*отправка*) పంపు, పంపించడం 2. (*по распоряжению*) వెళ్లగొట్టడం, బహిష్కారం, బహిష్కరించడం; ~ из страны́ దేశంనుంచి వెళ్లగొట్టడం (బహిష్కారం)

вы́сыпать *сов. см.* высыпа́ть

высыпа́ть, вы́сыпать (*вн.*) 1. కుమ్మరించు, దిమ్మరించు 2. (*о сыпи*) పోయు; у него́ вы́сыпала сыпь అతనికి దద్దుర్లు పోశాయి; у него́ на лице́ вы́сыпала сыпь అతని ముఖమంతా పేలింది 3. *разг.* (*появляться во множестве*) గుంపు గుంపుగా వచ్చు

вы́сыпаться *сов. см.* высыпа́ться I

высыпа́ться I, **вы́сыпаться** (*вываливаться*) చింది (ఒలికి) పోవు

высыпа́ться II, **вы́спаться** బాగా నిద్రపోవు

высыха́ть, вы́сохнуть 1. ఆరిపోవు, ఆరు, ఒరుగు, వాడుబట్టు 2. (*вянуть*) ఎండిపోవు, వాడిపోవు, హరించు 3. *перен. разг.* (*худеть*) శుష్కించు

высь *ж* ఆకాశపు ఎత్తు

выта́лкивать, вы́толкать, вы́толкнуть (*вн.*) నెట్టివేయు, గెంటివేయు; ~ из ко́мнаты గదినుంచి [బయటికి] గెంటి వేయు

выта́птывать, вы́топтать (*вн.*) కాళ్లతో తొక్కి పాడుచేయు, కలదొక్కు

вы́таращить *сов. см.* тара́щить

выта́скивать, вы́тащить (*вн.*) 1. పైకి (బయటకు) లాగు, వెలికి తీయు, పీకివేయు; ~ ло́дку на́ берег పడవను ఒడ్డుపైకి లాగు; ~ гвоздь из стены́ గోడనుంచి మేకును తీసివేయు (పీకివేయు) 2. *разг.* (*красть*) కాజేయు, గుంజుకొను

вы́тащить *сов. см.* выта́скивать

вытворя́ть *несов. разг.* (*вн.*): ~ глу́пости తెలివితక్కువ పనులు చేయు

вытека́||ть, вы́течь 1. ఒలుకబోయు, ఒలుకు, కారు, కుమ్మరిలు; ఊరు (*сочиться*) 2. *тк. несов.* (из *рд.*; *о реке, ручье*) (నుండి) ప్రవహించు 3. *тк. несов. перен.* తేలు; отсю́да ~ет, что... ఈ విషయాన్ని బట్టి తేలేదేమిటంటే...

вы́тереть(ся) *сов. см.* вытира́ть(ся)

вы́теснить *сов. см.* вытесня́ть

вытесня́||ть, вы́теснить (*вн.*) తోసివేయు; но́вое ~ет ста́рое కొత్తదనం పాతదానిని తోసివేస్తున్నది

вы́течь *сов. см.* вытека́ть 1

вытира́ть, вы́тереть (*вн.*) తుడుచు[కొను]; ~ ру́ки చేతులు తుడుచుకొను; ~ посу́ду ప్లేట్లు, చెంచాలు తుడుచు

вытира́ться, вы́тереться 1. తుడుచుకొను 2. *разг.* (*изнашиваться*) పాతగిలు

вы́толкать *сов. см.* выта́лкивать

вы́толкнуть *сов. см.* выта́лкивать

вы́топтать *сов. см.* выта́птывать

вы́травить *сов. см.* вытравля́ть

вытравля́ть, вы́травить (*вн.*) 1. (*выводить*) తొలగించు; ~ пя́тна మరకలను తొలగించు 2. *перен.* *разг.* (*искоренять*) నిర్మూలించు, తుడిచివేయు; ~ из па́мяти స్మృతినుంచి తుడిచివేయు 3. (*рисунок, узор*) ఎచ్చింగ్ చేయు

вы́требовать *сов.* (*вн.*) కోరి పొందు (సాధించు)

вытряса́ть, вы́трясти (*вн.*) 1.: ~ пыль దులుపు, దులిపివేయు 2. (*тряся, очищать*) దులుపు; ~ ковёр తివాసీ దులుపు

вы́трясти *сов. см.* вытряса́ть

вытря́хивать, вы́тряхнуть (*вн.*) దులుపు, దులిపి వేయు; పడనిచ్చు (*нечаянно*)

вы́тряхнуть *сов. см.* вытря́хивать

выть *несов.* కూయు, అరచు, కూపెట్టు; బుస్సు బుస్సుమను (*о ветре*)

вытя́гивать, вы́тянуть (*вн.*) 1. (*растягивать*) పొడుగు చేయు, సాగగొట్టు, లాగించు 2. (*распрямлять*) తిన్నగా చేయు; చాచు, చాపు (*руку, ногу*) 3. *разг.* (*извлекать*) [బయటకు] తీయు, చేర్చు 4. *разг.* (*выдерживать, осиливать*) కష్టంమీద చేయు (సాధించు)

вытя́гиваться, вы́тянуться 1. (*растягиваться*) సాగు, సాగిపోవు; рези́нка растяну́лась రబ్బరు సాగిపోయింది 2. (*ложиться*) చాచుకొని పడుకొను 3. *разг.* (*выпрямляться*) నిక్కి (నిటారుగా) నిలుచు 4. *разг.* (*вырастать*) పెరిగిపోవు

вы́тяжка *ж* 1. (*действие*) తొలగించడం 2. *хим.* నిర్యాసం, కషాయం

вы́тянуть(ся) *сов. см.* вытя́гивать(ся)

вы́удить *сов. см.* выу́живать

выу́живать, вы́удить (*вн.*) 1. పట్టు; ~ ры́бу చేపను పట్టు 2. *перен.* *разг.* బైటికి తీయు; ~ секре́т *у кого-л.* ఒకరినుంచి రహస్యాన్ని బైటికి తీయు, నోటి మాటలు లాగు

выу́чивать, вы́учить (*вн.*) 1. (*что-л.*) నేర్చు [కొను]; ~ наизу́сть కంఠస్థం (ముఖస్థం) చేయు 2. (*кого-л.*) (కి) నేర్పించు, నేర్పు; ~ кого́-л. иностра́нному языку́ ఒకరికి విదేశ భాష నేర్పించు, ఒకరికి విదేశ భాషను నేర్పు

выу́чиваться, вы́учиться (*дт. или инф.*) నేర్చుకొను; ~ чита́ть చదువు (చదవడం) నేర్చుకొను; ~ иностра́нному языку́ విదేశ భాష నేర్చుకొను

вы́учить(ся) *сов. см.* выу́чивать(ся)

вы́хватить *сов. см.* выхва́тывать

выхва́тывать, вы́хватить (*вн.*) 1. గుంజుకొను, లాగుకొను; ~ что́-л. из рук у кого́-л. ఒకరి చేతినుంచి గుంజుకొను 2. (*вытаскивать*) లాగు; ~ кинжа́л కత్తి లాగు

выхлопн||о́й *тех.*: ~а́я труба́ శోషణ నాళం (గొట్టం); ~ы́е га́зы శోషణ వాయువులు

вы́ход *м* 1. (*действие*) వైదొలగడం, నిష్క్రమణ (*из организации*); ఉపసంహరణ (*из войны*); విడుదల (*книги, кинокартины*); ~ из соста́ва прави́тельства ప్రభుత్వంనుంచి రాజీనామా చేయు; ~ на сце́ну స్టేజిమీదికి రావడం 2. (*место*) బయటికి దారి 3. *перен.* (*из каких-л. обстоятельств*) గత్యంతరం, బయటపడే మార్గం; ~ из затрудни́тельного положе́ния చిక్కులోనుంచి బయటపడడం

выходи́ть, вы́йти 1. (из *рд.*; *откуда-л.*) (నుంచి) బయటికి వచ్చు (వెళ్ళు); దిగు (*из транспорта*); ~ из до́ма ఇంటినుంచి బయటికి వచ్చు; ~ из по́езда ట్రైన్ దిగు; он не выхо́дит и́з дому అతను ఇల్లు కదలడు 2. *перен.* (из *рд.*; *покидать*) (నుంచి) నిష్క్రమించు, ఉపసంహరించు[కొను], వైదొలగు; (కు) రాజీనామా చేయు 3. (*куда-л.*) బయలుదేరు, వెళ్ళు; ~ на охо́ту వేటకు వెళ్ళు (బయలుదేరు); ~ на прогу́лку షికారు వెళ్ళు; ~ на рабо́ту పని ప్రారంభించు; ~ на у́лицу బయటికి వెళ్ళు (వచ్చు); он вы́шел అతను బయటికి వెళ్ళాడు 4. *перен.* (из *рд.*; *из какого-л. положения, состояния*) బయటపడు; ~ из затрудне́ния ఇబ్బందినుంచి (చిక్కునుంచి) బయటపడు 5. (*быть изданным*) అచ్చు అవు, వెలువడు; кни́га выхо́дит в э́том году́ [ఈ] పుస్తకం ఈ సంవత్సరంలో వెలువడుతోంది 6. (из *рд.*; *получаться*) వచ్చు, అవు; из него́ вы́йдет хоро́ший врач అతను మంచి డాక్టరు అవుతాడు (తయారవుతాడు); ничего́ из э́того не вы́йдет దానివల్ల ఏమీ రాదు, దానివల్ల అయేదీ పెట్టేదీ ఏమీలేదు; из э́того материа́ла пла́тья не вы́йдет ఈ గుడ్డ ఫ్రాకుకు సరిపోదు 7. (*происходить, случаться*) పరిణమించు, ఉత్పన్నమగు; вы́шло совсе́м ина́че అది మరోలా పరిణమించింది 8. (*расходоваться*) ఖర్చు అగు,

అయిపోవు; у меня́ вы́шли все де́ньги నా డబ్బు అంతా ఖర్చైంది (అయిపోయింది, చెల్లింది) 9. *тк. несов.* (на *вн.*; *быть обращённым*) (ఎదురుగా, కి) వుండు; о́кна выхо́дят на юг కిటికీలు దక్షిణపు వేపుకి ఉన్నాయి ◇ ~ победи́телем విజయం పొందు, గెలుచు; ~ за́муж పెళ్లి చేసుకొను (అగు), పెళ్లాడు; ~ в отста́вку (కు) రాజీనామా చేయు; ~ из берего́в ఉప్పొంగు; ~ из дове́рия విశ్వాసం కోల్పోవు (పోగొట్టుకొను); ~ из себя́ మతినిస్థిమితం కోల్పోవు; ~ на пе́нсию రిటైర్ అగు; э́то не выхо́дит у меня́ из головы́ అది నేను మరువలేను; вре́мя вы́шло టైమ్ అయిపోయింది

вы́ходка *ж* పిచ్చి చేష్ట[లు], కుచేష్ట, కొంటెతనం, కొంటెచేష్ట

выходн||о́й 1.: ~а́я дверь బయటికి వెళ్లే దారి 2. (*пра́здничный*) ముస్తాబు; ~о́й костю́м ముస్తాబు సూటు ◇ ~о́й день సెలవు, శెలవు; я сего́дня ~о́й ఈ రోజు నాకు సెలవు

вы́царапать *сов. см.* выцара́пывать

выцара́пывать, вы́царапать (*вн.*) 1. పీకి (పెరికి) వేయు; ~ глаза́ కళ్లు పీకివేయు 2. *перен. разг.* (*с трудом достава́ть*) కష్టంతో సంపాదించు (పొందు) 3. (*изобража́ть чем-л. острым*) గీసి (గీకి) వేయు

вы́цвести *сов. см.* выцвета́ть

выцвета́ть, вы́цвести వర్ణం తప్పు, వివర్ణమగు, పాలిపోవు

вычёркивать, вы́черкнуть (*вн.*) కొట్టివేయు, చెరిపివేయు; ~ кого́-л. из спи́ска జాబితానుంచి ఒకరి పేరు కొట్టివేయు (చెరిపివేయు) ◇ ~ что́-л. из па́мяти దేనినైనా జ్ఞాపకంనుంచి చెరిపివేయు (తుడిచివేయు)

вы́черкнуть *сов. см.* вычёркивать

вы́черпать *сов. см.* вычёрпывать

вычёрпывать, вы́черпнуть (*вн.*): ~ во́ду నీళ్లు బయటికి తోడు

вы́честь *сов. см.* вычита́ть

вы́чет *м* 1. (*де́йствие*) వ్యవకలనం, తీసివేత 2. (*уде́ржанная су́мма*) తగ్గించిన మొత్తం ◇ за ~ом తగ్గితే; за ~ом нало́га оста́нется 100 рубле́й పన్ను తగ్గితే 100 రూబుళ్లు మిగులుతాయి

вычисле́ние *с* లెక్క, గణన, పరికర్మం

вычисли́тельн||ый: ~ый центр కంప్యూటర్ కేంద్రం; ~ая маши́на కంప్యూటర్

вы́числить *сов. см.* вычисля́ть

вычисля́ть, вы́числить (*вн.*) లెక్క పెట్టు (చేయు), లెక్కించు, గణించు

вы́чистить *сов. см.* вычища́ть

вычита́емое *с мат.* వ్యవకలనం, తీసివేయబడిన సంఖ్య

вычита́ни||е *с мат.* తీసివేత; знак ~я తీసివేత గుర్తు

вы́читать *сов. см.* вычи́тывать

вычита́ть, вы́честь (*вн.*) 1. *мат.* తీసివేయు, తక్కువ చేయు 2. (*уде́рживать*) తగ్గించు, తీసివేయు, మినహాయించు; ~ из зарпла́ты జీతంనుంచి తగ్గించు (తీసివేయు)

вычи́тывать, вы́читать *разг.* (*вн.*) చదివి తెలుసుకొను; он вы́читал э́то в газе́те దీన్ని గురించి పత్రికలో చదివి తెలుసుకున్నాడు

вычища́ть, вы́чистить (*вн.*) శుభ్రం (ప్రక్షాళన) చేయు

вы́чурный ఆడంబరమైన

вышвы́ривать, вы́швырнуть *разг.* (*вн.*) 1. విసిరికొట్టు, గిరవాటేయు 2. *перен.* గెంటివేయు, గొట్టు

вы́швырнуть *сов. см.* вышвы́ривать

вы́ше 1. *сравн. ст. к* высо́кий: он ~ меня́ అతను నాకంటె పొడుగైనవాడు, అతను నాకంటె పొడుగు (పొడుగరి); э́тот дом ~ ఈ ఇల్లు మరింత ఎత్తైనది 2. *нареч.* (*сверх чего-л.*) ఎక్కువ; де́ти от семи́ лет и ~ ఏడు ఏళ్లపైబడిన పిల్లలు 3. *предлог* (*рд.*; *за преде́лами*) మించి; температу́ра ~ нуля́ శీతోష్ణం జీరోకి పైన వుంది; э́то ~ мои́х сил ఇది నా శక్తికి మించిన పని ◇ как ска́зано ~ పైవిధంగా చెప్పినది (చెప్పినట్టుగా)

вышеизло́женны||й పైన వివరించబడినది (చెప్పినది); в соотве́тствии с ~м పైమేరకు

вышена́званный పైది, పైన పేర్కొనబడినది

вышестоя́щий ఉన్నత, పైన; ~ о́рган ఉన్నత (పై అధికార) సంస్థ

вышеука́занный *см.* вышена́званный

вышеупомя́нутый *см.* вышена́званный

вышиба́ть, вы́шибить *разг.* (*вн.*) 1. పగలగొట్టు; ~ дверь తలుపు పగలగొట్టు 2. *перен.* (*прогоня́ть*) వెళ్లగొట్టు

вы́шибить *сов. см.* вышиба́ть

вышива́ние *с* (*де́йствие*) బుటాలు వేయడం

вышива́нье *с* (*вещь*) బుటా పని

вышивáть, вы́шить (*вн.*) బుటాలు వేయు

вы́шивка *ж* 1. (*действие*) బుటా పని 2. (*узор*) బుటా, కసీదా

вышин||á *ж* 1. (*высота*) ఎత్తు; ~óй в сто мéтров వంద మీటర్ల ఎత్తు[గల] 2. (*высь*) ఎత్తు, ఆకాశం; орёл парúт в ~é రాబందు ఆకాశంలో ఎత్తుగా ఎగురుతోంది

вы́шить *сов. см.* вышивáть

вы́шка *ж* గోపురం, అట్టడి, అట్టాలకం; сторожевáя ~ కాపలావాడి గోపురం

вы́явить(ся) *сов. см.* выявля́ть(ся)

выявлéние *с* వెల్లడించడం, బయటపెట్టడం; ~ недостáтков లోపాలను బయటపెట్టడం

выявля́ть, вы́явить (*вн.*) 1. వ్యక్తంచేయు, వెల్లడించు; ~ свои́ спосóбности తన శక్తిసామర్థ్యాలు వ్యక్తంచేయు (వెల్లడించు) 2. (*вскрывать*) బయటపెట్టు, వెలికి తీయు; ~ недостáтки లోపాలను బయటపెట్టు

выявля́ться, вы́явиться బయటపడు, వ్యక్తంచేయబడు, వ్యక్తమవుతూ వచ్చు, తేలు

выяснéние *с* కనుక్కోవడం, కనిపెట్టడం, తెలుసుకోవడం

вы́яснить(ся) *сов. см.* выясня́ть(ся)

выясня́ть, вы́яснить (*вн.*) (*узнавать*) కనుక్కొను, తేల్చుకొను, తెలుసుకొను; బయటపెట్టు (*обнаруживать*)

выясня́ться, вы́ясниться తేలు, వెల్లడి అగు, బట్టబయలగు; вы́яснилось, что... ...అని తేలింది

вьетнáмец *м* వియత్నాం దేశస్థుడు

вьетнáмский వియత్నామీస్

вью́га *ж* మంచు తుపాను

вьюк *м* మూత

вью́чн||ый: ~ая лóшадь బరువు మోసే గుర్రం

вью́щийся 1. (*о растениях*) తీగ [మొక్క], వల్లరి, వల్లి 2. (*о волосах*) ఉంగరాల జుట్టు

вя́жущ||ий ఒగరు, వగరు; ~ее веществó ఒగరైన ద్రవ్యం

вязáльн||ый అల్లిక; ~ый крючóк కొంకి సూది; ~ая спи́ца అల్లిక సూది

вязáние *с* 1. (*действие*) అల్లిక 2. (*вещь*) అల్లిక వస్త్రం

вязáть, связáть (*вн.*) 1. (*связывать*) కట్టు, ముడివేయు 2. (*крючком, спицами*) అల్లుకొను

вязáться *несов.* (с *тв.*) (తో) పొసగు, అనుగుణంగా వుండు

вя́зкий 1. బంక, బంకయైన, జిగురుకొన్న, స్నిగ్ధమైన; పిచ్ఛిలమైన (*липкий*); జిగటైన, పిసపిసలాడే (*тягучий*) 2. (*топкий*) బురదగా వున్న

вя́знуть *несов.* దిగబడు; нóги вя́знут в грязи́ కాళ్లు బురదలో దిగబడతాయి

вя́лен||ый వరుగు; ~ая ры́ба వరుగు చేప; ~ое мя́со వరుగు మాంసం

вя́лить, провя́лить (*вн.*) వరుగు (ఎండ) పెట్టు, వరుగు చేయు

вя́лость *ж* మాంద్యం, జడ్డుతనం, మందకొడితనం (*состояние*); సడలిపోవుట (*мышц*)

вя́л||ый 1. (*увядший*) వాడిపోయిన 2. *перен.*: ~ый человéк ఉత్సాహరహితుడు; ~ые мы́шцы సడలిపోయిన కండరాలు

вя́нуть, завя́нуть ఎండిపోవు, వడలు ◇ у́ши вя́нут *разг.* అది వినడానికి రోత (అసహ్యం కలిగిస్తుంది)

Г

гáвань *ж* [ఓడ]రేవు; входи́ть в ~ రేవులో ప్రవేశించు, రేవులోకి వచ్చు

гад *м* 1: ~ы *мн. зоол.* సరీసృపాలు 2. *перен. презр.* నీచుడు

гадáлка *ж* సోదెమ్మ

гадáние *с* 1. (*действие*) సోదె, శకునం, జోస్యం 2. (*предположение*) ఉజ్జాయింపు, ఊహ

гадáть, погадáть 1. (*предсказывать*) జోస్యం (ఎరుక, సోదె) చెప్పు 2. *тк. несов.* (о *пр.*; *предполагать*) ఊహించు, ఉజ్జాయించు, పోల్చుకొను; ~ о чём-л. దేనిమీదనైనా అంచనా వేయు, దేన్ని గురించైనా పోల్చుకొను

гáдить, нагáдить 1. (*о животных, птицах*) మాపివేయు, మురికి చేయు 2. *разг.* (*дт.*; *вредить*) (మీద) కుయుక్తి పన్ను

гáдк||ий నీచమైన, దుష్ట, దూష్యమైన; ~ая погóда పాపిష్ఠి వాతావరణం; ~ие лю́ди దుష్టులు, నీచులు

гадли́вость *ж* అసహ్యత, చీదర, హేయభావం

гадли́в||ый అసహ్యకరమైన; вызывáть ~ое чу́вство అసహ్యాన్ని కలిగించు (పుట్టించు)

гáдост||ь *ж разг.* రోత, చెత్త; он съел какýю-то ~ь అతను ఏదో చెత్త తినేశాడు; говори́ть ~и రోత మాటలు (విషయాలు) చెప్పు; дéлать ~и రోత పని చేయు

гадю́ка *ж зоол.* గడ్డి పాము, మడినాగు

газ *м* **1.** వాయువు; приро́дный ~ సహజ వాయువు; слезоточи́вый ~ బాష్ప వాయువు **2.**: ~ы *мн.* (*в кишечнике*) వాయువులు

газе́та *ж* [వార్తా] పత్రిక; вече́рняя ~ సాయంకాలపు పత్రిక; ежедне́вная ~ దినపత్రిక; у́тренняя ~ ఉదయం పత్రిక ◇ стенна́я ~ గోడ వార్తా పత్రిక

газе́тн||ый పత్రికా; ~ая бума́га అచ్చు కాగితం, న్యూస్‌ప్రింట్; ~ая статья́ పత్రికా వ్యాసం; ~ое сообще́ние పత్రికా వార్త

газе́тчик *м* **1.** *уст.* పత్రికలు అమ్మేవాడు **2.** *разг.* (*сотрудник газеты*) పాత్రికేయుడు

газиро́ванн||ый: ~ая вода́ సోడావాటర్, సోడా పానీయం

газифика́ция *ж* గ్యాసు సౌకర్యం కల్పించడం (లభింప జేయడం)

газифици́ровать *несов.* *и* *сов.* (*вн.*) గ్యాసు సౌకర్యం కల్పించు

га́зов||ый గ్యాస్; ~ая плита́ గ్యాస్ స్టౌ (పొయ్యి)

газогенера́тор *м тех.* గ్యాస్ జనరేటర్ (ఉత్పాదన యంత్రం)

газо́н *м* పచ్చిక బయలు, శాద్వలం

газообра́зный వాయు [రూప]

газопрово́д *м* గ్యాస్ గొట్టం (పైపులైను)

газоубе́жище *с* గ్యాస్‌ప్రూఫ్ షెల్టర్

газохрани́лище *с* గ్యాస్‌హోల్డర్

га́йка *ж* స్క్రూనట్

гала́ктика *ж астр.* నక్షత్ర సమూహం (కూటమి)

галантере́йны||й: ~й магази́н ఫ్యాన్సీ షాపు, చిల్లర సామాన్ల దుకాణం; ~е това́ры చిల్లర సామాన్లు (సరుకులు)

галантере́я *ж собир.* చిల్లర సామాన్లు

гала́нтный మర్యాదగల

галере́я *ж* వసారా, గ్యాలరీ ◇ карти́нная ~ చిత్ర [ప్రదర్శన]శాల

галёрка *ж разг.* **1.** (*места́*) [థియేటరు] గ్యాలరీ **2.** (*публика*) గ్యాలరీ జనం

га́лка *ж* కాకి

галлюцина́ция *ж* భ్రమ, మతి విభ్రమం

гало́п *м тк. ед.* దౌడు, దాట్లువేసి పరుగెత్తుట; поднима́ть ло́шадь в ~ గుర్రాన్ని దౌడు తీయించు

гало́пом *нареч.* **1.** దౌడు; мча́ться ~ దౌడు తీయు **2.** *перен.* తొందర తొందరగా, అతివేగంగా

га́лочк||а *ж разг.* గుర్తు; помеча́ть ~ой что́-л. దేనికైనా గుర్తు పెట్టు

гало́ши *мн.* (*ед.* гало́ша *ж*) [బూట్లపై] రబ్బరు తొడుగులు

га́лстук *м* [నెక్]టై; завя́зывать ~ టైని కట్టు

галу́н *м* జరీ; обшива́ть галуно́м జరీ (సరిగ) వేయు

гальваниза́ция *ж* గాల్వనైజేషన్

гальванизи́ровать *несов.* *и* *сов.* (*вн.*) గాల్వనైజ్ చేయు

гальвано́метр *м* గాల్వనోమిటర్

га́лька *ж* గులకరాయి, సన్న (స్ఫటికపు) రాయి; గులక రాళ్ళు (*собир.*)

гам *м* రొద, అల్లరి, గోలగోల; поднима́ть ~ రొద చేయు

гама́к *м* [చిక్కపు] ఉయ్యాల, ప్రేంఖ

га́мма *ж* *муз.* స్వరక్రమం, స్వరగ్రాహం, సరళి, శ్రేణి

га́мма-лучи́ *мн.* *физ.* గామా కిరణాలు

гангре́на *ж* గాంగ్రీన్

га́нгстер *м* ఖూనీకోరు, దుండగీడు

гара́ж *м* గారేజ్

гаранти́йн||ый: ~ый ремо́нт గ్యారంటీ కాలంలో చేసే మరమ్మతు; ~ый срок గ్యారంటీ కాలం; ~ое письмо́ హామీ పత్రం

гаранти́ровать *несов.* *и* *сов.* (*вн.*) **1.** హామీ కల్పించు; ~ безопа́сность సెక్యూరిటీకి (భద్రతకి)హామీ కల్పించు **2.** (от *рд.*; *ограждать*, *защищать*) (నుంచి) హామీ కల్పించు

гара́нти||я *ж* హామీ; ~я на́ год ఒక సంవత్సరం గ్యారంటీ గల (వున్న); дава́ть ~ю హామీ ఇచ్చు; получа́ть ~ю హామీ పుచ్చుకొను; без ~и హామీ ఇవ్వకుండా (లేకుండా); с ~ей గ్యారంటీ ఉన్న

гардеро́б *м* **1.** (*шкаф*) అల్మారా, బీరువా **2.** (*помещение*) క్లోక్ రూమ్ **3.** (*одежда*) బట్టలు, దుస్తులు

гардеро́бщик *м* క్లోక్ రూమ్ పనివాడు

гарди́на *ж* తెర

гаре́м *м* అంతఃపురం

гармо́ника *ж* అకార్డియన్

гармони́ровать *несов.* (с *тв.*) (కు) సరిపడు, పొసగు

гармони́ст *м* అకార్డియన్ వాయించేవాడు (వాద్యగాడు)

гармони́ческий *см.* гармони́чный

гармони́чн||ый **1.** (*благозвучный*) శ్రావ్యమైన

2. (*соразме́рный*) సమరసమైన, పొందిక వుండే; ~ое разви́тие సమరసమైన (సర్వతోముఖమైన) అభివృద్ధి

гармо́ния *ж* 1. (*благозву́чие*) శ్రావ్యత 2. (*соразме́рность*) సామరస్యం, పొందిక, ఒద్దిక

гармо́нь *ж разг. см.* гармо́ника

гарнизо́н *м* గ్యారిసన్, [నగరపు] సైనిక దళం

гарниту́р *м* సెట్; ме́бельный ~ ఫర్నిచర్ సెట్

гарпу́н *м* ఈటె, పంట్రకోల

гарь *ж*: за́пах га́ри మాడుతున్న (కాలుతున్న) వాసన; па́хнуть ~ю మాడుతున్న వాసన కొట్టు

гаси́ть, загаси́ть, погаси́ть (*вн.*) 1. ఆర్పు, ఆర్పించు, చల్లార్చు (*пла́мя*); ఆర్పివేయు (*электри́чество*) 2. *перен.* (*подавля́ть*) అణచు, చల్లార్చు ◇ ~ долги́ అప్పులు తీర్చు; ~ почто́вую ма́рку స్టాంపు (తపాలబిళ్ల) మీద ముద్రవేయు

га́сн||уть, пога́снуть 1. ఆరు, చల్లారు; пла́мя ~ет నిప్పు ఆరిపోతుంది, మంటలు చల్లారుతున్నాయి; звёзды ~ут నక్షత్రాలు చల్లారుతున్నాయి 2. *перен.* (*исчеза́ть*) మసుగు, అణగు, క్షీణించు; наде́жда ~ет ఆశలు క్షీణించుతున్నాయి (అణగారి పోతున్నాయి)

гастролёр *м* పర్యాటక ప్రదర్శకుడు

гастро́ли *мн.* (*ед.* гастро́ль *ж*) [కళాకారుల] పర్యటన; выезжа́ть на ~ ప్రదర్శన పర్యటనకు వెళ్లు

гастроли́ровать *несов.* ప్రదర్శనలిస్తూ పర్యటించు

гастроно́м *м* (*магази́н*) సూపర్ బజార్, ఆహార పదార్థాల మార్కెట్

гастрономи́чески||й: ~е това́ры తిండి పదార్థాలు

гастроно́мия *ж* (*проду́кты*) తిండి పదార్థాలు

гауптва́хт||а *ж* క్వార్టర్ గార్డ్; сажа́ть на ~у నిర్బంధించు

гаши́ш *м* కంజం, మాదకం, గంజాయి

гвалт *м разг.* గోల, గోలగోల, కోలాహలం; поднима́ть ~ గోలచేయు

гварде́ец *м* గార్డ్స్‌మన్, గార్డ్స్‌దళ సైనికుడు

гварде́йск||ий గార్డ్స్; ~ая часть గార్డ్స్ దళం; ~ое зна́мя గార్డ్స్ జెండా

гва́рдия *ж* గార్డ్స్ దళాలు ◇ Кра́сная ~ *ист.* రెడ్ గార్డ్స్

гвозди́ка I *ж* (*цвето́к*) లవంగం పువ్వు, శ్రీపుష్పం

гвозди́ка II *ж собир.* (*пря́ность*) లవంగం

гвоздь *м* మేకు, చీల; забива́ть ~ మేకు కొట్టు ◇ ~ пробле́мы కీలక విషయం; ~ сезо́на ఆ కాలపు గొప్ప విజయం, కీలకాంశం

где *нареч.* 1. *вопр.* ఎక్కడ, ఏడి, ఏదీ; ~ кни́га? పుస్తకం ఏదీ (ఎక్కడ వుంది)?; ~ он? అతను ఏడి (ఎక్కడ ఉన్నాడు)?; ~ он живёт? అతడు ఎక్కడ?, అతనిది ఏ వూరు?; ~ он сейча́с? అతను ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో? 2. *относ. перево́дится прич. прош. вр. или лекси́чески*: го́род, ~ я роди́лся నేను పుట్టిన ఊరు; ~ попа́ло ఎక్కడోక్కడ

где́-либо *нареч.* ఎక్కడైనా, ఎక్కడనో, ఎక్కడో ఒకచోట

где́-нибудь *нареч. см.* где́-либо

где́-то *нареч.* ఎక్కడో, ఎక్కడనో; ~ в друго́м ме́сте ఎక్కడో మరోక చోటులో; ~ здесь ఇక్కడే ఎక్కడో

гегемо́н *м* నాయకుడు, నాయకత్వం వహించేది

гегемо́ния *ж* ఆధిపత్యం, నాయకత్వం; ~ пролетариа́та శ్రామికవర్గ నాయకత్వం

ге́йзер *м* గీజరు

гекта́р *м* హెక్టార్

гекто́граф *м* హెక్టోగ్రాఫు

ге́лий *м хим.* హీలియం

гемоглоби́н *м* హెమోగ్లోబిన్, రక్తగోళకం

генеалоги́ческ||ий: ~ое де́рево వంశవృక్షం, వంశావళి

генеало́гия *ж* ఇలువరుస, వంశానుచరిత్ర, వంశావళి

гене́зис *м* మూలం, పుట్టుక

генера́л *м* జనరల్, సైనికాధికారి

генера́л-губерна́тор *м* గవర్నర్ జనరల్

генерали́тет *м собир.* జనరల్స్

генера́л-лейтена́нт *м* లెఫ్టినెంట్ జనరల్

генера́л-майо́р *м* మేజర్ జనరల్

генера́л-полко́вник *м* కంనల్ జనరల్

генера́льн||ый 1. (*гла́вный*) ప్రధాన; ~ый дире́ктор జనరల్ మేనేజర్; ~ый ко́нсул కాన్సల్ జనరల్; ~ый прокуро́р ప్రాక్యురేటర్ జనరల్; ~ый секрета́рь ప్రధాన కార్యదర్శి; ~ая ли́ния సాధారణ పంథా 2. (*о́бщий*) సాధారణ; ~ый план సాధారణ పథకం

генера́тор *м* జనరేటర్

гене́тика *ж* జెనెటిక్స్, జనుశ్శాస్త్రం, జీవోత్పత్తి శాస్త్రం

генети́ческий జెనెటిక్, జనన సంబంధమైన; ~ ме́тод జనన వైఖరి

гениа́льность *ж* ప్రతిభ, ప్రజ్ఞ

гениа́льн||ый ప్రతిభావంతమైన, ప్రతిభాయుత; ~ый челове́к ప్రతిభాశాలి; ~ое творе́ние (*о кни́ге*) ప్రతిభావంతమైన రచన

ге́ний *м* 1. (*творческая способность*) ప్రతిభ, ప్రజ్ఞ 2. (*человек*) ప్రతిభాశాలి, ప్రజ్ఞావంతుడు

геноци́д *м* సామూహిక మారణకాండ (జన నిర్మూలన)

ге́ны *мн.* (*ед.* ген *м*) *биол.* జెన్‌లు, జన్యువులు

гео́граф *м* భూగోళశాస్త్రజ్ఞుడు

географи́ческ||ий భౌగోళిక, నైసర్గిక; ~ая ка́рта భౌగోళిక (భూగోళ) పటం; ~ая среда́ భౌగోళిక పరిసరాలు; ~ое положе́ние భౌగోళిక (నైసర్గిక) స్వరూపం

геогра́фия *ж* భూగోళశాస్త్రం; физи́ческая ~ నైసర్గిక భూగోళశాస్త్రం; экономи́ческая ~ ఆర్థిక భూగోళశాస్త్రం

геоде́зия *ж* భూపరిమాణశాస్త్రం

гео́лог *м* భూగర్భ (భూవిజ్ఞాన) శాస్త్రజ్ఞుడు, జియాలజిస్టు

геологи́ческ||ий భౌమ; ~ий пери́од భౌమ యుగం; ~ое строе́ние భౌమ నిర్మాణం; ~ие изыска́ния భౌమ (భూగర్భ) అన్వేషణ (సర్వే)

геоло́гия *ж* భూవిజ్ఞాన (భూగర్భ) శాస్త్రం

геологоразве́дочн||ый: ~ая экспеди́ция భూగర్భ అన్వేషణ (సర్వే)

геометри́ческий జ్యామితీయ, క్షేత్రగణితం, రేఖాగణితం

геоме́трия *ж* జ్యామితిశాస్త్రం, క్షేత్రగణితం, రేఖాగణితం

геофи́зика *ж* భూభౌతికశాస్త్రం

геофизи́ческий భూభౌతిక

гепа́рд *м* చిరుతపులి, సివంగి

герб *м* లాంఛనం; госуда́рственный ~ రాజ్య చిహ్నం (ముద్ర)

ге́рбов||ый రాజ్య, అధికార, స్టాంపు; ~ая бума́га స్టాంపు కాగితం; ~ая ма́рка కోర్టు ఫీజు స్టాంపు; ~ая печа́ть అధికార (రాజ్య) ముద్ర ◇ ~ый сбор రెవిన్యూ స్టాంపు

геркуле́с *м* 1. (*очень сильный человек*) బలవంతుడు, భీమబలుడు 2. (*овсяная крупа*) ఓట్స్ అటుకులు

герма́нски||й జర్మన్ ◇ ~е языки́ జర్మనిక్ భాషలు

гермети́ческ||ий వాయు దిగ్బంధం చేసిన, గాలి చొరబడని; ~ая каби́на గాలి చొరబడని గది; ~ая заку́порка గాలి చొరబడకుండా మూయబడడం

гермети́чный *см.* гермети́ческий

герои́зм *м* వీరత్వం, పరాక్రమం, శౌర్యపరాక్రమాలు

герои́ня *ж* 1. పరాక్రమశాలి అయిన వనిత, వీరవనిత 2. (*книги, фильма и т.п*) కథా నాయిక

герои́чески *нареч.* వీరోచితంగా, పరాక్రమయుతంగా, పరాక్రమవంతంగా

герои́ческ||ий వీర, వీరోచిత[మైన], పరాక్రమవంతమైన; ~ий посту́пок వీరోచిత కృత్యం; ~ое вре́мя వీర యుగం

геро́||й *м* 1. వీరుడు; пасть сме́ртью ~я వీర మరణం చెందు 2. (*книги, фильма и т.п.*) కథానాయకుడు ◇ Геро́й Сове́тского Сою́за సోవియట్ యూనియన్ వీరుడు (వీర బిరుదాంకితుడు); Геро́й Социалисти́ческого Труда́ సోషలిస్టు శ్రమ వీరుడు (వీర బిరుదాంకితుడు)

геро́йский *см.* герои́ческий

геро́йство *с* వీరత్వం, పరాక్రమం, శూరత్వం

ги́бел||ь *ж* నాశం, వినాశం ◇ быть на краю́ ~и ప్రాణాపాయ స్థితిలో వుండు

ги́бельн||ый వినాశకరమైన, హానికరమైన; ~ая поли́тика వినాశకరమైన (హానికరమైన) విధానం; ~ые после́дствия వినాశకర ఫలితాలు

ги́бк||ий 1. వంగునట్టి, వంగెడు, నమ్యమైన; ~ое те́ло వంగునట్టి శరీరం; ~ая про́волока వంగే తీగ 2. *перен.* పట్టువిడుపులుగల, వెసులుబాటుతో కూడిన; ~ая поли́тика పట్టువిడుపులుగల (వెసులుబాటుతో కూడిన) విధానం

ги́бкость *ж* 1. వంగేగుణం, మార్దవం, నమ్యత 2. *перен.* వెసులుబాటు

ги́бл||ый *разг.*: ~ое де́ло దిక్కుమాలిన (హానికరమైన) పని; ~ое ме́сто హానికరమైన స్థలం (చోటు)

ги́бнут||ь *несов.* నశించు, నాశనం చెందు; చచ్చు, నేల కొరుగు (*на поле боя*); цветы́ ~ от моро́за చలితో పువ్వులు నశించిపోతాయి

гибри́д *м* హైబ్రిడ్, సంకరం

гибридиза́ция *ж* సంకరణం, హైబ్రిడ్ జాతిని అభివృద్ధిచేయడం

гига́нт *м* అతి (మహా) కాయుడు ◇ заво́д-~ బ్రహ్మాండమైన ఫాక్టరీ; ~ мы́сли గొప్ప ఆలోచనాపరుడు

гига́нтски||й 1. (*по размеру*) బ్రహ్మాండమైన 2. (*исключительный, чрезвычайный*) అత్యున్నతమైన, బ్రహ్మాండమైన; ~й труд బ్రహ్మాండమైన కృషి ◇ ~ми шага́ми పెద్ద అంగలు వేస్తూ, పెద్ద అంగలమీద

гигие́на *ж* ఆరోగ్య విజ్ఞానం (శాస్త్రం), పారిశుధ్యం; ли́чная ~ వ్యక్తిగత శరీర పారిశుధ్యం

гигиени́чески||й ఆరోగ్య (పారిశుధ్య) సంబంధమైన; ~е мероприя́тия పారిశుధ్య కార్యక్రమం

гигиени́чный *см.* гигиени́ческий

гид *м* మార్గదర్శి, మార్గదర్శకుడు, గైడు

гидравли́ческий హైడ్రాలిక్, ద్రవచాలిత, ద్రవప్రేరిత; ~ пресс హైడ్రాలిక్ ప్రెస్, ద్రవచాలిత నొక్కు యంత్రం

гидрометеороло́гия *ж* హైడ్రోమెటియోరోలొజి

гидрометеоце́нтр *м* వాతావరణ పరిశోధనా కేంద్రం

гидропла́н *м* హైడ్రోప్లేన్

гидросамолёт *м см.* гидропла́н

гидроста́нция *ж* జలవిద్యుత్ కేంద్రం

гидроэлектроста́нция *ж см.* гидроста́нция

гие́на *ж* సివంగి, దుమ్ములగొండి

ги́льза *ж* 1. (*заряда*) తూటా, తోటా 2. (*папиросы*) ముతక కాగితం

гимн *м* 1. గీతం; госуда́рственный ~ జాతీయ గీతం 2. (*хвалебный*) కీర్తన, స్తోత్రం

гимна́ст *м* జిమ్నాస్టు, కసరత్తు చేసేవాడు

гимнастёрка *ж* మిలిటరీ షర్టు (చొక్కా)

гимна́стик||а *ж* వ్యాయామాలు, జిమ్నాస్టిక్స్; лече́бная ~а వ్యాయామ చికిత్స; занима́ться ~ой వ్యాయామం చేయు

гимнасти́ческий||й వ్యాయామ; ~й зал మల్లశాల, వ్యాయామశాల; ~е упражне́ния వ్యాయామాలు

гинеко́лог *м* గైనకాలజిస్టు, స్త్రీలవ్యాధుల నిపుణుడు

гинекологи́ческий||й గైనకాలజికల్; ~е боле́зни గైనకాలజికల్ (స్త్రీ) వ్యాధులు

гинеколо́гия *ж* గైనకాలజీ, స్త్రీవ్యాధి శాస్త్రం

гипе́рбола *ж лит.* అతిశయోక్తి

гипертони́я *ж* అధిక రక్తపు పోటు; బి. పి. (*разг.*)

гипно́з *м* 1. (*состояние*) సమ్మోహితం; быть под ~ом సమ్మోహిత స్థితిలో వుండు 2. (*усыпление внушением*) సమ్మోహన విద్య, హిప్నోసిస్; лечи́ть ~ом సమ్మోహన (వశ్యసుప్తితో) చికిత్స చేయు

гипнотизёр *м* హిప్నాటిస్టు, మెస్మరిస్టు

гипнотизи́ровать, загипнотизи́ровать (*вн.*) సమ్మోహితుడిని చేయు, హిప్నాటైజ్ చేయు

гипноти́ческий: ~ сон సమ్మోహిత స్థితి

гипо́теза *ж* ఊహ, పరికల్పన, సూత్రీకరణ

гиппопота́м *м см.* бегемо́т

гипс *м* 1. (*вещество*) ప్లాస్టర్ ఆఫ్ పారిస్ 2. *мед.* ప్లాస్టర్ [కట్టు]; накла́дывать ~ ప్లాస్టర్ వేయు

ги́псов||ый: ~ая повя́зка గోదంతి (ప్లాస్టర్ ఆఫ్ పారిస్) కట్టు; ~ая статуэ́тка ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహం

гирля́нда *ж* దండ, మాలిక, హారం; ~ из ла́мпочек దీపాల తోరణం; ~ из цвето́в పువ్వుల దండ, పూలహారం

ги́ря *ж* 1. (*весов, часов*) గుండు 2. *спорт.* ముద్గరం

гита́ра *ж* గిటార్

гитари́ст *м* గిటార్ వాయించేవాడు

глав||а́ I 1. *ж уст. см.* голова́ 1; 2. *м и ж* (*руководитель*) అధినేత, నాయకుడు *м*; అధినేత, నాయకురాలు *ж*; ~а́ прави́тельства ప్రభుత్వాధినేత, ప్రభుత్వ నాయకుడు; ~а́ семьи́ కుటుంబ పెద్ద, కుటుంబి; ~а́ учрежде́ния ఆఫీసుకు అధికారి 3. *ж* (*купол*) గోపురశిఖరం ◇ идти́ во ~е́ నాయకత్వాన వుండు, అగ్రభాగాన (అగ్రేసరత్వాన) ఉండు; сиде́ть во ~е́ стола́ ముఖ్య స్థానమందు కూర్చొను; стоя́ть во ~е́ (*руководить*) (కి) నాయకత్వం వహించు

глава́ II *ж* (*раздел*) అధ్యాయం, ప్రకరణం

глава́рь *ж* నాయకుడు

главе́нство *с* అగ్రస్థానం, ఆధిపత్యం, ప్రాధాన్యత

главе́нствовать *несов.* (в *пр.*) (కి) ఆధిపత్యం వహించు; (над *тв.*) (లో) ఆధిపత్యం కలుగు

главнокома́ндующий *м* సేనాధిపతి, కమాండర్ ఇన్ చీఫ్

гла́вн||ый 1. ముఖ్య[మైన], ప్రధాన, మౌలికమైన; ~ый го́род ప్రధాన నగరం, ముఖ్య పట్టణం; ~ый почта́мт కేంద్ర తపాలా ఆఫీసు; ~ая зада́ча మౌలిక (ప్రధాన) కర్తవ్యం; ~ая причи́на ప్రధాన కారణం 2. (*старший по положению*) ప్రధాన, ముఖ్య; ~ый инжене́р చీఫ్ ఇంజనీరు; ~ый мини́стр [шта́та] ముఖ్య మంత్రి; ~ый реда́ктор ప్రధాన సంపాదకుడు 3.: ~ое *в знач. сущ. с* ముఖ్యమైన విషయం; ~ое в том, что... ముఖ్యమైన విషయం ఏమిటంటే... 4. *в знач. вводн. сл.*: а ~ое, он приле́жен ముఖ్యమైనది ఏమిటంటే, అతడు చాలా పట్టుదలగల వాడు

глаго́л *м грам.* క్రియ

глаго́льн||ый క్రియా; ~ая фо́рма క్రియా రూపం

гла́дить (*вн.*) 1. *сов.* вы́гладить, погла́дить (*утюжить*) ఇస్త్రీ చేయు 2. *сов.* погла́дить (*ласкать*) నిమురు, తడువు; ~ кого́-л. по голове́ ఒకరి తల నిమురు

гла́дк||ий 1. చదునైన, సమమైన (*ровный*); నున్న, నున్నని (*тж. о волосах, коже*); నునుపరి (*полированный*); నునుపైన (*о бумаге*) 2. *перен.* సాఫైన, సరళమైన, స్పష్టమైన ◇ ~ая ткань సాదా గుడ్డ

гла́дко *нареч.* 1. నున్నగా; его́ во́лосы бы́ли причёсаны ~ అతని జుట్టు నున్నగా దువ్వివుంది 2. *перен.* సాఫీగా, చక్కగా; ~ говори́ть ధారాళంగా (నట్టులు లేకుండా) మాట్లాడు; всё прошло́ ~ అంతా సవ్యంగా సాగిపోయింది (జరిగింది)

гладь I *ж* (*ровная поверхность*) (అద్దంలాంటి) నునుపు ◇ тишь да ~ శాంతి సామరస్యాలు

гладь II *ж* (*вышивка*) శాటిన్ కుట్టు

глаз *м* **1.** కన్ను, నేత్రం, చక్షువు; поднимáть ~á కన్నెత్తు, కన్నెత్తి చూచు **2.** (*взгляд*) చూపు **3.** (*зрение*) చూపు; вéрный ~ నిశితమైన చూపు; óстрый ~ తీక్ష్ణమైన కన్ను, చురుకైన చూపు; плохúе ~á బలహీనమైన చూపు; пóртить ~á చూపు పాడు చేయు ◇ в ~áх когó-л. ఒకరి దృష్టిలో; за ~á а) (*заочно*) చాటున б) (*с избытком*) బోలెడు; на ~ చూచి [అంచనా వేయు]; на ~áх у когó-л. ఒకరి కండ్ల ఎదుట; с глáзу на ~ ఏకాంతంగా [మాట్లాడు]; дурнóй ~ దృష్టి దోషం; у меня́ ~á разбежáлись నా కళ్లు చెదిరిపోయాయి; дéлать большúе ~á ఆశ్చర్యపడు; закрывáть ~á на чтó-л. దేనికైనా కండ్లు మూసుకొని వూరక వుండు; открывáть ~á комý-л. на чтó-л. దేన్ని గురించైనా ఒకరి కండ్లు విప్పు (తెరచు); проглядéть ~á ఎదురు తెన్నులు చూస్తూ వుండు; хоть ~ вы́коли కన్ను పొడుచుకున్నా కనిపించని చీకటి; కటిక చీకటి, చిమ్మ చీకటి; смотрéть смéрти в ~á ప్రాణగండంలో వుండు; смотрéть во все ~á తేరిపార చూచు; идтú кудá ~á глядя́т చూపు ఎటు పోతే అటు పోవు; на ~á не попадáться комý-л. ఒకరి కండ్ల పడకుండా వుండు; наскóлько хватáет ~ కను చూపు మేరకు; не вéрить своúм ~áм తన కండ్లను నమ్మకపోవు; не моргнýть ~ом తడువుకోకుండా; не смыкáя глаз కళ్లు మూసుకోకుండా; за ним нýжен ~ да ~ అతనిమీద కన్నేసి వుంచాలి (వుండాలి); с глаз долóй — из сéрдца вон *посл.* కనుమరుగైతే మరచిపోతాం

глазнúца *ж* కనుగుంట

глазн||óй: ~óй врач కంటి వైద్యుడు; ~áя болéзнь కంటి వ్యాధి; ~áя больнúца కన్ను ఆస్పత్రి

глазóк *м в разн. знач.* కన్ను; ~ для наблюдéния కన్ను ◇ на ~ చూచి [అంచనా వేయు]

глазомéр *м* నిశితమైన చూపు; у негó хорóший ~ అతనిది నిశితమైన చూపు; у негó плохóй ~ అతనికి నిశితమైన చూపు లేదు

глазýнья *ж* కోడిగుడ్డు వేపుడు, వేయించిన కోడిగుడ్లు

глáнды *мн.* (*ед.* глáнда *ж*) టాన్సిల్స్

гласúт||ь *несов.* చెప్పు, తెలుపు, తెలియజేయు; закóн ~ చట్టంలో ఇలా వుంది (చెప్తుంది)

глáсно *нареч.* బహిరంగంగా, బాహాటంగా

глáсност||ь *ж* బహిరంగం, బాహాటం, గ్లాస్నొస్త్; предавáть ~и నలుగురికీ వెల్లడించు, బహిరంగ పరచు

глáсн||ый I *лингв.* అచ్చు; ~ый звук అచ్చు; ~ая бýква అచ్చు అక్షరం

глáсный II (*открытый, публичный*) బహిరంగ, బాహాటమైన

глашáтай *м* **1.** *ист.* దూత **2.** *перен. высок.* (*провозвестник*) చాటించేవాడు

глéтчер *м см.* леднúк

глúна *ж* బంకమట్టి, బంకమన్ను, జంబాలం

глúнист||ый బంక; ~ая пóчва బంకమట్టి

глúнян||ый మట్టితో చేసిన (తయారైన); ~ый горшóк కుండ, ఆలకి, చట్టి; ~ая посýда మట్టి పాత్రలు

глúссер *м* గ్లైడర్, మోటరుబోటు

глист *м* క్రిమి, పురుగు, పాము

глицерúн *м* గ్లిసరిన్

глобáльн||ый గ్లోబల్, ప్రపంచ в ~ом масштáбе ప్రపంచ స్థాయిలో

глóбус *м* గ్లోబు

глодáть *несов. прям., перен.* (*вн.*) కొరుకు, కొరుక్కు తిను; егó глóжет тоскá అతని మనస్సును బెంగ కొరుకుతోంది

глотáть, глотнýть (*вн.*) [దిగ]మింగు ◇ ~ слёзы ఏడుపు దిగమింగు

глóтк||а *ж* **1.** *анат.* కుత్తుక, కంఠనాళం **2.** *разг.* (*горло*) గొంతు ◇ драть ~у *груб.* అరచు; заткнýть комý-л. ~у *груб.* ఒకరి నోరు మూయించు; кричáть во всю ~у *разг.* అతి పెద్దగా అరచు, గొంతు చించుకొని అరచు

глотнýть *сов. см.* глотáть

глот||óк *м* **1.** (*действие*) గుటక; однúм ~кóм గుటుక్కున, ఒక గుటకలో **2.** (*количество*) గుక్కెడు, ఒక గుక్క, గుటక; ~óк воды́ ఒక గుక్క నీళ్లు, గుక్కెడు నీళ్లు; пить мáленькими ~кáми కొంచెం కొంచెంగా తాగు, సేవించు

глóхнуть *несов.* **1.** *сов.* оглóхнуть చెవిటివాడగు, చెవుడు వచ్చు; он оглóх అతనికి చెవుడు వచ్చింది **2.** *сов.* заглóхнуть (*слабеть, затихать*) అణగి (తగ్గి) పోవు **3.** *сов.* заглóхнуть (*о моторе*) ఆగి పోవు

глýбже *сравн. ст. к* глубóкий *и* глубокó

глубин||á *ж* **1.** లోతు; ~á по колéно మోకాలి బంటి (మోకాళ్లవరకు) లోతు; ~óй в пять мéтров ఐదు మీటర్ల లోతుగల; на ~é дéсять мéтров పది మీటర్ల లోతున; исслéдование морскúх глубúн

సముద్ర గర్భ పరిశోధన; измеря́ть ~у́ లోతు చూచు (తెలుసుకొను) 2. (*место внутри, в середине чего-л.*) నట్టనడి; в ~е́ ко́мнаты గది అవలి కొసన; в ~е́ ле́са నట్టడవిలో 3. *перен.* గంభీరత, ప్రగాఢత; ~а́ ана́лиза విశ్లేషణయొక్క ప్రగాఢత; ~а́ чувств అనుభూతియొక్క ప్రగాఢత ◇ в ~е́ души́ హృదంతరాళంలో; до ~ы́ души́ హృదయపూర్వకంగా

глуби́нн||ый: ~ый райо́н దూర (మారుమూల) ప్రాంతం; ~ая бо́мба పాతాళంలో ప్రయోగించే బాంబు

глубо́к||ий 1. లోతైన; ~ий снег కాళ్ళు దిగబడే మంచు; ~ая ра́на బలమైన గాయం; ~ая река́ లోతైన నది; ~ая таре́лка సూప్ పళ్లెం; ~ое буре́ние లోతైన తవ్వకం 2. *перен.* గాఢ; ~ая симпа́тия గాఢాభిమానం; ~ое изуче́ние గాఢ అధ్యయనం ◇ ~ий вдох పెద్ద ఊపిరి, దీర్ఘ శ్వాసం; ~ий сон మంచి (గాఢ) నిద్ర; ~ий стари́к చాలా ముసలివాడు; ~ий тра́ур ప్రగాఢ సంతాపం; ~ая дре́вность అతి పురాతన కాలం; ~ое молча́ние గాఢ మౌనం; ~ие ко́рни లోతుగా పారిన వేళ్ళు; ~ой зимо́й నడిశీతా కాలంలో; дожи́ть до ~ой ста́рости చాలా కాలం బతుకు; до ~ой но́чи రాత్రి పొద్దుపోయిన దాకా

глубоко́ *нареч.* 1. లోతుగా; ~ ныря́ть మునిగి నిండా లోతుకు వెళ్ళు; засо́вывать ру́ку ~ в отве́рстие బొక్కలో చేతిని నిండా లోనికి దూర్చు 2. *перен.* గాఢంగా, ప్రగాఢంగా (*основательно*); మహా, చాలా (*очень*); ~ заду́маться ఆలోచనలో మునిగిపోవు; ~ изуча́ть గాఢంగా అధ్యయనం చేయు; ~ страда́ть మహా బాధపడు; ~ укорени́вшийся లోతుగా వేళ్ళు పారిన; я ~ опеча́лен నేను చాలా విచారిస్తున్నాను 3. *в знач. сказ.* లోతు[గా వుంది]; здесь ~ ఇక్కడ చాలా లోతు[గా వుంది] ◇ ~ вздыха́ть నిట్టూర్చు

глубокомы́сленн||ый 1. (*полный глубоких мыслей*) భావపూరితమైన 2. (*сосредоточенный*) గంభీర; с ~ым ви́дом గంభీర వైఖరితో

глубокомы́слие *с* గంభీరత, గాంభీర్యం

глубокоуважа́емый (*обращение*) అయ్యా, గారు; ~ това́рищ Петро́в గౌరవనీయమైన కామ్రేడ్ పెత్రోవ్‌గారు

глубоча́йший *превосх. ст. к* глубо́кий

глубь *ж см.* глубина́ 1, 2

глуми́ться *несов.* (над *тв.*) అపహాస్యం (యెగతాళి) చేయు, వెక్కిరించు

глумле́ние *с* అపహాస్యం, వెక్కిరింపు, అవమాన పరచడం

глупе́ть, поглупе́ть తెలివి తప్పు, బుద్ధిహీనుడగు, మూఢుడగు

глупе́ц *м* మతిలేనివాడు, మూఢుడు, మందబుద్ధి

глупи́ть *несов. разг.* పిచ్చి పని చేయు; не глупи́! పిచ్చి పనులు వద్దు!

глу́по *нареч.* **1.:** поступа́ть ~ తెలివితక్కువ పని చేయు 2. *в знач. сказ.*: э́то ~ ఇది తెలివితక్కువ (అవివేకం)

глу́пост||ь *ж* 1. (*свойство*) అవివేకం, మూఢత్వం, మడ్డితనం 2. *разг.* తెలివిమాలిన పని (*поступок*); తెలివి తక్కువ మాటలు (*слова*); болта́ть ~и అర్థంలేని మాటలు వాగు; не де́лай ~ей తెలివితక్కువ పనులు చేయకు, మతిలేని పని చేయకు

глу́п||ый 1. (*умственно ограниченный*) తెలివి తక్కువ, తెలివిమాలిన, మూర్ఖుడైన 2. *разг.* (*несведущий — о молодых существах*) తెలివిలేని, అమాయికపు; ~ый щено́к అమాయికపు కుక్కపిల్ల 3. *в знач. сущ. м* తెలివిపరుడివే *м*, పిచ్చినాగమ్మా, నీ తలకాయ *ж* 4. (*лишённый разумной содержательности*) తెలివి మాలిన; ~ая шу́тка తెలివిమాలిన హాస్యం ◇ он то́же не глупе́е её ≅ ఆమెకంటె వీడు ఏమీ తక్కువ తిన లేదు; попада́ть в ~ое положе́ние గడ్డి తిను

глух||о́й 1. (*лишённый слуха*) చెవుడు, చెవిటి 2. *в знач. сущ. м* చెవిటివాడు, బధిరుడు 3. *перен.*: остава́ться ~и́м к чему́-л. ఏదో ఒకటి పెడచెవిని పెట్టు 4. (*приглушённый, неясный*) అస్పష్టమైన; ~о́й го́лос కఠోర కంఠస్వరం; ~о́й звук అస్పష్టమైన ధ్వని 5. *перен.* (*смутный*) అస్పష్టమైన 6. (*отдалённый*) మూల; ~а́я дере́вня మారుమూల గ్రామం 7. (*пустынный, тихий*) నిర్జనమైన; ~о́й переу́лок నిర్జనమైన సందు ◇ ~о́й забо́р పట్టి ప్రహరీగోడ; ~а́я стена́ ద్వారాలు కిటికీలులేని గోడ; ~о́й лес దట్టమైన అడవి; ~о́й звук *лингв.* శ్వాస హల్లు; ~а́я ночь చిమ్మచీకటి రాత్రి

глухонемо́й 1. చెవిటిమూగ 2. *в знач. сущ. м* చెవిటిమూగవాడు

глухота́ *ж* చెవుడు, బధిరత్వం

глуши́тель *м тех.* సైలెన్సర్

глуши́ть *несов.* (*вн.*) 1. అణుచు; ~ зву́ки ధ్వనులు అణుచు 2. (*мешать росту*) పెరుగుదల నిరోధించు అణుచు 3. *перен.* (*подавлять*) అణుచు; ~ инициати́ву చొరవను అణుచు ◇ ~ мото́р ఇంజనును ఆపివేయు

глушь *ж* **1.:** лесна́я ~ కారడవి; ~ са́да దట్టమైన తోట 2. (*захолустье*) మూల కొన, మారుమూల

глы́ба *ж* బండ, చట్టు; ~ льда మంచుబండ; ка́менная ~ రాతిబండ

глюко́за *ж* గ్లూకోజ్, ద్రాక్షచక్కెర

гляде́ть, погляде́ть 1. (в, на *вн.*) చూచు; ~ на кого́-л. ఒకరి వైపు (కేసి) చూచు; ~ из окна́ на у́лицу కిటికీలోనుంచి బయటికి చూచు; ~ широко́ раскры́тыми глаза́ми తేరిపార చూచు 2. (в, на *вн.*; *быть обращённым в какую-л. сторону*) వైపుకి ఉండు, ఎదురుగా ఉండు 3. *разг.* (за *тв.*; *присматривать*) చూసుకొను; ~ за ке́м-л. ఒకరిని జాగ్రత్తగా చూసుకొను; ~ за поря́дком సరిగా వుందో లేదో చూచు, సరిగ్గా వుండేలా చూచు, శాంతి భద్రతలు చూచు (కాపాడు) ◇ ~ в о́ба *разг.* అప్రమత్తతతో (జాగ్రత్తగా) వుండు; ~ сквозь па́льцы నిర్లక్ష్యం చేయు; он того́ и гляди́ упадёт అతడు పడిపోయేటట్టు ఉన్నాడు; на́ ночь гля́дя ఇంత రాత్రివేళ

гляде́ться, погляде́ться: ~ в зе́ркало చూసుకొను

гля́нец *м* నునుపు, మెరుగు, తళుకుబెళుకులు; наводи́ть ~ *прям.*, *перен.* మెరుగుపెట్టు

гля́нуть *сов. разг.* (на *вн.*) (వైపు) ఒక చూపు చూచు, చూపు విసురు

глянцеви́тый *см.* гля́нцевый

гля́нцев||ый నున్నటి, నునుపైన; ~ая бума́га నునుపైన (గ్లేజు, నున్నటి) కాగితం

гнать, погна́ть (*вн.*) 1. తోలు, తరుము; ~ ста́до మందను తోలు; ве́тер го́нит ту́чи గాలి మేఘాలను తోలుతోంది 2. (*понуждать к быстрому движению*) తొందరపెట్టు, తొందరగా నడుపు; ~ автомаши́ну కారు తొందరగా నడుపు (తోలు); ~ ло́шадь గుర్రాన్ని తొందరగా పరుగెత్తించు 3. (*преследовать зверя*) తరుము 4. (*выгонять*) వెళ్లగొట్టు, తరిమివేయు 5. (*добывать перегонкой*) బట్టీపట్టు, స్వేదన క్రియ జరుపు; ~ спирт సారా బట్టీపట్టు

гна́ться, погна́ться (за *тв.*) 1. వెంట తరుము, వెంబడించు; соба́ка го́нится за во́лком కుక్క తోడేలును వెంట తరుముతున్నది 2. *разг.* (*стремиться к чему-л.*) కోరు, (కోసం) ప్రయత్నించు; ~ за деньга́ми ధనంకోసం ప్రయత్నించు; ~ за мо́дой ఫేషనబుల్‌గా ఉండడానికి ప్రయత్నించు; ~ за сла́вой ప్రఖ్యాతి కోరు

гнев *м* కోపం, కోపావేశం, ఆగ్రహం, దురాగ్రహం; вспы́шка ~а కోపావేశం; быть в ~е కోపంగా వుండు, ఆగ్రహించు; смени́ть ~ на ми́лость జాలి తలచు (తలచి క్షమించు)

гне́вно *нареч.* కోపంగా, కోపంతో, కొరకొర

гне́вный కోపంగా వున్న, క్రుద్ధ, ఉగ్రమైన

гнезди́ться *несов.* 1. (*о птицах*) గూడు కట్టుకొను 2. *перен.* (*корениться*) స్థిరపడి (వేరూని, వేరుపారి) వుండు

гнездо́ *с прям.*, *перен.* గూడు; пти́чье ~ పక్షి గూడు; воровско́е ~ బందిపోటుదొంగ గూడు

гнёт *м* 1. (*тяжесть, груз*) బరువు 2. (*угнетение*) పీడనం, ఒత్తిడి; находи́ться под ~ом పీడనం (ఒత్తిడి) కింద వుండు

гнету́щ||ий పీడించే, బాధాకరమైన; ~ее впечатле́ние బాధాకరమైన అనుభూతి; ~ее настрое́ние అతివేదన, మనోవేదన, మానసిక బాధ

гние́ние *с* కుళ్లుట, పుచ్చిపోవడం

гнил||о́й 1. కుళ్లిన, పుచ్చిన, పుప్పి; ~о́й оре́х పుప్పి (పుచ్చిన) విత్తు; ~о́е де́рево కుళ్లిన చెట్టు; ~ы́е зу́бы పుప్పి పళ్లు 2. *перен.* (*порченый*) కుళ్లి (చెడి) పోయిన ◇ ~а́я пого́да రొచ్చు వాతావరణం

гниль *ж* కుళ్లి (చెడి) పోయినది

гнить, сгнить కుళ్లి (పుచ్చి) పోవు

гнои́ть, сгнои́ть (*вн.*) కుళ్లపెట్టు ◇ ~ в тюрьме́ జైలులో మగ్గబెట్టు

гнои́ться *несов.* చీము పట్టు (పోయు)

гной *м* చీము, రసి

гнойни́к *м* పుండు, వ్రణం

гно́йн||ый చీముపట్టిన; ~ая ра́на చీముపట్టిన గాయం

гносеологи́ческий జ్ఞాన (ప్రజ్ఞాన) సిద్ధాంత

гносеоло́гия *ж* జ్ఞాన (ప్రజ్ఞాన) సిద్ధాంతం

гнуса́вить *несов.* ముక్కుతో మాట్లాడు, నంగు

гнуса́вый ముక్కుతో మాట్లాడే, నంగి; ~ го́лос ముక్కు (నంగి) మాట

гну́сность *ж* అతి దుష్ట చర్య

гну́сн||ый దుష్ట; ~ый посту́пок దుష్ట చర్య; ~ые слова́ దుష్ట పదాలు

гнуть *несов.* (*вн.*) 1. వంచు, మడచు; ве́тер гнёт дере́вья గాలి చెట్లను వంచుతున్నది 2. *разг.* (к *дт.*; *клонить*): ~ своё తను పట్టినకుందేటికి మూడే కాళ్లు అను; куда́ вы гнёте? మీ ఉద్దేశమేమిటి? ◇ ~ спи́ну (горб) నడుం (వీపు) విరుచుకొను; ~ ше́ю (спи́ну) пе́ред ке́м-л. ఒకరికి లొంగి వుండు

гну́ться *несов.* 1. వంగు, మడగు, వాలు, ఒరగు 2. (*обладать гибкостью*) వంగే గుణం కలిగివుండు

гнуша́||ться, погнуша́ться (*тв., рд. или инф.*) (పైన) చీదరపడు, (మీద, పట్ల) హేయపడు, చీదరించుకొను; он не ~ется никаки́ми сре́дствами అతను ఏ పద్ధతులకైనా ఒడబడతాడు

го́вор *м* **1.** (*звуки разговора*) మాటలు, కంఠస్వరం **2.** (*манера произношения*) ఉచ్చారణ **3.** (*разновидность диалекта*) డైలెక్ట్, మాండలికం

говор||и́ть, сказа́ть 1. *тк. несов.* మాట్లాడు; ~и́ть по-ру́сски రష్యన్ మాట్లాడు; ребёнок ещё не уме́ет ~и́ть బిడ్డకు ఇంకా మాటలు రావు **2.** (*разговаривать*) మాట్లాడు; ~и́ть по телефо́ну టెలిఫోన్‌లో మాట్లాడు; кто ~и́т? మీరు ఎవరండి? **3.** (*вн., о пр.; сообщать; высказывать мнение*) మాట్లాడు, చెప్పు, అను; ~и́ть пра́вду సత్యం (నిజం) చెప్పు; ~и́ть речь ప్రసంగించు, ప్రసంగం చేయు, ఉపన్యసించు; ~и́ть о поли́тике రాజకీయాలను గురించి మాట్లాడు (చెప్పు); ~и́ть по секре́ту చెవిలో చెప్పు; пыта́ться ~и́ть నోరు ఎత్తు **4.** *тк. несов.* (*с тв.; беседовать*) మాట్లాడు, ముచ్చటించు, సంభాషించు; ~и́ть с дру́гом స్నేహితునితో మాట్లాడు **5.** *тк. несов.* (*о пр.; свидетельствовать*) చెప్పు; э́то ~и́т в его́ по́льзу ఇది అతనికి అనుకూలం; э́то ~и́т о том, что... ఇది... గురించి చెబుతోంది ◇ ~и́т Москва́ ఇది మాస్కో రేడియో; ~я́т, что он прие́хал అతడు వస్తాడట; легко́ ~и́ть చెప్పడం తేలికే; фа́кты ~я́т са́ми за себя́ వాస్తవాలే తెలుపుతాయి (వెల్లడిస్తాయి); э́то ~и́т само́ за себя́ ఇది స్వయం విదితమే; ина́че ~я́ మరోలా (మరొక విధంగా) చెప్పాలంటే; коро́че ~я́ క్లుప్తంగా చెప్పాలంటే; по пра́вде ~я́ నిజం చెప్పాలంటే

говори́т||ься *несов.* చెప్పబడు; в кни́ге ~ся పుస్తకంలో చెప్పబడుతోంది ◇ как ~ся అన్నట్టు, అన్నట్లు

говорли́вый వదరుబోతైన; ~ челове́к వదరుబోతు, వాగుడు పిట్ట

говя́дина *ж* బీఫ్, గోమాంసం, గొడ్డుమాంసం

говя́ж||ий గో; ~ье са́ло గోవు కొవ్వు; ~ьи котле́ты గో మాంసపు కట్లెట్లు

гогота́ть *несов.* **1.** (*о гусях*) క్లక్-క్లక్ మను, అరచు **2.** *разг.* (*хохотать*) పకపక నవ్వు

год *ж* **1.** ఏడు, సంవత్సరం, వర్షం, సాలు; ~ тому́ наза́д ఒక సంవత్సరం క్రితం; бюдже́тный ~ ఆర్థిక సంవత్సరం; отчётный ~ సమీక్షిస్తున్న (నివేదిక) సంవత్సరం; позапро́шлый ~ ముందటేడు; теку́щий ~ ఈ ఏడు; хозя́йственный ~ ఆర్థిక సంవత్సరం; времена́ ~а రుతువులు; в бу́дущем ~у́ వచ్చే సంవత్సరంలో (ఏడు); в наступа́ющем ~у́ రాబోయే సంవత్సరంలో; в про́шлом ~у́ గత (పోయిన) సంవత్సరంలో, నిరుడు; раз в ~ ఏటా (సంవత్సరానికి) ఒక మాటు; че́рез ~ ఒక సంవత్సరంలో (సంవత్సరం తరువాత); кото́рый ему́ ~? అతని వయస్సు?; ему́ два ~а వాడికి రెండేళ్ళు నిండాయి; ему́ пошёл пя́тый ~ వాడికి ఐదో ఏడు **2.:** ~ы *мн.* (*период времени*) కాలం; де́тские ~ы చిన్నతనం; в ста́рые ~ы పాత కాలంలో, పోయిన (గడచిన) కాలంలో **3.:** ~ы *мн.* (*возраст*) వయస్సు; в мои́ ~ы నా వయస్సులో; не по ~а́м వయస్సు మించిన; он в ~а́х అతను ముసలి వాడైనాడు, అతను వయస్సు పెరిగినవాడు (నిండినవాడు); с ~а́ми వయస్సు నిండిన (పెరిగిన) కొద్దీ ◇ кру́глый ~ సంవత్సరం (ఏడాది) పొడుగునా, ఏడాది అంతా; Но́вый ~ నూతన సంవత్సరాది; ఉగాది (*по лунному календарю*); с Но́вым ~ом! నూతన సంవత్సరాది శుభాకాంక్షలు!; ~ от го́да ఆ ఏటి కా యేడు; из го́да в ~ ఏటేటా, ప్రతి ఏడూ; бе́з году неде́ля కొద్ది రోజులు మాత్రమే

года́ми *нареч.* ఏళ్ల తరబడి

годи́т||ься *несов.* (для *рд.*) **1.** పనికి వచ్చు, (కి) తగు, పొసగు; э́та бума́га ~ся ఈ కాగితం పనికి వస్తుంది **2.** (*быть впору*) సరిపోవు, అమరు; э́то пальто́ мне не ~ся ఈ కోటు నాకు సరిపోదు (అమరదు); э́та шля́па мне ~ся ఈ టోపీ నాకు సరిపోతుంది (అమరుతుంది) ◇ никуда́ не ~ся ఏమీ పనికి రాదు

годи́чн||ый 1. సంవత్సర, సాంవత్సరిక, వార్షిక; ~ый компле́кт газе́т ఒక సంవత్సరపు పత్రికలు; ~ый срок ఒక సంవత్సర కాలం **2.** (*бывающий раз в год*) వార్షిక, సాలీనా; ~ый отчёт వార్షిక (సాంవత్సరిక) నివేదిక; ~ое собра́ние వార్షిక సభ

го́дность *ж* అనువు, అర్హత, తగియుండుట, యుక్తత

го́дный తగిన, అర్హమైన; చెల్లు, పనికివచ్చే (*о билете, документе*); ~ для еды́ తిన తగిన, భోజనార్హమైన; ~ для питья́ పేయమైన; ~ к вое́нной слу́жбе సైనిక సేవకు అర్హుడైన; ни на что́ не ~ దేనికీ (ఎందుకూ) పనికి రాదు

годова́лый ఒక ఏడాది; ~ ребёнок ఒక ఏడాది బిడ్డ

годов||о́й 1. (*за год*) వార్షిక, సాలుసరి; ~а́я температу́ра వార్షిక టెంపరేచర్ **2.** (*на год*) వార్షిక; ~о́й план వార్షిక ప్రణాళిక

годовщи́на *ж* వార్షికోత్సవం, స్మారకోత్సవం, జయంతి (*со дня рождения*); వర్ధంతి (*со дня смерти*); ~ Вели́кой Октя́брьской социалисти́ческой револю́ции అక్టోబరు సోషలిస్టు మహా విప్లవ వార్షికోత్సవం; деся́тая ~ со дня сме́рти పదవ వర్ధంతి

гол *м* గోలు; забива́ть ~ గోలు కొట్టు (వేయు)

го́лень *ж* ముంగాలు

голов||а́ *ж* 1. తల, తలకాయ; у него́ боли́т ~а́ అతనికి తల నొప్పి వచ్చింది; у него́ кру́жится ~а́ అతనికి కళ్ళు తిరుగుతున్నాయి; с непокры́той ~о́й తలమీద ఏమీ లేకుండా 2. (*единица счёта скота*): сто голо́в ове́ц ఒక వంద గొర్రెలు 3. *перен.* (*ум, рассудок*) బుద్ధి, మనస్సు; све́тлая ~а́ తెలివైనవాడు, బుద్ధిశాలి; вот э́то ~а́! తెలివిగల బుర్ర! 4. *разг.* (*руководитель*) అధికారి, అధిపతి 5. *перен.* (*передняя часть*) ముందు భాగం; ~а́ коло́нны ఊరేగింపు ముందు భాగం ◇ ~а́ сыру జున్ను ముద్ద (అచ్చు); горя́чая ~а́ తొందరపాటు మనిషి, ఉద్రేకి; в пе́рвую го́лову ప్రప్రథమంగా; на све́жую го́лову తాజా బుద్ధితో; очертя́ го́лову వెనకా ముందూ యోచించక (ఆలోచించక); че́рез го́лову кого́-л. ఒకరిని తప్పించి; бежа́ть сломя́ го́лову పులి తరుముకు వస్తున్నట్లు పరుగెత్తు; быть на́ голову вы́ше кого́-л. ఒకరి తల దన్ను; вали́ть с больно́й ~ы́ на здоро́вую తన తప్పు ఇంకొకరిమీద మోపు; вбить себе́ в го́лову బుర్రలోకి ఎక్కించుకొను; вскружи́ть кому́-л. го́лову ఒకరి తల తిప్పు; выдава́ть себя́ с ~о́й పూర్తిగా బైటపడు; вы́кинуть из ~ы́ మనస్సునుంచి తోలివేయు; дава́ть го́лову на отсече́ние ప్రాణం ఒడ్డు; де́лать что́-л. на свою́ го́лову *разг.* నష్టం కలిగించుకొను (చేసుకొను); забира́ть что́-л. в го́лову *разг.* ఏదైనా తలకి ఎక్కించుకొను; осма́тривать кого́-л. с ~ы́ до ног ఒకరిని యెగాదిగా (నిలువెల్లా) చూచు; ве́шать го́лову కుంగిపోవు, నిరాశచెందు; теря́ть го́лову ఒళ్ళు మరచిపోవు; ударя́ть в го́лову తలకెక్కు; у меня́ ~а́ идёт кру́гом నా తల తిరిగిపోతోంది; э́то не выхо́дит у меня́ из ~ы́ నేను దానిని నా మనస్సునుంచి తొలగించడంలేదు; э́то никогда́ не приходи́ло мне в го́лову ఇది నాకు తోచలేదు; вооружён с ~ы́ до ног ఆపాదమస్తకం (తల మునకగా) సాయుధమై వుండు

голова́стик *м зоол.* చిరుకప్ప, తల(తోక) కప్ప

голове́шка *ж* కొరివి, కొరవి, కడకొరవి

голо́вка *ж* 1. *уменьш. к* голова́ 2. (*булавки и т.п.*) తల; ~ гвоздя́ మేకుతల 3. (*лука, чеснока*) గడ్డ; ~ лу́ка ఉల్లిగడ్డ

головн||о́й 1. తల; ~а́я боль తలనొప్పి ~о́й мозг మెదడు 2. (*передний*) అగ్ర; ~о́й отря́д అగ్రదళం 3. (*руководящий, главный*) ప్రధాన; ~о́е предприя́тие [ఒక] పరిశ్రమలో ప్రధాన సంస్థ

головня́ *ж см.* голове́шка

головокруже́ние *с* తలతిప్పడం, కండ్లు తిరగడం, తల తిప్పు; чу́вствовать (испы́тывать) ~ కళ్ళు తిరుగుతున్నాయి, తల తిరుగుతోంది

головокружи́тельн||ый 1. కండ్లు (కళ్ళు) తిరిగే; ~ая высота́ కండ్లు గిరగిర తిరిగేటంత ఎత్తు 2. *перен.*: ~ый успе́х తలతిరిగే విజయం

головоло́мка *ж* పజిల్, కిటుకు

головомо́йк||а *ж разг.* చీవాట్లు పెట్టడం; задава́ть кому́-л. ~у ఒకరిని చీవాట్లు పెట్టు; получа́ть ~у చీవాట్లు తిను

головоре́з *м разг.* 1. (*сорвиголова*) సాహసికుడు, తెంపరి 2. (*бандит, хулиган*) కసాయివాడు

го́лод *м* 1. ఆకలి[మంట], క్షుద్బాధ; испы́тывать ~ ఆకలిగొను, ఆకలితో మాడు; утоля́ть ~ ఆకలి తీర్చుకొను 2. (*длительное недоедание*) ఆకలి; умере́ть с ~у ఆకలితో చచ్చు 3. (*народное бедствие*) కరువు, క్షామం, దుర్భిక్షం 4. *перен.* (*недостаток*) కరువు, కొరత; валю́тный ~ ద్రవ్య కరువు; кни́жный ~ పుస్తకాల కొరత (అభావం)

голода́ть *несов.* 1. ఆకలితో మాడు, క్షుద్బాధకి గురి అగు 2. (*воздерживаться от пищи*) పస్తుండు, ఉపవాసం చేయు; నిరశన వ్రతం పూను (*в знак протеста*)

голода́ющий 1. క్షుధార్త, ఆకలితో మాడుతున్న 2. *в знач. сущ. м* క్షుధార్తుడు, క్షుత్పీడితుడు

голо́дн||ый 1. ఆకలిగొన్న; ~ый челове́к ఆకలిగొన్న (క్షుత్పీడిత) మనిషి; я го́лоден నాకు ఆకలి వేసింది 2. (*вызванный голодом*): ~ая смерть ఆకలి చావు; умира́ть ~ой сме́ртью పస్తులతో చచ్చిపోవు 3. (*неурожайный*): ~ый год కరువు సంవత్సరం; ~ый край కరువు (గొడ్డు పోయిన, పంటలు పండని) ప్రాంతం

голодо́вк||а *ж* 1. నిరాహార దీక్ష, ఉపవాసం; объявля́ть ~у నిరాహార దీక్ష ప్రకటించు 2. *разг. см.* го́лод 2

гололёд *м разг. см.* гололе́дица

гололе́дица *ж* గడ్డమంచుతో కప్పిన జారుడు నేల; на доро́ге ~ రోడ్డు జారుడుగా వుంది

го́лос *м* 1. కంఠం, కంఠస్వరం, గొంతు, గొంతుక; గాత్రం (*певца*); теря́ть ~ గొంతు కోల్పోవు 2. *муз.* గానం, గాత్రం; на́ два ~а జంట గాత్రం 3. *перен.* (*мнение*) అభిప్రాయం; ~ наро́да ప్రజాభిప్రాయం 4. (*на выборах и т.п*) ఓటు; голоса́ избира́телей ఓట్లు; голоса́ за и про́тив అనుకూలంగా ప్రతికూలంగా వచ్చిన ఓట్లు; пра́во ~а ఓటు హక్కు; совеща́тельный ~ సలహా (మాట్లాడే) హక్కు; отдава́ть голоса́ за кого́-л. ఒకరికి ఓటు చేయు ◇ петь (говори́ть) с чужо́го ~а ఇతరులు పాడిన పాట పాడు, ఇతరుల మాటలు వల్లించు; быть в ~е గాత్రం ఒడుపులో వుండు; поднима́ть ~ в защи́ту чего́-л. దేని రక్షణకైనా గొంతెత్తు; в оди́н ~ ముక్త కంఠంతో, ఏక గ్రీవంగా

голосло́вно *нареч.* రుజువులేనిదిగా, నిరాధారంగా

голосло́вн||ый రుజువులేని, నిరాధార; ~ое обвине́ние అపనింద, నిరాధార (రుజువులేని) ఆరోపణ (ఆక్షేపణ)

голосова́ни||е *с* ఓటింగు, పోలింగు; откры́тое ~е చేతులు ఎత్తే ఓటింగు; прямо́е ~е ప్రత్యక్ష ఓటింగు; та́йное ~е రహస్య ఓటింగు; возде́рживаться от ~я ఓటింగులో పాల్గొనడం లేదు; проводи́ть ~е ఓటింగు జరుపు; ста́вить на ~е ఓటుకు (వోటింగుకు) పెట్టు

голосова́ть, проголосова́ть 1. (за *вн.*) (కి) ఓటు చేయు; పోలింగులో పాల్గొను (*участвовать в выборах*); ~ за кандида́та అభ్యర్థికి ఓటు చేయు (ఇచ్చు); ~ за чьё-л. предложе́ние ఒకరి ప్రతిపాదనకు ఓటు చేయు 2. (*вн.*; *ставить на голосование*) ఓటుకి పెట్టు

голосов||о́й స్వర, గాత్ర; ~ы́е свя́зки *анат.* స్వరతంతువులు

голубо́й నీలి

го́лубь *м* పావురం ◇ ~ ми́ра శాంతి పావురం

девяностоле́тний 1. (*о сроке*) తొంభై సంవత్సరాల 2. (*о возрасте*) తొంభై ఏళ్ల వయస్సు[గల]

девяно́ст||ый *числ.* తొంబదవ; ~ый но́мер తొంభయ్యవ నంబరు, నంబరు తొంభై; ~ые го́ды తొంభై దశకపు సంవత్సరాలు

де́вятеро *числ. собир.*: ~ бра́тьев తొమ్మండుగురు (తొమ్మిది మంది) అన్నదమ్ములు; ~ су́ток తొమ్మిది రోజులు (రాత్రింబవళ్లు)

девятиле́тний 1. (*о сроке*) తొమ్మిది సంవత్సరాల 2. (*о возрасте*) తొమ్మిదేళ్ల వయస్సు[గల]

девятисо́тый *числ.* తొమ్మిది వందలవ, తొమ్మన్నూటవ

девя́тка *ж* 1. (*цифра*) తొమ్మిది, నవకం 2. *карт.* తొమ్మిది

девятна́дцатый *числ.* పంధొమ్మిదవ

девятна́дцать *числ.* పంధొమ్మిది; ~ челове́к పంధొమ్మిది మంది

девя́т||ый *числ.* తొమ్మిదవ; ~ый час ఎనిమిది దాటింది; ~ая страни́ца తొమ్మిదవ పుట; ~ая часть తొమ్మిదింట ఒక భాగం, తొమ్మిదవ వంతు; ~ое ию́ля జూలై తొమ్మిదవ తేదీన; в ~ом часу́ ఎనిమిది తరువాత

де́вять *числ.* తొమ్మిది; ~ деся́тых పదింట తొమ్మిది వంతులు; ~ челове́к తొమ్మిది మంది

девятьсо́т *числ.* తొమ్మిది వందలు, తొమ్మన్నూరు

де́вятью *нареч.*: ~ пять — со́рок пять తొమ్మిది అయిదులు నలభై ఐదు

дегаза́ция *ж* కాలుష్య నిర్మూలన

дегенера́т *м* బుద్ధిహీనుడు

дегенера́ция *ж* క్షీణదశ, హీన (పతన) స్థితి

дегенери́ровать *несов. и сов.* క్షీణించు, పతనమై పోవు

дёготь *м* తారు

деградáция *ж* అధోగతి, క్షీణించడం, పతనావస్థ

деградúровать *несов. и сов.* న్యూనత (పతనం) చెందు, క్షీణించు

дед *м* 1. తల్లితండ్రి, మాతామహుడు (*со стороны матери*); తాత, తాతయ్య, తండ్రి తండ్రి, పితామహుడు (*со стороны отца*) 2. *разг.* (*старик*) తాత ◇ ~-морóз క్రిస్మస్ తాత

дедýкция *ж* నిగమనం, వినిగమనం, అనుమేయం

дéдушка *м см.* дед 1

деепричáстие *с грам.* అసమాపక క్రియ, క్రియా విశేషణం

дежýрить *несов.* 1. డ్యూటీలో వుండు 2. (*неотлучно находиться*) కనిపెట్టి చూచు, కనిపెట్టుకొని వుండు; ~ у постéли больнóго రోగి మంచం పక్కనే కనిపెట్టుకొని వుండు

дежýрн||ый 1. డ్యూటీలో వున్న; ~ый врач డ్యూటీలో వున్న డాక్టరు; ~ая аптéка ఎక్కువ కాలం తెరిచి వుండే మందుల షాపు 2. *в знач. сущ. м* డ్యూటీలో వున్నవాడు; ~ый по стáнции అసిస్టెంటు స్టేషన్ మాస్టరు

дежýрство *с* డ్యూటీ, పహరా; сегóдня егó ~ ఈ రోజు అతను డ్యూటీలో (పహరాలో) వున్నాడు

дезертúр *м* 1. పారిపోయిన (పలాయిత) సైనికుడు, పారుబోతు 2. *перен.* (నుంచి) జారిపోయినవాడు

дезертúровать *несов. и сов.* 1. సైన్యంనుంచి పారిపోవు (పలాయనం చేయు) 2. *перен.* (నుంచి) జారిపోవు

дезертúрство *с* 1. సైన్యంనుంచి పారిపోవడం 2. *перен.* (నుంచి) జారిపోవడం

дезинфéкция *ж* క్రిమినంహరణ, డిజిన్ఫెక్షన్

дезинфицúровать *несов. и сов.* (*вн.*) క్రిమిసంహరణ (డిజిన్ఫెక్ట్) చేయు

дезинфицúрующ||ий: ~ее срéдство డిజిన్ఫెక్టెంట్

дезинформáция *ж* తప్పు సమాచారం

дезинформúровать *несов. и сов.* (*вн.*) (కి) తప్పు సమాచారం చెప్పు (ఇచ్చు)

дезорганизáтор *м* పనిని చెడగొట్టేవాడు (ఛిన్నాభిన్నం చేసేవాడు)

дезорганизáци||я *ж* [పనిని] ఛిన్నాభిన్నం, అకటా వికటం, అస్తవ్యస్తం; вносúть ~ю во чтó-л. దేనినైనా అస్తవ్యస్తం చేయు

дезорганизовáть *несов. и сов.* (*вн.*) [పనిని] ఛిన్నాభిన్నం (భంగం) చేయు (చెడగొట్టు)

дезориентáция *ж* దృష్టిని (వైఖరిని) పెడమార్గానికి మళ్లించడం

дезориентúровать *несов. и сов.* (*вн.*) దృష్టిని (వైఖరిని) మార్చు, పెడమార్గానికి మళ్లించు

дéйственн||ый శక్తివంతమైన; ~ая мéра శక్తివంతమైన (గట్టి) చర్య; ~ое срéдство శక్తివంతమైన సాధనం; బాగా పని చేసే మందు, మంచి మందు (*о лекарстве*)

дéйстви||е *с* 1. (*деятельность*) కార్యాచరణ; óбраз ~я విధం, రీతి, తీరు; престýпные ~я దురాచారం; руковóдство к ~ю కార్యాచరణకు మార్గదర్శి; предоставлять комý-л. свобóду ~й ఒకరికి ఇష్టం వచ్చినట్టు చేసే స్వేచ్ఛనిచ్చు 2.: ~я *мн.* (*поступки, поведение*) చర్యలు, యత్నాలు; насúльственные ~я దౌర్జన్య చర్యలు 3. (*работа*) పని చేయించు; приводúть машúну в ~е యంత్రాన్ని కదలించు (పని చేయించు) 4. (*применение закона, договора и т.п.*) అమలు; вводúть в ~е అమలులో[కి] పెట్టు 5. (*влияние*) ప్రభావం; окáзывать ~е ప్రభావితం చేయు, (మీద) ప్రభావం కలిగించు, ప్రభావం వేయు 6. (*события*) సంఘటనలు; мéсто ~я రంగస్థలం; ~е происхóдит в Москвé రంగస్థలం మాస్కో 7. *лит., театр.* అంకం, రంగం; пьéса в трёх ~ях మూడు అంకాల నాటకం ◇ воéнные ~я యుద్ధ చర్యలు; чéтыре ~я арифмéтики అంకగణిత చతుస్సూత్రాలు

действúтельно *нареч.* 1. నిజంగా; у меня́ ~ нет врéмени నాకు నిజంగా తీరిక లేదు 2. *в знач. вводн. сл.* సుమీ, నిజమే

действúтельност||ь *ж* వాస్తవికత, యథార్థత ◇ в ~и వాస్తవంగా, యథార్థంగా,

действúтельн||ый 1. నిజ[మైన], వాస్తవ[మైన], యథార్థమైన (*реальный*); అసలు, అచ్చమైన (*подлинный*); э́то ~ый слýчай ఇది వాస్తవం; ~ое положéние вещéй నిజస్థితి, వాస్తవస్థితి 2. (*действующий*) చెల్లు; э́тот докумéнт действúтелен нá три мéсяца ఈ పత్రం మూడు నెలలవరకూ చెల్లుతుంది ◇ ~ая воéнная слýжба సైనిక (సైన్యపు) కొలువు; ~ый член Акадéмии наýк విజ్ఞానశాస్త్ర అకాడెమీ సభ్యుడు

дéйств||овать, подéйствовать 1. *тк. несов.* (*совершать действия, поступать*) ప్రవర్తించు, వ్యవహరించు; ~овать соглáсно прикáзу ఆజ్ఞ ప్రకారం చేయు 2. *тк. несов.* (*работать*) ఆడు, పని

చేయు; мотóр ~ует испрáвно ఇంజన్ సరిగా పని చేస్తున్నది; механи́зм ~ует యంత్రం ఆడుతున్నది 3. *тк. несов.* (*иметь силу—о законе и т.п.*) అమలులో వుండు 4. (*оказывать действие*) ప్రభావితం చేయు; (మీద) ప్రభావం కలిగించు; ~овать успокóительно ఉపశమనం కలిగించు; ~овать на нéрвы (ఒకరికి) చికాకు కలిగించు; лекáрство ужé ~ует మందు ఇప్పటికే పనిచేస్తోంది

дéйствующ||ий 1. పనిచేస్తున్న, ఆడే; ~ая модéль ఆడే నమూనా; ~ее предприя́тие పనిచేస్తున్న [పారి శ్రామిక] సంస్థ 2. (*о законе и т.п.*) అమలులో వున్న 3. *лит.*: ~ее лицó పాత్ర ◇ ~ий вулкáн రగులుతున్న అగ్ని పర్వతం; ~ая áрмия రంగంలోని (యుద్ధం చేస్తున్న) సైన్యం

декáбрь *м* డిసెంబరు

декáбрьский డిసెంబరు; ~ нóмер журнáла పత్రిక డిసెంబరు సంచిక

декáда *ж* పది రోజుల కాలం, దశ ◇ ~ литератýры и искýсства సాహిత్య, కళా దశ దినోత్సవాలు

декáн *м* డీన్

деканáт *м* డీన్ కార్యాలయం (ఆఫీసు)

декламáция *ж* కవితా గానం

деклами́ровать, продеклами́ровать (*вн.*) కవితా గానం చేయు

декларати́вн||ый భారీ, ధారాళమైన; ~ое заявлéние ప్రకటన; ~ые обещáния భారీ వాగ్దానాలు

декларáция *ж* ప్రకటన పత్రం, విజ్ఞప్తి

деклари́ровать *несов. и сов.* (*вн.*) ప్రకటించు, విజ్ఞప్తి చేయు

деклассúрованн||ый వర్గభ్రష్ట; ~ые элемéнты వర్గభ్రష్టులైన శక్తులు

декорати́вн||ый అలంకార; ~ое искýсство అలంకారపు కళ; ~ое растéние అలంకారపు మొక్క

декорáция *ж театр.* సీనరీ

декрéт *м* ఉత్తరువు, శాసనం; ~ о землé భూమి గురించిన శాసనం; ~ о ми́ре శాంతి గురించిన శాసనం

дéланн||ый తెచ్చిపెట్టుకున్న, కపటపు; ~ая улы́бка తెచ్చిపెట్టుకున్న [చిరు]నవ్వు

дéла||ть, сдéлать (*вн.*) *в разн. знач.* చేయు, చేసుకొను, తయారు చేయు; ~ть бумáгу కాగితం తయారు చేయు; ~ть зло దుష్కచర్య చేయు; ~ть оши́бку పొరపాటు చేయు; ~ть покýпки కొనుగోలు చేయు; ~ть рабóту పని చేయు; ~ть по-своéму ఇష్టం వచ్చినట్లు చేయు; ~ть когó-л. счастли́вым ఒకరిని సుఖపెట్టు, ఒకరికి సంతోషానందాలు కలిగించు; колесó ~ет 100 оборóтов в минýту చక్రం నిమిషానికి 100 సార్లు పరిభ్రమిస్తుంది; не знать, что ~ть ఏమీ తోచడం లేదు; пусть себé ~ет, как знáет అతనికి (అతన్ని, తన) ఇష్టం వచ్చినట్లు చేయనీయ్; что мне ~ть? నేను ఏం చేయాలి? ◇ ~ть вид నటించు; ~ть нéчего *в знач. вводн. сл.* ఏం చెయ్యగలం!, చేసేదేముంది?; э́то ~ет ему́ честь ఇది అతనికి పరపతిని (గౌరవాన్ని) పెంచుతుంది

дéла||ться, сдéлаться 1. (*становиться*) పడు, చేయు; ~ется хóлодно చల్లబడుతోంది, చలివేస్తోంది 2. (*происходить*) జరుగు, సంభవించు; что здесь ~ется? ఇక్కడ ఏం జరుగుతోంది?; что такóе с ним ~ется? అతనికి ఏం జరుగుతోంది? ◇ что ему́ сдéлается! *разг.* అతనికి ఏం జరగదు!

делегáт *м* ప్రతినిధి

делегáция *ж* ప్రతినిధివర్గం

делёж *м разг.* పంపకం, పంపిణీ

делёжка *ж разг. см.* делёж

делéни||е *с* 1. (*действие*) పంపకం, విభాగాలు చేయు 2. (*на измерительной шкале*) డిగ్రీ గుర్తు 3. *мат.* భాజకం; знак ~я భాజకపు గుర్తు

делéц *м* వ్యాపారి

деликатéс *м* అరుదైన భోజనం (పండు, వంటకం)

деликáтность *ж* మృదు స్వభావం

деликáтн||ый 1. మృదు; ~ый человéк మృదు స్వభావి; ~ое обращéние మృదు ప్రవర్తన (వైఖరి) 2. (*щекотливый*) సున్నితమైన; ~ый вопрóс సున్నితమైన విషయం

дели́мое *с мат.* విభాజ్యం, భాజ్యం, హార్యం

дели́мост||ь *ж* 1. విభాజ్యత; ~ь клéтки కణ విభాజ్యత 2. *мат.*: при́знаки ~и విభాజ్యత గుణాలు

дели́тель *м мат.* భాజకం; óбщий наибóльший ~ గరిష్ఠ సామాన్య భాజకం

дели́ть, подели́ть, раздели́ть (*вн.*) 1. విభజించు, భాగించు (*на части*); పంచుకొను, పాలు పుచ్చుకొను, పంచి పాళ్ళు వేయు (*распределять*); ~ пополáм రెండు భాగాలుగా చేయు 2. *сов.* раздели́ть (с *тв.*) ఒకరితో పంచుకొను 3. *сов.* раздели́ть *перен.* (*переживать вместе*) పాలుపంచుకొను, పాలు అనుభవించు; ~ с кéм-л. гóре и рáдость ఒకరి సుఖ దుఃఖాల్లో పాలుపంచుకొను (పాలు అనుభవించు) 4. *сов.* раздели́ть *мат.* భాగించు, పాలు యిచ్చు; двáдцать ~ нá пять ఇరవైని ఐదుతో భాగించు ◇ ~ шкýру

неубитого медведя *погов.* ≅ కడుపులో బిడ్డ కడుపులోనే ఉండగా కొడుకు పేరు సోమలింగం, ఆలీలేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం

делиться, поделиться, разделиться **1.** భేదించు, విభజించబడు, చీలిపోవు; в детском саду дети делятся на группы కిండెర్‌గార్టెన్‌లో పిల్లలు గ్రూపులుగా విభజింపబడుతున్నారు **2.** *сов.* поделиться (*тв.* с *тв.*) *прям., перен.* పంచుకొను, చెప్పు; ~ мыслями మనస్సులో వున్నది చెప్పు, మనస్సు విప్పు; ~ опытом అనుభవం పంచుకొను; ~ секретом రహస్యాన్ని చెప్పుకొను; ~ с кем-л. хлебом ఒకరితో రొట్టె ముక్కను పంచుకొను **3.** *сов.* разделиться *мат.* భాగించబడు; десять делится на два పదిని రెండుతో భాగించవచ్చు

дел||о *с* **1.** పని, ఉద్యోగం, వ్యవహారం, వ్యాపారం; защищать ~о мира శాంతి ఆశయాన్ని బలపరచు; приниматься за ~о పనికి పూనుకొను; он занят ~ом అతను పని చేసుకుంటున్నాడు, అతను పనిలో మునిగి వున్నాడు; сидеть без ~а పనిపాటులేకుండా కూర్చొను **2.** (*круг ведения*) విషయం, సంగతి, వ్యవహారం; государственное ~о ప్రభుత్వ వ్యవహారం; это его ~о ఇది అతని సంగతి (వ్యవహారం); это не моё ~о అది నా పని కాదు; вмешиваться в чужие дела ఇతర్ల వ్యవహారాల్లో వేలు దూర్చు (పెట్టు), ఇతర్ల జోలికి పోవు; приводить свои дела в порядок తన వ్యవహారాలు సర్దుకొను **3.** (*деловая надобность*) పని, విషయం; приходить по ~у పనిమీద వచ్చు; по личному ~у సొంత విషయం (పని) మీద **4.** (*поступок*) చేత, కార్యం, కృత్యం, పని; доброе ~о మంచి పని; дурное ~о దుశ్చర్య, చెడ్డ పని **5.** (*область знаний*): военное ~о మిలిటరీ శిక్షణ; горное ~о గని పరిశ్రమ **6.** *юр.* కేసు; возбуждать ~о против кого-л. ఒకరి మీద కేసు పెట్టు; по ~у కేసులో **7.** (*собрание официальных документов*) రికార్డు; личные дела служащих సిబ్బంది రికార్డులు **8.** *разг.* (*положение вещей, обстоятельства*) విషయం, సంగతి; быть в курсе ~а విషయాన్ని తెలిసి ఉండు; в связи с некоторыми делами కొన్ని విషయాల సందర్భంగా; как дела? విశేషాలు ఏమిటి?; как обстоит ~о с твоим приездом? నువ్వు రావడం మాట ఏమిటి? ◇ ~о идёт на лад వ్యవహారం (పని) దారికి వస్తోంది; ~о в шляпе *разг.* ఒడిలో పడు (పడినట్టే); ~о не в этом ఇది కాదు సంగతి; в чём ~о? ఏమిటి సంగతి?; на ~е వాస్తవానికి, నిజానికి; первым ~ом మొట్టమొదట; то и ~о మాటిమాటికీ (*часто*); నిరంతరంగా, నిరంతరాయంగా (*беспрерывно*); в том-то и ~о, что... విషయం ఏమిటంటే, సంగతంతా ఏమిటంటే; иметь ~о с кем-л. ఒకరితో వ్యవహరించు; не хочу иметь с тобой никаких дел నీకు ఒక సలామ్; на самом ~е నిజానికి, వాస్తవంగా; пускать в ~о వినియోగించు; это совсем другое (иное) ~о ఇది వేరొక విషయం

деловитость *ж* వ్యవహారసరళి

деловитый వ్యవహారసరళి

делов||ой 1. (*связанный с делом, работой, службой*) వ్యాపార, వ్యవహారసరళి; ~ая поездка వ్యవహార (వ్యాపార) పర్యటన; ~ое сотрудничество వ్యవహారసరళి సహకారం; ~ые круги వ్యాపార వర్గాలు **2.** (*опытный в делах*) వ్యాపారానుభవంగల; ~ой человек వ్యాపారానుభవంగలవాడు, వ్యవహార దక్షుడు

делопроизводство *с* గుమాస్తా పని, డిస్పాచింగ్ పని

дельн||ый 1. (*опытный, деловой*) వ్యవహార; ~ый человек వ్యవహర్త **2.** (*практически полезный*) వ్యావహారిక, వివేకవంతమైన; ~ое предложение వ్యావహారిక (వివేకవంతమైన, ఆచరణ యోగ్యమైన) సూచన

дельта *ж* (*реки*) డెల్టా

дельфин *м* డాల్ఫిన్

демагог *м* ఊకదంపుడుగాడు, వాగాడంబరుడు

демагогический వాగాడంబర

демагогия *ж* ఊకదంపుడు, వాగార్భాటం

демаркационн||ый: ~ая линия విభజన రేఖ

демилитаризация *ж* నిస్సైనికీకరణ, నిరాయుధీకరణ

демилитаризовать *несов. и сов.* (*вн.*) నిస్సైనికీకరణ మొనర్చు, నిరాయుధీకరించు

демисезонн||ый: ~ое пальто తేలిక కోటు

демобилизация *ж* సైన్యంనుంచి విడుదల (నియోజనం)

демобилизованный *в знач. сущ. м* సైన్యం నుంచి విడుదలచేయబడినవాడు (నియోజితుడు)

демобилизовать *несов. и сов.* (*вн.*) సైన్యంనుంచి విడుదల (నియోజనం) చేయు

демобилизоваться *несов. и сов.* సైన్యం నుంచి విడుదల (నియోజనం) చేయబడు

демография *ж* జనాభాశాస్త్రం

демократ *м* **1.** (*сторонник демократии*) ప్రజాస్వామ్యవాది **2.** (*член демократической партии*) డెమోక్రట్, డెమోక్రటిక్ పార్టీ సభ్యుడు

демократизация *ж* ప్రజాస్వామ్యకరణ, ప్రజాతంత్రీకరణ

демократи́зм *м* ప్రజాస్వామ్యవాదం, ప్రజాతంత్రవాదం

демократи́ческий ప్రజాస్వామిక, ప్రజాస్వామ్య, ప్రజాతంత్ర; ~ строй ప్రజాస్వామ్య వ్యవస్థ

демокра́тия *ж* ప్రజాస్వామ్యం, ప్రజాతంత్రం; социалисти́ческая ~ సోషలిస్టు ప్రజాస్వామ్యం; буржуа́зная ~ బూర్జువా ప్రజాస్వామ్యం

де́мон *м* భూతం, పిశాచం

демонстра́нт *м* ప్రదర్శకుడు, ప్రదర్శనలో (ఊరేగింపులో) పాల్గొనేవాడు

демонстрати́вно *нареч.* బాహాటంగా

демонстрати́вный బహిరంగమైన, బహిఃప్రకటిత, బాహ్యప్రకటిత

демонстра́ци||я *ж в разн. знач.* ప్రదర్శన; ఊరేగింపు (*шествие*); ~я мод ఫేషన్ ప్రదర్శన; ~я проте́ста నిరసన ప్రదర్శన; ~я фи́льма ఫిలిం ప్రదర్శన; пра́здничная ~я ఉత్సవ ప్రదర్శన; проводи́ть ~ю ప్రదర్శన జరుపు

демонстри́ровать *несов. и сов.* 1. (*принимать участие в демонстрации*) ప్రదర్శనలో పాల్గొను 2. (*вн.*; *показывать*) ప్రదర్శించు; చూపించు (*фильм*); ~ свою́ си́лу తన శక్తిని ప్రదర్శించు

демонта́ж *м* ఊడదీయడం

демонти́ровать *несов. и сов.* (*вн.*) ఊడదీయు

деморализа́ция *ж* 1. (*упадок нравственности*) అవినీతి పెరుగుట (పెరవడం) 2. (*упадок боевого духа*) మనోదౌర్బల్యం, ధైర్యం పోగొట్టుట (కోల్పోవుట)

деморализова́ть *несов. и сов.* (*вн.*) 1. (*разлагать нравственно*) అవినీతి పరులుగా చేయు, దుర్నీతి పాలుచేయు 2. (*армию и т.п.*) ధైర్యం కోల్పోయేటట్లు చేయు

де́мпинг *м* డంపింగ్, [మార్కెట్టు] సరుకులతో ముంచెత్తడం

де́нежн||ый 1. డబ్బు, ధన; ~ый взнос చెల్లింపు, వాయిదా; ~ый курс మారకం; ~ый перево́д మనియార్డర్; ~ый штраф జరిమానా; ~ая по́мощь ధన సహాయం; ~ое обраще́ние డబ్బు చలామణీ; ~ые сбереже́ния సేవింగ్స్, దాచుకున్న (పొదుపు చేసిన) ధనం 2. *разг.* (*богатый*) ధనవంతుడైన, డబ్బుగల; ~ый челове́к ధనవంతుడు, డబ్బుగల మనిషి ◇ ~ый мешо́к డబ్బు సంచి

день *м* 1. రోజు, నాడు, దినం; వారం (*недели*); День Незави́симости స్వాతంత్ర్య దినోత్సవం; ~ рожде́ния పుట్టిన రోజు, జన్మదినం; День Побе́ды విజయ దినోత్సవం; вчера́шний ~ నిన్న; выходно́й ~, ~ о́тдыха సెలవు రోజు; за́втрашний ~ రేపు; ка́ждый ~ ప్రతి రోజూ, రోజూ; сле́дующий ~ మరు నాడు, మర్నాడు; торже́ственный (пра́здничный) ~ పర్వదినం; че́рез ~ దినం విడిచి దినం; како́й сего́дня ~? ఇవాళ ఏం వారం? 2. (*дневное время*) పగలు, పట్టపగలు, పగటి వేళ 3.: дни *мн.* (*время, период*) రోజులు, దినాలు; дни ю́ности పడుచుదనపు రోజులు, యౌవనపు దినాలు; тяжёлые дни గడ్డు రోజులు ◇ ~-деньско́й *разг.* రోజంతా; де́нь ото дня́ నానాటికీ; до́брый ~! నమస్తే!; изо дня́ в де́нь ఆరోజు కారోజు, ఆనాటి కానాడు; тре́тьего дня మొన్న; со дня́ на́ ~ ఏరోజైనా; среди́ (средь) бе́ла дня *разг.* పట్టపగలే; на дня́х а) (*о прошлом*) నిన్న మొన్న б) (*о будущем*) రేపట మర్నాట

де́ньги *мн.* డబ్బు, ధనం, సొమ్ము (*капитал*); бума́жные ~ కాగితపు డబ్బు; ме́лкие ~ చిల్లర; металли́ческие ~ నగదు; вкла́дывать ~ а) (*в какое-л. предприятие*) (లో) ధనం (డబ్బు) పెట్టు б) (*в сберкассу*) (లో) వేయు; жить на свои́ ~ తన డబ్బుతో బతుకు ◇ ни за каки́е ~ ఏమిచ్చినా; он не при деньга́х *разг.* అతని దగ్గర డబ్బు ఏమీ లేదు; он всегда́ при деньга́х *разг.* అతని దగ్గర ఎప్పుడూ డబ్బు ఉంటుంది

департа́мент *м* మంత్రిత్వ శాఖ

депе́ша *ж* తంతి, డిస్పాచ్

депо́ *с нескл.* షెడ్డు, డిపో; паровóзное ~ రైలు షెడ్డు (డిపో); трамва́йное ~ ట్రామ్ షెడ్డు (డిపో)

депре́ссия *ж* 1. *мед.* నిరుత్సాహం 2. *эк.* మాంద్యం

депута́т *м* 1. (*выборное лицо*) ప్రతినిధి, డెప్యూటీ 2. (*член выборного государственного учреждения*) సభ్యుడు, డెప్యూటీ; ~ Верхо́вного Сове́та సుప్రీం సోవియట్ సభ్యుడు; пала́та ~ов ప్రతినిధుల సభ

депута́тск||ий ప్రతినిధి; ~е полномо́чия ప్రతినిధి అధికారం

дёрга||ть, дёрнуть 1. (*вн.*; *тянуть*) లాగు, గుంజు; он ~ет меня́ за рука́в అతను నా చొక్కా చేయి లాగుతున్నాడు 2. *тк. несов. разг.* (*выдёргивать*) తీసివేయు; ~ть зуб పన్ను తీసివేయు 3. *перен. разг.* (*мешать, беспокоить*) తొందర పెట్టు, బాధించు, వేధించు

дёргаться, дёрнуться అదరు, వణకు

дереве́нский 1. గ్రామ, గ్రామీణ, గ్రామసీమ; ~ дом గ్రామీణ ఇల్లు 2. (*живущий в деревне*) గ్రామ, పల్లెటూరి; ~ жи́тель గ్రామవాసి, పల్లెటూరి మనిషి

3. (*характерный для деревни*) గ్రామీణ, గ్రామీణ జీవితం

дерéвня *ж* గ్రామం, పల్లె, పల్లెటూరు ◇ Олимпи́йская ~ ఒలింపిక్ గ్రామం

дéрево *с* 1. (*растение*) చెట్టు, వృక్షం; ли́ственное ~ ఆకులున్న చెట్టు; плодóвое ~ పండు చెట్టు; хвóйное ~ సూదియాకుల చెట్టు 2. (*материал*) చెక్క, కొయ్య, మాను; крáсное ~ చేవమాను, మహాగని, విరుగుడు చేవ

деревообрабáтывающ||ий కలప (కొయ్య) సామగ్రి; ~ая промы́шленность కలప (కొయ్య) సామగ్రి పరిశ్రమ

деревя́нн||ый చెక్కతో చేసిన, కొయ్య; ~ый дом కొయ్య ఇల్లు; ~ая лóжка కొయ్య చెంచా

деревя́шка *ж* (*кусок дерева*) కొయ్య (చెక్క) ముక్క

держáв||а *ж* రాజ్యం; Совéтская ~а సోవియట్ రాజ్యం (దేశం); вели́кие ~ы అగ్ర రాజ్యాలు

держáтель *м*: ~ áкций షేర్‌హోల్డరు, వాటాదారు

держáть *несов.* (*вн.*) 1. పట్టుకొను; ~ в рукé చేతిలో పట్టుకొను; ~ когó-л. зá руку ఒకరి చేయి పట్టుకొను; крéпко ~ బిగియబట్టు; держи́! పట్టుకో! 2. (*служить опорой*) (కు) ప్రాపుగా వుండు; бáлки дéржат кры́шу దూలాలు కప్పుకు ప్రాపుగా వున్నాయి 3. (*препятствовать движению*) బందు చేయు, ఆపు 4. (*в каком-л. состоянии, положении*): ~ дверь откры́той తలుపు తెరచి ఉంచు; ~ рýку вы́тянутой చేయి చాపి ఉంచు; ~ в готóвности సిద్ధంగా ఉంచు [కొను]; ~ в заключéнии బంధించు; ~ в кýрсе дéла వ్యవహారాలు తెలియజేసి వుండు; ~ в невéдении తెలియకుండా [పెట్టుకుని] ఉంచు; ~ в пленý ఖైదీగా నిర్బంధించు; ~ в подчинéнии అణచు; ~ в тáйне రహస్యంగా ఉంచు (అట్టే పెట్టు); 5. (*иметь, владеть*) పెట్టుకొను, పెట్టుకొని వుండు; ~ магази́н అంగడి పెట్టుకొని వుండు; ~ слугý నౌకరును పెట్టుకొను; ~ собáку కుక్కను పెట్టుకొను 6. (*хранить*) పెట్టివుంచు; ~ дéньги в шкатýлке డబ్బు పెట్టెలో పెట్టివుంచు ◇ ~ курс పంథాను చేపట్టు; ~ пари́ పందెం పెట్టు (వేయు); ~ речь ప్రసంగించు; ~ слóво ఆడిన మాట తప్పకపోవు, మాటమీద నిలబడు; ~ себя́ в рукáх తనను తాను అదుపులో పెట్టుకొను; ~ ýхо востро́ *разг.* జాగ్రత్తగా (హెచ్చరికగా) వుండు; ~ чью-л. стóрону ఒకరి పక్షం వహించు

держáться *несов.* 1. (за *вн.*) పట్టుకొని వుండు, పట్టుకొను; ~ за верёвку తాడు పట్టుకొని వుండు; держи́сь за меня́ నన్ను పట్టుకో 2. (*быть укреплённым*) ఆను; кры́ша дéржится на столбáх పైకప్పు స్తంభాలమీద ఆనుతుంది; пýговица едвá дéржится గుండీ సగం ఊడివుంది (ఊడి వేలాడుతోంది) 3. (*находиться где-л., в каком-л. положении, состоянии*): ~ бли́зко к бéрегу ఒడ్డుకు దగ్గరగా వుండు; ~ вмéсте కలిసిమెలిసి వుండు; ~ в сторонé от когó-л. ఒకరి జోలికి రాకపోవు; ~ на водé తేలియాడు, తేలిపోవు, తేలు 4. (*вести себя*) ప్రవర్తించు; умéние ~ మర్యాద ఎరుగు 5. (*не сдаваться*) నిలుచు, నిలబడు; стóйко ~ ధైర్యంగా నిలుచు (నిలబడు) 6. (*сохраняться*) నిలుచు, ఉండు; э́та крáска дéржится дóлго ఈ రంగు ఎక్కువ కాలం నిలుస్తుంది 7. (*рд.; придерживаться*) చేపట్టు; ~ прáвил రూల్సు చేపట్టు; ~ стáрой тéмы పాత విషయాన్ని చేపట్టు ◇ тепéрь держи́сь! *разг.* ఉండు!

дерзáть, дерзнýть 1. *тк. несов.* (*действовать решительно*) తెగించు, తెంపుసేయు 2. *уст.* (*осмеливаться*) తెగబడు, సాహసించు

дерзи́ть *несов. разг.* మాటకి మాట చెప్పు

дéрзкий 1. (*непочтительный*) అమర్యాదకరమైన 2. (*смелый*) తెంపరి, సాహస; ~ налёт సాహసిక దాడి

дерзнýть *сов. см.* дерзáть 2

дéрзост||ь *ж* 1. అమర్యాద; говори́ть ~и అమర్యాదకరంగా మాట్లాడు 2. (*смелость*) సాహసం

дёрн *м* పచ్చికపెళ్ల

дёрнуть *сов. см.* дёргать 1 *и* 3

дёрнуться *сов. см.* дёргаться

десáнт *м* 1. (*высадка войск*) [సైన్యం] దించడం 2. (*войска*) దించబడే దళం [దళాలు]; воздýшный ~ విమానంనుంచి దించబడే దళం; морскóй ~ నౌకనుంచి దించబడే దళం; высáживать ~ సైనిక దళాన్ని దించు

десáнтн||ый దించబడే; ~е войскá దించబడే దళాలు (సైన్యాలు)

десéрт *м* డిసెర్ట్ (డిన్నరు తరువాత తినే పండ్లు లేక మిఠాయిలు)

деснá *ж* పంటి ఇగురు (చిగురు)

дéспот *м* 1. *ист.* నిరంకుశాధికారి 2. *перен.* (*самодур, тиран*) దాష్టీక వ్యక్తి, నిరంకుశ వ్యక్తి

деспоти́зм *м* నిరంకుశత్వం

деспоти́ческий *прям., перен.* నిరంకుశ

деспоти́чный నిరంకుశ, దాష్టీక స్వభావంగల

десятибóрье *с спорт.* పది క్రీడల పోటీలు

десятидне́вный పది రోజుల, దశదిన

десятикра́тный పదిరెట్లు

десятиле́тие *с* 1. (*срок*) దశాబ్ది, దశాబ్దం, దశకం 2. (*годовщина*): ~ [со дня] основа́ния దశవార్షికోత్సవం, దశాబ్దవార్షికోత్సవం; ~ со дня сме́рти దశాబ్ది వర్ధంతి, దశ వర్ధంతి

десятиле́тка *ж разг.* పది తరగతుల స్కూలు

десятиле́тний పది సంవత్సరాల (యేళ్ల)

десяти́чн||ый దశాంశ; ~ая дробь దశాంశ భిన్నం

деся́тка *ж* 1. (*цифра*) పది, దశకం 2. *разг.* (*десятирублёвка*) పది రూబుళ్ల నోటు

деся́т||ок *м* పది, దశకం; ~ок яиц పది గుడ్లు; ~ки ты́сяч పది వందలాది ◇ ему́ пя́тый ~ок అతని వయస్సు నలభై దాటింది (పైబడింది); он не ро́бкого ~ка *разг.* అతను పిరికివాడు ఏమీ కాదు (కాడు)

деся́т||ый *числ.* పదవ, పదో; ~ая страни́ца పదవ పుట; ~ая часть (లో) పదింట ఒక భాగం, పదో వంతు ◇ с пя́того на ~ое ఒక క్రమం లేకుండా; э́то де́ло ~ое *разг.* ఇది ఎంత మాత్రం ముఖ్యం కాదు

де́сять *числ.* పది; ~ челове́к పదిమంది

де́сятью *нареч.*: ~ де́сять పది పదులు

детализа́ци||я *ж* వివరాలు విపులీకరించడం; прое́кт тре́бует ~и ఆ ప్రాజెక్టుకు వివరాలు కావాలి

детализи́ровать *несов. и сов.* (*вн.*) సవివరంగా (సవిస్తరంగా) చెప్పు (విస్తరించు)

дета́л||ь *ж* 1. (*подробность*) సూక్ష్మ[మైన] విషయం, వివరం; не вдава́ться (входи́ть) в ~и విస్తరంగా (సవివరంగా) చెప్పకుండా 2. (*часть машины*) విభాగం

дета́льн||ый సూక్ష్మమైన, సవివరమైన; ~ая инстру́кция సవివరమైన సూచనలు

детвора́ *ж собир. разг.* పిల్లలు, బాలబాలికలు

детдо́м *м* (де́тский дом) పిల్లల గృహం, అనాధ శరణాలయం

детекти́в *м* 1. (*сыщик*) డిటెక్టివ్, అపరాధపరిశోధకుడు 2. (*произведение*) డిటెక్టివ్ [కథ (నవల)], అపరాధపరిశోధక నవల

детекти́вный డిటెక్టివ్; ~ расска́з డిటెక్టివ్ కథ; ~ фильм డిటెక్టివ్ ఫిల్మ్

детёныш *м* కూన, పిల్ల

де́ти *мн.* పిల్లలు, బిడ్డలు; సంతానం (*потомство*); у него́ че́тверо дете́й అతనికి నలుగురు పిల్లలు; расска́з для дете́й పిల్లల కథ

де́тище *с* (*творение*) కృషి, సృజన

детона́ция *ж* డెటొనేషన్

деторожде́ние *с* పిల్లను కనడం

детса́д *м* (де́тский сад) కిండర్‌గార్టెన్

де́тск||ий 1. పిల్లల, శైశవ, శిశు; ~ий врач పిల్లల డాక్టరు; శిశువైద్యుడు; ~ий труд పిల్లల శ్రమ; ~ие кни́ги పిల్లల పుస్తకాలు; ~ий дом అనాధశరణాలయం 2. (*состоящий из детей*) బాలబాలికల; ~ие гру́ппы బాలబాలికల జట్లు 3. (*свойственный ребёнку*) పిల్ల; ~ий ле́пет ఉంగుంగ; ~ие прока́зы పిల్లల చేష్టలు 4. *перен.* పిల్ల ◇ ~ое ме́сто *анат.* మావి

де́тство *с* బాల్యం, చిన్నతనం, పిన్నతనం

де́ть(ся) *сов. см.* дева́ть(ся)

де-фа́кто *нареч.* వాస్తవంగా

дефе́кт *м* లోపం, దోషం, లొసుగు; ~ ре́чи తొస్సి, తొస్సి [మాట]; име́ть ~ లోపించు; име́ть мно́го ~ов లోపభూయిష్ఠంగా వుండు

дефекти́вный హీన, లోపభూయిష్ఠమైన; ~ ребёнок బుద్ధిహీనుడు

дефе́ктный లోపభూయిష్ఠమైన, లోపంగల

дефици́т *м* 1. *эк.* లోటు; бюдже́тный ~ బడ్జెట్ లోటు 2. (*нехватка*) కొరత, తక్కువ, అరుదు 3. (*что-л. дефицитное*) కొరతగా ఉండడం

дефици́тн||ый 1. *эк.* లోటుగల 2. (*не имеющийся в достаточном количестве*) కొరతగా (అరుదుగా) వున్న; ~ый това́р అరుదు (అరుదైన) సరుకు; ~ое сырьё అరుదైన ముడి పదార్థం

деформа́ция *ж* వికారం, కురూపం, అందవికారం

деформи́ровать *несов. и сов.* (*вн.*) వికారం (అంద వికారం, కురూపం) చేయు

деформи́роваться *несов. и сов.* వికారమగు, అంద వికారమగు, కురూపమగు

децииме́тр *м* డెసీమీటరు

дешеве́ть, подешеве́ть చవుక అగు, ధరతగ్గు

дешеви́зна *ж* తక్కువ ధరలు

дешёвк||а *ж разг.* 1. (*низкая цена*) చవుక; покупа́ть по ~е చిల్లిగవ్వకు కొను 2. (*очень дешёвая вещь*) నాసిరకం వస్తువు

дёшево *нареч.* చవుకగా

дешёв||ый 1. చవుక, చౌక; ~ый това́р చవుక సరుకు; купи́ть что-л. по ~ой цене́ దేనినైనా చౌకగా కొను 2. *перен.* చౌకబారు; ~ый успе́х చౌకబారు విజయం

де-ю́ре *нареч.* పేరుకు మాత్రం, నామకః, లాంఛన ప్రాయంగా

деяние *с высок.* కార్యం, కృత్యం

деятель *м* కార్యకర్త; -వేత్త, -జ్ఞుడు; ~ искусств కళాకారుడు; ~ науки శాస్త్రజ్ఞుడు, శాస్త్రవేత్త; государственный ~ రాజనీతిజ్ఞుడు; общественный ~ ప్రజా (పౌర) ప్రముఖుడు; партийный ~ పార్టీకార్యకర్త; политический ~ రాజకీయవేత్త, రాజకీయ కార్యకర్త

деятельност||ь *ж* 1. కార్యకలాపాలు, పని; многогранная ~ь సర్వతోముఖ సేవ; общественная ~ь సాంఘిక కార్యకలాపాలు; сфера ~и కార్యరంగం; развивать бурную ~ь చురుకుగా కార్యాచరణ సాగు 2. (*работа каких-л. органов, действие сил природы*) క్రియ; ~ь воды జల క్రియ; ~ь сердца గుండె పని (క్రియ)

деятельн||ый క్రియాశీల, చురుకైన; ~ый человек క్రియాశీలి; ~ая натура క్రియాశీల స్వభావం; принимать ~ое участие చురుకుగా పాల్గొను

джаз *м* 1. (*оркестр*) జాజ్ బాండు 2. (*музыка*) జాజ్

джем *м* జామ్

джемпер *м* పుల్ ఓవర్

джентльмен *м* పెద్దమనిషి

джентльменск||ий పెద్దమనిషి ◇ ~ое соглашение పెద్దమనుషుల ఒప్పందం

джунгли *мн.* చిట్టడవి, అరణ్యం

джут *м* జనపనార జనుము, జూట్

диабет *м мед.* అతిమూత్ర వ్యాధి, డయాబెటిస్

диагноз *м* రోగ నిర్ధారణ (నిర్ణయం); ставить ~ రోగం నిర్ణయించు, రోగ నిర్ణయం చేయు

диагональ||ь *ж геом.* ఐమూల రేఖ, వికర్ణం ◇ по ~и ఐమూలగా

диаграмма *ж* రేఖాచిత్రం

диалект *м* మాండలిక (ప్రాంతీయ) భాష

диалектика *ж филос.* 1. (*учение*) గతితార్కిక వాదం; материалистическая ~ భౌతికవాద గతితార్కిక వాదం 2. (*процесс развития*) గతితర్కం

диалектический *филос.* గతితార్కిక

диалог *м* సంభాషణ

диаметр *м* వ్యాసం, అడ్డకొలత

диаметрально *нареч.*: ~ противоположный పూర్తిగా విరుద్ధంగా (భిన్నంగా)

диапазон *м* 1. *муз.* శృతి, పరిధి 2. *перен.* పరిధి; ~ знаний జ్ఞాన పరిధి

диапозитив *м* [ప్రక్షేపి] స్లైడు

диафрагма *ж* 1. *анат.* విభాజకం, ఉదరవితానం 2. *фото* రంధ్రం, ద్వారం, అపర్చర్

диван *м* సోఫా

диверсант *м* విధ్వంసకుడు, విచ్ఛిన్నకారుడు

диверси||я *ж* విధ్వంసం, విచ్ఛిన్నం; совершать ~ю విధ్వంసం (విచ్ఛిన్నం) చేయు, విధ్వంసక చర్యలకు పూనుకొను

дивиденд *м* డివిడెండ్

дивизия *ж* డివిజన్; танковая ~ టాంకు డివిజన్

дивиться, подивиться *разг.* (*дт.*, на *вн.*) ఆశ్చర్యపడు, అబ్బురపడు; дивлюсь твоему терпению నీ ఓర్పును చూసి ఆశ్చర్యపడుతున్నాను

дивный బ్రహ్మాండమైన, మనోజ్ఞమైన, రమ్యమైన

диво *с разг.* వింత, తమాషా, అద్భుతం ◇ на ~ అద్భుతంగా

диет||а *ж* డయట్, పత్యం; молочная ~а పాల డయట్; сажать на ~у పత్యం విధించు; соблюдать ~у డయట్ (పత్యం) పాటించు

диетическ||ий డయటిక్, పత్య; ~ая пища పత్య భోజనం; ~ая столовая పత్య భోజనశాల

дизель *м* డీసెల్ [ఇంజన్]

дизентерия *ж* [రక్త]గ్రహణి, డిసెంట్రీ

дикарь *м* 1. (*первобытный человек*) ఆది[మ]వాసి, అడవి మనిషి, ఆటవికుడు 2. *перен. разг.* (*застенчивый человек*) పిరికివాడు, పిరికి పంద

дик||ий 1. (*первобытный*) అడవి, ఆటవిక; ~ие племена ఆటవిక తెగలు 2. (*некультивированный, неприручённый*) అడవి, ఆటవిక, వన్య; ~ий виноград అడవి ద్రాక్ష; ~ий плод పిచ్చి పండు; ~ая местность ఎడారి; ~ое растение వన్య వృక్షం; ~ие звери వన్య మృగాలు (జంతువులు) 3. *перен.* (*необузданный*) ఆటవిక; ~ий нрав ఆటవిక స్వభావం; ~ие страсти ఆటవిక ఆవేశాలు 4. *перен. разг.* (*очень сильный*) వెర్రి, మహా; ~ие вопли వెర్రి అరుపులు; приходить в ~ий восторг మహా ఆనందం కలుగు 5. *перен. разг.* (*нелепый*) విచిత్రమైన, వింత, విపరీతమైన; ~ий поступок విపరీతమైన ప్రవర్తన 6. *перен.* (*застенчивый*) పిరికి

дико *нареч.* వెర్రిగా; ~ кричать వెర్రి కేకలు వేయు

дикобраз *м зоол.* సలుగు, సెలపంది, ఏదుపంది

дикорастущий వన్యజాతి, అడవి

дикость *ж* 1. (*необузданность, грубость*) క్రౌర్యం, మొరటుతనం, మోటుతనం 2. *перен. разг.* (*нелепость*) మూఢత్వం 3. *перен.* (*застенчивость*) పిరికితనం

диктáнт *м* డిక్టేషన్

диктáт *м* పెత్తందారీ వైఖరి, పెత్తనం

диктáтор *м* నిరంకుశాధికారి

диктáторск||ий నిరంకుశ; ~ая власть నిరంకుశాధికారం, నిరంకుశాధికార వ్యవస్థ

диктатýр||а *ж* నిరంకుశత్వం, నియంతృత్వం; ~а пролетариáта శ్రామికవర్గ నియంతృత్వం; воéнная ~а సైనిక నియంతృత్వం; устанáвливать ~у నియంతృత్వం స్థాపించు (నెలకొల్పు)

диктовáть, продиктовáть (*вн.*) 1. చెప్పి రాయించు 2. (*предписывать*) ఆజ్ఞాపించు, పెత్తనం చేయు (చలాయించు); ~ свою вóлю комý-л. ఒకరి మీద పెత్తనం చలాయించు

диктóвк||а *ж* 1. (*действие*) చెప్పి రాయించడం; писáть под чью-л. ~у ఒకరు చెప్తే రాయు 2. *разг. см.* диктáнт

ди́ктор *м* అనౌన్సర్

ди́кция *ж* ఉచ్చారణ; хорóшая ~ చక్కని ఉచ్చారణ

дилéмм||а *ж* సందిగ్ధత, చిక్కు; вот какáя ~а చిక్కు ఇది; стоя́ть пéред ~ой చిక్కును ఎదుర్కొను

дилетáнт *м* ఔత్సాహికుడు

дилетáнтск||ий మిడిమిడి, అరకొర; ~ие знáния అరకొర (మిడిమిడి) జ్ఞానం

динами́зм *м* చలనశీలత

динáмика *ж* 1. (*отдел механики*) డైనమిక్స్, చలనశాస్త్రం 2. (*ход развития*) పరిణామాలు

динами́т *м* డైనమైట్

динами́ческий గతిగల, క్రియాశీలమైన, చలనాత్మకంగా వున్న

динами́чный *см.* динами́ческий

динáстия *ж* వంశం

диплóм *м* 1. డిప్లొమా, డిగ్రీ, యోగ్యతాపత్రం 2. *разг.* (*дипломная работа*) డిప్లొమా కోసం సమర్పించిన పత్రం

дипломáт *м* దౌత్య నిపుణుడు, దౌత్యతంత్రజ్ఞుడు, దౌత్య వ్యవహర్త, డిప్లొమాట్

дипломати́чески||й 1. దౌత్య; ~й кóрпус దౌత్య కోర్ (దళం); ~е отношéния దౌత్య సంబంధాలు 2. *перен.* లౌక్య, లౌక్యంగా

дипломати́чный *см.* дипломати́ческий 2

дипломáтия *ж* 1. దౌత్య విధానం (నీతి) 2. *перен. разг.* దౌత్యం

дипломи́рованный అర్హతగల

директи́в||а *ж* ఆదేశం; ~ы съéзда మహాసభ ఆదేశాలు

директи́вн||ый మార్గదర్శక, ఆదేశక; ~ые укáзания ఆదేశాలు

дирéктор *м* డైరెక్టరు, మేనేజరు; ~ шкóлы స్కూలు హెడ్ మాస్టరు

дирéкция *ж* 1. మేనేజిమెంటు 2. (*помещение*) డైరెక్టరు కార్యాలయం

дирижáбль *м* గాలిగుమ్మటం, బెలూన్

дирижёр *м* [ఆర్కెస్ట్రా] కండక్టర్, నిర్వాహకుడు

дирижи́ровать *несов.* (*тв.*) [ఆర్కెస్ట్రా] నిర్వహించు, నడిపించు

диск *м* 1.: ~ луны́ చంద్ర మండలం (బింబం); ~ сóлнца సూర్యుని బింబం; ~ телефóна [టెలిఫోను] డిస్క్ 2. *спорт.* డిస్కస్; метáть ~ డిస్కస్‌ను విసురు

дисквалификáция *ж* అర్హతను తొలగించడం (కోల్పోవడం)

дисквалифици́ровать *несов. и сов.* (*вн.*) అర్హతను తొలగించు

дисквалифици́роваться *несов. и сов.* అర్హతను (సమర్థతను) కోల్పోవు

дискредитáция *ж* అప్రతిష్ఠ (అపఖ్యాతి) పాలుచేయుట

дискредити́ровать *несов. и сов.* (*вн.*) అప్రతిష్ఠ (అపఖ్యాతి) పాలుచేయు

дискриминациóнн||ый వివక్షతా; ~ая поли́тика వివక్షతా విధానం

дискриминáция *ж* వివక్ష[త]; рáсовая ~ జాతి వివక్షత

дискримини́ровать *несов. и сов.* (*вн.*) [జాతి] వివక్ష[త] చూపు (అమలు జరపు)

дискуссиóнн||ый 1. చర్చా; в ~ом поря́дке చర్చా క్రమంలో 2. (*спорный, сомнительный*) వివాదాస్పదమైన; ~ая статья́ వివాదాస్పదమైన వ్యాసం; ~ое решéние వివాదాస్పదమైన నిర్ణయం

дискýссия *ж* చర్చ, తర్జనభర్జన, వాగ్వాదం

дискути́ровать *несов. и сов.* (*вн., о пр.*) చర్చించు, (గురించి) వాదించు, (గురించి) తర్జనభర్జన జరుపు

дислокáция *ж воен.* మోహరింపు

диспансéр *м* ప్రత్యేక వైద్యశాల

диспéтчер *м* కంట్రోలర్, డిస్పాచర్

диспéтчерск||ий 1. డిస్పాచర్; ~ий пункт డిస్పాచర్ కార్యాలయం 2.: ~ая *в знач. сущ. ж* డిస్పాచర్ కార్యాలయం (ఆఫీసు)

диспропо́рция *ж* అసమతూకం, అసమానత్వం

ди́спут *м* చర్చ, తర్జనభర్జన, వివాదం

диссерта́ция *ж* థీసిస్, సిద్ధాంత వ్యాసం; до́кторская ~ డాక్టరేట్ థీసిస్; кандида́тская ~ కాండిడేట్ థీసిస్

диссона́нс *м* 1. *муз.* స్వరపొందిక లేమి, శ్రుతికలవకపోవడం 2. *перен.* వైపరీత్యం, పొందిక లేమి

дистанцио́нн||ый డిస్టెన్స్, దూరంనుంచి; ~ое управле́ние డిస్టెన్స్ కంట్రోల్, దూరంనుంచి కంట్రోల్ చేయడం

диста́нци||я *ж* దూరం, ఎడం; сохраня́ть ~ю [కొంత] దూరంలో (ఎడంగా) వుండు

дистиллиро́ванн||ый డిస్టిల్డ్, స్వేద[న]; ~ая вода́ డిస్టిల్డ్ వాటర్, స్వేదన (అతి పరిశుద్ధ) జలం

дистилли́ровать *несов. и сов.* (*вн.*) (తో) స్వేదన క్రియ జరుపు, డిస్టిల్ చేయు

дистилля́ция *ж* స్వేదనం, స్వేదనక్రియ

дисципли́на I *ж* క్రమశిక్షణ

дисципли́на II *ж* (*учебный предмет*) పాఠ్యాంశం, సబ్జెక్టు

дисциплина́рн||ый: ~ое взыска́ние క్రమశిక్షణ విషయంలో మందలింపు; ~ые ме́ры క్రమశిక్షణ చర్యలు

дисциплини́рованный క్రమశిక్షణాయుతమైన; ~ челове́к క్రమశిక్షణ కలిగినవాడు (పాటించేవాడు)

дисциплини́ровать *несов. и сов.* (*вн.*) (లో) క్రమశిక్షణ పెంచు

дитя́ *с* బిడ్డ, పాప, శిశువు ◇ ~ приро́ды కల్లాకపటం లేనివాడు (ఎరుగనివాడు)

дифтери́т *м разг. см.* дифтери́я

дифтери́я *ж мед.* డిఫ్తీరియా

дифто́нг *м лингв.* సంధిస్వరం

дифференциа́льн||ый *мат.* అవకలన; ~ое исчисле́ние అవకలన గణితం ◇ ~ая ре́нта తారతమ్యపు కౌలు (శిస్తు)

дифференциа́ция *ж* వేరు చేయడం, విభజన; ~ произво́дства ఉత్పత్తిలో విభజన

дифференци́рованный ప్రత్యేక; ~ подхо́д ప్రత్యేక వైఖరి

дифференци́ровать *несов. и сов.* (*вн.*) వేరు చేయు

дича́ть, одича́ть 1. మచ్చిక కాకపోవు (*о живо́тных*); అడవిగా మారు (*о растениях*) 2. *перен.* (*становиться застенчивым*) పిరికి (సిగ్గరి) అగు, బిడియస్తుడగు

дичи́ться *несов. разг.* (*рд. и без доп.*) బిడియపడు

дичь *ж* 1. *собир.* వేట పక్షులు (*птицы*); వన్య మృగాలు (*звери*) 2. (*мясо*) వేట పక్షుల (జంతువుల) మాంసం 3. *разг.* (*глушь*) నిర్జన ప్రదేశం, మారుమూల 4. *разг.* (*нелепость, чепуха*) చెత్త

длин||а́ *ж* 1. పొడవు; ~а́ у́лицы వీధి పొడవు; ~о́й в де́сять сантиме́тров పది సెంటీమీటర్ల పొడవుగల; по ~е́, в ~у́ పొడవు 2. (*продолжительность*) దైర్ఘ్యం; ~а́ рабо́чего дня పని గంటలు, పని రోజు దైర్ఘ్యం

дли́нны||й 1. పొడుగాటి 2. (*продолжительный*) దీర్ఘ, సుదీర్ఘ; ~й докла́д సుదీర్ఘ నివేదిక ◇ гна́ться за ~м рублём డబ్బు వ్యామోహం కలిగివుండు

дли́тельность *ж* దైర్ఘ్యం, దీర్ఘత; ~ рабо́чего дня పని గంటలు, పనిదినపు (రోజు) దైర్ఘ్యం

дли́тельн||ый దీర్ఘ; ~ая боле́знь దీర్ఘ రోగం

дли́ться, продли́ться సాగు, జరుగు, మన్ను

для *предлог* (*рд.*) *в разн. знач.* కోసం, కొరకు; ~ кого́? ఎవరికోసం?; ~ того́, что́бы అందుకు, ఎందుకు; ~ чего́? దేని కోసం?; ~ сда́чи экза́мена పరీక్ష నిమిత్తం; не́ ~ чего అనవసరంగా; ваго́н ~ куря́щих సిగరెట్లు కాల్చేవారికి (కాల్చేవారి కోసం) పెట్టె; вре́дно ~ здоро́вья ఆరోగ్యానికి హానికరంగా వుంది; кни́га ~ дете́й పిల్లల [కోసం] పుస్తకం; он прие́хал ~ изуче́ния ру́сского языка́ రష్యన్ భాష నేర్చుకోడానికి వచ్చాడు

дневни́к *м* 1. డైరీ; вести́ ~ డైరీ రాయు 2. (*школьный*) స్కూలు డైరీ

дневн||о́й 1.: при ~о́м све́те పట్టపగటి వెలుతురులో; ~о́е вре́мя పట్టపగలు 2. (*происходящий днём*) పగటి, పగటిపూట, పగటివేళ; ~а́я сме́на పగటిపూట షిఫ్టు; ~а́я температу́ра పగటి ఉష్ణోగ్రత 3. (*приходящийся на один день*) రోజు, దిన; ~о́й за́работок రోజు కూలి, దిన వేతనం

днём *нареч.* పగటిపూట, మధ్యాహ్నం; ~ и но́чью రాత్రింబగళ్లు, అహోరాత్రులు; сего́дня ~ ఈ రోజు మధ్యాహ్నం (పగటి వేళ)

дно *с* అడుగు; морско́е ~ సముద్రపు అడుగు; ~ буты́лки సీసా అడుగు; на дне అడుగున ◇ вверх ~м తలకిందు, అతలాకుతలం, కింద మీదు; золото́е ~ బంగారపు గని; пить до дна తాగి ఖాళీ చేయు;

пойти́ на ~ మునిగిపోవు; пуска́ть на ~ ముంచు, ముంచివేయు

до I *предлог* (*рд.*) 1. (*при указании границы какого-л. расстояния*) కు; от Москвы́ до Ленингра́да మాస్కోనుంచి లెనిన్‌గ్రాడ్‌కు 2. (*при указании меры, величины чего-л.*) దాకా; юбка до коле́н మోకాలుదాకా [వుండే] స్కర్టు 3. (*при указании временно́го предела*) కు, వరకు, అప్పటికి, దాకా, లోగా; до двадца́того а́вгуста ఆగస్టు 20 లోగా; до настоя́щего вре́мени ఇప్పటికి దాకా; с утра́ до ве́чера ప్రొద్దుటినుంచి రాత్రివరకు 4. (*прежде, раньше*) [అంతకు] ముందు, మునుపు, పూర్వం; до войны́ యుద్ధానికి పూర్వం (ముందు); до на́шей э́ры క్రీస్తు పూర్వం; до шести́ часо́в ఆరు గంటల వరకు 5. (*приблизительно*) దాకా; жара́ до тридцати́ гра́дусов ఉష్ణోగ్రత ముప్పై డిగ్రీల దాకా 6. (*при указании степени действия, состояния*): де́ло дошло́ до дра́ки దెబ్బలాట దాకా వచ్చింది; крича́ть до хрипоты́ గొంతు చించుకుని అరచు 7. (*при указании предмета, лица, на к-рое направлено действие*): дотяну́ться до стола́ టేబుల్ అందుకొను ◇ до сих по́р а) (*о времени*) అంతకు ముందు, ఇప్పటివరకు, ఇంతవరకు б) (*о месте*) ఇప్పటివరకు; де́ти до семи́ лет ఏడేళ్ల లోపు పిల్లలు; мне нет де́ла до э́того దాన్ని గురించి నేను పట్టించుకోను, ఇది నాకేం లెక్క; мне сейча́с не до того́ ఇప్పుడు దాన్ని గురించి పట్టించుకోవడం లేదు; от вре́мени до вре́мени అప్పుడప్పుడు; что до меня́ నా మట్టుకు నేను, నావరకు, నావంతుకు

до II *муз.* C, స [సంగీత స్వరం]

доба́вить *сов. см.* добавля́ть

доба́вка *ж разг.* చేర్పు, పెచ్చు

добавле́ние *с* 1. (*действие*) కూర్చడం, చేర్చడం 2. (*то, что добавлено*) చేర్పు; అనుబంధం (*в книге*); в ~ к тому́, что он сказа́л అతను ముందు చెప్పినది కాకుండా, అతను ముందు చెప్పినదానికి అదనంగా

добавля́ть, доба́вить (*вн., рд.*) కలుపు, జోడించు, చేర్పు, చేర్పించు; ~ три рубля́ ఇంకా మూడు రూబుళ్లు ఇచ్చు; к кни́ге доба́вили две главы́ పుస్తకానికి రెండు ప్రకరణాలు చేర్చారు; он доба́вил две ло́жки са́хару అతను ఇంకా రెండు చెంచాలు పంచదార వేశాడు; к напи́санному он доба́вил две строки́ రాసినదానికి ఇంకా రెండు పంక్తులు కలిపాడు (చేర్చాడు)

добе||га́ть, добежа́ть (до *рд.*) (వరకు) పరుగెత్తుతూ వెళ్ళు, పరుగెత్తుతూ వచ్చు (చేరు); он ~жа́л во́время సరియైన క్షణానికి పరుగెత్తుతూ (పరుగెత్తుకు) వచ్చాడు (చేరాడు)

добежа́ть *сов. см.* добега́ть

добела́ *нареч.* 1. (*до белизны*) తెల్లగా [చేయు] 2.: раскалённый ~ ఎర్రగా కాలిన

добива́ть, доби́ть (*вн.*) చంపివేయు, తుదముట్టించు

добива́ться, доби́ться (*рд.*) కష్టపడి సాధించు, (కోసం) కృషి చేయు, ప్రయత్నించు; ~ ме́ста ఉద్యోగం కోసం ప్రయత్నించు; ~ своего́ తన లక్ష్యం సాధించు; ~ успе́ха విజయాన్ని సాధించు

добира́ться, добра́ться (до *рд.*) చేరు[కొను]; ~ до́ дому ఇల్లు చేరు[కొను] ◇ я ещё доберу́сь до тебя́! ఉండు నీ పని పడతాను!

доби́ть(ся) *сов. см.* добива́ть(ся)

до́блестн||ый *высок.* వీరోచితమైన, పరాక్రమవంతమైన, శౌర్యోపేతమైన; వీరోచితమైన (*самоотверженный*); ~ый челове́к వీరుడు; ~ые войска́ వీరోచితమైన (శౌర్యోపేతమైన) సైన్యాలు; ~ый труд వీరోచితమైన కృషి (పని)

до́блесть *ж* వీరత్వం, శౌర్యం, పరాక్రమం

добра́ться *сов. см.* добира́ться

добреда́ть, добрести́ (до *рд.*) నడిచి వెళ్లి చేరుకొను, కాళ్ళు ఈడ్చుకుంటూ చేరుకొను

добрести́ *сов. см.* добреда́ть

добре́ть, подобре́ть దయాళువగు

добр||о́ *с* 1. మంచి[తనం]; ~о́ и зло మంచి చెడులు, శుభాశుభాలు; ~о́ торжеству́ет над злом చెడు మీద మంచి జయిస్తుంది; де́лать кому́-л. ~о́ ఒకరికి మేలు చేయు; жела́ть кому́-л. ~а́ ఒకరి క్షేమాన్ని కాంక్షించు, ఒకరు క్షేమంగా ఉండాలని కాంక్షించు 2. (*добрый поступок*) మంచి పని 3. *собир. разг.* (*имущество*) ఆస్తి; наро́дное ~о́ ప్రజా ఆస్తి ◇ э́то не к ~у́ ఇది ఒక చెడ్డ శకునం; нет ху́да без ~а́ *посл.* ప్రతి చెడులోనూ ఒక మంచి కూడా వుంటుంది

доброво́л||ец *м* వలంటీరు; отря́д ~ьцев వలంటీర్ల దళం

доброво́льно *нареч.* ఇచ్ఛికంగా, తనంతట తాను, స్వచ్ఛందంగా

доброво́льн||ый ఐచ్ఛిక; ~ый сою́з ఐచ్ఛిక కలయిక; на ~ых нача́лах ఐచ్ఛికంగా

доброде́тель *ж* పుణ్యం, సజ్జనత్వం, సుగుణం

доброде́тельный పుణ్య; ~ челове́к పుణ్యవంతుడు, సజ్జనుడు

доброду́шие *с* సౌహార్దం, సత్స్వభావం

доброду́шный సత్స్వభావపూరితమైన; ~ челове́к సదయహృదయుడు, సాధువు

доброжела́тель *м* శ్రేయోభిలాషి

доброжела́тельность *ж* సౌహార్దత, హితం

доброжела́тельный హితమైన, సుముఖంగా వున్న, సౌహార్ద; ~ челове́к శ్రేయోభిలాషి, సౌహార్దపూరితుడు

доброка́чественн||ый 1. మంచి నాణ్యంగల; ~ая рабо́та మంచి నాణ్యమైన పని; ~ые проду́кты నాణ్యంగల ఆహారపదార్థాలు **2.** *мед.* ప్రాణాంతకము కాని

добросерде́чность *ж* సౌహార్దత, సహృదయత

добросерде́чный సౌహార్ద, సహృదయుడైన

добросо́вестность *ж* నిజాయితీ, త్రికరణశుద్ధి

добросо́вестный నిజాయితీపరుడైన (*о человеке*); నిజాయితీతో కూడిన (*об отношении к работе*)

добрососе́дск||ий స్నేహ, సౌహార్ద; ~ие отноше́ния ఇరుగుపొరుగు సత్సంబంధాలు

доброт||а́ *ж* ఆదరం, అనుగ్రహం, దయ, మంచితనం, సౌమ్యత; проявля́ть ~у́ к кому́-л. ఒకరిని అనుగ్రహించు, ఒకరిపట్ల ఆదరం చూపించు, ఒకరిపై దయ చూపించు

до́бр||ый 1. దయగల, సాధువు, మెత్తని మనస్సుగల (*о человеке*); హార్దిక[మైన] (*об отношении*); దయార్ద్ర[మైన] (*о взгляде*) **2.** (*благоприятный; хороший*) శుభ; ~ый знак శుభ సూచన; ~ый сове́т హితోపదేశం, హితబోధ; ~ые ве́сти శుభ వార్తలు **3.** (*близкий*) మంచి, సన్నిహిత; ~ые знако́мые మంచి (చక్కని) స్నేహితులు **4.** (*хороший, отличный*) మంచి, చక్కటి; пожела́ть ~ого здоро́вья మంచి (చక్కటి) ఆరోగ్యం ఆకాంక్షించు ◇ ~ый ма́лый మంచివాడు; ~ая па́мять ఆర్ద్రమైన స్మృతులు; ~ое и́мя పేరుప్రతిష్ఠలు, మంచి పేరు; бу́дьте добры́ దయచేసి; всего́ ~ого సెలవు

добуди́ться *сов.* (*вн.*) కష్టంమీద లేపగలుగు

добыва́ние *с* సంపాదించడం; ఉపార్జించడం (*средств к жизни*)

добыва́ть, добы́ть *несов. и сов.* (*вн.*) **1.** సంపాదించు, పొందు **2.** (*извлекать из недр*) తవ్వి (వెలికి) తీయు

добыва́ющ||ий: ~ая промы́шленность గని (వెలికితీత) పరిశ్రమలు

добы́ть *сов. см.* добыва́ть

добы́ча *ж* **1.** (*действие*) తవ్వకం, వెలికితీత; ~ не́фти నూనె తవ్వకం **2.** (*то, что захвачено, отнято*) కొల్ల సొమ్ము; вое́нная ~ యుద్ధపు కొల్ల సొమ్ము **3.** (*предмет ловли, охоты*) వేట **4.** (*добытое из недр земли*) తవ్వి (వెలికి) తీసినది

довезти́ *сов. см.* довози́ть

дове́ренност||ь *ж* నియోగ పత్రం, ముక్త్యారునామా; выдава́ть кому́-л. ~ь ఒకరికి ముక్త్యారునామా ఇచ్చు; получа́ть что́-л. по ~и ఏదో ఒకటి ముక్త్యారునామా ద్వారా పొందు

дове́ренн||ый: ~ое лицо́ ఆంతరంగికుడు

дове́ри||е *с* విశ్వాసం, నమ్మకం; ~е избира́телей ఓటర్ల విశ్వాసం; входи́ть в ~е к кому́-л. ఒకరి విశ్వాసం చూరగొను; заслу́живать ~е నమ్మదగి వుండు; обма́нывать чьё-л. ~е ఒకరికి నమ్మక ద్రోహం చేయు; ока́зывать кому́-л. ~е ఒకరిమీద విశ్వాసం చూపు; опра́вдывать ~е తనపై ఉంచిన విశ్వాసాన్ని సార్థకం చేయు; пита́ть ~е к кому́-л. ఒకరిమీద విశ్వాసం కలుగు; по́льзоваться чьи́м-л. ~ем ఒకరి విశ్వాసం పొందు; теря́ть чьё-л. ~е ఒకరి విశ్వాసాన్ని పోగొట్టుకొను (కోల్పోవు)

довери́тельны||й: ~м то́ном ఆంతరంగిక స్వరంలో (ధోరణిలో)

дове́рить *сов. см.* доверя́ть I

дове́риться *сов. см.* доверя́ться

до́верху *нареч.* అంచువరకు (*наливать, насыпать*); పైదాకా (*застёгивать*); застегну́ть ~ పైదాకా (మెడదాకా) గుండీలు పెట్టుకొను

дове́рчивость *ж* తేలికగా నమ్మే గుణం

дове́рчивый తేలికగా విశ్వసించే (నమ్మే); ~ взгляд విశ్వాసం తొణికిసలాడే చూపు; ~ челове́к తేలికగా విశ్వసించేవాడు (నమ్మేసేవాడు)

доверше́ние *с*: в ~ всего́ అన్నిటికీతోడు

доверя́ть, дове́рить *несов. и сов.* **1.** (*дт. вн., дт. + инф.*) ఒప్పగించు, పురమాయించు, అప్పచెప్పు; ~ дете́й кому́-л. ఒకరికి పిల్లలను అప్పచెప్పు; ~ кому́-л. сде́лать что́-л. ఒక పని ఒకరికి పురమాయించు (అప్పగించు) **2.** *тк. несов.* (*дт.; верить*) (ఒకరిని) నమ్ము, (లో) విశ్వాసం కలుగు (పెట్టుకొను), (ఒకరిని) విశ్వసించు; ~ дру́гу స్నేహితుణ్ని నమ్ము

доверя́ться, дове́риться (*дт.*) (కి) మనస్సు విప్పు

дове́сок *м* పడికట్టు

довести́ *сов. см.* доводи́ть

довести́сь *сов. см.* доводи́ться 1

до́вод *м* వాదం, వాదన, వితర్కం, హేతువు; ~ы за и про́тив వాగ్వాదాలు; неопровержи́мый ~ తిరుగు లేని వాదం; приводи́ть ~ы в по́льзу чего́-л. దేనికైనా అనుకూలంగా వాదించు

доводи́ть, довести́ (*вн.*) 1. నడిపించి తీసుకువెళ్లు, నడిపించుకుని వెళ్లు; ~ кого́-л. до до́ма ఒకరిని ఇంటికి సాగనంపు (చేర్చు, నడిపించుకు వెళ్లు), ఇంటి దగ్గర దిగ పెట్టు 2. (*достигать какого-л. предела*): ~ до конца́ చివరికంటా (పూర్తి) చేయు; ~ до ма́ксимума గరిష్ఠ స్థాయికి పెంచు; ~ вы́пуск проду́кции до... ఉత్పత్తిని ...వరకు పెంచు ◇ ~ до отча́яния నిరాశ కలిగించు; ~ кого́-л. до беды́ ఒకరిని చిక్కుల్లో పడవేయు; ~ до све́дения తెలియజేయు; ~ до созна́ния స్పష్టపరచు; తలకెక్కేలా చెప్పు (*разг.*)

доводи́‖ться, довести́сь 1. *безл. разг.* (*дт. или инф.*) తటస్థించు, (కి) అవకాశం దొరకు (లభించు, కలుగు); мне ~лось быва́ть там నేను అక్కడ ఉండడం తటస్థించింది, నాకు అక్కడ ఉండే అవకాశం దొరికింది (లభించింది, కలిగింది); мне ~лось с ним встреча́ться నాకు అతన్ని కలుసుకునే అవకాశం దొరికింది, నేను అతన్ని కలుసుకోవడం తటస్థించింది 2. *тк. несов.* (*дт. тв.*; *о родстве*): он дово́дится мне дя́дей అతను నా మేనమామ

довое́нный యుద్ధానికి పూర్వపు (పూర్వం వున్న); ~ у́ровень యుద్ధానికి పూర్వపు స్థాయి

довози́ть, довезти́ (*вн.* до *рд.*) (వరకు) తీసుకు వెళ్లు

дово́льно *нареч.* 1. (*удовлетворённо*) సంతృప్తితో, సంతోషంగా 2. (*достаточно*) సరిపోవు, సరిపోయే 3. *безл. в знач. сказ.* (*хватит*) చాలు; ~ разгова́ривать చర్చలు చాలు; с меня́ ~ ఇక చాలు 4. (*до некоторой степени*): ~ бы́стро అతి వేగంగా; ~ хорошо́ ఫరవాలేదు, ఓ మోస్తరుగా

дово́льн‖ый 1. (*испытывающий удовлетворение*) తృప్తమైన, సంతృప్తిపడ్డ; он дово́лен свое́й рабо́той తన పనితో (ఉద్యోగంతో) సంతృప్తిపడుతున్నాడు 2. (*выражающий удовлетворение*) సంతుష్టి చెందిన; ~ый вид సంతుష్టి చెందినట్టు కనపడు; ~ое лицо́ సంతుష్టి చెందిన ముఖం

дово́льств‖о *с* 1 (*удовлетворение*) సంతృప్తి, పరితోషం, పరితుష్టి 2. (*зажиточность*) [సౌ]భాగ్యం, కలిమి; жить в ~е సౌభాగ్యంతో బ్రతుకు

дово́льствоваться *несов.* (*тв.*) (తో) తృప్తిపడు, సంతృప్తిపడు, సర్దుకొను; ~ ма́лым వున్నదానితో సంతృప్తి చెందు (పడు)

довы́боры *мн.* ఉప ఎన్నికలు

догада́ться *сов. см.* дога́дываться

дога́дк‖а *ж* ఊహ, అనుమానం; стро́ить ~и అనుకొను; теря́ться в ~ах అనుమానాలతో కొట్టుమిట్టాడు

дога́дливость *ж* సూక్ష్మ (కుశాగ్ర) బుద్ధి

дога́дливый కుశాగ్రబుద్ధిగల, తీక్ష్ణబుద్ధిగల; ~ челове́к కుశాగ్రబుద్ధిగలవాడు

дога́дываться, догада́ться ఊహించు, అనుమానించు; ~ о чём-л. దేని గురించైనా అనుమానించు; он не догада́лся, в чём де́ло సంగతేమిటో అతనికి అంతు పట్టలేదు

до́гма *ж* పిడివాద సూత్రం

догмати́зм *м* పిడివాదం

догма́тик *м* పిడివాది

догмати́ческ‖ий 1. పిడివాద; ~ое мышле́ние పిడివాద ఆలోచనా ధోరణి 2. (*категорический*) నిర్వివాద; ~ий тон నిర్వివాద ధోరణి (స్వరం)

догна́ть *сов. см.* догоня́ть

догова́рива‖ть, договори́ть (*вн.*) [అంతా] చెప్పు; он чего́-то не ~ет అతను ఒక విషయం చెప్పకుండా దాచి వుంచుతాడు

догова́риваться, договори́ться (о *пр.*) నిర్ణయించు[కొను]; ~ о встре́че కలుసుకునే టైమ్ నిర్ణయించు

догово́р *м* ఒప్పందం, సంధి, ఒడంబడిక; коллекти́вный ~ సమిష్టి ఒప్పందం; ми́рный ~ శాంతి సంధి; заключа́ть ~ సంధి చేసుకొను, ఒప్పందం కుదుర్చుకొను; стра́ны[-уча́стницы] Варша́вского Догово́ра వార్సా సంధి రాజ్యాలు (దేశాలు)

договорённост‖ь *ж* అంగీకారం, ఒప్పందం; достига́ть ~и అంగీకారానికి వచ్చు; по ~и అంగీకారం మేరకు (ప్రకారం)

договори́ть(ся) *сов. см.* догова́ривать(ся)

догово́рн‖ый ఒప్పందం, ఒడంబడికకు సంబంధించిన; ~е обяза́тельства ఒడంబడికకు సంబంధించిన విధులు; на ~х нача́лах ఒడంబడిక (ఒప్పందం) ప్రాతిపదికమీద

догола́ *нареч.* నగ్న, దిగంబర; раздева́ться ~ వివస్త్రుడగు, దిగంబరుడగు

догоня́ть, догна́ть *прям.*, *перен.* (*вн.*) అందుకొను; ~ по́езд రైలు అందుకొను; ~ кого́-л. по матема́тике గణితంలో ఒకరితో సమానమగు, గణితంలో

ఒకరిని అందుకొను; ~ и перегоня́ть అందుకొని మించిపోవు

догор||а́ть, догоре́ть పూర్తిగా కాలిపోవు, మండి ఆరిపోవు; свеча́ ~е́ла కొవ్వొత్తి పూర్తిగా కాలిపోయింది (మండి ఆరిపోయింది)

догоре́ть *сов. см.* догора́ть

доде́лать *сов. см.* доде́лывать

доде́лывать, доде́лать (*вн.*) పూర్తిచేయు

доду́маться *сов. см.* доду́мываться

доду́мываться, доду́маться (до *рд.*) తోచు, తట్టు

доеда́ть, дое́сть (*вн.*) తినివేయు, తినేయు

доезжа́ть, дое́хать (до *рд.*) చేరు[కొను]

дое́ние *с* పిండడం, పాలు పిదకడం

дое́сть *сов. см.* доеда́ть

дое́хать *сов. см.* доезжа́ть

дожда́ться *сов. см.* дожида́ться

дождев||о́й వాన, వర్షపు; ~о́й червь వాన పాము; ~а́я вода́ వాన (వర్షపు) నీరు; ~а́я ту́ча తొలి మొగులు

дождли́в||ый వాన, వర్ష; ~ый день వర్షపు రోజు; ~ая пого́да వర్ష వాతావరణం; ~ое ле́то ఎక్కువ వర్షాలు పడే వేసవి, వర్షాలతో కూడిన వేసవి

дождь *м* వాన, వృష్టి; వర్షం (*тж. перен.*); морося́щий ~ జల్లు, చినుకు; продолжи́тельный ~ ముసురు; проливно́й ~ గాలివాన, ధారాపాతం; идёт ~ వాన కురుస్తూంది; ~ льёт как из ведра́ వర్షం కుంభ వృష్టిగా కురుస్తూంది, వర్షం కుండపోతగా పడుతూంది; ~ цвето́в పుష్ప వర్షం, పూలవాన

дожив||а́ть, дожи́ть (до *рд.*) వరకు (బతుకు; ~а́ть до глубо́кой ста́рости పండు ముసలి (బతుకు, ముసలితనం వచ్చేవరకు బతుకు; он не ~ёт до э́того అప్పటివరకు (అంతకాలం) బతకడు ◇ ~а́ть свой век చివరి రోజులు గడుపు; до чего́ он до́жил! అత నికి ఏ గతి పట్టింది!

дожида́||ться, дожда́ться (*рд.*) (కు, కోసం) ఎదురు చూస్తూ వుండు, వేచి వుండు; ~ться отве́та జాబుకోసం ఎదురు చూస్తూ వుండు; ~ться по́езда రైలుకోసం వేచి వుండు; не ~ясь конца́ представле́ния (ప్రదర్శన చివరివరకు (పూర్తి అయేవరకు) ఉండక పోవు; он дожда́лся, наконе́ц, письма́ ఉత్తరంకోసం ఎదురు చూడగా చూడగా చిట్టచివరకు వచ్చింది; дожди́тесь меня́ నాకోసం వేచి ఉండండి

дожи́ть *сов. см.* дожива́ть

до́за *ж* మోతాదు; смерте́льная ~ (ప్రాణాంతకమైన మోతాదు

дозва́ниваться, дозвони́ться (до *вн.*; *по телефону*) (ఒకరు) టెలిఫోన్ మీద దొరకు

дозво́ленный అనుమతించిన, ఆమోదించిన; ~ зако́ном చట్టబద్ధమైన

дозвони́ться *сов. см.* дозва́ниваться

дози́ровать *несов. и сов.* (*вн.*) మోతాదు ఇచ్చు (నిర్ణయించు, చేయు)

дозо́р *м* గస్తీ, కాపలా; быть в ~е కాపలా కాయు, గస్తీ తిరుగు

дозо́рн||ый 1. గస్తీ; ~ая вы́шка గస్తీ గోపురం 2. *в знач. сущ. м* గస్తీవాడు, కాపలావాడు

дозрева́ть, дозре́ть పరిపక్వమగు

дозре́ть *сов. см.* дозрева́ть

доигра́ть *сов. см.* дои́грывать

дои́грывать, доигра́ть (*вн.*) చివరిదాకా వాయించు, వాయించడం పూర్తి చేయు

до́йльный పాలు పిండే; ~ аппара́т పాలు పిండే యంత్రం

доиска́ться *сов. см.* дои́скиваться

дои́скиваться, доиска́ться *разг.* (*рд.*) 1. (*упорно искать*) వెతుకు; వెతికి వెతికి కనిపెట్టు (*сов.*) 2. (*разузнавать*) కనుగొను; వెతికి వెతికి కనుగొను (*сов.*)

доистори́ческий చరిత్ర పూర్వ

дои́ть, подои́ть (*вн.*) పితుకు, పిండు, పాలు తీయు

до́ит||ься *несов.* పాలు యిచ్చు; коро́ва ~ся пло́хо ఈ ఆవు తక్కువ పాలు ఇస్తుంది

до́йка *ж* పాలు పితకడం (పిండడం)

до́йн||ый పయ; ~ая коза́ పయస్విని; ~ая коро́ва పాడి ఆవు

дойти́ *сов. см.* доходи́ть

док *м* డాక్ (ఓడలు మరమ్మతు చేసే రేవు); ста́вить су́дно в ~ ఓడను మరమ్మతు చేసే రేవున నిలుపు

доказа́тельный నిరూపించే, నిదర్శనాత్మక

доказа́тельство *с* నిరూపణ, వాదన (*довод*); రుజువు, నిదర్శనం (*подтверждение*); приводи́ть ~ నిరూపించు, నిదర్శన మిచ్చు; веще́ственное ~ *юр.* వస్తు సాక్ష్యం

доказа́ть *сов. см.* дока́зывать

дока́зывать, доказа́ть (*вн.*) నిరూపించు, రుజువు చేయు; ~ правоту́ సరియైనదని నిరూపించు; ~ свою́ невино́вность తాను నిర్దోషి అని రుజువుచేసుకొను; они́ дока́зывали, что... ...అని వారు వాదించారు ◇ ~ теоре́му *мат.* ఉపపాదించు

дока́нчивать, доко́нчить (*вн.*) పూర్తి చేయు

докапиталисти́ческий పెట్టుబడిదారీ పూర్వ

до́кер *м* డాకర్

докла́д *м* **1.** ఉపన్యాసం, నివేదిక, ప్రసంగం; де́лать ~ ఉపన్యాసం (నివేదిక) ఇచ్చు **2.** (*официальное сообщение руководителю*) నివేదిక, రిపోర్టు

докладн||о́й: ~а́я запи́ска మెమొరాండం, జ్ఞాపక పత్రం

докла́дчик *м* నివేదిక ఇచ్చేవాడు

докла́дывать, доложи́ть **1.** (*вн.*, о *пр.*) (గురించి) నివేదించు, తెలియజేయు; ~ о результа́тах вы́боров ఎన్నికల ఫలితాల గురించి నివేదించు (తెలియ జేయు) **2.** (о *пр.*; *о посетителе*) (గురించి) తెలుపు, చెప్పు

докла́ссов||ый వర్గపూర్వ; ~ое о́бщество వర్గ పూర్వ సమాజం

докона́||ть *сов. разг.* (*вн.*) (ఒకరి) పని అయిపోవు; э́то его́ ~ло దానితో అతని పని అయిపోయింది (ముగి సింది)

доко́нчить *сов. см.* дока́нчивать

докрасна́ *нареч.*: раскалённый ~ ఎర్రగా (ఎర్ర బడేదాకా) కాలిన

докрича́||ться *сов.* **1.** *разг.* (*рд.*, до *рд.*) వినే దాకా అరుచు; наконе́ц я его́ ~лся చివరకి అతను నా కేకలు విన్నాడు **2.** (до *рд.*; *до какого-л. состояния*): ~ться до хрипоты́ గొంతు బొంగురు పోయేలా (పోయేటట్టు) అరుచు

до́ктор *м* **1.** *разг.* (*врач*) డాక్టరు, వైద్యుడు **2.** (*учёная степень*) డాక్టరు; ~ нау́к డాక్టర్ ఆఫ్ సైన్స్

доктри́на *ж* సిద్ధాంతం; вое́нная ~ సైనిక సిద్ధాంతం; полити́ческая ~ రాజకీయ సిద్ధాంతం

докуме́нт *м* **1.** పత్రం, కాగితం; истори́ческий ~ చరిత్రాత్మక పత్రం **2.** (*удостоверение личности*) గుర్తు పత్రం

документа́льн||ый: ~ый фильм డాక్యుమెంటరీ; ~ые да́нные సమాచారం; ~ые доказа́тельства లిఖిత పూర్వకమైన రుజువులు

доку́ривать, докури́ть (*вн.*) [సిగరెట్టు] కాల్చడం పూర్తిచేయు, [సిగరెట్టు] పూర్తిగా కాల్చివేయు

докури́ть *сов. см.* доку́ривать

долби́ть *несов.* (*вн.*) **1.** [కన్నం] పొడుచు, తొలుచు, వేయు; ~ ло́дку దుంగ తొలిచి దోనె చేయు **2.** *разг.* (*повторять*) పదేపదే చెప్పు

долг *м* **1.** (*обязанность*) బాధ్యత, విధి, [విధ్యుక్త] ధర్మం; гражда́нский ~ పౌర ధర్మం (విధి); свяще́нный ~ విధ్యుక్త (పవిత్ర) ధర్మం; чу́вство ~а కర్తవ్యతా (బాధ్యతా) భావం; счита́ть что-л. свои́м ~ом తన ధర్మంగా భావించు (పరిగణించు) **2.** (*взятое взаймы*) అప్పు, రుణం, బాకీ; ~и́ అప్పుసొప్పులు; отдава́ть ~ అప్పు (రుణం, బాకీ) తీర్చు; брать что-л. в ~ దేని నైనా అప్పు తీసుకొను (పుచ్చుకొను) ◇ быть в ~у́ *перед кем-л.* ఒకరికి రుణపడు; отдава́ть после́дний ~ ఒకరికి శ్రద్ధాంజలి సమర్పించు (ఘటించు)

до́лг||ий **1.** చిర, దీర్ఘ, బహు కాల; ~ий путь సుదీర్ఘ ప్రయాణం; ~ая жизнь చిర (దీర్ఘ) జీవితం; на ~ий срок చాలా కాలంవరకు **2.** *лингв.* దీర్ఘ; ~ий гла́сный దీర్ఘాచ్చు, దీర్ఘం

до́лго *нареч.* చాలా సేపు; ~ ждать చాలా సేపు వేచి వుండు; как ~ его́ нет! ఎంత సేపటికీ రాలేదు!; как ~ я до́лжен ждать? నేను ఎంత వేచి వుండాలి?

долгове́чный **1.** (*способный долго жить*) దీర్ఘాయుష్మంతుడైన **2.** (*прочный*) ఎక్కువ (దీర్ఘ) కాలం మన్నే

долговре́менн||ый దీర్ఘకాల, చిరస్థాయి; ~ая разлу́ка దీర్ఘకాలపు ఎడబాటు

долгожда́нный దీర్ఘ కాలంగా ఎదురుచూసిన, చిరకాల వాంఛితమైన

долгожи́тель *м* చిరంజీవి, ఆయుష్మంతుడు

долгоигра́ющ||ий: ~ая пласти́нка దీర్ఘకాలం (ఎక్కువ కాలం) తిరిగే రికార్డు

долголе́тие *с* దీర్ఘాయువు, దీర్ఘ ఆయుర్దాయం

долголе́тн||ий చిరకాల, చాల సంవత్సరాల; ~ий труд చిరకాల (చాల సంవత్సరాల) కృషి (పని); ~яя дру́жба చిరకాల స్నేహం

зажúм *м* **1.** (*действие*) అణచివేత, అణచుట; ~ крúтики విమర్శను అణచుట **2.** (*приспособление*) బందు

зажимáть, зажáть (*вн.*) **1.** బిగించు, నొక్కు, గట్టిగా పట్టుకొను; ~ в кулакé పిడికిట్లో నొక్కు **2.** (*плотно закрывать*) మూసుకొను; ~ нос ముక్కు మూసుకొను; ~ ýши చెవులు మూసుకొను **3.** *перен. разг.* అణచు; ~ инициатúву చొరవను అణచు; ~ крúтику విమర్శను అణచు ◇ ~ комý-л. рот ఒకరి నోరు మూయించు

зажúточно *нареч.*: жить ~ సంపన్న జీవితం గడుపు, సంపన్నంగా వుండు

зажúточный సంపన్న

зажи́ть I *сов. см.* заживáть

зажи́ть II *сов.* (*начать жить*) జీవించ నారం భించు (సాగు); ~ по-нóвому నూతన జీవితాన్ని ఆరం భించు (సాగించు); ~ семéйной жи́знью కుటుంబం కుదుర్చుకొను, కాపురమేర్పరచుకొను, సాంసారిక జీవితం ఏర్పరచుకొను

зажмýривать, зажмýрить (*вн.*): ~ глазá కళ్లు మూసుకొను

зажмýриваться, зажмýриться కళ్లు మూసుకొను

зажмýрить(ся) *сов. см.* зажмýривать(ся)

зазвáть *сов. см.* зазывáть

зазвенéть *сов.* మోగింపబడు, మోగింపసాగు

зазвони́||ть *сов.* మోగు, మోగింపసాగు; ~л телефóн టెలిఫోన్ మోగింది

зазвучáть *сов.* ధ్వనించ (మోగ, ప్రతిధ్వనించ) నారం భించు

зазевáться *сов. разг.* పరధ్యానంగా వుండు

зазеленé||ть *сов.*: лугá ~ли పచ్చిక బయళ్లు గడ్డితో నిండిపోయాయి; вдали́ ~ла рóща దూరంలో ఆకుపచ్చగా అడవి కనిపించింది

зазнавáться, зазнáться *разг.* గర్వాన్ని ప్రదర్శించు, కళ్లు తలకు (నెత్తికి) ఎక్కు

зазнáйство *с разг.* అహంభావం, గర్వం

зазнáться *сов. см.* зазнавáться

зазрéни||е *с*: без ~я сóвести జంకుగొంకు (సిగ్గు) లేకుండా

зазýбривать, зазубри́ть (*вн.*) కంఠస్థం చేయు, గుడ్డిగా వల్లెవేయు

зазубри́ть *сов. см.* зазýбривать

зазывáть, зазвáть *разг.* (*вн.*) రమ్మని పట్టుపట్టు

заигрá||ть *сов.* వాయించ నారంభించు; оркéстр ~л ఆర్కెస్ట్రా బృందం వాయించ నారంభించింది; он ~л на гитáре అతను గిటార్ వాయించ నారంభించాడు

заи́грывать *несов. разг.* (с *тв.*) 1. (*кокетничать*) (తో) హేళలాడు, సరసాలాడు 2. (*заискивать*) (తో) ఇచ్చకములాడు

зáика *м и ж* నత్తివాడు *м*, నత్తిది *ж*

заикá||ться, заикнýться 1. *тк. несов.* నత్తు, రాలుపడు 2. *разг.* (о *пр.*; *намекать*) ప్రస్తావించు, సూచించు; он и не ~лся об э́том అతను దాన్ని గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు

заикнýться *сов. см.* заикáться 2

заи́мствование *с* 1. (*действие*) ఆదానం, అరువు 2. (*то, что заимствовано*) ఆదాన, అరువు తెచ్చుకున్నది

заи́мствованн||ый అరువు తెచ్చుకున్న, ఎరువు తీసుకున్న; ~ое слóво అరువు తెచ్చుకున్న మాట, ఎరువు తీసుకున్న పదం

заи́мствовать *несов. и сов.* (*сов. тж.* позаи́мствовать; *вн.*) అరువు (బదులు) తెచ్చుకొను, ఎరువు తీసుకొను; ~ óпыт అనుభవాన్ని బదులు తెచ్చుకొను

заинтересóванность *ж* ఆసక్తి, పక్షపాతం, శ్రద్ధ; ప్రేరణ (*стимул*); ~ в рабóте పని యెడల ఆసక్తి (శ్రద్ధాసక్తి); материáльная ~ భౌతిక (పాదార్థిక) ప్రేరణ

заинтересóванны||й 1. (*проявляющий внимание, интерес*) ఆసక్తిగల 2. (*в чём-л.*) (కు) సంబంధించిన; ~е стóроны సంబంధించిన వారు

заинтересовáть(ся) *сов. см.* заинтересóвывать (-ся)

заинтересóвывать, заинтересовáть (*вн. тв.*) (తో) రంజింపజేయు, (లో) ఆసక్తి కలిగించు; (తో) ప్రోత్సహించు (*стимулировать*)

заинтересóвываться, заинтересовáться (*тв.*) (మీద) ఆసక్తి కలుగు (ఏర్పడు, చూపు), కన్నుపడు, దృష్టిపడు

заинтриговáть *сов. см.* интриговáть 2

заи́скивать *несов.* (перед *тв.*) (ఒకరి యెదుట) ఇచ్చకములాడు, సముదాయించు

заи́скивающий ఇచ్చకాలమారి; ~ взгляд ఇచ్చకాలమారి చూపు

зайти́ *сов. см.* заходи́ть

зайчи́ха *ж* ఆడకుందేలు

закабали́ть *сов. см.* закабаля́ть

закабаля́ть, закабали́ть (*вн.*) బానిసగా చేయు

закады́чный *разг.*: ~ друг ప్రాణస్నేహితుడు, ఆప్త మిత్రుడు

закáз *м* ఆర్డరు, ఆదేశం, పురమాయింపు; по ~у ఆధ్వర్యాన, ఆదేశం మేరకు

заказáть *сов. см.* закáзывать

заказнó||й: ~е письмó రిజిస్టరు ఉత్తరం

закáзчик *м и ж* ఖాతాదారు, క్లయంటు

закáзывать, заказáть (*вн.*): ~ билéт టికెట్టు బుక్ (రిజర్వు) చేయు; ~ кни́гу в библиотéке లైబ్రరీలో పుస్తకం ఆర్డరు చేయు; ~ плáтье в ателье́ దుస్తు (ఫ్రాకు) పురమాయించు (ఆర్డరు చేయు)

закáл *м см.* закáлка ◇ человéк стáрого ~а కాకలు తీరిన మనిషి

закалённый *прям., перен.* కాకలు తీరిన; రాటు దేలిన (*тк. перен.*)

закали́ть(ся) *сов. см.* закаля́ть(ся)

зака́лка *ж* 1. *тех.* రాటు దేలడం 2. *перен.* (*воспитание выносливости*) [శరీరాన్ని] రాటు దేలడం 3. *перен.* (*выносливость*) కాకలు తీరడం, గట్టితనం దిట్టతనం

зака́лывать, заколо́ть (*вн.*) 1. (*убивать*) పొడిచి చంపు 2. (*скреплять*) అతికించు, అంటించు

закаля́ть, закали́ть (*вн.*) 1. *тех.* రాటు దేల్చు 2. *перен.* కాకలు తీర్చు, నిగ్గు దేల్చు; [శరీరాన్ని] రాటు దేల్చు (*физически*); ~ во́лю సంకల్పాన్ని దృఢపరచు

закаля́ться, закали́ться 1. *тех.* రాటు దేలు, పదును ఎక్కు 2. *перен.* కాకలు తీరు, నిగ్గు దేలు

зака́нчивать, зако́нчить (*вн.*) పూర్తిచేయు, ముగించు; ~ обуче́ние చదువు (విద్యాధ్యయనం) పూర్తి చేయు, పట్టభద్రుడగు; ~ рабо́ту పని పూర్తిచేయు; ~ разгово́р భేటీ (సంభాషణ) ముగించు; ~ ремо́нт మరమ్మతు పూర్తిచేయు

зака́нчиваться, зако́нчиться 1. పూర్తి అగు, ముగియు, సరిపడు, పోవు, అగు 2. *тк. несов.* (*тв.*) (తో) ముగియు

зака́па||ть I *сов.* [చినుకులు] పడనారంభించు; дождь ~л చినుకులు మొదలయ్యాయి (పడనారంభించాయి)

зака́па||ть II *сов.* (*вн.*; *испачкать*) మరకలు చేయు (చేసుకొను); она́ ~ла себе́ пла́тье ఆమె తన దుస్తులు మరకలు చేసుకుంది

зака́пывать, закопа́ть (*вн.*) 1. (*в землю*) పూడ్చు, పూడ్చివేయు, పాతిపెట్టు 2. (*заполнять землёй*) నింపు, పూడ్చివేయు; ~ я́му గుంట మట్టితో నింపు (పూడ్చివేయు)

зака́т *м* 1. (*солнца*) సూర్యాస్తమయం 2. *перен.* అవసానం, క్షీణత; на ~е жи́зни జీవిత అవసాన దశలో, జీవితపు క్షీణ దశలో

заката́ть *сов. см.* зака́тывать I

закати́ть *сов. см.* зака́тывать II

закати́ться *сов. см.* зака́тываться

зака́тывать I, заката́ть (*вн.*) 1. (в *вн.*; *заворачивать*) (లో) చుట్టు 2. *разг.* (*засучивать*) పైకి మడుచు; ~ рукава́ [చొక్కా] చేతులు పైకి మడుచు

зака́тывать II, закати́ть (*вн.*) (లో, వెనుక, కింద) దొర్లించు ◇ ~ глаза́ గుడ్లు (కళ్లు) తేలవేయు; ~ исте́рику *разг.* పిచ్చి (వెర్రి) కేకలు వేయు; ~ пир విందు చేయు; ~ сканда́л రభసచేయు

зака́тываться, закати́ться 1. (*куда-л.*) (వెనుక, కింద) దొర్లు 2. (*о светилах*) అస్తమించు; со́лнце закати́лось సూర్యుడు అస్తమించాడు

зака́шлять *сов.* దగ్గ నారంభించు

зака́шляться *сов.* పొలబారి దగ్గు

закида́ть *сов. см.* заки́дывать I

заки́дывать I, закида́ть (*вн. тв.*) 1. (*заполнять*) (తో) నింపు, పూడ్చివేయు 2. *перен.* కురిపించు; ~ кого́-л. вопро́сами ఒకరిపైన ప్రశ్నల [వర్షం] కురిపించు, ఒకరిని ప్రశ్నలతో ముంచెత్తు

заки́дывать II, заки́нуть 1. *см.* забра́сывать II 1; 2.: ~ го́лову తల పైకెత్తు (వెనక్కి వాల్చు); ~ но́гу на́ ногу కాలు మీద కాలు వేసుకొను

заки́нуть *сов. см.* заки́дывать II

закип||а́ть, закипе́ть 1. పొంగు (తెర్లు, కుతకుత లాడ) నారంభించు 2. *перен.* ముమ్మరంగా (జోరుగా) సాగు; рабо́та ~е́ла పని ముమ్మరంగా (జోరుగా) సాగు తోంది

закипе́ть *сов. см.* закипа́ть

закиса́ть, заки́снуть పుల్లపడు, పులుపెక్కు

заки́снуть *сов. см.* закиса́ть

за́кись *ж хим.* ఆక్సైడు; ~ желе́за ఫెర్రస్ ఆక్సైడు; ~ азо́та నైట్రస్ ఆక్సైడు

закла́д *м разг. см.* зало́г I 1, 2 ◇ би́ться об ~ పందెం ఒడ్డు (కట్టు), జూదమాడు

закла́дка *ж* 1. (*действие*) పునాది వేయడం, శంకుస్థాపన 2. (*в книге*) ప్రజ్ఞా పత్రిక, బుక్ మార్క్

закладна́я *ж* తనఖా (భోగ్య) పత్రం

закла́дывать, заложи́ть (*вн.*) 1. వేయు, వేసుకొను; заложи́ть ру́ки в карма́ны చేతులు జేబుల్లో వేసుకొను; ~ ру́ки за́ спину చేతులు వెనక్కి పెట్టుకొను 2. (*заполнять*) నింపు; పేర్చు (*загромождать*); ~ стол кни́гами బల్లమీద పుస్తకాలు పేర్చు, పుస్తకాలతో టేబుల్ నింపు 3. (*начинать постройку*) పునాది రాయి వేయు, శంకుస్థాపన చేయు 4. *перен.* (*давать начало*): ~ осно́ву ప్రాతిపదిక వేయు 5. (*отдавать в залог*) కుదువపెట్టు, రోయిదు, తాకట్టు పెట్టు 6. *безл. разг.*: мне заложи́ло у́ши నాకు చెవులు దిబ్బళ్లుపడ్డాయి ◇ ~ лошаде́й గుర్రాలను పూన్చు; ~ страни́цу పుటలో గుర్తు పెట్టు, బుక్ మార్క్ పెట్టు

закле́ивать, закле́ить (*вн.*) అంటించు

закле́ить *сов. см.* закле́ивать

заклейми́ть *сов. см.* клейми́ть

заклёпка *ж* ఉట్టిచీల, తాపటపు చీల

заклина́ние *с* 1. (*действие*) మంత్రం, అభిచారం 2. (*мольба, просьба*) ప్రార్థన

заклина́тель *м* మాంత్రికుడు; ~ змей పాములవాడు

заклина́ть *несов.* (*вн.*) 1. అభిమంత్రించు 2. (*умолять*) (ఒకరిని, చేయమని) ప్రార్థించు, అర్థించు

заключа́ть, заключи́ть 1. (*вн.*) నిర్బంధించు; ~ кого́-л. в тюрьму́ ఒకరిని ఖైదు (బందీ) చేయు, జైలులో పెట్టు 2. (*вн. тв.; заканчивать*) ముగించు; ~ речь призы́вом ప్రసంగాన్ని విజ్ఞప్తితో ముగించు 3. (*делать вывод*) నిర్ధారణ చేయు; из ва́ших слов я заключа́ю, что... మీ మాటలను బట్టి... అని నేను నిర్ధారణ చేసుకుంటున్నాను 4. (*вн.; договор и т.п.*) కుదుర్చుకొను, చేసుకొను; ~ мир శాంతి సంధి చేసుకొను (కుదుర్చుకొను); ~ пари́ పందెం పెట్టుకొను; ~ соглаше́ние ఒప్పందం చేసుకొను 5. *тк. несов.* (*вн.; содержать*) ఉండు; письмо́ заключа́ло в себе́ не́сколько строк ఉత్తరంలో కొన్ని పంక్తులు ఉన్నాయి ◇ ~ в ско́бки బ్రాకెట్లలో పెట్టు

заключа́||ться *несов.* 1. (в *пр.; находиться*) (లో) ఉండు 2. (в *пр.; состоять*) కలిగివుండు, అయివుండు; де́ло ~ется в том, что... విషయం (సంగతి) ఏమిటంటే...; зада́ча ~ется в том, чтобы... కర్తవ్యం ఏమిటంటే...; в э́той фра́зе ~ется весь смысл статьи́ వ్యాస సారాంశమంతా ఈ వాక్యంలో వుంది 3. (*тв.; заканчиваться*) (తో) ముగియు

заключе́ни||е *с* 1. చేసుకోవడం, కుదుర్చుకోవడం; ~е догово́ра ఒప్పందం చేసుకోవడం; ~е ми́ра శాంతి సంధి చేసుకోవడం (కుదుర్చుకోవడం) 2. (*лишение свободы*) నిర్బంధం; ~е в тюрьму́ జైలులో పెట్టడం; ~е под стра́жу అరెస్టు చేయడం, నిర్బంధం; отбыва́ть ~е శిక్ష కాలం గడుపు; пригова́ривать к тюре́мному ~ю జైలు శిక్ష విధించు 3. (*вывод*) నిర్ధారణ, నిర్ణయం, తీర్మానం; обвини́тельное ~е నేరారోపణ పత్రం; приходи́ть к ~ю నిర్ణయం చేసుకొను, నిర్ణయించు, నిర్ధారణకి వచ్చు 4. (*конец чего-л.*) ముగింపు ◇ в ~е ముగింపులో, అంతంలో

заключённый *м* ఖైదీ

заключи́тельн||ый ముగింపు, కడపటి, తుది; ~ый докуме́нт తుది పత్రం; ~ый конце́рт కడపటి (అంత్య) కచ్చేరు (ప్రదర్శన); ~ое заседа́ние ముగింపు సమావేశం

заключи́ть *сов. см.* заключа́ть 1—4

закля́тый బద్ధ; ~ враг బద్ధ (గర్భ) శత్రువు

закова́ть *сов. см.* зако́вывать

зако́вывать, закова́ть (*вн.*): ~ кого́-л. в кандалы́ ఒకరికి శృంఖలాలు (సంకెళ్ళు) వేయు

закола́чивать *несов. см.* забива́ть 2

заколдо́ванный మంత్రితుడైన, మంత్రముగ్ధుడైన ◇ ~ круг విషవలయం

заколдова́ть *сов. см.* заколдо́вывать

заколдо́вывать, заколдова́ть (*вн.*) మంత్రించు

зако́лка *ж* జుట్టు క్లిప్పు

заколо́ть *сов. см.* зака́лывать

зако́н *м* 1. శాసనం, చట్టం; свод ~ов శాసనావళి; статья́ ~а చట్ట నిబంధన, ఆర్టికల్; наруша́ть ~ చట్టం ఉల్లంఘించు; объявля́ть вне ~а చట్టం బహిష్కృతుని చేయు, చట్ట బహిష్కృతునిగా ప్రకటించు 2. (*правило, обычай*) నియమం; ~ ве́жливости మర్యాద (సభ్యతా) నియమం 3. (*объективный*) నియమం, సూత్రం; ~ сохране́ния эне́ргии శక్తి నిత్యత్వ సూత్రం; ~ы обще́ственного разви́тия సమాజ అభివృద్ధి నియమాలు; ~ы приро́ды ప్రకృతి నియమాలు

зако́нность *ж* న్యాయబద్ధత, న్యాయసమ్మతం, చట్ట సమ్మతం; соблюда́ть ~ చట్టాన్ని పాటించు; социалисти́ческая ~ సోషలిస్టు న్యాయబద్ధత (న్యాయ సమ్మతం)

зако́нн||ый 1. చట్టబద్ధమైన, చట్టరీత్యా, న్యాయ సమ్మతమైన, శాస్త్రోక్తమైన; ~ый насле́дник చట్టరీత్యా వారసుడు; ~ое пра́во న్యాయసమ్మతమైన హక్కు 2. (*справедливый*) సకారణమైన, న్యాయమైన; ~ая го́рдость సకారణమైన గర్వభావం

законода́тельн||ый లెజిస్లేటివ్, శాసన; ~ая власть శాసనాధికారం

законода́тельство *с* శాసనావళి, చట్టాలు; శాసన నిర్మాణం (*издание законов*); трудово́е ~ కార్మిక శాసనాలు

закономе́рность *ж* నియమం, నియమబద్ధత; истори́ческая ~ చరిత్రాత్మక నియమం

закономе́рный నియమబద్ధ, సహజమైన

законопрое́кт *м* బిల్లు, ముసాయిదా చట్టం

законсерви́ровать *сов. см.* консерви́ровать

законспекти́ровать *сов. см.* конспекти́ровать

зако́нченность *ж* పరిణతి, సమగ్రత

зако́нченн||ый 1. సంపూర్ణమైన, పరిపూరితమైన, సమగ్రమైన; ~ая мысль సమగ్రమైన భావం; ~ое образова́ние సమగ్ర[మైన] విద్య 2. (*достигший*

соверше́нства) ఆరితేరిన, పరిపూర్ణ; ~ый **ма́стер** ఆరితేరినవాడు; ~ый худо́жник పరిపూర్ణ చిత్రకారుడు

зако́нчить *сов. см.* зака́нчивать

зако́нчиться *сов. см.* зака́нчиваться 1

закопа́ть *сов. см.* зака́пывать

закопте́лый పొగబారిన, మసిబారిన

закопти́ть *сов. см.* копти́ть 2

закопти́ться *сов.* పొగబారు, మసిబారు

закопчённый పొగబారిన, మసిబారిన

закорене́л||ый 1. స్థిరపడిన, వేర్లు పాతుకున్న; ~е предрассу́дки వేర్లు పాతుకున్న దురభిమానాలు (దురభిప్రాయాలు) 2. (*неисправи́мый*) కరడు గట్టిన, మారని; ~й престу́пник కరడు గట్టిన నేరస్తుడు

закосне́лый *см.* закорене́лый

закостене́ть *сов. см.* костене́ть

закоу́лок *м* 1. (*глухо́й переу́лок*) సందు, గొంది 2. *разг.* (*уголо́к*) కొన, మారుమూల

закочене́вший (చలికి) బిగుసుకుపోయిన, మొద్దుబారిన

закочене́лый *см.* закочене́вший

закочене́ть *сов. см.* кочене́ть

закра́дыва||ться, закра́сться పుట్టు, తలెత్తు; ~ется сомне́ние నా మనస్సులో అనుమానం తలెత్తుతోంది; страх ~ется в ду́шу భయం గుండెను పీడిస్తోంది

закра́сить *сов. см.* закра́шивать

закра́сться *сов. см.* закра́дываться

закра́шивать, закра́сить (*вн.*) (కి) [రంగు] పూయు, పూసివేయు

закрепи́ть *сов. см.* закрепля́ть

закрепля́ть, закрепи́ть (*вн.*) 1. కట్టు (*привя́зывать*); [మేకు దిగకొట్టి] బిగించు (*приби́вать*); అంటబెట్టు, అంటించు (*прикле́ивать, прицепля́ть*) 2. *перен.* స్థిరపరచు, పటిష్ఠపరచు, దృఢతరం చేయు; ~ успе́хи విజయాలను పటిష్ఠపరచు (దృఢతరం చేయు) 3. (за *тв.*; *утвержда́ть за кем-л.*) కేటాయించు, నియమించు; ~ дом за учрежде́нием సంస్థకోసం భవనాన్ని కేటాయించు; ~ за собо́й ме́сто తన కోసం స్థానం ప్రత్యేకించుకొను 4. *фо́то* ఫిక్స్ చేయు, స్థిరపరచు ◇ желу́док закрепи́ло అతనికి మలబద్ధకం వుంది

закрепля́ющ||ий: ~ее сре́дство *мед.* విరేచనాలు కట్టించే మందు

закрепости́ть *сов. см.* закрепоща́ть

закрепоща́ть, закрепости́ть (*вн.*) బానిసను (దాసుని) చేయు

закрепоще́ние *с* బానిసగా (దాసునిగా) చేయడం

закрича́ть *сов.* కేక వేయనారంభించు, అరవ నారంభించు

закро́йщик *м* దర్జీ

за́кром *м* గిడ్డంగి, ధాన్యాగారం, నిల్వ

закругле́ние *с* 1. (*де́йствие*) వక్ర రేఖ గీయు 2. (*ме́сто*) వంపు

закруглённый వక్రంగా (వంపుగా) వున్న

закружи́||ться *сов.*: у меня́ ~лась голова́ నా కళ్లు తిరిగాయి, నా తల తిరిగింది

закрути́ть *сов. см.* закру́чивать

закру́чивать, закрути́ть (*вн.*) 1. అల్లు, పెన వేయు, మెలిపెట్టు; ~ усы́ మీసాలు మెలిపెట్టు 2. *разг.* (*зави́нчивать*) బిగించు

закрыва́ть, **закры́ть** (*вн.*) 1. మూయు, మూసివేయు; ~ чемода́н సూట్‌కేసు మూయు (మూసివేయు); ~ шкаф బీరువా మూయు (మూసివేయు) 2. (*покрыва́ть*) కప్పు[కొను]; ~ го́лову платко́м తల మీద రుమాలు వేసుకొను; ~ кого́-л. одея́лом ఒకరిని రజాయితో కప్పు 3. (*скла́дывать, смыка́ть*) మూయు, మూసుకొను; ~ глаза́ కళ్లు మూసుకొను; ~ зонт గొడుగు ముడుచు; ~ кни́гу పుస్తకం మూయు (మూసివేయు) 4. (*притворя́ть, запира́ть*) మూయు, మూసివేయు; ~ окно́ కిటికీ మూయు (మూసివేయు); ~ дверь తలుపు మూయు; ~ дверь на ключ తలుపుకు తాళం వేయు 5. (*прекраща́ть де́йствие*) మూయు, కట్టు, కట్టివేయు; ~ вход ఎన్‌ట్రెన్స్ (ప్రవేశ ద్వారం) మూయు; ~ газ గాస్ కట్టు (కట్టివేయు) 6. (*прерыва́ть де́ятельность*) ముగించు, మూసివేయు; ~ собра́ние సమావేశం ముగించు; ~ фа́брику ఫాక్టరీని మూసివేయు

закрыва́ться, закры́ться 1. తాళం వుంది 2. (*тв.*; *покрыва́ться*) కప్పుకొను; ~ одея́лом రజాయి కప్పుకొను 3. (*скла́дываться, смыка́ться*) మూయబడు; зонт закры́лся గొడుగు ముడవబడింది 4. (*затворя́ться*) మూయబడు; дверь закры́лась తలుపు మూయబడింది 5. (*запира́ться*) మూసుకొను; он закры́лся в ко́мнате అతను గదిలో బిడాయించుకుని కూర్చున్నాడు 6. (*прекраща́ть де́ятельность*) ముగించబడు, మూయబడు, మూసివేయబడు; вы́ставка закры́лась ప్రదర్శన ముగించబడింది (మూసివేయబడింది); магази́н закры́лся షాపు మూసివేయబడింది

закры́ти||е *с* ముగింపు; మూసివేయడం (*прекращение работы*); ~е **вы́ставки** ప్రదర్శన ముగింపు; вре́мя ~я магази́нов షాపులు మూసివేసే వేళ

закры́т||ый 1. మూయబడిన, మూసివేయబడిన (*крышкой, на замок*) **2.** (*крытый*) కప్పున్న; ~ая маши́на కప్పున్న (లిమొజీన్) కారు **3.** (*недоступный для посторонних*) రహస్య, ఏకాంత, జనాంతిక; ~ое заседа́ние రహస్య (ఏకాంత, జనాంతిక) సమావేశం ◇ ~ое голосова́ние రహస్య ఓటింగు

закры́ть(ся) *сов. см.* закрыва́ть(ся)

закули́сн||ый: ~ые **перегово́ры** రహస్య సంప్రతింపులు

закупа́ть, закупи́ть (*вн.*) కొను; కొనిపెట్టుకొను, నిల్వచేయు (*впрок*)

закупи́ть *сов. см.* закупа́ть

заку́пка *ж* కొనుగోలు

заку́поривать, заку́порить (*вн.*) (కి) బిరడా పెట్టు, బిరడాతో సీసా మూయు

заку́порить *сов. см.* заку́поривать

заку́порка *ж* **1.** (*действие*) బిరడా పెట్టడం (బిగించడం) **2.** *мед.* రక్తం గడ్డకట్టిపోవడం

заку́почн||ый: ~ая цена́ కొనుగోలు (సేకరణ) ధర

заку́ривать, закури́ть: ~ сигаре́ту సిగరెట్టు ముట్టించు (కాల్చు)

закури́ть *сов.* **1.** *см.* заку́ривать **2.** (*стать курильщиком*) పొగ తాగనారంభించు, సిగరెట్లు కాల్చ నారంభించు

закуси́ть I, II *сов. см.* заку́сывать I, II

заку́ска *ж* పలహారం, అల్పాహారం, నాస్తా; холо́дная ~ చల్లని పలహారం

заку́сочная *ж* అల్పాహార శాల, హోటల్

заку́сывать I, закуси́ть **1.** (*есть немного, наскоро*) తేలిగ్గా తిను, పలహారం తీసుకొను, అల్పాహారం తిను **2.** (*вн. тв.*; *заедать*) [ఏదో] అనుపానం పుచ్చుకొను (తీసుకొను)

заку́сывать II, закуси́ть (*вн.*; *прикусывать*) కొరుక్కొను; ~ губу́ పెదవి కొరుక్కొను

заку́тать(ся) *сов. см.* заку́тывать(ся)

заку́тывать, заку́тать (*вн.*) కప్పు (*в одеяло и т.п.*); వేడి దుస్తులు వేయు (*тепло одевать*)

заку́тываться, заку́таться (తో) కప్పుకొను

зал *м* హాలు; ~ ожида́ния వెయిటింగ్ హాలు; спорти́вный ~ క్రీడల హాలు; чита́льный ~ పఠనశాల

залата́ть *сов. см.* лата́ть

зала́ять *сов.* అరవ సాగు (నారంభించు), భౌభౌమని (మొరుగ) నారంభించు

залега́ние *с геол.* నిక్షేపం, స్తరం; ~ у́гля́ బొగ్గు స్తరం (నిక్షేపం)

залега́||ть *несов. геол.* నిక్షిప్తమై వుండు; у́гольный пласт ~ет на большо́й глубине́ బొగ్గు నిక్షేపం చాలా లోతుగా వుంది

заледене́лый 1. మంచుతో కప్పబడివున్న 2. (*закоченевший*) [చలికి] బిగుసుకుపోయిన

заледене́ть *сов.* **1.** గడ్డకట్టి పోవు, మంచుతో కప్పబడిపోవు **2.** (*закоченеть*) [చలికి] బిగుసుకుపోవు

залежа́лый *разг.* చెడిపోయిన, పాత; ~ това́р పాత సరుకు

залежа́ться *сов. см.* залёживаться

залёживаться, залежа́ться **1.** చాలా కాలంగా పడివుండు (*о человеке*); అమ్మకం లేక పడివుండు, అమ్ముడు పోక వుండు (*о товаре*) **2.** (*портиться*) చెడిపోవు

за́лежны||й: ~е зе́мли బీడు భూములు (నేలలు)

за́леж||ь *ж* నిక్షేపం; ~и у́гля́ బొగ్గు నిక్షేపాలు

залеза́ть, зале́зть **1.** (на *вн.*) [మీద, పైకి] ఎక్కు; ~ на де́рево చెట్టు [మీదికి] ఎక్కు; ~ на кры́шу ఇంటికప్పు [మీదికి] ఎక్కు **2.** *разг.* (в *вн.*; *проникать тайком*) (లోపలికి) దూరు; ~ в дом ఇంట్లో దొంగచాటుగా దూరు (ప్రవేశించు); ~ в карма́н జేబు కొట్టు ◇ ~ в долги́ అప్పుల పాలగు

зале́зть *сов. см.* залеза́ть

залет||а́ть, залете́ть **1.** (*влетать*) లోపలికి ఎగిరి వచ్చు; пти́ца ~е́ла в ко́мнату ఒక పక్షి లోపలికి (గదిలోపలికి) ఎగిరివచ్చింది **2.** (за *вн.*; *летя, оказываться где-л.*) అవతలికి వెళ్ళిపోవు; самолёт ~е́л за Поля́рный круг విమానం ధృవప్రాంతం అవతలికి వెళ్ళిపోయింది, విమానం ధృవప్రాంతం దాటి పోయింది

залете́ть *сов. см.* залета́ть

зале́чивать, залечи́ть (*вн.*) మాన్పు; ~ ра́ны గాయాలు మాన్పు

залечи́ть *сов. см.* зале́чивать

зали́в *м* అఖాతం

залива́ть, зали́ть (*вн.*) **1.** ముంచెత్తు; река́ залила́ луга́ నది పచ్చిక బయళ్ళని నీటితో ముంచెత్తింది **2.** *перен.* (*заполнять*) ముంచెత్తు; ~ све́том కాంతితో ముంచెత్తు **3.** (*пачкать*) ఒలకబోయు; ~ стол черни́лами బల్ల మీద సిరా ఒలకబోయు **4.** (*тушить*)

[సీటిత్] ఆర్పు; ~ костёр మంట ఆర్పు 5. (*покрывать*) వేయు, పోయు; ~ дорóгу асфáльтом రోడ్డుపై అస్ఫాల్ట్ వేయు 6. (*наливать*) నింపు; ~ бак టాంకు నింపు; ~ бензúн పెట్రోల్ నింపు

заливáться, залúться (*тв.*): ~ пéсней కేరిం తలు కొట్టు (పెట్టు); ~ слезáми కన్నీరుమున్నీరుగా ఏడ్చు; ~ смéхом కడుపుబ్బ నవ్వు

заливн||óй 1.: ~óй луг తడి పచ్చికబయలు 2. *кул.* ఆస్పిక్; ~áя рыба ఆస్పిక్ చేప

залúть(ся) *сов. см.* заливáть(ся)

залóг I *м* 1. హామీ, కుదువ, తాకట్టు; брать в ~ కుదువ పెట్టుకొను; отдавáть под ~ కుదువ పెట్టు; отпускáть когó-л. под ~ ఒకరిని జామీనుమీద విడుదల చేయు, ఒకరిని బెయిల్‌మీద విడిచిపెట్టు 2. *перен.* చిహ్నం; ~ побéды విజయానికి చిహ్నం; в ~ дрýжбы స్నేహచిహ్నంగా, స్నేహార్థం

залóг II *м грам.*: действúтельный ~ కర్తరి ప్రయోగం; страдáтельный ~ కర్మణి ప్రయోగం

залóгов||ый: ~ая квитáнция తాకట్టు రశీదు

заложúть *сов. см.* заклáдывать

залóжник *м* హామీ బంది (ఖైదీ), కుదువ బంది; брать когó-л. ~ом ఒకరిని హామీ ఖైదీగా పట్టుకొను

залп *м* ప్రేలుడు; пýшечный ~ ఫిరంగి ప్రేలుడు; давáть ~ ఫిరంగి కాల్చు (ప్రేల్చు)

зáлпом *нареч. разг.* ఒక్క గుటకలో, ఒక్క గుక్కలో; вы́пить ~ ఒక్క గుటకలో తాగు; прочитáть ~ ఏక బిగిన చదువు; сказáть ~ ఒక్క గుక్కలో చెప్పు

замáзать(ся) *сов. см.* замáзывать(ся)

замáзка *ж* (*вещество*) లప్పం

замáзывать, замáзать (*вн.*) 1. (*закрашивать*) [రంగు] వేయు, పూసివేయు, [రంగు] పులుము 2. (*залеплять*) [లప్పం] వేయు; ~ óкна нá зиму చలికి కిటికీలు మూసి (బిగించి) వేయు 3. (*пачкать*) (తో) మురికి చేయు, మాపు, పూసుకొను; замáзать лицó варéньем జాం మూతి నిండా పూసుకొను 4. *перен. разг.* (*скрывать*) మరుగు[పరచు]; ~ недостáтки в рабóте పని లోపాలను మరుగుపరచు; ~ противорéчия వైరుధ్యాలను మరుగుపరచు

замáзываться, замáзаться మురికి అగు, మాసిపోవు, పూసుకొను

замáлчивание *с* మూసిపెట్టడం, తొక్కిపట్టడం; ~ фáктов వాస్తవాలను తొక్కిపట్టడం

замáлчивать, замолчáть (*вн.*) మూసిపెట్టు, తొక్కిపట్టు; ~ фáкты వాస్తవాలను తొక్కిపట్టు

замáнивать, заманúть (*вн.*) ఆశ (ఎర) చూపి ఆకర్షించు (వంచించు); ~ когó-л. в ловýшку ఒకరికి ఎర చూపి బోనులోకి ఆకర్షించు

заманúть *сов. см.* замáнивать

замáнчивый ఆకర్షణీయమైన, వ్యామోహపరచే, మనస్సును ఆకర్షించే

замарáть(ся) *сов. см.* марáть(ся)

замариновáть *сов. см.* мариновáть 1

замаскировáть(ся) *сов. см.* замаскирóвывать (-ся) *и* маскировáть(ся)

замаскирóвывать, замаскировáть (*вн.*) మూసిపెట్టు, మరుగుపరచు

замаскирóвываться, замаскировáться మరుగుపరచుకొను

замáтывать, замотáть (*вн.*) 1. (*наматывать*) చుట్టేయు 2. (*тв.*; *обматывать*) (తో) చుట్టబెట్టు

замáтываться, замотáться 1. (на *вн.*; *наматываться*) చుట్టబెట్టబడు 2. (*тв.*, в *вн.*) (తో) కట్టుకొను 3. *разг.* (*утомляться*) అలసిపోవు

замахáть (*тв.*) (తో) ఆడించ నారంభించు

замáхиваться, замахнýться (*тв.* на *вн.*) జళిపించు; ~ на ребёнка పిల్లవాణ్ణి జళిపించు; ~ на когó-л. [рукóй] ఒకరిపై చెయ్యి ఎత్తు

замахнýться *сов. см.* замáхиваться

замáчивать, замочúть (*вн.*) 1. తడుపు[కొను]; замочúть нóги కాళ్ళు తడుపుకొను 2. (*подвергать мочению*) నానబెట్టు; ~ бельё బట్టలు నానబెట్టు

замáшк||а *ж* నడత, అలవాటు; дурны́е ~и చెడు అలవాట్లు, దుర్నడత

замедлéни||е *с* 1.: ~е движéния వేగం తగ్గుట 2. *уст.* (*задержка*) ఆలస్యం, జాప్యం; без ~я ఆలస్యం లేకుండా, వెంటనే, అనాలస్యంగా

замéдленн||ый మందగిస్తున్న, మందమైన, జాప్యమైన, నెమ్మదిగా సాగే; ~ые движéния మందమైన కదలికలు; бóмба ~ого дéйствия టైమ్ బాంబు

замéдлить *сов. см.* замедлять

замедлять, замéдлить (*вн.*) 1. (*уменьшать скорость*) [వేగం] తగ్గించు, మందగింప చేయు 2. (*задерживать*) ఆలస్యం (జాగు, విలంబం) చేయు; не замéдлить с отвéтом ఆలస్యం చేయకుండా వెంటనే జవాబు ఇచ్చు

замéна *ж* 1. (*действие*) బదులుగా (మారుగా) పెట్టడం, బదులుగా వుంచడం, ఒకరి (ఒకదాని)

స్థానంలో మరొకరిని (మరొకదానిని) ఉంచడం 2. (*заменяющее лицо или предмет*) బదులుగా (మారుగా, ప్రతిగా) వుంచబడినవాడు (వుంచబడినది)

заменим||ый మార్చగలిగే, మార్చ వీలైన; ~ая дета́ль మార్చవీలైన భాగం

замени́тель *м* బదులు, ప్రతి, మారు

замени́ть *сов. см.* заменя́ть

замен||я́ть, замени́ть (*вн.*) 1. (*тв.*) (కి) బదులు పెట్టు (తెచ్చిపెట్టు, వుంచు); ~я́ть одну́ дета́ль друго́й ఒక భాగం బదులు మరొకదాన్ని పెట్టు (వుంచు) 2. (*занимать место*) (గా) వుండు, అగు; ~я́ть кому́-л. мать ఒకరికి [మారు] తల్లిగా వుండు (అగు); не́кому его́ ~и́ть అతని స్థానాన్ని భర్తీ చేసేవాడు మరొకడు లేడు; кни́ги ~я́ли ему́ друзе́й అతని మిత్రులు పుస్తకాలే

замере́ть *сов. см.* замира́ть

замерза́ни||е *с* ఘనీభవనం, గడ్డకట్టడం; то́чка ~я *физ.* ఘనీభవన బిందువు (స్థానం), ఘనీభవనాంకం

замерза́||ть, замёрзнуть 1. పేరుకొను, గడ్డకట్టు, ఘనీభవించు; вода́ ~ет при 0° నీరు సున్నా డిగ్రీ ఉష్ణోగ్రతవద్ద గడ్డకట్టుతుంది 2. (*покрываться льдом*) మంచుతో కప్పబడు; окно́ замёрзло కిటికీ మంచుతో కప్పబడింది 3. (*умирать от холода*) చలికి ప్రాణం కోల్పోవు 4. *разг.* (*зябнуть*) చలి వేయు; я ~ю నాకు చలి వేస్తోంది

замёрзнуть *сов. см.* замерза́ть *и* мёрзнуть

за́мертво *нареч.*: па́дать ~ నేలకూలు (*о раненом*); అలసిసోలిపోవు (*от усталости*); స్పృహకోల్పోవు (*без сознания*)

замеси́ть *сов. см.* заме́шивать I

замести́ *сов.* замета́ть

замести́тел||ь *м в разн. знач.* డిప్యూటీ; ~ь дире́ктора తాత్కాలిక (డిప్యూటీ) డైరెక్టరు; ~ь мини́стра иностра́нных дел డిప్యూటీ విదేశాంగ మంత్రి; ~ь председа́теля ఉపాధ్యక్షుడు; назнача́ть ~ем డిప్యూటీగా నియమించు

замести́ть *сов. см.* замеща́ть 1

замета́ть, замести́ (*вн.*) 1. తుడిచిపెట్టు, తుడిచి వేయు, ఊడ్చివేయు 2. (*заносить*) కప్పబడు; доро́гу замело́ сне́гом దారి మంచుతో కప్పబడింది; ~ следы́ *прям.*, *перен.* జాడలు తుడిచివేయు (మాపు చేయు)

заме́тить *сов. см.* замеча́ть

заме́тк||а *ж* 1. (*знак*) గుర్తు 2. (*краткая запись*) గమనిక; путевы́е ~и యాత్రా విశేషాల నోట్సు 3. (*в печати*) సంక్షిప్త వార్త, చిన్న వ్యాసం ◇ брать что-л. на ~у దేనినైనా దృష్టిలో ఉంచుకొను

заме́тны||й 1. కండ్లకు కనిపించే, గమనీయమైన 2. (*видный, известный*) ప్రసిద్ధికెక్కిన, ప్రముఖ; он стал ~м челове́ком అతను ప్రముఖ (ప్రసిద్ధ) వ్యక్తి అయ్యాడు

замеча́ние *с* 1. (*высказывание*) గమనిక, వ్యాఖ్య 2. (*выговор*) చీవాటు, మందలింపు; де́лать кому́-л. ~ ఒకరిని మందలించు

замеча́тельно *нареч.* బాగా ఉంది; как ~, что... ఎంత బాగుందంటే...; э́то ~! ఎంతో బాగుంది!

замеча́тельный 1. అద్భుతమైన, ఘనమైన 2. (*заслуживающий внимания*) ప్రశంసనీయమైన, గమనీయమైన, గమనించదగిన, గమనార్హమైన

замеча́ть, заме́тить 1. (*вн.*) కనుగొను, గుర్తించు (*примечать*); గమనించు (*тж. обращать внимание*); ~ в толпе́ знако́мого గుంపులో పరిచయస్తుని గుర్తించు (కనుగొను, గమనించు); не ~ గుర్తించక (గమనించక) పోవు 2. (*вн.*; *помечать*) గుర్తు పెట్టుకొను, గుర్తించు 3. (*вн.*; *запоминать*) జ్ఞాపకం ఉంచుకొను (చేసుకొను) 4. (*говорить*) గమనించు, వ్యాఖ్యానించు

замечта́ться *сов.* కలల్లో (పరధ్యానంలో) మునిగిపోవు, పరధ్యానంలో పడు (పడిపోవు)

замеша́тельств||о *с* గంద్రగోళం, తబ్బిబ్బు, గజిబిజి; вноси́ть ~о గందరగోళం కలిగించు 2. (*смущение, растерянность*) కంగారు, కలవరం, కళవళపాటు; быть в ~е తికమకపడు; приходи́ть в ~о కంగారు పడు; приводи́ть кого́-л. в ~о ఒకరిని కంగారు పెట్టు

замеша́ть *сов. см.* заме́шивать II

заме́шивать I, замеси́ть (*вн.*) పిసుకు

заме́шивать II, замеша́ть (*вн.*; *вовлекать*) [ఒక పనిలో] చిక్కుల్లో పెట్టు (ఇరికించు)

заме́шка||ться *сов. разг.* పని గందరగోళంలో పడు; он ~лся [с дела́ми] и опозда́л на по́езд పని గందరగోళంలో పడి రైలుకి ఆలస్యం చేశాడు

замеща́ть, замести́ть (*вн.*) 1. (*тв.*) (కి) బదులు పెట్టు (వుంచు) 2. *тк. несов.* (*временно исполнять обязанности*) ఒకరి స్థానంలో బాధ్యతలు (విధులు) నిర్వహించు

замеще́ние *с* బదులు; ~ вака́нтной до́лжности ఖాళీ ఉద్యోగం (స్థానం) భర్తీ

зами́нк||а *ж разг.* చిక్కు, తగులాటం, ఇబ్బంది, తకరారు; без ~и ఏ చిక్కూ (ఇబ్బంది) లేకుండా, సాఫీగా

замира́ть, замере́ть 1. కదలక మెదలక నిలిచిపోవు (ఉండిపోవు); он за́мер от у́жаса అతను భయంతో బిగుసుకుపోయాడు; у него́ се́рдце за́мерло అతని గుండె గతుక్కుమంది 2. *перен.* (*прекращаться*) స్తంభించిపోవు; жизнь в го́роде замерла́ ఊళ్లో జీవితం స్తంభించిపోయింది 3. *перен.* (*затихать*) క్రమశః (క్రమేణా) తగ్గిపోవు

за́мкнутость *ж* 1. (*обособленность*) ఏకాకితనం 2. (*необщительность*) మితభాషిత్వం, మౌన స్వభావం

за́мкнут||ый 1. ఏకాకి; вести́ ~ый о́браз жи́зни ఏకాంతంగా జీవించు 2. (*необщительный*) [పరులకు] మనస్సు విప్పిమాట్లాడని; ~ый челове́к మనస్సు విప్పిమాట్లాడనివాడు ◇ ~ая крива́я సంవృత వక్రం

замкну́ть(ся) *сов. см.* замыка́ть(ся)

за́м||ок *м* రాజప్రాసాదం, రాజభవనం ◇ стро́ить возду́шные ~ки గాలి మేడలు కట్టు, ఆకాశ హర్మ్యాలు నిర్మించు

замо́к *м* తాళం, బీగం; вися́чий ~ వేలాడే తాళం; ~ с секре́том చిక్కు తాళం; запира́ть на ~ (కి) తాళం వేయు ◇ держа́ть под замко́м (на замке́) తాళం వేసి ఉంచు

замо́лвить *сов. разг.*: ~ сло́во (слове́чко) за кого́-л. ఒకరిని గురించి ఓ [మంచి] మాట చెప్పు

замолка́ть, замо́лкнуть 1. మాట్లాడడం మాను, మౌనం దాల్చు, మూగనోము పట్టు; పాడడం మాను (*перестава́ть петь*); разгово́р замо́лк సంభాషణ నిలిచిపోయింది 2. (*прекращать стрельбу*) కాల్పులు ఆగు (నిలిచిపోవు) 3. (*прекращаться, переставать звучать*) ఆగు, నిలిచిపోవు

замо́лкнуть *сов. см.* замолка́ть

замолч||а́ть I *сов. см.* замолка́ть 1, 2; ~и́! ఊరుకో!, నోరు ముయ్!, వాగకు!

замолча́ть II *сов. см.* зама́лчивать

замора́живание *с* 1. శీతలీకరణ, ఫ్రీజ్ చేయడం 2. *перен.* స్తంభన; ~ цен ధరల స్తంభన

замора́живать, заморо́зить (*вн.*) 1. శీతలీకరించు, శీతలీకరణ మొనర్చు, ఫ్రీజ్ చేయు 2. *перен.* స్తంభింప జేయు; ~ за́работную пла́ту వేతనను స్తంభింప జేయు

заморо́зить *сов. см.* замора́живать

за́морозки *мн.* (*ед.* за́морозок *м*) తొలి చలి

замота́ть(ся) *сов. см.* зама́тывать(ся)

замочи́ть *сов. см.* зама́чивать

замо́чн||ый: ~ая сква́жина తాళం చెవి రంధ్రం

за́муж *нареч.*: выдава́ть ~ за кого́-л. ఒకరికి పెళ్లి చేయు; выходи́ть ~ за кого́-л. ఒకరిని పెళ్లాడు (పెళ్లి చేసుకొను)

за́мужем *нареч.*: быть ~ за ке́м-л. ఫలానా [అతని] భార్య [అగు]; она́ ~ ఆమె వివాహితురాలు

заму́жество *с* వివాహం, పెండ్లి (*вступление в брак*); కుటుంబ (వైవాహిక) జీవితం (*пребывание в браке*)

заму́жняя వివాహితురాలు, వివాహిత, ముత్తయిదువ, సుమంగళి

замурова́ть *сов. см.* замуро́вывать

замуро́вывать, замурова́ть (*вн.*) పాతిపెట్టు (*клад и т.п.*); గోడలో పదిలపరచు (*урну*); ~ за́живо సజీవ సమాధి చేయు

замути́ть *сов. см.* мути́ть 1, 2

замути́ться *сов. см.* мути́ться 1

заму́чить *сов.* (*вн.*) 1. *см.* му́чить 2. (*до смерти*) చిత్రహింస పెట్టి చంపు

заму́чить(ся) *сов. см.* му́чить(ся)

за́мша *ж* స్వ్యాడె (పట్టుకుచ్చులా మెత్తగా వుండే పల్చటితోలు)

за́мшевый స్వ్యాడె, స్వ్యాడెతో చేసిన

замыка́ние *с*: коро́ткое ~ *эл.* షార్టు సర్క్యూటు

замыка́ть, замкну́ть (*вн.*) 1. *разг.* (*запирать*) (కి) తాళం వేయు 2. (*соединять концы*) సంవృతం చేయు ◇ ~ коло́нну చివరి భాగంలో ఉండు

замыка́ться, замкну́ться 1. *разг.* మూయబడు; замо́к замкну́лся తాళం మూయబడింది 2. (*смыкаться*) క్లోజ్ చేయబడు; цепь замкну́лась సర్క్యూట్ క్లోజ్ చేయబడింది 3. *перен.* (*обособляться*) (కి) పరిమితమగు, ముభావంగా వుండు; ~ в себе́ అంతర్ముఖుడగు; ~ в семье́ కుటుంబానికి పరిమితమగు ◇ круг замкну́лся లింకులన్నీ దొరికాయి

за́мысел *м* 1. (*намерение*) ఉద్దేశం 2. (*идея произведения*) విషయాంశం

замы́слить *сов. см.* замышля́ть

замыслова́тый క్లిష్టమైన, సంక్లిష్ట (*сложный*); చిక్కుగొక్కురుగా వున్న (*о рисунке, подписи*)

замышля́ть, замы́слить (*вн. или инф.*) (గురించి, కి) పథకం వేయు, ఆలోచించు, పన్నాగం పన్ను; ~ побе́г తప్పిపోవడానికి పన్నాగం పన్ను

замя́ть *сов. разг.* (*вн.*): ~ разгово́р సంభాషణాంశాన్ని మార్చివేయు (దాటవేయు); ~ сканда́л పరువు నష్టపు పనిని (అపకీర్తి పనిని) కప్పిపెట్టు

замя́ться *сов. разг.* [కంగారువల్ల] అవాక్కగు, గతుక్కుమను

за́навес *м* తెర, కర్టెన్; опуска́ть ~ తెర దించు; поднима́ть ~ తెర ఎత్తు

занаве́сить *сов. см.* занаве́шивать

занаве́ск||а *ж* తెర; задёргивать ~у తెర వేయు

занаве́шивать, занаве́сить (*вн.*) (కి) తెర వేయు, (తో) కప్పు; ~ окно́ కిటికీ[కి] తెర వేయు

занемо́||чь *сов. разг.* (కి) సుస్తీ చేయు, జబ్బుపడు, అస్వస్థుడగు; он ~г అతనికి సుస్తీ చేసింది, అతను అస్వస్థుడయాడు

занести́(сь) *сов. см.* заноси́ть(ся)

занижа́ть, зани́зить (*вн.*) తగ్గించు, తక్కువ చెప్పు; ~ но́рмы вы́работки ఉత్పాదక రేట్లు తగ్గించు; ~ тре́бования డిమాండ్లు తగ్గించు

зани́зить *сов. см.* занижа́ть

занима́тельный వినోదకరమైన, ఆసక్తికరమైన, ఆసక్తిదాయకమైన

занима́ть I, заня́ть (*вн., рд.*) (ఒకరి దగ్గర నుంచి) అప్పు తీసుకొను (*деньги*); అరువు తీసుకొను (తెచ్చుకొను) (*вещи*)

занима́||ть II, заня́ть (*вн.*) **1.** నిండిపోవు, ఆక్రమించు; карти́ны ~ют все сте́ны గోడలన్నీ చిత్రాలతో నిండిపోయాయి; кни́ги за́няли мно́го ме́ста పుస్తకాలు చాలా స్థలం ఆక్రమించాయి; рабо́та заняла́ весь день ఆ పని పూర్తిచేయడానికి రోజంతా పట్టింది **2.** (*помещаться, располагаться*) ప్రవేశించు, కలిగివుండు; ~ть го́род నగరంలో ప్రవేశించు; ~ть две ко́мнаты రెండు గదులు కలిగివుండు **3.** (*должность, положение*) నిర్వహించు; ~ть вака́нсию ఖాళీ ఉద్యోగం భార్తీ చేయు; ~ть ме́сто секретаря́ సెక్రటరీ ఉద్యోగం నిర్వహించు; ~ть пост мини́стра మంత్రి పదవిలో వుండు, మంత్రి పదవి నిర్వహించు; ~ть пе́рвое ме́сто మొదటి స్థానం పొందు **4.** *перен.* (*интересовать*) ఆసక్తి వుంది; его́ ~ла мысль о пое́здке в И́ндию ఇండియా పర్యటనపట్ల అతనికి ఆసక్తి వుంది **5.** (*развлекать*) వినోదపరచు, కాలక్షేపం చేయించు; ~ть че́м-л. дете́й పిల్లలను వినోదపరచు, పిల్లలని దేనితోనైనా కాలక్షేపం చేయించు; ~ть кого́-л. разгово́ром ఒకరిని సంభాషణలో పెట్టు ◇ дух за́няло ఊపిరి ఆడలేదు

занима́||ться I, заня́ться (*тв.*) **1.** (*делать что-л. в определённый момент*) చేయు; ~ться ремо́нтом మరమ్మతు చేయు; ~ться убо́ркой кварти́ры ఇల్లు శుభ్రం చేయు (చేసుకొను) **2.** *тк. несов.* (*иметь что-л. предметом занятий*) (లో) నిమగ్నమగు, పాల్గొను; ~ться поли́тикой రాజకీయాల్లో పాల్గొను; он ~ется спо́ртом క్రీడలో పాల్గొంటున్నాడు; ~ться хозя́йством గృహ బాధ్యతలు చూసుకొను (నిర్వహించు) **3.** *тк. сов.* (*приступить*) (లో) ప్రవేశించు, నిమగ్నమగు, (కి) పూనుకొను; заня́ться поли́тикой రాజకీయాల్లో ప్రవేశించు; заня́ться спо́ртом ఆటలు మొదలుపెట్టు **4.** *тк. несов.* (*работать в какой-л. области*) అభ్యసించు, చదువుకొను; ~ться медици́ной వైద్యశాస్త్రం చదువుకొను (అభ్యసించు) **5.** (*помогать в занятиях*) (కి) సాయపడు; ~ться с ке́м-л. рисова́нием ఒకరికి డ్రాయింగు చెప్పు, ఒకరికి డ్రాయింగులో సాయపడు; ~ться с ке́м-л. фи́зикой ఒకరికి భౌతికశాస్త్రంలో సాయపడు **5.** (*сосредоточивать интерес*) చూసుకొను, పరిశీలించు; ~ться собо́й సొంత (తన) గొడవ చూసుకొను; ~ться *каким-л.* вопро́сом ఒక సమస్యను పరిశీలించు (చేపట్టు); ~ться дела́ми పనులు చూసుకొను; заче́м ~ться э́тим? ఈ పని చేయడం ఎందుకు?

занима́ться II, заня́ться **1.** (*загораться*) అంటుకొను, రగులు **2.** (*о заре*) తెలతెలవారు

за́ново *нареч.* తిరిగి, మళ్లీ, మరల, సరికొత్తగా

зано́за *ж* కట్టెపేడు, ముల్లు

занози́||ть *сов.* (*вн.*) [కట్టెపేడు] గుచ్చుకొను; он ~л себе́ ру́ку అతని చేతిలో కట్టెపేడు గుచ్చుకొంది

зано́с *м*: сне́жные ~ы హిమావరోధం

заноси́ть, занести́ (*вн.*) **1.** తీసుకువచ్చు, తెచ్చు; ~ инфе́кцию ఇన్ఫెక్షన్ తెచ్చు (కలిగించు) **2.** (*приносить по пути, мимоходом*) తీసుకువచ్చు, పట్టుకువచ్చు **3.** (*записывать*) రాసుకొను; ~ в спи́сок జాబితాలో చేర్చు; ~ в протоко́л మినిట్స్‌లో నమోదు చేయు **4.** (*поднимать*): ~ ру́ку చెయ్యెత్తు, చేయి చాచు[కొను] **5.** (*заметать*) కప్పబడు; доро́гу занесло́ сне́гом రోడ్డు మంచుతో కప్పబడింది ◇ маши́ну зано́сит కారు పక్కకు జారుతోంది

заноси́ться, занести́сь *разг.* కళ్లు తలకెక్కు (నెత్తిమీద కెక్కు)

зано́счивость *ж* తలబిరుసు, గర్వాతిశయం

зано́счивый గర్విష్ఠ, అహంకారపూరిత, తలబిరుసు

заночева́ть *сов.* రాత్రి గడుపు, రాత్రికి వుండిపోవు

занумерова́ть *сов. см.* занумеро́вывать

занумеро́вывать, занумерова́ть (*вн.*) (కి) నంబర్లు వేయు

заняти||е *с* 1. (*действие*) పదవి స్వీకరణ (*должности*); ఆక్రమణ (*территории*) 2. పని, ఉద్యోగం (*работа*); పనిపాటులు, కాలక్షేపం (*времяпрепровождение*); వృత్తి (*ремесло*); род ~й పనులు, వృత్తులు 3.: ~я *мн.* (*учёба*) చదువులు

занятный *разг.* వినోదకరమైన, మనోల్లాసకరమైన

занятóй బిజీగా వున్న

зáнятость *ж* ఉద్యోగం; пóлная ~ పూర్తి కాల ఉద్యోగం

зáнят||ый బిజీగా వున్న; я [óчень] ~ నేను బిజీగా వున్నాను; мéсто ~о స్థలం ఖాళీ లేదు; телефóн ~ ఫోన్ ఎంగేజ్ అయివుంది

занять I, II *сов. см.* занимáть I, II

заняться I *сов. см.* занимáться I 1, 3, 5 *и* 6

заняться II *сов. см.* занимáться II

заоднó *нареч.* 1. కలిసికట్టుగా; дéйствовать ~ с кéм-л. ఒకరితో కలిసికట్టుగా వ్యవహరించు 2. *в знач. сказ.* [ఒకరితో] చేతులు కలిపి వుండు; мы с ним ~ అతనితో చేతులు కలిపాము 3. *разг.* (*попутно*) తోపాటు, పనిలో పనిగా; дéлать чтó-л. ~ *с чем-л.* దేనినైనా పనిలో పనిగా చేయు

заокеáнский సముద్రాంతర

заострённый కోసైన, సూదియైన, కూచి

заострить *сов. см.* заострять

заострять, заострить (*вн.*) 1. తీడు, సూదిగా చేయు 2. *перен.* నొక్కిచెప్పు; ~ вопрóс సమస్యను నొక్కిచెప్పు ◇ ~ внимáние на чём-л. ఏదో ఒక దానిమీద ఒకరి దృష్టిని కేంద్రీకరింపచేయు, దేనిమీదకైనా ఒకరి దృష్టిని మళ్లించు (తిప్పు)

заóчник *м* కరెస్పాండెన్సు కోర్సు చదివే విద్యార్థి

заóчно *нареч.* 1. పరోక్షంలో; пригова́ривать когó-л. ~ ఒకరి పరోక్షంలో తీర్పు చెప్పు 2. (*об обучении*) కరెస్పాండెన్స్ ద్వారా

заóчн||ый: ~ый приговóр పరోక్షంలో చెప్పబడిన తీర్పు; ~ое обучéние కరెస్పాండెన్స్ ద్వారా విద్యాభ్యాసం; ~ые кýрсы కరెస్పాండెన్స్ తరగతులు

зáпад *м* 1. (*страна света*; *направление*) పడమర, పశ్చిమం; к ~у от чегó-л. దేనికైనా పశ్చిమాన; на ~е పశ్చిమాన, పడమటి దిక్కున 2.: Зáпад (*западные страны*) పాశ్చాత్య (పశ్చిమ) దేశాలు

западáть, запáсть గుంటలు పడు (*о глазах*); సొట్టలు పడు (*о щеках*) ◇ ~ комý-л. в дýшу ఒకరికి మనో ముద్రితమగు

западноевропéйский పశ్చిమ యూరోపియన్

зáпадн||ый పడమటి, పశ్చిమ, పాశ్చాత్య; ~й вéтер పడమటి గాలి; ~е держáвы పాశ్చాత్య దేశాలు

западн||я́ *ж* బోను, వల; стáвить ~ю బోను పెట్టు, వల పన్ను ◇ заманить когó-л. в ~ю ఒకరిని వలలో చిక్కించుకొను (వేసుకొను); попадáть в ~ю బోనులో చిక్కుకొను (పడు)

запáздывать, запоздáть 1. ఆలస్యం చేయు 2. (с *тв. или инф.*; *делать позже, чем надо*) జాగు చేయు, ఆలస్యం చేయు

запáивать, запаять (*вн.*) అతుకు [వేయు], అతికించు

запаковáть *сов. см.* запакóвывать

запакóвывать, запаковáть (*вн.*) సర్దు, చుట్టబెట్టు (*завёртывать*); ప్యాకింగు చేయు (*упаковывать*)

запáл *м* 1. *тех.* వత్తి, ఫ్యూజు 2. *перен. разг.* ఉత్సాహం, ఉత్తేజం

запáльчивость *ж* ముక్కోపం

запáльчивый ముక్కోపియైన, ఉద్రిక్త స్వభావియైన

запáс *м* నిల్వ, నిల్వలు, వనరులు; ~ы продýктов ఆహార పదార్థాల నిల్వలు; дéлать ~ы чегó-л. దేనినైనా నిల్వ చేయు; ~ы нéфти నూనె వనరులు ◇ имéть чтó-л. про ~ దేనినైనా వెనకేసుకొను; в ~е నిల్వలో వున్న

запасáть, запасти́ (*вн.*, *рд.*) నిల్వ చేయు; ~ мукý (мукú) పిండి నిల్వ చేయు

запасáться, запасти́сь (*тв.*) నిల్వ చేసుకొను; ~ едóй ఆహారం నిల్వ చేసుకొను; ~ терпéнием ఓర్పుగా వుండు

запáсливый కంజాయింపైన; ~ человéк కంజాయింపైనవాడు

запасн||óй స్పేర్, విడి; ~óй игрóк ఎక్స్‌ట్రా ప్లేయరు; ~ые чáсти విడి భాగాలు

запáсный *см.* запаснóй; ~ вы́ход ఎమర్జెన్సీ ద్వారం

запасти́(сь) *сов. см.* запасáть(ся)

запáсть *сов. см.* западáть

зáпах *м* వాసన, సువాసన (*приятный*); కంపు (*неприятный*); чýвствовать ~ వాసన పసికట్టు

запахáть *сов. см.* запáхивать

запáхивать, запахáть (*вн.*) దున్ను; ~ пóле పొలం దున్ను

запáхиваться, запахнýться మూసుకొను, వేసుకొను

запа́х||нуть *сов.* వాసన వేయ నారంభించు; ~ло цвета́ми పువ్వుల వాసన వేసింది

запахну́ться *сов. см.* запа́хиваться

запа́чкать(ся) *сов. см.* па́чкать(ся)

запая́ть *сов. см.* запа́ивать

запева́ла *м и ж* ప్రధాన గాయకుడు (*мужчина*); ప్రధాన గాయకురాలు (*женщина*)

запева́ть *несов.* (*начинать песню*) పాట నారంభించు

запека́ться, запе́чься 1. (*о крови*) [రక్తం] గడ్డ కట్టు[కొను] 2. (*о губах*) బిగుసుకొను, బిగియు

запелена́ть *сов. см.* пелена́ть

запере́ть(ся) *сов. см.* запира́ть(ся)

запе́ть *сов.* పాడడం ప్రారంభించు, పాట నారంభించు

запеча́тать *сов. см.* запеча́тывать

запечатлева́ть, запечатле́ть (*вн.*) ముద్రింప జేయు, నాటించు; ~ что́-л. в па́мяти ఏదైనా మన స్సులో నాటించు, మనస్సు మీద (పై) ముద్రింపజేయు

запечатлева́ться, запечатле́ться గాఢంగా ముద్ర వేయు (ముద్రవేయబడు, ముద్రపడు, నాటుకొను); ~ у кого́-л. в па́мяти ఒకరి మనస్సులో గాఢంగా నాటు కొను (నాటుకుపోవు), మనస్సుపై ముద్రవేయు

запечатле́ть(ся) *сов. см.* запечатлева́ть(ся)

запеча́тывать, запеча́тать (*вн.*) 1. (*печатью*) సీలు వేయు 2. (*заклеивать*) అతికించు, మూయు

запе́чься *сов. см.* запека́ться

запива́ть I, запи́ть (*вн. тв.*): ~ лека́рство [водо́й] [మందు వేసుకొని] మంచినీరు తాగు; ~ еду́ водо́й తిండి తిని మంచినీరు తాగు

запива́ть II, запи́ть *разг.* (*начать пьянствовать*) తాగ నారంభించు, తాగడానికి పూనుకొను

запина́ться, запну́ться 1. (*спотыкаться*) ఊకొట్టు 2. *перен.* నిర్వాక్కగు, ఠక్కున ఆగిపోవు

запира́ть, запере́ть (*вн.*) 1. (కీ) తాళం వేయు; ~ дверь на ключ తలుపుకు గొళ్లెం వేయు; ~ что́-л. на задви́жку దేనికైనా బీగం వేయు 2. (*закрывать где-л.*) మూయు, మూసివేయు, [పెట్టి] తాళం వేయు; ~ де́ньги в я́щик డబ్బు పెట్టెలో పెట్టి తాళం వేయు; ~ ребёнка в ко́мнате బిడ్డను గదిలో ఉంచి గొళ్లెం పెట్టు

запира́ться, запере́ться 1. మూసివేసుకొను, తలుపు బిడాయించుకొను; ~ в ко́мнате గదిలో మూసివేసుకొను 2. (*закрываться на замок*) మూసివేయబడు; дверь заперла́сь తలుపు మూసుకుంది 3. *разг.* (*не сознаваться*) బుకాయించు

записа́ть(ся) *сов. см.* запи́сывать(ся)

запи́ск||а *ж* 1. చీటి, లేఖ 2. (*официальная*): докладна́я ~а లేఖ 3.: ~и *мн.* (*наблюдения, воспоминания*) స్మృతి లేఖలు; путевы́е ~и యాత్రానుభవాల విశేషాలు (నోట్సు) 4.: ~и *мн.* (*название научных изданий*) బులెటిన్

записн||о́й: ~а́я кни́жка నోట్ బుక్

запи́сывать, записа́ть (*вн.*) 1. రాసుకొను; ~ а́дрес అడ్రెసు రాసుకొను 2. (*на плёнку*) [టేపుపై] రికార్డు చేయు; ~ му́зыку на магнитофо́н సంగీతం టేపుపై రికార్డు చేయు 3. (*включать*) చేర్చు, నమోదు చేయు; ~ кого́-л. в спи́сок ఒకరిని (ఒకరిపేరు) జాబితాలో చేర్చు; ~ кого́-л. на приём к врачу́ ఒక రికి డాక్టరుతో [ఫలానా టైమ్‌కి] కలుసుకొనే ఏర్పాటు చేయు; ~ ребёнка в шко́лу బిడ్డను స్కూలులో చేర్పించు

запи́сываться, записа́ться 1. తన పేరును జాబి తాలో చేర్చుకొను; ~ на приём к врачу́ డాక్టరుని కలిసేందుకు టైమ్ నిర్ణయం చేసుకొను 2. (*вступать*) చేరు, పేరు నమోదు చేయించుకొను; ~ доброво́льцем వలంటీరుగా చేరు

за́пись *ж* 1. (*действие*) రాయడం, రాసుకోవడం 2. (*записанное*) నమోదు, రాసివుంచబడినది, రికార్డు

запи́ть I, II *сов. см.* запива́ть I, II

запиха́ть *сов. см.* запи́хивать

запи́хивать, запиха́ть, запихну́ть *разг.* (*вн.*) తోసుకు (గెంటుకు, నెట్టుకు) వెళ్లు

запихну́ть *сов. см.* запи́хивать

запла́канн||ый ఏడుపుతో కందగడ్డగా మారిన; ~ое лицо́ ఏడుపుతో కందగడ్డగా మారిన ముఖం; ~ые глаза́ ఏడుపుతో ఎర్రబారిన కళ్లు

запла́кать *сов.* ఏడ్చు మొదలుపెట్టు, ఏడ్వ నారంభించు

заплани́ровать *сов. см.* плани́ровать I

запла́т||а *ж* మాసిక, అతుకు; ста́вить ~у మాసిక (అతుకు) వేయు

заплати́ть *сов. см.* плати́ть

запле́сневелый బూజుపట్టిన

запле́сневеть *сов. см.* пле́сневеть

заплести́ *сов. см.* заплета́ть

заплета́ть, заплести́ (*вн.*) వేయు, అల్లు; ~ ко́су జడ వేయు

заплета́||ться *несов. разг.*: у него́ но́ги

~ются అతని కాళ్ళు తడబడుతున్నాయి; у него́ язы́к ~ется అతని మాటలు తడబడుతున్నాయి

запломбирова́ть *сов. см.* запломбиро́вывать *и* пломбирова́ть

запломбиро́вывать, запломбирова́ть (*вн.*) **1.**: ~ зуб పంటి తొర్రను నింపివేయించు **2.** (*запечатывать*) సీలు వేయు

заплута́ться *сов. разг.* దారి తప్పు (తప్పిపోవు)

заплы́в *м спорт.* ఈత పందెం

заплыва́ть I, заплы́ть ఈదుకొని వెళ్ళు; (పడవమీద) దూరంగా వెళ్ళు (*на лодке*); ~ далеко́ от бе́рега ఒడ్డుకి చాలా దూరంగా ఈది వెళ్ళు

заплыва́ть II, заплы́ть (*тв.*): ~ жи́ром చాలా లావెక్కు (ఊరిపోవు, ఊబదేరు)

заплы́ть I, II *сов. см.* заплыва́ть I, II

запну́ться *сов. см.* запина́ться

запове́дник *м* అటవీ రక్షిత ప్రాంతం

за́поведь *ж* **1.** *рел.* ధర్మ సూత్రం (నియమం) **2.** *высок.* (*предписание*) సూత్రం, ఆదేశం

заподо́зрить (*вн.*) **1.** (в *пр.*) (ఒకరు దేనినైనా చేసినట్టు) అనుమానించు; ~ кого́-л. в кра́же ఒకరు దొంగతనం చేసినట్టు అనుమానించు **2.** అనుమానించు; ~ обма́н మోసం అనుమానించు

запо́ем *нареч. разг.*: пить ~ అతిగా (తెగ) తాగు; чита́ть ~ ఆబగా (అత్యంతంగా) చదువు

запозда́л||ый ఆలస్యమైన, కాలాతీతమైన; ~ый гость ఆలస్యంగా వచ్చిన అతిథి; ~ая по́мощь తరుణం దాటి పోయాక చేసిన సహాయం; ~ое разви́тие వెనుకబాటుతనం

запозда́ние *с* ఆలస్యం; по́езд при́был с ~м రైలు ఆలస్యంగా వచ్చింది

запозда́ть *сов. см.* запа́здывать

заполз||а́ть, заползти́ లోపలికి పాకు, దేకు; змея́ ~ла́ в ко́мнату పాము గది లోపలికి పాకింది

заползти́ *сов. см.* заполза́ть

запо́лнить *сов. см.* заполня́ть

заполня́ть, запо́лнить (*вн.*) **1.** (*наполнять*) నింపు, నించు, పూరించు; (తో) నిండిపోవు (*о людях*); зри́тели запо́лнили зал ప్రేక్షకులు హాలులో క్రిక్కిరిసి పోయారు **2.** (*вносить сведения*) పూర్తి చేయు; ~ анке́ту దరఖాస్తు (ఫారమ్) పూర్తి చేయు

запомина́ть, запо́мнить (*вн.*) జ్ఞాపకం చేసుకొను (పెట్టుకొను, ఉంచుకొను), మనస్సు కెక్కించుకొను; кре́пко ~ గట్టిగా మనస్సు కెక్కించుకొను, హృదయస్థం చేయు; ~ наизу́сть కంఠస్థం చేయు

запомина́ться, запо́мниться జ్ఞాపకముండి పోవు, మనస్సులో ఉండిపోవు; э́тот день запо́мнился мне на всю жизнь ఆ నాటి స్మృతి జీవితకాలమంతా నా మనస్సులో ఉండిపోయింది

запо́мнить(ся) *сов. см.* запомина́ть(ся)

за́понка *ж* కఫ్‌లింకు, కఫ్

запо́р I *м* తాళం (*замок*); బిగం (*засов*); дверь на ~е తలుపుకు తాళం వెయ్యబడింది

запо́р II *м мед.* మలబద్ధకం

запотева́ть, запоте́ть మసకబారు

запоте́ть *сов. см.* запотева́ть и поте́ть 2

заправи́ла *м и ж разг.* బాస్, [ముఠా] నాయకుడు (పెద్ద)

запра́вить *сов. см.* заправля́ть 1—3

запра́виться *сов. см.* заправля́ться

заправля́ть, запра́вить **1.** (*вн.*; *засовывать*) దోపుకొను; ~ руба́шку в брю́ки షర్టు పాంటులో టక్ చేసుకొను **2.** (*вн. тв.*; *класть приправу*) (లో) వేయు; ~ карто́шку ма́слом బంగాళాదుంపల్లో వెన్న వేయు **3.** (*вн.*; *машину*) [కారులో] పెట్రోలు పోయించు[కొను], నింపు[కొను]; ~ маши́ну горю́чим కారుని పెట్రోల్‌తో నింపు **4.** *тк. несов. разг.* (*тв.*; *руководить*) నాయకత్వం వహించు, నిర్వహించు, అజమాయిషీ చేయు; ~ все́ми дела́ми వ్యవహారాలన్నీ నిర్వహించు

заправля́ться, запра́виться: ~ горю́чим [కారుని] పెట్రోల్ నింపుకొను

запра́вочн||ый: ~ая коло́нка (ста́нция) పెట్రోలు బంకు

запра́шивать, запроси́ть **1.** (*вн.*, *рд.*) (గురించి) వాకబు చేయు, [సమాచారాన్ని] అడుగు; ~ чьё-л. мне́ние ఒకరి అభిప్రాయం అడిగి తెలుసుకొను **2.** (*вн.*; *за товар и т.п.*) అడుగు; ~ сли́шком высо́кую це́ну విపరీతమైన ధర అడుగు; ~ за вещь 100 рубле́й సరుకుకు (వస్తువుకు) 100 రూబుళ్ళు అడుగు

запре́т *м* నిషేధం; быть под ~ом నిషేధింపబడు; накла́дывать ~ на что́-л. దేనిమీదనైనా నిషేధం పెట్టు

запрети́ть *сов. см.* запреща́ть

запре́тн||ый నిషిద్ధ[మైన]; ~ая зо́на నిషిద్ధ ప్రాంతం

запреща́ть, запрети́ть (*вн.*) నిషేధించు

запреще́ние *с* నిషేధం; ~ а́томного ору́жия అణ్వాయుధాల నిషేధం

запрещённый నిషిద్ధమైన, నిషిద్ధం; ~ приём *спорт.* ఇది నిషిద్ధం

запроекти́ровать *сов. см.* проекти́ровать 2

запро́с *м* **1.** వాకబు; де́лать ~ వాకబు చేయు; посыла́ть ~ в министе́рство మంత్రిత్వ శాఖకు అభ్యర్థన చేసుకొను (దరఖాస్తు చేయు) **2.**: ~ы *мн.* (*потребности*) డిమాండ్లు, అవసరాలు, గిరాకీ; ~ы молодёжи యువతరం అవసరాలు (డిమాండ్లు)

запроси́ть *сов. см.* запра́шивать

за́просто *нареч. разг.*: приходи́те ко мне ~ ఎప్పుడు కావాలంటే అప్పుడు నా దగ్గరకు రండి; он разгова́ривал с ним ~ అతను ఆయనతో చనువుగా (అరమరిక లేకుండా) మాట్లాడాడు

запру́да *ж* **1.** (*плотина*) ఆనకట్ట, కత్తవ **2.** (*водоём*) కుంట, చెరువు

запруди́ть *сов. см.* запру́живать *и* пруди́ть

запру́живать, запруди́ть (*вн.*) **1.** (కి) గట్టువేసి నీరు నిలుపు **2.** *перен. разг.* (లో) మూగు, బిలబిలలాడు; толпа́ запруди́ла у́лицу జనం వీధిలో మూగారు (బిలబిలలాడుతూ వచ్చారు)

запры́гать *сов.* గంతులేయ నారంభించు; ~ от ра́дости సంతోషాతిరేకంతో గంతులెయ్య నారంభించు

запряга́ть, запря́чь (*вн.*) కట్టు; ~ ло́шадь в пово́зку బండికి గుర్రాన్ని కట్టు ◇ ~ в рабо́ту *разг.* నడుమెత్తకుండా పని చేయించు

запря́тать *сов. разг.*: ~ кого́-л. в тюрьму́ ఒకరిని జైలులో పెట్టు (కుక్కు)

запря́чь *сов. см.* запряга́ть

запу́ганный భయకంపితుడైన, భయభీతుడైన

запуга́ть *сов. см.* запу́гивать

запу́гивание *с* బెదిరింపు, అదలుపు

запу́гивать, запуга́ть (*вн.*) బెదరగొట్టు, బెదిరించు, భీతాహం కలిగించు, అదరగొట్టు

за́пуск *м* **1.** (*ракеты и т.п.*) ప్రయోగం **2.** (*приведение в действие*) స్టార్టు [చేయడం]

запуска́ть I, запусти́ть (*вн.*) **1.** *разг.* (*тв.* в *вн.*; *бросать*) (మీద) విసరు **2.** (*заставлять взлететь*) ప్రయోగించు; ~ спу́тник స్పుత్నిక్‌ను ప్రయోగించు **3.** (*приводить в действие*) స్టార్టు చేయు; ~ мото́р మోటరును స్టార్టు చేయు **4.** *разг.* (в *вн.*; *засовывать*) తోసుకొను; ~ ру́ку в карма́н చేయి జేబులో పెట్టుకొను (దోపుకొను)

запуска́ть II, запусти́ть (*вн.*) నిర్లక్ష్యం (అశ్రద్ధ) చేయు; ~ хозя́йство ఇంటి పనులు నిర్లక్ష్యం (అశ్రద్ధ) చేయు ◇ ~ боле́знь వ్యాధిని నిర్లక్ష్యం చేసి ముదరబెట్టుకొను

запусте́ние *с* శైథిల్యం, దిక్కుమాలిన స్థితి

запусти́ть I, II *сов. см.* запуска́ть I, II

запу́танный **1.** (*спутанный*) మెలిపడిన, చిక్కుపడిన, పేనబడిన **2.** *перен.* జటిలమైన, క్లిష్టమైన, చిక్కు

запу́тать(ся) *сов. см.* запу́тывать(ся)

запу́тывать, запу́тать (*вн.*) **1.** చిక్కుపడవేయు; ~ ни́тки దారాలను చిక్కుపడవేయు **2.** *перен.* గందరగోళపరచు, జటిలం (తిక్కిడిబిక్కిడి) చేయు; ~ де́ло వ్యవహారాన్ని గందరగోళపరచు (జటిలం చేయు)

запу́т||ываться, запу́таться **1.** చిక్కుపడు; ни́тки ~ались దారాలు చిక్కుపడ్డాయి **2.** (в *пр.*) (లో) చిక్కుకొను; пти́ца ~алась в сетя́х పక్షి వలలో చిక్కుకొంది **3.** *разг.* (в *пр.*) (లో) చిక్కుకొను; ~аться в долга́х అప్పులలో చిక్కుకొను **4.** *разг.* (*сбиваться*) గందరగోళపడు

запу́щенн||ый నిర్లక్ష్యం చేయబడిన; ~ый сад పోషణ లేని తోట ◇ ~ая боле́знь ముదరబెట్టిన వ్యాధి

запыла́ть *сов. прям., перен.* మండు, భగ్గుమను, మండిపడు

запыли́ться *сов. см.* пыли́ться

запыха́ться *сов.* బిగ్గరగా రోజు, రొప్పు, పెద్దగా బుసకొట్టు (రొప్పు, రోజు)

запя́стье *с анат.* గుత్తి, మణికట్టు, రిస్టు

запята́я *ж* కామా

запятна́ть *сов. см.* пятна́ть

зараб||а́тывать, зарабо́тать (*вн.*) సంపాదించు, సంపాదించు, ఆర్జించు; ско́лько вы ~а́тываете? మీరు ఎంత సంపాదిస్తారు?, మీ జీతం ఎంత? ◇ ~о́тать вы́говор *ирон.* చీవాట్లు తిను

зарабо́тать I *сов. см.* зараба́тывать

зарабо́та||ть II *сов.* (*начать работать*) పని ప్రారంభించు; мото́р ~л మోటరు స్టార్టు అయింది

за́работн||ый: ~ая пла́та వేతనం, కూలి, జీతం; реа́льная ~ая пла́та నిజవేతనం

за́работок *м* వేతనం, జీతం, ఆర్జన, సంపాదన; лёгкий ~ కష్టపడకుండా (అప్పనంగా, తేరగా) వచ్చిన డబ్బు; побо́чный ~ అదనపు పనికి వచ్చిన డబ్బు

заража́ть, зарази́ть (*вн.*) (కు) అంటించు, సోక జేయు (*кого́-л.*); కలుషితం చేయు (*что-л.*); ~ во́ду నీటిని కలుషితం చేయు; он зарази́л меня́ гри́ппом

అతను నాకు ఫ్లూ అంటించాడు (సోకజేశాడు) ◇ ~ своим весельем తన సంతోషాతిరేకంతో ఎదుటివాణ్ణి కూడా ఆకృష్టుని చేయు, తన సంతోషంలో ఎదుటివాన్ని కూడా ముంచెత్తు

заражаться, заразиться (*тв.*) 1. అంటుకొను, అంటుపడు, తగులు, సోకు; он заразился от меня гриппом నా వల్ల (నుంచి) అతనికి ఫ్లూ తగిలింది (సోకింది) 2. *перен.* ప్రభావితుడగు; она заразилась общей радостью అందరి సంతోషాతిరేకంతో ప్రభావితురాలైంది

заражение *с* అంటుకోవడం, సోకడం; ~ крови రక్త దోషం, రక్తం విషాక్తమగుట

заражённ||ый కలుషితమైన, కలుషిత; ~ая местность కలుషిత ప్రాంతం (ప్రదేశం)

зараза *ж* అంటు వ్యాధి (జాడ్యం)

заразительный సోకే; ~ смех సోకే నవ్వు

заразить(ся) *сов. см.* заражать(ся)

заразн||ый 1. అంటు, సోకే; ~ая болезнь అంటు వ్యాధి 2. (*о человеке, животном*) అంటు వ్యాధి కలిగిన

заранее *нареч.* ముందు, ముందర, మున్ను; ముందుగా (*заблаговременно*); благодарить ~ ముందుగానే కృతజ్ఞత చెప్పుకొను; ~ обдуманный పూర్వాలోచిత

зарастать, зарасти 1. (*тв. и без доп.*) పెరుగు; тропа заросла травой తోవ జీబురుగా పెరిగింది 2. *разг.* (*заживать*) మాను, నయమగు

зарасти *сов. см.* зарастать

зарваться *сов. см.* зарываться II

зардеться *сов.* [సిగ్గుతో] ఎర్రబడు; కందు అరుణరంజితమగు (*о заре*); ~ от смущения సిగ్గుతో మొఖం ఎర్రబారు

зарево *с* వెలుగు; ~ пожара అగ్ని ప్రమాదపు వెలుగు

зарегистрировать(ся) *сов. см.* регистрировать(ся)

зарезать *сов. см.* резать 3

зарезаться *сов. разг.* తన పీక కోసికొను (తెగవేసుకొను), తన పీకను ఉత్తరించుకొను

зарекаться, заречься *разг.*: он зарёкся курить చచ్చినా సిగరెట్టు కాల్చను అన్నాడు

зарекомендовать *сов.* (*вн.*): ~ себя с хорошей стороны మంచి పేరు సంపాదించుకొను (తెచ్చుకొను); ~ себя хорошим работником మంచి పనివానిగా రుజువుచేసుకొను (నిరూపించుకొను)

заречься *сов. см.* зарекаться

заржаветь *сов. см.* ржаветь

заржавленный తుప్పు పట్టిన

зарисовать *сов. см.* зарисовывать

зарисовка *ж* 1. (*действие*) రేఖా చిత్రం చిత్రించు 2. (*рисунок*) రేఖా చిత్రం, స్కెచ్

зарисовывать, зарисовать (*вн.*) చిత్రించు, రేఖా చిత్రం వేయు

зарница *ж* అరుణ రేఖలు

зародить(ся) *сов. см.* зарождать(ся)

зародыш *м* 1. *биол.* పిండం, బీజం 2. *перен.* బీజం ◇ в ~е ఆదిలోనే; подавлять желание в ~е కోరికను ఆదిలోనే అణచివేయు (తుంచివేయు)

зарождать, зародить (*вн.*) కలుగజేయు, కలిగించు, పుట్టించు, రేకెత్తించు; ~ надежду ఆశను పుట్టించు (రేకెత్తించు)

зарождаться, зародиться 1. పుట్టు 2. *перен.* ఆవిర్భవించు, ఉద్భవించు; зародились сомнения సందేహాలు ఉత్పన్నమయాయి

зарождение *с* ఆవిర్భావం, ఉద్భవం

зарок *м* ప్రమాణం, శపథం; давать ~ не курить ఇక పొగ తాగనని ప్రమాణం (శపథం) చేయు, ఇక పొగ తాగనని ఒట్టు పెట్టుకొను

заронить *сов.* (*вн.*) కలిగించు, పుట్టించు, రేకెత్తించు; ~ подозрение అనుమానం కలిగించు; ~ сомнение సందేహం కలిగించు

заросль *ж* నికుంజం, పొదరిల్లు

зарплата *ж разг.* (заработная плата) వేతనం, జీతం

заруб||ать, зарубить (*вн.*) 1. (*убивать*) (గొడ్డలితో) తెగటార్చు, కొట్టి చంపు 2. (*делать зарубку*) గంటు (గాటు) పెట్టు (నరుకు) ◇ ~ить себе на носу *разг.* గట్టిగా జ్ఞాపకం ఉంచుకొను, బాగా గుర్తుంచుకొను

зарубежны||й విదేశ, విదేశీ, పరదేశ; ~е гости విదేశీ అతిథులు; ~е страны విదేశాలు

зарубить *сов. см.* зарубать

зарубка *ж* (*метка*) గంటు, గాటు, నరుకు

зарубцеваться *сов. см.* зарубцовываться

зарубцовываться, зарубцеваться మాను, మానిపోవు; рана зарубцевалась గాయం మానింది (మానిపోయింది)

зарумянить(ся) *сов. см.* румяниться 1 *и* 3

заручаться, заручиться (*тв.*) చేకూర్చు, ముందుగా సమకూర్చు[కొను]; ~ поддержкой ముందుగా సహాయం సమకూర్చుకొను

заручи́ться *сов. см.* заруча́ться

зарыва́ть, зары́ть (*вн.*) పూడ్చు, పూడ్చిపెట్టు, పాతిపెట్టు, భూస్థాపితం చేయు ◇ ~ тала́нт в зе́млю తన ప్రజ్ఞాప్రాభవాలను వృథా చేయు

зарыва́ться I, зары́ться (в *вн.*) గుంట చేసి దాగుకొను; ~ в песо́к తనను తాను ఇసుకతో కప్పివేసుకొను

зарыва́ться II, зарва́ться *разг.* మితిమీరి ప్రవర్తించు

зарыда́ть *сов.* ఏడ్వ నారంభించు

зары́ть *сов. см.* зарыва́ть

зары́ться *сов. см.* зарыва́ться I

зарыча́ть *сов.* అరవ నారంభించు, గర్జించ నారంభించు

зар||я́ *ж* **1.** ఉష, ఉషస్సు, వేకువ, తెల్లవారకట్ల సూర్యోదయం (*утренняя*); సాయంసంధ్యారుణకాంతి (*вечерняя*); ~я́ занима́ется తెలతెలవారుతోంది (తెల్లవారుతోంది); на [у́тренней] ~е́ సూర్యోదయవేళ **2.** *перен.* ఆది, ఆరంభం; на ~е́ жи́зни జీవితారంభంలోనే ◇ от ~и́ до ~и́ а) (*с утра до ночи*) పొద్దు పొడిచినప్పటినుంచి పొద్దు గూకిందాకా (క్రుంగినదాకా) б) (*всю ночь*) రాత్రి అంతా క్రుంగినదాకా

заря́д *м* **1.** (*в патроне, снаряде*) చార్జ్ **2.** *физ.* ఆవేశం, చార్జ్; электри́ческий ~ విద్యుదావేశం

заряди́ть I *сов. см.* заряжа́ть

заряди́ть II *сов. разг.* (*вн. или инф.*) అదే పనిగా చేయు (*делать одно и то же*); పాడిందే పాడు, అదే పనిగా చెప్పు (*говорить одно и то же*); ఎడతెరిపి లేకుండా, విరామం లేకుండా (*о дожде и т.п.*)

заря́дк||а *ж* **1.** (*оружия*) చార్జి చేయడం **2.** *эл.* ఆవేశితం చేయడం **3.** *спорт.* వ్యాయామాలు; де́лать ~у వ్యాయామం (వ్యాయామాలు) చేయు

заряжа́ть, заряди́ть (*вн.*) **1.** (*оружие*) చార్జి చేయు (పెట్టు), దట్టించు **2.** *эл.* ఆవేశితం (చార్జి) చేయు, నింపు, పెట్టు; ~ батаре́ю బ్యాటరీ చార్జి (ఆవేశితం) చేయు ◇ ~ огнетуши́тель నిప్పును ఆర్పే తొట్టెని నింపు; ~ фотоаппара́т కెమెరాలో ఫిల్ము నింపు (పెట్టు)

заря́женный, заряжённый **1.** (*об оружии*) చార్జి చేయబడిన **2.** *эл.* ఆవేశితం చేయబడిన

заса́д||а *ж* మాటు; сиде́ть в ~е మాటున పొంచి వుండు; устра́ивать ~у మాటు వేయు

засади́ть *сов. см.* заса́живать

заса́живать, засади́ть (*вн.*) **1.** [మొక్కలు] [నాటి] నింపు; ~ у́лицу дере́вьями వీధిని చెట్లతో నింపు **2.** *разг.* (*принудительно помещать*) (లో) పెట్టు, నిర్బంధించు; ~ в тюрьму́ జైలులో పెట్టు **3.** *разг.* (за *вн.*; *заставлять заниматься*): ~ кого́-л. за рабо́ту ఒకరిని పనికి కూర్చోబెట్టు; ~ кого́-л. за учёбу ఒకరిని చదివించు **4.** *разг.* (*глубоко втыкать*) దిగగొట్టు

заса́ливать I, заса́лить (*вн.*) మురికి (మడ్డి) చేయు

заса́ливать II, засоли́ть (*вн.*) ఉప్పులో ఊరవేయు; ~ о́вощи ఊరగాయలు పెట్టు

заса́лить *сов. см.* заса́ливать I

заса́харенны||й చక్కెరతో గుచ్చెత్తిన; ~е фру́кты చక్కెరతో గుచ్చెత్తిన పళ్లు

засверка́ть *сов.* మినుకుమినుకుమని ప్రకాశించ నారంభించు, మెరవ నారంభించు

за́светло *нареч.* చీకటి (రాత్రి) పడే ముందు

засвиде́тельствовать *сов.* (*вн.*) సాక్ష్య మిచ్చు, ధృవీకరించు, రూఢి చేయు; ~ по́дпись సంతకం ధృవీకరించు ◇ ~ почте́ние గౌరవభావం తెలియజేయు (వ్యక్తం చేయు)

засева́ть, засе́ять (*вн.*) విత్తులు వేయు (చల్లు); ~ по́ле ро́жью పొలంలో రై విత్తులు వేయు

заседа́ние *с* సమావేశం, సభ

заседа́тель *м* అసెస్సరు; наро́дный ~ ప్రజా అసెస్సరు

заседа́ть *несов.* సభకు హాజరగు, సమావేశమగు, సమావేశంలో పాల్గొను

засека́ть, засе́чь (*вн.*) **1.** (*делать зарубку*) (మీద) గంటు చేయు (పెట్టు) **2.** (*наносить на план*) [పటంలో] గుర్తు పెట్టు ◇ ~ вре́мя టైమును గుర్తు పెట్టుకొను

засекре́тить *сов. см.* засекре́чивать

засекре́чивать, засекре́тить (*вн.*) రహస్యంగా చేయు

заселе́ние *с*: ~ до́ма ఇంట్లోకి ప్రవేశించడం; ~ кра́я ఏదో ఒక ప్రాంతంలో జనావాసం ఏర్పరచడం

заселённый జనావాసితమైన; гу́сто ~ అధిక జనసాంద్రత కలిగిన

засели́ть *сов. см.* заселя́ть

заселя́ть, засели́ть (*вн.*) వలస వెళ్లి స్థిరపడు (*местность, страну*); [ఇంట్లో] ప్రవేశించు (*дом*)

засе́сть *сов.* **1.** (*надолго расположиться*): ~ до́ма ఇంట్లో ఉండిపోవు **2.** (за *вн. или инф.*; *приняться*) (కు) పూనుకొను; ~ за кни́ги చదువుకు

పూనుకొను; ~ за рабо́ту పనికి పూనుకొను 3. (*укрепи́ться*) తిష్ఠవేయు, పాతుకొని వుండు, బైఠాయించు; враги́ засе́ли в кре́пости శత్రువులు దుర్గంలో బైఠాయించారు (పాతుకొని వున్నారు) 4. (в *тв.*; *застря́ть*) ఇరుక్కొను; గుచ్చుకొను (*о зано́зе*); пу́ля засе́ла у него́ в плече́ గుండు అతని భుజంలో ఇరుక్కొంది

засе́чь *сов. см.* засека́ть

засе́ять *сов. см.* засева́ть

засиде́ться *сов. см.* заси́живаться

заси́живаться, засиде́ться చాలా సేపు ఉండిపోవు (కూర్చొను); ~ в гостя́х అతిథిగా వచ్చి చాలా సేపు ఉండిపోవు; ~ до по́здней но́чи రాత్రి పొద్దుపోయే దాకా కూర్చొను (పని చేయు, వగైరా)

заси́лье *с* పెత్తందారీతనం, పెత్తనం, దాష్టీకం

засия́ть *сов.* ప్రకాశించ (మెరియ) నారంభించు

заскирдова́ть *сов. см.* скирдова́ть

заскрежета́ть *сов.*: ~ зуба́ми పళ్లు నూరు (పటపట కొరుకు)

заскрипе́ть *сов.* కిర్రుమన నారంభించు

заскуча́ть *сов.* 1. (*начать скучать*) విసుగు పుట్ట నారంభించు 2. (по *дт.*, о *пр.*; *начать томиться*) (పై, మీద) బెంగపెట్టుకొను, బెంగపడ నారంభించు; ~ по до́му ఇంటి మీద బెంగపెట్టుకొను

засла́ть *сов. см.* засыла́ть

засло́н *м* 1. (*преграда*) అడ్డంకి 2. *воен.* రక్షణ కల్పించే దళం

заслони́ть(ся) *сов. см.* заслоня́ть(ся)

засло́нка *ж* 1. (*печная*) డాంపర్ 2. (*для закрывания отверстий*) మూత

заслоня́ть, заслони́ть (*вн.*) అడ్డుగా వుండు, అడ్డం పెట్టు; ~ от ве́тра గాలి తగలకుండా అడ్డుగా వుండు; ~ свет кому́-л. వెలుతురుకి అడ్డం[గా] వుండు (నిలబడు, కూర్చొను), ఒకరికి వెలుతురు రాకుండా అడ్డం నిలబడు (కూర్చొను)

заслоня́ться, заслони́ться అడ్డం పెట్టుకొను; ~ руко́й от со́лнца ఎండకి చేయి అడ్డం పెట్టుకొను

заслу́г||а *ж* అర్హత, యోగ్యత; име́ть больши́е ~и пе́ред страно́й తన దేశానికి గొప్ప సేవ చేయు; в э́том его́ огро́мная ~а అతని ఘనత అంతా ఇందులో వుంది; за выдаю́щиеся ~и గొప్ప సేవ చేసినందుకు ◇ нака́зывать по ~ам [ఒకరికి] తగిన శాస్తి చేయు, శిక్షవేయు; он был вознаграждён по ~ам అతని యోగ్యతకు (సేవకు) తగిన బహుమానం పొందాడు

заслу́женный 1. (*справедливый*) న్యాయమైన, తగిన; ~ упрёк పడాల్సిన చీవాట్లు; ~ успе́х [కృషికి] తగిన విజయం 2. (*имеющий заслуги*) యోగ్యతగల; ~ де́ятель иску́сств గుర్తింపు (మన్నన) పొందిన కళాకారుడు; ~ челове́к యోగ్యుడు

заслу́жива||ть, заслужи́ть (*вн.*): он заслужи́л хоро́шую репута́цию అతను మంచి పేరు తెచ్చుకున్నాడు; э́та информа́ция ~ет дове́рия ఈ సమాచారం నమ్మదగినది; заслужи́ть чьё-л. дове́рие ఒకరి విశ్వాసాన్ని చూరగొను

заслужи́ть *сов. см.* заслу́живать

заслу́шать(ся) *сов. см.* заслу́шивать(ся)

заслу́шивать, заслу́шать (*вн.*) విను; ~ отчёт నివేదిక విను

заслу́шиваться, заслу́шаться (*тв.*) ఒళ్లు మరచి విను, తన్మయత్వంతో విను, తన్మయుడై విను, చెవులు రిక్కించి (దోరపెట్టుకొని) విను

засма́триваться, засмотре́ться (на *вн.*) తదేకంగా చూచు, తల్లీనుడై చూచు

засмея́ться *сов.* నవ్వ నారంభించు

засмотре́ться *сов. см.* засма́триваться

засну́ть *сов. см.* засыпа́ть I

засо́в *м* గడియ, గొళ్లెం, బిగం; запира́ть дверь на ~ తలుపు[కు] గడియ (గొళ్లెం) వేయు (పెట్టు)

засо́вывать, засу́нуть (*вн.*) పెట్టుకొను; ~ ру́ки в карма́ны చేతులు జేబులో పెట్టుకొను

засоли́ть *сов. см.* заса́ливать II

засоре́ние *с* అడ్డం; ~ трубы́ గొట్టానికి అడ్డం పడడం ◇ ~ желу́дка *мед.* అజీర్ణం, అగ్నిమాంద్యం

засори́ть(ся) *сов. см.* засоря́ть(ся)

засоря́ть, засори́ть (*вн.*) 1. మురికి (గలీజా) చేయు (*загрязнять*); మూయు, (కి) అడ్డం పెట్టు (*закупоривать*); ~ трубу́ గొట్టానికి అడ్డం పెట్టు, గొట్టం మూయు 2. *перен.* [చెత్త వస్తువులతో] నింపు (*вещами*); పొల్లు మాటలు ఉపయోగించు (*словами*)

засоря́ться, засори́ться [అడ్డం పడి] మూసుకు పోవు ◇ желу́док засори́лся అజీర్ణంగా వుంది

засо́хнуть *сов. см.* засыха́ть

засо́хший ఎండిన; ~ лист ఎండిన ఆకు, ఎండుటాకు

за́спанный నిద్రమత్తుగా వుండే; у него́ ~ вид అతను నిద్రమబ్బుగా వున్నాడు, అతను నిద్రపోతులా కనిపిస్తున్నాడు

заспа́ться *сов. разг.* కుంభకర్ణునిలా (అతిగా, అధికంగా) నిద్రపోవు

заста́ва *ж* 1. *ист.* గస్తీ, చౌకీ 2. *воен.* గస్తీదళం; пограни́чная ~ సరిహద్దు గస్తీదళం

застава́ть, заста́ть (*вн.*) దొరకు, పట్టుకొను; ~ кого́-л. враспло́х ఏమరుపాటులో ఉండగా ఒకరిని విభ్రాంత పరచు; ~ кого́-л. на ме́сте преступле́ния ఒకరిని నేరం చేస్తూండగా పట్టుకొను, దొంగను కన్నంలో పట్టుకొను; не ~ до́ма ఇంట్లో దొరకకపోవు; я заста́л его́ до́ма అతను ఇంట్లో దొరికాడు

заста́вить I, II *сов. см.* заставля́ть I, II

заставля́ть I, заста́вить (*вн.*) 1. (తో) నింపు; ~ ко́мнату ме́белью గదిని ఫర్నిచర్‌తో నింపు 2. (*загораживать*) (కి) అడ్డంగా పెట్టు, (తో) మూసివేయు; ~ дверь шка́фом తలుపుకి అడ్డంగా బీరువా పెట్టు

заставля́ть II, заста́вить (*вн.* + *инф.*) బలాత్కరించు, నిర్బంధించు, బలవంతం చేయు; *тж. передаётся кауз. гл. или суф.* పెట్టు + చేయు; ~ говори́ть చెప్పించు; ~ де́лать что́-л. ఏదైనా చేయించు; ~ предпринима́ть что́-л. దేనికైనా పూనుకొనేటట్టు చేయు; ~ чита́ть చదివించు

заста́ть *сов. см.* застава́ть

застёгивать, застегну́ть (*вн.*) గుండీలు తగిలించు (పెట్టు) (*на ком-л.*); గుండీలు తగిలించుకొను (పెట్టుకొను) (*на себе*)

застёгиваться, застегну́ться గుండీలు (కొక్కెలు) తగిలించుకొను (పెట్టుకొను)

застегну́ть(ся) *сов. см.* застёгивать(ся)

застёжка *ж* కొలికి, కొక్కె (*крючок*); గుండీ (*пуговица*); జిప్ (*молния*)

застекли́ть *сов. см.* застекля́ть

застекля́ть, застекли́ть (*вн.*) (కి) అద్దం (అద్దాలు) వేయు (బిగించు)

засте́нок *м* నరక యాతనలు (చిత్ర హింసలు) పెట్టే (కొట్టు)

засте́нчивость *ж* బిడియం, సిగ్గు[పాటు]

засте́нчивый బిడియంగల, సిగ్గుగల; ~ челове́к సిగ్గరి, బిడియస్తుడు

застига́ть, засти́гнуть, засти́чь (*вн.*) పట్టుకొను; ~ кого́-л. на ме́сте преступле́ния ఒకరిని నేరం చేస్తూండగా పట్టుకొను, దొంగను కన్నంలో పట్టుకొను; ~ кого́-л. враспло́х ఒకరిని విభ్రాంతపరచు; ఏమరుపాటుగా ఉండగా ఒకరిమీద పడు (*нападать*); нас засти́гла гроза́ మేము తుపానులో చిక్కుకున్నాం

засти́гнуть *сов. см.* застига́ть

застила́ть, застла́ть (*вн.*) 1. పరచు[కొను], వేయు; ~ пол ковро́м నేలమీద తివాచీ పరచు; ~ посте́ль పక్క పరచుకొను (సర్దుకొను) 2. (*заволакивать*) కమ్ము[కొను]; облака́ застила́ют не́бо మబ్బులు కమ్ము; слёзы застила́ют глаза́ కళ్లలో నీళ్లు కమ్ముకుంటున్నాయి

засти́чь *сов. см.* застига́ть

застла́ть *сов. см.* застила́ть

засто́й *м* మందగింపు, మాంద్యం, నిస్తబ్దత, స్తబ్దత; ~ в промы́шленности పరిశ్రమలో మందగింపు

застона́ть *сов.* మూల్గ నారంభించు

засто́поривать, засто́порить (*вн.*) ఆపు, అడ్డగించు, స్తంభింపజేయు, అటకాయించు

засто́півати

засто́пориваться, засто́пориться ఆపుచేయబడు, అడ్డగింపబడు

засто́порить(ся) *сов. см.* засто́поривать(ся)

застра́ивать, застро́ить (*вн.*) నింపివేయు; райо́н застро́или за́ два го́да రెండేళ్లలో ప్రదేశం నిర్మించారు (భవనాలతో నింపివేశారు)

застрахова́ть(ся) *сов. см.* страхова́ть(ся)

застрахо́вывать(ся) *несов. см.* страхова́ть (-ся)

застрева́||ть, застря́ть ఇరుక్కొను, దిగబడు; колёса ~ют в грязи́ చక్రాలు బురదలో యిరుక్కున్నాయి ◇ слова́ застря́ли у него́ в го́рле గొంతులో మాటలు బిగిసిపోయాయి, మాటలు గొంతు పెగిలి బయటికి రాలేదు

застрели́ть *сов.* (*вн.*) కాల్చి చంపు

застрели́ться *сов.* తనను తాను కాల్చుకొను (కాల్చి చంపుకొను)

застро́ить *сов. см.* застра́ивать

застро́йка *ж* నిర్మాణం, నిర్మాణ క్రమం

застря́ть *сов. см.* застрева́ть

застуди́ть(ся) *сов. см.* засту́живать(ся)

засту́живать, застуди́ть *разг.* (*вн.*) 1. (*помещение*) చల్లబరచు 2. (*кого-л.*) [బిడ్డను] చలికి గురి చేయు

засту́живаться, застуди́ться *разг.* చలి దెబ్బ తగులు

за́ступ *м* పెంగ[పార], సలిక

заступа́ться, заступи́ться (за *вн.*) [పరి]రక్షించు, సమర్థించు, ఒకరి పక్షం వహించు

заступи́ться *сов. см.* заступа́ться

засту́пник *м* సమర్థకుడు, సమర్థించేవాడు

засту́пничество *с* పరిరక్షణ, సమర్థన

застывáть, застыть 1. (*густеть*) చిక్కబడు, గట్టిపడు 2. *разг.* (*превращаться в лёд*) గడ్డకట్టు 3. *разг.* (*зябнуть*) చలితో బిగిసిపోవు 4. *перен.* (*замирать*) నిశ్చేష్టితుడగు, దిగ్భ్రాంతుడగు, మ్రాన్పడు; ~ от удивлéния సంభ్రమాశ్చర్యాలతో (ఆశ్చర్యసంభ్రమాలతో) నిశ్చేష్టితుడగు (దిగ్భ్రాంతుడగు); ~ от ýжаса భయంతో మ్రాన్పడు (నిశ్చేష్టితుడగు) ◇ кровь застыла у меня́ в жи́лах [భయాతిరేకంతో] నా రక్తం గడ్డకట్టిపోయింది

засты́ть *сов. см.* застывáть

засýнуть *сов. см.* засóвывать

зáсуха *ж* అనావృష్టి, వర్షాభావం, వరపు

засýчивать, засучи́ть (*вн.*) పైకి మడుచు; ~ рукавá చొక్కా చేతులు పైకి మడుచు

засучи́ть *сов. см.* засýчивать

засýшивать, засуши́ть (*вн.*) ఆరబెట్టు, ఎండబెట్టు

засуши́ть *сов. см.* засýшивать

засýшливый వర్షాభావ; ~ райóн వర్షాభావ (నిర్జల) ప్రాంతం; ~ сезóн వర్షాభావ (వర్షరహిత) ఋతువు

засылáть, заслáть (*вн.*) 1. పంపించు; ~ письмó не по áдресу లేఖ (ఉత్తరం) తప్పు అడ్రెసుకి పంపించు 2. (*посылать с тайной целью*) పంపించు; ~ диверсáнта గూఢచారిని పంపించు (చొప్పించు)

засы́пать *сов. см.* засыпáть II

засыпáть I, заснýть నిద్రపట్టు, నిద్రపోవు

засыпáть II, засы́пать (*вн.*) 1. (*заполнять*) నింపు, పూడ్చు 2. (*покрывать*) కప్పు; дорóжка засы́пана ли́стьями తోవ ఆకులతో కప్పబడింది 3. *перен.* వర్షం కురిపించు; ~ когó-л. вопрóсами ఒకరిమీద ప్రశ్నల వర్షం కురిపించు; его́ засы́пали приглашéниями అతనికి కుప్పతెప్పలుగా ఆహ్వానాలు వచ్చాయి 4. (*насыпать*) పోయు, వేయు; ~ зернó в амбáр ధాన్యాగారంలో ధాన్యం పోయు (నింపు)

засы́паться I, II *сов. см.* засыпáться I, II

засыпáться I, засы́паться 1. దూరు, పడు; песóк засы́пался в тýфли బూట్లలో యిసుక దూరింది (పడింది) 2. (*покрываться, наполняться*) కప్పివేయబడు, [లో, కింద] కూరుకుపోవు; ~ до краёв అంచు దాకా కప్పివేయబడు

засыпáться II, засы́паться *разг.* 1. (*на экзамене*) ఫెయిల్ అగు 2. (*попадаться*) [దొంగ కన్నంలో] పట్టుబడు

засыхáть, засóхнуть 1. (*высыхать*) ఎండిపోవు 2. (*вянуть*) వాడు, వాడిపోవు

затаённ||ый రహస్య[మైన] (*скрываемый*); దిగమింగిన, అణచుకున్న, లోలోపల (*сдерживаемый*); ~ый гнев దిగమింగిన కోపం; ~ая злóба ఆరని కోపం, రాజుకొంటున్న (రగులుకొంటున్న) కోపం; ~ое желáние లోలోపల (అంతరాంతరాల్లో వున్న) కోర్కె

затáивать, затаи́ть (*вн.*) పెట్టుకొను; ~ дыхáние ఊపిరి ఉగ్గబట్టు (బిగబట్టు); ~ оби́ду на когó-л. ఒకరిమీద కోపం పెట్టుకొను; затаи́в дыхáние బిగబట్టిన ఊపిరితో

затаи́ть *сов. см.* затáивать

затáпливать I, затопи́ть (*вн.*): ~ печь (пéчку) పొయ్యి [మంట] రాజేయు

затáпливать II *несов. см.* затопля́ть II

затáптывать, затоптáть (*вн.*) [కాళ్లతో] తొక్కు, అణగతొక్కు

затáсканн||ый *разг.* 1. (*заношенный*) చీకిపోయిన, పాతగిలిపోయిన 2. *перен*, చప్పబడిపోయిన; ~ое выражéние వాడివాడి చప్పబడిపోయిన (పేలవమయిన) పదబంధం

затаскáть *сов. см.* затáскивать I

затáскивать I, затаскáть *разг.* (*вн.*) 1. (*занашивать*) చీకిపోగొట్టు 2. *перен.* పేలవంగా చేయు

затáскивать II, затащи́ть (*вн.*) 1. పైకి మోసుకువెళ్లు, ఈడ్చు, లాగు (*наверх*); లోపలికి మోసుకువెళ్లు, ఈడ్చు, లాగు (*внутрь*) 2. (*утаскивать*) తీసుకువెళ్లి మరో చోట పడవేయు 3. *перен. разг.* లాక్కెళ్లు; ~ в кинó సినిమాకు లాక్కెళ్లు; ~ к себé домóй తన ఇంటికి లాక్కెళ్లు

затáчивать, заточи́ть (*вн.*) వాడిచేయు, సాన పట్టు, సూదిగా చెక్కు

затащи́ть *сов. см.* затáскивать II

затвердевáть, затвердéть గడ్డకట్టు, ఘనీభవించు, పేరుకొను

затвердéть *сов. см.* затвердевáть

затверди́ть *сов.* (*вн.*; *заучить*) కంఠతాపట్టు, కంఠస్థం చేయు, కంఠోపాఠంగా నేర్చుకొను

затвóр *м* (*у оружия*) బోల్టు

затвори́ть *сов. см.* затворя́ть

затворя́ть, затвори́ть (*вн.*) మూయు, బిడాయించు, బందు చేయు; మూసివేయు (*тк. сов.*)

затевáть, затéять *разг.* (*вн.* или *инф.*) (కు)పూనుకొను (*предпринимать*); ప్రారంభించు, మొదలుపెట్టు (*начинать*); ~ дрáку పోట్లాట ప్రారం

ధించు; ~ поéздку ప్రయాణమగు, ప్రయాణం గురించి ఆలోచించు; ~ спор వాగ్వాదం మొదలుపెట్టు

затéйливый చమత్కారమైన (*замысловатый*); క్లిష్టమైన (*мудрёный*)

затек||áть, затéчь **1.** (లో) కారు, ప్రవహించు, చొచ్చు; водá ~áет в кóмнату నీరు గది లోపలికి కారుతోంది **2.** (*опухать*) వాచు, వాయు **3.** (*неметь*) తిమ్మిరెక్కు, మొద్దుపారు; у меня́ ~лá ногá నా కాలు తిమ్మిరెక్కింది (మొద్దుపారింది)

затéм *нареч.* **1.** (*потом*) **తరువాత,** అటు **తర్వాత,** **తదనంతరం,** తదుపరి, పిమ్మట **2.** (*для этого*) అందుకు ◇ ~, чтóбы... అందుకుగాను...

зáтемно *нареч. разг.* **1.** (*до рассвета*) తెల్లవారక ముందు **2.** (*когда стемнеет*) సూర్యాస్తమయానంతరం, చీకటి పడ్డాక

затеря́ть *сов. разг.* (*вн.*) పోగొట్టు[కొను], పారవేసుకొను, ఎక్కడైనా పెట్టి మరచిపోవు

затеря́ться *сов.* **1.** *разг.* (*потеряться*) **పోవు,** పోగొట్టుకొను **2.** *перен.* మాయమగు, అదృశ్యమగు; ~ в толпé గుంపులో మాయమగు

затéчь *сов. см.* затекáть

затéя *ж* **1.** (*замысел*) పని, వ్యవహారం; безýмная ~ అవివేకమైన పని **2.** (*забава*) వినోదం, **తమాషా**

затéять *сов. см.* затевáть

затихá||ть, затúхнуть **1.** (*умолкать*) [శబ్దం] మణగు, **తగ్గు,** మందగించు **2.** (*переставать слышаться*) అంతరించిపోవు, గాలిలో కలిసిపోవు, సన్నగిలు; шагú ~ют అడుగుల చప్పుడు సన్నగిలుతోంది **3.** *перен.* **తగ్గు,** ఆగు; вéтер ~ет గాలి **తగ్గు**తోంది; гнев ~ет కోపం **తగ్గు**తోంది

затúхнуть *сов. см.* затихáть

затúшье *с* **1.** (*безветрие*) గాలి విడాయింపు (లేమి), వాయు బంధనం **2.** (*тишина*) నిశ్శబ్దం **3.** *перен.* స్తబ్దత, మాంద్యం, మందగింపు

заткнýть *сов. см.* затыкáть

затмéние *с* గ్రహణం; ~ Луны́ చంద్ర గ్రహణం; ~ Сóлнца సూర్య గ్రహణం; пóлное ~ పూర్ణ గ్రహణం

затó *союз* అయితేనేం; хоть вы и заплатúли большúе дéньги, ~ получúли хорóшую вещь డబ్బు ఎక్కువ పెట్టేనేం మంచి వస్తువు దొరికిందిగా

затовáривание *с* పేరుకుపోయిన సరుకు నిల్వ, సరుకులతో ముంచెత్తడం; ~ ры́нка మార్కెట్టు సరుకులతో ముంచెత్తడం

затовáривать, затовáрить (*вн.*) సరుకులతో ముంచెత్తు (నింపివేయు)

затовáрить *сов. см.* затовáривать

затолкáть *сов. разг.* (*вн.* в *вн.*; *запихнуть*) (లో) తోయు, దోపు

затолкнýть *сов. см.* затолкáть

затонýть *сов.* మునిగిపోవు

затопúть I *сов. см.* затáпливать I

затопúть II *сов. см.* затопля́ть II

затопля́ть I *несов. см.* затáпливать I

затоп||ля́ть II, затопúть (*вн.*) **1.** జలమయమగు, నీట ముంచు, వరదలో ముంచెత్తు; водá ~úла дерéвню గ్రామం జలమయమైంది **2.** (*потоплять*) ముంచు, ముంచివేయు

затоптáть *сов. см.* затáптывать

затóр *м прям., перен.* ఆటంకం

затормозúть *сов. см.* тормозúть

заточáть, заточúть *уст.* (*вн.*): ~ когó-л. в тюрьмý ఒకరిని జైలులో పెట్టు (కుక్కు)

заточéние *с* **1.** (*действие*) జైలులో పెట్టడం **2.** (*пребывание в тюрьме*) జైలులో ఉండడం

заточúть I *сов. см.* заточáть

заточúть II *сов. см.* затáчивать

затрáгивать, затрóнуть (*вн.*) **1.** ప్రస్తావించు, తడుము; ~ вопрóс సమస్యను ప్రస్తావించు, విషయాన్ని **తడుము** **2.** (*задевать, наносить ущерб*) దెబ్బ **తీయు;** ~ чьё-л. самолю́бие ఒకరి **ఆత్మగౌరవాన్ని** దెబ్బ తీయు; ~ чужúе интерéсы ఇతరుల ప్రయోజనాలను దెబ్బ తీయు

затрáт||а *ж* **1.** (*действие*) వినియోగం, ఖర్చు పెట్టడం; ~а электроэнéргии విద్యుచ్ఛక్తి వినియోగం **2.**: ~ы *мн.* (*расходы*) ఖర్చు, వ్యయం; ~ы на содержáние పోషణ (నిర్వహణ) ఖర్చులు

затрáтить *сов. см.* затрáчивать

затрáчивать, затрáтить (*вн.*) ఖర్చు (వ్యయం) చేయు, వ్యయమొనర్చు; ~ сúлы శక్తి వ్యయమొనర్చు; на э́то затрáчено сто рублéй దానికి వంద రూబుళ్లు వ్యయమైంది

затрéбовать *сов.* (*вн.*) కోరు; ~ отвéт సమాధానం ఇవ్వమని (రాయమని) కోరు

затрóнуть *сов. см.* затрáгивать

затруднéни||е *с* **1.** అష్టకష్టాలు, ఇబ్బంది, శ్రమ; без осóбых ~й చెప్పుకోదగ్గ శ్రమ లేకుండా; создавáть ~я కష్టాలు కల్పించు, ఇబ్బందిలో పెట్టు **2.** (*трудное положение*) ఇబ్బంది, చిక్కు; испы́ты-

вать ~я చిక్కుల్లో తగులుకొను, ఒడుదొడుకులు కలుగు, ఇబ్బందుల్లో చిక్కుకొను; де́нежные (материа́льные) ~я ఆర్థిక యిబ్బంది; быть в ~и ఇబ్బందిలో పడు

затрудни́тельн||ый: попада́ть в ~ое положе́ние చిక్కులో తగులుకొను (పడు), ఇబ్బందుల్లో చిక్కుకొను, చిక్కుబడు

затрудни́ть(ся) *сов. см.* затрудня́ть(ся)

затрудн||я́ть, затрудни́ть (*вн.*) **1.** (*обременя́ть*) (ఒకరికి) ఇబ్బంది కలిగించు, (ఒకరిని) ఇబ్బంది (శ్రమ) పెట్టు; е́сли вас не ~и́т మీకు ఇబ్బంది కాకపోతే **2.** (*делать трудным, тяжёлым*) క్లిష్టపరచు, [పరిస్థితిని] మరింత క్లిష్టమొనర్చు (జటిలం చేయు)

затрудня́||ться, затрудни́ться: я ~юсь вам сказа́ть సరిగ్గా చెప్పలేను, నాకు కచ్చితంగా తెలియదు

затупи́ть(ся) *сов. см.* затупля́ть(ся)

затупля́ть, затупи́ть (*вн.*) మొద్దు (మొద్దుబార) చేయు, మొద్దుపరచు

затупля́ться, затупи́ться మొద్దుపారు, మొద్దు అగు

затушева́ть *сов. см.* затушёвывать

затушёвывать, затушева́ть (*вн.*) మరుగుపరచు

за́тхлость *ж* బూజు, గోలు కంపు

за́тхл||ый **1.** ఉత్కృష్టమైన, మగ్గ పట్టిన **2.** *перен.* నిస్తేజమైన; ~ая среда́ నిస్తేజమైన పరిసరాలు

затыка́ть, заткну́ть (*вн.*) **1.** మూసుకొను, మూసివేయు, పెట్టు; ~ буты́лку про́бкой సీసాకు బిరడా పెట్టు; ~ че́м-л. отве́рстие దేనితోనైనా రంధ్రం మూసివేయు; ~ у́ши చెవులు మూసుకొను **2.** *разг.* (*засовывать*) దోపు[కొను] ◇ ~ за́ по́яс *разг.* మించు, మించిపోవు; ~ рот кому́-л. *разг.* ఒకరి నోరు మూయించు

заты́лок *м* పెడతల, మెడ

заты́чка *ж разг.* గట్టు, బిరడా, బిరడ, మూత

затя́гива||ть, затяну́ть (*вн.*) **1.** వేయు, బిగించు; ~ть у́зел ముడి వేయు (బిగించు) **2.** (*обволакивать, покрывать*) అలుముకొను, కమ్మివేయు; не́бо ~ют ту́чи మబ్బులు అలుముకొంటున్నాయి (కమ్మివేస్తున్నాయి) **3.** (*засасывать*) (లో) లాగు **4.** *перен.* (*вовлекать*) (ఒకరిని) వ్యవహారంలోకి లాగు (ఇరికించు) **5.** (*задерживать*) ఆలస్యం (జాగు) చేయు ◇ ра́ну затяну́ло గాయం మానుపట్టింది

затя́гиваться, затяну́ться **1.** బిగియు; у́зел затяну́лся ముడి బిగిసింది **2.** (*тв.*; *затягивать себя*) (తో) బిగించుకొను, బిగదీసుకొను; ~ ремнём బెల్టుతో నడుం బిగించుకొను **3.** (*тв.*; *обволакиваться*) అలుముకొనబడు, కమ్మబడు **4.** (*задерживаться*) దీర్ఘకాలం కొనసాగు; собра́ние затяну́лось సమావేశం చాలా సేపు కొనసాగింది **5.** (*при курении*) దమ్ము పీల్చు

затя́жка *ж* **1.** (*действие*) జాప్యం, దీర్ఘ కాలం కొనసాగడం **2.** (*при курении*) దమ్ము పీల్చడం

затяжн||о́й దీర్ఘ; ~о́й дождь ఎడతెగని వర్షం; ~а́я боле́знь దీర్ఘ రోగం

затяну́ть(ся) *сов. см.* затя́гивать(ся)

зау́мный ఓ పట్టాన అర్థం కాని, దుర్గ్రాహ్యమైన, దురవగాహ్యమైన

зауны́вный విషాదకరమైన, వ్యసనదాయకమైన, దుఃఖాంధకారమయమైన

заупря́миться *сов.* పెంకెతనం చేయు, మంకుగా వుండు

заура́дный సామాన్య, సాదా, మామూలు; ~ челове́к సామాన్య ప్రజ్ఞగలవాడు

зау́чивать, заучи́ть (*вн.*) కంఠతాపట్టు, బట్టీపట్టు, నోటికి నేర్చుకొను; ~ уро́к పాఠం కంఠతాపట్టు (బట్టీ పట్టు)

заучи́ть *сов. см.* зау́чивать

зафикси́ровать *сов. см.* фикси́ровать

заха́живать *несов. разг. см.* заходи́ть I

захва́ливать, захвали́ть *разг.* (*вн.*) పొగడ్తలతో ముంచెత్తు, ములగచెట్టు ఎక్కించు

захвали́ть *сов. см.* захва́ливать

захва́т *м*: ~ вла́сти అధికారాన్ని హస్తగతం చేసుకోవడం; ~ престу́пников నేరస్థుల పట్టివేత; ~ террито́рии దురాక్రమణ, ఆక్రమణ

захвати́ть *сов. см.* захва́тывать

захва́тническ||ий దురాక్రమణ; ~ая войнá దురాక్రమణ యుద్ధం; ~ая поли́тика దురాక్రమణ విధానం

захва́тчик *м* దురాక్రమణదారు

захва́тывать, захвати́ть (*вн.*) **1.** (*хватать, схватывать*) పట్టుకొను **2.** (*силой овладевать*) ఆక్రమించు (*территорию*); హస్తగతం చేసుకొను, స్వాధీనం చేసుకొను (*власть, землю и т.п.*); ~ пле́нных బందీలను పట్టుకొను **3.** (*брать с собой*) తనతో తీసుకెళ్లు (*уносить*); తనతో తీసుకువచ్చు (*приносить*) **4.** *перен.* (*увлекать*) రంజింపచేయు, తన్మయుణ్ణి చేయు, (కు) రక్తికట్టు; кни́га захвати́ла

его́ ఆ పుస్తకం అతన్ని ఎంతగానో తన్మయుణ్ణి (రంజింప) చేసింది; пье́са захвати́ла зри́телей నాటకం ప్రేక్షకులకు రక్తికట్టింది 5. *разг.* (*заставать*) పట్టుకొను; ~ на ме́сте преступле́ния నేరం చేస్తూండగా పట్టుకొను, దొంగని కన్నంలో పట్టుకొను 6. *разг.* (*вовремя принимать меры*) అరికట్టు; во́время ~ боле́знь వ్యాధిని సకాలంలో అరికట్టు

захва́тывающий రక్తికట్టించే, రంజింపచేసే, ఆకట్టుకునే

захвора́||ть *сов. разг.* జబ్బు పడు, అస్వస్థుడగు; он ~л అతనికి జబ్బు చేసింది, అతను జబ్బు పడ్డాడు

захире́ть *сов. см.* хире́ть

захлебну́ться *сов. см.* захлёбываться

захлёбываться, захлебну́ться 1. ఉక్కిరిబిక్కిరగు, ఊపిరి సలపకపోవు; ~ водо́й నీళ్లతో ఉక్కిరిబిక్కిరగు 2. (от *рд.*; *от сильного чувства*) (తో) ఉక్కిరిబిక్కిరగు, ఉప్పొంగిపోవు; ~ от ра́дости ఆనందాతిరేకంతో ఉక్కిరిబిక్కిరగు (ఉప్పొంగిపోవు) 3. *перен.* (*терпеть неудачу*) విఫలమగు; ата́ка захлебну́лась దాడి విఫలమైంది

захлестну́ть *сов. см.* захлёстывать

захлёстывать, захлестну́ть (*вн.*) 1. (*о петле, верёвке*) బిగించు 2. (*о волнах*) ముంచెత్తు 3. *перен.* (*о чувствах*): его́ захлестну́ла ра́дость ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు

захло́пнуть(ся) *сов. см.* захло́пывать(ся)

захло́пывать, захло́пнуть (*вн.*) దభాలుమని [మూసి]వేయు; ~ дверь తలుపు దభాలున (దడాలున) వేయు

захло́пываться, захло́пнуться దభాలుమని పడిపోవు (మూసుకుపోవు)

захо́д *м* 1. (*куда-л.*) రాక, ఆగమనం; ~ в га́вань రేవులోకి రాక (ఆగమనం) 2. (*небесного светила*): ~ со́лнца అస్తమానం, అస్తమయం

заходи́ть, зайти́ 1. (*наведываться, посещать*) చూడడానికి వెళ్లు; ~ к дру́гу స్నేహితుని చూడడానికి వెళ్లు; ~ в магази́н [దారిలో] షాపుకి వెళ్లివచ్చు 2. (за *тв.*) (కోసం) [దారిలో, పనిలో పని] వెళ్లు; ~ за хле́бом పనిలో పని బ్రెడ్డుకోసం వెళ్లు; ~ за ребёнком దారిలో బిడ్డను తీసుకురావడానికి వెళ్లు 3. (*входить*) వచ్చు; ~ в ко́мнату గదిలోకి (లోపలికి) వచ్చు 4. (*идя, попадать, оказываться*) వెళ్లు, పోవు, వచ్చు; ~ далеко́ в лес అడవిలో మరీ దూరం వెళ్లు; куда́ мы зашли́? మనం ఎక్కడికి వచ్చాం?; он зашёл в незнако́мую часть го́рода అతను తనకి నగరంలో అపరిచిత ప్రాంతానికి వచ్చాడు 5. (за *вн.*; *сворачивать*) మళ్లు, తిరుగు; ~ за́ угол మలుపు తిరుగు 6. (*приходить со стороны*) వచ్చు; ~ с ты́ла వెనుక పాటున వచ్చు; ~ с фла́нга పక్కనుంచి వచ్చు 7. (*о небесных светилах*) అస్తమించు ◇ речь зашла́ о... ...సంభాషణ ...పైకి మళ్లింది; ~ сли́шком далеко́ చాలా దూరం వెళ్లు, మితిమీరి[న] పనిచేయు, మితిమీరి[న రీతిగా] ప్రవర్తించు

захолу́стье *с* మారుమూల

захоте́ть(ся) *сов. см.* хоте́ть(ся)

захохота́ть *сов. разг.* పకపక నవ్వు, పగలబడి నవ్వనారంభించు (మొదలుపెట్టు)

захуда́лый 1. (*обедневший*) పేద, బికారి 2. *разг.* (*незначительный*) అల్ప

зацвести́ *сов.* పుయ్యు (పూయు) నారంభించు

зацепи́ть(ся) *сов. см.* зацепля́ть(ся)

зацепля́ть, зацепи́ть (*вн.*) 1. (*цеплять, прикреплять*) పట్టుకొను, చిక్కించుకొను 2. (*случайно задевать*) తగులుకొను; ~ рукаво́м за гвоздь [నా] చొక్కా మేకుకు తగులుకుంది

зацепля́ться, зацепи́ться (за *вн.*) 1. చిక్కుకొను, తగులుకొను 2. *разг.* (*хвататься*) పట్టుకొను

зача́тие *с* కడుపు అవడం

зача́т||ок *м* 1. పిండం, బీజం 2.: ~ки *мн. перен.* బీజాలు, తొలి అంకురాలు

зача́точн||ый అంకుర, బీజ; ~ая фо́рма అంకుర (బీజ) రూపం

зача́хнуть *сов. см.* ча́хнуть

заче́м *нареч.* 1. (*для чего*) దేనికి, దేనికోసం 2. *разг.* (*почему*) ఎందుకు

заче́м-то *нареч.* ఎందుకో ఒకందుకు, దేనికో (ఎందుకో) ఒకదానికి

зачёркивать, зачеркну́ть (*вн.*) కొట్టివేయు

зачеркну́ть *сов. см.* зачёркивать

зачерпну́ть *сов. см.* заче́рпывать

заче́рпывать, зачерпну́ть (*вн.*, *рд.*) తీయు; ~ ладо́нью అరచేతితో తీయు; ~ ча́шкой కప్పుతో తీయు

зачерстве́лый 1. గట్టిపడిపోయిన, నిలవ వున్న, చవిచచ్చిన; ~ хлеб నిలవ బ్రెడ్డు 2. *перен.* కఠిన మనస్కుడైన, అనార్ద్ర హృదయుడైన

зачерстве́ть *сов. см.* черстве́ть 1

зачеса́ть *сов. см.* зачёсывать

заче́сть *сов. см.* зачи́тывать II

зачéсться *сов. см.* зачи́тываться I

зачёсывать, зачесáть (*вн.*) దువ్వు

зачёт *м* పరీక్ష, టెస్టు; сдавáть ~ పరీక్షకు కూర్చొను; сдать ~ పరీక్ష ప్యాసు అగు, పరీక్షలో ఉత్తీర్ణుడగు

зачётн||ый పరీక్ష; ~ая кни́жка రికార్డు పుస్తకం; ~ая рабóта రికార్డు పని; ~ая сéссия పరీక్షలు, పరీక్ష కాలం

зачинáтель *м* మూలపురుషుడు, మార్గదర్శి, ఆరంభకుడు

зачи́нщик *м* మొదలుపెట్టినవాడు

зачислéние *с*: ~ в штат ఉద్యోగంలో పెట్టుకోవడం, సిబ్బందిలో చేర్చుకోవడం

зачи́слить *сов. см.* зачисля́ть

зачисля́ть, зачи́слить (*вн.*) **1.** చేర్చు, చేర్చుకొను; ~ когó-л. на рабóту ఒకరిని ఉద్యోగంలో (పనిలో) పెట్టుకొను; ~ когó-л. в университéт ఒకరికి విశ్వవిద్యాలయంలో సీటు ఇచ్చు; ~ когó-л. в штат ఒకరిని సిబ్బందిలో చేర్చుకొను (చేర్చు, చేర్పించు) **2.** *бухг.* [జమ] కట్టు, చేర్చు; ~ на текýщий счёт ఖాతాకి జమ కట్టు

зачитáть *сов. см.* зачи́тывать I

зачитáться *сов. см.* зачи́тываться

зачи́тывать I, зачитáть (*вн.*; *читать вслух*) చదివివినిపించు

зачи́тывать II, зачéсть (*вн.*) **1.** (*учитывать*) చెల్లు పెట్టు (పెట్టుకొను); ~ 100 рублéй в уплáту дóлга బాకీకి గాను 100 రూబుళ్లు చెల్లు పెట్టు; ~ что-л. себé в заслýгу దేనికైనా తనకి ఘనత ఆపాదించుకొను **2.** (*признавать выполненным*) ఆమోదించు; ~ курсовýю рабóту పరీక్షా వ్యాసం ఆమోదించు

зачи́тываться I, зачéсться (*дт.*) (ఒకరికి) చదవబడు, చదివివినిపించబడు

зачи́тываться II, зачитáться ఎగగా చదువు

зашагáть *сов.* నడవ సాగు (నారంభించు)

зашатáться *сов.* తూల (ఆడ, ఊగ) నారంభించు

зашевели́ть *сов.* (*тв.*) కదిలించు, ఆడించు; ~ рукóй చేయి కదిలించు (ఆడించు)

зашевели́ться *сов.* కదలు, కదల నారంభించు

зашептáть *сов.* గుసగుసలాడ నారంభించు

зашивáть, заши́ть (*вн.*) **1.** (*чинить*) కుట్టు; కుట్టివేయు (*тк. сов.*) **2.** (в *вн.*; *паковать*) కట్టి మూసివేయు; ~ посы́лку в ткань పార్సిల్ గుడ్డలో కట్టి మూసివేయు

заши́ть *сов. см.* зашивáть

зашнуровáть *сов. см.* зашнурóвывать

зашнурóвывать, зашнуровáть (*вн.*) కట్టు; కట్టివేయు (*тк. сов.*)

заштóпать *сов.* (*вн.*) రఫ్ఫు తీయు, మరమ్మతు చేయు

заштриховáть *сов. см.* штриховáть

заштукатýривать, заштукатýрить (*вн.*) గిలాబా (ప్లాస్టరింగు) చేయు

заштукатýрить *сов. см.* заштукатýривать

зашумéть *сов.* రొద చేయనారంభించు

защи́т||а *ж* **1.** (*действие*) రక్షణ, పరిరక్షణ, సంరక్షణ; ~а демократи́ческих прав ప్రజాతంత్ర హక్కుల పరిరక్షణ; ~а отéчества మాతృదేశ రక్షణ (పరిరక్షణ) **2.** (*то, что защищает*) రక్షణ; искáть ~ы у когó-л. ఒకరి శరణు వేడుకొను; брать под ~у వెనకేసుకు వచ్చు; в ~у ఒకరిని బలపరుస్తూ [మాట్లాడు]; под ~ой (ఒకరి) శరణ్యంకింద (రక్షణలో); в цéлях ~ы (దేనికైనా, ఒకరి) రక్షణార్థం **3.** *юр.* ఉత్తరవాదం, డిఫెన్సు; свидéтель ~ы ఉత్తర సాక్షి **4.** *спорт.* [బ్యాక్] డిఫెన్సు ◇ ~а диссертáции పరిశోధక వ్యాసపు సమర్థన, థీసిస్ డిఫెన్సు

защити́ть *сов. см.* защищáть I

защити́ться *сов. см.* защищáться

защи́тник *м* **1.** రక్షకుడు, పరిరక్షకుడు, సంరక్షకుడు **2.** *юр.* వకీలు, లాయరు, ప్లీడరు, ఉత్తరవాది **3.** *спорт.* ఫుల్‌బ్యాక్

защи́тн||ый: ~ая окрáска *зоол.* రక్షక వర్ణం (వర్ణధారణ); ~ые очки́ కూలింగ్ గ్లాసులు (*от солнца*); కళ్లకి రక్షణ నిచ్చే కళ్లజోడు (*для сварщиков, металлургов*)

защищáть, защити́ть (*вн.*) **1.** [పరి]రక్షించు, సంరక్షించు, వెనుకేసుకు వచ్చు, కాపాడు; ~ интерéсы ప్రయోజనాలను కాపాడు; ~ рóдину మాతృదేశాన్ని రక్షించు; ~ тóчку зрéния అభిప్రాయాన్ని సమర్థించు **2.** *тк. несов.* *юр.*: ~ когó-л. в судé కోర్టులో ఒకరి తరఫున వాదించు ◇ ~ диссертáцию పరిశోధక వ్యాసం సమర్థించు, థీసిస్ డిఫెన్స్ చేయు

защищáться, защити́ться [తనను తాను] రక్షించుకొను, ఆత్మరక్షణ చేసుకొను

защищённый రక్షిత, రక్షితమైన, సురక్షితమైన

заяви́ть *сов. см.* заявля́ть

зая́вк||а *ж* (*требование*) ఆర్డరు; дéлать ~у на что-л. దేనికోసమైనా ఆర్డరిచ్చు

заявлéние *с* **1.** (*сообщение*) ప్రకటన, ఉద్ఘాటన, వెల్లడి, వ్యాఖ్య; дéлать ~ ప్రకటన చేయు (వెల్లడించు)

2. (*письменная просьба*) దరఖాస్తు, అప్లికేషను; подавáть ~ దరఖాస్తు (అప్లికేషన్) పెట్టుకొను

заявля́ть, заяви́ть (*вн.*, о *пр.*) (అని, గురించి) ప్రకటించు, ప్రకటన చేయు, ఉద్ఘాటించు, ఉద్ఘోషించు; ~ протéст నిరసన ప్రకటించు (తెలుపు), అభ్యంతరం చెప్పు; ~ о своём желáнии కోరు, తన కోరిక ప్రకటించు (వెల్లడించు); ~ свои́ правá తనకు హక్కుంది అని వాదించు

зая́длый *разг.* అలవాటుపడిన; ~ игрóк జూదరి

зáяц *м* కుందేలు, చెవులపిల్లి

звáние *с* టైటిల్, హోదా, బిరుదు; вóинское ~ సైనిక హోదా; почётное ~ గౌరవ బిరుదు; учёное ~ శాస్త్రీయ రంగంలో హోదా; ~ Герóя Социалисти́ческого Трудá సోషలిస్టు శ్రమ వీర బిరుదు; ~ чемпиóна ми́ра ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్

звáный 1. (*приглашённый*) ఆహ్వానితమైన; ~ гость ఆహ్వానితుడైన అతిథి 2.: ~ вéчер విందు (పార్టీ); ~ обéд విందు

звать, позвáть (*вн.*) 1. పిలుచు; ~ когó-л. на пóмощь ఒకరి సహాయంకోసం అరచు (కేకలేయు), రమ్మను; тебя́ мáма зовёт నిన్ను అమ్మ రమ్మంటోంది 2. (*приглашать*) పిలుచు, ఆహ్వానించు, రప్పించు; ~ когó-л. в гóсти ఒకరిని పిలుచు (ఆహ్వానించు); ~ когó-л. в теáтр ఒకరిని థియేటర్‌కు ఆహ్వానించు (పిలుచు) 3. *тк. несов.* (*тв.*; *называть*): как Вас зову́т? మీ పేరు?, మీ పేరేమిటి?; егó зову́т Петрóм అతని పేరు ప్యోత్ర్

звездá *ж в разн. знач.* నక్షత్రం, చుక్క, తార; пáдающая ~ రాలిపోతున్న నక్షత్రం; звёзды кинó సినీ తారలు; óрден Крáсной Звезды́ ఎర్ర నక్షత్రం బిరుదు (బిరుదం)

звёздн||ый 1. నక్షత్ర; ~ая кáрта నక్షత్ర పటం; ~ая систéма నక్షత్ర మండలం 2. (*со множеством звёзд*) నక్షత్ర సంశోభితమైన, చుక్కలు నిండిన, తారా, నక్షత్రఖచిత; ~ая ночь జ్యోతిష్మతి, నక్షత్ర సంశోభితమైన రాత్రి; ~ое нéбо నక్షత్రఖచితమైన ఆకాశం

звен||éть *несов.* 1. (*издавать металлический звук*) ఘల్లుఘల్లుమను, గలగలలాడు 2. (*тв.*) గలగలలాడించు ◇ у негó ~и́т в ушáх అతని చెవులు గింగురుమంటున్నాయి

звенó *с* 1. (*цепи*) లంకె, లింకు, కొక్కెం 2. *перен.* (*часть чего-л.*) సెక్షన్, భాగం 3. (*организационная единица, группа*) గ్రూపు, దళం, బృందం

звеньевóй *м* దళ (బృంద) నాయకుడు

звери́н||ый 1. జంతు[వు]; ~ая шку́ра జంతువు బొచ్చు, జంతు చర్మం 2. *перен. см.* звéрский 2

звéрск||ий 1. (*жестокий*) పాశవిక, ఆటవిక; ~ое уби́йство చిత్రవధ; ~ие пы́тки పాశవిక (ఆటవిక) చిత్రహింసలు 2. *разг.* (*очень сильный*) విపరీతమైన, వెర్రి; ~ий аппети́т విపరీతమైన (వెర్రి) ఆకలి; ~ий хóлод విపరీతమైన (వెర్రి) చలి

звéрство *с* 1. (*жестокость*) పాశవికత 2. (*жестокий поступок*) ఘాతుకం, చిత్రవధ, దుర్మార్గం

звéрствовать *несов.* పాశవికంగా ప్రవర్తించు, ఘాతుకాలు చేయు

зверь *м* 1. జంతువు, వన్యమృగం 2. *перен.* పశువు, నరపశువు

звон *м* మోత, ఖంగుఖంగు; ~ бубенцóв ఘల్లు ఘల్లు, గలగలధ్వని; колокóльный ~, ~ кóлокола ఢాంకారం, ఘంటారావం

звон||и́ть, позвони́ть 1. (*производить звон*) మోగించు, గలగలమని శబ్దం చేయు; ~и́ть в кóлокол గంట కొట్టు (మోగించు); ~ят! ఎవడో బెల్లు కొడుతున్నాడు 2. (*издавать звон*) మోగు; буди́льник ~и́т అలారం గడియారం మోగుతోంది; телефóн ~и́т టెలిఫోన్ మోగుతోంది 3. (*дт.*; *по телефону*) ఫోను చేయు; ~и́ть комý-л. ఒకరికి ఫోను చేయు

звóнк||ий ఖంగుమనే, ఖంగున మోగే; ~ий гóлос ఖంగున మోగే స్వరం; ~ий смех గలగలమని (ఖంగుమనే) నవ్వు ◇ ~ий соглáсный *лингв.* నాదాత్మక హల్లు (వ్యంజనం); ~ая монéта రొఖ్ఖం, నగదు, నాణాలు

звонóк *м* 1. (*прибор*) గంట, బెల్లు; электри́ческий ~ ఎలెక్ట్రిక్ బెల్లు; двернóй ~ డోర్ బెల్లు 2. (*звук*) గంట మోత; телефóнный ~ ఫోను కాలు; я услы́шал телефóнный ~ ఫోను మోగడం విన్నాను

звук *м* రవం, ధ్వానం, చప్పుడు; శబ్దం, ధ్వని (*тж. лингв.*); ~ шагóв అడుగుల చప్పుడు; глáсный ~ అచ్చు

звуков||óй శబ్ద, ధ్వని; ~óй фильм టాకీ (శబ్ద) చిత్రం; ~áя волнá *физ.* ధ్వని తరంగం

звукозáпись *ж* సౌండ్ రికార్డింగు

звуконепроницáемый ధ్వని చొరరాని, శబ్దాభేద్యమైన

звукоперáтор *м* సౌండు రికార్డిస్టు

звукоподражáние *с* అనుకరణం, ధ్వన్యనుకరణం

звукоусили́тель *м* ఆంప్లిఫైయర్

звучáние *с* ధ్వననం

звуч||áть, прозвучáть 1. (*издавать звуки*) ధ్వనించు, [మారు]మోగు 2. (*раздаваться, слышаться*) వినబడు 3. (*обнаруживаться*) వెల్లడవు, వెల్లడి చేయు; в егó гóлосе ~и́т тоскá అతని కంఠస్వరం బాధను (దిగులును) వెల్లడిచేస్తోంది, అతని కంఠస్వరంలో బాధ వెల్లడవుతోంది ◇ ~áть в ушáх చెవుల్లో మారు మోగు

звýчный కంచు గంటవంటి, కంచులాంటి; ~ гóлос కంచులాంటి స్వరం

звя́кать, звя́кнуть టింగుటింగుమను, గణగణమను, ఝణఝణాత్కారం చేయు

звя́кнуть *сов. см.* звя́кать

здáние *с* ఇల్లు, భవనం

здесь *нареч.* ఇక్కడ, ఇచ్చట, ఇట, ఈడ; ~ и там అక్కడక్కడ; кто ~? ఎవరూ?

здéшни||й స్థానిక, ఈ ప్రాంతానికి చెందిన; ~й жи́тель స్థానికుడు; он не ~й అతను పరాయివాడు; ~е услóвия స్థానిక పరిస్థితులు

здорóваться, поздорóваться నమస్కరించు, పలకరించు; ~ с кéм-л. зá руку ఒకరితో కరచాలనం చేయు

здóрово *нареч. разг.* 1. చాలా, మహా; емý ~ повезлó అతనికి గొప్ప అదృష్టం కలిసివచ్చింది 2. (*хорошо*) బాగా; мы ~ порабóтали మేము బాగా పనిచేశాం

здорóво I *межд. разг.* (*приветствие*) హలో!, నమస్తే!

здорóво II *в знач. сказ.* (*полезно для здоровья*) ఆరోగ్యకరంగా

здорóв||ый 1. ఆరోగ్యవంతమైన, ఆరోగ్యంగా వుండే; ~ый ребёнок ఆరోగ్యవంతమైన బిడ్డ; совершéнно ~ый పూర్తి[గా] ఆరోగ్యంగా వున్న; имéть ~ый вид ఆరోగ్యవంతంగా కనిపించు 2. (*полезный для здоровья*) ఆరోగ్యకరమైన; ~ый клúмат ఆరోగ్యకరమైన వాతావరణం; ~ая пи́ща ఆరోగ్యకరమైన తిండి 3. *перен.* ఆరోగ్యకరమైన; ~ая кри́тика ఆరోగ్యకరమైన విమర్శ 4. *разг.* మహాకాయుడైన (*о человеке*); బ్రహ్మాండమైన (*о предмете*) ◇ бýдьте здорóвы! а) (*при прощании*) వస్తాను!, ఉంటాను!, సెలవు! б) (*при чиханье*) చిరంజీవ దీర్ఘాయుష్మ; в ~ом тéле ~ый дух *посл.* ఆరోగ్యకరమైన శరీరం గలవాడు ఆరోగ్యకరమైన మనస్సు గలవాడు

здорóвь||е *с* ఆరోగ్యం; крéпкое ~е మంచి ఆరోగ్యం; слáбое ~е నాసి ఆరోగ్యం; состоя́ние ~я ఆరోగ్యస్థితి; по состоя́нию ~я అనారోగ్యకారణంగా; как вáше ~е? మీ ఆరోగ్యం ఎలా వుంది?; за вáше ~е (*тост*) మీ ఆరోగ్యంకోసం

здрáвница *ж* ఆరోగ్య కేంద్రం, శానిటోరియం

здрáво *нареч.* హేతుబద్ధంగా, సబబుగా; ~ рассуждáть సబబుగా (హేతుబద్ధంగా) వాదించు

здравомы́слящий స్థిరబుద్ధిగల, లోకజ్ఞానం కలిగిన; ~ человéк బుద్ధిమంతుడు, లోకజ్ఞానం కలిగినవాడు

здравоохранéни||е *с* ప్రజారోగ్య రక్షణ; мини́стр ~я ఆరోగ్యశాఖా మంత్రి

здрáвств||овать *несов.* బాగుపడు, కులాసాగా వుండు, వర్ధిల్లు ◇ ~уй[те]! నమస్తే!, నమస్కారమండి!; да ~ует! చిరస్థాయి అగుగాక!, వర్ధిల్లాలి!, వర్ధిల్లు గాక!

здрáв||ый వివేకము గల, వివేకవంతమైన, వివేకమైన; ~ый смысл వివేచనజ్ఞానం, లోకజ్ఞానం; быть в ~ом умé తెలివిలో (స్పృహలోనే, మనస్స్వాస్థ్యం కలిగి) వుండు, చిత్త స్వాస్థ్యం కలిగి వుండు

зéбра *ж* జీబ్రా, కంచరగాడిద

зевá||ть 1. *сов.* зевнýть ఆవులించు; ~ть от скýки విసుగుతో ఆవులించు 2. *тк. несов. разг.* (*глазеть*) నోరు తెరచి చూచు 3. *сов.* зевнýть, прозевáть *разг.* (*вн.*; *упускать*) చేజార విడుచుకొను, పోగొట్టుకొను, దాటపెట్టుకొను; не ~й! హుషారోరేయ్!

зевнýть *сов. см.* зевáть 1 *и* 3

зевóк *м* ఆవులింత

зевóта *ж* ఆవులింత

зеленé||ть, позеленéть 1. పచ్చబడు, చిగుర్చు; поля́ ~ют చేలు పచ్చగా వున్నాయి 2. *тк. несов.* (*виднеться*) పచ్చగా ఉన్నట్టు కనపడు (కనిపించు); вдали́ чтó-то ~ло దూరంలో ఏదో ఒకటి పచ్చగా ఉన్నట్టు కనబడింది

зелён||ый 1. ఆకుపచ్చ; ~ый цвет ఆకుపచ్చ రంగు 2. (*неспелый*) పచ్చి ◇ давáть ~ую ýлицу ముందు మార్గాన్ని నిరాటంకం చేయు

зéлень *ж* 1. *собир.* గడ్డి (*трава*); ఆకులు (*листва*); మొక్కలు (*растения*) 2. *собир.* (*овощи*) కూరగాయలు, పచ్చికూరలు, శాకాలు 3. (*цвет*) ఆకుపచ్చ రంగు, పసిరిక

земéльн||ый భూ, భూమి; ~ый учáсток కమతం, క్షేత్రం; ~ая сóбственность భూస్వామ్యం

землевладéлец *м* భూస్వామి, జమీందారు, భూఖామందు

земледéлец *м* వ్యవసాయదారు, రైతు, కర్షకుడు

земледéлие *с* వ్యవసాయం, సేద్యం, సాగు

земледéльческий వ్యవసాయ, వ్యావసాయిక

землекóп *м* తవ్వేవాడు

землетрясе́ние *с* భూకంపం

землечерпа́лка *ж* డ్రెడ్జర్, తవ్వోడ

земл||я́ *ж* 1. *астр.* భూగోళం, భూతలం; Земля́ дви́жется вокру́г Со́лнца భూగోళం సూర్యుడి చుట్టూ ప్రదక్షిణం చేస్తుంది 2. (*суша*) భూమి, భూఖండం, భూతలం; ступи́ть на зе́млю భూతలంమీద అడుగు పెట్టు 3. (*почва*) భూమి, మట్టి, నేల, పృథ్వి; неороша́емая ~я́ నీటి సౌకర్యం (పారుదల) లేని భూమి, నీటి వనరులులేని భూమి; ороша́емая ~я́ సాగు (నీటివనరు లున్న) భూమి; па́хотная ~я́ సాగు (సేద్యపు) భూమి 4. *высок.* (*страна*) దేశం; родна́я ~я́ మా దేశం, స్వదేశం; Сове́тская ~я́ సోవియట్ దేశం (భూమి) 5. (*угодья, территория*) భూమి, భూములు, గడ్డ; колхо́зная ~я́ సమష్టి వ్యవసాయ క్షేత్ర భూములు; переде́л ~и́ భూమి పునఃపంపకం (పునర్విభజన)

земля́к *м* స్వదేశస్తుడు (*соотечественник*); తోటి గ్రామస్తుడు (*житель того же села*); ~и́ *мн.* ఒకే ఊరివాళ్లు (*жители одного города, села*); он мой ~ అతను నా తోటిగ్రామస్తుడు, అతనూ నేనూ ఒకే ఊరివాళ్లం

земляни́ка *ж* 1. (*растение*) స్ట్రాబెర్రీ మొక్క 2. (*ягода*) స్ట్రాబెర్రీ పండు

земля́нка *ж* నేలమాళిగ

землян||о́й మట్టి, భూ; ~ы́е рабо́ты మట్టిపనులు ◇ ~о́й оре́х వేరు శనగ

земново́дные *мн. зоол.* ఆంఫీబియా, ఉభయజీవులు

земн||о́й భూ; ~о́й шар భూగోళం; ~о́е притяже́ние భూ గురుత్వాకర్షణ

зени́т *м* 1. *астр.* నడినెత్తి, నడిమింట 2. *перен.* పరాకాష్ట; в ~е сла́вы కీర్తి శిఖరస్థాయి వందుకున్న సమయంలో

зени́тн||ый *воен.* విమాన విధ్వంసక; ~ое ору́дие విమాన విధ్వంసక ఫిరంగి

зени́тчик *м* విమాన విధ్వంసక ఫిరంగి [దళ] సైనికుడు

зени́ц||а *ж*: бере́чь как ~у о́ка కంటిపాపలా కాపాడుకొను

зе́ркало *с* అద్దం, దర్పణం; смотре́ться в ~ అద్దంలో చూసుకొను

зерка́льн||ый 1. అద్దాలతో చేసిన, అద్దాల; ~ый шкаф అద్దాల బీరువా 2. *перен.* నున్న, నున్నని; ~ая пове́рхность నున్నని ఉపరితలం

зерни́ст||ый అణువుల (రేణువుల) వంటి ◇ ~ая икра́ సాఫ్ట్ కెవియర్

зерно́ *с* 1. విత్తు, బీజం, విత్తనం, గింజ; ко́фе в зёрнах కాఫీ గింజలు (విత్తులు) 2. *собир.* (*семена хлебных злаков*) తిండి గింజలు, ధాన్యం, ఆహార ధాన్యాలు ◇ ~ и́стины నిజలేశం

зернов||о́й: ~ы́е культу́ры ఆహార ధాన్యాలు, తిండి గింజలు

зерноубо́рочный: ~ комба́йн నూర్పిడి యంత్రం

зернохрани́лище *с* గాదె, ధాన్యాగారం

зигза́г *м* జిగ్‌జాగ్, వంకరటింకర

зим||а́ *ж* చలి (శీతా) కాలం; про́шлой ~о́й పోయిన (గత) చలి (శీతా) కాలంలో

зи́мн||ий శీతా (చలి) కాలపు; ~ий спорт శీతా కాలపు క్రీడలు; ~яя оде́жда వెచ్చని (చలి కాలపు) దుస్తులు

зимова́ть, перезимова́ть చలికాలం గడుపు

зимо́й *нареч.* చలి (శీతా) కాలంలో

зия́||ть *несов.* తెరచి (తెరుచుకొని) వుండు; ра́на ~ет గాయం తెరుచుకొని వుంది; пе́ред на́ми ~ла бе́здна మన ముందర అగాధం నోరు తెరుచుకొని వుంది

злак *м* గింజ, విత్తు, కాయధాన్యం; хле́бные ~и ధాన్యాలు

злить, разозли́ть (*вн.*) (కి) కోపం కలిగించు (పుట్టించు); వేధించు, ఏడిపించు, (కి) చిర్రెత్తించు (*дразни́ть*)

зли́ться, разозли́ться కోపపడు, కళ్లు ఎర్రచేయు; ~ на кого́-л. ఒకరిమీద కోపపడు

зло I *с* 1. *тк. ед.* హాని, కీడు, చెడు; причиня́ть кому́-л. ~ ఒకరికి హాని (కీడు) కలిగించు, ఒకరిని గడ్డి తినిపించు (కరిపించు) 2. (*беда, несчастье*) కీడు, అరిష్టం 3. *тк. ед. разг.* (*досада, гнев*) కోపం; его́ ~ берёт అతనికి కోపం వస్తుంది ◇ ко́рень зла కీడుకు మూలకారణం; из двух зол выбира́ют ме́ньшее రెండు అరిష్టాలలో తక్కువ అరిష్టం ఏరుకొంటారు

зло II *нареч.*: ~ подшути́ть над ке́м-л. ఒకరిపై కిలాడీ పరిహాసం చేయు; посмотре́ть ~ на кого́-л. ఒకరికేసి విషపు చూపు చూచు; говори́ть ~ కోపంగా మాట్లాడు

зло́б||а *ж* కోపం, ద్వేషం, వైరం ◇ на ~у дня తాజా ఘటన మేరకు

зло́бный ద్వేషపూరితమైన; ~ взгляд ద్వేషపూరితమైన చూపు; ~ челове́к అక్కసుగలవాడు, దుర్బుద్ధి

злободне́вный జరూరు; ~ вопро́с జరూరు సమస్య

зло́бствовать *несов.* ఒకరిపట్ల ఈర్ష్య (ద్వేషం) కలిగించు (పెంచు)

злове́щ||ий అపశకునప్రాయమైన, కీడును సూచించే, భయంకరమైన; ~ее предзнаменова́ние చెడ్డ శకునం

зловóние *с* కంపు, దుర్గంధం, గబ్బు

злодéй *м* దుండగుడు, దుర్మార్గుడు, దుష్టుడు

злодéйский దుర్మార్గమైన, ఘాతుకమైన, నీచమైన

злодéйство *с см.* злодеяние

злодея́ние *с* ఘాతుకం, ఘోరకృత్యం, దారుణకృత్యం; совершáть ~ ఘాతుకం చేయు

злой 1. విషబుద్ధిగల, దుష్ట; ~ человéк విష బుద్ధి, దుష్టుడు, కోపిష్టి 2. (*выражающий злобу*) [వి]ద్వేషపూరితమైన; ~ взгляд ద్వేషపూరితమైన చూపు 3. (*вызванный, проникнутый злобой*) దుష్ట; ~ ýмысел దుర్బోధన, దుష్ట చింతన 4. (*свирепый*) కాట్ల; злáя собáка కాట్ల కుక్క 5. *разг.* (*сильный*) తీవ్ర[మైన]; ~ морóз తీవ్రమైన చలి 6. *разг.* (*едкий*) ఘాటుగా వున్న; злáя горчи́ца ఘాటుగా వున్న ఆవ 7. *перен.* (*язвительный*) ఘాటుగా వున్న 8. *в знач. сказ.*: я зол на негó అతనిమీద నాకు కోపం వచ్చింది, అతనిమీద నేను కోపపడుతున్నాను

злокáчественн||ый *мед.* విషపు, మెలిగ్నంట్; ~ая óпухоль మెలిగ్నంట్ ట్యూమర్

злонамéренный దుర్బుద్ధితో కూడిన, దురుద్దేశపూరిత, దుష్టబుద్ధిగల

злопáмятный పగపట్టిన, మిక్కిలి పగగల, ద్వేష పూరిత

злополýчный దౌర్భాగ్యమైన, దురదృష్టవంతమైన, నష్టదాయకమైన (*о дне*); నష్టజాతకుడైన, దురదృష్టవం తుడైన, దౌర్భాగ్యమైన (*о человеке*)

зло́радно *нареч.* ద్వేషపూరితంగా, ద్వేషంగా; ~ рáдоваться సంతోషంతో చంకలు కొట్టుకొను

зло́радный ద్వేషజనిత, ద్వేషపూరితమైన; ~ смех ద్వేషజనితమైన నవ్వు

зло́радство *с* విద్వేషం, అపకారబుద్ధి

зло́радствовать *несов.* (ఇతరుల కష్టంపట్ల) చంకలు కట్టుకొను, ఉబ్బితబ్బిబ్బగు

злослóвие *с* గాలికబుర్లు

злослóвить *несов.* చెవులు కొరుకు (కొరుక్కొను), గాలికబుర్లు చెప్పు

злóстн||ый 1. ద్వేషబుద్ధితో కూడిన, అపకారబుద్ధితో కూడిన; ~ая клеветá ద్వేషబుద్ధితో కూడిన నీలాపనిం దలు (అభాండాలు) 2. (*сознательно недобросовестный, закоренелый*) పరమ, మొండి; ~ый неплатéльщик మొండిగా చెల్లింపులు ఎగవేసేవాడు; ~ый хулигáн పరమ (మొండి) రౌడీ

злость *ж* కోపం, కావేషం, చిరుబురు, కోపాతి రేకం; егó ~ берёт అతనికి చిర్రెత్తుతుంది, అతనికి కోపం వస్తుంది (కలిగిస్తుంది)

злоумы́шленник *м* దుష్క్రియాపరుడు

злоупотреби́ть *сов. см.* злоупотреблять

злоупотреблéние *с* దుర్వినియోగం, దురుపయోగం; ~ влáстью దుష్పరిపాలన; ~ довéрием విశ్వాస దుర్వినియోగం; ~ служéбным положéнием పదవీ (అధికార) దుర్వినియోగం

злоупотребля́ть, злоупотреби́ть (*тв.*) దుర్విని యోగం (దురుపయోగం) చేయు, దుర్వినియోగించు; ~ влáстью అధికారాన్ని దుర్వినియోగం చేసుకొను; ~ чьим-л. довéрием ఒకరి విశ్వాసాన్ని దుర్వినియోగించు

змеи́н||ый పాము; ~ый укýс పాము కాటు; ~ая кóжа పాము చర్మం

змей *м* 1. *миф.* నాగుడు, నాగు, నాగుపాము 2. (*бумажный*) గాలిపటం

змея́ *ж* పాము, సర్పం; ядови́тая ~ విషసర్పం, విషంగల పాము

знак *м* 1. *в разн. знач.* గుర్తు; ~ делéния భాగహారపు గుర్తు; ~ рáвенства సమానము గుర్తు; восклицáтельный ~ ఆశ్చర్యార్థకపు గుర్తు; фабри́чный ~ ట్రేడు మార్కు; ~и отли́чия హోదాలు తెలిపే గుర్తులు 2. (*признак*) చిహ్నం, సూచన, శకునం; дурнóй ~ అపశకునం; хорóший ~ శుభ శకునం 3. (*жест, движение*) సైగ, సంజ్ఞ; дéлать ~ సైగ చేయు ◇ дéнежный ~ నోటు, కరెన్సీ నోటు; в ~ дрýжбы స్నేహ సూచకంగా, స్నేహార్థం, స్నేహ పుర స్సరంగా; в ~ соглáсия అంగీకరించినట్టు, అంగీకార సూచకంగా

знакóмить, познакóмить (*вн.*) 1. (*с кем-л.*) (తో) పరిచయం చేయు 2. (*с чем-л.*) చూపించు, తెలియ జేయు; ~ с гóродом నగరాన్ని చూపించు; ~ с проблéмой సమస్యను గురించి తెలియజేయు

знакóмиться, познакóмиться (с *тв.*) 1. (*с кем-л.*) (తో) పరిచయం చేసుకొను (కలిగించుకొను) 2. (*с чем-л.*) తెలుసుకొను; తిలకించు (*посещать*); ~ с вы́ставкой ప్రదర్శనను తిలకించు (దర్శించు, సందర్శించు)

знакóмство *с* 1. పరిచయం; заводи́ть (завя́зывать) ~ с кéм-л. ఒకరితో పరిచయం కలిగించు (కుదుర్చు); поддéрживать ~ с кéм-л. ఒకరితో స్నేహ సంబం ధాలు నిలుపుకొను (కొనసాగించు) 2. (*круг знакомых*) పరిచితులు 3. (*наличие знаний*) పరిచయం; ~ с чéм-л. దేనితోనైనా పరిచయం

знакóм||ый 1. తెలిసిన, పరిచితమైన; ~ая пéсня

తెలిసిన పాట 2. (*состоящий в знакомстве*) (తో) పరిచయం ఉంది; быть ~ым с ке́м-л. ఒకరితో పరిచయం ఉంది; я с ним ~ అతనితో నాకు పరిచయం ఉంది; э́то всем хорошо́ ~о ఇది అందరికీ తెలియనే తెలుసు; его́ лицо́ мне ~о అతని ముఖం నాకు పరిచితమైనది 3. *в знач. сущ. м* పరిచయస్తుడు, బాగా తెలిసిన మనిషి

знамена́тель *м мат.* హారం, హార సంఖ్య; о́бщий ~ సమ (సర్వ) హారం

знамена́тельн||ый గొప్ప ప్రాముఖ్యం గల; ~ая да́та గొప్ప రోజు; ~ое собы́тие గొప్ప ప్రాముఖ్యం గల ఘటన

знамени́тость *ж* 1. (*прославленность*) ఖ్యాతి; ప్రఖ్యాతి 2. (*человек*) ప్రసిద్ధుడు

знамени́тый ప్రసిద్ధ, సుప్రసిద్ధ, ప్రసిద్ధి కెక్కిన, ప్రఖ్యాత; ~ челове́к ప్రసిద్ధుడు

знаменова́ть *несов.* (*вн.*) సూచించు, వ్యక్తీకరించు

зна́м||я *с* పతాకం, జెండా, ధ్వజం ◇ под ~енем పతాకం కింద

зна́ни||е *с* 1. జ్ఞానం, విజ్ఞానం; ва́жная о́бласть ~я ముఖ్యమైన జ్ఞాన రంగం 2. (*совокупность сведений, познаний в какой-л. области*) జ్ఞానం, పరిజ్ఞానం, నైపుణ్యం; ~е предме́та విషయంలో బాగా ప్రవేశం; глубо́кие ~я ప్రగాఢ పరిజ్ఞానం; приобрета́ть ~я జ్ఞానం సంపాదించు; недоста́ток ~й జ్ఞానాభావం; со ~ем де́ла నైపుణ్యంతో, నేర్పుగా

зна́тный 1. (*знаменитый*) ప్రఖ్యాత, సుప్రసిద్ధ 2. *уст.* (*принадлежащий к знати*) కులీన; ~ челове́к కులీనుడు

знат||о́к *м* పండితుడు, కోవిదుడు; ~о́к иску́сства కళా కోవిదుడు; ~о́к литерату́ры సాహిత్య పండితుడు; быть ~ко́м своего́ де́ла తన వృత్తిలో; కోవిదుడు (ప్రవీణుడు, బాగా నైపుణ్యం కలిగి వుండు), స్వీయ వృత్తి పారంగతుడు; с ви́дом ~ока́ తెలిసినట్లు ధీమా ప్రదర్శించు

знать I *несов.* 1. (*вн., о пр.*) (గురించి) తెలుసుకొను, తెలియు, ఎరిగియుండు; он зна́ет об э́том де́ле ఈ విషయాన్ని గురించి అతనికి తెలుసు; я не зна́ю, где он అతడు ఎక్కడున్నాడో నాకు తెలియదు; ~ как свои́ пять па́льцев బాగా (పూర్తిగా) తెలుసు 2. (*вн.; обладать знаниями в чём-л.*) (కు) వచ్చు, తెలుసు, (కు, లో) ప్రవేశం (పరిచయం) ఉంది; он зна́ет ру́сский язы́к అతనికి రష్యన్ భాష వచ్చు (తెలుసు); она́ хорошо́ зна́ет литерату́ру ఆమెకు సాహిత్యంలో మంచి అభినివేశం (ప్రవేశం, పరిచయం) వుంది 3. (*вн.; быть знакомым с кем-л.*) ఎరుగు; ~ кого́-л. в лицо́ ఒకరి ముఖం ఎరుగు; я давно́ его́ зна́ю నేను అతన్ని చాలా కాలంగా (కాలంనుంచి) ఎరుగుదును ◇ кто его́ зна́ет *разг.* దేవుడికి (భగవంతుడికి) తెలియాలి

знать II *ж* కులీనవర్గం, ప్రభువులు

зна́харь *м* మంత్రగాడు, భూతవైద్యుడు

значе́ни||е *с* 1. (*смысл*) అర్థం; перено́сное ~е భావార్థం; прямо́е ~е శబ్దార్థం 2. (*важность*) ప్రాముఖ్యం, ప్రాముఖ్యత, ప్రాధాన్యం; реша́ющее ~е నిర్ణాయక పాత్ర; име́ть большо́е ~е ప్రాధాన్యత వహించు; не име́ть ~я ప్రాముఖ్యం లేకపోవడం; придава́ть ~е ప్రాముఖ్యం ఇచ్చు

зна́чит *вводн. сл.* అంటే, అన్న మాట; ~, уезжа́ешь? వెళ్తున్నావు అన్న మాట; ~, че́рез два дня прие́дут అంటే, రెండు రోజుల్లో వస్తారు

значи́тельность *ж* (*значимость*) ప్రాధాన్యత, ప్రాముఖ్యం, గణనీయత

значи́тельн||ый 1. (*большой*) గొప్ప, పెద్ద, గణనీయమైన 2. (*важный*) గమనార్హమైన, చెప్పుకోదగిన, గణనీయమైన; ~ая роль గణనీయమైన పాత్ర 3. (*выразительный*) భావగర్భితమైన; ~ый взгляд భావగర్భితమైన చూపు

зна́чит||ь *несов.* (*вн.*): что э́то ~? దాని అర్థం ఏమిటి?, అంటే?; ~ ли э́то, что ...? ...అని దాని అర్థమా?; э́то что́-нибудь да ~ దాంట్లో ఏదో వుంది; э́то ничего́ не ~ దాంట్లో (దానికి ప్రాముఖ్యం) ఏమీ లేదు

зна́читься *несов.* వుండు కనపడు; ~ в спи́ске జాబితాలో వుండు (కనపడు)

значо́к *м* 1. (*нагрудный*) బ్యాడ్జి 2. (*пометка*) గుర్తు

зна́ющий పాండిత్యంగల, విద్వత్తుగల; ~ челове́к పండితుడు, ప్రవీణుడు, అనుభవపరుడు

зноби́т||ь *несов. безл.*: меня́ ~ నాకు పులకరించినట్లుగా వుంది

зной *м* మండే ఎండలు

зно́йный ఎండలు మండే, నిప్పులు చెరిగే; ~ ве́тер ~ వడగాడ్పులు; ~ день గాడుపు (ఎండలు వుండే, ఎండ నిప్పులు చెరిగే) రోజు

зоб *м* 1. (*у птицы*) అన్నకోశం, అన్నాశయం 2. *мед.* గళగండం

зов *м* పిలుపు; откли́кнуться на ~ పిలుపుకు ప్రతిస్పందించు; по пе́рвому ~у మొదటి పిలుపుకు, వెనువెంటనే

зо́дчество *с* శిల్పశాస్త్రం, వాస్తుశాస్త్రం

зо́дчий *м* శిల్పి

зола́ *ж* బూడిద, భస్మం

золо́вка *ж* ఆడబడుచు

золоти́ст||ый పసిమి, పసిడి, బంగారువన్నె, బంగారు రంగు; ~е во́лосы బంగారువన్నె జుట్టు

зо́лото *с* బంగారు, బంగారం; чи́стое ~ మేలిమి (పదారువన్నెల) బంగారం; накладно́е ~ బంగారు మలామా (పూత) ◇ не всё то ~, что блести́т *посл.* మెరిసేదంతా బంగారం కాదు

золот||о́й 1. బంగారు, బంగారం, స్వర్ణ; ~о́й запа́с బంగారపు నిల్వలు; ~а́я валю́та బంగారపు కరెన్సీ; ~ы́е де́ньги బంగారు డబ్బు; ~ы́е при́иски బంగారు గనులు 2. (*из золота*) బంగారు; ~о́е кольцо́ బంగారు ఉంగరం 3. *в знач. сущ. м* బంగారు నాణెం ◇ ~о́й век స్వర్ణ యుగం; ~о́й юбиле́й స్వర్ణోత్సవం; ~а́я сва́дьба పెళ్లి స్వర్ణోత్సవం; ~ы́х дел ма́стер *уст.* బంగారం పనివాడు, కంసాలివాడు

золочёный బంగారు మలాం చేయబడిన

зо́н||а *ж* మండలం; ~а вое́нных де́йствий సైనిక చర్యలు జరుగుతున్న ప్రాంతం, సైనిక చర్యల మండలం; ~ы влия́ния పలుకుబడి ప్రాంతాలు; нейтра́льная ~а తటస్థ ప్రాంతం; пограни́чная ~а సరిహద్దు మండలం

зонди́ровать, позонди́ровать (*вн.*) శోధించు, పరీక్షించు ◇ ~ по́чву పరిస్థితిని పరీక్షించు

зонт *м см.* зо́нтик

зо́нтик *м* గొడుగు

зоо́лог *м* జంతుశాస్త్రవేత్త

зоологи́ческий: ~ музе́й జంతుశాస్త్ర ప్రదర్శనశాల; ~ сад జూలాజికల్ పార్కు

зооло́гия *ж* జంతుశాస్త్రం

зоопа́рк *м* జూ, జూలాజికల్ పార్కు

зооте́хник *м* పశుపోషణరంగంలో ప్రవీణుడు

зо́ркий 1. తీక్ష్ణమైన చూపుగల, నిశిత దృష్టిగల; ~ глаз తీక్ష్ణమైన చూపు 2. *перен.* అప్రమత్తమైన

зо́ркость *ж* వివేచన, దూరదృష్టి

зрачо́к *м* కంటిపాప

зре́лище *с* 1. దృష్టి, దృశ్యం; прекра́сное ~ కన్నుల పండుగ 2. (*представление*) ప్రదర్శన

зре́лост||ь *ж* 1. (*спелость*) [పరి]పక్వత 2. (*зрелый возраст*) పరిణతి; యౌవనప్రాయం, ప్రౌఢిమ; полова́я ~ь ఈడేరడం (*женщины*); యవ్వనం (*мужчины*) ◇ аттеста́т ~и స్కూలు సర్టిఫికెట్

зре́л||ый 1. (*спелый*) పక్వమైన, పరిపక్వమైన, పండిన; ~ое я́блоко పండిన (పక్వమైన) ఆపిలు 2. *перен.* పరిణత; ~ый во́зраст పరిణత వయస్సు; ~ая мысль పరిణత భావం

зре́ни||е *с* [కంటి]చూపు; о́строе (хоро́шее) ~е తీక్ష్ణమైన చూపు, నిశిత దృష్టి; теря́ть ~е కంటి చూపు పోవు; по́ле ~я దృష్టి పథం; находи́ться в по́ле ~я కను చూపు మేరలో (కను చూపు దూరంలో) వుండు ◇ то́чка ~я అభిప్రాయం, దృక్పథం; с то́чки ~я кого́-л. ఒకరి దృష్ట్యా

зреть *несов.* పరిపక్వమగు, పండు, ముగ్గు, మాగు

зри́тель *м* ప్రేక్షకుడు

зри́тельн||ый: ~ый нерв దృష్టి (నేత్ర) నాడి; ~ая па́мять దర్శన జ్ఞాపకశక్తి

зря *нареч. разг.* ఊరకే, వృథా[గా], దుబారా; ~ тра́тить де́ньги డబ్బు వృథా (దుబారా) చేయు; он пришёл сюда́ ~ అతను వృథాగా యిక్కడికొచ్చాడు

зря́чий చూడగల, చూపుగల

зуб *м* 1. పన్ను, దంతం; ~ му́дрости జ్ఞాన దంతం; коренно́й ~ దౌడ పన్ను, దంతం; моло́чный ~ పాల పన్ను; вставны́е ~ы కట్టుడు (పెట్టుడు) పళ్లు; вырыва́ть ~ పన్ను తీసేయు (పీకి వేయు); у ребёнка проре́зались ~ы బిడ్డకు పళ్లు వచ్చాయి 2. (*зубец*) పన్ను; ~ья пилы́ రంపం పళ్లు ◇ име́ть ~ про́тив кого́-л. *разг.* ఒకరిపట్ల మాత్సర్యం వహించు, ఒకరిపట్ల గుర్రు ఏర్పరచుకొను; вооружённый до ~о́в ఆపాద మస్తకం (నఖశిఖ పర్యంతం) ఆయుధుడు

зуба́стый *разг.* 1. పొడవళ్లుగల 2. *перен.* నోటి దురుసుగల

зубн||о́й 1. పంటి, దంత; ~о́й врач దంత వైద్యుడు; ~а́я боль పంటినొప్పి; ~а́я па́ста టూత్ పేస్టు; ~а́я щётка టూత్‌బ్రష్ 2.: ~о́й согла́сный *лингв.* దంత్య హల్లు

индустриализи́ровать *несов. и сов.* (*вн.*) పారిశ్రామికవంతం (పారిశ్రామికం) చేయు

индустриа́льн||ый పారిశ్రామిక; ~ая страна́ పారిశ్రామిక దేశం

индустри́я *ж* పరిశ్రమలు; лёгкая ~ లఘు పరిశ్రమలు; тяжёлая ~ భారీ పరిశ్రమలు

индю́к *м* సీమ కోడిపుంజు టర్కీ

индю́шка *ж разг. см.* инде́йка

и́ней *м* హిమం, మంచు తుషారం

ине́ртность *ж* ఉదాసీనత, జడత్వం, గతిహీనత

ине́ртный ఉదాసీనమైన, జడ; ~ челове́к ఉదాసీనుడు ◇ ~ газ జడ వాయువు

ине́рци||я *ж* 1. *физ.* జడత్వం, ఇనర్షియా 2. *перен. см.* ине́ртность ◇ по ~и యాంత్రికంగా

инжене́р *м* ఇంజనీరు; гла́вный ~ ప్రధాన ఇంజనీరు; го́рный ~ గని ఇంజనీరు

инжене́рный ఇంజనీరింగ్

инжи́р *м* 1. (*дерево*) అత్తి చెట్టు 2. (*плод*) అత్తి పండు

инициа́лы *мн.* పొడి అక్షరాలు

инициати́в||а *ж* చొరవలు; ми́рные ~ы శాంతికోసం తీసుకున్న చొరవలు; проявля́ть ~у చొరవ తీసుకొను; по ~е చొరవతో

инициати́вн||ый 1. చొరవగల; ~ая гру́ппа ప్రారంభక బృందం 2. (*предприимчивый*) చొరవగల

инициа́тор *м* ప్రవర్తకుడు, ప్రారంభకుడు

инко́гнито 1. *нареч.* తాను ఫలానా వాడు అని ఇతరులకు తెలియకుండా, ప్రచ్ఛన్నంగా 2. *м и с нескл.* అజ్ఞాతవాసం

инкримини́ровать *несов. и сов.* (*вн. дт.*) (మీద) నేరం ఆరోపించు, తప్పు మోపు

инкруста́ция *ж* పొదగడం

инкрусти́ровать *несов. и сов.* (*вн.*) పొదుగు

инкуба́тор *м* కోళ్ల పెంపకపు శాల, ఇంక్యుబేటర్

инкубацио́нн||ый 1. *мед.* పక్వమయే దశ; ~ый пери́од పక్వమయే దశ, ఇన్‌క్యుబేషన్ 2. *с.-х.* కోళ్ల పెంపకపు; ~ая устано́вка కోళ్ల పెంపకపు పరికరం (ఉపకరణం)

инове́рец *м уст.* అన్య మతస్తుడు

иногда́ *нареч.* అప్పుడప్పుడు, అడపాదడపా, ఒక్కొక్కసారి

иногоро́дний పరాయి పట్టణంవాడైన

ино́й 1. భిన్న, మరో; ина́я фо́рма భిన్న రూపం; ины́ми слова́ми మరో విధంగా చెప్పాలంటే 2. (*некоторый*) కొన్ని; в ины́х слу́чаях కొన్ని సందర్భాల్లో 3. *в знач. сущ. м* కొందరు; ины́е здесь, а ины́е там కొందరు ఇక్కడ, మరికొందరు అక్కడ ◇ ~ раз *разг.* ఒకొక్కప్పుడు, ఒకోసారి; не кто ~, как... అతను తప్ప, మరొకడు కాదు; не что ино́е, как... ఇది తప్ప, వేరు (వేరొకటి) కాదు

иносказа́ние *с* అన్యాపదేశం

иносказа́тельный అన్యాపదేశ

иностра́нец *м* విదేశీయుడు, పరదేశీయుడు, పరాయివాడు

иностра́нн||ый విదేశ, దేశాంతర, పరదేశ, విదేశీ; ~ые языки́ విదేశ భాషలు

иноязы́чн||ый 1. (*говорящий на ином языке*) వేరు భాష మాట్లాడే 2. (*относящийся к иному языку*) పరాయి భాషకు చెందిన; ~ые слова́ పరాయి భాషా పదాలు

инсектици́ды *мн.* (*ед.* инсектици́д *м*) క్రిమిసంహారిణులు, క్రిమిసంహారకాలు

инсинуа́ция *ж книжн.* దూషణ, కొండెం, చాడీ

инспекти́ровать *несов.* (*вн.*) తనిఖీ చేయు, పర్యవేక్షించు

инспе́ктор *м* ఇన్‌స్పెక్టర్

инспе́кторск||ий ఇన్‌స్పెక్షన్; ~ая прове́рка ఇన్‌స్పెక్షన్, పర్యవేక్షణ

инспе́кция *ж* 1. (*действие*) ఇన్‌స్పెక్షన్, తనిఖీ, పర్యవేక్షణ 2. (*учреждение*) తనిఖీ కార్యాలయం

инспири́ровать *несов. и сов.* (*вн.*) *в разн. знач.* ఉసిగొల్పు, పురికొల్పు, రెచ్చగొట్టు, ఎక్కవేయు

инста́нция *ж* అధికార సంస్థ; вы́сшая ~ అత్యున్నతాధికార (పై అధికార) సంస్థ; ни́зшая ~ నిమ్న అధికార సంస్థ; де́ло пошло́ по ~м వ్యవహారం అధికార సంస్థల నిశ్రేణికి వెళ్లింది

инсти́нкт *м* 1. *биол.* సహజేంగితజ్ఞానం, అంతర్బుద్ధి, సహజప్రేరణ; самосохране́ния ఆత్మరక్షణపూర్వక సహజేంగితజ్ఞానం (సహజప్రేరణ) 2. (*чутьё*) సహజజ్ఞానం, సహజేంగితజ్ఞానం, అంతఃప్రవృత్తి

инстинкти́вно *нареч.* యాంత్రికంగా

инстинкти́вн||ый 1. *биол.* సహజజ్ఞానప్రేరిత 2. (*непроизвольный*) యాంత్రిక; ~ое движе́ние యాంత్రిక కదలిక

институ́т *м* 1. ఇన్‌స్టిట్యూట్, కాలేజీ, విద్యాలయం; медици́нский ~ మెడికల్ కాలేజీ, వైద్యకళాశాల; педагоги́ческий ~ బోధనా [శిక్షణ] ఇన్‌స్టిట్యూట్ (విద్యాలయం) 2. (*научное учреждение*) [పరిశోధన] సంస్థ 3. *юр.* వ్యవస్థ; ~ бра́ка వివాహ వ్యవస్థ

инструктáж *м* 1. (*действие*) ఆదేశాలు ఇవ్వడం 2. (*инструкции*) ఆదేశాలు

инструктúровать *несов. и сов.* (*вн.*) ఆదేశించు, శిక్షణ ఇచ్చు

инстрýктор *м* 1. సూచనలు ఇచ్చే పర్యవేక్షకుడు; ~ райкóма డిస్ట్రిక్ట్ పార్టీ కమిటీ సూచనలు ఇచ్చే పర్యవేక్షకుడు 2. (*учитель, тренер*) శిక్షకుడు, ఇన్‌స్ట్రక్టర్

инстрýкци||я *ж* నిబంధనా నియమాలు; соглáсно ~и నిబంధనా నియమాల ప్రకారం

инструмéнт *м* 1. పరికరం, ఉపకరణం, పనిముట్టు; плóтничий ~ ఒరచుబద్ద; хирургúческий ~ శస్త్రం 2. *собир.* పరికరాలు ◇ музыкáльный ~ వాద్యం; духовы́е ~ы తూర్యాలు

инструментáльн||ый 1. *тех.* పరికరాల; ~ая сталь పరికరాల తయారీ ఉక్కు; ~ое произвóдство పరికరాల ఉత్పత్తి 2. *муз.* వాద్య; ~ая мýзыка వాద్య సంగీతం

инструментáльщик *м* పరికరాలు తయారు చేసేవాడు

инсýльт *м мед.* మెదడు రక్తస్రావం

инсценúровать *несов. и сов.* (*вн.*) 1. నాటక రూపంగా రాయు, నాటకీకరించు; సినిమా స్క్రిప్టు రాయు (*для кино*) 2. *перен.* నటించు

инсценирóвка *ж* 1. (*действие*) నాటక ప్రదర్శన, నాటకీకరణ 2. *перен.* కపటం, వంచన 3. (*пьеса*) నాటకం

интегрáльн||ый *мат.* అనుకలన, సమాకలన; ~ое исчислéние అనుకలన (సమాకలన) గణితం

интегрáция *ж полит.* ఏకీకరణ; экономúческая ~ социалистúческих стран సోషలిస్టు దేశాల ఆర్థిక ఏకీకరణ

интеллéкт *м* బుద్ధి, తెలివి, వివేకం

интеллектуáльны||й బౌద్ధిక, మేధాపరమైన; ~й труд బౌద్ధిక కృషి; ~е запрóсы బౌద్ధిక అవసరాలు

интеллигéнт *м* మేధావి, మేధావంతుడు, బుద్ధిశాలి

интеллигéнтн||ый: ~ый человéк బౌద్ధికంగా సుసంస్కృతుడైన వ్యక్తి; ~ая семья́ మేధావుల (సంస్కారవంతమైన) కుటుంబం

интеллигéнция *ж* 1. (*социальная прослойка*) మేధావివర్గం 2. *собир.* మేధావులు

интендáнт *м* కమిస్సరీ

интенсúвность *ж в разн. знач.* తీవ్రత, తీక్ష్ణత; ~ свéта ప్రకాశ తీక్ష్ణత; ~ трудá శ్రమ తీవ్రత

интенсúвн||ый 1. తీవ్ర, తీక్ష్ణ, ముమ్మర; ~ый труд తీవ్ర (అధిక) శ్రమ; ~ое движéние поездóв రైళ్ల ముమ్మరమైన రాకపోకలు 2. (*дающий высокую производительность*) సాంద్ర; ~ая систéма сéльского хозя́йства సాంద్ర వ్యవసాయ పద్ధతి 3. (*яркий*) తీక్ష్ణ; ~ая окрáска ముదురు వర్ణం, గాఢమైన (సాంద్రమైన) రంగు

интенсификáция *ж* తీవ్రత; ~ трудá శ్రమ తీవ్రత

интервáл *м* 1. (*расстояние*) మధ్య దూరం, ఎడం 2. (*перерыв, промежуток времени*) విరామం, లోగడ, కాలవ్యవధి, మధ్య కాలం; с ~ами విరామాలతో, మధ్య మధ్య, విరామ వ్యవధులలో; автóбусы хóдят с ~ами в 5 минýт 5 నిమిషాల తేడాలో (విరామ వ్యవధులలో) బస్సులు వస్తాయి

интервéнт *м* జోక్యందారు

интервéнция *ж* జోక్యం

интервью́ *с нескл.* ఇంటర్వ్యూ, ఇష్టాగోష్ఠి; брать ~ ఇంటర్వ్యూ చేయు, ఇష్టాగోష్ఠి జరుపు; давáть ~ ఇంటర్వ్యూ ఇచ్చు

интервьюúровать *несов. и сов.* (*вн.*) ఇంటర్వ్యూ చేయు

интерéс *м* 1. ఆసక్తి, శ్రద్ధాసక్తులు, అభిలాష; проявля́ть ~ к чемý-л. దేనిమీదనైనా (దేనిలోనైనా) ఆసక్తి [కలిగి]వుండు, దేనిపట్లనైనా శ్రద్ధాసక్తులు కలుగు 2.: ~ы *мн.* (*содержание мыслей, забот*) ఆసక్తులు, శ్రద్ధాసక్తులు; бýдничные ~ы రోజువారీ శ్రద్ధాసక్తులు, బౌద్ధిక (మేధాపరమైన) ఆసక్తులు 3.: ~ы *мн.* (*благо, польза*) ప్రయోజనాలు; защищáть ~ы нарóда ప్రజా ప్రయోజనాలను కాపాడు; в государственных ~ах దేశ ప్రయోజనాలకు అనువైనదిగా; э́то в вáших ~ах ఇది మీకు మేలైనది ◇ какóй емý ~? *разг.* దీనివల్ల అతనికేం లాభం?

интерéсно *нареч.* 1. ఆసక్తికరంగా; он расскáзывает óчень ~ అతను ఆసక్తికరంగా చెబుతాడు 2. *в знач. сказ.* ఆసక్తి ఉంది; э́то мне ~ దానిమీద నాకు ఆసక్తి వుంది ◇ ~ знать అని, అబ్బా; ~ знать, скóлько емý лет అతని వయస్సు ఎంత అయి ఉంటుందబ్బా?; ~ знать, он придёт úли нет అతను వస్తాడా అని

интерéсн||ый 1. ఆసక్తిజనకమైన, ఆసక్తిదాయకమైన; ~ая кнúга ఆసక్తిదాయకమైన పుస్తకం 2. *разг.* (*красивый*): ~ый мужчúна అందగాడు; ~ая жéнщина ఆకర్షణీయమైన స్త్రీ

интерес||овáть *несов.* (*вн.*) (పట్ల, లో, మీద) ఆసక్తి కలుగు (ఉండు); меня́ э́то не ~ýет దానిమీద నాకు ఆసక్తి లేదు

интересова́ться, поинтересова́ться (*тв.*) పట్టు, (లో, మీద) ఆసక్తి కలుగు (ఉండు, చూపు), అభిలాష చూపు, చెవికోసుకొను

интерна́т *м* (*учебное заведение*) బోర్డింగు స్కూలు, వసతి పాఠశాల

Интернациона́л *м* 1. అంతర్జాతీయ సంఘం, ఇంటర్నేషనల్ 2. (*гимн*) అంతర్జాతీయ గీతం (గేయం)

интернационали́зм *м* అంతర్జాతీయత, అంతర్జాతీయ వాదం

интернационали́ст *м* అంతర్జాతీయవాది

интернациона́льны||й అంతర్జాతీయ; ~й долг అంతర్జాతీయ విధి; ~е свя́зи అంతర్జాతీయ సంబంధాలు

интерни́ровать *несов. и сов.* (*вн.*) నిర్బంధం చేయు

интерпрета́ция *ж* వ్యాఖ్య, అర్థ వివరణ, విశదీకరణ

интерпрети́ровать *несов. и сов.* (*вн.*) వ్యాఖ్యానించు, వివరించు, (కి) అర్థం విశదీకరించు

инти́мность *ж* చనువు, సాన్నిహిత్యం

инти́мны||й 1. (*глубоко личный*) ప్రైవేట్, ఆంతరంగిక; ~й разгово́р ఆంతరంగిక సంభాషణ 2. (*близкий, задушевный*) సన్నిహిత, చనువైన; ~е отноше́ния సన్నిహిత సంబంధాలు

интона́ция *ж* 1. (*тон, манера речи*) మూర్ఛన, స్వర వైవిధ్యం 2. *лингв.* తానకల్పన

интри́га *ж* 1. (*козни*) గూడుపుఠాణీ, కుతంత్రం, దుష్టపన్నాగం 2. *лит.* ప్లాటు

интрига́н *м* గూడుపుఠాణీ చేసేవాడు, కుట్రదారు

интригова́ть, заинтригова́ть 1. *тк. несов.* (про́тив *рд.*; *вести интриги*) (కి, మీద) గూడుపుఠాణీ చేయు (జరుపు), కుట్ర పన్ను 2. (*вн.*; *возбуждать любопытство*) (లో) ఉత్సుకత రేకెత్తించు, (కి) ఆసక్తి కలిగించు

интуити́вно *нареч.* సహజజ్ఞానంవల్ల, సహజస్ఫురణ వల్ల, అంతర్ జ్ఞానంవల్ల

интуи́ция *ж* సహజజ్ఞానం, అంతర్ జ్ఞానం

инфа́ркт *м мед.* ఇన్‌ఫ్రాక్షన్

инфекцио́нн||ый 1. అంటు; ~ое заболева́ние అంటు వ్యాధి 2. (*для заразных больных*) అంటు వ్యాధుల; ~ая больни́ца అంటు వ్యాధుల ఆస్పత్రి

инфе́кция *ж* అంటు, అంటు వ్యాధి

инфинити́в *м грам.* [క్రియయొక్క] ధాత్వర్థకం, ధాత్వర్థక రూపం

инфля́ция *ж* ద్రవ్యోల్బణం

информацио́нн||ый సమాచార; ~ый центр సమాచార కేంద్రం; ~ое сообще́ние సమాచారం

информа́ци||я *ж* సమాచారం; дава́ть ~ю సమాచారాన్ని (వర్తమానాన్ని) అందజేయు; получа́ть ~ю సమాచారాన్ని అందుకొను

информбюро́ *с нескл.* (информацио́нное бюро́) సమాచార శాఖ (కేంద్రం)

информи́ровать *несов. и сов.* (*сов. тж.* проинформи́ровать) (*вн.*) తెలుపు, తెలియజేయు; ~ кого́-л. о чём-л. ఒకరికి దేన్ని గురించైనా తెలుపు (తెలియజేయు)

инфракра́сны||й *физ.* పరశ్శోణ, పరారుణ, ఇన్‌ఫ్రా రెడ్; ~е лучи́ పరశ్శోణ (పరారుణ) కిరణాలు

инциде́нт *м* ఘటన, సంఘటన; пограни́чный ~ సరిహద్దు ఘటన (ఘర్షణ)

инъе́кци||я *ж мед.* ఇంజెక్షన్; де́лать ~ю ఇంజెక్షన్ చేయు (ఎక్కించు)

ио́н *м физ.* అయాన్

ипподро́м *м* గుర్రపు పందేల కేంద్రం (క్రీడాంగణం)

ира́кский ఇరాకీ

ира́нец *м* ఇరానియన్, ఇరాన్ దేశస్థుడు

ира́нски||й ఇరానియన్; ~е языки́ ఇరానియన్ భాషలు

ирла́ндец *м* ఐరిష్ దేశీయుడు

ирла́ндский ఐరిష్; ~ язы́к ఐరిష్ భాష

иронизи́ровать *несов.* (над *тв.*) (గురించి) పరిహాసంగా (వ్యంగ్యపూరకంగా) మాట్లాడు

ирони́ческ||ий పరిహాసాత్మకమైన, పరిహాస పూర్వకమైన, వ్యంగ్యమైన; ~ий взгляд పరిహాస పూర్వకమైన చూపు; ~ий смех పరిహాసం, పరిహాస పూర్వకమైన నవ్వు; ~ое замеча́ние పరిహాస పూర్వకమైన మాట

иро́ния *ж* పరిహాసం, వ్యంగ్యం ◇ ~ судьбы́ విధి విలాసం

ирригацио́нн||ый ఇరిగేషన్, నీటిపారుదల; ~ая систе́ма నీటిపారుదల వ్యవస్థ

ирригáция *ж* ఇరిగేషన్, నీటిపారుదల

иск *м юр.* దావా, కేసు; встре́чный ~ కౌంటర్ దావా; возбужда́ть ~ про́тив кого́-л. ఒకరిపై దావా వేయు (కేసు పెట్టు); предъявля́ть ~ దావా వేయు

искажа́ть, искази́ть (*вн.*) 1. (*переиначивать*) వికృతపరచు, వక్రీకరించు, అపభ్రంశ మొనర్చు, (కి) వక్రభాష్యం చెప్పు 2. (*сильно изменять*) వికృతం చేసుకొను; ~ лицо́ ముఖం వికృతం చేసుకొను

искажа́ться, искази́ться 1. వికృతపరచబడు, వక్రీ

కరింపబడు, అపభ్రంశ మొనర్చబడు 2. (*о лице*) మెలితిరుగు; лицó исказилось ముఖం చిట్లించబడింది (మెలితిరిగింది)

искажéние *с* 1. (*переиначивание*) వికృతి, వక్రీకరణ, అపభ్రంశం; ~ истины ఆభాసం, వాస్తవ వక్రీకరణ; ~ смысла వికృతార్థం 2. (*обезображивание*) విరూపకరణం, వికారం 3. (*неправильность, ошибка*) పొరపాటు

искажённ||ый 1. వికృత, అపభ్రంశ; ~ый смысл слов మాటల వక్రీకృతార్థాలు 2. (*о лице*) మెలితిప్పబడిన, చిట్లించిన; ~ое лицó మెలితిప్పబడిన (చిట్లించిన) ముఖం

исказить(ся) *сов. см.* искажáть(ся)

искалéченн||ый 1. (*изувеченный*) వికలంచేయబడిన, పంగులమైన 2. (*испорченный*) ఛిన్నా భిన్నం చేయబడిన, విరూపమొనర్చబడిన 3. *перен.* శిథిలమొనర్చబడిన; ~ая жизнь శిథిలమొనర్చబడిన జీవితం

искалéчить *сов. см.* калéчить

искалéчиться *сов. разг.* అంగవికలుడగు

искáние *с* వెతకడం, అన్వేషించడం; ~ нóвых путéй కొత్త మార్గాలను అన్వేషించడం

искáтель *м* అన్వేషకుడు, అన్వేషి ◇ ~ приключéний సాహసికుడు

искáть *несов.* 1. (*вн.*) (కోసం, కొరకు) వెతుకు, వెదుకు, చూచు, అన్వేషించు; ~ вы́ход а) బయటకి ద్వారం వెతుకు б) *перен.* బయట పడే మార్గం చూచు; ~ кни́гу పుస్తకం కొరకు వెదుకు; ~ когó-л. ఒకరి కోసం చూచు 2. (*вн., рд.; стараться получить*) (కోసం) ప్రయత్నించు, చూచు; ~ защи́ты అండగోను; ~ рабóту పనికోసం ప్రయత్నించు; ~ убéжища శరణుకోసం ప్రయత్నించు, ఆశ్రయించు

исключá||ть, исключи́ть (*вн.* из *рд.*) 1. తీసివేయు, కొట్టివేయు, మినహాయించు; ~ть из спи́ска జాబితానుంచి తీసివేయు (కొట్టివేయు) 2. (*из организации, школы и т.п.*) బహిష్కరించు, తొలగించు; ~ть из пáртии పార్టీనుంచి బహిష్కరించు (తొలగించు); ~ть из шкóлы స్కూలునుంచి తొలగించు (బహిష్కరించు) 3. (*не допускать, устранять*) పరిహరించు; взаи́мно ~ друг дрýга పరస్పరం మినహాయించుకొను (పరిహరించుకొను); он не ~ет такóй возмóжности ఇలాంటి అవకాశం కాదనడు; такáя возмóжность исключенá ఇలాంటి అవకాశం సాధ్యం కాదు

исключá||ться *несов.*: это ~ется ఇది సాధ్యం కాదు; это не исключенó ఇది అసాధ్యం కాదు

исключáя *предлог* (*рд., вн.*) మినహాయించి; все, ~ одногó ఒకడు తప్ప (మినహాయించి) అందరూ; ~ слу́чаи, когдá ... అలాంటి సందర్భాలు మినహాయించి; ~ присýтствующих ఇక్కడ ఉన్నవారిని అటుంచి (మినహాయించి)

исключéни||е *с* 1. (*действие*) బహిష్కరణ, తీసివేయడం, తొలగించడం; ~е когó-л. из спи́ска ఒకరి పేరు జాబితానుంచి తొలగించడం; ~е ученикá из шкóлы స్కూలునుంచి విద్యార్థి బహిష్కరణ 2. (*отступление от правил*) మినహాయింపు; без ~я మినహాయింపు లేకుండా; в ви́де ~я మినహాయింపుగా, మామూలుకు భిన్నంగా ◇ за ~ем మినహాయింపుతో

исключи́тельно *нареч.* చాలా, మహా, ఎంతో; ~ вáжное дéло అతి(మిక్కిలి) ముఖ్యమైన పని; ~ интерéсный доклáд చాలా ఆసక్తికరమైన నివేదిక; ~ неблагоприя́тные услóвия కర్కశమైన ప్రతికూల పరిస్థితులు 2. *в знач. частицы* (*только*) మాత్రమే, కేవలం, ప్రత్యేకంగా; я занимáюсь ~ рýсским языкóм నేను రష్యన్ భాష మాత్రమే నేర్చుకొంటున్నాను

исключи́тельность *ж* 1. (*особенность, своеобразие*) అసాధారణత, ప్రత్యేకత 2. (*обособленность*) ప్రత్యేకత

исключи́тельн||ый 1. అసాధారణ; ~ый закóн అసాధారణ చట్టం 2. (*не распространяющийся на всех*) ప్రత్యేక; ~ые правá ప్రత్యేక హక్కులు 3. (*необыкновенный*) అపూర్వమైన, అద్వితీయమైన; ~ый слу́чай అపూర్వమైన సంఘటన; ~ые спосóбности అద్వితీయమైన శక్తిసామర్థ్యాలు 4. *разг.* (*превосходный*) అద్వితీయమైన, అద్భుతమైన; издéлия ~ого кáчества అద్వితీయమైన నాణ్యతగల వస్తువులు

исключи́ть *сов. см.* исключáть

исковéркать *сов. см.* ковéркать

исколеси́||ть *сов. разг.* (*вн.*) తిరుగు; он ~л весь гóрод నగరమంతా తిరిగాడు

исколоти́ть *сов. разг.* (*вн.*) పాశవికంగా (చితకప తక) బాదు, చావచితక కొట్టు

искóм||ый 1. వెతికే, అన్వేషిత 2. *мат.*: ~ое числó అజ్ఞాతరాశి

искóнн||ый స్వతస్సిద్ధమైన, సహజమైన (*извечный*); స్థిర, ఆది (*коренной*); ~ый обитáтель స్థిరనివాసి, ఆదివాసి; ~ая рýсская чертá రష్యన్ స్వభావానికి స్వతస్సిద్ధమైనది (సహజమైనది)

ископáем||ый 1. శిలాజం, శిలీభూత; полéзные

~ые ఖనిజాలు 2. *геол.*: ~ое живо́тное శిలాజ జంతువు

искорене́ние *с* నిర్మూలనం, దుంపనాశనం, ఉన్మూలనం

искорени́ть *сов. см.* искореня́ть

искореня́ть, искорени́ть (*вн.*) నిర్మూలించు

и́скоса *нареч.* ఓర; гляде́ть ~ ఓర కంట (క్రీగంట) చూచు

и́скр||а *ж* 1. మిణుకు, అగ్నికణం, నిప్పురవ్వ 2. *перен.* మెరుపు; ~а наде́жды ఆశారేఖ, ఆశాకిరణం; после́дняя ~а жи́зни జీవితపు కొనమెరుపు ◇ у него́ ~ы из глаз посы́пались [దెబ్బతో] అతనికి దేవేంద్ర లోకం కనిపించింది, అతని కళ్లు గిరిగిరాలు తిరిగాయి

и́скренне *нареч.* మనఃపూర్వకంగా, మనస్ఫూర్తిగా, మనసార

и́скренн||ий మనఃపూర్వక, నిష్కపటమైన, మనసార; ~ий челове́к నిష్కపటి అయిన మనిషి, కాపట్యంలేని వాడు; ~яя благода́рность మనఃపూర్వక కృతజ్ఞత

и́скренность *ж* మనస్ఫూర్తి, చిత్తశుద్ధి, నిష్కాపట్యం

искриви́ть(ся) *сов. см.* искривля́ть(ся)

искривле́ние *с* 1. (*де́йствие*) వంచడం 2. (*ме́сто*) వక్రత, వంకర; ~ позвоно́чника వెన్నెముక వక్రత (వంకర) 3. *перен.* కౌటిల్యం; ~ полити́ческой ли́нии రాజకీయ విధానంలో కౌటిల్యం

искривлённый కొంకర్లు పోయిన, వక్రమైన, వంకరైన; ~ позвоно́чник వక్రమైన వెన్నెముక

искривля́ть, искриви́ть (*вн.*) వంచు, వంకర తిప్పు

искривля́ться, искриви́ться కొంకర్లు (వంకర్లు) పోవు, ఈచపడు; его́ лицо́ искриви́лось от бо́ли నొప్పితో అతని ముఖం మెలి (మెలికలు) తిరిగింది

искри́||ться *несов.* 1. మిణుకుమిణుకుమను, మిలమిల లాడు; снег блести́т и ~тся మంచు మిలమిలలాడుతోంది 2. (*тв.*; *о глаза́х, взгля́де*) కళకళలాడు; глаза́ ~лись ра́достью కళ్లు సంతోషంతో కళకళలాడాయి

искромса́ть *сов. см.* кромса́ть

искупа́ть I *сов. см.* купа́ть

искупа́ть II, искупи́ть (*вн.*) ప్రాయశ్చిత్తం ద్వారా పరిహారం కలుగజేయు; పరిహరించు (*тж. возмеща́ть*); ~ вину́ తప్పును పరిహరించు, తప్పుకి పరిహారం చెల్లించు

искупа́ться *сов. см.* купа́ться

искупи́ть *сов. см.* искупа́ть II

искупле́ние *с* 1. (*вины́ и т.п.*) ప్రాయశ్చిత్తం, అపచిత; ~ вины́ తప్పుకి ప్రాయశ్చిత్తం 2. (*распла́та*) పరిహారం

искуса́ть *сов.* (*вн.*) తీవ్రంగా కరుచు

иску́сник *м разг.* ఆరితేరినవాడు, నెరవాది; నేర్పరి

иску́сн||ый 1. (*о челове́ке*) నేర్పరి, ఆరితేరిన, ప్రావీణ్యంగల, ప్రౌఢ, పేశలమైన; ~ый ма́стер ఆరితేరిన వాడు 2. (*о рабо́те*) ఆరితేరిన; ~ая рабо́та ఆరితేరిన పని

иску́сственно *нареч.* 1. కృతకంగా 2. (*притво́рно*) తెచ్చిపెట్టుకున్నట్టు

иску́сственн||ый 1. కృతక[మైన], కృత్రిమమైన; ~ый глаз కృతక నేత్రం, గాజు కన్ను; ~ый шёлк కృత్రిమమైన పట్టు; ~ое дыха́ние కృతకమైన శ్వసనం; ~ые зу́бы కృత్రిమ దంతాలు, కట్టుడు పళ్లు; ~ые спу́тники Земли́ కృత్రిమ ఉపగ్రహాలు; ~ые цветы́ కృతకమైన పువ్వులు 2. (*неи́скренний*) బలవంతపు (తెచ్చిపెట్టుకున్న) నవ్వు

иску́сств||о *с* 1. కళ; произведе́ние ~а కళాఖండం 2. (*уме́ние*) ప్రావీణ్యం, ప్రావీణ్యత, నైపుణ్యం, కుశలత

искусствове́д *м* కళావేత్త

искусствове́дение *с* కళాభ్యసనం, కళాధ్యయనం

искуша́ть *несов.* (*вн.*) ప్రేరేపించు, వ్యామోహపరచు, మరులుకొలుపు, ఊరించు ◇ ~ судьбу́ ప్రాణానికి తెగించు

искуше́ние *с* (*собла́зн*) ప్రేరేపణ, వ్యామోహం, దుర్బోధ, ప్రలోభం; вводи́ть кого́-л. в ~ ఒకరిని ప్రలోభం పాలుచేయు

искушённый ఆరితేరిన, ప్రావీణ్యంగల; ~ в поли́тике రాజనీతికుశలుడైన, రాజకీయాల్లో కుశలుడైన

исла́м *м* ఇస్లాం, మహమ్మదీయ మతం

испа́нец *м* స్పెయిన్ దేశస్థుడు

испа́нский స్పానిష్; ~ язы́к స్పానిష్ భాష

испаре́ни||е *с* 1. (*де́йствие*) ఆవిరి అవడం, బాష్పీకరణ, బాష్పీభవనం 2.: ~я *мн.* (*испаря́ющееся вещество́*) పొగలు, ఆవిర్లు

испа́рина *ж* స్వేదం, చెమట

испари́ть(ся) *сов. см.* испаря́ть(ся)

испаря́ть, испари́ть (*вн.*) ఇగిరించు, ఆవిరి అయిపోవునట్లు చేయు

испаря́ться, испари́ться 1. (*обраща́ться в пар*) ఇగిరిపోవు, ఆవిరి అయిపోవు, ఆవిరి అగు, పరిశోషించు 2. *перен. разг.* అదృశ్యమగు, మాయమగు

испепели́ть *сов. см.* испепеля́ть

испепеля́ть, испепели́ть (*вн.*) భస్మం చేయు, భస్మాసురహస్తం ప్రయోగించు

испéчь *сов. см.* печь II

испéчься *сов. см.* пéчься I

исписáть(ся) *сов. см.* испи́сывать(ся)

испи́сывать, исписáть (*вн.*) 1. రాతతో నింపు (నింపివేయు); исписáть страни́цу పుట నిండా రాయు 2. *разг.* (*расходовать*) వెచ్చించివేయు, వాడివేయు; ~ мнóго бумáги బోలెడు కాగితం వాడివేయు; ~ весь карандáш పెన్సిల్ వాడివేయు (అరగ దీసివేయు)

испи́сываться, исписáться 1. అయిపోవు 2. *перен. разг.*: писáтель исписáлся రచయిత సృజనా (రచనా) శక్తి సన్నగిల్లింది

испитóй *разг.* కండ్లు లోతుకు పోయిన, కళ్ళు గుంటలు పట్టిన, బుగ్గలు పీక్కు పోయిన

исповéдовать *несов.* (*вн.*) 1. *тж. сов.* (*подвергать исповеди*) మనస్సు విప్పి చెప్పుకొన్నది విను 2. (*религию, учение и т.п.*) అనుసరించు; ~ ислáм ఇస్లాం మతాన్ని అనుసరించు; ~ христиáнство క్రిష్టియన్ మతాన్ని అనుసరించు

исповéдоваться *несов. и сов. рел.* మనస్సు విప్పి చెప్పుకొను, వెళ్లబోసుకొను

и́споведь *ж* వెల్లడింత, వెళ్లబోసుకోవడం, (తో) మనస్సు విప్పి చెప్పుకోవడం

исподлóбья *нареч.*: смотрéть ~ చిరచిరలాడు, చిరచిర (అనుమానంగా) చూచు

исподтишкá *нареч. разг.* గుప్తంగా, లోపాయికారీగా; дéйствовать ~ లోపాయికారీ పద్ధతిలో వ్యవహరించు; смея́ться ~ లోలోపల నవ్వు, పళ్లసందున నవ్వు

испокóн: ~ вéку (векóв) అనాదినుంచీ

исполи́н *м* అతి (మహా) కాయుడు

исполи́нск||ий 1. భీమ, మహా; ~ая фигýра భీముడు, భీమ (మహా) కాయుడు 2. (*исключительный по размеру*) బ్రహ్మాండమైన; ~ие плáны బ్రహ్మాండమైన పథకాలు

исполкóм *м* (исполни́тельный комитéт) కార్య నిర్వాహక వర్గం

исполнéни||е *с* 1. నెరవేర్చడం, సఫలం కావడం, సఫలీకృతం చేసుకోవడం (*осуществление*); నిర్వహణ, నిర్వర్తించడం, పాలించడం (*выполнение*); ~е дóлга విధి నిర్వహణ; ~е желáний కాంక్షలు సఫలం కావడం; ~е прикáза ఆజ్ఞ నిర్వర్తించడం (పాలించడం, నిర్వహించడం); вернýться к ~ю своих обя́занностей తన బాధ్యతలను కొనసాగించు; при ~и [служéбных] обя́занностей విధి నిర్వహణలో ఉండగా, డ్యూటీలో ఉండగా 2.: ~е пéсни పాట పాడడం; ~е рóли పాత్ర పోషణ, పాత్ర ధరించడం; ~е тáнца నృత్యం చేయడం

исполни́м||ый సాధ్యం; вáше желáние вполнé ~о మీ కాంక్ష సులభ సాధ్యం

исполни́тель *м* 1. నిర్వాహకుడు 2. పాత్రధారి, నటుడు (*актёр*); గాయకుడు (*певец*); నర్తకుడు (*танцор*); వాయిద్యకాడు (*музыкант*) ◇ судéбный ~ అమీనా, అమల్దారు

исполни́тельность *ж* ఆజ్ఞానువర్తనం

исполни́тельн||ый 1. నిర్వాహక, కార్యనిర్వాహక; ~ый óрган కార్యనిర్వాహక వర్గం; ~ая власть కార్యనిర్వాహక అధికారం 2. (*старательный*) పాటుపడే, శ్రద్ధగా పాటుబడే, ఆజ్ఞానువర్తి ◇ ~ый лист రిట్, కోర్టు ఆర్డరు

испóлнить *сов. см.* исполня́ть

испóлниться *сов. см.* исполня́ться 1—3

исполня́ть, испóлнить (*вн.*) 1. అమలు చేయు, నిర్వహించు, నెరవేర్చు; ~ обещáние వాగ్దానం అమలు చేయు; ~ обя́занности когó-л. а) ఒకరి విధి నిర్వహించు б) (*заменять*) ఒకరి బదులుగా విధి నిర్వహించు; бýдет испóлнено! చిత్తం!; ~ поручéние ఒప్పగించిన పని నిర్వర్తించు; ~ прикáз ఆజ్ఞ నిర్వర్తించు; ~ рабóту పనిచేయు; ~ свой долг తన విధి నిర్వహించు, తన ధర్మం పాటించు; ~ чьё-л. желáние ఒకరి కోరిక తీర్చు (నెరవేర్చు, సఫలం చేయు); ~ чью-л. прóсьбу ఒకరి అభ్యర్థన చెల్లించు 2. (*воспроизводить*) ధరించు, పోషించు, ప్రదర్శించు, అభినయించు (*роль*); వాయించు (*музыкальное произведение*); పాడు (*песню*); నృత్యం చేయు (*танец*); ~ гимн జాతీయ గీతం ఆలాపించు; ~ симфóнию స్వరమేళ చేయు

исполня́||ться, испóлниться 1. (*осуществляться*) నిజమగు, సఫలీకృతమొనర్చబడు (*о мечте*); తీర్చు (*о просьбе*) 2. (*о времени*) అగు, అయిపోవు; испóлнилось два гóда с тех пор, как он уéхал అతను వెళ్లిపోయి రెండేళ్లు అయింది 3. (*о возрасте*) నిండు; емý испóлнилось три гóда వాడికి మూడేళ్లు నిండాయి; тебé ещё не испóлнилось тридцатú лет నీకు ముప్పై ఏళ్లు నిండలేదు; ~ется сто лет со дня рождéния శతజయంతి జరుగుతుంది 4. *тк. несов.* (*воспроизводиться*) నటించబడు (*о пьесе*); వాయింపబడు (*о музыкальном произведении*)

исполня́ющий: ~ обя́занности ఆక్టింగ్, డిప్యూటీ; ~ обя́занности дирéктора ఆక్టింగ్ డైరెక్టరు; ~ обя́занности мини́стра డిప్యూటీ మంత్రి

испóльзование *с* వినియోగం, ఉపయోగపరచడం,

вéчь; ~ áтомной энéргии в мúрных цéлях శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం; ~ совремéнной тéхники ఆధునిక సాంకేతిక జ్ఞాన వినియోగం

испóльзованн||ый వినియోగింపబడిన, వెచ్చింపబడిన, వ్యర్థపు; ~ая водá వ్యర్థపు నీరు; быть ~ым ఖర్చు అగు

испóльзовать *несов. и сов.* (*вн.*) వినియోగించు [కొను], ఉపయోగించు, సద్వినియోగపరచు, ఉపయోగ పెట్టు, వెచ్చించు; ~ áтомную энéргию в мúрных цéлях అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించు; ~ свобóдное врéмя తీరిక[కాలాన్ని] సద్వినియోగం చేసుకొను; ~ инженéра по специáльности ఇంజనీరుని అతని వృత్తినిబట్టి సద్వినియోగం చేసుకొను; ~ слýчай అవకాశం తీసుకొను

испóртить(ся) *сов. см.* пóртить(ся)

испóрченн||ый 1. చెడిపోయిన, పాడైపోయిన (*поломанный*); కుళ్లిన, చెడిపోయిన (*о продуктах*); ~ый замóк చెడిపోయిన తాళం; ~ые зýбы పుప్పి (పాడైపోయిన) పళ్లు; ~ые отношéния విషమించిన సంబంధాలు; ~ые фрýкты కుళ్లిన పండ్లు 2. (*распущенный*) పాడైన, విపరీత; ~ый ребёнок పాడైన బిడ్డ; ~ый человéк భ్రష్టుడు, భ్రష్టాచారి

исправúтельно-трудов||óй: ~ые рабóты సంస్కరణాత్మక శ్రమ

исправúтельн||ый: ~ое заведéние బాలనేరస్తుల గృహం, రిఫర్మేటరీ

испрáвить(ся) *сов. см.* исправля́ть(ся)

исправлéни||е *с* 1. (*действие*) మరమ్మతు (*починка*); చక్కబెట్టడం 2. (*недостатков, ошибок*) సరిదిద్దుపాటు 3. (*поправка*) దిద్దు, సవరణ; вносúть ~я సవరణలు చేయు

исправля́ть, испрáвить (*вн.*) 1. (*чинить*) చక్క (బాగు) చేయు, చక్కపరచు, చక్కదిద్దు 2. (*ошибки, недостатки*) [సరి] దిద్దు, తీర్చిదిద్దు, సర్దుకొను, సవరించు; ~ харáктер స్వభావాన్ని తీర్చిదిద్దు

исправля́ться, испрáвиться బాగుపడు; సుష్ఠుపడు, బుద్ధి తెచ్చుకొను (*о человеке*)

испрáвност||ь *ж* పని చేయడం; в ~и పని చేస్తుంది

испрáвный 1. పనిచేసే స్థితిలో 2. (*старательный*) నిక్కచ్చి; ~ рабóтник నిక్కచ్చి మనిషి

испражнéни||е *с* 1. (*действие*) మల విసర్జన 2.: ~я *мн.* (*экскременты*) మలం

испражнúться *сов. см.* испражня́ться

испражня́ться, испражнúться మలం విసర్జించు

испрóбовать *сов.*: ~ все срéдства а) (*медицинские*) అన్ని మందులూ వాడు б) (*морального воздействия*) సామ దాన భేద దండోపాయాలు ప్రయోగించు

испýг *м* భయం, అదిరిపాటు, బెదురు; в ~е, с ~у భయోత్పాతంలో

испýганно *нареч.* భయంతో, బెదురుగా, అదిరిపాటుగా

испýганный 1. భయకంపితుడైన, భయచకితుడైన, భయనిర్విణ్ణుడైన 2. (*выражающий испуг*) భయపూరితమైన

испугáть(ся) *сов. см.* пугáть(ся)

испускáть, испустúть (*вн.*): ~ зáпах వాసన కొట్టు; ~ крик కేక వేయు; ~ лучú కిరణాలు ప్రసరించు; ~ послéдний вздох ప్రాణం (తుదిశ్వాస) విడుచు

испустúть *сов. см.* испускáть

испытáни||е *с* 1. పరీక్ష; ~е машúны యంత్ర పరీక్ష; я́дерные ~я అణు పరీక్ష; выдéрживать ~е పరీక్షకు తట్టుకొని నిలబడు; подвергáть ~ю పరీక్షకు పెట్టు 2.: ~я *мн.* (*экзамены*) పరీక్షలు; приёмные ~я ప్రవేశ పరీక్షలు 3. (*несчастье, невзгода*) పరీక్ష; переносúть тяжёлое ~е కఠిన పరీక్ష అనుభవించు

испы́танн||ый పరీక్షకు ఆగిన; ~ый врéменем కాల పరీక్షకు ఆగిన (నిలబడిన); ~ое срéдство చిట్కా, మంచి ఉపాయం

испытáтель *м* పరీక్షకుడు; лётчик-~ టెస్టు పైలట్

испытáтельный ప్రొబేషన్, ప్రయోగాత్మక; ~ полёт *ав.* ప్రయోగాత్మక (టెస్టు) యానం; ~ срок ప్రొబేషన్ కాలం

испытáть *сов. см.* испы́тывать

испытýющий: ~ взгляд శోధించే చూపు

испы́тывать, испытáть (*вн.*) 1. పరీక్షించు; ~ нóвую машúну కొత్త కారు పరీక్షించు; ~ самолёт విమానాన్ని టెస్ట్ చేయు; ~ свои сúлы తన తాహతును పరీక్షించుకొను; ~ чьё-л. терпéние ఒకరి ఓర్పును పరీక్షకు గురిచేయు 2. (*переживать, ощущать*) అనుభవించు, చెందు, పొందు, పడు; ~ рáдость సంతోషపడు, సంతోషం పొందు; ~ страх భయపడు; ~ чтó-л. на себé దేనినైనా స్వయంగా అనుభవించు; ~ недостáток в деньгáх డబ్బు కొరత అగు, ధనలోపం ఏర్పడు (అగు); ~ недостáток в рабóчей сúле కార్మికుల కొరత ఏర్పడు (కలుగు)

исслéдование *с* 1. పరిశీలన, పరిశోధన; అన్వేషణ

(*изыскание*); ~ Арктики ఆర్కిటిక్ మండలం అన్వేషణ; ~ косми́ческого простра́нства అంతరిక్ష అన్వేషణ; ~ кро́ви రక్త పరీక్ష[లు] 2. (*осмотр*) పరీక్ష, తనిఖీ; ~ больно́го రోగి పరీక్ష 3. (*научный труд*) విమర్శన, పరిశోధన రచన

иссле́дователь *м* పరిశోధకుడు, అన్వేషకుడు, జిజ్ఞాసువు

иссле́довательск||ий పరిశోధనా; ~ий институ́т పరిశోధనా (పరిశోధక) సంస్థ; ~ая рабо́та పరిశోధనా కృషి

иссле́довать *несов. и сов.* (*вн.*) 1. పరిశీలించు, పరిశోధించు; ~ зако́ны приро́ды ప్రకృతి నియమాలను పరిశీలించు (అధ్యయనం చేయు); ~ пробле́му సమస్యను పరిశీలించు 2. (*осматривать, обследовать*) పరీక్షించు, పరికించు; ~ ме́стность స్థానాన్ని (ప్రదేశాన్ని) పరీక్షించు (చూచు); ~ страну́ దేశాన్ని అన్వేషించు

и́сстари *нареч.* అనాదినుంచి; ~ ведётся ఇది పాత ఆచారం, ఇది పురాతనాచారం

исступле́ние *с* ఉన్మత్తత; приходи́ть в ~ ఉన్మత్తుడగు

исступлённый 1. (*крайне возбуждённый*) ఉద్రిక్తమైన 2. (*необузданный*) ఉన్మత్త, మైమరచి పోయే, ఒళ్లెరగని; ~ восто́рг ఉన్మత్తానందం, ఆనంద తన్మయత్వం, ఒళ్లెరగని ఆనందం; ~ гнев వెర్రి (పిచ్చి) కోపం

иссуша́ть, иссуши́ть (*вн.*) 1. ఎండబెట్టు, ఆరబెట్టు 2. *перен.* హరించివేయు

иссуши́ть *сов. см.* иссуша́ть

иссяка́ть, исся́кнуть 1. (*высыхать*) ఇంకి (ఇరిగి) పోవు 2. *перен.* (*исчерпываться*) అయిపోవు, సన్నగిల్లు, తరిగిపోవు; запа́сы исся́кли నిల్వలు అయిపోయాయి (తరిగిపోయాయి); терпе́ние его́ исся́кло అతని ఓర్పు సన్నగిల్లింది (నిండుకుంది); энтузиа́зм исся́к ఉత్సాహం సన్నగిల్లింది

исся́кнуть *сов. см.* иссяка́ть

истек||а́ть, истéчь గతించు, అంతమైపోవు; вре́мя ~а́ет కాలం గడచిపోతోంది; вре́мя ~ло́, срок истёк కాలం అంతమైంది, గడువు అయిపోయింది

исте́кш||ий గడిచిన, పోయిన; в ~ем году́ పోయిన సంవత్సరంలో; за ~ее вре́мя గడిచిన కాలంలో

исте́рзанн||ый (*измученный*) కృంగిన, కృంగిపోయిన; ~ая душа́ కృంగిపోయిన మనస్సు

истерза́||ть *сов.* (*вн.*) 1. (*изранить*) క్షతగాత్రుని చేయు 2. (*измучить*) కృంగచేయు, క్షోభపెట్టు, మనస్సు పాడుచేయు; меня́ ~ли сомне́ния అనుమానాలతో నా మనస్సు విలవిలలాడింది

истерза́ться *сов.* మనస్సు పాడు చేసుకొను, దిగులు చెందు

исте́рик||а *ж* మూర్ఛ, కాకి సొమ్మ, ఫిట్సు; впада́ть в ~у మూర్ఛ పోవు

истери́ческ||ий 1. మూర్ఛ; ~ий припа́док మూర్ఛ, ఫిట్సు 2. (*страдающий истерией*) ఉన్మత్తావేశంగల; ~ая же́нщина ఉన్మత్తావేశంగల స్త్రీ

истери́я *ж мед.* అపస్మారం, హిస్టీరియా, మూర్ఛ, ఈడ్పురోగం ◇ вое́нная ~ యుద్ధోన్మాదం

исте́ц *м юр.* ఫిర్యాది దావాదారు, దావావేసేవాడు

истече́ни||е *с*: по ~и сро́ка కాలదోషం పట్టిన తరువాత, గడువు అయిపోయిన తరువాత

истéчь *сов. см.* истека́ть

и́стин||а *ж* సత్యం (*тж. филос.*); నిజం, నిజానిజాలు; абсолю́тная ~а పరమ సత్యం; объекти́вная ~а వస్తుపర సత్యం; относи́тельная ~а సాపేక్ష సత్యం; в э́том есть до́ля ~ы దానిలో రవ్వంత సత్యం వుంది, దానిలో నిజలేశం వుంది ◇ изби́тая ~а లోకరూఢి (స్వయంసిద్ధ) సత్యం; свята́я ~а పవిత్ర సత్యం

и́стинн||ый 1. నిజ[మైన], యథార్థ, వాస్తవ, సిసలైన; ~ый смысл నిజార్థం; ~ый хара́ктер నిజ స్వరూపం; ~ая причи́на నిజమైన కారణం; ~ое зна́ние నిజమైన (సిసలైన) జ్ఞానం; ~ое положе́ние веще́й యథార్థ (నిజమైన) పరిస్థితి 2. (*настоящий, несомненный*) నిజమైన; ~ый друг నిజమైన మిత్రుడు

истлева́ть, истле́ть 1. (*сгнивать*) చీకిపోవు 2. (*сгорать*) బూడిద అగు

истле́ть *сов. см.* истлева́ть

исто́к *м* 1.: ~ реки́ నదీ మూలం, నదియొక్క ఉత్పత్తి స్థానం 2. *перен.* ప్రారంభం, మూలం

истолкова́ние *с* 1. (*действие*) వ్యాఖ్యానించడం, విశదీకరించడం 2. (*объяснение*) వ్యాఖ్య, భాష్యం; непра́вильное ~ వికృతార్థం, వికృత (తప్పుడు) వ్యాఖ్య (భాష్యం)

истолкова́ть *сов. см.* истолко́вывать

истолко́вывать, истолкова́ть (*вн.*) వ్యాఖ్యానించు, విశదీకరించు

истоло́чь *сов. см.* толо́чь

исто́ма *ж* బడలిక, ఆయాసం

истоми́ть *сов.* (*вн.*) వేసరిల (అలియ) జేయు

истоми́ться *сов.* వేసారు, సొలిపోవు, అలిసిపోవు; ~ в

ожидáнии чегó-л. దేనికోసమైనా నిరీక్షణతో విసిగి వేసారి పోవు; ~ от жáжды దప్పికతో సొమ్మసిల్లు

истопи́ть *сов.* *(вн.)* పొయ్యి రాజేయు

истопни́к *м* స్టోకరు, బొగ్గ సేవాడు

истóрик *м* చిత్రకారుడు

истори́ческ||ий *в разн. знач.* చరిత్ర, చారిత్రక, చరిత్రాత్మక[మైన]; ~ий процéсс చారిత్రక క్రమం; ~ий ромáн చారిత్రక నవల; ~ий факт చారిత్రక ఘటన; ~ая дáта చరిత్ర దినం, చరిత్రాత్మకమైన రోజు; ~ая наýка చరిత్ర శాస్త్రం; ~ое исслéдование చారిత్రక పరిశోధన; ~ое лицó చరిత్రాత్మక (చరిత్రకు సంబంధించిన) వ్యక్తి; ~ое решéние చరిత్రాత్మక నిర్ణయం; ~ое собы́тие చారిత్రక ప్రాముఖ్యంగల ఘటన

истóри||я *ж* 1. చరిత్ర; ~я общéственного развúтия సామాజిక అభివృద్ధి చరిత్ర; всеми́рная ~я ప్రపంచ చరిత్ర 2. *(совокупность фактов)* చరిత్ర, కథ; ~я егó жи́зни అతని జీవిత కథ 3. *(рассказ)* కథ 4. *разг.* *(происшествие, случай)* సంఘటన; неприя́тная ~я దుస్సంఘటన; попадáть в ~ю చిత్రమైన పరిస్థితిలో చిక్కుకొను; с ним случи́лась забáвная ~я అతని విషయంలో ఒక తమాషా ఘటన జరిగింది

истосковáться *сов.* *разг.* (по *дт.*): ~ без родны́х и знакóмых బంధువులూ, పరిచితులూ లేక చాలా బెంగపెట్టుకొను; ~ по роднóму крáю స్వదేశం (స్వప్రాంతం) గురించి తపనపడు (బెంగపెట్టుకొను)

истóчник *м* 1. ఊట, చలమ; నీటిబుగ్గ *(родник)*; минерáльный ~ మినరల్ నీటిబుగ్గ 2. *перен.* మూలం, మూలాధారం; ~ существовáния జీవన మూలాధారం, జీవనోపాధి; ~и сырья́ ముడిపదార్థాల నిధులు (మూలాధారాలు); из достовéрных ~ов నమ్మదగిన ఆధారాలనుంచి ◇ рабóта напи́сана по ~ам మూలాధారాల సాయంతో కూర్చిన రచన

истощáть, истощи́ть *(вн.)* 1. గాసిల జేయు, వేసరిలజేయు; ~ зéмлю భూమిని పేదవడ (నిస్సారం) జేయు; ~ органи́зм శరీరాన్ని బడల (గాసిల) జేయు 2. *(исчерпывать)* వాడివేయు, ఖర్చుపెట్టివేయు, ఖాళీ చేయు; ~ ресýрсы నిధులను వాడివేయు (ఖాళీచేయు); ~ чьё-л. терпéние ఒకరి ఓర్పు హరించు (నశింప జేయు)

истощá||ться, истощи́ться 1. (*о почве*) శుష్కించు, నిస్సారమగు 2. *перен.* *(иссякать)* అడుగంటు, తెగబారు, కరగు; у меня́ терпéние ~ется నా ఓపిక నశిస్తోంది (అడుగంటుతోంది)

истощéние *с* 1. *(изнурение)* నిస్త్రాణ, డీలు, శోష 2. *(потеря плодородия)* నిస్సారం 3. *(уменьшение, исчезновение)* అయిపోవడం, ఒట్టిపోవడం

истощённый 1. నిస్త్రాణ చెందిన, శోషించిన, డీలాపడిన; [имéть] ~ вид నిస్త్రాణగా కనపడు; ~ человéк అర్భకుడు 2. (*о почве*) నిస్సారమైన

истощи́ть(ся) *сов. см.* истощáть(ся)

истрáтить(ся) *сов. см.* трáтить(ся)

истреби́тель *м* *(самолёт)* డిస్ట్రాయర్, విధ్వంసక విమానం

истреби́тельн||ый 1. విధ్వంసక, వినాశకర; ~ая войнá వినాశకర యుద్ధం 2. *ав.* విధ్వంసక, పోరాట

истреби́ть *сов. см.* истребля́ть

истреблéние *с* నాశ[న]ం, హతమార్చడం, సంహారం, ఘాతం

истребля́ть, истреби́ть *(вн.)* నశింప (నాశనం) చేయు, హతమార్చు

истрепáть *сов. см.* трепáть 2

истрепá||ться *сов. разг.*: вéщи ~лись బట్టలు చినిగి (చిరిగి) పోయాయి; кни́га ~лась పుస్తకం చినిగి పోయింది

истукáн *м* *(изваяние)* విగ్రహం, పూజా ప్రతిమ ◇ стоя́ть как ~ *разг.* а) *(совершенно неподвижно)* కొయ్యబారి (కొరడుబారి) పోవు б) *(ничего не понимая)* తికమకై పోవు

и́стый నిజమైన, సిసలైన, అచ్చమైన; ~ охóтник సిసలైన (అచ్చమైన) వేటగాడు

истязáни||е *с* 1. *(действие)* హింస, చిత్రహింస 2.: ~я *мн.* *(мучения)* హింసలు

истязáтель *м* హింసకుడు

истязáть *несов.* *(вн.)* హింసించు, చిత్రహింసలు పెట్టు

исхóд *м* 1. *(способ разрешить затруднение)* మార్గం, దారి 2. *(результат)* ఫలితం, పర్యవసానం; ~ бóя యుద్ధ ఫలితం; ~ соревновáния పోటీ ఫలితం 3. *(окончание, конец)* అంతం, సమాప్తి, ముగింపు; день на ~е పొద్దువాలిపోతోంది ◇ быть на ~е ఉడిగి పోవు, సన్నగిలిపోవు (*о силах*); నిండుకొను (*о запасах*)

исходи́||ть I *сов.* *(вн.)* అంతటా తిరుగు; я ~л весь гóрод పట్టణమంతా కలతిరిగాను

исхо||ди́ть II *несов.* 1. (от *рд.*, из *рд.*; *происходить, иметь своим источником*) (నుంచి, దగ్గరనుంచి) వచ్చు; свéдения исхóдят из вéрных

источников సమాచారం విశ్వసనీయమైన ఆధారంనుంచి వచ్చింది 2. (из *рд.*; *основываться*) (దేనినుంచి అయినా) బయల్దేరు, (పై, మీద) ఆధారపడు; я ~жу из того́, что... నేను దేనిపైన (ఏ అంశంపైన) ఆధారపడి చెప్తున్నానంటే...; ~дя́ из э́того కనుక, అందుచేత, కాగా

исходи́ть III, изойти́ (*тв.*): ~ кро́вью రక్తస్రావంతో చనిపోవు; ~ слеза́ми హృదయ విదారకంగా విలపించు

исхо́дн||ый ప్రారంభక; ~ый пункт ప్రారంభక అంశం; ~ое положе́ние విషయానికి నాంది, ప్రతిపాదనకు నాంది (మూలం)

исхуда́лый చిక్కిపోయిన, అపుష్టమైన, సారపు

исхуда́ть *сов.* చిక్కిపోవు

исцара́пать *сов.* (*вн.*) రక్కు

исцара́паться *сов.* గీరుకొను

исцеле́ние *с* (*выздоровление*) కోలుకోవడం, స్వస్థత చెందడం

исцели́ть(ся) *сов. см.* исцеля́ть(ся)

исцеля́ть, исцели́ть (*вн.*) కుదుర్చు, నయం చేయు, స్వస్థపరచు

исцеля́ться, исцели́ться నయమగు స్వస్థత చెందు, రోగవిముక్తుడగు

исчеза́||ть, исче́знуть 1. అంతరించి (అంతర్ధానమై) పోవు, మాయమైపోవు, గాలికి కొట్టుకుపోవు, గాలిలో కలిసిపోవు; э́тот вид живо́тного ~ет ఈ జంతు జాతి అంతరించిపోతోంది; боль исче́зла నొప్పి మాయమైపోయింది; страх исче́з భయం మాయమైపోయింది; тума́н ~ет పొగ గాలిలో కలిసిపోతోంది 2. (*скрываться из виду, из поля зрения*) మాయమగు, అదృశ్యమగు; ~ть в толпе́ గుంపులో కలిసిపోవు అదృశ్యమగు

исчезнове́ние *с* మాయం, మటుమాయం, అదృశ్యమవడం

исче́знуть *сов. см.* изчеза́ть

исче́рпать *сов. см.* исче́рпывать

исче́рпывать, исче́рпать (*вн.*) 1. ఖర్చు (జాడా) చేయు; ~ все возмо́жности అన్ని ప్రయత్నాలూ చేసి వేయు; ~ сре́дства డబ్బు ఖర్చుచేయు; вре́мя исче́рпано వ్యవధి అయిపోయింది, కాలం వ్యయమైంది 2. (*доводить до конца, разрешать*) పరిష్కరించు, పూర్తి అగు; вопро́с исче́рпан సమస్య పరిష్కరింపబడింది; програ́мма исче́рпана కార్యక్రమం పూర్తి అయింది

исче́рпывающ||ий సమగ్ర (*полный*); సవివర' వివరణతో కూడిన (*подробный*); ~ее доказа́тельство సమగ్ర (వివరణతో కూడిన) నిరూపణ; ~ие све́дения సమగ్ర సమాచారం

исчисле́ние *с* 1. సంఖ్యానం, గణన[ం] 2. *мат.* కలన గణితం

исчи́слить *сов. см.* исчисля́ть

исчисля́ть, исчи́слить (*вн.*) గణించు, లెక్క వేయు

исчисля́||ться *несов.* లెక్కవేయబడు, చేరుకొను; убы́тки ~ются десятью́ ты́сячами рубле́й నష్టాలు పది వేల రూబుళ్లకు చేరుకున్నాయి

ита́к *союз* ఈవిధంగా; ~, вопро́с решён ఈవిధంగా విషయం పరిష్కారమైంది

италья́нец *м* ఇటాలియన్, ఇటలీ దేశస్తుడు

италья́нский ఇటాలియన్; ~ язы́к ఇటాలియన్ భాష

и т. д. (и так да́лее) వగైరా, ఇత్యాది, మొదలైనవి

ито́г *м* 1. మొత్తం, బేరీజు, వెరసి; подводи́ть ~ బేరీజు వేయు, సంగ్రహించు 2. (*результат*) ఫలితం; ~ многоле́тнего труда́ చాలా సంవత్సరాల కృషి ఫలితం ◇ в ~е ఫలితంగా

итого́ *нареч.* మొత్తం, వెరసి, మొత్తంమీద; ~ де́сять рубле́й మొత్తంమీద (వెరసి) పది రూబుళ్లు

и т. п. (и тому́ подо́бное) వగైరా, మొదలైనవి, ఇత్యాదులు

их *мест.* 1. *рд. от* они́ వారి, వాళ్ల (*о людях*); వాటి (*о животных и предметах*) 2. *вн. от* они́ వారిని, వాళ్లని (*о людях*); వాటిని (*о животных и предметах*) 3. *притяж.* వారి, వాళ్ల; их кни́ги వారి (వాళ్ల) పుస్తకాలు; э́то их кни́ги ఈ పుస్తకాలు వాళ్లవి; на́ша ко́мната ме́ньше, чем их మా గది వాళ్ల దానికంటె చిన్నది

ихтио́лог *м* ఇక్తియోలజిస్టు, మత్స్య శాస్త్రజ్ఞుడు

ихтиоло́гия *ж* ఇక్తియోలజీ, మత్స్య శాస్త్రం

иша́к *м* గాడిద, గర్దభం

ище́йка *ж* 1. జాగిలం 2. *перен. презр.* (*сыщик*) పోలీసు జాగిలం

ию́л||ь *м* జూలై; в ~е జూలైలో

ию́льский జూలై; ~ день జూలై రోజు

ию́н||ь *м* జూన్; в ~е జూన్‌లో

ию́ньский జూన్; ~ день జూన్ రోజు

йод *м* అయొడీను; настóйка ~а టింక్చర్ అయొడీన్

йóт||а *ж* లేశం, రవంత, పిసరంత; ни на ~у పిసరంత కూడా లేదు; положéние ни на ~у не изменилось పరిస్థితులు పిసరంత కూడా మారలేదు

К

к, ко *предлог* (*дт.*) **1.** (*при обозначении направления, приближения*) కు, దగ్గర[కు]; к юго-востóку ఆగ్నేయ దిశకు (దిశగా); к немý пришёл друг అతని దగ్గరకు మిత్రుడొకడు వచ్చాడు; письмó к дрýгу మిత్రునికి రాసిన ఉత్తరం; идти́ к врачý డాక్టరు దగ్గరకు వెళ్ళు; направля́ться к рекé నది దగ్గరకు వెళ్ళు **2.** (*при обозначении соприкосновения*) కు; прибивáть таблúчку к двéри తలుపుకు ప్లేటు తగిలించు; прислоня́ться к стенé గోడకు ఆనుకొను; приставáть к бéрегу ఒడ్డు చేరుకొను **3.** (*при обозначении добавления, присоединения*) కు, లో; прибавля́ть три к пяти́ అయిదుకు మూడు కలుపు; прибавля́ть к раствóру вóду ద్రావణానికి నీళ్ళ కలుపు; примыкáть к какóй-л. пáртии ఒక పక్షానికి (పార్టీకి) అనుబంధించి వుండు; присоединя́ться к чьемý-л. мнéнию ఒకరి అభిప్రాయంలో పాలుపంచుకొను **4.** (*при указании срока*) కు, కల్లా; к десяти́ часáм పది గంటలకు, పదింటికి; к концý мéсяца నెల ఆఖరికల్లా, నెలాఖరుకు; к пéрвому января́ జనవరి ఒకటవ తేదీకి (ఒకటికి); к утрý ఉదయానికి **5.** (*при обращении*) కు; к грáжданам పౌరులకు; обращáться к комý-л. ఒకరికి దరఖాస్తు చేయు, ఒకరిని ప్రార్థించు **6.** (*при обозначении побуждения, мотива действия*) కు; готóвиться к экзáменам పరీక్షకు కూర్చొను; стреми́ться к знáниям జ్ఞానం ఆకాంక్షించు **7.** (*при указании на назначение*) కి, కొరకు, కోసం; к зáвтраку ఉదయం భోజనం కోసం; к обéду డిన్నరుకి; пýговицы к плáтью ఫ్రాకుకి గుండీలు; подáрок ко дню рождéния జన్మదిన కానుక; к столéтию со дня рождéния శతజయంతికి, శతజయంతిని పురస్కరించుకుని **8.** (*по отношению к*) పట్ల; любóвь к рóдине మాతృదేశం పట్ల ప్రేమ; он добр к ней అతను ఆమెపట్ల ఆదరాభిమానాలు (ప్రేమాభిమానాలు) చూపుతాడు; питáть нéнависть к комý-л. ఒకరిపట్ల ద్వేషం కలుగు **9.** (*в наречных сочетаниях*): лицóм к лицý ముఖా ముఖి; плечóм к плечý భుజం భుజం కలిపి ◇ к всеóбщему удивлéнию అందరికి ఆశ్చర్యం కలిగేలాగ (కలిగించేలా); к моемý стыдý నాకు యిది సిగ్గు కలిగించే విషయం; к несчáстью దురదృష్టవశాత్తూ; к примéру ఉదాహరణకు; к слóву అన్నట్టు, మాట వరుసకు; к сожалéнию దురదృష్టవశాత్తూ; к счáстью అదృష్టవశాత్తూ; к томý же దీనికితోడు, అదేకాక; к чемý он э́то сказáл? అతను దాన్ని ఎందుకు (దేనికోసం) చెప్పాడు?; э́то к лýчшему ఇది మేలు[కోసం], ఇది మంచిది (మంచికోసం); э́то ни к чемý ఇది లాభం లేదు; ఇది నిష్ప్రయోజనం

кабал||á *ж* కట్టుబానిస వ్యవస్థ, దాస్యం; быть в ~é у когó-л. ఒకరి దాస్యంలో వుండు, ఒకరికి కట్టుబడి వుండు

кабáльн||ый: ~ый договóр బంధించే ఒప్పందం; ~ая зави́симость దాస్యం; ~ые услóвия కట్టివేసే షరతులు

кабáн *м* **1.** (*дикая свинья*) అడవి పంది, ఏకలం, ఏకలీడు **2.** (*самец домашней свиньи*) పోతు పంది, పోత్రి

кабачóк *м* (*плод*) సొరకాయ

кáбель *м* కేబుల్, తంతి; телегрáфный ~ టెలిగ్రాఫ్ కేబుల్ (తంతి); телефóнный ~ టెలిఫోన్ కేబుల్; подвóдный ~ జలాంతర్గత కేబుల్ (తంతి)

каби́на *ж* అర, గది; ~ грузовикá లారీ డ్రైవరు అర; ~ ли́фта లిఫ్టు అర; ~ самолёта విమానపు అర (కాబిన్); ~ телефóна-автомáта టెలిఫోన్ బూత్; ~ для голосовáния వోటు వేసే బూత్; душевáя ~ షవర్ [స్నానం చేసే] గది

кабинéт *м* **1.** కచేరీ గది, ఆఫీసు; ~ дирéктора డైరెక్టరు ఆఫీసు గది; рабóчий ~ అధ్యయన (కచేరీ) గది; физи́ческий ~ ఫిజిక్సు గది; хирурги́ческий ~ సర్జరీ గది **2.** (*правительство*) మండలి; ~ министрóв మంత్రి మండలి

каблýк *м* మడమ; высóкий ~ ఎత్తు మడమ ◇ быть под каблукóм у когó-л. *разг.* ఒకరి పిడికిట్లో వుండు

кавалéр I *м* **1.** (*в танцах*) [డాన్సు] పార్ట్నరు **2.** *разг.* (*поклонник*) అభిమాని

кавалéр II *м* (*награждённый орденом*) గ్రహీత; ~ трёх орденóв మూడు బిరుదుల గ్రహీత

кавалери́йский అశ్విక

кавалери́ст *м* అశ్వికుడు

кавале́рия *ж* అశ్విక దళం (సైన్యం), తురంగ (హయ) బలం

ка́верз||а *ж разг.* తక్కిడిబిక్కిడి, మోసం; устра́ивать ~у кому́-л. ఒకరిని తక్కిడిబిక్కిడి (మోసం) చేయు

ка́верзный *разг.* 1. యక్ష; ~ вопро́с యక్ష ప్రశ్న 2. (*коварный*) కుటిల; ~ челове́к కుటిలుడు

кавка́зец *м* కకేషియన్ [వాడు]

кавка́зский కకేషియన్; Кавка́зский хребе́т కకేషియన్ పర్వత శ్రేణి

кавы́чк||и *мн.* (*ед.* кавы́чка *ж*) కొటేషన్ గుర్తులు (మార్కులు); ста́вить ~и కొటేషన్ గుర్తులు పెట్టు ◇ в ~ах *ирон.* కొటేషన్ మార్కుల్లో

ка́дка *ж* పీపా, తొట్టె

кадр *м* దృశ్యం, ఫొటో

ка́дровый: ~ офице́р కెరియర్ ఆఫీసరు; ~ рабо́чий అనుభవంగల (నియత, దీర్ఘ కాలంగా పనిచేసే) కార్మికుడు

ка́др||ы *мн.* 1. సిబ్బంది, కార్యకర్తలు, కేడర్లు; парти́йные ~ы పార్టీ కార్యకర్తలు (కేడర్లు); подбо́р ~ов సిబ్బంది ఎంపిక [చేయడం]; отде́л ~ов సిబ్బంది విభాగం 2. *воен.* సైన్య విభాగం (సిబ్బంది)

каду́шка *ж* చిన్న పీపా, తొట్టె

кады́к *м* గొంతు ముడి, కంఠ మణి

каёмка *ж* పేటంచు

каждодне́вный రోజువారీ, దిన, దైనందిన

ка́жд||ый *мест.* 1. ప్రతి; ~ый день ప్రతి రోజు, రోజూ; ~ый раз ప్రతి సారి, ప్రతి మారు; ~ый челове́к ప్రతివాడు; ~ые два дня ప్రతి రెండు రోజులకూ, రోజు విడిచి రోజు; ~ую ночь అనురాత్రము; в ~ый дом ఇంటింటికీ 2. *в знач. сущ. м* ప్రతివాడు, ప్రతి ఒకడు; э́то ~ому поня́тно ఇది ఎవరికైనా అర్థమవుతుంది; от ~ого по спосо́бностям, ~ому по труду́ ప్రతి ఒకరినుంచీ అతని సామర్థ్యాన్నిబట్టి, ప్రతి ఒకరికీ అతని పనినిబట్టి; ~ому (*о людях*) తలా, తల ఒక్కంటికి ◇ на ~ом шагу́ అడుగడుగున, అడుగడుగునకు

ка́жется *см.* каза́ться 3

ка́жущийся అనిపించే, కనిపించే

каза́к *м* కోసక్

каза́лось *см.* каза́ться 4

каза́рма *ж* బారకాసు

каза́ться, показа́ться 1. (*тв.; выглядеть*) అగపడు, కనిపించు; он ка́жется моло́же свои́х лет తన వయస్సుకంటె చిన్నవాడుగా కనిపిస్తాడు; он ка́жется у́мным తెలివైనవాడు అనిపిస్తున్నాడు; она́ ка́жется ребёнком ఆమె చిన్న పాపలాగా కనిపిస్తుంది; э́то мо́жет показа́ться стра́нным ఇది విచిత్రంగా కనిపించవచ్చు (తోచవచ్చు), ఇది మీకు విచిత్రం అనిపించవచ్చు 2. *безл.* (*дт.; представляться*) అనుకొను; мне ка́жется, что он пришёл అతను వచ్చాడని అనుకున్నాను 3. ка́жется *в знач. вводн. сл.*: он, ка́жется, уже́ прие́хал అతను వచ్చాడట; я, ка́жется, не опозда́ла నేను ఆలస్యం కాలేదనుకుంటున్నాను; ка́жется, бу́дет дождь వర్షం వచ్చేటట్లుగా వుంది 4. каза́лось *в знач. вводн. сл.*: каза́лось, он вот-во́т упадёт అతను పడతాడని అనిపించేది; каза́лось бы ఉన్నట్టు అనిపించు; каза́лось бы, э́то о́чень легко́ [сде́лать] ఇది సులువుగా ఉన్నట్లు అనిపిస్తుంది

каза́х *м* కజాహ్‌వాడు

каза́хский కజాహ్; ~ язы́к కజాహ్ భాష

каза́цк||ий కోసక్; ~ая са́бля కోసక్ కత్తి

каза́ч||ий కోసక్; ~ья стани́ца కోసక్ గ్రామం

казема́т *м* జైలు సెల్, జైలు (ఖైదు) కొట్టు (ఖానా)

казённ||ый 1. *уст.* ప్రభుత్వ; ~ое иму́щество ప్రభుత్వ ఆస్తి; на ~ый счёт ప్రభుత్వ (ఆఫీసు) ఖర్చుతో (ఖర్చుమీద) 2. *перен.* (*бюрократический*) బ్యూరాక్రటిక్

казна́ *ж* ఖజానా, భాండారం; госуда́рственная ~ ప్రభుత్వ ఖజానా

казначе́й *м* కోశాధికారి

казначе́йство *с* ఖజానా, భాండారం

казни́ть *несов. и сов.* (*вн.*) ఉరితీయు (*вешать*); కాల్చివేయు (*расстреливать*)

казнь *ж*: сме́ртная ~ మరణశిక్ష, ప్రాణదండన; пригова́ривать к сме́ртной ка́зни మరణశిక్ష విధించు

кайма́ *ж* అంచు

как 1. *нареч. вопр.* ఎలా, ఎలాగు; ఏమిటి (*о названии, имени*); ~ вас зову́т?, ~ ва́ше и́мя? మీ పేరేమిటి?, మీ పేరు?; ~ ва́ше здоро́вье? మీ ఆరోగ్యం ఎలా వుంది?; ~ вы пожива́ете? మీరు కులాసాగా ఉన్నారా?; ~ же э́то произошло́? ఇది ఎలా జరిగింది?; ~ он э́то сде́лал? అతను దాన్ని ఎలాగు చేశాడు?; ~ называ́ется э́тот го́род? ఇది ఏ ఊరు?; ~ мне добра́ться до це́нтра го́рода? నేను పట్టణ సెంటర్‌కు ఎలా వెళ్లాలి?, పట్టణం సెంటరుకు దారి ఏది? 2. *нареч. опред.* (*в воскл. предложениях*): ~ жаль! అయ్యో పాపం!; ~ краси́во! ఎంత బాగుంది!; ~ вам не сты́дно! మీకు సిగ్గు వేయడం లేదూ! 3. *нареч. относ.* ఎంత, అంత; е́сли бы вы зна́ли, ~ он уста́л! అతనికి ఎంత అలసట వచ్చిందో మీకు

తెలిసి వుంటే 4. *нареч. образа действия* అలా[గు]; вот ~ э́то на́до де́лать ఇది అలాగే చేయాలి 5. *нареч. времени*: когда́ ты пойдёшь в кино́? — Как ко́нчу рабо́ту నువ్వు సినిమాకు ఎప్పుడు వెళ్తావు? — పని పూర్తి చేశాక వెళ్తాను 6. *частица* ఏమిటి; ~, ра́зве уже́ двена́дцать? ఏమిటి, అప్పుడే పన్నెండు గంటలైందే? 7. *союз сравн.* అట్టు, అట్లు, లాగా, వలె, లాంటి, బాపతు; ~ всегда́ మామూలుగా, ఎప్పటిలాగా; ~ и ра́ньше మునుపటి లాగా; бе́лый ~ полотно́ పాలలా[గ] తెల్లగా వుంది (*букв.* как молоко́); он поступи́л, ~ вы сказа́ли మీరు చెప్పినట్లు అతను చేశాడు; тако́й писа́тель, ~ он అతని లాంటి (బాపతు) రచయిత 8. *союз* (*в качестве*) గా; ~ врач я сове́тую вам е́хать на юг మీరు దక్షిణానికి వెళ్లాలని నేను డాక్టరుగా మీకు సలహా ఇస్తున్నాను (చెబుతున్నాను) 9. *союз*: ~ не (*кроме*) తప్ప; кто же э́то сде́ласт, ~ не вы? మీరు తప్ప ఇది ఎవరు చేస్తారు? 10. *союз* (*когда*) గానే, అప్పుడు, అక; ~ ко́нчу рабо́ту, так и приду́ పని పూర్తి చేశాక వస్తాను; ~ уви́дишь его́, переда́й приве́т అతన్ని చూసినప్పుడు (కలుసుకుంటే) అడిగినట్టు చెప్పండి; ~ то́лько он пришёл అతను రాగానే 11. *союз* (*в составе сложных союзов*): в то вре́мя ~ అప్పుడు; по́сле того́, ~ అనంతరం, తరువాత; по́сле того́, ~ мы прие́хали в Москву́ మేము మాస్కోకు వచ్చిన తరువాత, మాస్కోకు మా రాక అనంతరం; с тех пор ~ అప్పటినుంచి 12. *союз* (*что*): я ви́дел, ~ она́ пришла́ ఆమె రావడం నేను చూశాను ◇ ~ бу́дто నట్టు; де́лайте вид, ~ бу́дто вы ничего́ не зна́ете మీకు ఏమీ తెలియనట్టు (ఎరగనట్టుగా) నటించండి; ~ бы то ни́ было ఎలాగైతే అలా కానీయండి, [ఏది] ఏమైనాసరే; ~ вдруг అకస్మాత్తుగా; ~ ви́дно అనిపిస్తోంది, కనిపిస్తోంది; ~ знать ఎవరికి తెలుసు; ~ когда́ ఖచ్చితంగా చెప్పలేం; ~ мо́жно скоре́е వీలైనంత సాధ్యమైనంత త్వరగా; ~ наприме́р ఉదాహరణకు; ~ раз а) (*точно, именно*) సరిగ్గా б) (*впору, в самый раз*) సరిపోవు; ~ сказа́ть ఏదైనా జరగవచ్చు (కావచ్చు); ~..., так и... కూడా; ~ а́рмия, так и флот సైన్యమూ, నౌకా దళాలూ కూడా; бою́сь, ~ бы он не заблуди́лся అతను దారి తప్పవచ్చు

ка́к-либо *нареч. см.* ка́к-нибудь 1

ка́к-нибудь *нареч.* 1. (*тем или иным способом*) ఏదో విధంగా; нам на́до ~ добра́ться домо́й ఏదో విధంగా ఇంటికి చేరాలి (చేరుకోవాలి) 2. *разг.* (*небрежно*) ఎలా పడితే అలా; он всё де́лает ~ అతను అన్నిటినీ ఎలా పడితే అలా చేస్తాడు 3. *разг.* (*когда-нибудь*) ఎప్పుడో ఒకప్పుడు, ఒకసారి; заходи́те к нам ~ ఎప్పుడో ఒకసారి మాదగ్గర[కు] రండి

како́в *мест.* 1. *вопр.* ఏమిటి?; ~ он собо́й? అతను ఎలా వున్నాడు (అనిపిస్తాడు)?; каковы́ результа́ты? ఫలితాలు ఏమిటి? 2. *опред.* ఇది, ఇవి; вот каково́ положе́ние పరిస్థితి ఇది (ఇలా వుంది) 3. *относ.* ఎలా; я не зна́ю, ~ э́тот челове́к మనిషి ఎలా వున్నాడో (వున్నదీ) నాకు తెలియదు

каково́ *нареч. разг.*: ~ мне э́то слы́шать? ఇది వినడానికి నాకు ఎలా వుందనుకున్నారు?

как||о́й *мест.* 1. *вопр.* ఏ, ఏది; ~о́е сего́дня число́? ఈ వేళ ఏ తేదీ?; ~у́ю кни́гу ты чита́ешь? నీవు ఏ పుస్తకం చదువుతున్నావు?; ~а́я из э́тих книг вам бо́льше нра́вится? ఈ పుస్తకాలలో మీకు ఏది ఇష్టం? 2. *опред.* ఎంత; ~о́й краси́вый го́род! ఎంత అందమైన నగరం!; ~о́й он сообрази́тельный! ఎంత తెలివైనవాడు!; вот ~о́й слу́чай అలాంటి [సం]ఘటన 3. *относ.* అలాంటి (*подобный*); страх, ~о́го он никогда́ не испы́тывал అలాంటి భయం అతని కెన్నడూ కలగలేదు; у него́ нет таки́х книг, ~и́е вам нужны́ మీకు కావలసిన పుస్తకాలు అతని దగ్గర లేవు ◇ ~о́й [бы] ни ఏదైనా, ఏ; ~у́ю бы кни́гу он ни взял అతను ఏదైనా (ఏ) పుస్తకం తీసుకున్నా; ~о́й хоти́те (хо́чешь) మీకు (నీకు) ఇష్టమైన దేదైనా, ఏదైనా

како́й-либо *мест. см.* како́й-нибудь 1

как||о́й-нибудь *мест.* 1. (*тот или иной*) ఏదైనా, ఏదో ఒక; дай ~у́ю-нибудь кни́гу ఏదో ఒక పుస్తకం నాకియ్యి 2. *разг.* (*не более*) ఒక; ~и́е-нибудь два́дцать рубле́й [ఒక] ఇరవై రూబుళ్ళు మాత్రమే; в ~и́х-нибудь десяти́ киломе́трах ఒక పది కిలోమీటర్ల దూరం; он сде́лал э́то в ~и́е-нибудь два-три дня అతను ఈ పని [కేవలం] రెండు మూడు రోజుల్లోనే పూర్తి చేశాడు

како́й-то *мест.* 1. (*неизвестно какой*) ఎవడో ఒకడు, ఎవరో ఒకరు (*о человеке*); ఏదో ఒక (*о предметах*); видне́ется ~ предме́т ఏదో ఒక వస్తువు కనపడుతోంది; вас спра́шивает ~ челове́к ఎవరో ఒకరు మీకోసం అడుగుతున్నారు 2. *см.* како́й-нибудь 2 ◇ в ~ ме́ре కొంతవరకు

ка́к-то *нареч.* 1. (*каким-то образом*) ఏదో విధంగా, ఎలాగైతేనేం, ఎలాగైనా; он ~ суме́л ула́дить де́ло ఏదో విధంగా ఈ వ్యవహారం సవరించుకోగలిగాడు

2. *разг.* (*однажды*) ఒకొక్కప్పుడు, ఒకో (ఒక) సారి; ~ он сказáл ఒక సారి అతను చెప్పాడు 3. *разг.* (*в какой-то мере*) ఎలాగైనా, ఎలాగో ఒక లాగా; это ~ стрáнно ఇది ఎలాగైనా చిత్రంగా వుంది 4. (*неизвестно как*) ఎలాగో; посмотрю, ~ он вы́йдет из положéния ఈ పరిస్థితినుంచి ఎలాగో బయటపడేటట్టు చూస్తాను 5. *в знач. союза* (*при перечислении*) అంటే, అనగా

кáктус *м* నాగదాళి (ముళ్లజెముడు) మొక్క

кал *м* మలము, విరేచనం

каламбýр *м* శ్లేష

каланчá *ж* కావలా గోపురం; пожáрная ~ అగ్ని ప్రమాద కావలా గోపురం

калейдоскóп *м* కెలీడోస్కోపు; ~ собы́тий ఘటనల కెలీడోస్కోపు

калéк||а *м и ж* వికలాంగుడు, అవిటివాడు, అంగహీనుడు *м*, వికలాంగి *ж*; дéлать когó-л. ~ой ఒకరిని వికలాంగుని చేయు

календáрный కాలెండరు, పంచాంగ; ~ мéсяц కాలెండరు నెల; ~ план కాలెండరు పథకం

календáрь *м* 1. కాలెండరు; настóльный ~ టేబుల్ కాలెండరు; отрывнóй ~ ఏ రోజు కారోజు చించే కాలెండరు 2. (*способ счисления*) పంచాంగం; григориáнский ~ గ్రిగోరియన్ పంచాంగం; реформа календаря́ పంచాంగపు సంస్కరణం

калéчить, искалéчить (*вн.*) 1. వికలాంగుని (మొండి) చేయు 2. *перен.* చెడగొట్టు, పాడుచేయు; он искалéчил мою́ жизнь అతను నా జీవితం పాడు (భ్రష్టు) చేశాడు

калúбр *м* కాలిబర్; пу́шка ~а 122 *мм* 122 మి.మీ. శతఘ్ని (గన్ను)

кáлий *м хим.* పొటాషియమ్

калúтка *ж* చిన్నగేటు

калорúйность *ж* కెలోరిఫిక్ విలువ

калорúйн||ый కేలరీలు పుష్కలంగా వున్న, పౌష్టికాహార, బలవర్ధక; ~ая пи́ща కేలరీలు పుష్కలంగా వున్న ఆహారం, పౌష్టికాహారం, బలవర్ధక ఆహారం

калóрия *ж* కేలరీ

калóши *мн.* (*ед.* калóша *ж*) *см.* галóши

кáлька *ж* (*бумага*) ట్రేసింగ్ కాగితం

калькулúровать, скалькули́ровать (*вн.*) గణించు, లెక్కపెట్టు

калькуля́ция *ж* గణన, లెక్కపెట్టడం

кальсóны *мн.* లాగు, ఇజారు

кáльций *м хим.* కాల్షియమ్

каменéть, окаменéть 1. శిలయైపోవు 2. *перен.* మ్రాన్పడు, కొయ్యబారిపోవు, కల్లువడు

камени́ст||ый రాతి; ~ая пóчва రాతి నేల

каменноýгольн||ый బొగ్గు; ~ый бассéйн బొగ్గు క్షేత్రం; ~ая шáхта బొగ్గు గని

кáменн||ый 1. రాతి, కలు; ~ый дом రాతి ఇల్లు; ~ая стенá రాతి గోడ 2. *перен.* నిర్జీవ; ~ое лицó నిర్జీవ (కళా విహీనమైన) ముఖం ◇ ~ый ýголь నేల (రాతి) బొగ్గు; ~ая соль గాజు ఉప్పు, రాతి ఉప్పు; ~ое сéрдце రాతి గుండె

каменолóмня *ж* రాళ్లగని, క్వారీ

каменотёс *м* రాతిపనివాడు, కాసేడు, కాసెవాడు

кáменщик *м* తాపీపనివాడు, లేపకుడు

кáм||ень *м* 1. రాయి, శిల, కల్లు; дорóга, вымощенная ~нем రాళ్లతో వేయబడిన రోడ్డు; драгоцéнный ~ень రత్నం 2. *мед.* రాయి ◇ не остáвить ~ня на ~не నేలమట్టం చేయు; у негó ~ень лежи́т нá сéрдце అతని హృదయం ఎంతో భారంగా వుంది, అతని గుండె బరువుగా వుంది; под лежáчий ~ень водá не течёт *посл.* ≅ తల్లి అయినా ఏడవనిదే పాలివ్వదు

кáмера *ж* 1. గది, కొట్టు; ~ хранéния క్లోక్ రూమ్, సామాను కొట్టు; дезинфекциóнная ~ డిజిన్ఫెక్షన్ వార్డు 2. (*в тюрьме*) ఖైదు; одинóчная ~ విడి (ఏకాంత) ఖైదు 3. *тех.* పేటి; ~ сгорáния కంబశ్చన్ చేంబరు, దహన పేటిక 4. (*шины, мяча и т. п.*) [కారు] ట్యూబు; గాలి తిత్తి (*мяча*)

кáмерн||ый: ~ый концéрт సంగీత కచేరి, సంగీత సభ; ~ая мýзыка చేంబర్ సంగీతం

камúн *м* పొయ్యి, అంతిక

камóрка *ж* చిన్న గది

кампáния *ж* 1. *воен.* [సైనిక] దండయాత్ర 2. *полит.* ఉద్యమం; избирáтельная ~ ఎన్నికల ప్రచారోద్యమం ◇ посевнáя ~ విత్తులు జల్లే పనులు (రుతువు, తరుణం)

камуфля́ж *м воен.* కామొఫ్లేజ్, మరుగుపరచడం

камфарá *ж* కప్పురం; కర్పూరం (*тж. мед.*)

камы́ш *м* జొరు, కాండ్ర, రెల్లు

канáва *ж* కందకం, అఖాతం, కాలువ, ఖాతక

канáдец *м* కెనేడియన్, కెనడా దేశస్థుడు

канáдский కెనేడియన్

канáл *м* 1. కాలువ; морскóй ~ సముద్రపు కాలువ; оросúтельный ~ సాగునీటి కాలువ 2. *тех.*: ~ стволá తుపాకి నాడి (గొట్టపు రంధ్రం) 3. *перен.* మార్గం; дипломатúческие ~ы దౌత్య మార్గాలు ◇ мочеис-

пуска́тельный ~ *анат.* మూత్ర స్రోతస్సు (మార్గం)

канализацио́нн||ый మురికి నీళ్ల, మురుగు నీటి; ~ая систе́ма మురుగు నీటి పారుదల వ్యవస్థ (ఏర్పాట్లు); ~ая труба́ మురుగు నీటి గొట్టం

канализа́ция *ж* మురుగు నీటి పారుదల సౌకర్యం, డ్రెయినేజి సౌకర్యం

канаре́йка *ж* కేనరీ పక్షి

кана́т *м* తాడు, పడం, మోకు; стально́й ~ ఉక్కు మోకు (తాడు); ходи́ть по ~у తాటిమీద నడుచు

канатохо́дец *м* తాటిమీద నడిచేవాడు

комáндовать *несов.* 1. (*произносить слова команды*) ఆజ్ఞాపించు, ఆజ్ఞలనిచ్చు 2. (*тв.*; *быть командиром*) (కు) నాయకత్వం వహించు; ~ полкóм రెజిమెంటుకు నాయకత్వం వహించు 3. *перен. разг.* (*тв.*, над *тв. и без доп.*) పాలించు, శాసించు; он лю́бит ~ అతను ప్రజలను శాసించే ధోరణి గలవాడు, అతను శాసించే స్వభావం గలవాడు

комáндующий *м* కమాండర్; ~ áрмией సేనాధిపతి; ~ флóтом నౌకా దళ సర్వసేనాధిపతి

комáр *м* దోమ ◇ ~ нóса (нóсу) не подтóчит *разг.* అన్నీ తు.చ. తప్పకుండా [చేసినది], పక్కాగా

комбáйн *м* కోతయంత్రం

комбáйнер *м* కోతయంత్రం ఆపరేటరు

комбинáт *м* పరిశ్రమాదులు; ýгольный ~ గని పరిశ్రమాదులు ◇ ~ бытовóго обслýживания పౌర సేవా కేంద్రం; учéбный ~ విద్యా కేంద్రం

комбинáция *ж* 1. సంయోగం, సంయోజనం; ~ звýков శబ్ద సంయోగం, ధ్వని సంయోజనం; ~ цифр సంఖ్యా సంయోగం 2. (*сложный замысел*) పన్నాగాలు; 3. *спорт.* కాంబినేషన్ 4. (*женское бельё*) [స్త్రీలు ధరించే] లో ఉడుపు

комбинезóн *м* లాగు చొక్కా కలిసిన దుస్తు

комбинúровать, скомбинúровать 1. (*вн.*; *сочетать, соединять*) [అంశాలను] సంయోగించు, కలుపు, మేళవించు 2. *тк. несов. разг.* (*строить сложные замыслы*) పన్నాగాలు పన్ను

комедúйный హాస్య; ~ актёр హాస్య నటుడు

комéди||я *ж* 1. *лит.* హాస్య (సుఖాంత) నాటకం 2. *перен.* (*забавное происшествие*) ప్రహసనం ◇ разыгрывать (ломáть) ~ю *разг.* దొంగనాటకం ఆడు

комендáнт *м* 1. *воен.* కమాండెంట్, అధిపతి; ~ крéпости దుర్గాధిపతి 2. (*управляющий*) సూపరింటెండెంట్; ~ общежúтия హాస్టల్ సూపరింటెండెంట్

комендáнтский కమాండెంట్; ~ патрýль కమాండెంట్ గస్తీ ◇ ~ час కర్ఫ్యూ; вводúть ~ час కర్ఫ్యూ విధించు; отменя́ть ~ час కర్ఫ్యూ తొలగించు (ఎత్తివేయు)

комендатýра *ж* కమాండెంట్ కార్యాలయం

комéта *ж* తోక చుక్క, ధూమకేతువు

кóмик *м* (*актёр*) హాస్య నటుడు

комиссáр *м* కమిస్సార్; воéнный ~ а) *ист.* రాజకీయ నాయకుడు б) (*в военном комиссариате*) కమిస్సార్; нарóдный ~ *ист.* ప్రజా కమిస్సార్, ప్రజా మంత్రి; Совéт Нарóдных Комиссáров *ист.* ప్రజా కమిస్సార్ల మండలి

комиссариа́т *м*: вое́нный ~ మిలిటరీ కమిస్సారియట్ (మిలిటరీ మంత్రిత్వ శాఖ)

комиссионе́р *м* జట్టీకాడు, దళారి, దలాలి

комиссио́нн||ый 1. కమిషన్, సెకండ్ హాండ్; ~й магази́н సెకండ్ హాండ్ షాపు, కమిషన్ దుకాణం; ~е това́ры కమిషన్ సరుకులు 2.: ~е *в знач. сущ. мн.* (*деньги*) తీరువ, కమిషను రుసుము

коми́сси||я *ж* 1. కమిటీ; ~я по разоруже́нию నిరాయుధీకరణ కమిటీ; избира́тельная ~я ఎన్నికల కమిటీ; пла́новая ~я ప్రణాళికా సంఘం (కమిటీ); сле́дственная ~я విచారణ కమిటీ 2. (*поручение, связанное с куплей и продажей*) కమిషన్; пла́та за ~ю రుసుము

комите́т *м* సంఘం, వర్గం, సమితి, కమిటీ; исполни́тельный ~ నిర్వాహక వర్గం; Центра́льный Комите́т Коммунисти́ческой па́ртии Сове́тского Сою́за సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ

коми́ческий 1. హాస్య; ~ актёр హాస్య నటుడు 2. *см.* коми́чный

ко́мкать, ско́мкать (*вн.*) 1. నలుపు; ~ бума́гу కాగితాన్ని నలుపు 2. *разг.* కంగాపుగా చేయు, గుచ్చెత్తు

коммента́ри||й *м* 1. (*толкование к тексту*) వ్యాఖ్య; дава́ть ~й వ్యాఖ్యానించు 2.: ~и *мн.* (*замечания*) భాష్యాలు

комментáтор *м* వ్యాఖ్యాత, భాష్యకారుడు; спорти́вный ~ క్రీడా వ్యాఖ్యాత

комменти́ровать *несов. и сов.* (*сов. тж.* прокомменти́ровать; *вн.*) వ్యాఖ్యానించు, (కి) భాష్యం చెప్పు

комме́рция *ж* వాణిజ్యం, వ్యాపారం, వర్తకం

комме́рчески||й వాణిజ్య, వ్యాపార; ~е опера́ции వ్యాపార లావాదేవీలు

комму́на *ж* కమ్యూన్; сельскохозя́йственная ~ వ్యవసాయ సహకార సంఘం, వ్యవసాయ కమ్యూన్ ◇ Пари́жская ~ *ист.* పారిస్ కమ్యూన్

коммуна́льн||ый పౌర, మునిసిపల్; ~ая кварти́ра ఉమ్మడి వాటా; ~ое хозя́йство పౌరసేవా ఏర్పాట్లు, మునిసిపల్ వ్యవస్థ; ~ые услу́ги పౌర సేవలు

коммуна́р *м* 1. *ист.* కమ్యూనార్డు 2. (*член коммуны*) కమ్యూన్ (సంఘం) సభ్యుడు

коммуни́зм *м* కమ్యూనిజం; нау́чный ~ శాస్త్రీయ కమ్యూనిజం

коммуника́ция *ж* 1. (*путь сообщения*) రవాణా సాధనాలు (సంబంధాలు) 2. (*общение*) సంసర్గం

коммуни́ст *м* కమ్యూనిస్టు, కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు

коммунисти́ческ||ий కమ్యూనిస్టు; ~ая па́ртия కమ్యూనిస్టు పార్టీ; ~ое о́бщество కమ్యూనిస్టు సమాజం; ~ое отноше́ние к труду́ పనిపట్ల కమ్యూనిస్టు వైఖరి

коммута́тор *м* 1. *эл.* స్విచ్ బోర్డు 2. (*телефонный*) టెలిఫోన్ ఎక్స్చేంజి స్టేషన్

коммюнике́ *с нескл.* [అధికార] ప్రకటన; совме́стное ~ ఉమ్మడి (సంయుక్త) ప్రకటన

ко́мната *ж* గది ◇ ~ ма́тери и ребёнка మాతా శిశువుల గది, తల్లీ పిల్లల గది; ~ о́тдыха విశ్రాంతి గది (శాల); ва́нная ~ స్నానాల గది, బాత్ రూమ్

ко́мнатн||ый ఇంటి [లోపల]; ~ое расте́ние ఇంటిలోపల పెరిగే మొక్క

комо́д *м* సొరుగుల పెట్టె

комо́к *м* ముద్ద; сва́ливаться в ~ తుట్టె గట్టు ◇ у него́ ~ застря́л в го́рле, у него́ ~ подступи́л к го́рлу అతని గొంతులో ముద్ద కట్టింది, అతనికి దుగ్గుత్తిక పడింది

компа́ктн||ый సాంద్రమైన, గట్టి (*плотный*); ఇమిడిక అయిన (*малогабаритный*); ~ое обору́дование ఇమిడిక అయిన పరికరాలు

компа́ни||я *ж* 1. బృందం, తోడు, జట్టు; составля́ть кому́-л. ~ю ఒకరికి తోడు వచ్చు, ఒకరికి తోడుగా ఉండు 2. (*предприятие*) కంపెనీ, సంఘం ◇ за ~ю తోడుకోసం, తోడుగా; води́ть ~ю с ке́м-л. *разг.* ఒకరితో స్నేహం చేయు

компаньо́н *м* 1. తోడి ప్రయాణికుడు 2. (*в предприятии*) భాగస్వామి, సహచరుడు

компа́ртия *ж* (коммунисти́ческая па́ртия) కమ్యూనిస్టు పార్టీ

ко́мпас *м* దిక్సూచి; идти́ по ~у దిక్సూచి ననుసరించి పోవు (వెళ్ళు)

компенса́ци||я *ж* నష్టపరిహారం, భర్తీ, చెల్లు; без ~и నష్టపరిహారం లేకుండా

компенси́ровать *несов. и сов.* (*вн.*) 1. భర్తీ చేయు; ~ убы́тки నష్టాలను భర్తీ చేయు 2. (*уравновешивать*) సరిచేయు, గిట్టుబాటు చేయు

компете́нтность *ж* 1. (*осведомлённость*) సమర్థత 2. (*правомочие*) అధికారం

компете́нтн||ый 1. సమర్థుడైన; తెలిసిన (*осведомлённый*); ~ый специали́ст సమర్థుడైన నిపుణుడు; ~ое мне́ние సమర్థమైన అభిప్రాయం 2. (*полномочный*) అధికారిక; ~ая коми́ссия అధికారిక కమిషన్ (కమిటీ)

компете́нци||я *ж* 1. (*осведомлённость в чём-л.*) కరతలామలకం; му́зыка — его́ ~я సంగీతం అతనికి కరతలామలకం 2. (*круг полномочий*) అధికారం; входи́ть в чью-л. ~ю ఒకరి అధికారంలో వుండు; э́то вне мое́й ~и అది నా అధికారంలో లేదు, అది నా అధికారంకిందికి రాదు

компили́ровать *несов.* (*вн.*) పోగుచేయు, సంగ్రహించు

компиля́ция *ж* 1. (*действие*) పోగుచేయడం 2. (*работа*) సంగ్రహం

ко́мплекс *м* సముదాయం, కాంప్లెక్స్; агропромы́шленный ~ వ్యావసాయిక పారిశ్రామిక కాంప్లెక్స్; вое́нно-промы́шленный ~ సైనిక పారిశ్రామిక కాంప్లెక్స్; ~ гимнасти́ческих упражне́ний వ్యాయామాల కాంప్లెక్స్; архитекту́рный ~ భవనాల (వాస్తు శిల్ప) సముదాయం; спорти́вный ~ స్పోర్ట్స్ కాంప్లెక్స్; территориа́льно-произво́дственный ~ ప్రాంతీయ సంశ్లిష్ట ఉత్పాదక సంస్థలు, ప్రాంతీయ ఉత్పాదక సముదాయం ◇ ~ неполноце́нности న్యూనతా భావం

ко́мплексн||ый సంశ్లిష్ట, సమగ్ర; ~ая механиза́ция సమగ్ర యాంత్రికీకరణ; ~ая програ́мма సంశ్లిష్ట కార్యక్రమం

компле́кт *м* జత, సెట్టు; ~ посте́льного белья́ పక్క బట్టల సెట్టు; годово́й ~ газе́т పత్రిక వార్షిక సెట్టు

комплектова́ть *несов.* (*вн.*) సేకరించు, కూడబెట్టు; ~ библиоте́ку గ్రంథాలు సేకరించు; ~ шта́ты సిబ్బందిని భర్తీ చేయు

компле́кция *ж* అంగనిర్మాణం

комплиме́нт *м* ప్రశంస; де́лать ~ ప్రశంసించు, స్తుతించు

компози́тор *м* స్వరకల్పనవేత్త, సంగీతకర్త, స్వరకర్త

компози́ция *ж* కూర్పు, సంవిధానం; ~ рома́на నవలా సంవిధానం

компоне́нт *м* అనుఘటకం, భాగం; దినుసు (*лекарства*)

компости́ровать, прокомпости́ровать (*вн.*): ~ биле́т టిక్కెట్టు పంచ్ చేయు (చిల్లుపొడుచు)

компо́т *м* 1. కంపోట్, కాచిన పండ్ల రసం 2. (*сухие фрукты*) ఎండిన పండ్లు

компре́сс *м* కంప్రెస్; согрева́ющий ~ కంప్రెస్; ста́вить ~ на что-л. దేనిమీదనైనా కంప్రెస్ వేయు

компре́ссор *м* కంప్రెసర్

компромети́ровать, скомпромети́ровать (*вн.*) పేరుప్రతిష్ఠలు పాడుచేయు, పేరు అప్రతిష్ఠ పాలుచేయు; ~ себя́ в чьи́х-л. глаза́х ఒకరి దృష్టిలో తన పేరుప్రతిష్ఠలు పాడుచేసుకొను (చెడగొట్టుకొను)

компроми́сс *м* రాజీ; идти́ на ~ రాజీపడు

компроми́ссн||ый రాజీ; ~ое реше́ние రాజీ ఒప్పందం

компью́тер *м* కంప్యూటర్

комсомо́л *м* (Коммунисти́ческий Сою́з Молодёжи) కొమ్సొమోల్, యువజన కమ్యూనిస్టు లీగు

комсомо́лец *м* యువజన కమ్యూనిస్టు లీగు సభ్యుడు

комсомо́лка *ж* యువజన కమ్యూనిస్టు లీగు సభ్యురాలు

комсоста́в *м* (кома́ндный соста́в) కమాండర్లు, నాయక ఆఫీసర్లు

кому́ *мест. дт. от* кто ఎవరికి, ఎవడికి; ~ ты о́тдал кни́гу? పుస్తకం ఎవరికి (ఎవడికి) ఇచ్చావ్?

комфо́рт *м* సౌకర్యాలు, హాయి

комфорта́бельн||ый సౌకర్యాలు వున్న, హాయిగా వున్న; ~ая кварти́ра అన్ని సౌకర్యాలూ గల వాటా

конве́йер *м* కన్వేయర్; рабо́тать на ~е కన్వేయర్ దగ్గర పనిచేయు

конве́нция *ж* ఒప్పందం

конве́рт *м* కవరు

конвои́р *м* కాపలావాడు

конвои́ровать *несов.* (*вн.*) కాపలాగా వెళ్లు

конво́||й *м* కాపలా బలగం (దళం); под ~ем కాపలాకింద

конву́льсия *ж* సంధిదోషం, ఈడుపు

конгломера́т *м книжн.* సమవాయం, సమూహం, కదంబకం

конгре́сс *м* 1. (*законодательный орган*) కాంగ్రెస్; Конгре́сс США అమెరికా సంయుక్త రాష్ట్రాల కాంగ్రెస్ 2. (*съезд*) కాంగ్రెస్, మహాసభ; междунаро́дный ~ хиру́ргов సర్జన్ల అంతర్జాతీయ కాంగ్రెస్ (మహాసభ) ◇ Инди́йский национа́льный ~ (*партия*) భారత జాతీయ కాంగ్రెస్

конденса́тор *м эл.* కండెన్సర్

конденса́ция *ж* 1. (*накопление*) సాంద్రీకరణ; ~ электроэне́ргии విద్యుచ్ఛక్తి సాంద్రీకరణ 2. (*превращение в жидкое состояние*) కండెన్సేషన్

конденси́ровать *несов. и сов.* (*вн.*) 1. (*накоплять*) సాంద్రీకరించు, సంగ్రహించు; ~ электроэне́ргию విద్యుచ్ఛక్తి సాంద్రీకరించు 2. (*превращать в жидкое состояние*) ద్రవముగా మార్చు

конди́тер *м* మిఠాయిలు (పిండివంటలు) చేసేవాడు

кондитерск||ий: ~ий магазин మిఠాయిల అంగడి (దుకాణం); ~ая фабрика మిఠాయిల ఫాక్టరీ; ~ие изделия మిఠాయిలు

кондуктор *м* కండక్టరు

коневод *м* గుర్రాలను పెంచేవాడు, అశ్వ సంవర్ధకుడు

коневодство *с* గుర్రాల పెంపకం, అశ్వ పోషణ

конёк I *м* **1.** (*на крыше*) నడికప్పు, వెన్ను **2.** *перен. разг.* అభిమానపాత్రమైన (ఇష్టమైన) విషయం

конёк II *м см.* коньки

кон||ец *м* **1.** కొన, కొన, మొన; ~ец ножа చాకు కొన; обломить ~ец палки కర్ర కొన విరుగు **2.** (*предел, граница в пространстве*) చివర, మొగ, అంతం; ~ец дороги దారి చివర; ~ец пути ప్రయాణ అంతం; ~ец улицы వీధి మొగ **3.** (*последний момент или период*) ఆఖరు, చివర; ~ец года ఏడాది చివర; ~ец дня రోజు ఆఖరు; ~ец месяца నెల ఆఖరు; в ~це ноября నవంబరు ఆఖరిలో **4.** (*завершение, окончание*) అంతం, సమాప్తి, సమాప్తం, ముగింపు; ~ец книги పుస్తకం ముగింపు; ~ец обеда డిన్నరు ముగింపు; ~ец фильма ఫిల్మ్ సమాప్తం; счастливый ~ец సుఖాంతం, శుభాంతం; доводить работу до ~ца పని పూర్తిచేయు **5.** *перен.* (*смерть*) మరణం **6.** *разг.* (*расстояние*): билет в один ~ец ఒక వైపు టికెట్టు; билет в оба ~ца తిరుగు (రానూ పోనూ) టికెట్టు; расстояние в оба ~ца 10 километров రానూ పోనూ దూరం 10 కిలోమీటర్లు ◇ без ~ца అస్తమానమూ, నిరంతరమూ; в ~це ~цов చిట్టచివరకు, ఆఖరికి; на худой ~ец *разг.* కనీసం; этому нет ~ца దానికి అంతు లేదు; во всех ~цах земли ప్రపంచం నలుమూలలా; со всех ~цов నలుమూలలనుంచీ; положить ~ец чему-л. దేనికైనా అంతమొందించు (చిత్తుచేయు, తుదముట్టించు)

конечно 1. *вводн. сл.* నిజమే; ~, это сложная проблема ఇది క్లిష్టమైన సమస్య నిజమే **2.** *частица* తప్పనిసరిగా, తప్పకుండా, ముమ్మాటికీ; вы любите музыку? — Конечно! మీకు సంగీతమంటే ఇష్టమా? — బాగాను (చాలాను)!; вы придёте? — Конечно! మీరు వస్తారా? — తప్పకుండా (తప్పనిసరిగా)!

конечности *мн.* (*ед.* конечность *ж*) కాలుసేతులు, కాళ్లూ చేతులూ; верхние ~ చేతులు; нижние ~ కాళ్లు

конечн||ый 1. కడపటి, చివరి; ~ая станция కడపటి (చివరి) స్టేషన్ **2.** (*окончательный, завершающий*) పరమ (చరమ); ~ая цель పరమ (చరమ) లక్ష్యం ◇ в ~ом счёте మొత్తంమీద, కట్టకడపట, అంతిమ విశ్లేషణలో

конический శంక్వాకార, శాంకవీయ

конкретизация *ж* నిర్దిష్ట నిర్వచనం, నిర్దిష్టీకరణ

конкретизировать *несов. и сов.* (*вн.*) నిర్దిష్టపరచు

конкретно *нареч.* నిర్దిష్టంగా

конкретный నిర్దిష్ట

конкурент *м* పోటీదారు

конкуренци||я *ж* పోటీ; свободная ~я స్వేచ్ఛాయుత పోటీ; выдерживать ~ю పోటీకి తట్టుకొని నిలబడు ◇ вне ~и సాటిలేని, సాటిలేనిది; этот товар вне ~и ఈ సరుకు సాటిలేనిది

конкурировать *несов.* (с *тв.*) (తో) పోటీపడు

конкурс *м* పోటీ; объявлять ~ а) (*на лучшую пьесу, роман и т. п.*) పోటీ ప్రకటించు б) (*на замещение должности*) ఖాళీ ఉన్నట్లు ప్రకటించు; подавать работу на ~ పోటీకి దరఖాస్తు పెట్టు ◇ вне ~а а) (*без экзамена*) ప్రవేశ పరీక్ష లేకుండా б) (*вне конкуренции*) సాటిలేనిది

конкурсный పోటీ; ~ экзамен ప్రవేశ (పోటీ) పరీక్ష

конница *ж* అశ్విక దళం

конн||ый 1. అశ్విక; ~ый отряд అశ్విక దళం; ~ая армия అశ్విక సైన్యం **2.** (*связанный с ездой на конях*): ~ый спорт గుర్రపు స్వారీ క్రీడ

конопатить *несов.* (*вн.*) మాటు పెట్టు, దూది కూరు; ~ избу ఇంట్లో సందులు మాటు పెట్టు; ~ щели సందులో మాటు పెట్టు

конопля *ж* గంజాయి మొక్క, భంగు, జనుము

коноплян||ый జనప, గంజాయి; ~ое масло గంజాయి (జనప) నూనె; ~ое семя జనప (గంజాయి) గింజ

консервативн||ый కన్సర్వేటివ్; ~ая партия కన్సర్వేటివ్ పార్టీ; ~ые взгляды ఛాందస దృక్పథాలు

консерватизм *м* యథాతథవాదం, సంప్రదాయపరత్వం, పూర్వాచార పరాయణత్వం

консерватор *м* **1.** యథాతథవాది **2.** (*член консервативной партии*) కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు

консерватория *ж* సంగీత విద్యాలయం

консервирование *с* [డబ్బాల (సీసాలలో)] పళ్లూ, కూరలూ నిల్వ చేయడం

консервированн||ый డబ్బా; ~ое мясо డబ్బా మాంసం; ~ые фрукты డబ్బా పళ్లు

консервировать *несов. и сов.* (*сов. тж.* за-

консерви́ровать; *вн.*) 1. డబ్బాలలో నిల్వ చేయు 2. (*приостанавливать деятельность*) నిలుపు (ఆపు) చేయు; ~ предприя́тие సంస్థను నిలుపు చేయు

консе́рвн||ый: ~ый заво́д డబ్బాల్లో నిల్వ చేసే కర్మాగారం; ~ый нож డబ్బా (కాన్) ఓపెనర్; ~ая ба́нка డబ్బా, కాన్; ~ая промы́шленность కానింగ్ పరిశ్రమ

консе́рвы *мн.*: ры́бные ~ డబ్బా చేపలు; фрукто́вые ~ డబ్బా పళ్లు

конси́лиум *м* డాక్టర్ల సమాలోచనలు

ко́нский గుర్రపు; ~ во́лос గుర్రపు వెంట్రుకలు

консолида́ция *ж* స్థిరపరచడం, సంఘటితం చేయడం, సమీకరణ

консолиди́ровать *несов. и сов.* (*вн.*) సంఘటితం చేయు, సమీకరించు

консп́ект *м* సారాంశం, సారసంగ్రహం

конспекти́ровать, законспекти́ровать (*вн.*) ముఖ్యాంశాలు రాసుకొను

конспирати́вн||ый రహస్య; ~ая кварти́ра రహస్య నిలయం, గుప్త గృహం

конспира́тор *м* కుట్రదారు

конспира́ция *ж* రహస్య వర్తనం

констата́ция *ж* [వాస్తవం] చెప్పు

констати́ровать *несов. и сов.* (*вн.*) చెప్పు, ధృవీకరించు; ~ смерть మరణాన్ని ధృవీకరించు; ~ факт వాస్తవాన్ని చెప్పు

конституцио́нн||ый రాజ్యాంగబద్ధమైన; ~ая мона́рхия రాజ్యాంగబద్ధమైన రాచరికం

конститу́ция *ж* 1. (*основной закон*) రాజ్యాంగం, రాజ్యాంగ చట్టం 2. (*телосложение*) శరీర ఆకృతి

конструи́ровать, сконструи́ровать (*вн.*) నిర్మించు, డిజైన్ చేయు

конструкти́вн||ый 1. నిర్మాణ; ~ые осо́бенности зда́ния భవన నిర్మాణ లక్షణాలు (విశిష్టతలు) 2. (*плодотворный*) నిర్మాణాత్మకమైన; ~ое предложе́ние నిర్మాణాత్మకమైన ప్రతిపాదన

констру́ктор *м* [ఇంజనీరింగ్] డిజైనరు

констру́кторск||ий: ~ое бюро́ డిజైన్ ఆఫీసు

констру́кци||я *ж* 1. డిజైన్, నమూనా; ~я моста́ వంతెన డిజైన్ (నమూనా) 2. (*сооружение*) నిర్మాణం; железобето́нные ~и రీయిన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ చట్రాలు ◇ синтакси́ческая ~я *грам.* వాక్య [భాగపు] నిర్మాణం

ко́нсул *м* కాన్సుల్; генера́льный ~ కాన్సుల్ జనరల్

ко́нсульский కాన్సులర్

ко́нсульство *с* కాన్సులేట్

консульта́нт *м* సలహాదారు[డు]

консультати́вный సలహా; ~ сове́т సలహా సమితి

консульта́ци||я *ж* 1. సలహా; дава́ть ~ю సలహా ఇచ్చు; получа́ть ~ю సలహా పొందు 2. (*учреждение*) సలహా కార్యాలయం; де́тская ~я పిల్లల ఆరోగ్య సలహా (పరీక్ష) కేంద్రం; же́нская ~я మహిళా ఆరోగ్య సలహా కేంద్రం; юриди́ческая ~я న్యాయ సలహా కార్యాలయం

консульти́ровать, проконсульти́ровать (*вн.*) (కి) సలహా ఇచ్చు

консульти́роваться, проконсульти́роваться (с *тв.*) సలహా పొందు, (తో) సమాలోచనలు జరుపు, సంప్రతించు

конта́кт *м* 1. స్పర్శ (*соприкосновение*); సంపర్కం, సంసర్గం, సంబంధం (*общение*); ~ с больны́м రోగితో సంపర్కం; быть в ~е с ке́м-л. ఒకరితో సంబంధం కలిగివుండు; не име́ть ~а సంబంధం లేకపోవు; рабо́тать в те́сном ~е సన్నిహిత సంబంధం కలిగిపనిచేయు; нала́живать ~ы సంబంధాలు ఏర్పరచుకొను 2. *тех.* కాంటాక్ట్

конте́йнер *м* కంటెయినర్

конте́кст *м* సందర్భం; в э́том ~е ఈ సందర్భంలో

континге́нт *м* సిబ్బంది

контине́нт *м* భూమండలం, భూఖండం

континента́льный భూఖండపు; ~ кли́мат శీతల వాతావరణం

конто́ра *ж* కార్యాలయం, ఆఫీసు, కచేరీ

конто́рск||ий ఆఫీసు; ~ий слу́жащий ఆఫీసు ఉద్యోగి; ~ая кни́га రిజిస్టరు

контраба́нд||а *ж* 1. దొంగ వ్యాపారం, స్మగ్లింగ్; занима́ться ~ой స్మగ్లింగ్ (దొంగ వ్యాపారం) చేయు 2. *собир.* (*товар*) స్మగుల్డ్ (దొంగతనంగా రవాణా చేయబడిన) సరుకులు ◇ ~ой దొంగచాటుగా, గుప్తంగా

контрабанди́ст *м* దొంగ వ్యాపారస్తుడు

контраба́ндный దొంగ వ్యాపార, స్మగుల్డ్; ~ това́р స్మగుల్డ్ (దొంగతనంగా రవాణా చేయబడిన) సరుకులు

контр-адмира́л *м* రియర్ అడ్మిరల్

контра́кт *м* ఒప్పందం, కంట్రాక్టు; заключа́ть ~ ఒప్పందం చేసుకొను (కుదుర్చుకొను); подпи́сывать ~ ఒప్పందం మీద సంతకం చేయు; расторга́ть ~ ఒప్పందం రద్దుచేయు

контра́ст *м* వ్యత్యాసం, అంతరం, వైరుధ్యం; по ~у с че́м-л. ఒకదానికి విరుద్ధంగా

контра́стный వ్యత్యాసవంతమైన; ~ цвет వ్యత్యాసవంతమైన రంగు

контрата́ка *ж* ఎదురుదాడి

контратакова́ть *несов. и сов.* (*вн.*) (మీద) ఎదురుదాడి చేయు

контрибу́ци||я *ж* కప్పం, అరి; налага́ть ~ю అరి (కప్పం) విధించు; плати́ть ~ю అరి పెట్టు

контрме́ра *ж* ప్రతిచర్య, ప్రతివిధానం

контрнаступле́ние *с* ఎదురుదాడి; переходи́ть в ~ ఎదురుదాడి ఆరంభించు

контролёр *м* తనిఖీ చేసేవాడు; железнодоро́жный ~ టికెట్ తనిఖీ చేసేవాడు, టికెట్ కలెక్టర్

контроли́ровать, проконтроли́ровать (*вн.*) అజమాయిషీ (తనిఖీ, కంట్రోలు) చేయు, తనిఖీ నిర్వహించు

контро́л||ь *м* అజమాయిషీ, తనిఖీ, అదుపు; ~ь над вооруже́нием ఆయుధీకరణ అజమాయిషీ; о́рганы наро́дного ~я ప్రజా అజమాయిషీ సంస్థలు; под ~ем кого́-л. ఒకరి అజమాయిషీ (తనిఖీ) కింద; брать под ~ь అదుపులో పెట్టు; держа́ть под ~ем అదుపులోకి తీసుకొను; теря́ть ~ь над че́м-л. దేనిమీద అయినా పట్టు కోల్పోవు

контро́льн||ый కంట్రోల్, నియంత్రణ; ~ый пост చెక్ పోస్టు; ~ая коми́ссия కంట్రోల్ కమిటీ; ~ая рабо́та (*в школе*) క్లాసు పరీక్ష; ~ые ци́фры ప్రణాళిక గణాంకాలు

контрпредложе́ние *с* ఎదురు (పోటీ) ప్రతిపాదన (సూచన)

контрразве́дка *ж* ప్రతిగూఢచారి [వ్యవస్థ]

контрреволюционе́р *м* విప్లవ ప్రతిఘాతకుడు (ప్రతిఘాతి)

контрреволюцио́нный విప్లవ ప్రతిఘాత

контрреволю́ция *ж* విప్లవ ప్రతిఘాతం

контруда́р *м* ఎదురుదెబ్బ, తిరుగుదెబ్బ; наноси́ть ~ తిరుగుదెబ్బ కొట్టు

конту́женный షెల్‌షాక్ తిన్న

конту́зить *сов.* (*вн.*) షెల్‌షాక్ తగులు

конту́зия *ж* షెల్‌షాక్

ко́нтур *м* రేఖాకృతి, ఆకారరేఖ

ко́нтурн||ый రేఖా; ~ый рису́нок రేఖా చిత్రం ◇ ~ая ка́рта రేఖా చిత్ర పటం

конура́ *ж* కుక్క గూడు

ко́нус *м* శంకు[వు], కూచి, కోను

конусообра́зный శంక్వాకార[ంగల], కూచియైన

конфедера́ция *ж* సమాఖ్య

конферансье́ *м нескл.* ప్రయోక్త

конфере́нция *ж* మహాసభలు, కాన్ఫరెన్సు, సమావేశం, సదస్సు

конфе́та *ж* చాక్లెటు

конфе́тн||ый: ~ая коро́бка చాక్లెట్ పాకెట్టు

конфиденциа́льно *нареч.* ఆంతరంగికంగా, రహస్యంగా, లోపాయికారీగా

конфиденциа́льный రహస్య, ఆంతరంగిక[మైన], లోపాయికారీ

конфиска́ция *ж* స్వాధీనం, జప్తు, జప్తీ

конфискова́ть *несов. и сов.* (*вн.*) స్వాధీనం చేసుకొను, జప్తు (జప్తీ) చేయు

конфли́кт *м* ఘర్షణ, సంఘర్షణ, తగాదా; вое́нный ~ సైనిక సంఘర్షణ (తగాదా); вступа́ть с ке́м-л. в ~ ఒకరితో తగాదా పడు

конфли́ктн||ый వివాదగ్రస్త; ~ое де́ло వివాదగ్రస్తమైన వ్యవహారం ◇ ~ая коми́ссия వివాద పరిష్కార కమిటీ

конфо́рка *ж* బర్నరు

конфронта́ция *ж* పరస్పరం తలపడడం, ఎదిరింపు, మోహరింపు

конфу́з *м* ఇరకాటం

конфу́зить, сконфу́зить (*вн.*) సిగ్గుపరచు, ఇరకాటంలో (ఇరుకున) పెట్టు

конфу́зиться, сконфу́зиться సిగ్గుపడు, ఇరుకులో (ఇరకాటంలో) పడు

конфу́зливый సిగ్గుగల; ~ челове́к సిగ్గరి

концентрацио́нный: ~ ла́герь కాన్సెంట్రేషన్ క్యాంపు

концентра́ция *ж* 1. (*действие*) సాంద్రీకరణ, కేంద్రీకరణ; ~ во́йск సైన్యాల కేంద్రీకరణ; ~ капита́ла పెట్టుబడి సాంద్రీకరణ 2. *хим.* [ద్రావణ] గాఢత, సాంద్రత

концентри́рованный 1. సాంద్రీకరణ 2. *хим.* గాఢ, సాంద్ర

концентри́ровать, сконцентри́ровать (*вн.*) సాంద్రీకరించు, కేంద్రీకరించు, కూడగట్టు; ~ внима́ние దృష్టిని కేంద్రీకరించు; ~ капита́л పెట్టుబడి సాంద్రీకరించు; ~ си́лы శక్తులను కూడగట్టు (కేంద్రీకరించు)

концентри́роваться, сконцентри́роваться కేంద్రీకృతమగు, సాంద్రీకృతమగు

конце́пция *ж* భావన, భావం

конце́рн *м* కన్సర్న్, సంస్థ

конце́рт *м* కాన్సర్ట్, కచేరి

концéртн||ый కాన్సర్ట్, కళా కార్యక్రమపు; ~ый зал కాన్సర్ట్ హాలు; ~ая прогрáмма కాన్సర్ట్ కార్యక్రమం (ప్రోగ్రాం)

концéсси||я *ж* 1. (*договор*) లీజు; полúтика ~й లీజు (కౌలుదారీ) విధానం; получáть ~ю на чтó-л. దేనికైనా కౌలు (లీజు) పొందు 2. (*предприятие*) కన్సెషన్, కౌలుకు ఇచ్చిన ప్రభుత్వ సంస్థ

концлáгерь *м* (концентрациóнный лáгерь) కాన్సెంట్రేషన్ క్యాంపు

кончáть, кóнчить (*вн.*) 1. పూర్తి (అంతం) చేయు; ~ жáтву మాసూలు పూర్తి చేయు; ~ рабóту పని పూర్తి చేయు 2. (*тв.*; *завершать*) ముగించు, ముగియు; ~ речь привéтствием ప్రసంగాన్ని అభివందనలతో ముగించు 3. (*завершать обучение*) పట్టభద్రుడగు, పూర్తి చేయు; он кóнчил университéт విశ్వవిద్యాలయ విద్య పూర్తి చేశాడు, విశ్వవిద్యాలయ పట్టభద్రుడయాడు 4. (с *тв.*; *прекращать*) అంతం చేయు; ~ войнý యుద్ధాన్ని అంతం చేయు ◇ кóнчить жизнь ఆత్మ హత్య చేసుకొను

кончá||ться, кóнчиться 1. ముగిసిపోవు; అంతమైపోవు (*о времени, сроке*); дождь кóнчился వాన ఆగి పోయింది; запáсы ~ются నిల్వలు అయిపోవస్తున్నాయి; собрáние ~ется సమావేశం ముగియబోతోంది; срок ~ется సమయం (వ్యవధి) అంతమైపోతున్నది 2. (*тв.*; *завершаться*) అంతమైపోవు, ముగియు; ~ться ничéм తుస్సుమని పోవు; э́тим всё и кóнчилось దానితో ఇది అంతమైంది; э́тим дéло не кóнчилось ఈ వ్యవహారం యింతటితో ముగియలేదు 3. (*умирать*) కన్ను మూయు, మరణించు, కాలధర్మం చెందు

кóнчен||ый *разг.*: э́то дéло ~ое ఈ సంగతి తేలిపోయింది (ఇంతటితో సరి); он человéк ~ый ఇంక వీడు బాగుపడడు

кóнчик *м* కొన, కొస, చివర; на ~ах пáльцев మునివేళ్లపై

кончúна *ж* కన్ను మూత, మృతి, మరణం; безврéменная ~ అకాల మరణం (మృతి)

кóнчить(ся) *сов. см.* кончáть(ся)

конъюнктýра *ж* పరిస్థితి; политúческая ~ రాజకీయ పరిస్థితి

конь *м* 1. గుర్రం; садúться на коня́ గుర్రమెక్కు 2. *шахм.*, *спорт.* గుర్రం ◇ дарёному коню́ в зýбы не смóтрят *погов.* ≅ బహుమతిగా లభించిన దానికి వంకలు పెట్టబోకు (పెట్టకూడదు)

коньк||ú *мн.* (*ед.* конёк *м*) స్కేట్స్; катáться на ~áх స్కేటింగు చేయు

конькобéжец *м* స్కేటర్, స్కేటింగు చేసేవాడు

конькобéжны||й: ~й спорт స్కేటింగు; ~е соревновáния స్కేటింగు పోటీ

конья́к *м* కొన్యాక్, బ్రాందీ

кóнюх *м* గుర్రపువాడు

конюшня *ж* గుర్రపు (అశ్వ) శాల, గుర్రాల కొట్టం

кооператúв *м* 1. సహకార సంఘం; жилúщный ~ గృహ సహకార సంఘం; сельскохозя́йственный ~ వ్యవసాయ సహకార సంఘం 2. *разг.* (*магазин*) సహకార అంగడి (కొట్టు)

кооператúвн||ый సహకార; ~ая торгóвля సహకార వాణిజ్యం

кооперáция *ж* 1. (*форма организации труда*) సహకారం 2. (*объединение*) సహకార సంఘం; потребúтельская ~ వినిమయదారుల సహకార సంఘం

кооперúрование *с* సహకారం

кооперúровать *несов. и сов.* (*вн.*) సహకార సంఘాలలో సంఘటిత పరచు

кооперúроваться *несов. и сов.* సహకార సంఘాలలో సంఘటితమగు

кооптúровать *несов. и сов.* (*вн.*) కో-ఆప్టు చేసుకొను

координациóнный: ~ комитéт సమన్వయ సంఘం

координáция *ж* సమన్వయం

координúрованн||ый సమన్వయ[పూర్వక]; ~ое развúтие సమన్వయపూర్వక అభివృద్ధి; ~ые дéйствия సమన్వయ కృషి

координúровать *несов. и сов.* (*вн.*) సమన్వయం చేయు

копáть *несов.* (*вн.*) 1. తవ్వు, తిరగవేయు; ~ зéмлю మట్టి తిరగవేయు 2. (*рыть*) తవ్వు; ~ я́му గుంట తవ్వు 3. (*выкапывать*) తవ్వి యెత్తు (తీయు); ~ картóфель బంగాళాదుంపలు తవ్వి తీయు

копáться *несов.* 1. (в *пр.*; *рыться*) తిరగదోడు 2. *перен.*: ~ в душé అనుభూతులను తిరగదోడు 3. *разг.* (в *пр.*; *искать, перебирая*) (లో) వెతుకు, వెదుకు, గాలించు, శోధించు; ~ в бумáгах కాగితాలలో వెదుకు (గాలించు) 4. *разг.* (с *тв. и без доп.*; *медлительно делать*) జాగు చేయు, మెల్లగా చేయు

копéйк||а *ж* కోపెక్కు; монéта в три ~и మూడు కోపెక్కుల నాణెం ◇ без ~и పైస కూడా లేకుండా, చిల్లిగవ్వ లేకుండా; трáтить всё до ~и ఉన్నదంతా ఖర్చు పెట్టు

ко́пи *мн. уст.* గనులు; каменноуго́льные ~ బొగ్గు గనులు; соляны́е ~ ఉప్పు గనులు

копи́лка *ж* డబ్బు పెట్టె, హుండీ

копи́рк||а *ж разг.* కార్బన్ పేపరు; писа́ть под ~у కార్బన్ పేపరుతో కాపీలు తీయు

копирова́льн||ый: ~ый аппара́т నకలు యంత్రం; ~ая бума́га కార్బన్ పేపరు

копи́рование *с* **1.** (*снятие копии*) నకలు తీయడం (రాయడం) **2.** (*подражание*) అనుకరణ

копи́ровать, скопи́ровать (*вн.*) **1.** నకలు తీయు (రాయు), కాపీ చేయు; ~ карти́ну చిత్రాన్ని కాపీ చేయు, చిత్రపు కాపీ చేయు **2.** (*подражать*) అనుసరించు, అనుకరించు

копиро́вка *ж разг. см.* копи́рование 1

копиро́вщик *м* కాపీయిస్టు

копи́ть *несов.* (*вн.*) **1.** మిగుల్చు, దాచిపెట్టు; ~ де́ньги డబ్బు మిగుల్చు (దాచిపెట్టు) **2.** *перен.* కూడబెట్టు; ~ зна́ния జ్ఞానాన్ని కూడబెట్టు

копи́ться *несов.* పోగుపడు

ко́пи||я *ж* **1.** నకలు; ~я карти́ны చిత్రంయొక్క ప్రతికృతి (నకలు); снима́ть ~ю నకలు తీయు (రాయు) **2.** *разг. перен.* పోలిక; ма́льчик — ~я своего́ отца́ ఆ అబ్బాయి సరిగా తన నాన్నకి నకలు (ప్రతిరూపం), ఆ కుర్రాడు తన నాన్న నోట్లోంచి ఊడిపడ్డట్టున్నాడు

копна́ *ж* కుప్ప, వామి; ~ се́на గడ్డి కుప్ప ◇ ~ воло́с ఒత్తు జుట్టు

ко́поть *ж* పొగమసి, కరధూపం; покрыва́ться ~ю మసి పారు

копоши́ться *несов.* **1.** (*о насекомых, зверях*) బిలబిలలాడు **2.** *разг.* (*о человеке*) జాగు (తాత్సారం) చేయు

ко́пра *ж* కురిడీ, కొబ్బరి

копти́т||ь, закопти́ть **1.** *тк. несов.* మసిబారు, మసకబారు; ла́мпа ~ లాంతరు (దీపం) మసిబారుతోంది **2.** (*вн.*; *мясо, рыбу и т. п.*) తంపటపెట్టు, కాల్చు ◇ не́бо ~ь జీవితం వృథా చేయు

копчён||ый తంపటపెట్టిన, కాల్చిన; ~ая колбаса́ తంపటపెట్టిన (కాల్చిన) సాసేజ్

копы́то *с* డెక్క; лошади́ное ~ రింఖ, గుర్రపు డెక్క

копьё *с* ఈటె, బల్లెం, బరిసె; мета́ть ~ ఈటె విసురు

кора́ *ж* **1.** (*дерева*) బెరడు, పట్ట **2.** (*верхний отвердевший слой*) చెక్క, పైపొర, పెంకు; ~ грязи మురికి పొర, చెత్త పొర ◇ ~ головно́го мо́зга *анат.* కార్టెక్స్; земна́я ~ *геол.* భూ పటలం

корабе́льн||ый నౌకా, ఓడ; ~ый ма́стер ఓడ నిర్మాణ కార్మికుడు; ~ая ма́чта ఓడ స్తంభం, కూపకం

кораблевожде́ние *с* నౌకాయాన శాస్త్రం

кораблекруше́ние *с* నౌకా భంగం, ఓడ మునక; терпе́ть ~ నౌక భంగమగు, ఓడ మునిగిపోవు

кораблестрое́ние *с* ఓడ[ల] (నౌకా) నిర్మాణం

кора́бль *м* **1.** ఓడ, నౌక; вое́нный ~ యుద్ధ నౌక; сади́ться на ~ ఓడ ఎక్కు **2.** (*летательный аппарат*) నౌక; косми́ческий ~ రోదసీ నౌక ◇ сжечь свои́ корабли́ యేరు దాటి తెప్ప తగలవేయు

кора́лл *м* ప్రవాళం, పవడం, పగడం

кора́ллов||ый **1.** ప్రవాళ, పగడాల; ~ый о́стров ప్రవాళ (పగడాల) దీవి; ~ый риф ప్రవాళ భిత్తిక, ప్రవాళ శిల; ~ое ожере́лье పగడాల దండ **2.** (*о цвете*) పగడం రంగు, పగడపు వన్నె; ~ые гу́бы పగడపు వన్నె పెదవులు

Кора́н *м* ఖురాను

коре́ец *м* కొరియా దేశస్థుడు

коре́йский కొరియన్; ~ язы́к కొరియన్ భాష

корена́стый దిట్టమైన, దుబ్బ [మనిషి], బొండాం లాంటి

корени́т||ься (в *пр.*) **1.** (*иметь причиной*) కారణమగు, మూలం; оши́бка ~ся в ... తప్పుకు కారణం ...లో వుంది, తప్పుకు ... మూలం **2.** (*глубоко таиться*) లోతుగా వేళ్లు పాతుకొను

коренн||о́й **1.** (*исконный*) ఆదిమ; ~о́е населе́ние ఆదిమ నివాసులు **2.** (*существенный*) మౌలికమైన, సమూలమైన; ~о́й вопро́с మౌలిక సమస్య; ~ы́е преобразова́ния సమూలమైన రూపాంతరీకరణలు, మౌలికమైన పరివర్తనలు ◇ ~ы́м о́бразом సమూలంగా

ко́р||ень *м* **1.** వేరు, పాదం, మూలం; ~ень де́рева చెట్టు వేరు (మూలం, మొదలు); ~ень зу́ба దంత మూలం **2.** *перен.* వేరు, మూలం, కారణం; ~ень зла కీడుకు మూలం; име́ть глубо́кие ~ни లోతుగా వేరూనుకొను, లోతుకు వేళ్లూనిన ఆధారం **3.** *грам.* ధాతువు **4.** *мат.* మూలం; знак ~ня వర్గమూలం, కరణీ చిహ్నం; квадра́тный ~ень వర్గమూలం; извлека́ть ~ень మూలం కనుగొను ◇ в ~не సమూలంగా, మౌలికంగా; в ~не пресека́ть సమూలంగా అరికట్టు; вырыва́ть с ~нем మూల మట్టంగా నిర్మూలించు (తొలగించు; изменя́ть в ~не సమూలంగా మార్చివేయు; смотре́ть в ~ень чего́-л. దేనినైనా లోతుగా పరిశీలించు; э́то в ~не непра́вильно ఇది భొత్తిగా తప్పు

корешо́к *м* 1. (*корень*) మూలిక 2. (*переплёта*) వెన్ను 3. (*квитанции*) కౌంటర్ ఫాయిలు, నకలు కాగితం

корзи́на *ж* బుట్ట, గంప, గూడ; పుటి (*для цветов*); по́лная ~ грибо́в గంపెడు కుక్కగొడుగులు

корзи́нка *ж см.* корзи́на; ~ для бума́г చిత్తు కాగితాల బుట్ట

коридо́р *м* నడవ, వసారా

кори́ть *несов. разг.* (*вн.*; *упрекать*) చివాట్లు పెట్టు

корифе́й *м высок.* ప్రముఖుడు; ~ нау́ки విజ్ఞాన శాస్త్ర ప్రముఖుడు

кори́чневый కాషాయ, కపిశ, ఇటుక (తుప్పు) [రంగు]; ~ цвет కాషాయ రంగు

ко́рк||а *ж* 1. చెక్క, పైపొర, పెంకు; ~а хле́ба బ్రెడ్డు పెచ్చు 2. (*кожура*) ఒలి, తొక్క, తోలు; апельси́новая ~а నారింజ తొక్క ◇ прочита́ть от ~и до ~и [పుస్తకం] ఆద్యంతం చదువు

корм *м* మేత, కవణం, దాణా, గాణం; задава́ть ~ మేత (దాణా) పెట్టు

корм||а́ *ж* ఓడ వెనక భాగం; за ~о́й ఓడ వెనక నీళ్లలో

корми́лец *м* పోషకుడు

корми́лица *ж* మాతృక, పాలదాది, ఉపమాత

корми́л||о *с*: стоя́ть у ~а вла́сти *книжн.* నాయకత్వం వహించు

корми́ть, накорми́ть, покорми́ть (*вн.*) 1. తినిపించు, (కి) తిండిపెట్టు, (కి) భోజనం పెట్టు; ~ обе́дом భోజనం పెట్టు; ~ скот на убо́й ప్రోదిసేయు, పిక్కబలిసేలా మేపు; в э́той столо́вой хорошо́ ко́рмят ఈ భోజనశాలలో మంచి తిండి పెడతారు 2. (*детёныша, ребёнка своим молоком*) పాలు కుడుపు 3. *тк. несов. перен.* (*содержать*) పోషించు; ~ всю семью́ కుటుంబమంతా పోషించు ◇ ~ обеща́ниями *разг.* వాగ్దానాలతో కడుపు నింపు

корми́ться *несов.* 1. మేత మేయు 2. (*тв.*; *добывать средства к жизни*) పోషించుకొను; ~ уро́ками ట్యూషన్ ద్వారా బతుకు (బతుకు గడుపు)

кормле́ние *с* (కి) తిండి పెట్టడం; ~ живо́тного మేత పెట్టడం; ~ гру́дью పాలు కుడపడం

кормово́й I *мор.* ఓడ వెనక భాగం; ~ ве́тер వాలు గాలి

кормов||о́й II పశుగ్రాసం, మేత; ~а́я ба́за పశుగ్రాసపు నిల్వలు; ~ы́е культу́ры పశుగ్రాసపు పంటలు; ~ы́е тра́вы పశుగ్రాసం

корму́шка *ж* మేత గాడి (తొట్టె)

ко́рмчий *м* 1. సరంగు 2. *перен. высок.* కర్ణధారుడు, కర్ణధారి

корнев||о́й 1. వేరు; ~а́я систе́ма де́рева చెట్టు వేళ్లు 2. *грам.* ధాతు; ~о́е сло́во ధాతుపదం

корнепло́ды *мн.* (*ед.* корнепло́д *м*) దుంపలు, గడ్డలు

коро́бит||ь, покоро́бить (*вн.*) 1. (*делать кривым*) సొట్టపడ (విరూపం) చేయు 2. *перен. разг.* (కి) అసహ్యం కలిగించు; меня́ ~ от его́ слов అతని మాటలు నాకు అసహ్యం కలిగిస్తున్నాయి

коро́биться, покоро́биться సొట్ట పడు

коро́бка *ж* 1. పెట్టె; ~ конфе́т స్వీట్స్ పెట్టె; ~ спи́чек అగ్గిపెట్టె 2. (*остов здания*) ఇంటి చట్రం ◇ черепна́я ~ *анат.* పుర్రె

коробо́к *м* పెట్టె; спи́чечный ~ అగ్గిపెట్టె

коро́ва *ж* ఆవు

коро́в||ий గో; ~ий наво́з గోమయం; ~ье ма́сло వెన్న; ~ье молоко́ గోక్షీరం

коро́вник *м* పశువుల శాల

короле́ва *ж в разн. знач.* రాణి

короле́вский రాజ; ~ дворе́ц రాజ భవనం

короле́вство *с* రాజ్యం

коро́ль *м в разн. знач.* రాజు

коромы́сло *с* 1. కావడి 2. (*у весов*) త్రాసుగోల ◇ дым ~м *разг.* కోలాహలం

коро́н||а *ж* 1. కిరీటం 2. *перен.* (*власть монарха*) మకుటం; лиша́ть ~ы సింహాసనచ్యుతుని చేయు 3. *астр.*: со́лнечная ~а సూర్య పరివేషం

корона́рн||ый *мед.*: ~ые сосу́ды హృదయకోశ నాళాలు

корона́ция *ж* పట్టాభిషేకం

коро́нк||а *ж* పంటి తొడుగు; золота́я ~а బంగారపు తొడుగు; ста́вить ~у [పంటికి] తొడుగు పెట్టించుకొను (అమర్చించుకొను)

коронова́ть *несов. и сов.* (*вн.*) (కి) పట్టం కట్టు, పట్టాభిషిక్తుని చేయు

корота́ть, скорота́ть (*вн.*): ~ вре́мя *разг.* కాలక్షేపం చేయు (పెట్టుకొను)

коро́тк||ий 1. దగ్గరి, కురుచ, హ్రస్వ, పొట్టి; ~ий путь దగ్గరి మార్గం, దగ్గర (అడ్డ) దోవ; ~ое пла́тье పొట్టి గౌను; пла́тье ей ко́ротко ఆ గౌను ఆమెకు పొట్టిది 2. (*по времени*) కొంచెం, కొద్ది; в ~ий срок కొద్ది కాలంలో 3. (*изложенный сжато*)

క్లుప్తమైన 4. *перен.* (*близкий, дружественный*): ~ое знакомство సన్నిహిత పరిచయం ◇ ~ая волна́ *радио* షార్ట్ వేవ్; ~ая па́мять జ్ఞాపక శక్తి తక్కువ; ру́ки ко́ротки! *разг.* [నీ] తాతలు దిగి రావాలి!

ко́ротко *нареч.* 1. పొట్టిగా, కురుచగా; ~ подстри́женный పొట్టిగా (కురుచగా) కత్తిరించిన 2. (*кратко, сжато*) క్లుప్తంగా; расска́зывать ~ క్లుప్తంగా చెప్పు 3. (*близко*) సన్నిహితంగా, చనవుగా; я ~ знако́м с ним నాకు అతను సన్నిహితంగా (బాగా) తెలుసు ◇ ~ говоря́ క్లుప్తంగా, (సంక్షిప్తంగా) చెప్పాలంటే; ~ и я́сно ముక్తసరిగా, టూకీగా

коротково́лновый *радио* షార్ట్‌వేవ్

короткометра́жный: ~ фильм సంక్షిప్త చిత్రం

коро́че *сравн. ст. к* коро́ткий *и* ко́ротко

корпе́ть *несов. разг.* (над *тв.*) కుస్తీ (తలపట్లు) పట్టు; ~ над кни́гами పుస్తకాలతో కుస్తీపట్టు

корпора́ция *ж* కార్పొరేషన్

ко́рпус *м* 1. (*мн.* ~ы; *туловище*) శరీరం 2. (*мн.* корпуса́; *остов*) చట్రం; ~ корабля́ నౌక చట్రం 3. (*мн.* корпуса́; *здание*) బ్లాక్ 4. (*мн.* корпуса́ *воен.*) కోర్, సైనిక దళం

корректи́ровать *несов.* (*вн.*) [సరి]దిద్దు

корре́ктность *ж* మర్యాద

корре́ктный మర్యాదగల

корре́ктор *м* ప్రూఫ్ రీడర్

корректу́р||а *ж* 1. (*исправление ошибок*) ప్రూఫ్‌లు దిద్దడం 2. (*оттиск*) ప్రూఫ్‌లు; пра́вить ~у ప్రూఫ్‌లు (అచ్చుతప్పులు) దిద్దు

корреспонде́нт *м* 1. (*тот, кто ведёт переписку с кем-л.*) ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవాడు, లేఖలు రాసేవాడు 2. (*газеты, журнала, радио*) విలేకరి; ~ газе́ты పత్రికా విలేకరి; специа́льный ~ ప్రత్యేక విలేకరి

корреспонде́нция *ж* 1. (*переписка*) ఉత్తరప్రత్యుత్తరాలు 2. *собир.* టపా, తపాలు, పోస్టు; заказна́я ~ రిజిస్టర్డ్ పోస్టు 3. (*сообщение в печати*) వార్తా విశేషం

корро́зия *ж* క్షయం

корру́пция *ж* అవినీతి, లంచగొండితనం

корсе́т *м* పట్టీ; ортопеди́ческий ~ ఆర్థోపెడిక్ పట్టీ

корт *м*: те́ннисный ~ టెన్నిస్ కోర్టు

ко́рточк||и *мн.*: сиде́ть на ~ах పాదాలమీద కూర్చొను

корчева́ть *несов.* (*вн.*) నిర్మూలించు, వేరుతో తీసివేయు, నిర్మూలం చేయు

ко́рчит||ь, ско́рчить (*вн.*) 1. *безл.* (*сводить судорогами*) గిజగిజ, గిలగిల; его́ ~ от бо́ли అతను బాధతో గిలగిల కొట్టుకుంటున్నాడు, అతను బాధతో చుమ్మలు చుట్టుకుపోతున్నాడు 2. *разг. тк. несов.* (*прикидываться кем-л.*) నటించు; ~ь из себя́ дурака́ మూర్ఖునిగా నటించు; ~ь из себя́ у́мника చాలా తెలివైనవాడన్నట్లు నటించు ◇ ~ь ро́жи (грима́сы) *разг.* వెక్కిరించు

ко́рчиться, ско́рчиться: ~ в су́дорогах (конву́льсиях) గిజగిజ (గిలగిల) కొట్టుకొను, గిజగిజలాడు; ~ от бо́ли నొప్పితో (బాధతో) గిజగిజలాడు

ко́ршун *м* గద్ద, శ్యేనం, గృధ్రం

коры́стн||ый స్వార్థ; ~ые це́ли స్వార్థ ప్రయోజనాలు

корыстолюби́вый స్వార్థపర; ~ челове́к స్వార్థపరుడు

корыстолю́бие *с* స్వార్థం, స్వార్థపరత్వం, స్వార్థ ప్రయోజనం

коры́сть *ж* 1. (*выгода, польза*) ప్రయోజనం, లాభం 2. *см.* корыстолю́бие

коры́т||о *с* తొట్టె ◇ остава́ться у разби́того ~а ఉన్నదంతా ఊడ్చి పెట్టుకుపోవు

корь *ж* అమ్మవారు, ఆట్లమ్మ

коря́вый 1. గరుకుగా వున్న, గరుకైన 2. *перен. разг.* (*о почерке*) వంకర టింకర, కొక్కిరి బిక్కిరి

коря́га *ж* మెలితిరిగిన కర్ర

коса́ I *ж* జడ, వేణి; заплета́ть ко́су జడ వేయు (అల్లు); ко́сы, уло́женные в у́зел జడముడి, కొప్పు

коса́ II *ж с.-х.* కొడవలి ◇ нашла́ ~ на ка́мень *погов.* మొండికి మొండి

коса́ III *ж геогр.* అగ్రం, స్పిట్

коса́рь *м* (*косец*) కొడవలితో కోసేవాడు, కోత కూలీ

ко́свенно *нареч.* పరోక్షంగా

ко́свенны||й పరోక్ష; ~й намёк అన్యాపదేశం; ~е ули́ки పరోక్ష సాక్ష్యం; ~м путём పరోక్షంగా ◇ ~й паде́ж *грам.* ద్వితీయా విభక్తి

коси́лка *ж* [గడ్డి] కోత యంత్రం

ко́синус *м мат.* కోసైన్, కోజ్య, కోటిజ్యానాన్

коси́||ть I, скоси́ть (*вн.*) 1. కోయు 2. *перен.* ఊడ్చి (తుడిచి) పెట్టు, పొట్టన పెట్టుకొను, పడక పట్టించు; эпиде́мия ~ла всех подря́д అంటువ్యాధ్యం

ప్రతిఒక్కడినీ పడకపట్టించింది, అంటుజాడ్యం మొత్తం అందర్నీ పొట్టన బెట్టుకుంది

косить II *несов.* (*быть косоглазым*) మెల్లకన్ను కలిగి వుండు

коситься, покоситься 1. ఓరగా (క్రీగంట) చూచు 2. *перен.* అనుమానంగా చూచు

косматый 1. (*с длинной густой шерстью*) ఎలుగుబంటి [లాంటి] జట్టుగల 2. (*всклокоченный*) చింపిరి జుట్టుగల, రుప్పతలగల

косметика *ж* 1. కాస్మెటిక్స్ వాడకం 2. *собир.* సౌందర్య పోషక పరిమళ ద్రవ్యాలు

косметическ||ий కాస్మెటిక్, సౌందర్య పోషక; ~ий кабинет సౌందర్య ప్రవర్ధక కేంద్రం; ~ое средство కాస్మెటిక్

космическ||ий అంతరిక్ష; ~ий корабль రోదసీ (వ్యోమ) నౌక; ~ий полёт అంతరిక్ష ప్రయాణం; ~ая ракета అంతరిక్ష రాకెట్టు; ~ое пространство అంతరిక్షం, విశ్వాంతరాళం

космодром *м* కాస్మొడ్రోమ్

космонавт *м* వ్యోమగామి, రోదసీ ప్రయాణికుడు, అంతరిక్ష యాత్రికుడు

космонавтика *ж* కాస్మనాటిక్స్, అంతరిక్ష యాన శాస్త్రం

космополит *м* కాస్మపొలిటన్

космополитизм *м* కాస్మపొలిటనిజం

космополитический కాస్మపొలిటన్, జాతి అతీత

космос *м* అంతరిక్షం, రోదసి; исследование ~а రోదసీ పరిశోధన; полёт в ~ రోదసి (అంతరిక్ష) ప్రయాణం, రోదసీ యాత్ర

косность *ж* జడత్వం

косноязычие *с* ధారాళంగా మాట్లాడలేనితనం, నాలుక ఆడకపోవడం

косноязычный ధారాళంగా మాట్లాడలేని, నాలుక ఆడని (తిరగని) (*о человеке*); నంగినంగి మాటలు (భాష) (*о речи*)

коснуться *сов. см.* касаться

косный జడ; ~ человек జడుడు

косо *нареч.* 1. ఏటవాలుగా (*не отвесно*); వంకరగా (*под углом*) 2. *перен.* అనుమానంగా

косоглазие *с* మెల్ల, మెల్లచూపు, గిల్లచూపు

косоглаз||ый మెల్లకంటి; ~ый мужчина మెల్లకంటి వాడు; ~ая женщина మెల్లకంటిది

косогор *м* [కొండ] వాలు

кос||ой 1. కోసు, ఓర, ఏటవాలైన; ~ой дождь ఏటవాలుగా వర్షం [కురుస్తుంది]; ~ой луч ఏటవాలు కిరణం; ~ая черта వాలు రేఖ 2. (*покосившийся*) ఒరిగిన; ~ой забор ఒరిగిన కంచె 3. (*косоглазый*) మెల్ల[కంటి] 4. *в знач. сущ. м разг.* మెల్లకంటివాడు ◇ ~ой угол *мат.* వాలు కోణం

косолапый 1. దొడ్డి కాళ్ళుగల[వాడు] 2. *перен. разг.* చేతకాని, ఏబ్రాసి

костенеть, закостенеть 1. (*от холода*) బిగిసిపోవు 2. (*от страха и т. п.*) మొద్దుబారు, కొరడుబారు

костёр *м* చలిమంట; разводить ~ చలిమంట వేయు ◇ пионерский ~ చలిమంట చుట్టూ యువ పయనీర్ల ప్రదర్శన

костист||ый 1. (*с крепкими широкими костями*) దృఢకాయుడు 2. (*с множеством мелких костей*) ముళ్ల, ముళ్లెక్కువగా వున్న; ~ая рыба ముళ్ల చేప

костлявый 1. (*с выступающими костями*) దృఢకాయుడు 2. *см.* костистый 2

костн||ый ఎముక, అస్థిగత; ~й туберкулёз ఎముక ట్యుబెర్క్యులోసిస్, అస్థిగత క్షయవ్యాధి; ~е заболевания అస్థిగత వ్యాధులు ◇ ~й мозг *анат.* అస్థిసారం, మజ్జ

косточк||а *ж* 1. చిన్న ఎముక 2. (*плода*) గింజ, టెంక, పిక్క ◇ перемывать ~и кому-л. *разг.* ఒకరిని తూర్పారబట్టు, ఒకరిని ఈకకి ఈక తోకకి తోక పీకు, ఒకరిని కడిగి ఎండవేయు

костыль *м* 1. చంకకర్ర, ఆనుకర్ర; ходить на костылях చంకకర్ర ఆసరాతో నడచు 2. (*большой гвоздь*) పెద్ద మేకు

кост||ь *ж* 1. ఎముక, అస్థి; грудная ~ь ఛాతీ ఎముక, ఉరోస్థి; бедренная ~ь తుంటి ఎముక; рыбья ~ь చేప ముల్లు; перелом ~и ఎముక విరుగుట, అస్థి భంగం 2. (*игральная*) పాచిక; играть в ~и పాచికలాడు ◇ язык без ~ей *разг.* నోటికి ఏమి వస్తే అది మాట్లాడు; продрогнуть до ~ей చలి ఎముకలు కొరికేసింది

костюм *м* 1. దుస్తులు, డ్రెస్సు; вечерний ~ ఈవెనింగ్ డ్రెస్సు; купальный ~ బేతింగ్ సూటు; маскарадный ~ మారువేషం; национальный ~ జాతీయ దుస్తులు 2. (*верхнее платье*) సూటు

костюмированный: ~ бал చిత్రవిచిత్ర వేషాల వినోద కాలక్షేపం

костяк *м* 1. (*скелет*) అస్థిపంజరం, వెన్నెముక 2. *перен.* నిగ్గు

костяной 1. ఎముక; దంత (*из слоновой кости*);

~ нож దంతపు చాకు 2. (*добываемый из костей*) ఎముకల

косу́ля *ж зоол.* జింక

косы́нка *ж* తలరుమాలు

косьба́ *ж* లవనం, కోయడం, కోత

кося́к I *м* (*двери, окна́*) నిలువు పట్టె

кося́к II *м* (*рыбы*) [చేపల] గుంపు

кот *м* పోతు (మగ) పిల్లి

котанге́нс *м мат.* కోటాంజెంట్

котёл *м* 1. ఆండా, గాబు, కాగు 2. *тех.* బాయిలరు; паровóй ~ నీళ్ల బాయిలరు

котело́к *м* 1. (*посуда*) పాత్ర; గిన్నె (*тж. солдатский*) 2. (*головной убор*) టోపీ, బౌలరు హాట్

коте́льная *ж* బాయిలరు గది

котёнок *м* పిల్లిపిల్ల, పిల్లికూన

ко́тик *м* 1. *зоол.* (*тж.* морскóй ~) సముద్రపు నీటి ఎలుగు 2. (*мех*) సముద్రపు నీటి ఎలుగు బొచ్చు

коти́роваться *несов. прям., перен.* పరిగణింప బడు, మన్నింపబడు; высокó ~ ఉన్నతంగా పరిగణింప బడు

котле́та *ж* కట్లెట్; отбивнáя ~ కట్లెట్ చాప్

котлова́н *м* పునాది స్థలం, గొయ్యి

котлови́на *ж* లోయ, అఖాతం

кото́мка *ж уст.* సంచి

кото́р||ый *мест.* 1. *вопр.* ఎవరు, ఎవడు; ~ый из них? వారిలో ఎవరు (ఎవడు)?; ~ый тебé год? నీ వయస్సు ఎంత?; ~ый час? టైమెంత?; в ~ом часý? ఎన్ని గంటలకు?; ~ый раз? ఎన్ని సార్లు? 2. *неопр.*: ~ый день పదేపదే [రోజూ]; ~ый раз я говорю́ тебé э́то ఇది నీకు లక్ష సార్లు చెప్పాను 3. *относ.*: ребёнок, ~ый идёт в шкóлу బడికి వెళ్లు తున్న పిల్లాడు; дéвочка, ~ая принеслá письмó ఉత్తరం తీసుకువచ్చిన పాప; э́то дом, в ~ом я роди́лся నా పుట్టిల్లు ఇదే; кни́га, ~ая лежи́т на столé బల్లమీద ఉన్న పుస్తకం; словá, ~ые он говори́т అతను చెప్పేది

кото́рый-нибудь *мест. см.* какóй-нибудь

котте́дж *м* బంగళా, కాటేజి

ко́фе *м нескл.* కాఫీ; ~ в зёрнах కాఫీ గింజలు; ~ с молокóм పాలు కలిపిన కాఫీ; раствори́мый ~ ఇన్‌స్టెంట్ కాఫీ; вари́ть ~ కాఫీ కాచు (తయారు చేయు)

кофева́рка *ж* కాఫీ పాత్ర

кофеи́н *м* కెఫీన్

кофе́йник *м* కాఫీ పాత్ర

кофе́йн||ый 1. కాఫీ; ~ое дéрево కాఫీ మొక్క 2. (*о цвете*) కాఫీ పొడి [రంగు]

ко́фта *ж* జాకెట్టు

ко́фточка *ж* బ్లౌజు, రవిక

коча́н *м*: ~ капýсты కాబేజీ పువ్వు

кочева́ть *несов.* 1. సంచరించు, సంచార జీవితం గడుపు; వలస పోవు (*о животных*) 2. *перен. разг.* తిరుగుతూ ఉండు

коче́вник *м* సంచారి, దేశదిమ్మరి; ~и సంచార తెగలు

кочево́й సంచార; вести́ ~ óбраз жи́зни సంచార జీవితం గడుపు (బతుకు)

коче́вье *с* (*стоянка*) బస

кочега́р *м* ఫైర్‌మన్, ఇంజన్‌లో బొగ్గు వేసేవాడు

кочега́рка *ж* ఫర్నేసుగూడు

кочене́ть, закоченéть, окоченéть 1. చలికి బిగ్గర బిగియు (బిగిసిపోవు) 2. (*о трупе*) నిట్టనిలుగు

кочерга́ *ж* పోకరు, కడ్డీ

кочеры́жка *ж* కేబేజీ కాడ

ко́чка *ж* గడ్డి దుబ్బు

коша́чий *в разн. знач.* పిల్లి, పిల్లి లాంటి

кошелёк *м* [మనీ]పర్సు, డబ్బు సంచి

ко́шк||а *ж* 1. పిల్లి 2.: ~и *мн. тех.* కాలి క్లాంపులు ◇ жить как ~а с собáкой *разг.* నిప్పుకూ నీళ్లకూ ఉండే స్నేహం; у негó ~и скребýт на сéрдце *разг.* అతను మనో వ్యాధితో కృంగిపోతున్నాడు, అతను ఆందోళన పడుతున్నాడు

кошма́ *ж* రొజాయి, జంపఖానా

кошма́р *м* 1. (*тяжёлый сон*) పీడకల 2. (*что-л. ужасное*) ఘోరం, దారుణం

кошма́рный 1.: ~ сон పీడకల 2. *разг.* (*отвратительный*) ఘోరమైన

кощу́нственный దూషణపూర్వకమైన, అవమానకర మైన

кощу́нство *с* 1. *рел.* దైవ దూషణ 2. (*оскорбление*) అవమానం

кощу́нствовать *несов.* 1. *рел.* దైవ దూషణ చేయు 2. (*оскорблять*) అవమాన పరచు

коэффицие́нт *м* గుణకం, గుణాంకం

КПСС (Коммунисти́ческая пáртия Совéтского Сою́за) సి.పి.యస్.యూ. (సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ)

краб *м* పీత, ఎండ్రకాయ

кра́ден||ый 1. దొంగ, దొంగిలించిన 2.: ~ое *в знач. сущ.* с దొంగిలించినది

краеуго́льный *книжн.*: ~ вопро́с కీలక (మౌలిక) సమస్య; ~ ка́мень పునాది రాయి, మూల స్తంభం

кра́ешек *м разг. см.* край 1

кра́ж||а *ж* దొంగతనం, చోరీ, అపహరణం; соверша́ть ~у దొంగతనం చేయు, దొంగిలించు, అపహరించు

край *м* 1. చివర, అంచు; ~ стола́ బల్ల చివర; на краю́ доро́ги రోడ్డు వార; на краю́ ле́са అడవి చివర; наполня́ть до краёв అంచువరకు నిండు; ли́ться че́рез ~ అంచుపైకి పొంగిపోవు, పొర్లిపారు, పొర్లు 2. దేశం, ప్రదేశం (*страна*); ప్రాంతం, సీమ (*о́бласть, ме́стность*); краси́вый ~ అందమైన (మనోహరమైన) ప్రదేశం; родно́й ~ స్వదేశం, మాతృదేశం; в чужи́х края́х దేశాంతరాలలో 3. (*администрати́вно-территориа́льная едини́ца*) ప్రాంతం ◇ на краю́ про́пасти అఘాతపు టంచున; на краю́ све́та ప్రపంచపుటంచులో

кра́йне *нареч.* అత్యంత, మహా, ఎంతో; ~ необходи́мо అత్యవసరంగా, ఆవశ్యకంగా; ~ ре́дко మహా (బహు, మిక్కిలి) అరుదుగా; ~ сожале́ю నేను చాలా విచారిస్తున్నాను; ~ нужда́ться в чём-л. ఏదైనా ప్రాణావసరమగు

кра́йн||ий 1. చివరి, కడపటి, ఆఖరి; ~ий дом చిట్టచివరి ఇల్లు 2. (*преде́льный*) తుది; ~ий срок తుది వ్యవధి 3. (*исключи́тельный, чрезвыча́йный*) అతి, మిక్కిలి, పరమ; ~яя необходи́мость ఆవశ్యకత; ввиду́ ~ей необходи́мости చాలా (ఎంతో, బాగా, అతి) అవసరమైనందువల్ల; ~яя нужда́ కటిక (గర్భ) దారిద్ర్యం; ~ие ме́ры అతి (తీవ్ర) చర్యలు ◇ в ~ем слу́чае కనీస పక్షంలో; Кра́йний Се́вер ఆర్కిటిక్

кра́йност||ь *ж* విపరీతం, వైపరీత్యం, అతి; переходи́ть из одно́й ~и в другу́ю అతివృష్టి అనావృష్టిగా ప్రవర్తించు, ఒక కొసనుంచి మరొక కొసకి వెళ్ళు ◇ впада́ть (вдава́ться) в ~ь అతిగా (విపరీతంగా) ప్రవర్తించు

кран I *м* ట్యాప్, కుళాయి, పంపు; водопрово́дный ~ నీళ్ల ట్యాప్ (కుళాయి)

кран II *м* (*подъёмный*) క్రేను

кранов́щик *м* క్రేను డ్రైవరు (ఆపరేటరు)

кра́па||ть *несов.* జల్లు; дождь ~ет వర్షం జల్లు పడుతోంది

крапи́ва *ж* దూలగొండి, దురదగొండి

кра́пина *ж* మచ్చ, చుక్క

кра́пинка *ж см.* кра́пина

краса́вец *м* అందగాడు, రూపసి

краса́вица *ж* అందకత్తె, సుందరి

краси́во *нареч.* చక్కగా, అందంగా, ఇంపుగా

краси́в||ый *в разн. знач.* సుందరమైన, సొగసుగా వున్న, మనోహరమైన; ~ый го́род సుందరమైన నగరం; ~ый мужчи́на అందగాడు; ~ый посту́пок చక్కని ప్రవర్తన; ~ая же́нщина అందగత్తె, సుందరి, సింగారి; ~ая оде́жда ఇంపు సొంపైన బట్టలు; ~ая похо́дка సొగసైన నడక; ~ое ме́сто మనోహరమైన ప్రదేశం

краси́льщик *м* రంగరి, డైయర్

краси́тель *м* రంగు

кра́сит||ь, вы́красить, окра́сить (*вн.*) 1. రంగు (చాయ) వేయు, డై; ~ь гу́бы పెదవులకు రంగు వేయు; ~ь мате́рию в кра́сный цвет గుడ్డకు ఎర్ర రంగు వేయు 2. *тк. несов.* (*украша́ть*) అలంకరించు, సింగారించు; улы́бка ~ челове́ка మనిషికి చిరునవ్వే సింగారం

кра́си||ться *несов.* 1. రంగు వేయబడు; э́та мате́рия хорошо́ ~тся ఈ గుడ్డకి రంగు బాగా అంటుతుంది 2. (*па́чкать кра́ской*) రంగు అంటుకొను 3. (*по́льзоваться косме́тикой*) కాస్మెటిక్స్ ఉపయోగించు, సింగారించుకొను; [జుట్టుకు] రంగు వేయు (*кра́сить во́лосы*)

кра́с||ка I *ж* 1. రంగు; కజ్జలం (*для век и ресни́ц*); акваре́льная ~ка నీటి రంగు, వాటర్ కలర్; ма́сляная ~ка ఆయిల్ పెయింటు; писа́ть ~ками వర్ణచిత్రం చిత్రించు 2. *обы́чно мн.* (*тон, цвет*) చాయలు, రంగులు; осе́нние ~ки ఆకురాలు ఋతువు చాయలు, ఆకురాలు కాలపు వన్నెలు 3. *перен.* (*вырази́тельные сре́дства*) వర్ణం; не жале́ть ~ок అతిశయంగా వర్ణించి చెప్పు; опи́сывать я́ркими ~ками ఉజ్వల వర్ణాల్లో చిత్రించు 4. (*румя́нец*) ముఖం ఎర్ర బారడం; ~ка бро́силась ей в лицо́ ముఖం ఎర్ర బారింది

кра́ск||а II *ж разг.* రంజనం, రంగు వేయడం; отдава́ть в ~у రంగు వేయించు

красне́||ть, покрасне́ть 1. ఎర్రబడు, ఎర్రగా కందు, ఎర్రబారు; ру́ки ~ют от хо́лода చలివల్ల చేతులు ఎర్రగా కందుతాయి (ఎర్రబడుతాయి); я́годы ~ют పండ్లు ఎర్రబడుతున్నాయి 2. చెక్కిళ్ళు ఎర్రబడు (*от стыда́, смуще́ния*); కళ్ళు చింత నిప్పుల్లా ఎర్రనగు (*от зло́сти*) 3. *тк. несов. перен.* (*стыди́ться*) సిగ్గుపడు; ~ть за своё поведе́ние తన ప్రవర్తన

గురించి సిగ్గుపడు 4. *тк. несов.* (*виднеться*): что-то ~ет вдали́ దూరంలో ఏదో ఎర్రగా కనపడుతూంది

красноарме́ец *м уст.* ఎర్రసైనికుడు, రెడ్ ఆర్మీ సైనికుడు

красноарме́йск||ий *уст.*: ~ие отря́ды ఎర్ర సైనిక దళం

красногварде́ец *м ист.* రెడ్‌గార్డు

красногварде́йский *ист.*: ~ отря́д రెడ్ గార్డు దళం

краснознамённый ఎర్ర జెండా బిరుదు బహూకరింప బడిన (గ్రహీత)

красноречи́в||ый 1. వాగ్మి, వక్త, వాగ్ధాటిగల; ~ый челове́к మాటకారి 2. *перен.* (*выразительный*) భావభరిత; ~ый взгляд భావభరితమైన చూపు 3. *перен.* (*убедительный*) నమ్మించే, తిరుగులేని; ~ое доказа́тельство తిరుగులేని రుజువు

красноре́чие *с* వక్తృత్వం, వాగ్ధాటి

краснота́ *ж* ఎర్రదనం, ఎరుపు; ~ в го́рле గొంతులో ఎరుపు; ~ на ко́же చర్మంపై ఎరుపు

краснофло́тец *м уст.* ఎర్ర నౌకా దళ నావికుడు

краснощёкий ఎర్ర బుగ్గలు గల, ఎర్ర బుగ్గల

кра́сн||ый ఎర్ర, అరుణ; ~ое зна́мя ఎర్ర జెండా, అరుణ పతాక ◇ ~ая строка́ ఇండెంటు చేసిన పంక్తి; писа́ть с ~ой строки́ కొత్త పేరా మొదలుపెట్టు; ~ое вино́ రెడ్ వైన్; проходи́ть ~ой ни́тью че́рез что-л. దేనిలోనైనా పూసల్లో దారంలా వుండు; для ~ого словца́ *разг.* శుష్క వాక్చాతుర్య ప్రదర్శన కోసం

красова́ться *несов.* 1. (*выделяться красотой*) అందంలో అందరినీ తలదన్ను 2. *разг.* (*быть на виду*) కనపడు 3. (*выставлять себя напоказ*) డంబించు, డంబము (పటాటోపం) ప్రదర్శించు

красота́ *ж* 1. సౌందర్యం, ఇంపు సొంపు, అందం, రామణీయకత; ~ лица́ సుముఖత 2.: красо́ты *мн.* (*красивые места*) సౌందర్యం, రామణీయకత; красо́ты приро́ды ప్రకృతి రామణీయకత (సౌందర్యం)

красо́тка *ж разг.* అందకత్తె, చక్కని చుక్క, సౌందర్య రాశి

кра́сочн||ый 1. (*яркий*) నానా వర్ణ సంశోభితమైన 2. *перен.* భావగర్భితమైన, అర్థవంతమైన; ~ый приме́р అర్థవంతమైన ఉదాహరణ; ~ое описа́ние కళ్లకు కట్టేలా చేసే వర్ణన

красть, укра́сть (*вн.*) దొంగిలించు, ఎత్తుకుని పోవు, కైంకర్యం (కా) జేయు, అపహరించు; జేబుకొట్టు (*из карма́на*)

кра́сться *несов.* పిల్లిలా వెళ్లు (వచ్చు)

кра́сящ||ий: ~ее вещество́ రంగు పదార్థం

кра́тер *м* అగ్ని పర్వత, బిలం; лу́нный ~ చంద్ర బిలం

кра́тк||ий 1. హ్రస్వ, కొద్ది రోజుల; ~ий визи́т కొద్ది రోజుల పర్యటన; ~ая речь హ్రస్వ ప్రసంగం 2. (*изложенный сжато*) సంక్షిప్త, క్లుప్తమైన, స్థూల, సంగ్రహ; ~ий обзо́р సమీక్ష; ~ая биогра́фия సంక్షిప్త (సంగ్రహ) జీవిత చరిత్ర ◇ ~ий гла́сный *лингв.* హ్రస్వాచ్చు; ~ий слог హ్రస్వం

кра́тко *нареч.* క్లుప్తంగా, టూకీగా

кратковре́менный స్వల్ప కాలిక[మైన], కొద్ది రోజుల

краткосро́чн||ый స్వల్ప కాలిక; ~ый о́тпуск స్వల్ప కాలిక సెలవు; ~ая ссу́да స్వల్ప కాలిక వాయిదా రుణం

кра́ткость *ж* క్లుప్తత, హ్రస్వత

кра́тн||ый *мат.* 1. విభాజ్య 2.: ~ое *в знач. сущ. с* గుణిజం

кратча́йш||ий *превосх. ст. от* кра́ткий మిక్కిలి శీఘ్రమైన; ~ее расстоя́ние మిక్కిలి శీఘ్రమైన దూరం

крах *м* 1. దివాళా, దివాలా 2. *перен.* ఓటమి, పతనం; терпе́ть ~ ఓటమి చెందు, పతనమగు

крахма́л *м* పిండి పదార్థం, స్టార్చి, గంజి

крахма́лить, накрахма́лить (*вн.*) [బట్టలకు] గంజి పెట్టు

крахма́льный 1. స్టార్చి 2. (*накрахмаленный*) గంజి పెట్టిన; ~ воротничо́к గంజి పెట్టిన కాలరు

кра́шение *с* రంజనం, రంగు వేయడం, డైయింగ్

кра́шеный రంగు వేయబడిన, డై చేయబడిన

кре́дит *м бух.* జమ; де́бет и ~ ఖర్చు, జమ

креди́т *м* పరపతి, ఖాతా, రుణం; предоставля́ть кому́-л. ~ ఒకరికి అప్పు (రుణం) ఇచ్చు; покупа́ть в ~ ఖాతామీద (పరపతిమీద) కొను

креди́тный రుణ, పరపతి; ~ банк రుణ (పరపతి) బ్యాంక్ ◇ ~ биле́т *уст.* బ్యాంక్‌నోటు

кредитова́ние *с* రుణమివ్వడం

кредитова́ть *несов. и сов.* (*вн.*) రుణమిచ్చు

кредито́р *м* రుణదాత

кредитоспосо́бность *ж* రుణ తీర్మాన సామర్థ్యం, అప్పు తీర్చగలిగి వుండడం

кредитоспосо́бный రుణ తీర్మాన సామర్థ్యం కలిగిన, అప్పులు తీర్చగల

кре́до *с нескл.* విశ్వాసం, కార్యక్రమం

кре́йсер *м* యుద్ధ నౌక, క్రూయిజర్

крейси́ровать *несов.* (*совершать рейсы*) [ఒక రేవునుంచి మరో రేవుకి] రాకపోకలు సాగించు

крем *м* 1. (*кондитерский, косметический*) క్రీము; ~ для бритья́ షేవింగ్ క్రీము 2. (*сапожная мазь*) బూట్ పాలిష్

крема́торий *м* దహన మందిరం

крема́ция *ж* అగ్నిక్రియ, దహనం, నిర్దహనం

креме́нь *м* 1. ఫ్లింట్, చెకుముకి రాయి 2. *перен. разг.* వజ్ర హృదయం

кремлёвск||ий క్రెమ్లిన్; ~ая ба́шня క్రెమ్లిన్ గోపురం; ~ая стена́ క్రెమ్లిన్ గోడ

кремль *м* దుర్గం, క్రెమ్లిన్; Моско́вский Кремль మాస్కో క్రెమ్లిన్

кре́мний *м хим.* సిలికాన్

кремни́стый రాతి

кре́мовый 1. క్రీముతో తయారు చేసిన (*из крема*); క్రీముతో (*с кремом*) 2. (*о цвете*) మీగడ రంగు [గల]

крен *м* 1. పక్కకు ఒరగడం 2. *перен.* మలుపు, మొగ్గు

кре́ндель *м* మెలిక కేకు (పిండి వంటకం)

крени́ть, накрени́ть (*вн.*) పక్కకు ఒరగచేయు

крени́ться, накрени́ться పక్కకు ఒరుగు

крепдеши́н *м* క్రేప్‌సిల్కు

крепи́ть *несов.* (*вн.*) 1. (*прикреплять, соединять*) బిగించు, ముడివేయు, గట్టిగా కట్టు 2. *горн.* పోటు (పోటీ) పెట్టు 3. *перен.* స్థిరపరచు, బలపరచు; ~ дру́жбу మైత్రిని బలపరచు (పటిష్ఠం చేయు); ~ оборо́ну страны́ దేశ రక్షణను స్థిరపరచు

крепи́ться *несов.* [కన్నీళ్ళు] ఆపుకొను (*чтобы не заплакать*); ఉగ్గబట్టుకొను (*чтобы не засмеяться*); ధైర్యం చిక్కబట్టుకొను (*мужаться*)

кре́пк||ий 1. గట్టి, దృఢమైన; ~ая верёвка గట్టి తాడు 2. (*выносливый, здоровый*) దృఢమైన, బలమైన; ~ий мужчи́на దృఢగాత్రుడు, ఆరోగ్యవంతుడు; ~ий органи́зм దేహదారుఢ్యం; ~ое здоро́вье మంచి (సౌష్ఠవమైన) ఆరోగ్యం 3. *перен.* (*надёжный, неизменный*) స్థిరమైన, గట్టి, దృఢ; ~ая ве́ра గట్టి (దృఢ) విశ్వాసం; ~ая дру́жба స్థిర (దృఢ) మైత్రి 4. (*сильный*) తీవ్రమైన; ~ий ве́тер పెనుగాలి; ~ий моро́з తీవ్రమైన చలి 5. (*насыщенный*) చిక్కని; ~ий ко́фе చిక్కని (స్ట్రాంగ్) కాఫీ; ~ий чай చిక్కని (స్ట్రాంగ్) టీ ◇ ~ий сон గాఢ నిద్ర; ~ая хва́тка గట్టి పట్టు; ~ое словцо́ *разг.* దురుసు మాట

кре́пко *нареч.* 1. గట్టిగా, బిగుతుగా; ~ держа́ться గట్టిగా పట్టుకొను; ~ завя́зывать గట్టిగా (బిగుతుగా) కట్టు (ముడుచు); ~ обнима́ть గట్టిగా కౌగిలించుకొను; ~ целова́ть ఆప్యాయంగా ముద్దుపెట్టుకొను 2. *разг.* (*очень сильно*) ఎంతో, గాఢంగా; ~ заду́маться గాఢంగా ఆలోచించు; పర్యాలోచనలో మునిగిపోవు; ~ люби́ть ఎంతో (గాఢంగా) ప్రేమించు

крепле́ние *с* 1. (*действие*) బిగించడం, స్థిరపరచడం 2. *горн.* పోటీ, బోటు 3. (*у лыж*) బైండింగు

кре́пнуть, окре́пнуть స్థిరపడు, బలపడు, నెలకొను

крепостни́ческий: ~ строй భూదాస్య వ్యవస్థ (విధానం), ఫ్యూడలిజం

крепостни́чество *с* భూదాస్యం

крепостно́й I 1. భూదాస్య, కట్టు బానిస; ~ труд కట్టు బానిస శ్రమ 2. *в знач. сущ. м* భూదాసుడు

крепостн||о́й II దుర్గ; ~о́й вал దుర్గపు మట్టి గోడ; ~ы́е укрепле́ния దుర్గపు రక్షణ వలయం

кре́пость I *ж* (*укреплённый пункт*) దుర్గం, కోట ప్రాకారం, గడీ

кре́пость II *ж* 1. (*прочность*) స్థిరత్వం, గట్టితనం 2. (*насыщенность*) సాంద్రత, గాఢత

крепча́||ть *несов.* తీవ్రతరమగు, తీవ్రమగు; ве́тер ~ет గాలి మరింత తీవ్రమౌతోంది; моро́з ~ет చలి తీవ్ర[తర]మౌతోంది

кре́пче 1. *сравн. ст. к* кре́пкий మరింత గట్టి (దృఢమైన) 2. *сравн. ст. к* кре́пко మరింత గట్టిగా (తీవ్రంగా)

кре́сло *с* పడకకుర్చీ, వాలుకుర్చీ; తిరుగుడుకుర్చీ (*вращающееся*)

крест *м* 1. *в разн. знач.* సిలువ, క్రాసు; вышива́ть ~о́м క్రాసు కుట్టు ఎంబ్రాయిడరీ చేయు 2. *тк. ед. перен.* కర్మం; нести́ свой ~ దుఃఖభారం మోయు; тяжёлый ~ దారుణ కర్మ ◇ Кра́сный Крест రెడ్ క్రాస్; ~-на́крест క్రాస్‌గా పెట్టు; ста́вить ~ на ко́м-л. (чём-л.) ఒకరి (ఒక) విషయంలో వృథా ప్రయాస అని మానివేయు

крести́ть (*вн.*) 1. *сов.* окрести́ть (*совершать обряд крещения*) జ్ఞానస్నానం చేయించు 2. *сов.* окрести́ть (*обращать в христианство*) క్రీస్తు మతంలో చేర్చు 3. *сов.* перекрести́ть సిలువ గుర్తు వేయు

крести́ться 1. *сов.* окрести́ться (*принимать христианство*) క్రీస్తు మతం స్వీకరించు 2. *сов.* перекрести́ться సిలువ గుర్తు వేసుకొను

крестóвый: ~ похóд *ист.* మత దండయాత్ర, క్రూసేడ్

крестонóсец *м ист.* మతదండ యాత్రికుడు, క్రూసేడర్, మత దండయాత్రలో పాల్గొన్నవాడు

ли́чность *ж* **1.** (*индивидуальность*) వ్యక్తిత్వం **2.** (*человек*) వ్యక్తి; подозри́тельная ~ అనుమానాస్పదమైన వ్యక్తి

ли́чн||ый **1.** వ్యక్తిగత, సొంత; ~ая со́бственность వ్యక్తిగత ఆస్తి **2.** (*предназначенный для какого-л. отдельного лица*) ప్రైవేటు; ~ый секрета́рь ప్రైవేటు సెక్రటరీ; ~ая охра́на అంగరక్షకులు **3.** (*принадлежащий личности*): ~ые права́ гражда́н పౌరులకి వున్న వ్యక్తిగత హక్కులు; ~ая неприкоснове́нность వ్యక్తి అనుల్లంఘనీయత **4.** (*касающийся какого-л. отдельного лица*) వ్యక్తిగత, స్వంత, సొంత; ~ая жизнь వ్యక్తిగత జీవితం; ~ое де́ло వ్యక్తిగత (స్వంత, సొంత) వ్యవహారం **5.** (*осуществляемый данным лицом*) వ్యక్తిగత, సొంత; ~ое прису́тствие సొంత హాజరు **6.** (*проявляемый данным лицом*) వ్యక్తిగత; ~ая заинтересо́ванность в чём-л. దేనిలోనైనా వ్యక్తిగత ప్రయోజనాసక్తులు; ~ая симпа́тия к кому́-л. ఒకరిపట్ల వ్యక్తిగత ఇష్టం **7.** *грам.* పురుషవాచక; ~ое местоиме́ние పురుషవాచక సర్వనామం ◇ ~ый соста́в సిబ్బంది; ~ое де́ло (*документы*) వ్యక్తిగత రికార్డు

лиша́ть, лиши́ть (*вн.*, *рд.*) లేకుండా చేయు; ~ насле́дства వారసత్వం లేకుండా చేయు; ~ пра́ва హక్కు లేకుండా చేయు; ~ свобо́ды ఖైదులో (జైలులో) పెట్టు; ~ средств существова́ния కడుపుమీద కొట్టు; ~ са́мого необходи́мого నిప్పూనీళ్ళు పుట్టవు ◇ ~ сло́ва మాట్లాడే హక్కు లేకుండా చేయు, మాట్లాడకుండా చేయు; ~ себя́ жи́зни ఆత్మహత్య చేసుకొను

лиша́ться, лиши́ться (*рд.*) కోల్పోవు, పోగొట్టుకొను; ~ дове́рия నమ్మకం కోల్పోవు ◇ ~ да́ра ре́чи అవాక్కయి పోవు; ~ слу́ха మూగపోవు

лише́ни||е *с* **1.** (*действие*) విహీనం, వి నత; ~е гражда́нских прав పౌరహక్కుల లోపం, (ఒకరికి)

పౌరహక్కులు లేకుండా చేయడం; ~е свобóды జైలులో పెట్టడం, నిర్బంధించడం 2.: ~я *мн.* (*нужда*) లేమిడి; терпéть ~я లేమిడి అనుభవించు

лиши́ть(ся) *сов. см.* лиша́ть(ся)

ли́шн||ий 1. (*избыточный*) మిగులు; ~ие дéньги మిగులు (అమితమైన) డబ్బు 2. (*ненужный*) అవాంఛిత; ~ий человéк అవాంఛిత వ్యక్తి 3. (*добавочный*) అదనపు, ఎక్కువైన ◇ три ты́сячи с ~им మూడు వేలకుపైగా (మించి); бýдет не ~им అనవసరం కాదు; позволя́ть себé ~ее మితిమీరి ప్రవర్తించు

лишь 1. *частица* (*только*) కేవలం, మాత్రం; у меня́ ~ одна́ забóта నాకున్నది కేవలం ఒక్కటే చింత, నాకు మాత్రం ఒకటే చింత; мы придём ~ в пять часóв మేము ఐదు గంటలకు మాత్రమే వస్తాం; он вы́шел ~ на́ две минýты అతను రెండే రెండు నిమిషాలు విడిచి బయటకు వెళ్లాడు 2. *союз* (*едва*) వెంటనే, తక్షణమే; ~ тóлько అప్పుడే; ~ он вошёл, зазвони́л телефóн అతను లోపలికి వచ్చాడో లేదో (వచ్చిన వెంటనే) టెలిఫోన్ మోగింది ◇ ~ бы [тóлько] అయితే బాగుండును [మంచిది]; ~ бы он приéхал అతను వస్తే బాగుండును; ~ бы не опозда́ть ఆలస్యం కాకుంటే బాగుండును

лоб *м* నుదురు, లలాటం, నొసలు

лов *м* [చేపల] వేట, [చేపలను] పట్టడం

ловéц *м* జాలరి, బెస్త, బెస్తవాడు (*рыбак*); వేటగాడు (*охотник*)

лови́ть, пойма́ть (*вн.*) 1. పట్టు; ~ ры́бу చేపలు పట్టు 2. *перен.* (*уличать*) వెల్లడిచేయు, బహిరంగపరచు ◇ ~ слýчай అవకాశం ఉపయోగించుకొను; ~ ры́бу в мýтной водé ఇతరుల కష్టాలను ఉపయోగించుకొను, ఇల్లు కాలుతూ ఉంటే పేలాలు ఏరుకొను; ~ чей-л. взгляд ఒకరి దృష్టిలో పడేందుకు ప్రయత్నించు

лóвкий 1. నేర్పుగల, ఆరితేరిన; ~ наéздник నేర్పుగల (ఆరితేరిన) రౌతు 2. (*сообразительный, изворотливый*) చతురమైన, చాతుర్యంగల; ~ человéк చతురుడు

лóвкость *ж* 1. నేర్పరిదనం, నేర్పు, నిపుణత 2. (*изворотливость*) లాఘవం ◇ ~ рук ఇంద్రజాలం, హస్తలాఘవం

лóвля *ж* వేట; ~ птиц పక్షుల వేట; ры́бная ~ చేపల వేట, చేపలు పట్టడం

ловýшк||а *ж прям., перен.* వల, బోను; попада́ть в ~у వలలో (బోనులో) పడు (చిక్కుకొను)

логари́фм *м мат.* లఘుగణనం, సంవర్గమానం

логарифми́ческ||ий *мат.*: ~ая линéйка సంవర్గమాన (స్లైడ్) రూల్; ~ая табли́ца సంవర్గమానవ పట్టీలు, లఘుగణక సారణి

лóгика *ж* 1. (*наука*) తర్కశాస్త్రం, లాజిక్ 2. (*ход рассуждений*) తర్కం 3. (*внутренняя закономерность*) తర్కం

логи́чески *нареч.* తార్కికంగా; ~ мы́слить తార్కికంగా ఆలోచించు

логи́ческ||ий 1. తర్కశాస్త్రానుసారమైన, తార్కిక; ~е категóрии తర్కశాస్త్ర భావాభివర్గాలు 2. (*закономерный*) తర్కబద్ధ

логи́чный తర్కశాస్త్రానుసార, తర్కబద్ధ; ~ дóвод తర్కబద్ధ వాదం; ~ постýпок తర్కబద్ధమైన చర్య

лóговище *с* గుహ

лóгово *с см.* лóговище

лóдка *ж* పడవ, నావ ◇ подвóдная ~ జలాంతర్గామి

лóдочн||ый: ~ая ста́нция బోట్ హౌస్

лоды́жка *ж* కాలి చీలమండ

лóдырничать *несов. разг.* సోమరిగా కాలం గడుపు, పనిచేయకుండా (పని లేకుండా) ఉండు

лóдырь *м разг.* సోమరి[పోతు]

лóжа *ж театр.* (థియేటరులో) బాక్స్

ложби́на *ж* పల్లపు స్థానం

лóже *с уст.* మంచం, పాన్పు

ложи́ться, лечь పడు, పడుకొను ◇ ~ спать పడుకొను; ~ в больни́цу ఆస్పత్రిలో చేరు; ~ в оснóву పునాదిగా (ఆధారమై) వుండు; на меня́ легла́ отвéтственность [ఈ] బాధ్యత నామీద పడింది

лóжк||а *ж* చెంచా, స్పూను; разлива́тельная ~а గరిటె; столóвая ~а చెంచా; ча́йная ~а టీ స్పూను ◇ ~а дёгтя в бóчке мёда *погов.* కుండెడు పాలలో ఒక ఉప్పు గల్లు (రాయి); чéрез час по ча́йной ~е *погов.* కొంచెం కొంచెంగా, అతి మెల్లగా

лóжн||ый 1. బూటకమైన, బూటకపు; ~ая кля́тва అప్రమాణం; ~ые свéдения బూటకపు సమాచారం 2. (*ошибочный, неправильный*) తప్పుడు, కల్ల; ~ые вы́воды తప్పుడు నిర్ధారణలు 3. (*вызванный предрассудками*) తప్పుడు; ~ый стыд తప్పుడు సిగ్గు

ложь *ж* అబద్ధం, అబద్ధాలు, తక్కిడి, బొంకు

лоза́ *ж*: виногра́дная ~ ద్రాక్ష తీగ (లత)

лóзунг *м* 1. నినాదం; выдвига́ть ~ నినాదాన్ని ఇచ్చు 2. (*плакат*) బంటింగ్, పోస్టరు

локализа́ция *ж* పరిమితం చేయడం, పరిమితమవడం

локализова́ть *несов. и сов.* (*вн.*) పరిమితం చేయు, ప్రాంతీయం చేయు

локализова́ться *несов. и сов.* పరిమితం (ప్రాంతీయం) చేయబడు

лока́льн||ый ప్రాంతీయ[మైన], స్థానిక[మైన]; ~ая война́ స్థానిక యుద్ధం

лока́тор *м* లొకేటర్

лока́ут *м* బంద్, లాక్-అవుట్

локомоти́в *м* రైల్వే ఇంజను

ло́кон *м* జుట్టు ఉంగరం, ముంగురు, వెంట్రుకల కుచ్చు

ло́коть *м* మోచేయి

лом I *м* (*орудие*) గడ్డపార, గుద్దలి

лом II *м собир.* ముక్కలు; металли́ческий ~ లోహపు (ఇనుప) ముక్కలు

ло́ман||ый పగిలిన ◇ ~ый язы́к వచ్చీరాని భాష; ~ая ли́ния తెగిన గీత (రేఖ)

лома́ть, полома́ть, слома́ть (*вн.*) 1. విరగగొట్టు, పగలగొట్టు; ~ сук కొమ్మను విరగగొట్టు 2. (*повреждать, приводить в негодность*) పగులు, పగలగొట్టు, పాడు చేయు; ~ игру́шку ఆటబొమ్మను పగలగొట్టు (పాడు చేయు); ~ ру́ку చేతిని విరుచు 3. (*уничтожать, разрушать*) కూల్చివేయు (*сносить*); నశింప చేయు (*разрушать*) 4. *перен.* నిర్మూలించు, నశింప చేయు; ~ тради́ции సంప్రదాయాలను నిర్మూలించు ◇ ~ го́лову над че́м-л. దేనిమీదనైనా తల బద్దలు చేసుకొను, బుర్ర బద్దలు కొట్టుకొను

лома́ться, полома́ться, слома́ться 1. పగిలిపోవు, పగులబారు, విరుగు 2. (*приходить в негодность*) పాడైపోవు 3. *тк. несов.* (*кривляться*) మూతి విరుచు, దేనికైనా అంగీకరించడంలో చిక్కులు తెచ్చిపెట్టు

ломба́рд *м* తాకట్టుకొట్టు; закла́дывать в ~ తాకట్టు పెట్టు

ломи́ть *несов. безл.*: у него́ ло́мит но́ги అతని కాళ్ళు నొప్పాయి

ломи́ться *несов.* 1. (*быть переполненным, гнуться под тяжестью*) నిండి వుండు, కిరికిరలాడు 2. *разг.* (*идти напролом*) విరుచుకొను, తోసుకొని వెళ్ళు; ~ в дверь తలుపులో విరుచుకొను

ло́мкий పెళుసు

ломо́та *ж* నొప్పి

ломо́ть *м* ముక్క; ~ хле́ба రొట్టె ముక్క

ло́мтик *м* కోసిన ముక్క, బద్ద

ло́н||о *с*: на ~е приро́ды ప్రకృతి ఒడిలో

ло́пасть *ж* రెక్క; ~ винта́ ప్రొపెల్లర్ రెక్క

лопа́та *ж* పార

лопа́тка *ж* 1. [చిన్న] పార 2. *анат.* రెక్క ఎముక, అంసఫలకం

ло́па||ться *несов.* 1. పగులు, చీలు, చితుకు, పటీలు మను 2. (*о почках*) అంకురించు 3. *перен. разг.* దివాళా తీయు ◇ его́ терпе́ние ~ется *разг.* అతని ఓర్పు నిండుకొంటోంది (నశిస్తోంది)

ло́пну||ть *сов.* 1. పగిలిపోవు; струна́ ~ла తీగె తెగిపోయింది 2. (*о почках*) చీలిపోవు, అంకురించు 3. *перен. разг.* దివాళా తీయు ◇ ~ть от за́вისти *разг.* ఈర్ష్యతో ఉడికిపోవు (మండిపడు); ~ть как мы́льный пузы́рь నీటిబుడగ లాగా పగులు (బద్దలగు); его́ терпе́ние ~ло *разг.* అతని ఓర్పు అయిపోయింది; чуть не ~ть со́ смеху *разг.* పొట్ట చెక్కలయేలాగ నవ్వు

лопота́ть *несов. разг.* జిలిబిలిగా మాట్లాడు

лоск *м* 1. (*глянец*) మెరుగులు 2. *перен.* నాగరికత

лоску́т *м* చింపిరి గుడ్డ, గుడ్డ ముక్క (పేలిక)

лосн||и́ться *несов.* మెరియు, నున్నగా వుండు; జిడ్డుగా వుండు (*об одежде*); во́лосы ~я́тся తలజిడ్డు కారుతోంది

лососи́на *ж* సాల్మన్ చేప మాంసం

лосо́сь *м* సాల్మన్ చేప

лось *м* ఎల్క్, పెద్ద జింక

лот *м мор.* లెడ్, నీటి లోతు పరీక్షించే పరికరం

лотере́йный లాటరీ; ~ биле́т లాటరీ టికెట్టు

лотере́||я *ж* లాటరీ; выи́грывать в ~ю లాటరీలో గెలుపు పొందు, లాటరీ గెలుచు; разы́грывать в ~ю లాటరీ కట్టు

лото́ *с нескл.* పాచికల ఆట

лото́к *м* 1. (*прилавок*) అమ్మే బల్ల, స్టాండు 2. (*жёлоб*) చూరు గొట్టం

ло́тос *м* కమలం, పద్మం, తామర పువ్వు

лото́чник *м* చిల్లర సరుకులు అమ్మేవాడు, వీధుల వెంట తిరిగి అమ్మేవాడు

лоха́нь *ж* తొట్టె

лохма́титься *несов. разг.* చింపిరి అగు

лохма́тый చింపిరి

лохмо́тья *мн.* చింపిరి బట్టలు

ло́цман *м мор.* ఓడ నడిపేవాడు, ఆరకాటి

лошади́н||ый 1. గుర్రపు, అశ్వ; ~ый хвост గుర్రపు తోక 2. (*такой, как у лошади*) గుర్రం లాంటి, గుర్రం మాదిరి; ~ое лицо́ గుర్రం లాంటి ముఖం

◇ ~ая дóза పెద్ద మోతాదు; ~ое здорóвье ఏనుగు ఆరోగ్యం, [వాడిది] వ్రజకాయం

лóшадь *ж* గుర్రం, అశ్వం

лощён||ый 1. నునుపు, నున్నని, నునుపైన; ~ая бумáга నునుపైన కాగితం 2. *перен.* సభ్యతతో కూడిన, సంస్కారవంత

лощúна *ж* లోయ, లొద్ది, లోవ

лоя́льность *ж* విశ్వాసం, విధేయత

лоя́льный విశ్వాసంగల, భక్తిగల, విధేయమైన

лубóк *м* 1. చౌకబారు కళా ఖండం 2. *мед.* బద్ద కట్టు; наклáдывать ~ на чтó-л. దేనిమీదనైనా (దేనికైనా) బద్దకట్టు కట్టు

луг *м* పచ్చిక[మైదానం], పచ్చికబయలు, పచ్చికబీడు

луди́льщик *м* శౌల్పికుడు, కంచరి, మాట్లు వేసేవాడు

луди́ть *несов.* (*вн.*) తగరం పూయు, తగరం (కళాయి) వేయు

лу́ж||а *ж* మడుగు, నీటిమడుగు, గుంట ◇ сесть в ~у *разг.* గోతిలో పడు

лужáйка *ж* పచ్చికబయలు, లాన్

лук I *м бот.* ఉల్లి; зелёный ~ ఉల్లికోళ్లు; рéпчатый ~ ఉల్లి పాయ (గడ్డ)

лук II *м* (*оружие*) విల్లు, ధనుస్సు, బాణాసనం, చాపం; натя́гивать ~ విల్లును వంచు

лукáвить, слукáвить గడసరిగా (గడుసుగా) దాట వేయు, తంత్రము (జిత్తులు) చేయు

лукáвость *ж* గడసరితనం

лукáвство *с* గడసరితనం

лукáвый 1. (*хитрый*) తంత్రంగల, కపటబుద్ధియైన 2. (*игривый*) గడుసరి; ~ взгляд గడుసరి చూపు

лу́ковица *ж* 1. *бот.* గడ్డ, ఉండ, దుంప 2. (*головка лука*) ఉల్లి గడ్డ

лунá *ж* చంద్రుడు, నెల, చందమామ; пóлная ~ పూర్ణ చంద్రుడు, పున్నమి, పౌర్ణమి

лунáтик *м* నిద్రలో నడిచేవాడు

лу́нка *ж* 1. (*углубление*) గొల్లం 2. (*отверстие во льду*) మంచుగడ్డలో కన్నం

лу́нн||ый చాంద్రమానపు, చంద్ర; ~ый календáрь చంద్ర మానం; ~ый мéсяц చంద్ర మాసం; ~ый свет వెన్నెల, చంద్రిక; половúна ~ого мéсяца పక్షం ◇ ~ый кáмень చంద్ర కాంతం, తెగ చెలి రాయి, నెలరాయి

луноxóд *м* లునొహోద్

лу́па *ж* భూతద్దం, భూతదర్పణం

лупи́ть I, отлупи́ть (*вн.*; *бить*) కొట్టు, బాదు, తోలు ఒలుచు

лупи́ть II, облупи́ть (*вн.*) ఒలుచు

лупи́ться, облупи́ться 1. (*шелушиться*) పెచ్చులు రేగు 2. (*обсыпаться*) ఊడు, ఊడిపోవు

луч *м* కిరణం; ~ сóлнца సూర్య కిరణం, భామం ◇ ~ надéжды రవంత ఆశ; косми́ческие ~ и́ *физ.* కాస్మిక్ కిరణాలు; рентгéновские ~и́ *физ.* ఎక్స్‌రేలు

лучев||óй 1. వికిరణ 2. (*расходящийся радиусами*) చీలిన ◇ ~áя болéзнь రేడియేషన్ వ్యాధి; ~áя терапи́я రేడియేషన్ చికిత్స

лучезáрный ప్రకాశవంతమైన, కాంతివంతమైన, ఉజ్జ్వలమైన

лучи́сты||й మెరిసే నక్షత్రాలు; ~е глазá మెరిసే (కాంతివంతమైన) కళ్లు

лу́чше 1. *сравн. ст. к* хорóший: ~ всех అన్నిటి కంటె మంచిది, అత్యుత్తమమైనది (*о предмете*); అందరికంటె మంచివాడు, ఉత్తముడు (*о человеке*) 2. *сравн. ст. к* хорошó మేలైన, ఉత్తమమైన 3. *в знач. сказ.* (*о состоянии больного*): больнóму сегóдня ~ ఈనాడు రోగి నయంగా ఉన్నాడు, ఈ రోజు రోగికి మెరుగ్గా వుంది 4. *в знач. частицы* మంచిది, మేలు; ~ остáться здесь ఇక్కడ ఉండడం మేలు; ~ не спрáшивай об э́том అడగకుండా వుండటం మంచిది; емý ~ уйти́ అతను వెళ్లడం మంచిది ◇ тем ~ మేలే, మంచిదే; ~ сказáть చెప్పడం మంచిది; как мóжно ~ ఒకరి శక్తిసామర్థ్యాల మేరకు, ఒకరి శక్తికొలది

лу́чш||ий 1. *сравн. ст. к* хорóший మేలైన, ఉత్తమమైన 2. *превосх. ст. к* хорóший ఉత్తమమైనది (*о предмете*); ఉత్తముడు (*о человеке*); мой ~ий друг నా ఉత్తమ మిత్రుడు 3.: ~ее *в знач. сущ. с* ఉత్తమమైనది, శ్రేష్ఠమైనది; за неимéнием ~его ఇంతకంటె మేలైనది లేనందున ◇ к ~ему మేలుకోసం; всегó ~его! శుభమస్తు

лущи́ть *несов.* (*вн.*): ~ сéмечки (орéхи) గింజలు కొరుకు

лы́ж||и *мн.* (*ед.* лы́жа *ж*) స్కీ; ходи́ть на ~ах స్కీ చేయు

лы́жник *м* స్కీ చేసేవాడు, స్కీయర్

лы́жн||ый స్కీ; ~ый спорт స్కీయింగ్; ~ая бáза స్కీ కేంద్రం

лысéть, облысéть, полысéть [సగం, పాక్షికంగా] బట్టతల అగు

лы́сина *ж* [కొంతమేర] బట్టతల

лы́сый బట్టతలగల; ~ челове́к బట్టతలవాడు, ఖర్వాటుడు

львёнок *м* సింహపు కూన

льви́н||ый సింహపు; ~ый рёв సింహగర్జనం; ~ая шку́ра సింహపు తోలు

льви́ца *ж* సివంగి

льго́та *ж* రాయితీ; по́льзоваться ~ми రాయితీలు అనుభవించు

льго́тн||ый అనుకూల, సానుకూల, తగ్గింపు; на ~ых усло́виях అనుకూల (సానుకూల) షరతులమీద; по ~ой цене́ తగ్గింపు ధరకు

льди́на *ж* మంచుగడ్డ (ముక్క, దిబ్బ)

льново́дство *с* జనపనార పెంపకం

льнопряди́льн||ый: ~ая фа́брика నార (జనప నార) నేత ఫాక్టరీ

льнян||о́й నార, అగిసె, ఎల్లగిసె; ~а́я ткань నార బట్ట; ~о́е ма́сло అగిసెగింజల నూనె, (అగిసె) నూనె

льстец *м* ఇచ్చగొండి, ఇచ్చకాలమారి

льсти́в||ый మెచ్చుకోలు; ~ый челове́к మెచ్చుకోలు మనిషి; ~ая улы́бка మెచ్చుకోలు నవ్వు

льстить, польсти́ть (*дт.*) 1. పొగడు, ఉబ్బించు, స్తుతించు, ముఖస్తుతి చేయు, మెచ్చుకొను 2. (*доставля́ть удовлетворе́ние*) (కి) సంతృప్తి కలిగించు; ~ самолю́бию ఆత్మతృప్తి కలిగించు

любе́зничать *несов. разг.* (с *тв.*) మెచ్చుకోలు మాటలు చెప్పు

любе́зность *ж* 1. (*сво́йство*) మర్యాద 2. (*любе́зная услу́га*) ఉపకారం

любе́зны||й మర్యాద, సరసతగల, సుస్వభావంగల, సౌజన్యంగల; ~й отве́т సరసమైన (మర్యాద అయిన) జవాబు; ~й челове́к సరసుడు ◇ бу́дьте ~ దయచేసి

люби́мец *м* ప్రియమైనది; ఇష్టమైనది, ఇష్టుడు, ప్రియుడు, ప్రీతిపాత్రుడు (*тк. о челове́ке*)

люби́мчик *м разг.* అభిమాని, ఇష్టుడు, ప్రియుడు, ప్రీతిపాత్రుడు

люби́м||ый 1. *в разн. знач.* ప్రియమైన, ఇష్టమైన, అభిమాన; ~ый ребёнок ముద్దు బిడ్డ; ~ая кни́га ఇష్టమైన (ప్రియమైన) పుస్తకం, అభిమాన గ్రంథం; ~ое ку́шанье ప్రియమైన (ఇష్టమైన) వంటకం 2. *в знач. сущ. м* ప్రియుడు

люби́тель *м* 1. అభిమాని; ~ литерату́ры సాహితీ ప్రియుడు; ~ му́зыки సంగీతాభిమాని; он ~ поку́шать అతనికి తిండి అంటే మహా యిష్టం 2. (*непрофессиона́л*) ఔత్సాహికుడు; актёр-~ ఔత్సాహిక నటుడు; музыка́нт-~ ఔత్సాహిక సంగీత వాద్యగాడు

люби́тельский ఔత్సాహిక, అమెచ్యూర్; ~ спекта́кль ఔత్సాహిక ప్రదర్శన

люби́ть *несов.* (*вн.*) 1. ప్రేమించు, ముచ్చటపడు; я люблю́ её నేను ఆమెను ప్రేమిస్తున్నాను, ఆమెమీద నాకు ప్రేమ; она́ о́чень лю́бит своего́ сы́на ఆమెకి తన కొడుకు అంటే ప్రాణం 2. (*чу́вствовать скло́нность*) (అంటే) ఇష్టపడు; я о́чень люблю́ му́зыку సంగీతం అంటే నాకు చాల ఇష్టం, నేను సంగీతమంటే చెవికోసుకుంటాను; она́ лю́бит литерату́ру ఆమెకు సాహిత్యమంటే అభిలాష

лю́бо *безл. в знач. сказ. разг.*: ~ смотре́ть కన్నుల పండుగ; ~-до́рого కన్నులకు పండుగలాగా

любова́ться, полюбова́ться (*тв.*, на *вн.*) (చూసి) మెచ్చుకొను; ~ приро́дой ప్రకృతి దృశ్యాన్ని చూసి మెచ్చుకొను (ఆనందించు)

любо́вник *м* ప్రియుడు, అంటుకాడు

любо́вница *ж* ప్రియురాలు, ప్రేయసి, అంటుకత్తె

любо́вно *нареч.* ఆప్యాయంగా

любо́вн||ый 1. ప్రేమ, కామంగల, మోహంతో కూడిన; ~ый взгляд కామంగల (మోహంతో కూడిన) చూపు; ~ое письмо́ ప్రేమ లేఖ 2. (*внима́тельный*) ప్రేమ; ~ое отноше́ние ప్రేమాభిమానం, ప్రేమానురాగం

любо́вь *ж* 1. ప్రేమ, ఆపేక్ష, ఆప్యాయం; ~ к ро́дине దేశభక్తి, మాతృ భూమిపై ప్రేమ; матери́нская ~ తల్లి ప్రేమ, కడుపు తీపి 2. (*чу́вство привя́занности к лицу́ друго́го по́ла*) ప్రేమ, ఆపేక్ష, కామం 3. (*интере́с, влече́ние*) ప్రేమ

любозна́тельность *ж* బుభుత్స, జిజ్ఞాస, కుతూహలం

любозна́тельный కుతూహల, జిజ్ఞాస కనపరచే

любо́||й 1. ఎవరైనా (*о челове́ке*); ఏదైనా, ఎటువంటిదైనా (*о предме́те*); в ~е вре́мя ఎప్పుడైనా సరే, ఎప్పుడంటే అప్పుడు 2. *в знач. сущ. м* ప్రతి ఒకడూ; э́то мо́жет сде́лать ~й ఈ పని ఎవరైనా చేయగలరు

любопы́тно *безл. в знач. сказ.*: мне ~ бы́ло узна́ть, чем э́то ко́нчится ఆ పని ఎలా ముగుస్తుందా అని కుతూహలంగా ఎదురు చూశాను

любопы́тный 1. (*любозна́тельный*) ఉత్సుకతగల (*о челове́ке*); కుతూహలంగల (*о взгля́де и т. п*) 2. (*интере́сный*) ఆసక్తికరమైన, ఆసక్తిదాయకమైన

любопы́тство *с* ఉత్సుకత; కుతూహలం, కౌతుకం (*любозна́тельность*)

любопы́тствовать *несов.* జిజ్ఞాస కనపరచు

лю́бящ||ий అనురక్త; ~ий сын అనురక్త పుత్రుడు; ~ая же́нщина కామిని

лю́ди *мн.* జనం, జనులు, మనుషులు, ప్రజానీకం, లోకం; ста́рые ~ ముసలివారు; бо́льшая часть люде́й ప్రజలలో అధిక భాగం, మనుషులలో చాలామంది ◇ ~ до́брой во́ли సహృదయులు; вы́йти в ~ పైకి వచ్చు

лю́дн||ый జనంతో నిండిన; ~ая у́лица జనంతో నిండిన (కిక్కిరిసిన) వీధి

людое́д *м* నరమాంస భక్షకుడు

людое́дство *с* నరమాంస భక్షకత్వం

людско́й మనుష్య సంబంధమైన, మానవ, నర; ~ род మానవజాతి, నరజాతి

люк *м*: ~ на па́лубе ఓడ డెక్కు ద్వారం; ~ на сце́не హాచెట్ డోర్

люкс *м* డీలక్స్; каю́та-~ డీలక్స్ గది

лю́лька *ж* ఉయ్యాల, డోల

лю́стра *ж* లస్టరు, కొమ్మల దీపపు సెమ్మె, దీపాల గుత్తి

лю́тость *ж* క్రూరత్వం, క్రౌర్యం, ఉద్దండత

лю́т||ый 1. క్రూర, ఉగ్రుడైన; ~ый враг ఉగ్రుడైన శత్రువు 2. *перен.* (*мучи́тельный, тя́жкий*) దారుణ; ~ая смерть దారుణ మరణం 3. (*о́чень си́льный*) ఉగ్ర, ఉద్దండమైన, దారుణ; ~ый моро́з దారుణమైన చలి; ~ая не́нависть పరమ విద్వేషం; ~ая стихи́я ఉద్దండమైన ప్రకృతి శక్తులు

ля *с нескл. муз.* A, లా [సంగీత స్వరం]

ляга́ть, лягну́ть (*вн.*) తన్ను

ляга́ться *несов.* తన్ను, (కి) తన్నడం అలవాటు వుండు

лягну́ть *сов. см.* ляга́ть

лягу́шка *ж* కప్ప

ля́жка *ж разг.* తొడ, ఊరువు

лязг *м* గణగణమను ధ్వని

ля́згать, ля́згнуть గణగణమని ధ్వనించు, గణగణమను; ~ зуба́ми పళ్ళు చలికి కటకటమను (వణకు)

ля́згнуть *сов. см.* ля́згать

ля́мк||а *ж* పట్టీ, దట్టీ ◇ тяну́ть ~у *разг.* కష్టమైన కూలి పనిచేయు, బరువులు మోయు

ля́сы: точи́ть ~ *разг.* కాకమ్మ కథలు చెప్పు, వాగు, ప్రేలు

М

мавзоле́й *м* మసోలియం, సమాధి, మందిరం; Мавзоле́й В. И. Ле́нина వి. ఇ. లెనిన్ మసోలియం

маг *м* (*чароде́й*) మాంత్రికుడు, ఇంద్రజాలికుడు

магази́н *м* 1. షాపు, దుకాణం, అంగడి; ~ гото́вого пла́тья రెడీమేడ్ బట్టల షాపు; ~ самообслу́живания స్వయంసేవా షాపు 2. (*для патро́нов*) తూటాల మేగజైన్

магистра́л||ь *ж* 1. హైరోడ్డు, రాజమార్గం, రాచబాట; во́дные ~и ప్రధాన నీటి మార్గాలు; железнодоро́жная ~ь ప్రధాన రైలు మార్గం 2. *тех.* మెయిను, గొట్టం; га́зовая ~ь గ్యాస్ మెయిను, ప్రధాన గ్యాస్ గొట్టం; электри́ческая ~ь ప్రధాన విద్యుత్ సరఫరా మార్గం

маги́ческ||ий గారడి, మాయ, మ్యాజిక్ ◇ ока́зывать ~ое де́йствие మ్యాజిక్‌లాగా పనిచేయు

ма́гия *ж* ఇంద్రజాలం, మ్యాజిక్

магна́т *м* గొప్ప వంశస్థుడు, ప్రభువు; фина́нсовый ~ ఫైనాన్స్ ప్రభువు

магне́зия *ж* మెగ్నీష, మెగ్నీషియా, మహోగ్నీష

магнети́зм *м физ.* అయస్కాంత శక్తి; земно́й ~ భూ అయస్కాంతత్వం

магнети́ческ||ий అయస్కాంతపు; ~ая си́ла అయస్కాంత శక్తి

ма́гниев||ый మెగ్నీషియం; ~ая вспы́шка మెగ్నీషియం ఫ్లాష్

ма́гний *м хим.* మెగ్నీషియం

магни́т *м* అయస్కాంతం, సూదంటు రాయి

магни́тн||ый అయస్కాంత[పు]; ~ая стре́лка అయస్కాంత సూచిక; ~ое по́ле *физ.* అయస్కాంత క్షేత్రం

магнитофо́н *м* టేప్ రికార్డరు

ма́зать (*вн.*) 1. *сов.* нама́зать (*тв.*) పూయు, రాయు; ~ хлеб ма́слом బ్రెడ్డుకు వెన్న రాయు 2. *сов.* изма́зать *разг.* (*тв.*; *па́чкать*) మరక (మురికి) చేయు, మురికి పులుము 3. *сов.* нама́зать *разг.* (*пло́хо рисова́ть*) రంగులు పులుము 4. *сов.* прома́зать *разг.* (*де́лать прома́хи*) గురి తప్పు

ма́заться 1. *сов.* нама́заться పూసుకొను, రాసుకొను, పులుముకొను; ~ вазели́ном వాజలీన్ పూసుకొను (రాసుకొను) 2. *сов.* нама́заться *разг.* (*кра́сить бро́ви, гу́бы, лицо́*) [కనుబొమ్మలకు, పెదవులకు] రంగులు పులుముకొను 3. *сов.* вы́мазаться (*па́чкать себя́*) మరక (మురికి) చేసుకొను (పులుముకొను) 4. *тк. несов. разг.*: стена́ ма́жется గోడ రంగు అంటుకొంటుంది

мазу́т *м* తారు

мазь *ж* 1. (*лека́рство*) ఆయింట్‌మెంటు, తైలం,

లేపనం 2. (*смазочное вещество*) గ్రీజు; колёсная ~ చక్రాల గ్రీజు; сапóжная ~ బూట్ పాలిష్ ◇ дéло на мазú *разг.* పని (వ్యవహారం) బాగా సాగుతోంది

май *м* మే నెల ◇ Пéрвое мáя మేడే, మే దినోత్సవం

мáйка *ж* బనియను, బనీను

майóр *м* మేజరు

мáйск||ий 1. మే నెల[కు సంబంధించిన]; ~ий день మే నెలలో రోజు 2. (*первомайский*) మేడే; ~ая демонстрáция మేడే కవాతు (పెరేడు)

мак *м* 1. (*растение*) గసగసాల చెట్టు (మొక్క) 2. *собир.* (*семена*) గసగసాలు

макарóны *мн.* సేమ్యా, మకరోని

макáть *несов.* (*вн.*) ముంచు

макéт *м* నమూనా

мáклер *м* దళారి, దలారి

мáковый గసగసాల వంటి

максимализм *м* గరిష్ఠవాదం

максимáльн||ый అత్యధికమైన, గరిష్ఠ; ~ая скóрость అత్యధిక వేగం

мáксимум *м* 1. గరిష్ఠ 2. *в знач. нареч.* మహా అయితే; э́то стóит ~ 50 рублéй ఇది మహా అయితే 50 రూబుళ్ళు ఉంటుంది

макулатýра *ж тк. ед.* 1. పాత (పాడైపోయిన) కాగితం, చిత్తు కాగితాలు 2. *перен.* చెత్త (పనికిమాలిన) రచన

макýшка *ж* 1. కొన, చివర, శిఖరం, అగ్రం 2. (*головы*) బొడల, కొంకి, నడినెత్తి

малайзúец *м* మలేషియా దేశస్థుడు

малайзúйский మలేషియన్

малéйш||ий *превосх. ст. к* мáлый I 1 అతి చిన్న, సూక్ష్మమైన, లేశం, కనీసమైన; не имéть ни ~его поня́тия లేశ మాత్రంగా (కించిత్తు) కూడా తెలియకపోవడం

малёк *м* చేప పిల్ల

мáленьк||ий 1. చిన్న, స్వల్ప; ~ий дом చిన్న ఇల్లు; óчень ~ий అతి సూక్ష్మమైన (స్వల్పమైన) 2. (*незначи́тельный*) చిన్న, స్వల్ప; ~ий человéк అల్పుడు; ~ая неприя́тность చిన్న (స్వల్ప) ఇబ్బంది 3. (*малолéтний*) చిన్న, చిట్టి, చిన్నారి; ~ий ребёнок చిన్న బిడ్డ, చిన్నారి పిల్లాడు

мали́на *ж* 1. (*растение*) రాస్ప్‌బెర్రీ మొక్క 2. *собир.* (*ягоды*) రాస్ప్‌బెర్రీ పండ్లు

мали́нник *м* రాస్ప్‌బెర్రీ పొదలు

мали́нов||ый 1. రాస్ప్‌బెర్రీ; ~ое варéнье రాస్ప్‌బెర్రీ జామ్ 2. (*о цвéте*) కెంపువన్నె, ఎరుపు, రక్తవర్ణం, ముంకెనరంగు

мáло *нареч.* 1. కొంచెం, తక్కువ, కొద్దిగా, స్వల్పం; он ~ знáет అతనికి కొద్దిగా తెలుసు; ~ свобóдного врéмени (కొంచెం) తీరిక తక్కువ 2. (*недостáточно*) సరిపడనంత, చాలనంత; э́того ~ ఇది సరిపోదు (చాలదు) 3. *в знач. сказ.*: ~ обещáть, нáдо выполня́ть свои обещáния వాగ్దానం చేయగానే సరిపోదు, దాన్ని నిలబెట్టుకోవాలి ◇ ~ кто э́то знáет ఇది చాలా కొద్ది మందికే తెలుసు; мы ~ что мóжем измени́ть ఈ విషయంలో మేము చెయ్యగలిగినది బహు తక్కువ; ~ ли что! *разг.* అంటే ఏం?; ~ тогó что... *разг. перевóдится отглагóльным сущ.* + కాకుండా (కాక), అంతే కాకుండా; ~ тогó что он пришёл сам, он привёл ещё и товáрищей అతను రావడమే కాకుండా, తన స్నేహితులను కూడా తీసుకువచ్చాడు; им и гóря ~ *разг.* వాళ్ళు దేనినీ లెక్కచేయరు

маловáжный అప్రధానమైన, అముఖ్యమైన

маловероя́тный అసంభావ్యమైన

маловóдный 1. (*о вóдных истóчниках*) తక్కువ నీరుగల 2. (*о мéстности*) కరువు ప్రాంతం

маловразуми́тельный అర్థంపర్థంలేని, తలాతోకాలేని

малогрáмотный 1. చదువులేని, డొక్కశుద్ధిలేని; ~ человéк చదువులేనివాడు; డొక్కశుద్ధిలేనివాడు 2. (*непрáвильно сдéланный*) భాషా జ్ఞానంలేని (*о докумéнте и т. п.*); నేర్పులేని (*о рабóте*); ~ чертёж నేర్పులేని (చేయి తిరగని) రేఖాచిత్రం

малодýшие *с* పిరికితనం, అధైర్యం

малодýшный పిరికియైన, అధైర్య; ~ постýпок అధైర్య ప్రవర్తన (చర్య); ~ человéк పిరికివాడు

малозамéтный 1. అస్పష్టమైన 2. (*ничéм не выделя́ющийся*) అముఖ్యమైన, అతి సామాన్యమైన

малоземéльный స్వల్ప (కొద్దిపాటి) భూమిగల

малознакóмый అపరిచితమైన, కొంచెం పరిచయం కలిగిన; ~ человéк అపరిచితుడు

малознáчащий అప్రముఖమైన, అముఖ్యమైన, కొంచెం (స్వల్ప, అల్ప) ప్రాముఖ్యంగల

малозначи́тельный *см.* малознáчащий

малоизвéстный కొంచెం (కొద్దిమందికి మాత్రమే) తెలిసిన

малоимýщий పేద, బీద, నిరుపేద; ~ крестья́нин బీద (నిరుపేద) రైతు

малоисслéдованный చాలా తక్కువ పరిశీలించిన

малокали́берн||ый చిన్న [కాలిబర్] రంధ్రంగల; ~ая винто́вка చిన్న కాలిబర్ తుపాకి

малокалори́йн||ый తక్కువ కేలరీల, పుష్టిలేని; ~ая пи́ща తక్కువ కేలరీలుగల (పుష్టిలేని) ఆహారం

малокро́вие *с* రక్త హీనత (శూన్యత)

малокро́вный క్షీణరక్త, రక్త శూన్యమైన

малоле́тний పసి, లేత, బాల్య, బాల; ~ престу́пник బాల నేరస్థుడు

малолитра́жный: ~ автомоби́ль చిన్న కారు

малолю́дный తక్కువ జనసమ్మర్దంగల, పల్చని జనాభాగల (*малонаселённый*); తక్కువ జనం తిరిగే (*об улице и т. п.*)

мало-ма́льски *нареч. разг.* కనీసం, అతికొద్ది, అత్యల్ప

маломо́щный 1. *см.* малоси́льный 1; 2. (*бедный*) బీద, పేద 3. (*небольшой мощности*) తక్కువ శక్తిగల; ~ дви́гатель తక్కువ శక్తిగల ఇంజను

малонадёжный నమ్మదగని

малонаселённый తక్కువ జనాభాగల, తక్కువమంది నివసించే

малообеспе́ченн||ый తక్కువ సంపాదనగల; ~ая семья́ తక్కువ (అంతంతమాత్రపు) సంపాదనగల కుటుంబం

малообразо́ванный తక్కువ విద్యాభ్యాసంగల (విద్యాస్థాయిగల)

малообщи́тельный కలుపుగోలుతనంలేని, కలుపుగోలు కాని

мало-пома́лу *нареч. разг.* కొంచెం కొంచెం, ఇంచుకించుక (*понемногу*); క్రమక్రమంగా బలబల, రాగారాగా (*постепенно*)

малопродукти́вный 1. (*о труде*) ఫలవంతం కాని, తక్కువ సామర్థ్యం గల 2. *с.-х.* తక్కువ దిగుబడి ఉండే

малора́звитый 1. (*отсталый*) వెనుకబడిన 2. (*недостаточно образованный*) విద్యాగంధంలేని, విద్యలేని, చదువురాని

малоро́слый గిడసబారిన, పొట్టి

малосеме́йный చిన్న కుటుంబంగల (సంసారంగల)

малоси́льный 1. (*слабый*) బలహీనమైన, సత్తువలేని, అశక్తుడైన 2. *см.* маломо́щный 3

малосодержа́тельный చప్పని, నిస్సారమైన

малосозна́тельный తక్కువ (హీన) చైతన్యంగల

малосо́льны||й కొత్తగా ఉప్పులో వూరవేసిన; ~е огурцы́ కొత్తగా ఉప్పులో వూరవేసిన దోసకాయలు

ма́лость *ж разг.* 1. (*незначительное количество*) కొంచెం, స్వల్పం, పిసరు; оста́лась са́мая ~ ఒక్క పిసరు మిగిలింది 2. (*мелочь, пустяк*) అల్ప (తృణప్రాయమైన) విషయం 3. *в знач. нареч.* లేశం

малотира́жный తక్కువ ప్రతులుగల (ప్రాచుర్యంగల)

малоубеди́тельный ఒప్పించని, ఒప్పదగని, నమ్మదగినవిగా కనిపించని

малоупотреби́тельный ఎక్కువగా వాడుకలో లేని

малоце́нный తక్కువ విలువగల, అంత విలువైనది కాని

малочи́сленн||ый అల్ప సంఖ్యాక, తక్కువైన, చాలని; ~ое пле́мя తక్కువ మందిగల తెగ

ма́л||ый I 1. చిన్న (*по величине*); స్వల్పం, తక్కువ (*по количеству*); его́ зна́ния сли́шком малы́ అతని జ్ఞానం అతి స్వల్పం (తక్కువ) 2. *тк. кратк. ф.* (*об одежде, обуви*) బిగువుగా (బిగుతుగా) వుండే, చిన్నదిగా వుండే; э́та руба́шка мне мала́ ఈ చొక్కా నాకు బిగుతుగా వుంది 3: ~ое *в знач. сущ. с* స్వల్పం; дово́льствоваться ~ым స్వల్పంతో సంతృప్తిపడు ◇ от ~а до вели́ка చిన్నలూ పెద్దలూ, ఆబాలగోపాలం; с ~ых лет చిన్నతనంనుండి; мал, да уда́л చిన్నవాడైనా సాహసవంతుడు

ма́лый II *м разг.* (*юноша, подросток*) కుర్రాడు, పిల్లాడు ◇ сла́вный ~ మంచి (చక్కని) కుర్రాడు (వాడు)

малы́ш *м разг.* చిన్నారి, చిట్టివాడు, పసికందు; బంగారు తండ్రి (*ласк.*)

ма́льчик *м* పిల్లాడు, అబ్బాయి, బాబు, కుర్రాడు, బాలుడు ◇ ~ с па́льчик అంగుష్ఠ మాత్రుడు

мальчи́шеский 1. కుర్రాడి, బాలుడి; ~ го́лос కుర్రాడి (బాలుడి) కంఠస్వరం 2. *перен.* కుర్ర, కుర్రతనపు, పిల్లతనపు; ~ посту́пок కుర్రతనపు ప్రవర్తన

мальчи́шество *с* కుర్రతనం

мальчи́шка *м разг. см.* ма́льчик

мальчуга́н *м разг.* చిన్న పిల్లవాడు

малю́сенький *разг.* చిన్న, బుల్లి

маля́р *м* వెల్లవేసేవాడు, సున్నంవేసేవాడు

маляри́йный: ~ кома́р మలేరియా దోమ

маляри́я *ж* మలేరియా

маля́рны||й వెల్లవేసే; ~е рабо́ты వెల్లవేసే పనులు

ма́ма *ж* అమ్మ

мама́ша *ж разг.* 1. *см.* ма́ма 2. (*обращение к пожилой женщине*) అమ్మ[గారు]

ма́менькин *разг.*: ~ сыно́к తల్లికి గారాల బిడ్డడు

ма́монт *м* మామత్, మహాగజం

ма́монтовый మామత్

мандари́н *м* 1. (*дерево*) కమలా [చెట్టు] 2. (*плод*) కమలా [పండు]

манда́т *м* మేండేట్

манда́тн||ый మేండేట్, అర్హతల; ~ая комиссия మేండేట్ (అర్హతల) కమిషన్ (కమిటీ)

мандоли́на *ж* మేండలిన్ [సంగీత వాద్యం]

манёвр *м* 1. *воен.* విన్యాసం 2.: ~ы *мн. воен.* (*тактические занятия*) [మిలిటరీ] విన్యాసాలు 3. *перен.* ఎత్తుగడ 4.: ~ы *мн. ж.-д.* మళ్లింపు, [రైలు] మరలింపు

маневри́ровать *несов.* 1. *воен.* విన్యాసాలు జరుపు 2. *перен.* యుక్తులు పన్ను, ఎత్తులు వేయు 3. *ж.-д.* [రైలు] మార్చు, మరలించు

мане́ж *м* 1. (*для верховой езды*) గుర్రపు సవారీ స్థలం 2. (*арена цирка*) సర్కసు రింగు (వలయం)

манеке́н *м* దర్జీవాని నమూనా బొమ్మ (*портного*); మనెకిన్ (*в витрине*)

манеке́нщик *м* మోడల్ (దుస్తులు వేసుకుని ప్రదర్శించేవాడు)

манеке́нщица *ж* మోడల్ (దుస్తులు వేసుకుని ప్రదర్శించే ఆమె)

мане́р *м разг.* పద్ధతి, విధం, తీరు; на ~ పద్ధతిలో, తీరులో; каки́м ~ом? ఏ విధంగా?

мане́р||а *ж* 1. విధం, రీతి, పద్ధతి; у ка́ждого своя́ ~а ప్రతివాడికీ తన పద్ధతులు (రీతులు) ఉంటాయి 2.: ~ы *мн.* (*формы поведения*) నడత, నడవడి; у него́ хоро́шие ~ы అతనిది మంచి నడత (నడవడి)

манже́та *ж* కఫ్

маникю́р *м* గోటి (గోళ్ల) అలంకరణ

маникю́рша *ж* గోటి అలంకరణ పనికత్తె

манипули́ровать *несов.* (*тв.*) (దేనితోనైనా) వ్యవహరించు, పనిచేయు

манипуля́ция *ж* 1. (*сложный приём*) మెలితిరిగిన పని 2. *перен.* కుంభకోణం, దుర్వినియోగం

мани́ть, помани́ть (*вн.*) 1. (*звать*) రమ్మని [చేతితో] సంజ్ఞ చేయు 2. *тк. несов. перен.* (*привлекать*) ఆకర్షించు

манифе́ст *м* ప్రణాళిక; Манифе́ст Коммунисти́ческой па́ртии కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక

манифеста́ция *ж* ప్రదర్శన

ма́ния *ж* 1. *мед.* ఉన్మాదం, భ్రాంతి, వెర్రి; ~ вели́чия గొప్పతనపు వెర్రి; ~ пресле́дования వెంటాడుతున్నారన్న భ్రాంతి 2. *перен.* వెర్రి, వ్యసనం, వ్యామోహం

манки́ровать *несов. и сов.* (*тв.*; *пренебрегать*) నిర్లక్ష్యం (అలక్ష్యం) చేయు; ~ свои́ми обя́занностями తన బాధ్యతలు నిర్లక్ష్యం (అలక్ష్యం) చేయు

ма́нн||ый: ~ая ка́ша గోధుమ రవ్వ జావ (అంబలి); ~ая крупа́ గోధుమ రవ్వ

мано́метр *м* మానోమీటర్, పీడనాంతర మాపకం, వాయు మాపి

манса́рда *ж* మిద్దె

ма́нтия *ж* గౌను; суде́йская ~ జడ్జీ గౌను

манускри́пт *м книжн.* రాతప్రతి

мануфакту́ра *ж* 1. (*форма производства*) కార్ఖానా వ్యవస్థ 2. *тк. ед. уст.* (*ткани*) గుడ్డ, వస్త్రం

манья́к *м* వెర్రివాడు, ఉన్మాది

маня́щий ఆకర్షించే

мара́зм *м* పరాకు; ста́рческий ~ వృద్ధాప్యపు పరాకు

мара́л *м зоол.* సైబీరియా కణుజు (దుప్పి)

мара́ть, замара́ть *разг.* (*вн.*) 1. (*пачкать*) మాపు, మురికి చేయు 2. *перен.* పాలుచేయు; ~ чью-л. репута́цию ఒకరి పేరుప్రతిష్ఠలను అప్రతిష్ఠ పాలుచేయు ◇ ~ бума́гу *разг.* కాగితం వృథాచేయు

мара́ться, замара́ться, измара́ться *разг.* 1. మురికి చేసుకొను 2. *перен.* నీచమైన వ్యవహారంలోకి దిగు, పాడుపనికి పూనుకొను; не сто́ит ~ из-за э́того దీనికోసం కక్కుర్తి పడి లాభం లేదు

марафо́нский: ~ бег *спорт.* మేరథాన్ పరుగు పందెం, దూరపు నడక పరుగు పందెం

ма́рганец *м хим.* మాంగనీస్

ма́рганцев||ый మాంగనీస్; ~ая руда́ ముడి మాంగనీస్

маргари́н *м* మార్గరీన్

ма́рево *с* 1. (*мираж*) ఎండమావులు, మరీచిక, మృగతృష్ణ 2. (*дымка, туман*) మసక మసకగా ఉండటం

мари́над *м* ఊరబెట్టే ద్రవం

марино́ванный ఊరబెట్టిన

маринова́ть, замаринова́ть (*вн.*) 1. (*продукты*) ఊరబెట్టు 2. *тк. несов. перен. разг.* ఆలస్యం (జాప్యం, కాలయాపన) చేయు

марионе́тка *ж прям., перен.* కీలుబొమ్మ

марионе́точн||ый: ~ое прави́тельство కీలుబొమ్మ ప్రభుత్వం

ма́рк||а *ж* 1. (*почтовая*) తపాలా బిళ్ళ, స్టాంపు; накле́ивать ~у స్టాంపు అంటించు 2. (*знак, клеймо*) గుర్తు; торго́вая ~а ట్రేడ్ మార్కు 3. (*сорт, тип изделия*) రకం, తరం; но́вая ~а ста́ли కొత్త రకం ఉక్కు

ма́рк||ий: ~ое пла́тье తొందరగా మాసిపోయే దుస్తు

маркирова́ть *несов. и сов.* (*вн.*; *ставить клеймо*) గుర్తు ముద్రించు, గుర్తులు వేయు

маркиро́вка *ж* 1. (*действие*) ముద్రవేయడం 2. (*клеймо*) గుర్తు, [ట్రేడ్]మార్కు

маркси́зм *м* మార్క్సిజం

маркси́зм-ленини́зм *м* మార్క్సిజం-లెనినిజం

маркси́ст *м* మార్క్సిస్టు

маркси́стск||ий మార్క్సిస్టు; ~ое уче́ние మార్క్సిస్టు సిద్ధాంతం (బోధన, ఉపదేశాలు)

маркси́стско-ле́нинский మార్క్సిస్టు-లెనినిస్టు

ма́рлевый గాజు

ма́рля *ж* గాజు గుడ్డ

мармела́д *м* మార్మలేడ్

мародёр *м* కొల్లగొట్టేవాడు

мародёрство *с* కొల్లగొట్టడం

мародёрствовать *несов.* కొల్లగొట్టు

Марс *м астр.* అంగారక గ్రహం, అంగారకుడు

март *м* మార్చి

марте́новск||ий: ~ая печь బహిరంగ కొలిమి; ~ая сталь మార్టిన్ ఉక్కు

ма́ртовский మార్చి; ~ день మార్చి రోజు

марты́шка *ж* కోతి

марш I *м* 1. *воен.* మార్చ్, కవాతు, పాదయాత్ర; форси́рованный ~ సైనిక పాదయాత్ర; проходи́ть торже́ственным ~ем సైనిక కవాతు చేయు 2. *муз.* మార్చ్

марш II *м* (*часть лестницы*) సోపానం

марш III *межд.* 1. (*команда*) మార్చ్! 2. *разг.* (*приказание уйти*) పో!; ~ отсю́да! ఇక్కడనుంచి పో!, బయటకు పో!

ма́ршал *м* మార్షల్, సేనాధిపతి; Ма́ршал Сове́тского Сою́за సోవియట్ యూనియన్ మార్షల్; ~ авиа́ции ఎయిర్ ఫోర్స్ మార్షల్, వైమానిక దళ మార్షల్

марширова́ть *несов.* మార్చ్ చేయు

марширо́вка *ж* మార్చింగు, డ్రిల్లు

маршру́т *м* యాత్రా (ప్రయాణ) మార్గం, రూటు

маршру́тн||ый: ~ое такси́ ఒకే మార్గంలో తిరిగే టాక్సీ

ма́ск||а *ж* 1. మాస్కు; ги́псовая ~а ప్లాస్టిక్ మాస్కు 2. *перен.* పోజు; носи́ть ~у వేరే మనిషిగా నటించు; срыва́ть ~у с кого́-л. ఒకరి ముసుగు తొలగించు

маскара́д *м* 1. (*бал*) చిత్ర వేషాల పార్టీ 2. *перен.* ముసుగు

маскара́дный: ~ костю́м ఫాన్సీ డ్రెస్సు, విచిత్ర వేషం

маскирова́ть, замаскирова́ть (*вн.*) 1. మరుగు పెట్టు, మరుగుపరచు, కప్పిపుచ్చు; ~ лову́шку బోనుని కప్పిపెట్టు; ~ ору́дие ఫిరంగిని మరుగుపెట్టు 2. *перен.* మరుగుపరచు, దాచివేయు, మూయు

маскирова́ться, замаскирова́ться 1. మరుగుపరచుకొను, వేషం వేయు, కప్పుకొను 2. *перен.* నటించు

маскиро́вка *ж* 1. (*действие от* маскирова́ть) మరుగుపెట్టడం, మరుగుపరచడం, కప్పిపెట్టడం 2. (*действие от* маскирова́ться) మరుగుపరచుకోవడం, వేషం వేయడం 3. *перен.* నటించడం

маскиро́вочный *воен.* మరుగు, కప్పు

маслёнка *ж* 1. (*посуда*) వెన్న గిన్నె, నేతి గినె 2. *тех.* ఆయిల్ కేన్

масли́на *ж* 1. (*дерево*) ఆలివ్ [చెట్టు] 2. (*плод*) ఆలివ్ [కాయ]

ма́сл||о *с* వెన్న, నెయ్యి, తైలం (*сливочное*); నూనె, చమురు, వనస్పతి (*растительное, минеральное*); маши́нное ~о యింజను ఆయిలు; подсо́лнечное ~о సన్‌ఫ్లవర్ ఆయిల్, సఫోలా; сма́зочное ~о కందెన; сбива́ть ~о తరుచు ◇ де́ло идёт как по ~у *разг.* పని సాఫీగా జరుగుతోంది; подлива́ть ~а в ого́нь అగ్నికి ఆజ్యం పోయు

маслобо́йный: ~ заво́д వెన్న తరచే మిల్లు

маслоде́лие *с* వెన్న (నూనె) తయారు చేయడం, మథనం

маслоде́льн||ый: ~ое произво́дство వెన్న (నూనె) తయారీ

маслени́стый 1. (*содержащий масло*) నూనెతో కూడిన 2. (*лоснящийся*) జిడ్డుగల, జిడ్డు, స్నిగ్ధ

ма́слян||ый నూనె; ~ое пятно́ నూనె మరక

ма́сс||а *ж* 1. (*вещество*) ద్రవ్యరాశి; сырко́вая ~а తీపి పెరుగుడు 2. *физ.* రాశి 3. *разг.* (*большое количество*) [పెద్ద] మొత్తం, రాశి; ~а книг పుస్తకాల రాశి; ~а люде́й జన సమూహం, ప్రజా సముదాయం 4.: ~ы *мн.* (*народ*) ప్రజాకోటి, ప్రజా బాహుళ్యం; широ́кие ~ы трудя́щихся శ్రామిక ప్రజలు, ప్రజా బాహుళ్యం

масса́ж *м* మర్దన

массажи́ст *м* మర్దన చేసేవాడు, ఒళ్లుపట్టువాడు, సంవాహకుడు

массив *м*: горный ~ పర్వతాలు, పర్వత సమూహం; лесной ~ అడవులు

массивн||ый స్థూలమైన, లావైన, పెద్ద; ~ый стол పెద్ద టేబుల్; ~ый человек స్థూలకాయుడు; ~ое здание పెద్ద యిల్లు (భవనం)

массировать *несов. и сов.* (*вн.*) మర్దన చేయు, ఒళ్లు పట్టు (పిసుకు)

массов||ый 1. ప్రజా; ~ый митинг బహిరంగ సభ; ~ое движение ప్రజా ఉద్యమం 2. (*производимый в больших количествах*) భారీ; ~ое производство భారీ ఉత్పత్తి ◇ ~ый читатель సామాన్య పాఠకుడు; товары ~ого потребления రోజువారీ వాడకం (అవసర) సరుకులు

мастер *м* 1. (*на производстве*) మేస్త్రీ, ఫోర్మన్ 2. (*ремесленник*) నిపుణుడు; оружейный ~ ఆయుధాలు తయారుచేసేవాడు (నిపుణుడు) 3. (*большой специалист своего дела*) నిపుణుడు, ప్రవీణుడు, నేర్పరి, ఆరితేరినవాడు; ~ высоких урожаев విస్తారమైన (పుష్కలమైన, సమృద్ధిగా) పంటలు పండించడంలో నేర్పరి; ~ спорта ఆరితేరిన క్రీడాకారుడు ◇ ~ на все руки చాలా రకాల పనులు చేయగలవాడు

мастерить, смастерить *разг.* (*вн.*) తయారుచేయు

мастерица *ж в разн. знач.* ప్రవీణురాలు; ~ готовить వంటలో ఆరితేరినది [ఆరితేరిన ఆమె]

мастерская *ж* 1. వర్క్‌షాపు; механическая ~ మెకానికల్ వర్క్‌షాపు; переплётная ~ పుస్తకాల బైండింగు షాపు; пошивочная ~ కుట్టుపని షాపు 2. (*художника, скульптора*) స్టూడియో

мастерство *с* 1. (*ремесло*) ప్రావీణ్యం 2. (*искусство, умение*) ప్రావీణ్యం, నేర్పరితనం; актёрское ~ నటనా ప్రావీణ్యం

мастика *ж* (*для полов*) ఫ్లోర్ పాలిష్

маститый వయస్సు వచ్చిన, వయస్సు ముదిరిన (*преклонных лет*); పూజ్యుడైన, గౌరవనీయుడైన, గౌరవించదగిన (*уважаемый*); ~ старец పూజ్యుడైన వృద్ధుడు

масть *ж* 1. (*окрас*) వర్ణం, రంగు 2. *карт.* రంగు

масштаб *м* 1. స్కేలు, ప్రమాణం; карта крупного ~а పెద్ద స్కేలు పటం 2. *перен.* ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పరిమాణం; учёный мирового ~а ప్రపంచ ప్రాముఖ్యతగల శాస్త్రజ్ఞుడు

мат I *м шахм.* ఆటకట్టు; шах и ~ షా, రాజు; объявлять ~ తోసిరాజు ఆటకట్టు అని చెప్పు

мат II *м* (*циновка*) చాప

математик *м* గణితశాస్త్రజ్ఞుడు

математика *ж* గణితశాస్త్రం

математический గణితశాస్త్ర; ~ факультет గణితశాస్త్ర విభాగం

материал *м* 1. స్థూలద్రవ్యం, పదార్థం, వస్తువు, సామగ్రి; смазочный ~ కందెన పదార్థం; строительный ~ కట్టడపు వస్తువు (సామగ్రి), నిర్మాణ సామగ్రి; ~ для исследования పరిశోధనకు అవసరమైన సామగ్రి 2. *перен.* (*данные, сведения*) సమాచారం, సామగ్రి 3. (*ткань*) గుడ్డ, వస్త్రం

материализм *м филос.* భౌతికవాదం; диалектический ~ గతితార్కిక భౌతికవాదం; исторический ~ చారిత్రక భౌతికవాదం

материалист *м филос.* భౌతికవాది

материалистический *филос.* భౌతికవాద

материальность *ж* పదార్థికత, భౌతికత, భౌతికత్వం; ~ мира ప్రపంచపు భౌతికత

материальн||ый 1. *филос.* పదార్థిక, భౌతిక; ~ая жизнь భౌతిక జీవితం 2. (*имущественный, денежный*) ఆర్థిక; ~ая заинтересованность పదార్థిక ఆసక్తి; ~ое положение ఆర్థిక స్థితి

материк *м* భూఖండం, ఖండం

материковый భూఖండ ప్రాంతపు సంబంధమైన

материнск||ий మాతృ, తల్లి; ~ая любовь మాతృ ప్రేమ, తల్లిప్రేమ; ~ое молоко తల్లిపాలు

материнств||о *с* మాతృత్వం; охрана ~а и младенчества మాతా శిశు సంరక్షణ, మాతా శిశువుల సంరక్షణ

материя *ж* 1. *филос., физ.* పదార్థం 2. *разг.* (*ткань*) బట్ట, గుడ్డ, వస్త్రం

матерчатый నేత బట్టల

матёрый 1. (*сильный, крепкий*) దృఢమైన, బలమైన, కరుకైన 2. *перен.* (*закоренелый*) స్థిరమైన, మారని, మొండి; ~ преступник మారని (మొండి) నేరస్థుడు

матка *ж* 1. (*самка*) ఆడ 2. *анат.* గర్భం, గర్భాశయం

матов||ый మసకగా వున్న; ~ое стекло మసకబారిన గ్లాసు

матрас *м* పరుపు; волосяной ~ గుర్రపు జూలుతో నింపిన పరుపు; пружинный ~ స్ప్రింగు పరుపు

матрац *м см.* матрас

матриархат *м* మాతృస్వామిక వ్యవస్థ [సామాజిక నిర్మాణ రూపం]

матрица *ж полигр.* మోల్డ్, అచ్చు

матрóс *м* నావికుడు

матрóска *ж* (*блуза матроса*) నావికుని చొక్కా

матрóсск||ий నావికుల; ~**ий отря́д** నావికా దళం; ~**ая фóрма** నావికుల యూనిఫారం

матч *м* ఆట, పోటీ, మ్యాచ్; **футбóльный** ~ ఫుట్‌బాల్ ఆట (మ్యాచ్); **шáхматный** ~ చదరంగపు ఆట (మ్యాచ్)

мать *ж* తల్లి, మాత, అమ్మ; **многодéтная** ~ ఎక్కువమంది పిల్లల తల్లి; ~ **семéйства** కుటుంబిని; **Рóдина**-~ దేశమాత ◇ ~**-геройня** అధిక సంతాన వంతురాలు, వీర మాత; ~**-одинóчка** అవివాహిత మాత

мах *м в разн. знач.* అల్లార్చడం, ఊపు; ~ **крылóм** రెక్క అల్లార్చడం; ~ **ногóй** కాలు ఊపు ◇ **одни́м** ~**ом** *разг.* ఒక్క దెబ్బతో; **дать** ~**у** *разг.* అవకాశం పోగొట్టుకొను, పొరపాటు చేయు

махáть, махну́ть (*тв.*) ఊపు, ఊచు, ఆడించు; ~ **кры́льями** రెక్కలు ఆడించు; ~ **рукóй** చేతిని ఊచు; ~ **комý-л. рукóй** ఒకరివైపు చేయి ఊపు; ~ **хвостóм** తోక ఆడించు

махинáция *ж* కుట్ర, తంత్రం, పన్నుగడ, కుంభకోణం

махну́ть *сов.* 1. *см.* махáть 2. *разг.* (*броситься, прыгнуть*) దుముకు; ~ **чéрез забóр** కంచెమీదుగా దుముకు 3. *разг.* (*отправиться*) వెళ్లు ◇ ~ **рукóй на когó-л.** ఒకరి మీద ఆశ వదలుకొను, లాభం లేదని వదలిపెట్టు

маховúк *м тех.* ఫ్లైవీల్, నమచాలన చక్రం

махов||óй: ~**óе колесó** *см.* маховúк; ~**óе перó** *зоол.* రెక్క ఈక

махóрка *ж* నాటు (చౌకబారు, చెత్త) పొగాకు

махрóв||ый 1.: ~**ая ткань** టర్కిష్ గుడ్డ; ~**ое полотéнце** టర్కిష్ టవల్ 2. *перен.* (*отъявленный*) పచ్చి, పరమ; ~**ый негодя́й** పరమ నీచుడు; ~**ый реакционéр** పచ్చి అభివృద్ధి నిరోధకుడు

мáчеха *ж* సవతి (మారుటి, మారు) తల్లి

мáчта *ж* ఓడ స్తంభం, కూపకం

маши́н||а *ж* 1. యంత్రం (*тж. перен.*); ఇంజను, మిషను; **паровáя** ~**а** ఆవిరి యంత్రం; **убóрочная** ~**а** కోత (పంటకోసే) యంత్రం; **швéйная** ~**а** కుట్టు మిషను 2. (*автомобиль*) కారు; **грузовáя** ~**а** లారీ; **вести́** ~**у** కారు నడుపు; **éхать на** ~**е** కారులో వెళ్లు ◇ **госудáрственная** ~**а** రాజ్యాంగ యంత్రం

машинáльно *нареч.* అప్రయత్నంగా, యాంత్రికంగా

машинáльный యాంత్రిక, అప్రయత్న పూర్వక

машинизáция *ж* యాంత్రీకృతం చేయడం, యాంత్రీకరణ

машинизи́ровать *несов. и сов.* (*вн.*) యాంత్రీకృతం (యాంత్రీకరణం) చేయు

машини́ст *м* 1. (*рабочий, управляющий машиной*) ఆపరేటరు, డ్రైవరు 2. *ж.-д.* రైలు ఇంజను డ్రైవరు

машини́стка *ж* టైపిస్టు

маши́нк||а *ж* 1. *уменьш. к* маши́на 1; 2.: ~**а для стри́жки волóс** జుట్టు కత్తిరించే మిషను 3. *разг.* (*пишущая*) టైపు మిషను; **писáть на** ~**е** టైపుచేయు

маши́нно-трáкторн||ый: ~**ая стáнция** *ист.* మెషీన్ ట్రాక్టరు స్టేషన్ (కేంద్రం)

маши́нн||ый యంత్ర, ఇంజను; ~**ое оборýдование** యంత్రాలు; ~**ое отделéние** ఇంజను గది; ~**ое произвóдство** యంత్రోత్పత్తి

машиностроéние *с* యంత్ర నిర్మాణం, ఇంజనీరింగ్; **лёгкое** ~ లఘు యంత్ర పరిశ్రమ; **тяжёлое** ~ భారీ యంత్ర పరిశ్రమ, భారీ ఇంజనీరింగ్

машинострóитель *м* యంత్రాలు తయారు చేసేవాడు, యంత్ర నిర్మాత

машинострóительный: ~ **завóд** ఇంజనీరింగ్ ఫాక్టరీ, యంత్ర నిర్మాణ కర్మాగారం

мая́к *м* 1. లైట్‌హౌస్, సముద్రతీర దీపస్తంభం 2. *перен.* కరదీపిక, మార్గదర్శి

мáятник *м* ఆందోళకం, పెండ్యులం, లోలకం

мая́чить *несов. разг.* దూరంగా కనపడు

мгла *ж* పొగ, దుమ్ము, మసక; **предрассвéтная** ~ ప్రాతఃసంధ్య, ప్రాతస్సంధ్య

мгли́стый పొగకమ్మియున్న, మబ్బుగా (మసకగా) వున్న

мгновéние *с* లిప్త, క్షణం, చిటిక ◇ **в тó же** ~ అదే క్షణంలో, సరిగ్గా అప్పుడే

мгновéнно *нареч.* తక్షణమే

мгновéнн||ый తక్షణ; ~**ая реáкция** తక్షణ ప్రతిస్పందన; ~**ая смерть** తక్షణ మృతి

мéбель *ж собир.* ఫర్నిచరు; **мя́гкая** ~ మెత్తని ఫర్నిచరు; **плетёная** ~ పేము ఫర్నిచరు

мéбельный ఫర్నిచరు; ~ **магази́н** ఫర్నిచరు షాపు

мéбельщик *м* ఫర్నిచరు తయారు చేసేవాడు

меблировáть *несов. и сов.* (*вн.*) ఫర్నిచరుతో నమకూర్చు (సిద్ధపరచు)

меблирóвка *ж* 1. (*действие*) ఫర్నిచరుతో సిద్ధం చేయడం 2. *собир.* ఫర్నిచరు, గృహోపకరణాలు

мегафóн *м* మెగఫోన్, ధ్వనిప్రవర్ధిని

мёд *м* తేనె

медалист *м* పతకం పొందినవాడు, పతక గ్రహీత, మెడలిస్టు

медал||ь *ж* పతకం ◇ **оборо́тная сторона́ ~и** మరో పార్శ్వం

медальо́н *м* లాకెట్, బిళ్ల

медве́дица *ж* ఆడ ఎలుగుబంటి ◇ Больша́я Медве́дица *астр.* సప్తర్షి మండలం, బృహదృక్షం; Ма́лая Медве́дица *астр.* లఘు ఋక్షం

медве́дь *м* ఎలుగుబంటి, ఎలుగుగొడ్డు; **бе́лый ~** ధ్రువపు (తెల్ల) ఎలుగుబంటి

медвежа́тина *ж* ఎలుగుబంటి మాంసం

медве́ж||ий ఎలుగుబంటి; **~ья берло́га** ఎలుగుబంటి గుహ ◇ ~ья услу́га అపకారం, హాని, కీడు

медвежо́нок *м* ఎలుగుబంటి పిల్ల

ме́дик *м* వైద్యుడు

медикаме́нты *мн.* (*ед.* медикаме́нт *м*) మందులు, ఔషధాలు

медици́на *ж* వైద్యశాస్త్రం; суде́бная ~ న్యాయ సంబంధ వైద్యశాస్త్రం, నేర పరిశోధక వైద్యశాస్త్రం

медици́нск||ий వైద్యశాస్త్ర; ~ий осмо́тр వైద్య పరీక్ష; ~ий пункт డిస్పెన్సరీ; ~ая по́мощь వైద్య సహాయం; ~ое обслу́живание వైద్య సౌకర్యాలు ◇ ~ая сестра́ నర్సు

ме́дленно *нареч.* మెల్లగా, బద్ధకంగా, నెమ్మదిగా, తాపీగా

ме́дленн||ый మెల్లని, నెమ్మదైన; ~ая ходьба́ పెండ్లి నడక ◇ на ~ом огне́ మందాగ్నిపై

медли́тельность *ж* మందం, మెల్లన, బద్ధకం, నిదానం

медли́тельны||й బద్ధకమైన, మందకొడియైన, మెల్లని; ~й челове́к సోమరి, మందకొడి; ~е движе́ния మెల్లని కదలికలు

ме́дл||ить *несов.* జాగు (ఆలస్యం, జాప్యం) చేయు; ~ить с отъе́здом వెళ్లడం ఆలస్యం చేయు; не ~я ни мину́ты ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా

ме́дн||ый 1. తామ్ర, కంచర, రాగి; ~ая посу́да రాగి పాత్రలు; ~ые де́ньги రాగి నాణాలు **2.** (*о цвете*) రాగి రంగు ◇ ~ый век రాగి యుగం

медо́вый తేనె; ~ пря́ник తేనె రొట్టె

медосмо́тр *м* (медици́нский осмо́тр) వైద్య పరీక్ష

медоточи́вый *уст.* శ్రావ్యమైన, మధురమైన

медперсона́л *м* (медици́нский персона́л) వైద్య సిబ్బంది

медпу́нкт *м* (медици́нский пункт) చికిత్సాలయం, వైద్యసహాయక కేంద్రం

медрабо́тник *м* (медици́нский рабо́тник) వైద్య రంగంలో పనిచేసేవాడు, వైద్యోద్యోగి

медсестра́ *ж* (медици́нская сестра́) నర్సు

меду́за *ж* నీటికాయ, మెడూసా

медь *ж* **1.** తామ్రం, రాగి **2.** *собир. разг.* (*ме́дные де́ньги*) రాగి నాణాలు

медя́к *м разг.* రాగి నాణెం

меж *см.* ме́жду

межа́ *ж* సరిహద్దు, ఎల్ల

междоме́тие *с грам.* ఆశ్చర్యార్థకం

междоусо́бица *ж* అంతఃకలహం

междоусо́бн||ый: ~ая война́ అంతఃకలహం, అంతర్యుద్ధం

ме́жду *предлог в разн. знач.* (*тв.*) మధ్య, నడుమ; ~ друзья́ми స్నేహితుల మధ్య; ~ пятью́ и шестью́ [часа́ми] అయిదు, ఆరు గంటల మధ్య; ~ собо́й వారిలో; ~ стено́й и шка́фом గోడ, బీరువాల మధ్య; доро́га ~ Москво́й и Ленингра́дом మాస్కో, లెనిన్‌గ్రాడ్‌ల మధ్య రోడ్డు; дру́жба ~ наро́дами ప్రజల మధ్య మైత్రి; распределя́ть ~ ке́м-л. ఒకరి మధ్య పంచు ◇ ~ про́чим *вводн. сл.* ప్రసంగవశాత్తూ, అన్నట్లు, సందర్భవశాత్తు; ~ тем ఇంతలో; ~ тем как ఆ సమయంలో, ఇలా ఉండగా

междугоро́дный నగరాల మధ్య; ~ разгово́р లాంగ్ డిస్టెన్స్ కాల్; ~ телефо́н ట్రంకు టెలిఫోను

междунаро́дны||й అంతర్జాతీయ, ప్రపంచ; ~е свя́зи అంతర్జాతీయ సంబంధాలు; Междунаро́дный же́нский день అంతర్జాతీయ మహిళా దినోత్సవం

межево́й: ~ знак సరిహద్దు గుర్తు

межкла́ссовый వర్గాల మధ్య

межконтинента́льн||ый ఖండాంతర; ~ая баллисти́ческая раке́та ఖండాంతర రాకెట్టు

межнациона́льны||й జాతుల మధ్య; ~е свя́зи జాతుల మధ్య సంబంధాలు

межплане́тн||ый అంతర్గ్రహ; ~ое простра́нство అంతర్గ్రహ ప్రదేశం; ~ые полёты అంతర్గ్రహ యాత్రలు

мексика́нец *м* మెక్సికో దేశస్థుడు (వాడు)

мексика́нский మెక్సికో; ~ та́нец మెక్సికో నృత్యం

мел *м* సుద్ద, సున్నం, వెల్లసున్నం; సీమసున్నం (*для побелки*)

меланхо́лик *м* వ్యాకులస్వభావం గలవాడు

меланхоли́ческий వ్యాకులస్వభావంగల

меланхо́лия *ж* వ్యాకులమనస్థితి

меле́ть, обмеле́ть [కాలువ (నది)] లోతు తగ్గిపోవు

мелиорати́вны||й: ~е рабо́ты భూమిని బాగుచేసే పద్ధతులు

мелиора́ция *ж* భూమిని బాగుచేయడం, సాగుకు యోగ్యం చేయడం

ме́лк||ий 1. చిన్న; ~**ий дождь** వానజల్లు, సోన; ~**ий песо́к** సన్న యిసుక 2. (*небольшой по величине*) చిన్న, స్వల్ప[మైన]; ~**ие оре́хи** చిన్న గింజలు; ~**ий шрифт** చిన్న అచ్చు (ముద్రణ) 3. (*экономически маломощный*) చిన్న, పెటీ, సన్నకారు; ~**ий крестья́нин** చిన్న (సన్నకారు) రైతు; ~**ий со́бственник** చిన్న యజమాని; ~**ая буржуази́я** పెటీబూర్జువావర్గం 4. (*несущественный*) చిల్లర, చిన్న; ~**ий вопро́с** చిన్న (చిల్లర) సమస్య; ~**ие неприя́тности** చిల్లర దిగులు 5. *перен.* (*ничтожный*) చిన్నచిన్న, చిల్లర; ~**ие интере́сы** చిల్లర కోరికలు 6. (*неглубокий*) లోతులేని; ~**ая река́** లోతులేని నది; ~**ая таре́лка** మెరక ప్లేటు ◇ ~**ая кра́жа** చిన్న దొంగతనం; ~**ие расхо́ды** చిల్లర ఖర్చులు

ме́лко *нареч.* 1. చిన్నగా, మెత్తగా, ముక్కముక్కలుగా; ~ **кроши́ть** మెత్తగా పొడిచేయు 2. *безл. в знач. сказ.* (*неглубоко*) లోతు కాదు, లోతుగా లేదు; **здесь** ~ ఇక్కడ ఎక్కువ లోతు[గా] లేదు

мелкобуржуа́зный పెటీబూర్జువా

мелково́дный లోతులేని, తక్కువ నీరు గల

мелково́дье *с* నీటిలో లోతులేని చోటు, మెరక, మిట్ట

мелкозерни́стый *с.-х.* చిన్న గింజలు గల

мелкокали́берный *см.* малокали́берный

мелколе́сье *с* చిన్న అడవి, చిన్న చెట్లు గల అడవి

мелкосо́бственническ||ий 1. సన్నకారు (కొద్దిపాటి) ఆస్తిగల; ~**е элеме́нты** సన్నకారు ఆస్తిపరులు (ఆస్తిగల శక్తులు) 2. (*выражающий интересы мелких собственников*) సన్నకారు ఆస్తిపరుల; ~**е тенде́нции** సన్నకారు ఆస్తిపరుల ధోరణులు

мелов||о́й సున్నపు; ~**ы́е го́ры** సున్నపు కొండలు

мелоди́чный శ్రావ్యమైన, సుశ్రావ్యమైన, శ్రవణానందకరమైన

мело́дия *ж* రాగం

мелодра́ма *ж* (*жанр*) మెలోడ్రామా

ме́лочность *ж* కసినపు (అల్ప) బుద్ధి

ме́лочный 1.: ~ **челове́к** చిల్లర విషయాలను పట్టించుకునేవాడు 2. (*мелкий*) చిల్లర, స్వల్పమైన; ~ **интере́с** చిల్లర

ме́лочь *ж* 1. *собир.* (*мелкие вещи*) చిల్లర వస్తువులు 2. *собир.* (*мелкие деньги*) చిల్లర 3. *перен.* (*пустяк*) అల్ప (తృణప్రాయ) విషయం

мел||ь *ж* మెరక, లోతులేని చోటు; **сесть на** ~**ь** а) మెరక పట్టు б) *перен. разг.* చిక్కులో పడు; **снять су́дно с** ~**и** పడవను నీటిలోకి తోయు ◇ **посади́ть кого́-л. на** ~**ь** ఒకరిని చిక్కులో పెట్టు

мелька́ть, мелькну́ть (*появляться*) మిణుకు మిణుకు మను; మెరియు (*о мыслях*)

мелькну́ть *сов. см.* мелька́ть

ме́льком *нареч.* హడావిడిలో, స్వల్పకాలం; **я ви́дел его́ то́лько** ~ నేను హడావిడిలో అతన్ని చూశాను ◇ **слы́шать** ~ యథాలాపంగా విను

ме́льник *м* మిల్లర్, మిల్లు యజమాని (*владелец мельницы*); మిల్లులో పనిచేసేవాడు (*работник на мельнице*)

ме́льниц||а *ж* మిల్లు, యంత్రం, తిరగలి, తిరుగల్లు; **ветряна́я** ~**а** గాలి మిల్లు, వాయు యంత్రం; **водяна́я** ~**а** నీటి మిల్లు, జల యంత్రం ◇ **кофе́йная** ~**а** కాఫీ మిల్లు; **лить во́ду на чью-л.** ~**у** ఒకరికి ఉపయోగపడు, ఒకరికి వినియోగపడు

мельхио́р *м* జర్మన్ సిల్వర్

мельча́йш||ий *превосх. ст. к* ме́лкий అతి సూక్ష్మ; **в** ~**х подро́бностях** అతి సూక్ష్మ వివరాలలో

мельча́ть, измельча́ть 1. (*становиться меньше*) చిన్నదగు 2. *перен.* భ్రష్టమగు, క్షీణించు

ме́льче *сравн. ст. к* ме́лкий 1. (*о величине*) [కంటె] చిన్న, సూక్ష్మ 2. (*о глубине*) [కంటె] మెరక, లోతులేని, లోతు తక్కువ

мелюзга́ *ж собир. разг.* 1. చిన్నారి పాపలు, చిట్టి పాపలు 2. *перен.* అల్ప జీవులు

мембра́на *ж* పొర

мемора́ндум *м* మెమొరాండం, విజ్ఞాపన పత్రం

мемориа́л *м архит.* మెమోరియల్, స్మారక కట్టడం, స్మారక చిహ్నం

мемориа́льный స్మారక చిహ్నం

мемуа́ры *мн.* జీవిత స్మృతులు

ме́на *ж* మార్పిడి, మారకం

ме́нее 1. *уст. сравн. ст. к* ма́лый [కంటె] చిన్నదైన 2. *сравн. ст. к* ма́ло [కంటె] తక్కువ; ~ **всего́ уда́чный** అంతకంటె తక్కువ అనుకూలమైన; ~ **ста рубле́й** వంద రూబుళ్లకంటె తక్కువ; **не** ~ 200 **страни́ц** 200 పేజీలకు తగ్గకుండా; **не** ~ **ва́жное** అంత

కంటె తక్కువ ముఖ్యం కాదు 3. (*служит для образования сравн. ст.*) తక్కువ; ~ красив తక్కువ అందమైన ◇ **более или ~** ఇంచు మించు; **ни более [и] ни ~ как...** ఎక్కువా తక్కువా కాని, బొటాబొటిగా

мензурка *ж* కొలవడానికి ఉపయోగించే గ్లాసు, మందు తాగడానికి ఉపయోగించే చిన్న గ్లాసు, కొలపాత్ర

менингит *м мед.* మెనింజైటిస్

менов||ой మారకపు; **~ая стоимость** మారకపు విలువ; **~ая торговля** మారకపు వ్యాపారం

менструация *ж* ముట్టు, రుతువు, మెన్సెస్

ментол *м* మెంథాలు

меньше 1. *сравн. ст. к* маленький [కంటె] చిన్నది; **этот дом ~ того** ఈ యిల్లు దాని కంటె (కన్న) చిన్నది **2.** *сравн. ст. к* мало [కంటె] తక్కువ; **~ всего** అతి చిన్న; **гораздо ~** చాల తక్కువ; **как можно ~** సాధ్యమైనంత చిన్నది (తక్కువ); **не ~** తగ్గకుండా

меньшевизм *м ист.* మెన్షెవిజం

меньшевик *м ист.* మెన్షెవిక్కు

меньшевистский *ист.* మెన్షెవిస్టు

меньш||ий 1. *сравн. ст. к* малый *и* маленький తక్కువ; **с ~ей разницей** తక్కువ తేడాతో **2.** *превосх. ст. к* малый *и* маленький అతి చిన్న (తక్కువ); **~ая часть** అతి తక్కువ (చిన్న) భాగం **3.** *разг.* (*младший*) అన్నిటికంటె చిన్న ◇ **по ~ей мере** *в знач. вводн. сл.* కనీసం, కనీస పక్షంలో; **самое ~ее** కనీసం

меньшинств||о *с* అల్ప సంఖ్యాక వర్గం, మైనారిటీ; **~о голосов** తక్కువ (అల్ప సంఖ్య) వోట్లు; **ничтожное ~о** అత్యల్ప సంఖ్యాక వర్గం, మైనారిటీ వర్గం; **быть в ~е** అల్ప సంఖ్యాక వర్గంలో ఉండు, మైనారిటీలో ఉండు

меню *с нескл.* **1.** (*подбор кушаний*) వంటకాల రకాలు **2.** (*листок*) వంటకాల జాబితా

меня *мест. рд. и вн. от* я: **~ не будет дома** నేను ఇంట్లో ఉండను; **он позвал ~** నన్ను పిలిపించాడు

менять *несов. в разн. знач.* (*вн.*) మార్చు; **~ бельё** బట్టలు మార్చుకొను; **~ деньги** డబ్బు మార్చు; **~ квартиру** ఇల్లు మార్చు; **~ направление** దిక్కును మార్చు; **~ скорость** వేగాన్ని మార్చు; **~ убеждения** అభిప్రాయాలు (దృక్పథాలు, నమ్మకాలు) మార్చుకొను; **это не меняет дела** ఇది ఉన్న పరిస్థితిని మార్చడం లేదు, దీనివల్ల పరిస్థితిలో మార్పేమీ లేదు

меня||ться *несов.* **1.** (*тв.*; *обмениваться*) మార్చుకొను; **~ться марками** తపాలా బిళ్ళలు మార్చుకొను **2.** (*сменять друг друга*) మారు; **часовые ~ются через четыре часа** ప్రతి నాలుగు గంటలకూ పహరావాళ్ళు మారుతూంటారు **3.** (*изменяться*) మారు, మార్పులు వచ్చు, మార్పులకు లోనై ఉండు; **~ться к лучшему** మంచికి మారు; **времена ~ются** కాలం మారుతూ ఉంటుంది ◇ **~ться в лице** ముఖాకృతి (ముఖవైఖరి) మార్చుకొను, ముఖ కవళికలు మారు

мер||а *ж* **1.** కొలత, కొలమానం; **~а веса** తూకం, బరువుల కొలమానం; **~а длины** పొడుగు (నిడివి) కొలత; **~а объёма** ఘన పరిమాణపు కొలత; **~а площади** చదరపు కొలత; **~а стоимости** విలువ కొలమానం; **~а труда** శ్రమ కొలమానం, ప్రమాణం **2.** (*предел*) హద్దు, పరిమితి; **всему есть ~а** ప్రతిదానికీ హద్దులుంటాయి, ప్రతిదానికీ పరిమితి ఉంటుంది; **не знать ~ы** హద్దులు (పరిమితులు) తెలియకపోవు **3.** (*средство*) చర్య; **~ы предосторожности** ముందు జాగ్రత్తలు; **принимать ~ы** చర్యలు తీసుకొను ◇ **высшая ~а наказания** *юр.* మరణ శిక్ష; **в ~у** (*столько, сколько нужно*) అవసరమైనంత; **не в ~у, сверх ~ы** మించి, మితిమీరి; **в ~у своих возможностей** తన ఉడతా భక్తితో; **по ~е возможности** సాధ్యమైనంతవరకు; **по крайней ~е** కనీసం

мерещит||ься, †померещиться *разг.* (*дт.*) కనిపించు, అనిపించు; **ему ~ся, что...** అతనికి అలా అనిపిస్తుంది; **он мне ~ся** అతను నాకు (అలా) అనిపిస్తున్నాడు

мерзавец *м* నీచుడు, అధముడు

мерзк||ий 1. నీచ[మైన]; **~ий поступок** నీచ కార్యం; నీచమైన పని **2.** (*очень плохой*) మురికి; **~ая погода** మురికి (అసహ్యమైన, అధ్వాన) వాతావరణం

мерзлота *ж* చలివల్ల గడ్డకట్టుకొని పోయిన భూమి (నేల); **вечная ~** చలివల్ల ఎల్లకాలం గడ్డకట్టుకొనిపోయి ఉండే భూమి (నేల)

мёрзлый (*промёрзший*) చలివల్ల (చలికి) పేరుకుపోయిన (గడ్డకట్టిన)

мёрзнуть, замёрзнуть **1.** మంచులా గడ్డకట్టుకొనిపోవు **2.** (*зябнуть*) (ఒకరికి) చలివేయు, చలిగా వుండు

мерзость *ж* **1.** (*свойство*) అతి దుర్మార్గం **2.** (*что-либо отвратительное*) అసహ్యం, దౌష్ట్యం, హేయత

меридиан *м геогр.* మధ్యాహ్న రేఖ

мерило *с* (*критерий*) గీటు రాయి, ప్రమాణ సూత్రం

мерин *м* విత్తులు కొట్టిన (బుడ్డ కొట్టిన) గుర్రం

мерить (*вн.*) **1.** *сов.* смерить కొలుచు; **~ на глаз** చూపులతో కొలుచు **2.** *сов.* померить (*примерять*) తొడుక్కొని చూచు ◇ **~ на свой аршин** తన

కుంచంతో ఇతరుల గింజలు కొలుచు, తన ప్రమాణంతో యితరులను లెఖ్ఖ కట్టు

новизна́ *ж* కొత్తదనం, కొత్తరికం, నవ్యత

нови́нка *ж* [ఏదో] కొత్త; ~ кино́ ఇప్పుడే విడుదల చేయబడిన చిత్రం (ఫిల్మ్); кни́жная ~ కొత్త (ఇప్పుడే ప్రచురించబడిన) పుస్తకం; театра́льная ~ ఇప్పుడే ప్రదర్శింపబడిన నాటకం

новичо́к *м разг.* 1. (*в каком-л. деле*) కొత్తవాడు 2. (*в школе*) కొత్త విద్యార్థి

новобра́нец *м* కొలువులో కొత్తగా చేరినవాడు, రిక్రూట్

новобра́чная *ж* నవవివాహిత, కొత్తగా పెళ్ళైనది

новобра́чные *мн.* కొత్త (యువ) దంపతులు, కొత్త జంట

новобра́чный *м* నవ వివాహితుడు, కొత్తగా పెళ్ళైనవాడు

нововведе́ние *с см.* но́вшество

нового́дн||ий నూతన సంవత్సర (సంవత్సరాది); ~ий пра́здник నూతన సంవత్సరాది ఉత్సవం; ~яя ёлка నూతన సంవత్సరాది ఫర్ చెట్టు; ~ие пожела́ния నూతన సంవత్సరాది శుభాకాంక్షలు

новолу́ние *с* చంద్రోదయం, నెలపొడుపు

новомо́дный అతి ఫేషనబుల్, అధునాతన

новоприбы́вший కొత్తగా వచ్చిన; ~ челове́к కొత్తగా వచ్చినవాడు

новорождённый *м* నవజాత శిశువు, పురిటిపాప, అప్పుడే పుట్టిన బిడ్డ

новосёл *м* ఇటీవల గృహప్రవేశం చేసినవాడు, కొత్తగా యింట్లో ప్రవేశించినవాడు

новосе́лье *с* గృహప్రవేశం

новостро́йка *ж* **1.** (*новое здание*) కొత్త ఇల్లు **2.** (*строительство*) కొత్త [భవన] నిర్మాణం

но́вост||ь *ж* **1.** వార్త, వృత్తాంతం; прия́тная ~ь శుభ వార్త; плохи́е ~и దుర్వార్త; после́дние ~и తాజా వార్తలు; каки́е ~и? సంగతి (విశేషాలు) ఏమిటి? **2.** (*что-л. новое*) కొత్తదనం; ~и нау́ки విజ్ఞానశాస్త్రంలోని కొత్తదనం (కొత్త విషయాలు)

но́вшество *с* నవ్య కల్పన, నవీకరణ, కొత్త విషయం

но́в||ый **1.** (*вновь сделанный, приобретённый*) కొత్త, నూతన; ~ое пла́тье కొత్త ఫ్రాకు (దుస్తులు) **2.** (*недавно появившийся, возникший*) కొత్త, నూతన; ~ая доро́га నూతన మార్గం; ~ые знако́мые నూత్న పరిచితులు **3.** (*современный*) ఆధునిక, నవీన; ~ая литерату́ра ఆధునిక సాహిత్యం; ~ая исто́рия ఆధునిక (నవీన) చరిత్ర **4.** (*незнакомый; недавно начавший заниматься*) కొత్త; э́то для него́ ~ое де́ло అతనికి యీ పని కొత్త; он ~ый челове́к в э́том де́ле ఈ పనిలో అతను కొత్త మనిషి **5.**: ~ое *в знач. сущ. с* కొత్తది, కొత్తదని; создава́ть ~ое కొత్తది సృష్టించు; борьба́ ~ого со ста́рым పాతదానితో కొత్తదాని పోరాటం ◇ что ~ого? విశేషాలు ఏమిటి?

ног||а́ *ж* కాలు; పాదం (*ступня*); класть но́гу на́ ногу కాలిపై కాలు వేసుకొను; сбива́ть кого́-л. с ног ఒకరిని నేలకూల్చు (కిందకు పడగొట్టు) ◇ вверх ~а́ми తలకిందులుగా; где никогда́ не ступа́ла ~а́ челове́ка మానవుని పాదం మెట్టని చోట; бежа́ть со всех ног కాలికొద్దీ పరుగెత్తు; быть с ке́м-л. на коро́ткой ~е́ ఒకరితో స్నేహంగా వుండు; встать с ле́вой ~и́ *разг.* నిద్ర లేచీ లేవడమే చిరాకుగా ఉండు; е́ле но́ги волочи́ть *разг.* కాళ్ళు ఈడ్చు [కొను]; жить на широ́кую но́гу దర్జా వెళ్లబోయు; идти́ в но́гу వెనకపడకుండా వుండు; идти́ не в но́гу వెనకపడు; ног под собо́й не слы́шать от ра́дости *разг.* ఆనంద పారవశ్యంలో ఒళ్ళు [మై]మరచు; осмотре́ть кого́-л. с головы́ до ног ఒకరిని ఎగాదిగా (నిలువెల్లా) చూచు; поста́вить кого́-л. на́ ноги а) (*вылечить*) ఒకరి వ్యాధి కుదుర్చు б) (*сделать самостоятельным*) ఒకరిని అతని కాళ్లమీద నిలబెట్టు; станови́ться (встава́ть, поднима́ться) на́ ноги а) (*выздоравливать*) ఆరోగ్యం కోలుకొను б) (*становиться самостоятельным*) తన కాళ్లమీద తాను నిలబడు, స్వతంత్ర జీవితం గడపసాగు; стоя́ть одно́й ~о́й в моги́ле కాటికి కాళ్ళు చాచివుండు; ни ~о́й *разг.* (*куда-л., к кому-л.*) ఒకరి (ఏదైనా) గుమ్మం మరెన్నడూ తొక్కకపోవు

но́готь *м* గోరు; подстрига́ть но́гти గోళ్లు తీయు (కత్తిరించు)

нож *м* కత్తి, చాకు; консе́рвный ~ టిన్ ఓపెనర్; перочи́нный ~ చాకు; сапо́жный ~ మాదిగ కత్తి ◇ ~ в спи́ну వెన్నుపోటు; без ~а́ заре́зать *разг.* గడ్డు పరిస్థితిలో పెట్టు, దుర్భర పరిస్థితి కల్పించు; быть на ~а́х с ке́м-л. ఒకరితో కలహానికి కాలు దువ్వు, (కి, తో) ఎడముఖంగా (పెడ ముఖంగా) వుండు

ножев||о́й: ~а́я ра́на కత్తి పోటు (గాయం)

но́жик *м см.* нож

но́жк||а *ж* **1.** *уменьш. к* нога́ కాలు; пры́гать на одно́й ~е ఒంటి కాలిపై ఎగురు **2.** (*мебели*) కాలు, కోడు; ~а стола́ బల్ల కోడు ◇ подставля́ть кому́-л. ~у *разг.* ఒకరిని బోల్తా కొట్టించు

но́жницы *мн.* కత్తెర

ножн||о́й: ~а́я ва́нна పాద స్నానం; ~а́я шве́йная маши́на తొక్కుడు కుట్టు మిషన్

но́жны *мн.* ఒర, కోశం; вкла́дывать меч в ~ కత్తి ఒరలో వేయు (పెట్టు); вынима́ть меч из но́жен కత్తిని ఒరనుంచి తీయు

ноздря́ *ж* ముక్కు రంధ్రం, నాసాపుటం

нокáут *м спорт.* నాకౌట్

ноль *м* సున్నా, శూన్యం

нóмер *м* 1. నంబరు; ~ телефóна టెలిఫోన్ నంబరు; поря́дковый ~ వరుస నంబరు 2. (*ярлык, планка*) టోకెన్ 3. (*размер*) సైజు; боти́нки сóрок пéрвого ~а నలభై ఒకటి సైజు బూట్లు 4. (*в гостинице*) రూమ్ నంబరు 5. (*газеты, журнала и т. п.*) సంచిక 6. (*часть концерта*) అంశం; эстрáдный ~ వినోదకార్యక్రమంలో అంశం 7. *перен. разг.* ఎత్తు, జిత్తు; вы́кинуть ~ ఎత్తు ఎత్తు, జిత్తు పన్ను; э́тот ~ не пройдёт [నీ] ఎత్తుగడ యిక్కడ పారదు, [నీ] పప్పులు యిక్కడ ఉడకవు

номерóк *м см.* нóмер 2

номинáльно *нареч.* నామకార్థంగా, 'పేరుకి, నామ మాత్రంగా

номинáльный నామ్‌కే వాస్తే

норá *ж* బొరియ, బిలం, కన్నం

нóрка I *ж уменьш. к* норá

нóрка II *ж* (*живóтное и мех*) మిన్క్

нóрм||а *ж* 1. ప్రమాణం, మాదిరి, నమూనా; ~ы междунарóдного прáва ప్రపంచ న్యాయశాస్త్ర ప్రమాణాలు; ~ы поведéния ప్రవర్తన ప్రమాణాలు (నమూనాలు); правовы́е ~ы న్యాయశాస్త్ర నియమ నిబంధనలు 2. (*установленный размер*) రేటు, కోటా; ~а вы́работки ఉత్పత్తి రేటు; ~а при́были *эк.* లాభం రేటు; дневнáя ~а (*рабóты*) పని దినపు రేటు, రోజువారీ పని కోటా; сверх ~ы రేటుకి పైగా, కోటాను మించి ◇ входи́ть в ~у మామూలుగా (సాధారణంగా) అగు, మామూలు పరిస్థితికి చేరుకొను

нормализáция *ж* సక్రమకరణ; ~ междунарóдных отношéний ప్రపంచ సంబంధాల సక్రమకరణ

нормализовáть *несов. и сов.* (*вн.*) సక్రమపరచు

нормáльно *нареч.* సాధారణంగా, మామూలుగా

нормáльн||ый 1. సాధారణ[మైన], మామూలు, నార్మల్; ~ая температýра నార్మల్ టెంపరేచరు; ~ые услóвия మామూలు పరిస్థితి 2. (*психически здорóвый*) స్వస్థచిత్తం గల

нормировáние *с* రేట్లు ఏర్పాటు చేయడం, రేషనింగ్

нормирóванный నియమితమైన; ~ рабóчий день నియమితమైన పని గంటలు (దినం)

нормировáть *несов. и сов.* (*вн.*) రేట్లు ఏర్పరచు; రేషన్ ఏర్పరచు (*продýкты*)

нóров *м разг.:* с ~ом పెంకి

норови́т||ь *несов. разг.* (*инф.*) ప్రయత్నించు, మొండి (పెంకి) పట్టు పట్టు; он ~ пройти́ пéрвым ముందు వెళ్లాలని మొండిపట్టు పట్టుతాడు

нос *м* 1. ముక్కు (*тж. клюв*); నాస, నాసిక; у негó кровь идёт и́з носу అతని ముక్కునుంచి నెత్తురు కారుతోంది 2. (*корабля́*) నాసాగ్రం, అగ్రభాగం ◇ води́ть когó-л. зá ~ *разг.* ఒకరిని వంచించు (మోసగించు); вы́хватили из-под сáмого ~а *разг.* చేతికి అందినట్లే అంది జారిపోయింది; говори́ть в ~ ముక్కు మాట మాట్లాడు; задирáть ~ *разг.* కళ్లు నెత్తికి ఎక్కు; не ви́деть дáльше своегó ~а *разг.* కూపస్థమండూకంలా ప్రవర్తించు; оставáться с ~ом *разг.* మోసపోవు, మోసగింపబడు; совáть [свой] ~ в чужи́е делá *разг.* ఇతరుల విషయాల్లో వేలుపెట్టు, అనవసర (ఇతరుల) విషయాల్లో కలుగజేసుకొను; зимá на ~ý *разг.* శీతాకాలం ముంచుకొస్తోంది

носáтый *разг.* దీర్ఘ ముక్కుగల

нóсик *м* 1. *уменьш.* к нос 1 2. (*чáйника и т.п.*) కొమ్ము

носи́лки *мн.* స్ట్రెచ్చర్, డోలి

носи́льщик *м* [రైల్వే] పోర్టరు

носи́тель *м* 1. *книжн.* వ్యక్తం చేసేవాడు; ~ идéй భావాలను వ్యక్తం చేసేవాడు; ~ языкá тéлугу తెలుగు మాతృ భాషగా కలిగినవాడు 2. *мед.* (*распространи́тель*) వాహకుడు, వ్యాప్తి చేసేవాడు; ~ инфéкции అంటువ్యాధి వ్యాప్తి చేసేవాడు

носи́ть *несов.* (*вн.*) 1. *см.* нести́ 2. (*надевáть*) తొడుగు, ధరించు; ~ очки́ కళ్లజోడు వాడు (పెట్టుకొను) 3. (*имéть при себé*) కలిగివుండు; ~ дéньги в кармáне జేబులో డబ్బు కలిగివుండు 4. (*характеризовáться*) కలిగివుండు; ~ следы́ чегó-л. ఏవైనా చిహ్నాలు కలిగివుండు ◇ ~ дли́нные вóлосы పొడుగాటి జుట్టు కలిగివుండు; ~ когó-л. на рукáх ఒకరిని అతిగా గౌరవించు

носи́ться *несов.* 1. *см.* нести́сь 1 2. *разг.* (*с тв.; придавáть большóе значéние*) ఆర్భాటం (రచ్చ) చేయు; ~ с мы́слью ఆలోచనకు పట్టుకొని వేళ్లాడు (వేళ్లాడుతూ ఉండు); онá нóсится со свои́м сы́ном ఆమె తన కొడుకు విషయంలో ఆర్భాటం చేస్తుంది 3.: э́та матéрия бýдет хорошó ~ ఈ గుడ్డ బాగా మన్నుతుంది

носки́ *мн.* (*ед.* носóк *м*) మేజోళ్లు

носов||óй 1.: ~áя пóлость నాసా వివరం 2. *лингв.* అనునాసిక; ~óй звук అనునాసిక శబ్దం

3. (*расположенный на носу судна, самолёта*) ముందరి; ~ая часть ముందరి భాగం

носóк *м* 1. మేజోడు 2. (*обуви*) (బూటు) ముందు భాగం ◇ на носкáх ముని వేళ్లమీద

носорóг *м* ఖడ్గ మృగం, రైనోసెరస్

нóт||а I *ж* 1. (*знак*) స్వర చిహ్నం 2. (*звук*) స్వరం 3.: ~ы *мн. муз.* స్వరపత్రం; игрáть по ~ам సంగీత స్వరపత్రం చూసి వాయించు; игрáть без нот స్వరపత్రం లేకుండా (చూడకుండా) వాయించు 4. (*тон речи*) ధోరణి; в егó гóлосе слы́шались ~ы неудовóльствия అతని కంఠస్వరంలో అసంతృప్తి ధ్వనించింది ◇ как по ~ам అవలీలగా, సాఫీగా, చక్కగా

нóта II *ж дип.* పత్రం, లేఖ; ~ протéста నిరసన పత్రం (లేఖ); обмéниваться ~ми పత్రాలు పరస్పరం మార్చుకొను

нотариáльн||ый: ~ый акт నోటరీ పత్రం; ~ая контóра నోటరీ కార్యాలయం

нотáриус *м* నోటరీ

нотáци||я *ж* చివాట్లు, ఉపన్యాసం; читáть комý-л. ~ю ఒకరిని చివాట్లు పెట్టు, ఒకరికి ఉపన్యాస మిచ్చు

нóтн||ый: ~ая бумáга సంగీత స్వరపు కాగితం; ~ое письмó సంగీత లిపి

ночевáть *несов. и сов.* రాత్రి గడుపు

ночёвк||а *ж* రాత్రి గడపడం; оставáться на ~у у когó-л. ఒకరి ఇంట (దగ్గర) రాత్రి గడుపు, ఒకరి ఇంట్లో రాత్రి గడుపు

ночлéг *м* 1. (*место*) రాత్రి బస, రాత్రికి బస చేయడం; плáта за ~ రాత్రి బసకు డబ్బు చెల్లింపు; искáть ~ రాత్రి బసకోసం వెతుకు 2. *см.* ночёвка

ночни́к *м* రాత్రి దీపం, నైట్ లాంపు

ночн||óй రాత్రి; ~óй пóезд రాత్రి రైలు; ~áя смéна రాత్రి షిఫ్టు; ~óе врéмя రాత్రి వేళ; живóтные, ведýщие ~óй óбраз жи́зни రాత్రిసంచర జంతువులు

ноч||ь *ж* రాత్రి; по ~áм రాత్రిళ్లు, రాత్రి పూటల్లో; глубóкой ~ью అర్ధరాత్రి వేళ; оставáться нá ~ь రాత్రికి ఉండిపోవు ◇ поля́рная ~ь ధృవ రాత్రి; бéлые ~и శ్వేత (తెల్ల) రాత్రులు; спокóйной ~и!, дóброй нóчи! గుడ్‌నైట్!

нóчью *нареч.* రాత్రివేళ, రాత్రిపూట, రాత్రి; вчерá ~ నిన్న రాత్రి; днём и ~ రాత్రింబగళ్లు

нóша *ж* బరువు, భారం ◇ своя́ ~ не тя́нет *посл.* కోరి మీద వేసుకున్న బరువు బరువులా కనిపించదు

нóшен||ый వాడిన; ~ая óбувь వాడిన పాదరక్షలు

нóющ||ий: ~ая боль సలిపే (సులిమేసే) నొప్పి

ноя́брь *м* నవంబరు

ноя́брьский నవంబరు; ~ день నవంబరు దినం

нрав *м* 1. (*характер*) స్వభావం, మనస్సు, ప్రవృత్తి; у негó весёлый ~ అతను ఉత్సాహవంతుడు (ఉత్సాహ పరుడు) 2.: ~ы *мн.* (*обычаи, уклад жизни*) ఆచారవ్యవహారాలు ◇ э́то емý не по ~у ఇది అతనికి ఇష్టంలేదు

нрáвит||ься, понрáвиться (*дт.*): э́то мне ~ся ఇది నాకు ఇష్టం, ఇది బాగుంది; э́то мне не ~ся ఇది నాకు ఇష్టంలేదు; రుచించలేదు (*на вкус*); вам э́то ~ся? ఇది మీకు బాగుందా?

нравоучéние *с* మందలింపు, ధర్మోపన్యాసం; читáть ~ комý-л. ఒకరిని మందలించు, ఒకరికి ధర్మోపన్యాస మిచ్చు

нравоучи́тельный ధర్మోపన్యాసపూర్వకమైన; ~ тон ధర్మోపన్యాసపూర్వక స్వరం

нрáвственность *ж* 1. (*нормы поведения*) నీతి, నైతిక సూత్రాలు 2. (*моральные качества*) నైతిక గుణగణాలు (ధర్మాధర్మాలు)

нрáвственны||й 1. నైతిక; ~е нóрмы నైతిక ప్రమాణాలు 2. (*соблюдающий требования морали или соответствующий им*) నీతివంతమైన, నీతిబద్ధమైన; ~й постýпок నీతిబద్ధమైన ప్రవర్తన

ну I *межд. разг.* 1. (*выражает побуждение*) ఊఁ; ну, начинáйте! ఊఁ, మొదలెట్టండి!; ну, скорéй! ఊఁ, త్వరత్వరగా!; ну-ну, не плачь! లేదు, లేదు; ఏడవకు! 2. (*выражает удивление, негодование и т. п.*) అయితే; ну, а как же я? అయితే నా సంగతి ఏమిటి?; ну и погóда! బలే వాతావరణం కదూ!; ну как? ఎలా వుంది?, ఏమిటి సంగతి?

ну II *частица* 1. *вопр.:* да ну? నిజమేనా? 2. *усил.:* ну, конéчно! ఔను, అంతేమరి!, ఔను, తప్పని సరిగా!; ну, лáдно సరేలెండి 3. *разг.* (*начал, стал*) ప్రారంభించు; он ну кричáть అతడు అరవడం ప్రారంభించాడు

нýдн||ый విసుగుగొల్పే; విసుగు కలిగించే; ~ый человéк ఆముదపు జిడ్డు; ~ая рабóта విసుగుగొల్పే (విసుగు కలిగించే పని)

нужд||á *ж* 1. లేమిడి, దారిద్ర్యం; жить в ~é లేమిడిలో (దారిద్ర్యంలో) బతుకు; терпéть ~ý లేమిడి అనుభవించు 2. (*потребность*) అవసరం, ఆవశ్యకం; испы́тывать ~ý в чём-л. ఏదైనా అవసరం ఉండు;

он испы́тывает ~у́ в де́ньгах అతనికి డబ్బు అవసరం; без ~ы́ అవసరం లేకుండా; в слу́чае ~ы́ అవసరమైతే; нет ~ы́ అవసరం లేదు, అనవసరం ◇ ~ы́ нет పోనీలే, పర్వాలేదు లెండి

нужда́ться *несов.* 1. (*жить в бедности*) లేమిడిలో (పేదరికంలో) బతుకు 2. (в *пр.; испытывать потребность*) అవసరం

ну́жно *безл. в знач. сказ.:* мне ~ идти́ నేను వెళ్లాలి, నేను వెళ్లాల్సి వుంది; э́то ~ сде́лать దాన్ని చేయాలి; что вам ~? మీకేం కావాలి?; что тебе́ здесь ~? ఇక్కడ నీకేమి పని?; мне ничего́ не ~ నాకు ఏమీ అక్కర లేదు; не ~ расстра́иваться దిగులుపడనక్కరలేదు, దిగులుపడవలసిన అవసరం లేదు

ну́жны||й కావలసిన, అవసరం, అవసరమైన, э́то ~ая кни́га అది అవసరమైన (కావలసిన) పుస్తకం; сон ~ен для здоро́вья ఆరోగ్యానికి నిద్ర అవసరం; счита́ть что́-л. ~ым దేనినైనా అవసరంగా పరిగణించు; э́то как раз то, что ~о కావలసినది సరిగ్గా అదే; э́та кни́га ей бу́дет нужна́ сего́дня ఈ పుస్తకం ఆమెకు ఈ రోజు కావాలి

нуль *м см.* ноль; де́сять гра́дусов ни́же нуля́ మైనస్ పది డిగ్రీలు, సున్నకి పది డిగ్రీలు తక్కువ

нумера́ция *ж* అంకెలు, నంబరు; ~ домо́в ఇళ్ల నంబర్లు; ~ страни́ц పేజీల నంబర్లు (అంకెలు)

нумерова́ть, пронумерова́ть (*вн.*) సంఖ్య (అంకెలు) వేయు; ~ страни́цы పుటల సంఖ్య వేయు

нутр||о́ *с разг.* ఒళ్లు; э́то ему́ не по ~у́ ఇది అతనికి నచ్చదు (ఇష్టం లేదు)

ны́не *нареч. уст. см.* ны́нче

ны́нешни||й *разг.* 1. (*э́того го́да*) ఈ ఏటి, ఈ సంవత్సరపు 2. (*теперешний, современный*) ప్రస్తుత, ఈ రోజు, ఈ నాటి; в ~е времена́ ప్రస్తుత కాలంలో, ఈ రోజుల్లో, ఈనాడు

ны́нче *нареч. разг.* 1. (*теперь*) ప్రస్తుతం 2. *уст.* (*сего́дня*) ఈ వేళ

нырну́ть *сов. см.* ныря́ть

ныря́ть, нырну́ть నీటిలో దూకు, మునుగు

ны́тик *м разг.* నసపెట్టేవాడు, నసగాడు

ныть *несов.* 1. నులి, నొప్పు; зуб но́ет పన్ను నొప్పుతోంది; у него́ но́ет ру́ка́ అతని చెయ్యి నొప్పుతోంది 2. *разг.* (*жа́ловаться*) నసుగు

нюа́нс *м* వైవిధ్యం, వ్యత్యాసం, భేదం

нюх *м разг.* పసిపట్టగల శక్తి

нюха́тельный: ~ таба́к ముక్కు పొడి, నస్యం

ню́хать, поню́хать (*вн.*) మూ (వాసన) చూచు, పసిగట్టు, మూర్కొను, ఆఘ్రాణించు

ня́нчить *несов.* (*вн.*) పసిబిడ్డను చూచు, పాలదాదిగ వ్యవహరించు, (కి) ఆయాగా ఉండు

ня́нчиться *несов.* (*с тв.*) 1. పసిబిడ్డను చూచు 2. *перен. разг.* (గురించి) ఎక్కువగా శ్రద్ధ తీసుకొను

ня́ня *ж* 1. (*уха живающая за детьми*) దాది, ఆయా 2. (*в больнице*) పనిమనిషి, ఆయా

О

о I, об, обо *предлог* 1. (*пр.; относительно*) గురించి, గురించిన, పై (*послелоги*); воспомина́ния о де́тстве చిన్నతనాన్ని గురించిన స్మృతులు, బాల్య స్మృతులు; кни́га о жи́вописи వర్ణచిత్ర కళపై (కళను గురించిన) పుస్తకం; ле́кция о междунаро́дном положе́нии అంతర్జాతీయ పరిస్థితి పై (గురించి) ఉపన్యాసం; беспоко́иться о чём-л. దేనినైనా గురించి దిగులుపడు; ду́мать о чём-л. దేనినైనా గురించి ఆలోచించు 2. (*вн.; при обозначении соприкосновения, столкновения*) కి, ను; опира́ться рука́ми о стол చేతులతో టేబుల్‌మీద ఆనుకొను, టేబుల్ పైన చేతులు ఆన్చు; споткну́ться о ка́мень రాయి తగులు; он уда́рился о сте́ну గోడను ఢీకొన్నాడు, గోడకి కొట్టుకున్నాడు 3. (*вн.; в наречных сочет.*): бо́к о́ бок పక్క పక్కన; идти́ рука́ о́б руку చెట్టపట్టాలేసుకొని వెళ్లు 4. (*пр.; при обозначении числа составляющих частей*) *уст.* గల *или не переводится:* дом о трёх о́кнах మూడు కిటికీలు [గల] ఇల్లు

о II *межд.* 1. (*при обращении*) *передаётся звательным падежом:* о! брат! తమ్ముడా! 2. (*при выражении удивления*) ఓహో, ఆహా 3. (*при выражении чувства боли, отчаяния*) అమ్మ, అబ్బ, అయ్యో

оа́зис *м* ఒయాసిస్, ఎడారిలో నీటి చెలమ

об *предлог см.* о I

о́ба *числ. м и с;* о́бе *ж:* мы ~ మేము ఇద్దరం; о́бе страны́ ఉభయ దేశాలు; с обе́их сторо́н ఇరు పక్కలనుండి; обе́ими рука́ми రెండు చేతులతో

обагри́ть(ся) *сов. см.* обагря́ть(ся)

обагря́ть, обагри́ть *высок.:* ~ кро́вью రక్త

పంకిలం చేయు; ~ ру́ки кро́вью (в крови́) హత్యా పాతకానికి పాల్పడు

обагря́ться, обагри́ться *высок.* 1. (*окрашиваться в красный цвет*) రక్తపంకిలమగు 2. (*заливаться кровью*) రక్తప్లావితమగు

обанкро́титься *сов.* దివాలా తీయు

обая́ние *с* ఆకర్షణీయత, సాధుస్వభావం, మనోహరత, సమ్మోహక శక్తి

обая́тельность *ж см.* обая́ние

обая́тельный రమణీయమైన, ఆకర్షణీయమైన, సమ్మోహనమైన

обва́л *м:* го́рный ~ శిలాపాతం; сне́жный ~ హిమపాతం

обва́ливаться, обвали́ться కూలిపోవు (*обрушиваться, падать*); ఊడిపోవు (*осыпаться*)

обвали́ться *сов. см.* обва́ливаться

обва́ривать, обвари́ть (*вн.*) 1. (*обдавать кипятком*) కాగిన నీళ్లు పోయు, సలసల మరిగే నీళ్లు పోయు 2. (*обжигать*) [సలసల మరిగే నీళ్లతో] కాల్చు

обва́риваться, обвари́ться [ఒళ్లు] కాల్చుకొను

обвари́ть(ся) *сов. см.* обва́ривать(ся)

обвева́ть *несов.* (*вн.*) (గాలి) మెల్లగా వీచు

обве́сить I, II *сов. см.* обве́шивать I, II

обвести́ *сов. см.* обводи́ть

обве́тренный [చలి]గాలికి పగిలిన

обве́триваться, обве́триться [చలి]గాలికి పగిలి పోవు

обве́триться *сов. см.* обве́триваться

обветша́лый క్షీణించిన, శిథిలమైన, జీర్ణమైన

обветша́ть *сов. см.* ветша́ть

обве́шать *сов. см.* обве́шивать I

обве́шивать I, обве́сить, обве́шать (*вн. тв.; увешивать*) ఎక్కువగా (అంతటా) వేలాడదీయు, వేలాడవేయు; ~ побрякýшками చౌకబారు నగలు ఎక్కువగా దిగవేయు (దిగవేసుకొను)

обве́шивать II, обве́сить (*вн.; недовешивать*) తప్పు తూకం వేయు, తూకంలో కిలాడీ చేయు

обвива́ть, обви́ть (*вн.*) 1. (*тв.; обёртывать*) చుట్టు, చుట్టబెట్టు, పెనవేయు, ముడివేయు 2. (*о растениях*) (దేని[తో]నైనా) పెనవేసుకొను 3. (*обнимать*) కౌగలించుకొను, ఒకరి చుట్టూ చేతులు పెనవేయు; обви́ть шéю рука́ми మెడచుట్టూ చేతులు వేయు

обвине́ние *с* (*действие*) ఆరోపణ, ఆక్షేపణ, అభియోగం, అభాండం; నిందారోపణలు *мн.;* броса́ть ~ అభియోగం (అపరాధం, నింద) మోపు, అభాండం వేయు 2. *юр.* అభియోగం 3. *юр.* (*обвиняющая сторона*) వాది (అభియోగం చేసే) పక్షం

обвини́тель *м* ప్రాసిక్యూటర్, అభియోగం చేసేవాడు; обще́ственный ~ పబ్లిక్ ప్రాసిక్యూటర్

обвини́тельн||ый: ~ый пригово́р నేరస్థుడన్న తీర్పు; ~ое заключе́ние అభ్యారోపణ పత్రం; ~ая речь ప్రాసిక్యూటర్ అభ్యారోపణ

обвини́ть *сов. см.* обвиня́ть

обвиня́емый *м* నిందితుడు, ముద్దాయి, ప్రతివాది; ~ в уби́йстве హత్యానేరం మోపబడిన

обвиня́ть, обвини́ть (*вн.* в *пр.*) 1. (పై) ఆరోపణచేయు, నిందారోపణలు చేయు, నిందలు వేయు, ఆరోపించు 2. *юр.* అభియోగం చేయు, నేరం మోపు

обвиса́ть, обви́снуть వదులైపోవు, వేళ్లాడిపోవు

обви́снуть *сов. см.* обвиса́ть

обви́ть *сов. см.* обвива́ть

обводи́ть, обвести́ (*вн.*) 1. చుట్టూ తిప్పు; ~ кого́-л. вокру́г до́ма ఒకరిని ఇంటిచుట్టూ తీసుకెళ్లు (తిప్పు) 2. (*по намеченному контуру*) రేఖ గీయు ◇ ~ взгля́дом చుట్టూరా చూచు, చుట్టూ కలయ చూచు

обводне́ние *с* నీటి పారుదల (పారుదల సౌకర్యం కల్పించడం)

обводни́ть *сов. см.* обводня́ть

обво́дный: ~ кана́л సైడు కాల్వ

обводня́ть, обводни́ть (*вн.*) (కి) నీటి పారుదల సౌకర్యం కల్పించు

обвола́кивать, обволо́чь (*вн.*) ఆవరించు, కప్పు కమ్ము; ~ тума́ном పొగమంచు ఆవరించు (కప్పు); ту́чи обволокли́ не́бо మేఘాలు ఆకాశాన్ని కమ్మేశాయి

обволо́чь *сов. см.* обвола́кивать

обворова́ть *сов. см.* обворо́вывать

обворо́вывать, обворова́ть *разг.* (*вн.*) దొంగిలించు, అపహరించు, దోచుకొను

обворожи́тельн||ый మోహింప (పరవశింప, సమ్మోహితం) జేసే, ఆకర్షణీయమైన; ~ый челове́к ఆకర్షణీయమైన మనిషి; ~ая улы́бка మోహింప (సమ్మోహితం) చేసే నవ్వు, ఆకర్షణీయమైన నవ్వు

обворожи́ть *сов.* (*вн.*) ఆకర్షించు, మోహింపజేయు, విమోహితమొనర్చు, పారవశ్యం కలిగించు

обвяза́ть(ся) *сов. см.* обвя́зывать(ся)

обвя́зывать, обвяза́ть (*вн.*) చుట్టుకొను, కట్టుకొను, చుట్టివేయు, కట్టివేయు; ~ верёвкой తాడు

చుట్టివేయు (కట్టివేయు); ~ гóлову платкóм రుమాలును తలకు కట్టుకొను (చుట్టుకొను)

обвя́зываться, обвяза́ться (*тв.*) కట్టుకొను, బిగించుకొను; ~ верёвкой నడుము చుట్టూ తాడు బిగించుకొను

обгла́дывать, обглода́ть (*вн.*) [కొంచెం కొంచెం] కొరికి తిను (తినివేయు); ~ кость ఎముకను కొరికి తిను

обглода́ть *сов. см.* обгла́дывать

обгóн *м* దాటిపోవడం

обгоня́ть, обогна́ть (*вн.*) దాటి వెళ్ళు (పోవు), అధిగమించు

обгора́ть, обгоре́ть *разг.* 1. (*получать ожоги*) కాగు, మాడు, కాలిపోవు 2. (*на солнце*) ఎండ[లో] కాగు

обгоре́лый 1. కాగిన, మాడిన 2. *разг.* (*на солнце*) ఎండ[లో]కాగిన

обгоре́ть *сов. см.* обгора́ть

обгрыза́ть, обгры́зть (*вн.*) కొరికి తిను

обгры́зть *сов. см.* обгрыза́ть

обдава́ть, обда́ть 1. (*вн. тв.; обливать*) పోయు, చల్లు; ~ гря́зью (పైన) బురద చల్లు; ~ кипяткóм కాగిన నీళ్ళు పోయు 2. *безл. перен.*: егó óбдало тёплым вóздухом అతనికి వేడిగాడ్పు తగిలింది; егó óбдало хóлодом అతనికి చలివేసింది

обда́ть *сов. см.* обдава́ть

обдели́ть *сов. см.* обделя́ть

обделя́ть, обдели́ть (*вн.*) ఒకరి వంతు ఇవ్వకుండా వుండు, అన్యాయంగా పంచు

обдира́ть, ободра́ть (*вн.*) 1. ఒలుచు, ఊడదీయు 2. *разг.* (*сдирать кожу*) ఒలుచు 3. *перен. разг.* దోచుకొను

обдира́ться, ободра́ться ఊడు, ఊడిపోవు

обдува́‖ть, обду́ть (*вн.*) [గాలి] వీచు, తగులు; ве́тер ~ет со всех сторóн చుట్టూ గాలి వీస్తూంది

обду́манно *нареч.* ఉద్దేశపూర్వకంగా, తాపీగా ఆలోచించిన మీదట

обду́манный ఉద్దేశపూర్వకమైన, నిదానంగా ఆలోచించిన; ~ план నిదానంగా ఆలోచించిన పథకం

обду́мать *сов. см.* обду́мывать

обду́м‖ывать, обду́мать (*вн.*) ఆలోచించు, యోచించు, పరిగణించు; э́тот вопрóс на́до ~ать ఈ విషయం ఆలోచించాలి; ~айте своё реше́ние మీ నిర్ణయాన్ని బాగా ఆలోచించండి (పరిగణించండి)

обду́ть *сов. см.* обдува́ть

óбе *числ. ж см.* óба

обе́гать *сов. см.* обега́ть I

обега́ть I, обе́гать చుట్టపెట్టు, తిరిగేయు; обе́гать все магази́ны షాపులన్నీ చుట్టపెట్టు, తిరిగేయు

обега́ть II, обежа́ть 1. (*бегом обойти вокруг чего-л.*) చుట్టూపరుగెత్తు 2. (*побежать в обход чего-л.*) దాటి పరుగెత్తు

обе́д *м* 1. భోజనం చేయడం; устра́ивать ~ в честь когó-л. ఒకరి గౌరవార్థం విందు చేయు 2. (*пища*) మధ్యాహ్న భోజనం 3. *разг.* (*время*) భోజనపు వేళ; перед ~ом, до ~а (*перед полуднем*) ఉదయం[పూట]; пóсле ~а (*после полудня*) మధ్యాహ్నం; за ~ом భోజన సమయంలో

обе́дать, пообе́дать మధ్యాహ్న భోజనం చేయు

обе́денн‖ый భోజన; ~ый переры́в భోజన విరామం; ~ый стол భోజనం (మీల్సు) టేబుల్; ~ое вре́мя పగటి భోజనపు వేళ

обедне́вший బీదయైన, పేదయైన, బీదవాడైన

обедне́ние *с* పేదపడడం, బీదవాడవడం

обедне́ть *сов. см.* бедне́ть

обежа́ть *сов. см.* обега́ть II

обезбóливание *с* మైకం కలిగించడం, మొద్దువార జేయడం; ~ рóдов ప్రసూతి నొప్పుల నివారణ

обезбóливать, обезбóлить (*вн.*) మైకం కలిగించు, మొద్దువార జేయు; ~ рóды ప్రసవ బాధలేకుండా చేయు

обезбóливающ‖ий మత్తు; ~ий укóл మత్తు ఇంజెక్షన్; ~ее сре́дство మత్తు మందు

обезбóлить *сов. см.* обезбóливать

обезвре́дить *сов. см.* обезвре́живать

обезвре́живать, обезвре́дить (*вн.*) హానికలిగించకుండా (ప్రమాదరహితం) చేయు; ~ ми́ну మందుపాతరని ప్రమాదరహితం చేయు; ~ престу́пника నేరస్తుని నిరాయుధుని చేయు, నేరస్తుని చంపు

обезгла́вить *сов. см.* обезгла́вливать

обезгла́вливать, обезгла́вить (*вн.*) 1. శిరచ్ఛేదంచేయు, తల నరికి చంపు 2. *перен.* నాయకుడు లేకుండా చేయు

обездóленный దిక్కుమాలిన

обездóливать, обездóлить (*вн.*) దిక్కుమాలినవాడిగా చేయు

обездóлить *сов. см.* обездóливать

обеззара́живание *с* రోగ క్రిమినాశనం

обеззара́живать, обеззара́зить (*вн.*) రోగ క్రిములను నశింపజేయు, రోగ క్రిములు లేకుండేలా శుద్ధ పరచు, కాలుష్య రహితం చేయు

обеззара́зить *сов. см.* обеззара́живать

обезли́чивать, обезли́чить (*вн.*) **1.** (*лишать индивидуальности*) వ్యక్తి (వ్యష్టి) స్వభావాన్ని లేకుండా చేయు **2.** (*устраивать обезличку*) వ్యక్తిగత బాధ్యత లేకుండా చేయు; ~ руково́дство నాయకత్వ బాధ్యత లేకుండా చేయు

обезли́чить *сов. см.* обезли́чивать

обезли́чка *ж* సొంత (వ్యక్తి) బాధ్యత లేకుండడం, వ్యక్తి బాధ్యతా లోపం (లేకపోవడం), వ్యక్తినిష్ఠం కాని బాధ్యత

обезлю́деть *сов.* నిర్జనమగు

обезобра́живать, обезобра́зить (*вн.*) విరూపం (వికారం, వికృతం) చేయు

обезобра́зить *сов. см.* обезобра́живать

обезопа́сить *сов.* (*вн.*) సురక్షితంగా చేయు, ప్రమాదాన్ని (ముప్పు) నివారించు, ప్రమాద రహితం చేయు

обезору́живать, обезору́жить (*вн.*) *прям., перен.* నిరాయుధుని చేయు

обезору́жить *сов. см.* обезору́живать

обезу́меть *сов.* మతి పోగొట్టుకొను (కోల్పోవు), వివశుడగు; ~ от стра́ха భయ విహ్వలుడగు, భయంతో మతి పోగొట్టుకొను, భయంతో పిచ్చి ఎక్కు

обезья́на *ж* కోతి; человекообра́зная ~ వానరం

обели́ск *м* కూచి (సూచ్యాకార) స్తంభం, స్మారక చిహ్నం

обели́ть *сов. см.* обеля́ть

обеля́ть, обели́ть *разг.* (*вн.*) నిర్దోషి అని రుజువు చేయు, పునఃప్రతిష్ఠితం చేయు

оберега́ть *несов.* (*вн.*) సంరక్షించు, పరిరక్షించు (*от кого-л., чего-л.* — నుంచి)

оберега́ться *несов.* (от *рд.*) [చేయకుండా, జరగకుండా] పరిరక్షించుకొను, సంరక్షించుకొను; ~ от просту́ды జలుబు చేయకుండా సంరక్షించుకొను

оберну́ть(ся) *сов. см.* обёртывать(ся) *и* обора́чивать(ся)

обёртк||а *ж* రేపరు, అట్ట, కవరు; уче́бник в бе́лой ~е తెల్ల కవరులో (అట్టలో) పాఠ్యగ్రంథం

обёрточн||ый ప్యాకింగు, ముతక; ~ая бума́га ముతక (ప్యాకింగు) కాగితం

обёртывать, оберну́ть (*вн.*) **1.** చుట్ట చుట్టుకొను; ~ ко́су вокру́г головы́ జడ చుట్టచుట్టుకొను **2.** (*завёртывать*) చుట్టబెట్టు; ~ кни́гу бума́гой (в бума́гу) పుస్తకం పేపరులో చుట్టబెట్టు **3.** (*повёртывать*) తిప్పు; ~ лицо́ ముఖం తిప్పు **4.** *перен.* మార్చుకొను; ~ всё в свою по́льзу అన్నిటినీ తన లాభానికి మార్చుకొను ◇ оберну́ть кого́-л. вокру́г па́льца ఒకరిని తన వేళ్ల చుట్టూ తిప్పు

обёртываться, оберну́ться **1.** (*повёртываться*) ఎదురుతిరుగు **2.** *перен. разг.* అగు, తయారగు, పరిణమించు; э́то зави́сит от того́, как оберне́тся де́ло సంగతి ఎలా తయారవుతుందన్న దాని మీద ఆధారపడుతుంది, పరిణామాలు ఎలా వుంటాయన్న దాని మీద అది ఆధారపడుతుంది **3.** *фольк.* (*тв.*, в *вн.; превращаться*) అవతారం (రూపాంతరం) పొందు, అవతరించు **4.** *разг.* (*справляться*) సర్దుకొను, సర్దుబాటు చేసుకొను

обескро́вить *сов. см.* обескро́вливать

обескро́вливать, обескро́вить (*вн.; ослаблять*) బలహీనపరచు

обескура́живать, обескура́жить (*вн.*) నిరుత్సాహపరచు, కంగారు పెట్టు

обескура́жить *сов. см.* обескура́живать

обеспе́чение *с* **1.** (*снабжение*) సరఫరా చేయడం, ఇవ్వడం, పెట్టడం, సమకూర్చడం; ~ промы́шленности углём పరిశ్రమలకు బొగ్గు సమకూర్చడం (సరఫరా చేయడం) **2.** (*гарантирование*) కట్టుదిట్టం చేయడం; ~ про́чного ми́ра శాంతి స్థిరంగా ఉండేలా చూసుకోవడం, శాంతిని కట్టుదిట్టం చేయడం, శాంతిని సుస్థిరం చేసుకోవడం **3.** (*средства к жизни*) [జీవన] భృతి, జీవనాధారాలు **4.** (*гарантия*) హామీ ◇ социа́льное ~ సాంఘిక భృతి

обеспе́ченность *ж* **1.** సమకూర్చడం; ~ заво́да то́пливом ఫ్యాక్టరీకి ఇంధనాన్ని సమకూర్చుట **2.** (*достаток*) కావలసినంత సంపాదన

обеспе́ченный **1.** (*снабжённый чем-л.*) సమకూర్చుకున్న **2.** (*безбедный*) సంపన్న

обеспе́чивать, обеспе́чить (*вн.*) **1.** (*материально*) సంపాదించు; он хорошо́ обеспе́чен అతను బాగా సంపాదిస్తాడు; он не в состоя́нии обеспе́чить свою́ семью́ అతను తన కుటుంబాన్ని పోషించలేడు **2.** (*тв.; снабжать*) సరఫరాచేయు, సమకూర్చు, పెట్టు; ~ сырьём ముడి పదార్థాలు సరఫరా చేయు, ముడి పదార్థాలు సమకూర్చిపెట్టు **3.** (*гарантировать*) సమకూర్చు, తెచ్చు; ~ выполне́ние пла́на పథకం నెరవేర్చడానికి అవకాశం కల్పించు; ~ разви́тие эконо́мики ఆర్థిక అభివృద్ధిని సుసాధ్యం చేయు; ~ полити́ческие

и экономи́ческие свобо́ды రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాలను అమల్లోకి తెచ్చు; ~ успе́х విజయాన్ని సమకూర్చు (తెచ్చిపెట్టు)

обеспе́чить *сов. см.* обеспе́чивать

обеспоко́енный దేనిని గురించి అయినా ఆందోళన పడుతున్న, చింతిస్తున్న, దిగులు పడుతున్న

обеспоко́ить *сов. уст.* (*вн.*) 1. (*вызывать чувство тревоги*) ఆందోళన (కలవర) పరచు 2. (*нарушать чей-л. покой, доставлять хлопоты*) (కి) శ్రమ కలిగించు, (ని) ఇబ్బందిపెట్టు, (కి) ఇబ్బంది కలిగించు

обеспоко́иться *сов. уст.* (*тв.*) (గురించి) ఆందోళనపడు, దిగులుపడు, చింతించు

обесси́ленный అశక్తుడైన, నిర్వీర్యుడైన; ~ челове́к అశక్తుడు, నిర్వీర్యుడు

обесси́леть *сов.* అశక్తుడగు, నీరస (బలహీన, ఎత్తు) పడిపోవు, నిర్వీర్యుడిలా పడివుండు

обесси́ливать, обесси́лить (*вн.*) బలహీన (నీరస, నిర్వీర్య) పరచు

обесси́лить *сов. см.* обесси́ливать

обесслáвить *сов.* (*вн.*) అప్రతిష్ఠ పాలుజేయు, అపకీర్తి కలుగజేయు

обессме́ртить *сов.* (*вн.*) శాశ్వత కీర్తినొసగు, అమృతత్వమునిచ్చు, అమరమొనర్చు

обесцве́тит(ся) *сов. см.* обесцве́чивать(ся)

обесцве́чивание *с* వివర్ణం చేయడం, రంగు చెడగొట్టడం

обесцве́чивать, обесцве́тить (*вн.*) వివర్ణం చేయు

обесцве́чиваться, обесцве́титься వివర్ణమగు, రంగు పోగొట్టుకొను (కోల్పోవు)

обесце́нивать, обесце́нить (*вн.*) విలువ తగ్గించు

обесце́ниваться, обесце́ниться విలువ కోల్పోవు (పోగొట్టుకొను)

обесце́нить(ся) *сов. см.* обесце́нивать(ся)

обесче́стить *сов. см.* бесче́стить

обе́т *м высок.* ప్రతిన, ప్రతిజ్ఞ, దీక్ష; дава́ть ~ దీక్ష పుచ్చుకొను (పట్టు), ప్రతిన బూను, ప్రతిజ్ఞ చేయు

обетова́нн||ый *высок.*: земля́ ~ая కలుగనే గడ్డ, స్వర్గం, స్వర్గధామం

обеща́ние *с* వాగ్దానం; выполня́ть ~ వాగ్దానం అమలు చేయు, వాగ్దానం నెరవేర్చుకొను; дава́ть ~ వాగ్దానం చేయు

обеща́ть *несов. и сов.* (*сов. тж.* пообеща́ть; *вн. или инф.*) వాగ్దానాలు చేయు; торже́ственно ~ శపథం చేయు; ~ сде́лать చేస్తానని వాగ్దానం చేయు; ~ кому́-л. ఒకరికి వాగ్దానం చేయు

обжа́лование *с юр.* అప్పీలు

обжа́ловать *сов. юр.* (*вн.*) (మీద) అప్పీలు (ఫిర్యాదు) చేయు

обже́чь(ся) *сов. см.* обжига́ть(ся)

о́бжиг *м тех.* కాల్చడం, బట్టీలో కాల్చి గ్లేజు వెయ్యడం

обжига́ние *с см.* о́бжиг

обжига́ть, обже́чь *в разн. знач.* (*вн.*) కాల్చు

обжига́ться, обже́чься 1. ((*получать ожог*) కాల్చుకొను (*чем-л.* — తో) 2. *перен. разг.* (на *пр.*; *терпеть неудачу*) విఫలమగు, అపజయం పొందు, ఏదైనా ప్రయత్నంతో చేతులు కాల్చుకొను ◇ обжёгшись на молоке́, бу́дешь дуть и на́ воду *посл.* చేతులు కాలాక ఆకులు పట్టుకొను

обжо́ра *м и ж разг.* తిండిపోతు

обжо́рство *с разг.* చెడతినడం, తిండిపోతుతనం

обзавести́сь *сов. см.* обзаводи́ться

обзаводи́ться, обзавести́сь *разг.* (*тв.*) తన కొరకు తాను సంపాదించుకొను; ~ семьёй సొంత సంసారం మొదలుపెట్టు; ~ соба́кой కుక్కను సంపాదించుకొను; ~ хозя́йством తన జీవితానికి అవసరమైన వస్తువులు సమకూర్చుకొను

обзо́р *м* 1. (*действие*) సమీక్షించడం 2. (*сжатое сообщение*) సమీక్ష; междунаро́дный ~ అంతర్జాతీయ పరిస్థితి సమీక్ష

обзыва́ть, обозва́ть *разг.* (*вн. тв.*) దూషించు, తిట్టు

обива́ть, оби́ть (*вн.*) 1. (*ударами отряхивать, заставлять отпасть*) [కాలు] జాడించు 2. (*тв.*; *покрывать*) (తో) అమర్చు, అంచువేయు; ~ желе́зом ఇనుప రేకు అమర్చు (అంచువేయు)

оби́вка *ж* 1. (*действие*) అమర్చడం, అంచువేయడం 2. (*материал*) కవరు గుడ్డ

оби́д||а *ж* 1. అవమానం; наноси́ть ~у కోపం కలిగించు (పుట్టించు) 2. (*чувство горечи, досады*) కోపం, అక్కసు, కక్ష; затаи́ть ~у అక్కసు (కక్ష) పెట్టుకొను; он на меня́ в ~е అతనికి నామీద కోపం (కక్ష) వుంది, అతనికి నేనంటే అక్కసు వుంది ◇ проглоти́ть ~у అవమానం దిగమింగు; не дать себя́ в ~у తనను తాను రక్షించుకోకలిగి వుండు

оби́деть(ся) *сов. см.* обижа́ть(ся)

оби́дно *безл. в знач. сказ.* విచారకరం, శోచనీయం;

~, что э́то произошло́ అలా జరగడం విచారకరం (శోచనీయం); мне ~, что... నాకు తలవంపులుగా (చిన్నతనంగా) వుంది

оби́дный 1. (*причиняющий обиду*) అవమానకరమైన, చిన్నచూపు చూసేదిగా 2. *разг.* (*досадный*) శోచనీయమైన

оби́дчивость *ж* ముంగోపం

оби́дчивый ముంగోపంగల; ~ челове́к ముంగోపి

оби́дчик *м* కోపం కలిగించేవాడు, నొప్పించేవాడు, అవమానించేవాడు

обижа́ть, оби́деть (*вн.*) 1. (*наносить обиду*) నొప్పించు, కోపం కలిగించు, చిన్నపుచ్చు 2. *разг.* (*тв.; обделять*) (లో) తక్కువ వాటా (వంతు) ఇచ్చు; приро́да не оби́дела его́ тала́нтом ప్రకృతి అతనికి విశేషమైన ప్రతిభని ప్రసాదించింది

обижа́ться, оби́деться చిన్నపుచ్చుకొను, కోపం తెచ్చుకొను, కోపగించు; ~ на кого́-л. за что́-л. ఒకరి మీద దేనికైనా కోపగించు (కోపం తెచ్చుకొను)

оби́женно *нареч.* కోపంగా

оби́женный 1. (*обидевшийся*) కోపం వున్న; он оби́жен на отца́ అతనికి తండ్రిమీద కోపం వుంది 2. (*выражающий обиду*) కుపిత, కోప; ~ тон కుపిత (కోప) స్వరం; у него́ был ~ вид చిన్నబుచ్చుకున్నట్లు కనిపించాడు, అతను ముఖం గంటు పెట్టుకున్నాడు, అతడు తలవంపులైనట్లు ముఖం పెట్టాడు

оби́лие *с* 1. (*большое количество*) బోలెడు, సమృద్ధి 2. (*достаток*) సంపన్నత, సంపద

оби́льно *нареч.* సమృద్ధిగా

оби́льный పెద్ద, సమృద్ధి అయిన, సుష్టైన, విరగకాసిన; ~ урожа́й విరగకాసిన (సమృద్ధిగా వున్న) పంట; ~ обе́д సుష్టైన భోజనం; ~ снег సమృద్ధిగా (కుప్పలుగా) పడిన మంచు

обиня́к *м:* без обиняко́в మొహమాటం లేకుండా

обира́ть, обобра́ть *разг.* (*вн.*) 1. (*собирать*) ఏరుకొను, పోగుచేయు 2. (*грабить*) దోచుకొను

обита́емый నివసిత; ~ о́стров మానవ నివసితద్వీపం

обита́тель *м* నివాసి, వాసి

обита́||ть *несов. книжн.* నివసించు, ఉండు, కాపురముండు; где вы ~ете? మీ ఇల్లు ఎక్కడ ఉంది, మీరు కాపురముండేది ఎక్కడ

оби́тель *ж книжн.* 1. *уст.* (*жилище*) చోటు, నివాసస్థలం 2. (*монастырь*) ఆశ్రమం, మఠం

оби́ть *сов. см.* обива́ть

обихо́д *м* 1. (*повседневный уклад*) ఆచారం, ఆచారవ్యవహారాలు 2. (*употребление в повседневной жизни*) నిత్యజీవితం, వాడుక; предме́ты дома́шнего ~а నిత్యజీవిత వస్తువులు, గృహోపకరణాలు; входи́ть в ~ (*о выражении*) వాడుకలోకి (ఉపయోగంలోకి) వచ్చు

обихо́дн||ый నిత్యజీవిత; ~ое выраже́ние వాడుకలో వున్న పదం; ~ые това́ры నిత్యజీవిత వస్తువులు

обка́рмливать, обкорми́ть (*вн.*) అతిగా (హెచ్చుగా) తినిపించు

обката́ть *сов. см.* обка́тывать

обка́тывать, обката́ть (*вн.*) 1. చదును చేయు; ~ доро́гу రోడ్డును చదును చేయు 2. *разг.* (в *пр.; обваливать*) అద్దు; ~ в муке́ పిండి అద్దు 3. *спец.* (*испытывать*): ~ маши́ну పరీక్షార్థం కారును నడిపించు

обкла́дывать, обложи́ть (*вн.*) 1. (*тв.; класть кругом*) చుట్టూ పెట్టు[కొను] 2. *безл.:* не́бо обложи́ло ту́чами మేఘాలు కమ్మేశాయి, ఆకాశాన మేఘం (మబ్బు) పట్టింది; язы́к обложи́ло నాలుక తెల్లగా వుంది 3. *воен.* (*окружать*) ముట్టడించు

обкла́дываться, обложи́ться (*тв.*) పెట్టుకొను; ~ горя́чими гре́лками ఒళ్లంతా హాట్ వాటర్ బాగులు పెట్టుకొను; обложи́ться кни́гами పుస్తకాలు చుట్టూ పేర్చుకొను

обкле́ивать *несов. разг. см.* окле́ивать

обкле́ить *сов. разг. см.* окле́ивать

обко́м *м* (областно́й комите́т) జిల్లా కమిటీ

обкорми́ть *сов. см.* обка́рмливать

обкра́дывать, обокра́сть (*вн.*) దోచుకొను, దొంగిలించు, కొల్లగొట్టు

обла́в||а *ж* 1. (*охота*) వేట జంతువులను వేటగాండ్ర స్థావరానికి తోలడం 2. (*оцепление, окружение*) చుట్టుముట్టడం, (పోలీసు) దాడి; устра́ивать (производи́ть) ~у పోలీసులు దాడి చేయు

облага́ть, обложи́ть (*вн. тв.*) విధించు, వేయు; ~ нало́гом పన్ను విధించు; ~ штра́фом జరిమానా వేయు (విధించు)

облага́ться: ~ нало́гом పన్ను వేయబడు (విధింపబడు)

облагора́живать, облагоро́дить (*вн.*) 1. ఉన్నతమొనర్చు, ఘనతను చేకూర్చు, ఔన్నత్యం కలిగించు 2. (*улучшать породу, качество чего-л.*) మెరుగు చేయు (పరచు)

облагоро́дить *сов. см.* облагора́живать

облада́ние *с* కలిగివుండడం, స్వాధీనం, భుక్తం, సొంతంకావడం

облада́тель *м* గలవాడు, సొంతదారుడు

облада́ть *несов.* (*тв.*) కలుగు, కలిగివుండు; ~ пра́вом го́лоса హక్కు కలుగు (కలిగివుండు); ~ тала́нтом ప్రతిభ కలిగివుండు; ~ хоро́шим здоро́вьем మంచి ఆరోగ్యం కలిగివుండు

о́блако *с* 1. మబ్బు, మేఘం; дождевы́е облака́ వాన మబ్బులు, జలదాలు 2. *перен.* మేఘం; ~ пы́ли ధూళి మేఘం

обла́мывать, облома́ть, обломи́ть (*вн.*) విరుచు[కొను], విరగగొట్టు

обла́мываться, облома́ться, обломи́ться విరగకొట్టబడు, విరచబడు

обласка́ть *сов.* (*вн.*) అతి ఆదరణ చూపు

областно́й ప్రాంతీయ, జిల్లా; ~ центр ప్రాంతీయ కేంద్రం

о́бласт||ь *ж* 1. (*часть страны*) ప్రాంతం, భాగం 2. (*административно-территориальная единица*) ప్రాంతం, జిల్లా 3. *перен.* (*отрасль знаний, сфера деятельности*) రంగం; в ~и поли́тики రాజకీయ రంగంలో 4. *анат.* భాగం; в ~и се́рдца గుండెభాగంలో

облача́ть, облачи́ть (*вн.* в *вн.*) [దుస్తులు] వేయు

облачи́ть *сов. см.* облача́ть

о́блачность *ж* మబ్బుగా వుండడం, మోడం

о́блачный మబ్బుకమ్మిన (*о небе*); మబ్బుగా వున్న (*о дне*)

облега́||ть *несов.* (*об одежде*) ఒంటికి అతికినట్లు ఉండు; пла́тье пло́тно ~ет фигу́ру దుస్తు ఒంటికి అతికినట్లు ఉంది

облегча́ть, облегчи́ть (*вн.*) 1. (*уменьшать вес*) బరువు తగ్గించు 2. (*делать менее трудным*) సులువు (సులభం) చేయు; ~ труд పనిని సులభం చేయు; ~ путь సుగమమయ్యేందుకు తోడ్పడు 3. (*делать менее тяжким, улучшать*) సులభతరం చేయు; ~ жизнь జీవితాన్ని సులభతరం చేయు 4. (*смягчать*) తగ్గించు; ~ наказа́ние శిక్షను తగ్గించు

облегче́ние *с* 1. (*действие*) సులువు (సులభం) చేయడం 2. (*чувство успокоения*) ఉపశమనం, ఉపశాంతి; чу́вствовать ~ ఉపశాంతి (ఉపశమనం) పొందు (కలుగు)

облегчи́ть *сов. см.* облегча́ть

обледенева́ть, обледене́ть హిమంతో (మంచుతో) కప్పబడు

обледене́лый హిమంతో (మంచుతో) కప్పబడిన

обледене́ть *сов. см.* обледенева́ть

облеза́ть, обле́зть 1. (*лишаться волос, шерсти, перьев*) బోడి అగు, బోడియై (ఊడి, రాలి) పోవు 2. (*напр. о краске*) బెతుకులు బెతుకులుగా రాలిపోవు

обле́злый *разг.* 1. (*с вылезшими волосами, шерстью, перьями*) ఊడిపోయిన, బొచ్చు గల 2. పెచ్చులూడిన, బెతుకులూడిన (*облупившийся*); మాసిపోయిన (*полинявший*)

обле́зть *сов. см.* облеза́ть

облека́ть, обле́чь (*вн.*) 1. (*тв.; окружать*) కల్పించు; ~ что́-л. та́йной దేని చుట్టూ అయినా రహస్య వాతావరణం కల్పించు 2. (*тв.; наделять*) ఇచ్చు; ~ кого́-л. вла́стью ఒకరికి అధికారం ఇచ్చు; ~ кого́-л. полномо́чиями ఒకరికి అధికారాలు యిచ్చు ◇ ~ кого́-л. дове́рием ఒకరిలో విశ్వాసం ఉంచు

облени́ться *сов.* సోమరి (సోంబేరి) అగు, బద్ధకస్తుడగు

облепи́ть *сов. см.* облепля́ть

облеп||ля́ть, облепи́ть (*вн.*) 1. (*прилипать со всех сторон*) [చుట్టూ] అంటుకొను, తగిలివుండు 2. *разг.* (*тв.; приклеивать*) [అంతటా]అంటించు, అతికించు; ~ля́ть сте́ны объявле́ниями గోడలన్నిటిమీదా అడ్వర్టైజ్‌మెంట్లు అతికించు 3. *перен. разг.* (*окружать*) అంటిపెట్టుకొను; де́ти ~и́ли его́ పిల్లలు అతన్ని అంటిపెట్టుకొని వున్నారు

облет||а́ть I, облете́ть 1. (*вн.*, вокру́г *рд.*) చుట్టూ ఎగురు; ~а́ть вокру́г Москвы́ మాస్కో చుట్టూ ఎగురు; ~а́ть вокру́г Земли́ భూగోళం చుట్టూ ప్రదక్షిణం చేయు, భూమిని చుట్టివేయు 2. (*вн.; пролетать стороной, минуя что-л.*) పక్కనించి వెళ్లు 3. *перен.* (*вн.; о слухах, новостях и т. п.*) అంతటా వ్యాపించిపోవు 4. (*осыпаться*) రాలిపోవు

облета́ть II *сов.* (*вн.; побывать*): ~ всю страну́ (విమానంమీద) దేశమంతటా పర్యటించు

облете́ть *сов. см.* облета́ть I

облече́ние *с* పెట్టుట, నిలుపుట

обле́чь *сов. см.* облека́ть

обливáние *с* నీటిని పోయడం (పోసుకోవడం), దిమ్మరించుకోవడం

обливáть, облúть (*вн.*) 1. (మీద, పై) పోయు, దిమ్మరించు; ~ холóдной водóй (పై, మీద) చన్నీళ్లు పోయు 2. (*пачкать*) (మీద) చిందించు, జల్లు; ~ кнúгу чернúлами పుస్తకంమీద సిరా చిందించు ◇ облúть когó-л. грязью ఒకరిపై బురద జల్లు, ఒకరిని దుమ్మెత్తిపోయు

обливáться, облúться: ~ водóй తనమీద నీళ్లు పోసుకొను; ~ слезáми కన్నీళ్లు కార్చు

облигáция *ж* బాండ్, రుణపత్రం; ~ государственного зáйма ప్రభుత్వ బాండ్ (రుణపత్రం)

облизáть *сов. см.* облúзывать

облизáться *сов. см.* облúзываться

облизнýть *сов. см.* облúзывать

облизнýться *сов. см.* облúзываться 1

облúзывать, облизáть, облизнýть (*вн.*) నాకు, నాకుకొను; ~ гýбы పెదవులు నాకుకొను (చీకుకొను)

облúзываться 1. *сов.* облизнýться పెదవులు నాకుకొను 2. *сов.* облизáться (*о животном*) నాకుకొను

óблик *м* 1. (*внешний вид*) రూపం, ఆకారం 2. (*характер, душевный склад*) వైఖరి; морáльный ~ నైతిక వైఖరి

облúть(ся) *сов. см.* обливáть(ся)

облицевáть *сов. см.* облицóвывать

облицóвка *ж* 1. (*действие*) పెంకులు అతికించుట 2. (*материал*) పింగాణీ పెంకులు

облицóвочн||ый: ~ый кирпúч అలంకారపు పెంకులు (ఇటుకలు); ~ая плúтка గ్లేజ్‌డ్ టైల్స్

облицóвывать, облицевáть (*вн., тв.*) అమర్చు, అతికించు

обличáть *несов.* (*вн.; сурово осуждать, разоблачать*) బయటపెట్టు, బయలుపరచు, బహిర్గతం చేయు

обличéние *с* (*разоблачение*) బయటపెట్టడం, బట్టబయలు చేయడం, బహిర్గతం చేయడం

обличúтель *м* నిందారోపకుడు

обличúтельн||ый నిందాపూర్వక; ~ая статья́ నిందాపూర్వక వ్యాసం

обложéние *с:* ~ налóгом పన్ను విధింపు

обложúть *сов. см.* обклáдывать *и* облагáть

обложúться *сов. см.* обклáдываться

облóжка *ж* అట్ట

облокáчиваться, облокотúться (на *вн.*, о *вн.*) (మీద) ఆనించు, ఆన్చు, మోపు; ~ о (на) стол టేబుల్‌మీద ఆనించు (మోపు)

облокотúться *сов. см.* облокáчиваться

обломáть(ся) *сов. см.* облáмывать(ся)

обломúть(ся) *сов. см.* облáмывать(ся)

облóмок *м* [పగిలిపోయిన] ముక్క, శకలం, పెంకు, తునక

облупúть *сов. см.* облýпливать *и* лупúть II

облупúться *сов. см.* лупúться

облýпливать, облупúть (*вн.*) ఒలుచు; ~ яйцó కోడిగుడ్డు పెంకు ఒలుచు

облучáть, облучúть (*вн.*) వికిరణీకరించు, కిరణ చికిత్స చేయు

облучéние *с* వికిరణం; радиоактúвное ~ రేడియో ధార్మిక వికిరణం

облучúть *сов. см.* облучáть

облысéть *сов. см.* лысéть

облюбовáть *сов.* (*вн.*) ఎంపిక చేయు

обмáзать(ся) *сов. см.* обмáзывать(ся)

обмáзывать, обмáзать (*вн. тв.*) 1. (*намазывать*) పూయు, వేయు 2. *разг.* (*пачкать*) మాపు, మురికి చేయు

обмáзываться, обмáзаться *разг.* (*пачкаться*) మాపుకొను, మురికి చేసుకొను

обмáкивать, обмакнýть (*вн. в вн.*) (లో) ముంచుకొను

обмакнýть *сов. см.* обмáкивать

обмáн *м* 1. మోసం, వంచన, కపటం, దగా; కుయుక్తి (*хитрость*); పితలాటకం (*мошенничество*) 2. (*заблуждение, ошибка*) భ్రమ, భ్రాంతి, మాయ; ~ зрéния దృష్టి భ్రమ; вводúть когó-л. в ~ ఒకరిని భ్రమింపజేయు

обмáнны||й దగాయైన, దొంగచాటు, మోసమైన; ~м путём దొంగచాటుగా

обмáнутый వంచితమైన, మోసంచేయబడిన; ~ человéк వంచితుడు

обманýть(ся) *сов. см.* обмáнывать(ся)

обмáнчивость *ж* భ్రాంతి, మాయ

обмáнчивый భ్రమతో (మాయతో) కూడిన, భ్రాంతి కలిగించే

обмáнщик *м* మోసగాడు, జిత్తులమారి, టక్కులాడు, దగాకోరు

обмáнывать, обманýть (*вн.*) మోసం చేయు,

మోసపుచ్చు, వంచించు, బోల్తా కొట్టించు, బురిడీ కొట్టించు, దగా చేయు, కొనుగోలుదార్లకి ఎగవేయు, నిమభ్య పరచు, మభ్యపెట్టు; ~ чьи́-л. наде́жды ఒకరి ఆశలను భంగపుచ్చు (భంగపరచు)

обма́нываться, обману́ться (в *пр.*) (విషయంలో) భ్రమపడు, ఆశాభంగం పొందు, పొరపాటుపడు; ~ в ко́м-л. ఒకరి విషయంలో భ్రమపడు; ~ в свои́х ожида́ниях ఆశాభంగం పొందు

обма́тывать, обмота́ть (*вн. тв.*, *вн.* вокру́г *рд.*) [చుట్టూ] కట్టుకొను, చుట్టుకొను

обма́тываться, обмота́ться (*тв.*) కట్టుకొను, చుట్టుకొను; она́ обмота́лась ша́рфом ఆమె మెడకు రుమాలు (స్కార్ఫ్) చుట్టుకుంది

обма́хивать, обмахну́ть (*вн.*) 1. (*тв.*) (తో) విసురు; ~ кого́-л. ве́ером ఒకరికి విసనకర్రతో విసురు 2. (*сметать, смахивать*) తుడుచు; [ధూళి] తుడిచి వేయు (*пыль и т. п.*)

обма́хиваться *несов.* (*тв.*) (తో) విసురుకొను; ~ ве́ером విసనకర్రతో విసురుకొను

обмахну́ть *сов. см.* обма́хивать

обмеле́ние *с* మెరక కావడం, లోతు తగ్గిపోవడం, మేట వేయడం

обмеле́ть *сов. см.* меле́ть

обме́н *м* మారకం, మార్పు, మార్పిడి, ఆదానప్రదానాలు; ~ мне́ниями పరస్పర సమాలోచనలు; ~ информа́цией సమాచారాల ఆదానప్రదానాలు; ~ чле́нских биле́тов సభ్యత్వ కార్డులు మార్చడం ◇ ~ веще́ств *физиол.* ఉపచయాపచయ క్రియ

обме́нивать, обменя́ть (*вн.*) (తో) మార్చు, మార్పిడి (మారకం) చేయు

обме́ниваться, обменя́ться (*тв.*) 1. (*обменивать друг у друга*) పరస్పరం మార్చుకొను; они́ обменя́лись кни́гами వాళ్ళు పుస్తకాలు పరస్పరం మార్చుకున్నారు 2. *перен.* మార్చు కొను; ~ взгля́дами అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకొను; ~ о́пытом అనుభవాల ఆదానప్రదానాలు చేసుకొను

обме́нный మారకపు; ~ курс మారకపు రేటు

обменя́ть(ся) *сов. см.* обме́нивать(ся)

обме́р *м* 1. (*измерение*) కొలుచుట, కొలత తెలుసుకోవడం 2. (*обман*) తప్పు (తక్కువ, దగా) కొలత

обме́ривать, обме́рить (*вн.*) 1. (*измерять*) కొలుచు, కొలత తెలుసుకొను 2. *разг.* (*обманывать*) తప్పుడు కొలత కొలుచు, కొలతలో దగా చేయు

обме́рить *сов. см.* обме́ривать

обмеря́ть *несов. см.* обме́ривать

обмести́ *сов. см.* обмета́ть I

обмета́ть I, обмести́ (*вн.*) 1. తుడుచు, తుడిచి వేయు; ~ стол టేబుల్ తుడుచు 2. (*пыль, сор*) తుడుచు, తుడిచివేయు

обмета́ть II *сов. см.* обмётывать

обмётывать, обмета́ть (*вн.*) 1. కుట్టు; ~ пе́тли కాజాలు కుట్టు 2. *безл. разг.:* у него́ обмета́ло гу́бы అతని పెదవులు పగిలాయి (పుళ్ళు పడ్డాయి)

обмола́чивать, обмолоти́ть (*вн.*) నూర్చు

обмо́лви||ться *сов. разг.* 1. (*ошибиться*) నోరు జారు 2. (*сказать вскользь*) ప్రసంగవశాత్తూ ప్రస్తావించు; он не ~лся об э́том ни сло́вом అతడు దీన్ని గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు

обмо́лвка *ж* నోరుజారిన మాట (*необдуманно сказанное слово*); పొరపాటున అన్న మాట (*неверно сказанное слово*)

обмоло́т *м* నూర్పిడి, నూర్పు

обмолоти́ть *сов. см.* обмола́чивать

обмора́живать, обморо́зить (*вн.*): он обморо́зил себе́ ру́ки అతని చేతులు చలికి దెబ్బతిన్నాయి

обморо́зить *сов. см.* обмора́живать

о́бморок *м* మూర్ఛ, సొలింత, సొమ్మ; па́дать в ~ మూర్ఛపోవు, మూర్ఛిల్లు, స్పృహతప్పు, సొమ్మసిల్లి పడిపోవు

о́бморочн||ый సొమ్మసిల్లిన, మూర్ఛిల్లిన; ~ое состоя́ние సొమ్మసిల్లిన (మూర్ఛిల్లిన) స్థితి

обмота́ть(ся) *сов. см.* обма́тывать(ся)

обмо́тка *ж* 1. (*действие*) చుట్టుకొనడం 2. *эл.* తీగ చుట్టలు

обмундирова́ние *с* 1. (*действие*) యూనిఫారములు సమకూర్చడం 2. (*форменная одежда*) యూనిఫారమ్

обмундирова́ть *сов.* (*вн.*) (కి) యూనిఫారమ్‌లు సమకూర్చు

обмундирова́ться *сов.* యూనిఫారమ్ పొందు

обмыва́ние *с* కడగడం, కడుగుట, స్నానం చేయడం

обмыва́ть, обмы́ть (*вн.*) కడుగు, స్నానం చేయించు

обмыва́ться, обмы́ться కడుగుకొను, స్నానం చేయు

обмы́ть(ся) *сов. см.* обмыва́ть(ся)

обмяка́ть, обмя́кнуть 1. మెత్తబడు 2. *перен.* బలహీనమగు

обмя́кнуть *сов. см.* обмяка́ть

обнаглéть *сов. см.* наглéть

обнадёживать, обнадёжить (*вн.*) (కి) ఆశ పుట్టించు (కలిగించు)

обнадёживающий ఆశగొలిపే, ఆశావహమైన; ~ результáт ఆశావహమైన ఫలితాలు

обнадёжить *сов. см.* обнадёживать

обнажáть, обнажи́ть (*вн.*) 1. తీసివేయు, దిగంబరం (నగ్నం, దిస) చేయు; ~ гóлову టోపీని తీసివేయు; ~ грудь రొమ్మును నగ్నం (దిస) చేయు 2. *перен.* (*раскрывать*) బహిర్గతం చేయు, మరుగు తొలగించు, బహిరంగపరచు 3. *перен.* అరక్షితం చేయు; ~ фланг (*на фронте*) పార్శ్వాన్ని అరక్షితం చేయు ◇ ~ меч కత్తిని [ఒరనుండి] దూయు (తీయు, లాగు)

обнажáться, обнажи́ться 1. (*обнажать своё тело*) బట్టలు విప్పు (విప్పివేయు), నగ్నం(దిగంబరం) చేసుకొను 2. (*о деревьях*) ఆకులు రాల్చు, మోడు వారు 3. (*оказываться ничем не прикрытым*) బయటపడు; кóрни обнажи́лись వేళ్లు బయటపడ్డాయి 4. *перен.* (*становиться явным, раскрываться*) బయటపడు, బహిర్గతమగు, వెల్లడగు

обнажённ||ый 1. నగ్నమైన, దిగంబరమైన; ~ые рýки నగ్నమైన (దిస) చేతులు; с ~ой головóй టోపీ లేకుండా 2. (*лишённый листвы, хвои*) మోడువారిన 3. (*ничем не прикрытый*) [ఒరనుండి] దూసిన (తీసిన) (*о сабле и т. п.*); బయటపడిన (*о горных породах*); ~ые пласты́ угля́ బయటపడిన బొగ్గు పొరలు (చారలు) 4. *перен.* (*откровенный, явный*) బహిరంగ, ఉత్త, వట్టి, శుద్ధ 5. *перен.* (*незащищённый*) అరక్షితమైన; ~ый фланг అరక్షితమైన పార్శ్వం

обнажи́ть(ся) *сов. см.* обнажáть(ся)

обнарóдование *с* ప్రకటన [చేయడం], ప్రజలకు వెల్లడి చేయడం

обнарóдовать *сов.* (*вн.*) ప్రకటన (ప్రజలకు వెల్లడి) చేయు, ప్రకటించు; ~ укáз ఉత్తరువును (చట్టాన్ని) ప్రకటించు

обнарýжение *с* 1. (*делание видимым*) కనిపించడం 2. (*проявление какого-л. чувства*) వ్యక్తం చేయడం; ~ желáния కోరికను వ్యక్తం చేయడం; ~ неприя́зни అమిత్ర భావం (అయిష్టతను) వ్యక్తం చేయడం 3. (*отыскание*) కనుగొనడం; ~ клáда పాతును కనుగొనడం 4. (*раскрытие, установление*) బయటపెట్టడం, బయల్పరచడం

обнарýживать, обнарýжить (*вн.*) 1. (*делать видимым*) వెల్లడించు, వెల్లడి చేయు 2. (*выказывать*) ప్రదర్శించు, వెల్లడించు, బయల్పరచు, చూపించు; ~ свою́ радóсть తన ఆనందాన్ని బయల్పరచు (వెల్లడించు); ~ свою́ неприя́знь తన అయిష్టతను చూపించు (వ్యక్తం చేయు) 3. (*находить, отыскивать*) కనుగొను, తెలుసుకొను

обнарýжи||ваться, обнарýжиться 1. (*становиться ясным, видимым*) వెల్లడి అగు, తేటతెల్లంగా తెలిసిపోవు 2. (*проявляться, выказываться*) బయటపడు; у негó ~лась склóнность к мýзыке అతనిలో సంగీతంపట్ల అభిరుచి బయటపడింది 3. (*отыскиваться*) కనుగొనబడు 4. (*выясняться, устанавливаться*) వెల్లడి అగు, కనుగొనబడు; у негó ~лось воспалéние лёгких అతనికి న్యుమోనియా ఉన్నట్లు కనుగొనబడింది (వెల్లడైంది)

обнарýжить(ся) *сов. см.* обнарýживать(ся)

обнести́ *сов. см.* обноси́ть

обнимáть, обня́ть (*вн.; заключать в объятия*) కౌగలించు

обнимáться, обня́ться ఒకరినొకరు కౌగలించుకొను, పరస్పరం ఆలింగనం చేసుకొను

обни́мк||а *ж:* в ~у *разг.* ఒకరు మరొకరి భుజం మీద చేతులు వేసుకొని

обнищáлый బికారి (నిరుపేద, పేద) అయిన

обнищáние *с* బికారి (నిరుపేద) కావడం, దారిద్ర్యానికి దిగజారడం

обнищáть *сов. см.* нищáть

обнóва *ж разг. см.* обнóвка

обнови́ть(ся) *сов. см.* обновля́ть(ся)

обнóвка *ж разг.* కొత్త దుస్తు (బట్ట) (*одежда*); కొత్త చెప్పులు (బూట్లు) (*обувь*)

обновлéние *с* 1. (*восстановление первоначального вида*) పునరుద్ధరణ, పునరుద్ధరించడం, మరమ్మతు చేయడం 2. (*замена новым*) కొత్తదానితో భర్తీ చేయడం

обновля́ть, обнови́ть (*вн.*) 1. (*восстанавливать первоначальный вид*) పునరుద్ధరించు, మరమ్మతు చేయు, పునర్నిర్మించు 2. (*заменять новым*) కొత్తదానితో భర్తీ చేయు 3. *разг.* (*впервые употреблять*) మొదటి సారి వేసుకొను (ధరించు, వాడుకొను)

обновля́ться, обнови́ться 1. (*о жизни*) పునరుద్ధరింపబడు 2. (*становиться новым по составу*) కొత్తవాళ్లు చేరు; репертуáр теáтра обнови́лся కొత్త నాటకాలు ప్రదర్శింపబడ్డాయి

обноси́||ть, обнести́ (*вн.*) 1. (вокру́г *рд.*) [దేని చుట్టూనైనా] తీసుకవెళ్ళు 2. (*тв.; ограживать*): ~ть забо́ром కంచె వేయు; ~ть стено́й చుట్టూ గోడ పెట్టు 3. (*тв.; угощать*) (కి) ఇచ్చు, వడ్డించు, పెట్టు; всех ~ли сла́достями అందరికీ స్వీట్సు ఇచ్చు (వడ్డించు) 4. (*тв.; угощая, пропускать кого-л.*) వడ్డనలో కొందరిని వదిలేయు

обноси́ться *сов. разг.* 1. (*о человеке*) అన్ని దుస్తులూ పాతవైపోవు 2. (*об одежде*) చిరిగిపోవు

обно́ски *мн. разг.* చింపిరి దుస్తులు, చింకిపాతలు

обню́хать *сов. см.* обню́хивать

обню́хивать, обню́хать (*вн.*) వాసన (మూ) చూచు

обня́ть(ся) *сов. см.* обнима́ть(ся)

обо *см.* о I

обобра́ть *сов. см.* обира́ть

обобща́ть, обобщи́ть (*вн.*) సాధారణీకరించు, క్రోడీకరించు, సమీక్షించు; ~ вы́воды నిర్ధారణలు క్రోడీకరించు (సాధారణీకరించు)

обобще́ние *с* 1. (*действие*) సాధారణీకరణ 2. (*общий вывод*) సాధారణ నిర్ధారణ

обобществи́ть *сов. см.* обобществля́ть

обобществле́ние *с* సమష్టీకరణ, సమాజపరం (సమష్టిగా) చేయడం

обобществлённый సామాజికీకృత, సమష్టీకరింపబడిన

обобществля́ть, обобществи́ть (*вн.*) సమాజపరం (సామాజికీకరణం, సమష్టిగా) చేయు, సమష్టీకరించు

обобщи́ть *сов. см.* обобща́ть

обогати́ть(ся) *сов. см.* обогаща́ть(ся)

обогаща́ть, обогати́ть (*вн.*) 1. సంపన్నం (సంపద్వంతం, పరిపుష్టం) చేయు 2. (*руду, уголь и т. п.*) శుద్ధి చేయు

обогаща́ться, обогати́ться 1. సుసంపన్న మొనర్చుకొను, సుసంపన్నం చేసుకొను 2. (*о руде, угле и т. п.*) శుద్ధి చేయబడు

обогна́ть *сов. см.* обгоня́ть

обогну́ть *сов. см.* огиба́ть

обогрева́ние *с* వేడిపరచడం, వెచ్చజేయడం

обогрева́ть, обогре́ть (*вн.*) వేడిపరచు, వెచ్చజేయు; ~ ко́мнату గదిని వేడిపరచు (వెచ్చజేయు)

обогрева́ться, обогре́ться *разг* వేడిపరచుకొను, వెచ్చజేసుకొను

обогре́ть(ся) *сов. см.* обогрева́ть(ся)

о́бод *м* కమ్మి, దాకట్టు (*колеса*); కట్టు (*бочки*); అంచు (*решета*); ఫ్రేము (*ракетки*)

ободо́к *м* 1. *уменьш. к* о́бод 2. (*каёмка*) అంచు

обо́дранный *разг.* చినిగిపోయిన, చింకి, చింకిరి

ободра́ть(ся) *сов. см.* обдира́ть(ся)

ободре́ние *с* ఊరట, ప్రోత్సాహం, ప్రోద్బలం, ఆశ్వాసనం

ободри́тельный ప్రోత్సాహక[రమైన]; ~ взгляд ప్రోత్సాహక వీక్షణం; ~ во́зглас ప్రోత్సాహకరమైన కేక

ободри́ть(ся) *сов. см.* ободря́ть(ся)

ободря́ть, ободри́ть (*вн.*) ప్రోత్సహించు, ధైర్యం కలిగించు, ధైర్యపరచు

ободря́ться, ободри́ться ధైర్యం పూను (తెచ్చుకొను, పుంజుకొను, కూడగట్టుకొను)

обожа́емый పూజితమైన, ప్రియతమమైన

обожа́ние *с* ఆరాధన, అతిప్రేమ,

обожа́ть *несов.* (*вн.*) పూజించు, ఆరాధించు, అతిగా ప్రేమించు

обожда́ть *сов. разг.* (*вн. и без доп.*) కాసేపు [కాచుకుని] ఉండు, కొంచెం సేపు వేచి ఉండు

обожестви́ть *сов. см.* обожествля́ть

обожествле́ние *с* దేవత్వం, దైవసమానంగా చేయడం

обожествля́ть, обожестви́ть (*вн.*) దైవసమానంగా చేయు, అతిగా ప్రేమించు

обо́з *м* 1. బండ్ల వరుస 2. *воен.* యుద్ధ సామగ్రి యూనిట్

обозва́ть *сов. см.* обзыва́ть

обозна́ться *сов. разг.* ఒకరిని [ఒకదాన్ని] పొరపాటున వేరొకరు [వేరొకటి] అని తలచు

обознача́ть, обозна́чить (*вн.*) 1. (*отмечать*) గుర్తు పెట్టు (వేయు); ~ бу́квами (ци́фрами) అక్షరాలలో (అంకెలలో) రాయు; ~ на ка́рте పటంలో గుర్తు పెట్టు (వేయు) 2. *тк. несов.* (*значить*) అర్థం కలుగు

обознача́ться, обозна́читься 1. (*намечаться, делаться видимым*) కనబడు, స్పష్టంగా కనపడు 2. (*становиться ощутимым, явным*) తేటతెల్లం (స్పష్టం) అగు, తెలియబడు

обозначе́ние *с* 1. (*действие*) గుర్తు పెట్టడం 2. (*знак, метка*) గుర్తు

обозна́чить *сов. см.* обознача́ть 1

обозна́читься *сов. см.* обознача́ться

обозрева́тель *м* పరిశీలకుడు, సమీక్షకుడు; полити́-

ческий ~ газе́ты పత్రికా రాజకీయవ్యాఖ్యాత (సమీక్షకుడు)

обозрева́ть, обозре́ть (*вн.*) 1. (*осматривать*) చూడు, అవలోకించు 2. (*в печати*) సమీక్షించు, పరిశీలించు

обозре́ни||е *с* 1. (*действие*) ఆద్యంతం చూడడం, అవలోకనం; для всео́бщего ~я అందరూ చూసేందుకోసం 2. (*сжатое сообщение*) సమీక్ష[ణం]; кра́ткое ~е సింహావలోకనం

обозре́ть *сов. см.* обозрева́ть

обозри́мый కనుచూపు మేరవరకు కానవచ్చే

обо́||и *мн.* గోడ కాగితం, వాల్ పేపరు; окле́ивать ~ями గోడ కాగితం అంటించు

обойти́(сь) *сов. см.* обходи́ть(ся)

обокра́сть *сов. см.* обкра́дывать

оболга́ть *сов.* (*вн.*) (మీద) అపనిందలు (అపవాదులు) వేయు

оболо́чка *ж* 1. (*плёнка, кожура и т. п.*) పొర, పెచ్చు, తోలు 2. (*аэростата, шара*) పైపొర 3. *анат.* పొర, పటలం; сли́зистая ~ ఆమత్వక్కు, ఆమత్వచం, శ్లేష్మపు పొర; рогова́я ~ [гла́за] నేత్రాంతః పటలం, రెటీనా

обольсти́тельн||ый సమ్మోహక, మరులుగొలిపే, పరవశమొనర్చే, మైమరపించే; ~ый го́лос పరవశమొనర్చే (మైమరపించే, సమ్మోహక) స్వరం; ~ая же́нщина మరులుగొలిపే స్త్రీ

обольсти́ть *сов. см.* обольща́ть

обольща́ть, обольсти́ть (*вн.*) 1. (*пленять*) ఆకర్షించు, మాయజేయు 2. (*бесчестить*) మరులుగొలుపు, సమ్మోహపరచు

обольща́ться *несов.* దుర్భ్రమలో పడు, భ్రమలో పడు; ~ наде́ждами వ్యర్థమైన (వృథా) ఆశలు పెట్టుకొను

обольще́ние *с* 1. (*обманчивое представление*) భ్రమ పెట్టడం, మాయ చేయడం 2. (*соблазн*) మరులుగొలపడం, సమ్మోహితమొనర్చడం

открывá||ться, откры́ться 1. తెరుచుకొను, తీయబడు; замóк не ~ется తాళం తెరుచుకోవడం (రావడం) లేదు; окнó не ~ется కిటికీ తెరుచుకోదు 2. (*представать взору*) కనపడు 3. (*становиться известным*) వెల్లడి అగు 4. (*об учреждении*) ప్రారంభమగు, ప్రారంభించబడు; магази́н откры́лся షాపు తెరవబడింది; откры́лась нóвая шкóла కొత్త స్కూలు ప్రారంభించబడింది 5. (*начинаться*) మొదలుపెట్టబడు, ప్రారంభించబడు, పట్టుకొను, రేగు; у негó откры́лась рвóта అతనికి వాంతులు పట్టుకున్నాయి 6. (*признаваться*) మనస్సు విప్పి చెప్పుకొను ◇ у негó откры́лась рáна అతని గాయం రేగింది (పచ్చి చేసింది)

откры́тие *с* 1. (*заседания, выставки*) ప్రారంభం, ప్రారంభోత్సవం 2. (*научное*) కనుగొనడం, అన్వేషణ

откры́тка *ж* [పోస్టు]కార్డు

откры́то *нареч.* 1. (*искренне, откровенно*) మొహమాటం లేకుండా 2. (*не скрывая*) దాపరికం లేకుండా, బాహాటంగా, బహిరంగంగా

откры́т||ый 1. తెరచి వున్న, తీసిన; ~ая дверь తీసిన (తెరచి వున్న) తలుపు; ~ое окнó తెరచి వున్న కిటికీ 2. (*без навеса, покрытия*) ఆరుబయలు; ~ый бассéйн ఆరుబయలు ఈతకొలను (స్విమ్మింగ్ పూల్) 3. (*обнажённый*) నగ్నమైన, దిగంబరమైన; с ~ой головóй దిస **తలతో** 4. (*доступный для всех*) బహిరంగ; ~ое собрáние బహిరంగ సభ 5. (*искренний*) నిష్కపటమైన, మొహమాటం లేని 6. (*явный, нескрываемый*) బాహాటమైన ◇ ~ый слог *грам.* వివృతాక్షరం; ~ое голосовáние చేతులెత్తడం ద్వారా ఎన్నుకోవడం, బహిరంగ ఓటింగు; ~ое мóре విశాల సముద్రం; ~ое плáтье వదులు మెడ డ్రెస్సు; с ~ой душóй హృదయపూర్వకంగా; вопрóс остаётся ~ым సమస్య అపరిష్కృతంగా వుండిపోతుంది (వదిలేయబడుతోంది)

откры́ть(ся) *сов. см.* открывáть(ся)

откýда *нареч.* 1. *вопр.* ఎక్కడనుంచి; ~ вы? а) (*родом*) మీది ఏ వూరు? б) (*из какой страны*) మీరు ఎక్కడనుండి (ఏ దేశంనుంచి) వచ్చారు?, మీది ఏ దేశం? ~ вы э́то узнáли? దాన్ని గురించి ఎవరి ద్వారా తెలుసుకున్నారు? 2. *относ.*: странá, ~ он приéхал అతను చెందిన దేశం, అతను ఏ దేశంనుంచి వచ్చాడో ఆ దేశం ◇ ~ ни возьми́сь *разг.* హఠాత్తుగా, ఆకస్మికంగా

откýда-либо *нареч.* ఎక్కడనుంచైనా

откýда-нибудь *нареч. см.* откýда-либо

откýда-то *нареч.* ఎక్కడ నుంచి అయినా, ఎక్కడో ఒక చోటునుంచి

откýпоривать, откýпорить (*вн.*) బిరడా తీయు; ~ буты́лку సీసా బిరడా తీయు

откýпорить *сов. см.* откýпоривать

откуси́ть *сов. см.* откýсывать

откýсывать, откуси́ть (*вн.*) [ఒక ముక్క] కొరుకు

отлагáтельств||о *с* వాయిదా[లు]; дéло не тéрпит ~а పని వాయిదా వేయరానిది, వాయిదా వెయ్యరాని పని ఇది

отлáмывать, отломáть, отломи́ть (*вн.*) [ఒక ముక్కను] విరగగొట్టు, బద్దలగొట్టు

отлáмываться, отломáться, отломи́ться [ఒక ముక్క] విరుగు, విరిగిపోవు

отлежа́ть *сов.* (*вн.*) తిమ్మిరెక్కు, మొద్దుబారు

отлежа́ться *сов. см.* отлёживаться

отлёживаться, отлежа́ться *разг.* (*отдыхать*) పడుకుని విశ్రాంతి తీసుకొను

отлёт *м* ఎగిరిపోవడం (*птиц*); బయలుదేరడం (*самолёта*) ◇ дом стои́т на ~е ఇల్లు ఒంటరిగా (విడిగా) వుంది; жить на ~е దూరంగా నివసించు

отлета́ть, отлете́ть 1. (*улетать*) ఎగిరిపోవు (*о птице*); బయలుదేరు (*о самолёте*) 2. (*отскакивать*) తగిలి తిరిగి వచ్చు 3. *разг.* (*отрываться*) ఊడిపోవు

отлете́ть *сов. см.* отлета́ть

отле́чь *сов.*: у него́ отлегло́ от се́рдца అతనికి గుండె బరువు దించుకున్నట్లుంది

отли́в I *м* 1. (సముద్రపు) పోటు 2. *перен.* తిరోగమనం, దిగజారుడు ధోరణి

отли́в II *м* (*отблеск, оттенок*) ఛాయ

отлива́ть I, отли́ть (*вн.*) 1. (*рд.*; *выливать часть*) పోయు 2. *тех.* పోతపోయు

отлива́ть II *несов.* (*тв.*) రంగు (ఛాయ) కలుగు

отли́вка *ж* 1. (*действие*) పోతపోయడం 2. (*изделие*) పోతపోసిన వస్తువు

отли́ть *сов. см.* отлива́ть I

отлича́ть, отличи́ть (*вн.*) 1. (*различать*) వింగడించు, భేదాన్ని గుర్తించు 2. (*выделять наградой*) (కి) విశిష్టతను కల్పించు

отлича́ться, отличи́ться 1. *тк. несов.* (от *рд.*; *различаться*) భిన్నంగా ఉండు 2. *тк. несов.* (*тв.*; *характеризоваться*) విశిష్టత కలిగివుండు 3. (*тв.*; *выделяться*) (లో) ప్రసిద్ధి పొందు

отли́чи||е *с* 1. (*различие*) [వి]భేదం, తేడా, వ్యత్యాసం 2. (*отличительная черта*) విశిష్టత, వైశిష్ట్యం 3. (*награда, поощрение*) పతకం, బిరుదు; дипло́м с ~ем మెరిట్ డిప్లొమా; зна́ки ~я హోదా (విశిష్టతా)గుర్తులు ◇ в ~е от чего́-л. దేనికైనా భిన్నంగా

отличи́тельный విశిష్టమైన; ~ при́знак విశిష్ట లక్షణం, విశిష్టత

отличи́ть *сов. см.* отлича́ть

отличи́ться *сов. см.* отлича́ться 3

отли́чник *м* 1. (*учащийся*) ప్రథమ శ్రేణి విద్యార్థి 2.: ~ произво́дства శ్రేష్ఠమైన కార్మికుడు (ఉద్యోగి)

отли́чно *нареч.* 1. చాలా బాగా; ~ знать చాలా బాగా తెలియు 2. *в знач. сказ.*: мне здесь ~ ఇక్కడ నాకు చాలా బాగుంది 3. *в знач. сущ. с нескл.* (*отметка*) ఫస్టు మార్కు; зако́нчить шко́лу на ~ ఫస్టు మార్కులతో స్కూలు చదువు పూర్తిచేయు

отли́чный 1. (от *рд.*; *отличающийся*) (కి) భిన్నంగా వున్న, (నుంచి) విభేదిస్తున్న 2. (*превосходный*) శ్రేష్ఠమైన, అద్భుతమైన

отло́гий ఏటవాలుగా వున్న

отложи́ть *сов. см.* откла́дывать

отлома́ть(ся) *сов. см.* отла́мывать(ся)

отломи́ть(ся) *сов. см.* отла́мывать(ся)

отлупи́ть *сов. см.* лупи́ть I

отлуча́ться, отлучи́ться బయటికి వెళ్లివచ్చు; ~ на мину́тку ఒక నిమిషం వెళ్లివచ్చు

отлучи́ться *сов. см.* отлуча́ться

отлу́чк||а *ж* గైరుహాజరు; быть в ~е హాజరుగా ఉండకపోవు, గైరుహాజరగు

отлы́нивать *несов. разг.* (от *рд.*) తప్పించుకొను, ఎగకొట్టు; ~ от рабо́ты పని తప్పించుకొను (ఎగకొట్టు)

отма́лчиваться, отмолча́ться మౌనంగా వుండు, నోరు విప్పకపోవు, మూగనోము పట్టు

отма́хиваться, отмахну́ться (от *рд.*) 1. (*отгонять*) తోలు 2. *перен. разг.* తోసిపుచ్చు

отмахну́ться *сов. см.* отма́хиваться

отмежева́ться *сов. см.* отмежёвываться

отмежёвываться, отмежева́ться (от *рд.*; *обособляться*) (నుంచి) వేరుచేసుకొను

о́тмель *ж* మెరక, మేట, సైకతం; песча́ная ~ ఇసుక మెరక (మేట)

отме́на *ж* రద్దు; ~ зако́на శాసనం రద్దు

отмени́ть *сов. см.* отменя́ть

отме́нный శ్రేష్ఠమైన

отменя́ть, отмени́ть (*вн.*) ఎత్తివేయు, రద్దు చేయు; ~ коменда́нтский час కర్ఫ్యూ ఎత్తివేయు; ~ чьё-л. распоряже́ние ఒకరి ఆజ్ఞను రద్దు చేయు

отмере́ть *сов. см.* отмира́ть

отме́ривать *несов. см.* отмеря́ть

отме́рить *сов. см.* отмеря́ть

отмеря́ть, отме́рить (*вн.*) కొలుచు, కొలిచివేయు

отмести́ *сов. см.* отмета́ть

отме́стк||а *ж*: в ~у *разг.* కసి (పగ) తీర్చుకొని

отмета́ть, отмести́ (*вн.*) 1. ఊడ్చివేయు 2. *перен.* తోసిపుచ్చు

отме́тить(ся) *сов. см.* отмеча́ть(ся)

отме́тка *ж* 1. (*действие*) గుర్తు పెట్టడం 2. (*знак, метка*) గుర్తు, మార్కు 3. (*оценка знаний*) మార్కు

отмеча́ть, отме́тить (*вн.*) 1. (*обозначать мет-*

кой) గుర్తు పెట్టు 2. (*делать запись*) నమోదు చేయు 3. (*обращать внимание*) గమనించు 4. (*указывать на что-л., упоминать*) పేర్కొను, ప్రస్తావించు 5. (*удостаивать похвалы*) ప్రశంసించు 6. (*праздновать*) జరుపు; ~ годовщи́ну వార్షికోత్సవం జరుపు

отмеча́ться, отме́титься రిజిస్టర్ (నమోదు) చేసుకొను, రాక పోకలు రిజిస్టర్ చేసుకొను

отмира́ть, отмере́ть 1. నశించిపోవు, నిర్జీవమగు 2. *перен.* అదృశ్యమగు, డుల్లిపోవు

отмолча́ться *сов. см.* отма́лчиваться

отмора́живать, отморо́зить (*вн.*) చలి[కి] దెబ్బ తిను; ~ ру́ки చేతులు చలికి దెబ్బతిను

отморо́женный చలి[కి] దెబ్బతిన్న

отморо́зить *сов. см.* отмора́живать

отмыва́ть, отмы́ть (*вн.*) 1. (*очищать*) బాగా ఉడికించు, ఉడకబెట్టు, ఉడకవేయు, [తుడిచి] కడిగి శుభ్రం చేయు 2. (*смывать*) ఉడికించి మురికి తొలగించు

отмыва́ться, отмы́ться బాగా కడుక్కొను; э́то пятно́ не отмыва́ется ఈ మరక పోదు

отмы́ть(ся) *сов. см.* отмыва́ть(ся)

отмы́чка *ж* మారు తాళం, మాస్టర్ కీ

отне́киваться *несов. разг.* సాకులు చెప్పి తప్పించుకొను

отнести́ *сов. см.* относи́ть

отнести́сь *сов. см.* относи́ться 1

отникелирова́ть *сов. см.* никелирова́ть

отнима́ть, отня́ть (*вн.*) 1. (*отбирать*) అపహరించు, కాజేయు, దోచుకొను 2. *перен.*: ~ вре́мя (ఒకరి) కాలాన్ని వ్యయం (వృథా) చేయు; ~ наде́жду у кого́-л. ఒకరి ఆశ వమ్ముచేయు 3. (*заставлять потратить*): рабо́та отняла́ у меня́ мно́го сил ఈ పనికి నా శక్తి చాలా వ్యయమైంది (ఖర్చైంది); э́то о́тняло у него́ три часа́ దానికి మూడు గంటలు పట్టింది (ఖర్చైంది) 4. (*ампутировать*) కోసివేయు, ఖండించు 5. *разг.* (*вычитать*) తీసివేయు; отня́ть пять от десяти́ పదినుంచి ఐదు తీసివేయు ◇ ~ от груди́ చంటి బిడ్డని పాలు మాన్పించు

отнима́ться, отня́ться పడిపోవు, పక్షవాతం వచ్చు (పాలబడు); у него́ отняли́сь но́ги అతని కాళ్లకి పక్షవాతం వచ్చింది, అతని కాళ్లు పడిపోయాయి; у меня́ отня́лся язы́к నాకు నోట మాట రాలేదు

относи́тельно 1. *нареч.* ఒక మోస్తరుగా; ~ хорошо́ ఒక మోస్తరుగా; мо́ре бы́ло ~ споко́йно సముద్రం కొంచెం ప్రశాంతంగా వుంది 2. *предлог* (*рд.*) సంబంధించి, గురించి; тепе́рь ~ э́того пла́на ఇప్పుడు ఈ పథకానికి సంబంధించి

относи́тельност||ь *ж* సాపేక్షత ◇ тео́рия ~и *физ.* సాపేక్షతా సిద్ధాంతం

относи́тельн||ый 1. సాపేక్షక[మైన]; ~ое поня́тие సాపేక్షకమైన భావం 2. *грам.* సంబంధబోధక; ~ое местоиме́ние సంబంధబోధక సర్వనామం

относи́ть, отнести́ (*вн.*) 1. (*неся, доставить*) తీసుకువెళ్లు 2. (*о ветре, течении*) కొట్టుకుపోవు 3. (*причислять*) తలుచు; э́ти ру́кописи отно́сят к IX ве́ку ఈ రాతప్రతులు 9వ శతాబ్దికి చెందినవిగా తలచబడుతున్నాయి 4. (*на более поздний срок*) వాయిదా వేయు

относи́ться, отнести́сь (к *дт.*) 1. చూచు, అనుకొను; ~ к кому́-л. с недове́рием ఒకరిని అపనమ్మకంతో చూచు; как вы отно́ситесь к моему́ пла́ну? నా పథకాన్ని గురించి మీరు ఏం అనుకుంటున్నారు? 2. *тк. несов.* (*иметь отношение*) సంబంధం (నిమిత్తం) కలుగు; э́то к де́лу не отно́сится ఇది విషయానికి సంబంధించినది కాదు, ఇది విషయాంతర ప్రసక్తి; э́то к тебе́ не отно́сится మీకు దానితో ఏమీ సంబంధం (నిమిత్తం) లేదు 3. *тк. несов.* (*принадлежать*) చెందు, సంబంధించు; э́то зда́ние отно́сится к XIV ве́ку ఈ భవనం 14వ శతాబ్దికి చెందినది (సంబంధించినది)

отноше́ни||е *с* 1. వైఖరి; делово́е ~е వ్యాపార వైఖరి; забо́тливое ~е к кому́-л. ఒకరిపట్ల శ్రద్ధ చూపించడం; небре́жное ~е к чему́-л. దేనిపట్లనైనా నిర్లక్ష్యం 2. (*связь, касательство*) సంబంధం; име́ть ~е к кому́-л. ఒకరితో సంబంధం కలిగివుండు; одно́ к друго́му не име́ет ~я దేని దారి దానిదే 3.: ~я *мн.* సంబంధాలు, వ్యవహారాలు; дру́жественные ~я మైత్రీ సంబంధాలు; обще́ственные ~я సామాజిక వ్యవహారాలు; быть в хоро́ших ~ях с ке́м-л. ఒకరితో మంచి సంబంధాలు కలిగివుండు 4. (*документ*) పత్రం, లేఖ ◇ в э́том ~и ఈ విషయంలో, ఈ సందర్భంలో; во всех ~ях అన్ని విషయాల్లో (విధాలా); по ~ю ко мне, в ~и меня́ నాపట్ల

отны́не *нареч.* ఇక ముందు

отню́дь *нареч.* (*обычно с отриц.*): ~ не కానే (ఎంత మాత్రం, ఏ విధంగానూ) కాదు

отня́ть(ся) *сов. см.* отнима́ть(ся)

ото *предлог см.* от

отобража́ть, отобрази́ть (*вн.*) చిత్రించు, వర్ణించు

отобража́ться, отобрази́ться చిత్రింపబడు, వర్ణించబడు

отображе́ние *с* ప్రతిబింబం

отобрази́ть(ся) *сов. см.* отобража́ть(ся)

отобра́ть *сов. см.* отбира́ть

отовсю́ду *нареч.* అన్ని చోట్లనుంచీ, నలు మూలల నుంచీ

отогна́ть *сов. см.* отгоня́ть

отогну́ть *сов. см.* отгиба́ть

отогрева́ть, отогре́ть (*вн.*) వెచ్చబరచు ◇ отогре́ть змею́ на свое́й груди́ పాముకి పాలు పోసి పెంచు

отогрева́ться, отогре́ться వెచ్చబరచుకొను

отогре́ть(ся) *сов. см.* отогрева́ть(ся)

отодвига́ть, отодви́нуть (*вн.*) **1.** నెట్టు, అట్టే పెట్టు, తీయు; ~ задви́жку గడియ తీయు **2.** *перен. разг.* (*отсрочивать*) వాయిదా వేయు

отодвига́ться, отодви́нуться **1.** [వెనక్కు (పక్కకు)] జరుగు, తొలగు; ~ наза́д వెనక్కు జరుగు; ~ от чего́-л. దేనినుంచైనా జరుగు **2.** *перен. разг.* (*по времени*) వాయిదా పడు (వేయబడు)

отодви́нуть(ся) *сов. см.* отодвига́ть(ся)

отодра́ть *сов. см.* отдира́ть

отождестви́ть *сов. см.* отождествля́ть

отождествле́ние *с* సమానంగా (సమంగా) చూడడం

отождествля́ть, отождестви́ть (*вн.*) సమానంగా (సమంగా) చూచు

отожествля́ть *несов. см.* отождествля́ть

отозва́ть(ся) *сов. см.* отзыва́ть(ся)

отойти́ *сов. см.* отходи́ть I

отомсти́ть *сов. см.* мстить

отопи́тельн||ый: ~ый прибо́р హీటింగ్ పరికరం; ~ый сезо́н ఇండ్లు వెచ్చబరచబడే చలి కాలం; ~ая систе́ма హీటింగ్ సిస్టమ్

отопи́ть *сов. см.* ота́пливать

отопле́ние *с* **1.** (*действие*) వెచ్చబరచడం **2.** (*система*) హీటింగ్ సిస్టమ్; центра́льное ~ సెంట్రల్ హీటింగ్ సిస్టమ్

ото́рванность *ж* సంబంధం లేకపోవడం, దూరంగా వుండడం; ~ от свое́й страны́ తన దేశంతో సంబంధం లేకపోవడం

ото́рванный **1.** [కుట్టు] ఊడిన, ఊడిపోయిన; ~ карма́н ఊడిపోయిన జేబు **2.** (от *рд.*; *разобщённый*) (నుంచి) వేరుచేయబడిన, (తో) సంబంధాలు తెంచబడిన (అరికట్టబడిన); ~ от вне́шнего ми́ра బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెంచబడిన (అరికట్టబడిన), బాహ్య ప్రపంచంనుంచి వేరుచేయబడిన

оторва́ть *сов. см.* отрыва́ть I

оторва́ться *сов. см.* отрыва́ться

отосла́ть *сов. см.* отсыла́ть

отоспа́ться *сов. см.* отсыпа́ться

отоща́ть *сов. см.* тоща́ть

отпада́ть, отпа́сть **1.** (*отделяться, выходить из состава*) వేరుపడు, విడిపోవు **2.** (*отваливаться*) ఊడిపోవు, రాలిపోవు **3.** (*утрачивать смысл*) పోవు; вопро́с отпа́л ఆ సమస్య లేకుండా పోయింది; все мои́ сомне́ния отпа́ли నా సందేహాలన్నీ పోయాయి

отпа́рывать, отпоро́ть (*вн.*) [కుట్లు] ఊడదీసివేయు, విప్పివేయు

отпа́рываться, отпоро́ться [కుట్టు] ఊడిపోవు

отпа́сть *сов. см.* отпада́ть

отпере́ть *сов. см.* отпира́ть

отпере́ться I, II *сов. см.* отпира́ться I, II

отпе́тый *разг.* మొండి (*неисправимый*); దిక్కుమాలిన (*пропащий*)

отпеча́тать(ся) *сов. см.* отпеча́тывать(ся)

отпеча́т||ок *м* **1.** ముద్ర, ముద్రణం, గుర్తు; ~ки па́льцев వేలివేళ్ల ముద్రలు **2.** *перен.* ముద్ర, ప్రభావం; накла́дывать ~ок на что́-л. దేనికైనా ముద్రవేయు, దేనిమీదైనా ప్రభావం కలిగించు

отпеча́тывать, отпеча́тать (*вн.*) **1.** అచ్చువేయు (*типографским способом*); టైప్ చేయు, టైప్‌చేయించు (*на пишущей машинке*) **2.** (*открывать, сняв печать*) సీలు తీసివేయు

отпеча́тываться, отпеча́таться **1.** అచ్చువేయబడు, అచ్చుపడు; ~ в па́мяти మనస్సులో ముద్రపడు; ~ на чём-л. దేనిమీదనైనా అచ్చుపడు (గుర్తుపడు) **2.** *перен.* (*отражаться*) ముద్ర వేయబడు (పడు), ప్రభావం కలుగు

отпива́ть, отпи́ть (*вн., рд.*) కొంచెం తాగు

отпи́ливать, отпили́ть (*вн.*) రంపంతో కోసివేయు

отпили́ть *сов. см.* отпи́ливать

отпира́тельство *с* [తనకు సంబంధం] లేదనడం, తనకు తెలియదనడం

отпира́ть, отпере́ть (*вн.*) తీయు, తెరచు

отпира́||ться I, отпере́ться (*открываться*); తీయబడు дверь легко́ ~ется తలుపు తేలికగా తెరుచుకుంటుంది; дверь не ~ется తలుపు తెరుచుకోదు

отпира́ться II, отпере́ться *разг.* (от *рд.*; *не*

сознаваться) (దేనితోనైనా) తనకు సంబంధం లేదను, (ఏదైనా) తనకు తెలియదను

отпи́ть *сов. см.* отпива́ть

отпи́хивать, отпихну́ть *разг.* (*вн.*) నెట్టివేయు, తోయు, తోసివేయు

отпи́хиваться, отпихну́ться (от *рд.*) *разг.* నెట్టుకు వెళ్లు (పోవు), తోసుకొను, తోసివేసుకొను

отпихну́ть(ся) *сов. см.* отпи́хивать(ся)

отпла́та *ж* బదులు తీర్చడం

отплати́ть *сов. см.* отпла́чивать

отпла́чивать, отплати́ть (*дт.*) (కి) బదులు తీర్చు; ~ добро́м за зло చెడుకి బదులు మంచి చేయు; отплати́ть то́й же моне́той బదులుకు బదులు తీర్చు, దెబ్బకు దెబ్బ తీయు

отплыва́ть, отплы́ть **1.** (*отправляться в плавание*) బయలుదేరు **2.** ఈతకొట్టి వెళ్లు (*о людях*); తేలి వెళ్లు (*о предметах*); он отплы́л от бе́рега на два киломе́тра అతను ఒడ్డునుంచి రెండు **కిలో** మీటర్లు ఈతకొట్టి వెళ్లాడు

отплы́тие *с* బయల్దేరడం, పోక

отплы́ть *сов. см.* отплыва́ть

о́тповедь *ж* ఖండన

отполза́ть, отползти́ [వెనక్కు, (పక్కకు)] పాకు

отползти́ *сов. см.* отполза́ть

отполирова́ть *сов. см.* полирова́ть

отпо́р *м* తిప్పికొట్టడం, ఎదురు దెబ్బ; дава́ть ~ తిప్పికొట్టు

отпоро́ть(ся) *сов. см.* отпа́рывать(ся)

отправи́тель *м* రాసినవాడు (*письма́*); పంపినవాడు (*посылки*)

отпра́вить *сов. см.* отправля́ть I

отпра́виться *сов. см.* отправля́ться

отпра́вка *ж см.* отправле́ние

отправле́ние *с* **1.** (*отсылка*) రవాణా, పంపడం **2.** (*поезда и т. п.*) పోక, బయలుదేరు **3.** (*почтовое*) కవరు (*письмо*); పార్సెల్ (*посылка*); заказно́е ~ రిజిస్టర్డ్ కవర్ (పార్సెల్)

отправля́ть I, отпра́вить (*вн.*) **1.** పంపు, పంపించు, పోస్టు చేయు **2.** (*поезд*) పంపు, పంపించు

отправля́ть II *несов. офиц.* (*вн.*; *осуществлять*) నిర్వహించు; ~ свои́ обя́занности తన బాధ్యతలను నిర్వహించు; ~ правосу́дие న్యాయనిర్వహణం చేయు, న్యాయాన్ని అమలు జరుపు

отправля́ться, отпра́виться **1.** బయల్దేరు, బయల్దేరి వెళ్లు, పయనించు; ~ в кино́ సినిమాకు బయల్దేరు (వెళ్లు); ~ в путеше́ствие యాత్రకి బయల్దేరు (బయల్దేరి వెళ్లు) **2.** (*о поезде и т. п.*) కదలు, బయల్దేరు

отправн||о́й ప్రారంభక, బయల్దేరే; ~а́я то́чка ప్రారంభక (బయల్దేరే) స్థానం

отпра́здновать *сов. см.* пра́здновать

отпра́шиваться, отпроси́ться సెలవు కావాలని అడుగు, వెళ్లడానికి అనుమతి అడుగు

отпроси́ться *сов. см.* отпра́шиваться

о́тпрыск *м* **1.** *бот.* వేరుకొమ్మ, శాఖ, రెమ్మ **2.** *перен.* సంతానం

отпря́нуть *сов.* వెనక్కు తగ్గు, జంకు

отпу́гивать, отпугну́ть (*вн.*; *отгонять*) బెదరగొట్టి తరిమివేయు

отпугну́ть *сов. см.* отпу́гивать

о́тпуск *м* **1.** సెలవు; декре́тный ~ ప్రసూతి సెలవు; брать ~ సెలవు తీసుకొను; быть в ~е సెలవులో ఉండు **2.** (*выдача*) పంపిణీ, పంచిపెట్టడం; అమ్మడం (*продажа*)

отпуска́ть, отпусти́ть (*вн.*) **1.** (*позволять уйти*) వెళ్లనిచ్చు, పోనిచ్చు **2.** (*освобождать*) విడిపించు, విడిచిపెట్టు, ఇంటికి పంపించు **3.** (*выпускать из рук*) [చేతులనుంచి] జారి పడిపోనిచ్చు **4.** (*ослаблять*) సడలించు **5.** (*выдавать*) కేటాయించు, మంజూరు చేయు **6.** (*продавать*) అమ్ము **7.** (*отращивать*) పెంచుకొను; ~ усы́ మీసాలు పెంచు[కొను]

отпускни́к *м* సెలవులో వున్నవాడు

отпускн||о́й: ~о́й пери́од, ~о́е вре́мя సెలవు కాలం; ~ы́е де́ньги సెలవు డబ్బు (జీతం); ~а́я цена́ అమ్మకం ధర

отпусти́ть *сов. см.* отпуска́ть

отраба́тывать, отрабо́тать (*вн.*) **1.** (*возмещать*) (కి) పనిచేసి (పని ద్వారా) బదులు తీర్చు **2.** (*окончательно отделывать*) మెరుగులు దిద్దు

отрабо́та||ть *сов.* **1.** *см.* отраба́тывать **2.** (*вн.*; *какой-л. срок*) పనిచేయు; он ~л 15 лет на э́том заво́де అతను ఈ ఫ్యాక్టరీలో 15 సంవత్సరాల పాటు పనిచేశాడు **3.** *разг.* (*кончить работать*) పని పూర్తిచేసుకొను; он уже́ ~л అతను తన పని పూర్తి చేసుకున్నాడు

отра́ва *ж* విషం

отрави́ть *сов. см.* отравля́ть

отрави́ться *сов.* విషం తీసుకొను (మింగు)

отравле́ние *с* విషప్రభావం; విషప్రయోగం (*намеренное*)

отра́вленны||й విషక్తమైన, విషపూరితమైన; ~е стре́лы విషక్తమైన బాణాలు

отравля́ть, отрави́ть (*вн.*) **1.** (*убивать*) విషం పెట్టు, విషప్రయోగం చేయు **2.** *перен.* విషపూరితం (చెడుగా ప్రభావితం) చేయు

отравля́ющи||й విష[పూరిత]; ~е вещества́ విషపూరిత పదార్థాలు

отра́да *ж* ఆనందం, సంతోషం, ఆహ్లాదం

отра́дн||ый ఆహ్లాదకరమైన, ముదావహమైన; ~ое явле́ние ముదావహ, ఆహ్లాదకర[మైన] విషయం

отража́ть, отрази́ть (*вн.*) **1.** (*отбивать*) తిప్పి కొట్టు **2.** (*свет, звук*) ప్రతిబింబించు, ప్రతిఫలించు **3.** (*выражать, воспроизводить*) ప్రతిబింబించు

отража́ться, отрази́ться **1.** (в *пр.*) (లో) ప్రతిఫలింపబడు, ప్రతిబింబితమగు **2.** (на *пр.*; *влиять*) (చేత) ప్రభావితమగు, (మీద) ప్రభావం కలుగు **3.** (*проявляться, обнаруживаться*) వ్యక్తమగు, వెల్లడి అగు

отраже́ние *с* **1.** చిత్రణ, ప్రతిరూపం, ప్రతీక; ~ в зе́ркале అద్దంలో ప్రతిబింబం **2.** (*нападения*) తిప్పికొట్టడం, ప్రతిఘటన **3.** (*звука, света и т. п.*) ప్రతిబింబం, ప్రతిఫలం

отражённый (*о свете, звуке и т. п.*) ప్రతిఫలితమైన, ప్రతిబింబించిన, ప్రతిబింబితమైన

отрази́ть(ся) *сов. см.* отража́ть(ся)

о́трасль *ж* శాఖ, రంగం, విభాగం; ~ зна́ний విజ్ఞాన రంగం; ~ промы́шленности పారిశ్రామిక శాఖ

отраста́ть, отрасти́ పెరుగు

отрасти́ *сов. см.* отраста́ть

отрасти́ть *сов. см.* отра́щивать

отра́щивать, отрасти́ть (*вн.*) పెంచుకొను; ~ во́лосы జుట్టు పొడుగ్గా పెంచుకొను

отре́бье *с собир. презр.* అలగా జనం

отрегули́ровать *сов.* (*вн.*) క్రమపరచు, పద్ధతికి తెచ్చు, నియంత్రితం చేయు

отредакти́ровать *сов. см.* редакти́ровать

отре́з *м* (*материи*) గుడ్డముక్క

отре́зать *сов. см.* отреза́ть

отреза́ть, отре́зать **1.** (*вн.*) కత్తిరించివేయు (*ножницами*); నరికివేయు, కోసివేయు (*ножом*) **2.** (*вн.*; *разъединять*) తెంచివేయు, వేరుచేయు; ~ от чего́-л. (кого́-л.) దేనినుంచైనా, ఒకరినుంచైనా వేరుచేయు **3.** (*вн.*; *делать недоступным*) అరికట్టు; ~ путь (కి) మార్గాన్ని అరికట్టు **4.** *разг.* (*резко отвечать*) తెంచు

отрезве́ть *сов. см.* трезве́ть

отрезви́ть *сов. см.* отрезвля́ть

отрезвля́ть, отрезви́ть (*вн.*) **1.** మైకం (మత్తు) పోగొట్టు (వదిలించు) **2.** *перен.* మైకం వదిలించు

отре́зок *м* **1.** (*отрезанный кусок*) ముక్క, తునక **2.** (*часть чего-л.*) భాగం; ~ вре́мени కాల వ్యవధి

отрека́ться, отре́чься **1.** (от *чего-л.*) పరిత్యజించు, వదలుకొను, త్యాగం చేయు; ~ от свои́х прав తన హక్కులను పరిత్యజించు **2.** (от *кого-л.*) నిరాకరించు, త్యజించు; ~ от сы́на కొడుకుని త్యజించు

отрекомендова́ть *сов.* (*вн.*) **1.** (*познакомить*) (తో) పరిచయం చేయు **2.** (*отозваться*) (దేని గురించైనా) అభిప్రాయం వ్యక్తం చేయు

отрекомендова́ться *сов.* స్వీయ పరిచయం చేసుకొను; ~ врачо́м తనను తాను డాక్టరునని పరిచయం చేసుకొను

отремонти́ровать *сов. см.* ремонти́ровать

отрече́ние *с* పరిత్యాగం, వదలివేయడం; ~ от престо́ла సింహాసనం పరిత్యజించడం (పరిత్యాగం)

отре́чься *сов. см.* отрека́ться

отрица́ние *с* **1.** కాదు అనడం, నాస్తికరణ; ~ свое́й вины́ తనది తప్పు కాదు అనడం **2.** *грам.* వ్యతిరేకార్థం

отрица́тельный **1.** వ్యతిరేక, ప్రతికూల; ~ отве́т వ్యతిరేక సమాధానం; ~ результа́т ప్రతికూల ఫలితం **2.** (*неблагоприятный*) ప్రతికూలమైన, విరుద్ధమైన; ~ о́тзыв ప్రతికూల వ్యాఖ్య (విమర్శ) **3.** (*плохой*) చెడ్డ **4.** *мат.* ఋణాత్మక

отрица́ть *несов.* (*вн.*) **1.** కాదను, నిరాకరించు; ~ свою́ вину́ తనది పొరపాటు కాదు అని చెప్పు; э́того нельзя́ ~ ఇది ఎవరూ కాదనరు **2.** (*выступать противником*) తిరస్కరించు, వ్యతిరేకించు; ~ иску́сство కళని తిరస్కరించు

отро́г *м*: ~и гор పర్వత చరియలు

отро́сток *м* **1.** *бот.* కొమ్మ **2.** (*ответвление*) కొమ్మ, శాఖ

о́трочество *с* కౌమారం, కౌమార వయస్సు

отруба́ть, отруби́ть (*вн.*) నరుకు, తెగగొట్టు, నరికివేయు

отруби́ть *сов.* **1.** *см.* отруба́ть **2.** *перен. разг.* (*резко ответить*) తెంచు

отры́в *м* **1.** తెగతెంపులు **2.** *перен.* తెంపివేయడం, తెగగొట్టడం; ~ от масс జనంతో సంబంధాలు తెగిపోవడం; в ~е от దేనితోనైనా సంబంధం లేకుండా ◇ без ~а от произво́дства పనిలో విరామం లేకుండా, పని మానకుండా

отрыва́ть I, оторва́ть (*вн.*) **1.** పీకివేయు; (నుంచి)

విడగొట్టు (*от чего-л.*) 2. *перен.* (*отвлекать*) మళ్లించు; ~ от дéла (рабóты) పనినుంచి మళ్లించు

отрывáть II, отрыть (*вн.*; *откапывать*) తవ్వివేయు

отрывáться, оторвáться (от *рд.*) 1. (నుంచి) వేరగు, విడిపోవు; пýговица оторвалáсь గుండీ ఊడిపోయింది 2. *перен.* (తో) సంబంధం పోగొట్టుకొను (కోల్పోవు), తెగతెంపులు చేసుకొను; ~ от масс ప్రజలతో సంబంధం పోగొట్టుకొను (కోల్పోవు) 3. (*переставать делать*) ఆపు; ~ от кни́ги పుస్తకం చదవడం ఆపు, పుస్తకం పక్కకు పెట్టు

отры́вистый ఉండి ఉండి, ఆగి ఆగి; ~ звук ఉండి ఉండి వచ్చే ధ్వని

отрывнóй చింపేసే; ~ календáрь ఏరోజు కారోజు చింపేసే కేలెండరు

отры́вок *м* ఘట్టం, ఖండం, భాగం

отры́вочны||й 1. సంబంధం లేని, అసంబద్ధ; ~е свéдения అతుకుల బొంత సమాచారం 2. *см.* отры́вистый

отры́жка *ж* తేనుపు

отры́ть *сов. см.* отрывáть II

отря́д *м* 1. *воен.* [సైనిక] దళం 2. (*группа людей*) ప్రజా సమూహం 3. *зоол.* ఆర్డరు, గణం

отряди́ть *сов. см.* отряжáть

отряжáть, отряди́ть (*вн.*) పంపించు

отря́хивать, отряхнýть (*вн.*) దులుపు, విదిలించు, కుదుపు; ~ одéжду దుస్తులు దులుపు[కొను]; ~ пыль దులుపు

отря́хиваться, отряхнýться దులుపుకొను, విదిలించుకొను

отряхнýть(ся) *сов. см.* отря́хивать(ся)

отсади́ть *сов. см.* отсáживать

отсáживать, отсади́ть (*вн.*) 1. (*сажать отдельно*) వేరుగా కూర్చుండబెట్టు 2. (*растения*) వేరే పాతు

отсáсывать, отсосáть (*вн.*, *рд.*) పీల్చివేయు

óтсвет *м* ప్రతిబింబం

отсвéчивать *несов.* 1. (*давать отблеск*) ప్రకాశించు, మెరియు 2. (*отражаться*) ప్రతిబింబం యిచ్చు, ప్రతిబింబింపబడు

отсебя́тина *ж разг.* ఉన్నవీ లేనివీ కల్పించడం (*слова*); [చెప్పిన ప్రకారం కాకుండా] తన ఇష్టం ప్రకారం ప్రవర్తించు (*поступки*)

отсéивать, отсéять (*вн.*) 1. చల్లు 2. *перен.* వేరు జేయు

отсéиваться, отсéяться 1. విడిపోవు, వేరగు, మిగిలిపోవు 2. *перен.* వేరుజేయబడు

отсéк *м* విభాగం; ~ космúческого корабля́ రోదసీ నౌకా విభాగం

отсекáть, отсéчь (*вн.*) కోయు, నరుకు, కోసివేయు, నరకివేయు

отсéчь *сов. см.* отсекáть

отсéять(ся) *сов. см.* отсéивать(ся)

отсидé||ть *сов.* (*вн.*) 1.: ~ть нóгу కాలు తిమ్మిరెక్కు 2. (*отбыть наказание*) శిక్ష (శిక్షాకాలం) గడుపు; он ~л 5 лет అతను 5 ఏళ్ల శిక్షాకాలం గడిపాడు

отсидéться *сов. см.* отси́живаться

отси́живаться, отсидéться *разг.* గట్టున కూర్చొను

отскáбливать, отскобли́ть (*вн.*) గోకివేయు

отскáкивать, отскочи́ть 1.: ~ в стóрону పక్కకు దుముకు (గెంతు); ~ назáд వెనక్కు దుముకు 2. (от *рд.*; *отлетать обратно*) తగిలి తిరిగి వచ్చు 3. *разг.* (*отделяться*) విడిపోవు, వేరగు, ఊడదీయబడు

отскобли́ть *сов. см.* отскáбливать

отскочи́ть *сов. см.* отскáкивать

отслужи́ть *сов.* 1. (*проработать какое-л. время*) (కి, లో) సేవ చేయు 2. (*отбыть срок службы*) కొలువు [పూర్తి] చేయు 3. (*прийти в негодность*) అరిగిపోవు, పాతబడిపోవు

отсовéтовать *сов.* మాన్పించు, వద్దని బోధించు, *инф.* + కుండా నచ్చచెప్పు

отсосáть *сов. см.* отсáсывать

отсрóчивать, отсрóчить (*вн.*) వాయిదా వేయు, తాత్సారం చేయు, చెల్లింపు వాయిదావేయు (తాత్సారం చేయు)

отсрóчить *сов. см.* отсрóчивать

отсрóчка *ж* వాయిదా [వేయడం]; ~ платежá చెల్లింపు వాయిదా

отставáние *с* వెనుకబడడం, వెనకబడడం

отставáть, отстáть 1. (от *рд.*; *оставаться позади*) వెనకబడు 2. *перен.* (*в каком-л. деле*) వెనకబడు; э́тот ученúк отстаёт ఈ విద్యార్థి వెనకబడి ఉన్నాడు 3. (*о часах*) [వాచీ] నెమ్మదిగా నడుచు, గడియారం స్లోగా తిరుగు; часы́ отстаю́т на 5 минýт ఈ వాచీ ఐదు నిముషాలు నెమ్మదిగా (స్లోగా) నడుస్తుంది 4. (от *рд.*; *отделяться*) (నుంచి) వేరగు, విడిపోవు, ఊడిపోవు 5. (от *рд.*; *оставлять в покое*) విడిచిపెట్టు, వదలివేయు; отстáнь от меня́! నన్ను వదలివెయ్యి (వదిలెయ్యి)!

отстáвить *сов. см.* отставля́ть

отстáвк||а *ж* రాజీనామా; подавáть в ~у రాజీనామా చేయు (ఇచ్చు); уходи́ть в ~у రిటైరగు; быть в ~е రిటైర్‌మెంటులో ఉండు

отставля́ть, отстáвить (*вн.*; *ставить в сторону*) అట్టేపెట్టు, [పక్కన] పెట్టివేయు

отставнóй రిటైరైన, రిటైర్డ్

отстáивать, отстоя́ть (*вн.*) **1.** (*от неприятеля*) నిలబెట్టుకొను, రక్షించు; ~ гóрод నగరాన్ని రక్షించు **2.** (*защищать от посягательств*) పరిరక్షించు, కాపాడు **3.** (*опровергнув возражения, добиваться признания*) సమర్థించుకొను; ~ своё мнéние తన అభిప్రాయాన్ని సమర్థించుకొను

отстáиваться, отстоя́ться (*о жидкости*) తేరుకొను

отстáлость *ж* వెనుకబాటుతనం

отстáлый వెనుకబడిన

отстáть *сов. см.* отставáть

отстёгивать, отстегну́ть (*вн.*) విప్పు, వదులు చేయు

отстёгиваться, отстегну́ться విప్పుకొనిపోవు

отстегну́ть(ся) *сов. см.* отстёгивать(ся)

отстирáть(ся) *сов. см.* отсти́рывать(ся)

отсти́рывать, отстирáть (*вн.*) మరక పోయేలా ఉతుకు

отсти́рываться, отстирáться (*о пятне и т.п.*) ఉతికినప్పుడు [మురికి (మరక)] పోవు

отстóй *м* మస్టు, మడ్డి

отстоя́ть I *сов. см.* отстáивать

отстоя́ть II *несов.* (от *рд.*; *быть на расстоянии*) దూరంగా వుండు

отстоя́ться *сов. см.* отстáиваться

отстранéние *с* తొలగించడం; ~ от дóлжности పదవినుంచి తొలగించడం

отстрани́ть(ся) *сов. см.* отстраня́ть(ся)

отстраня́ть, отстрани́ть (*вн.*) **1.** (*отодвигать*) పక్కకు తోయు (తోసివేయు, నెట్టివేయు) **2.** (*освобождать*) (నుంచి) తొలగించు

отстраня́ться, отстрани́ться (от *рд.*) **1.** (*отодвигаться*) పక్కుకు జారు (కదలు) **2.** (*от дел*) (నుంచి) తప్పుకొను, దూరంగా వుండు

отстрéливаться, отстреля́ться (от *рд.*) తిరిగి (ఎదురు) [కాల్పులు] కాల్చు

отстреля́ться *сов. см.* отстрéливаться

отступáть, отступи́ть **1.** (*отодвигаться*) వెనకంజ వేయు, వెనకకు మళ్లు, వెనక్కి తగ్గు **2.** *воен.* తిరోగమించు, వెనక్కు పోవు **3.** (от *рд.*; *нарушать*) అతిక్రమించు, (నుంచి) వైదొలగు; ~ от закóна చట్టం ఉల్లంఘించు, చట్టాన్ని మీరు

отступáться, отступи́ться (от *рд.*) వదలుకొను, పరిత్యజించు, తప్పుకొను; ~ от своегó слóва [తన] మాట [తను] తప్పు

отступи́ть(ся) *сов. см.* отступáть(ся)

отступлéние *с* **1.** *воен.* పలాయనం, తిరోగమనం, పారిపోవడం **2.** (*отказ, нарушение*) అతిక్రమించడం, వైదొలగడం **3.** (*от темы*) అసందర్భ విషయం, వైదొలగడం

отсту́пник *м* పరిత్యాగి

отсту́пничество *с* పరిత్యాగం

отступя́ *нареч.* వెనక్కు వెళ్లి, వదిలేసి, విడిచిపెట్టి; ~ три шáга మూడడుగులు వెనక్కు వెళ్లి; ~ три стрóчки మూడు పంక్తులు వదిలేసి (విడిచిపెట్టి)

отсу́тствие *с* **1.** లోపించడం, లేమి, లేకుండడం, మృగ్యం; в чьё-л. ~ ఒకరి పరోక్షంలో, గైరుహాజరులో **2.** (*недостаток*) కొరత; за ~м కొరతవల్ల; ~ средств డబ్బు కొరత; ~ понимáния అవగాహన లోపించడం

отсу́тствовать *несов.* **1.** (*о ком-л.*) గైరుహాజరగు **2.** (*не иметься*) లేదు, లేకపోవు

отсу́тствующи||й **1.** లేని, ఉండని; మృగ్యం **2.**: ~е *в знач. сущ. мн.* లేనివి, లేనివారు, హాజరు కానివారు

отсчитáть *сов. см.* отсчи́тывать

отсчи́тывать, отсчитáть (*вн.*) లెక్కించి (లెక్కపెట్టి) వేయు

отсылáть, отослáть (*вн.*) పంపించు, పంపించివేయు; ~ обрáтно వెనక్కి (తిప్పి) పంపించివేయు; ~ письмó ఉత్తరం పంపించు (పోస్టు చేయు)

отсы́пать *сов. см.* отсыпáть

отсыпáть, отсы́пать (*вн., рд.*) పోసి ఇచ్చు, పోయు

отсыпáться, отоспáться *разг.* బాగా (అలసట తీరేలా) నిద్రపోవు

отсырéть *сов. см.* сырéть

отсю́да *нареч.* **1.** (*из этого места*) ఇక్కడనుండి **2.** (*вследствие этого*) ఇందువల్ల, కనుక, కాబట్టి; ~ слéдует, что... ఇందువల్ల తేలేది ఏమిటంటే

оттáивать, оттáять **1.** కరుగు, కరిగిపోవు **2.** *перен.* మెత్తబడు, మనస్సు (హృదయం) కరిగిపోవు

оттáлкивать, оттолкну́ть (*вн.*) **1.** తోయు, నెట్టు; ~ ногóй కాలితో తోయు (నెట్టు) **2.** (*отдалять кого-л. от себя*) నెట్టు, దూరంగా ఉంచు

оттáлкиваться, оттолкну́ться (от *рд.*) నెట్ట

బడు, నెట్టుకుంటూ పోవు, తగిలి తిరిగివచ్చు; ~ друг от дру́га ఒకదాన్ని మరొకటి వికర్షించుకొను

отта́лкивающий అసహ్యకరమైన

отта́скивать, оттащи́ть (*вн.*): ~ в сто́рону పక్కకు లాగు

отта́чивать, отточи́ть (*вн.*) **1.** పదును పెట్టు, వాడి చేయు, సానపట్టు **2.** *перен.* పదును పెట్టు, మెరుగు పరచు

оттащи́ть *сов. см.* отта́скивать

оття́ять *сов. см.* отта́ивать

оттени́ть *сов. см.* оттеня́ть

отте́нок *м* **1.** ఛాయ **2.** *перен.* రకం, ఛాయ

оттеня́ть, оттени́ть (*вн.*) **1.** మరో రంగు వేయు **2.** *перен.* నొక్కిచెప్పు, వక్కాణించు

о́ттепель *ж* మంచుకరగడం

оттере́ть *сов. см.* оттира́ть

оттесни́ть *сов. см.* оттесня́ть

оттесня́ть, оттесни́ть (*вн.*) పక్కకు నెట్టు, వెనక్కు నెట్టు; పక్కకు నెట్టివేయు, వెనక్కు నెట్టివేయు

оттира́ть, оттере́ть (*вн.*; *удалять*) చెరిపివేయు

оттого́ *нареч.* (*тж.* ~ что) ఎందుకంటే

оттолкну́ть(ся) *сов. см.* отта́лкивать(ся)

оттопы́рива||ться, оттопы́риться *разг.* ఉబుకు, ఉబ్బు; у него́ ~ется карма́н అతని జేబు ఉబ్బి వుంది

оттопы́риться *сов. см.* оттопы́риваться

отторга́ть, отто́ргнуть (*вн.*) తోసిపుచ్చు, తోసివేయు

отто́ргнуть *сов. см.* отторга́ть

отторже́ние *с* తోసిపుచ్చడం

отто́ченный **1.** పదునుపెట్టిన, వాడియైన, పదును పెట్టబడిన **2.** *перен.* మెరుగుపరచుకున్న; ~ стиль సునిశితమైన శైలి

отточи́ть *сов. см.* отта́чивать

отту́да *нареч.* అక్కడనుంచి, అక్కడనుండి

оття́гивать, оттяну́ть (*вн.*) **1.** (*отодвигать*) పక్కకు లాగివేయు **2.** *перен.* వాయిదా వేయు, జాగు (కాలవిలంబం) చేయు

оття́жка *ж разг.* (*отсрочка*) వాయిదా, కాలయాపనం, జాగు

оттяну́ть *сов. см.* оття́гивать

отупе́ть *сов. см.* тупе́ть 2

отутю́живать, отутю́жить (*вн.*) ఇస్త్రీ చేయు

отутю́жить *сов. см.* отутю́живать

отуча́ть, отучи́ть (*вн.* от *рд.*; *вн.* + *инф.*) అలవాటు మాన్పించు (పోగొట్టు), అలవాటునుంచి తప్పించు

отуча́ться, отучи́ться (от *рд.* или *инф.*) మానుకొను; (నుంచి) తప్పించుకొను, బయటపడు; మానివేయు; ~ от дурно́й привы́чки చెడ్డ అలవాటు మానుకొను; отучи́ться кури́ть సిగరెట్లు కాల్చడం మానివేయు

отучи́ть(ся) *сов. см.* отуча́ть(ся)

отхлебну́ть *сов. см.* отхлёбывать

отхлёбывать, отхлебну́ть *разг.* (*вн.*) చప్పరించు, గుటకల్లో తాగు

отхлеста́ть *сов. разг.* (*вн.*) కొరడాతో కొట్టు

отхлы́нуть *сов.* **1.** వెనక్కి తగ్గు (వేయు, పోవు) **2.** *перен.* (*о толпе*) వెనక్కి తగ్గు (జంకు)

отхо́д *м* **1.** (*отправление*) వెళ్లిపోవడం, బయల్దేరడం **2.** *воен.* తిరోగమనం, ఉపసంహరణ

отходи́ть I, отойти́ **1.**: ~ в сто́рону పక్కకు పోవు (తప్పుకొను); ~ от чего́-л. దేనిదగ్గరనుంచైనా పక్కకు (దూరంగా) వెళ్లు **2.** (*отбывать*) బయల్దేరిపోవు, కదలు **3.** *воен.* తిరోగమించు **4.** (от *рд.*; *отклоняться*) ఒరుగు, దారి మళ్లించుకొను, (నుంచి) నిష్క్రమించు, ఉపసంహరించుకొను, (కి) తిలాంజలి ఇచ్చు **5.** (от *рд.*; *отставать, отделяться*) వెనకబడు, వేరగు ◇ ~ в про́шлое కాల గర్భంలో కలిసిపోవు; не ~ от кого́-л. ఒకరిని అంటిపెట్టుకొను

отходи́ть II *сов. разг.* (*вн.*; *вылечить*) నయం చేయు, కుదుర్చు

отхо́дчивый తేలికగా శాంతించే

отхо́ды *мн.* రద్దు, తుక్కు

отцвести́ *сов. см.* отцвета́ть

отцвета́ть, отцвести́ వాడిపోవు

отцепи́ть(ся) *сов. см.* отцепля́ть(ся)

отцепля́ть, отцепи́ть (*вн.*) తీసివేయు

отцепля́ться, отцепи́ться తీసివేయబడు, వదిలిపోవు

отцо́вский తండ్రి (*принадлежащий отцу*); తండ్రి, పైతృక (*свойственный отцу*)

отцо́вство *с* పితృత్వం

отча́иваться, отча́яться నిరాశపడు, నిరాశ చెందు; ~ в успе́хе విజయంపట్ల ఆశకోల్పోవు

отча́ливать, отча́лить రేవునుంచి (ఒడ్డునుంచి) బయల్దేరు

отча́лить *сов. см.* отча́ливать

отча́сти *нареч.* కొంతవరకు, కొంత మట్టుకు

отча́яни||е *с* నిరాశ, నిరుత్సాహం, నిస్పృహ; приводи́ть в ~е నిరుత్సాహపరచు; приходи́ть в ~е నిరాశ

పడు; я в ~и నేను నిరాశతో వున్నాను, నేను నిరాశ చెందాను

отча́янн||ый 1. ఆశలేని, నిరాశయైన 2. *разг.* (*безвыходный, очень тяжёлый*) వేరే దారిలేని, అతి కష్టమైన 3. *разг.* (*безрассудно смелый*) అన్నింటికీ తెగించిన 4. *разг.* (*чрезвычайно сильный*) భీషణ; ~ая борьба́ భీషణమైన పోరాటం

отча́яться *сов. см.* отча́иваться

отчего́ *нареч.* ఎందువల్ల, ఎందుచేత, ఎందువలన; вот ~ అందువల్ల, అందువలన, అందుచేత; не зна́ю, ~ он не пришёл అతను ఎందుకు రాలేదో నాకు తెలియదు

отчего́-либо *нареч.* ఎందువల్లనైనా, ఎందుచేతనైనా, ఏదో ఒక కారణం మూలంగా

отчего́-нибудь *нареч. см.* отчего́-либо

отчего́-то *нареч. см.* отчего́-либо

о́тчество *с* పైతృక నామం

отчёт *м* 1. (*напр. о работе*) రిపోర్టు, నివేదిక 2. (*объяснение*) తెలియజేయడం, వివరణ; дава́ть ~ кому́-л. в чём-л. ఒకరికి సంజాయిషీ చెప్పుకొను ◇ отдава́ть себе́ ~ అర్థం చేసుకొను, తెలుసుకొను

отчётливый స్పష్టమైన

отчётно-вы́борн||ый: ~ое собра́ние ఎన్నికల సమావేశం

отчётный: ~ год సమీక్షిస్తున్న (పరిశీలనలో వున్న) సంవత్సరం; ~ докла́д ఎన్నికల నివేదిక; за ~ пери́од సమీక్షిస్తున్న కాలంలో

отчи́зна *ж* మాతృదేశం, స్వదేశం, మాతృ భూమి

о́тчим *м* సవతి తండ్రి

отчисле́ни||е *с* 1. (*вычет*) తీసివేత; తగ్గింపు మొత్తం (*сумма*) 2.: ~я *мн.* (*ассигнования*) కేటాయింపు 3. (*исключение, увольнение*) బర్తరఫ్, తొలగింపు, డిస్మిసల్; ~е студе́нта విద్యార్థి తొలగింపు

отчи́слить *сов. см.* отчисля́ть

отчисля́ть, отчи́слить (*вн.*) 1. (*удерживать*) తీసివేయు 2. (*исключать, увольнять*) బర్తరఫ్ (డిస్మిస్) చేయు, తీసివేయు

отчи́стить(ся) *сов. см.* отчища́ть(ся)

отчита́ть(ся) *сов. см.* отчи́тывать(ся)

отчи́тывать, отчита́ть *разг.* (*вн.*) చీవాట్లు పెట్టు

отчи́тываться, отчита́ться రిపోర్టునిచ్చు, నివేదిక ఇచ్చు, నివేదించు; ~ перед ке́м-л. ఒకరికి నివేదించు

отчища́ть, отчи́стить (*вн.*) శుభ్రపరచు, మురికి పోగొట్టు; ~ пятно́ మరక పోగొట్టు

отчища́ться, отчи́ститься మరక (మురికి) పోవు

отчужда́ть *несов. юр.* (*вн.*) తీసివేయు

отчужде́ние *с* 1. (*отчуждённость*) దూరం చేసుకోవడం 2. *юр.* తీసివేయడం

отчуждённый 1. నిర్లక్ష్యమైన; ~ взгляд నిర్లక్ష్యమైన చూపు 2. *юр.* తీసివేయబడిన

отшатну́ться *сов. см.* отша́тываться

отша́тываться, отшатну́ться (от *рд.*) 1. వెనక్కి తూలు (తగ్గు) 2. *перен. разг.* పెడముఖం పెట్టు

отшвы́ривать, отшвырну́ть *разг.* (*вн.*) తోసివేయు, విసిరివేయు

отшвырну́ть *сов. см.* отшвы́ривать

отше́льник *м* 1. సన్యాసి, తపసి 2. *перен.* ముక్కుమూసుకుని కూర్చునేవాడు

отши́б *м*: жить на ~е ఏకాకిగా జీవించు; дом стоя́л на ~е ఇల్లు గ్రామం చివర ఒంటిగా వుంది

отшлёпать *сов. разг.* (*вн.*) చరుచు, ఛెళ్ళుమనిపించు

отшлифова́ть *сов. см.* отшлифо́вывать *и* шлифова́ть

отшлифо́вывать, отшлифова́ть (*вн.*) 1. సాన బట్టు, పాలిష్ పెట్టు 2. *перен.* మెరుగుపెట్టు

отшути́ться *сов. см.* отшу́чиваться

отшу́чиваться, отшути́ться చలోక్తితో విషయాన్ని దాటవేయు

отщепе́нец *м* పరిత్యక్తుడు, వెలివేయబడినవాడు

отщепи́ть(ся) *сов. см.* отщепля́ть(ся)

отщепля́ть, отщепи́ть (*вн.*) పేడు తీయు, ఊడదీయు

отщепля́ться, отщепи́ться పేడు ఊడిపోవు

отщипну́ть *сов. см.* отщи́пывать

отщи́пывать, отщипну́ть (*вн.*) తుంచు

отъе́зд *м* వెళ్లిపోవడం, పోక, బయల్దేరడం; ~ на ро́дину స్వదేశ పయనం; ~ в Москву́ మాస్కో పయనం

отъезжа́ть, отъе́хать బయల్దేరు, వెళ్లిపోవు; ~ на ро́дину స్వదేశానికి వెళ్లిపోవు

отъезжа́ющий వెళ్లేవాడు

отъе́хать *сов. см.* отъезжа́ть

отъя́вленный శుద్ధ, పరమ

отыгра́ть(ся) *сов. см.* оты́грывать(ся)

оты́грывать, отыгра́ть (*вн.*; *проигранное*) తిరిగి గెలుచు; ~ три очка́ పోగొట్టుకున్న మూడు పాయింట్లు తిరిగి గెలుచు

отыгрываться, **отыграться** (*отыгрывать проигранное*) తిరిగి గెలుచుకొను

отыскать(ся) *сов. см.* отыскивать(ся)

отыскивать, **отыскать** (*вн.*) వెదికి పట్టుకొను

отыскиваться, **отыскаться** బయటపడు, కనిపించు, దొరుకు

отягчать, **отягчить** (*вн.*) మరింత పెంచు, తీవ్ర తరం చేయు; ~ вину నేరాన్ని మరింత పెంచు

отягчить *сов. см.* отягчать

офицер *м* ఆఫీసరు

офицерск||ий ఆఫీసరు; ~ое звание ఆఫీసరు హోదా

официальный 1. అధికార[యుతమైన], అధికారిక; ~ представитель అధికార ప్రతినిధి 2. (*с соблюдением всех формальностей*) లాంఛనప్రాయమైన

официант *м* వెయిటరు, సర్వరు

официантка *ж* వెయిట్రెస్, సర్వరు

оформить(ся) *сов. см.* оформлять(ся)

оформление *с* 1. (*придание формы*) రూపొందించడం, ఆకారాన్ని తీర్చిదిద్దడం 2. (*придание законной силы*) లాంఛనాలన్నీ పూర్తిచేయడం 3. (*внешний вид*) డిజైన్ చేయడం (*спектакля, книги*); అలంకరణ (*витрины*)

оформлять, **оформить** (*вн.*) 1. (*придавать законченную форму*) ఆకారం ఇచ్చు 2. (*узаконивать*) అధికారికంగా నమోదు చేయు, లాంఛనప్రాయంగా రిజిస్టరు చేయు, చట్టబద్ధం చేయు 3. (*зачислять куда-л.*) లాంఛనాలను పూర్తిచేయు (నెరవేర్చు); ~ на работу ఉద్యోగ నియామక లాంఛనాలను పూర్తిచేయు

оформляться, **оформиться** 1. (*принимать форму*) రూపుదాల్చు 2.: ~ на работу పనిలో చేరడానికి లాంఛనాలు పూర్తిచేయు

ох *межд.* అయ్యో, అమ్మో

охаивать, **охаять** *разг.* (*вн.*) దూషించు, దుయ్యబట్టు

охапк||а *ж* రెండు చేతుల నిండా; ~а дров కట్టెల మోపు; ~а сена గడ్డి బొద్దు ◇ брать в ~у వాటేసుకొను

охарактеризовать *сов. см.* характеризовать 1

охать, **охнуть** మూలుగు, అయ్యో అను

охаять *сов. см.* охаивать

охватить *сов. см.* охватывать

охватывать, **охватить** (*вн.*) 1. (*обхватывать*) రెండు చేతులతో చుట్టుకొను (పట్టుకొను) 2. *перен.* (*о чувствах*) ఆవరించు, ఆవహించు; его охватил страх అతన్ని భయం ఆవహించింది 3. *перен.* (*окутывать*) చుట్టుముట్టు; пламя охватило здание జ్వాల ఇంటిని చుట్టుముట్టింది 4. (*распространяться*) వ్యాపించు; забастовка охватила всю страну సమ్మె దేశమంతటా వ్యాపించింది

охладевать, **охладеть** (к *дт.*) చల్లబడు, ఆసక్తి కోల్పోవు; ~ к кому-л. ఒకరిమీద ప్రేమ కోల్పోవు; ~ к чему-л. దేనిపట్లనైనా ఉత్సాహం చల్లబడు

охладеть *сов. см.* охладевать

охладить(ся) *сов. см.* охлаждать(ся)

охлаждать, **охладить** (*вн.*) 1. చల్లబరచు, చల్లార్చు 2. *перен.* నీళ్లు (చన్నీళ్లు) చల్లు

охлаждаться, **охладиться** చల్లబడు

охлаждение *с* 1. చల్లార్చడం, చల్లబరచడం, చల్లబడడం 2. *перен.* నిరుత్సాహం, శ్రద్ధాసక్తులు పోవడం, ఆసక్తి కోల్పోవడం

охнуть *сов. см.* охать

охот||а I *ж* వేట; ~а на медведя ఎలుగుబంటి వేట ◇ на ~у ехать — собак кормить *посл.* ≅వర్షం వచ్చినప్పుడు గొడుగు గురించి ఆలోచించు

охот||а II *ж* కోరిక, ఇచ్ఛ, ఇష్టం; с ~ой ఇష్టంతో, ఇష్టంగా; по своей ~е ఇచ్ఛికంగా; отбить у кого-л. ~у ఒకరి రోగం వదుల్చు (వదలగొట్టు); у меня нет ~ы писать письмо నాకు ఉత్తరం రాయాలని లేదు, ఉత్తరం రాయడం నాకిష్టం లేదు

охотиться *несов.* 1. (на *вн.*) వేటాడు 2. *перен.* (за *тв.*; *стараться поймать кого-л.*) వేటాడు 3. *перен. разг.* (за *тв.*; *стараться раздобыть*) వేటాడు

охотник I *м* వేటగాడు

охотник II *м* ఇష్టపడేవాడు; он ~ попеть песни పాటలంటే పడిచచ్చిపోతాడు; он ~ до... అతనికి... అంటే చాలా ఇష్టం

охотнич||ий వేట; ~ья собака వేట కుక్క; ~ье ружьё వేట తుపాకి

охотно *нареч.* ఇచ్ఛికంగా, ఇష్టంతో; я ~ пойду నేను సంతోషంగా వెళ్తాను

охра *ж* రంగు (జేగురు) మట్టి, పచ్చసుద్ద

охран||а *ж* 1. రక్షణ, రక్షించడం, కాపాడటం; ~а границ ఎల్లలు కాపాడటం, సరిహద్దుల రక్షణ; ~а труда శ్రమ రక్షణ; находиться под ~ой రక్షణకింద వుండు 2. (*стража*) రక్ష, కావలి; выставлять ~у కాపువుంచు

охранéние *с* 1. (*действие*) రక్షణ, పరిరక్షించడం, కాపు[కాయడం] 2. *воен.* రక్షణ, పరిరక్షణ; боевóе ~ సైనిక ఔట్‌పోస్టు

охранúть *сов. см.* охранять

охрáнник *м* కావలి, రక్షకుడు, అంగరక్షకుడు

охрáнн||ый రక్షణ, కాపాడే, రక్షణకు సంబంధించిన; ~ая грáмота హామీ పత్రం

охранять, охранúть (*вн.*) రక్షించు, కాపాడు, పరిరక్షించుకొను

охрúпнуть *сов.* గొంతు బొంగురుపోవు, గొంతు రాసుకొను

охрúпший బొంగురు[పోయిన]

охромéть *сов. разг.* కుంటి అగు

оцарáпать *сов.* (*вн.*) గీరు, గోకు, రక్కు

оцарáпаться *сов.* గీరుకొను, గీక్కొను, రక్కుకొను

оцéнивать, оценúть (*вн.*) 1. వెల నిశ్చయించు (నిర్ణయించు), అంచనా కట్టు (వేయు); ~ в дéсять рублéй పది రూబుళ్ల వెలను నిశ్చయించు (నిర్ణయించు) 2. (*составлять представление, определять значение*) అంచనా వేయు (కట్టు) 3. *перен.* (*признавать достоинства*) గుర్తించు

оценúть *сов. см.* оцéнивать

оцéнка *ж* 1. (*действие*) అంచనా 2. (*мнение, суждение*) అభిప్రాయం 3. (*отметка*) మార్కు

оцéнщик *м* వెల నిశ్చయించేవాడు, వెల నిర్ణయించేవాడు

оцепенéлый మ్రాన్పడిన, కొయ్యబారిన, విభ్రాంతుడైన

оцепенéние *с* మ్రాన్పడడం, విభ్రాంతి

оцепенéть *сов. см.* цепенéть

оцепúть *сов. см.* оцеплять

оцеплять, оцепúть (*вн.*) చుట్టుముట్టు, ఆవరించు

очáг *м* 1. (*для огня*) పొయ్యి 2. *перен.* వ్యాపించిన ప్రాంతం; ~ инфéкции అంటువ్యాధి వ్యాపించిన ప్రాంతం; ~ войны యుద్ధ ఆలవాలం ◇ домáшний ~ కుంపటి

очаровáние *с* అందం, సౌందర్యం, మనోహరత్వం

очаровáтельный అందమైన, సుందరమైన, మనోహరమైన

очаровáть *сов. см.* очарóвывать

очарóвывать, очаровáть (*вн.*) మోహింపజేయు, సమ్మోహితమొనర్చు, ముగ్ధులను చేయు

очевúдец *м* కళ్లారా (స్వయంగా) చూసినవాడు, ప్రత్యక్ష సాక్షి

очевúдно 1. *безл. в знач. сказ.*: это ~ ఇది స్పష్టం, ఇది స్వయంవిదితం 2. *в знач. вводн. сл.* బహుశా; он, ~, не придёт అతను వచ్చేటట్టు లేదు

очевúдный స్పష్టమైన, తేటతెల్లమైన, స్వయంవ్యక్తమైన

óчень *нареч.* చాలా, మిక్కిలి, మహా, ఎంతో, అతి; ~ бéдный నిరుపేద; ~ быстро అతి త్వరగా, శరవేగంతో; мне это ~ нрáвится ఇది నాకు ఎంతో (చాలా, మహా) ఇష్టం; ~ старáться గట్టిగా ప్రయత్నించు; ~ трýдно మహా కష్టం

очереднóй 1. (*ближайший на очереди*) వచ్చే, రాబోయే 2. (*следующий по порядку*) తరువాతి, వరుస క్రమం (వారీ); ~ съезд వరుసవారీ మహాసభ 3. (*повторяющийся*) మామూలు

очерёдность *ж* వరుస క్రమం, వరుస

óчеред||ь *ж* 1. వంతు; по ~и, в порядке ~и వంతు ప్రకారం; ~ь за вáми, вáша ~ь ఇప్పుడిక [పని] మీ వంతు 2. (*группа людей*) వరుస, క్యూ; стоять в ~и క్యూలో నిలబడు 3. *воен.* ఒక రౌండు కాల్పులు ◇ в пéрвую ~ь ముందుగా, ప్రప్రథమంగా; мы в свою ~ь మా వంతుకు మేము; стоять на ~и а) (*напр. о проблеме*) ప్రాధాన్య క్రమంలో వుండు б) (*для получения чего-л.*) వరుసలో ఉండు

óчерк *м лит.* వ్యాసం, స్కెచ్, గల్పిక

очернúть *сов. см.* чернúть

очерствéть *сов. см.* черствéть 2

очертáния *мн.* (*ед.* очертáние *с*) బాహ్య రూపం, ఆకారం

очинúть *сов. см.* чинúть 2

очúстить(ся) *сов. см.* очищáть(ся)

очúстк||а *ж* శుద్ధి ◇ для ~и сóвести మనశ్శాంతి కోసం

очúстки *мн.* తొక్కలు

очищáть, очúстить (*вн.*) 1. (*удалять грязь*) శుభ్రపరచు, శుభ్రం (శుద్ధి) చేయు 2. (*от примесей*) పరిశుభ్రం చేయు 3. (*снимать кожуру*) తొక్కలు (తోలు) వలుచు 4. *перен.* ప్రక్షాళనం చేయు

очищáться, очúститься 1. (*от примесей*) పరిశుభ్రమగు, పరిశుభ్రం చేయబడు 2. (*освобождаться*) నిర్ముక్తమగు; рекá очúстилась ото льдá నది హిమ నిర్ముక్తమైంది

очкú *мн.* కళ్లజోడు, కళ్లద్దాలు, సులోచనాలు; надевáть ~ కళ్లజోడు పెట్టుకొను; носúть ~ కళ్లజోడు ధరించు

очкó *с* 1. ఒకు (*на картах*); పంచ (*на костях*) 2. (*в состязаниях, играх*) పాయింటు ◇ дать нé-

сколько ~в вперёд (దేనిలోనైనా) అధిగమించు, ఒకరి కంటే ముందు ఉండు

очковтира́тельство *с разг.* మభ్యపెట్టడం, కళ్ళు తుడవడం, కళ్లనీళ్లు తుడవడం

очну́ться *сов.* 1. (*проснуться*) మేల్కొను 2. (*прийти в сознание*) స్పృహలోకి వచ్చు, తేరుకొను

о́чн||ый: де́лать ~ую ста́вку సమక్షంలో నిల బెట్టడం

очути́||ться *сов.*: как я здесь ~лся? ఇదేమిటి ఇక్కడికి వచ్చాను?, నేనిక్కడికి ఎలా వచ్చాను?; как он здесь ~лся? అతను ఇక్కడ ఉండటం ఎలా తటస్థించింది?

оше́йник *м* మెడపట్టీ; соба́чий ~ కుక్క మెడపట్టీ

ошеломи́ть *сов. см.* ошеломля́ть

ошеломля́ть, ошеломи́ть (*вн.*) అదరగొట్టు, స్తంభింపజేయు, గాభరాపడజేయు, దిగ్భ్రాంతపరచు

ошеломля́ющий స్తంభింపజేసే, దిగ్భ్రాంతపరచే, అదరగొట్టే

ошельмова́ть *сов. см.* шельмова́ть

ошиба́ться, ошиби́ться పొరపడు, భ్రమపడు, పొరపాటుపడు

ошиби́ться *сов. см.* ошиба́ться

оши́бк||а *ж* తప్పు, పొరపాటు, భ్రమ; признава́ть свои ~и తన పొరపాట్లను అంగీకరించు; исправля́ть свои ~и తన తప్పులు తాను దిద్దుకొను; по ~е పొరపాటున

оши́бочн||ый తప్పుడు, పొరపాటు; счита́ть ~м తప్పుపట్టు

ошпа́ривать, ошпа́рить *разг.* (*вн.*) 1. (*обдава́ть кипятком*) సలసలకాగిన నీళ్ళు పోయు 2. (*обжигать*) సలసల కాగిన నీళ్లతో కాల్చు

ошпа́риваться, ошпа́риться సలసల కాగిన నీళ్లతో కాల్చుకొను

ошпа́рить(ся) *сов. см.* ошпа́ривать(ся)

оштрафова́ть *сов. см.* штрафова́ть

оштукату́рить *сов. см.* штукату́рить

ощени́ться *сов. см.* щени́ться

ощети́ни||ваться, ощети́ниться నిక్కబొడుచుకొను; соба́ка ~лась కుక్క నిక్కబొడుచుకుంది

ощети́ниться *сов. см.* ощети́ниваться

ощипа́ть *сов. см.* общи́пывать

ощи́пывать *несов. см.* общи́пывать

ощу́пать *сов. см.* ощу́пывать

ощу́пывать, ощу́пать (*вн.*) తడుము, తడువు

о́щупь *ж*: на ~ తడుముకుంటూ, తడుముకుని

о́щупью *нареч.* తడువులాడుతూ, తడుముకుంటూ; иска́ть ~ తడుముకుంటూ (తడువులాడుతూ) వెతుకు; пробира́ться (идти́) ~ తడుముకుని ముందుకు నడుచు, తడుముకుంటూ వెళ్ళు

ощути́мый *см.* ощути́тельный

ощути́тельный 1. ఇంద్రియ గ్రాహ్యమైన 2. *перен.* గణనీయమైన

ощути́ть *сов. см.* ощуща́ть

ощуща́ть, ощути́ть (*вн.*) స్పృశించి తెలుసుకొను, స్పర్శమూలాన గ్రహించు, అనుభూతి పొందు; ~ ра́дость సంతోషానుభూతి పొందు

ощуща́ться *несов.* గ్రహించబడు, గమనింపబడు

ощуще́ние *с* 1. ఇంద్రియానుభూతి; зри́тельное ~ నేత్రానుభూతి 2. (*чувство*) అనుభూతి; ~ стра́ха భయానుభూతి

П

па *с нескл.* స్టెప్

павильо́н *м* 1. (*лёгкая постройка*) మండపం 2. (*для киносъёмок*) ఫిల్మ్ స్టూడియో

павли́н *м* నెమలి, నీలకంఠం

па́водок *м* వరద

па́вшие *мн. высок.* నేలకొరిగినవాళ్ళు, మృతవీరులు

па́года *ж* పగోడా

па́губн||ый నాశకరమైన, వినాశకరమైన; ~ое влия́ние ఉపద్రవకరమైన ప్రభావం

па́даль *ж собир.* కళేబరం

па́да||ть 1. *сов.* упа́сть [కింద, నేల, చేతులు జారి] పడు, పడిపోవు; ~ть из рук చేతులుజారి పడిపోవు; ~ть на коле́ни మోకాళ్లమీద పడు; ~ть от уста́лости చతికిలబడు 2. *тк. несов.* (*об атмосферных осадках*) పడు, కురియు 3. *сов.* упа́сть తగ్గు, పడిపోవు (*уменьшаться*); సడలింపబడు (*ослабевать*); це́ны ~ют ధరలు తగ్గుతాయి (పడిపోతాయి) 4. *тк. несов.* (*о листве*) రాలు, రాలిపోవు 5. *сов.* пасть (*о скоте*) చచ్చు, చచ్చిపోవు ◇ ~ть ду́хом కుంగిపోవు; настрое́ние упа́ло ఉత్సాహం నీరుకారిపోయింది

паде́ж *м грам.* విభక్తి, కారకం

падёж *м* పశు నష్టం

паде́ние *с* 1. పడడం, పాతం 2. (*снижение*) తగ్గుదల; ~ цен ధరల తగ్గుదల 3. (*моральное*) పతనం,

దిగజారడం 4. (*правительства и т.п.*) పతనం; ~ импе́рии సామ్రాజ్య పతనం

па́дкий: ~ на де́ньги డబ్బుకోసం అత్యాశగల, ధన వ్యామోహంగల; ~ на лесть పొగడ్తలపట్ల వ్యామోహంగల

па́дчерица *ж* సవతి కూతురు

па́дш||ий పతిత; ~ая же́нщина పతిత స్త్రీ

паёк *м* రేషన్

па́зух||а *ж* 1.: за ~ой చొక్కా లోపల; класть за ~у చొక్కా లోపలకి పెట్టుకొను 2. *анат.* తొర; ло́бные ~и నొసటి లోపలి తొరలు

пай *м* వాటా, పాలు

па́йщик *м* షేరుహోల్డరు, వాటాదారు

паке́т *м* 1. (*свёрток*) పాకెట్టు 2. (*бумажный мешок*) కాగితం సంచి 3. (*конверт с официально-деловым письмом*) కవరు, లేఖ ◇ индивидуа́льный ~ ఫస్ట్ ఎయిడ్ పాకెట్టు

пакиста́нец *м* పాకిస్తానీ, పాకిస్తాన్ దేశస్థుడు

пакиста́нский పాకిస్తాన్

па́кля *ж* పీచు

па́костить *разг.* 1. *сов.* запа́костить, испа́костить (*вн.*; *пачкать*) మురికి చేయు 2. *сов.* испа́костить (*вн.*; *портить*) పాడు చేయు 3. *сов.* напа́костить (*дт.*; *вредить*) వెనక గోతులు తవ్వు; ~ кому́-л. ఒకరి వెనక గోతులు తవ్వు

па́кост||ь *ж разг.* 1. (*что-л. мерзкое*) గలీజు 2. (*гадкий поступок*) చెడు (చెడ్డ) పని; де́лать ~и кому́-л. ఒకరికి చెడు [పని] చేయు

пакт *м* సంధి; ~ о ненападе́нии నిర్యుద్ధ సంధి

пала́та *ж* 1. (*в больнице*) వార్డు 2. (*представительное учреждение*) సభ; ве́рхняя ~ ఎగువ సభ; ни́жняя ~ దిగువ సభ; Верхо́вный Сове́т СССР состои́т из двух пала́т సోవియట్ యూనియన్ సుప్రీమ్ సోవియట్ రెండు సభలతో కూడినది 3. (*учреждение*) మండలి; кни́жная ~ గ్రంథ మండలి; торго́вая ~ వాణిజ్య మండలి

пала́тк||а *ж* 1. గుడారం, డేరా, టెంటు; ста́вить ~у గుడారం వేయు 2. (*ларёк*) కొట్టు, బడ్డీ

пала́ч *м* ఉరితీతకాడు, వధకుడు, తలవరి

па́лец *м* వేలు, వ్రేలు; కాలివేలు (*на ноге*); безымя́нный ~ ఉంగరపు వేలు; большо́й ~ ఉంగుటం; బొటనవేలు (*на ноге*); сре́дний ~ నడిమి వేలు; указа́тельный ~ చూపుడు (జత్తన) వేలు ◇ ~ о ~ не уда́рить వేలు కదల్చక పోవు; выса́сывать из па́льца *разг.* గాలి పోగు చేసి రాయు (చెప్పు); его́ произведе́ния мо́жно пересчита́ть по па́льцам ఆయన రచనలు వేళ్లలెక్కకు మించవు; ему́ па́льца в рот не клади́ *разг.* నోట్లో వేలు పెడితే కొరకలేని అమాయకుడు కాడు; знать как свой пять па́льцев కరతలామలకంగా తెలియు (తెలుసుకొను), అరచేతిలోని ఉసిరికాయ వలె పూర్తిగా తెలియవచ్చు; обвести́ кого́-л. вокру́г па́льца *разг.* ఒకరిని తన చిటికెన వేలు చుట్టూ తిప్పు[కొను]; попа́сть па́льцем в не́бо *разг.* గురికి బారెడు దూరంగా కొట్టు; смотре́ть на что́-л. сквозь па́льцы చూడనట్లు ఊరుకొను

палиса́дник *м* ముందరి తోట

пали́тра *ж* 1. పాలెట్, రంగులు కలిపే ప్లేటు 2. *перен.* (*цветовая гамма*) రంగులు

пали́ть I 1. *сов.* опали́ть (*вн.*; *очищать огнём*) కాల్చు, కాల్చివేయు 2. *тж. несов.* (*о солнце*) [ఎండ] మండి పోవు

пали́ть II *несов. разг.* (*стрелять*) కాల్చు

па́лк||а *ж* కర్ర ◇ э́то ~а о двух конца́х దానికి రెండు వైపులా వాడి వుంది, దానికి రెండు వైపులా పదును వుంది; вставля́ть ~и в колёса పనిలో పుల్లలు పెట్టు; из-под ~и *разг.* బలవంతపు బ్రాహ్మణార్థంగా

пало́мник *м* యాత్రికుడు

пало́мничеств||о *с* యాత్ర; ме́сто ~а తీర్థరాజం; соверша́ть ~о యాత్ర చేయు

па́лочка *ж* 1. చిన్న కర్ర 2. *бакт.* బాసిలస్, క్రిమి ◇ волше́бная ~ మంత్ర దండం; дирижёрская ~ మ్యూజిక్ డైరెక్టర్ దండం

па́лочн||ый: ~ая дисципли́на దుడ్డుకర్ర క్రమశిక్షణ

па́луба *ж* డెక్

пальба́ *ж разг.* కాల్పులు

па́льма *ж* తాటి చెట్టు (మాను); коко́совая ~ కోకో చెట్టు; фи́никовая ~ ఈత (ఖర్జూర) చెట్టు ◇ ~ пе́рвенства ప్రథమ స్థానం

пальто́ *с нескл.* [ఓవర్]కోటు

паля́щ||ий: ~й зной మండు టెండ, నిప్పులు చెరిగే ఎండ; под ~м со́лнцем మండు టెండలో

памфле́т *м* పాంఫ్లెట్

памфлети́ст *м* పాంఫ్లెట్ రచయిత

па́мятка *ж* జ్ఞాపిక (*запись, перечень*); సూచికలు, గమనిక (*руководство*)

па́мятник *м* 1. స్మారక చిహ్నం, చారిత్రక కట్టడం 2. (*на кладбище*) గోరీ రాయి 3. (*произведение древней письменности*) సాహిత్య భండారం 4. *перен.*

(*напоминание, свидетельство*) సంస్మరణ చిహ్నం

пáмятн||ый 1. (*незабываемый*) మరపురాని, సంస్మరణీయ; ~ый день మరపురాని రోజు; ~ая встрéча మరపురాని సమావేశం 2. (*служащий для записей*) గమనిక; ~ая кни́жка నోటు బుక్కు

пáмят||ь *ж* 1. జ్ఞాపకం, జ్ఞాపకశక్తి, జ్ఞప్తి; плохáя ~ь జ్ఞాపకశక్తి బాగా లేకపోవడం; хорóшая ~ь మంచి జ్ఞాపకశక్తి; éсли мне не изменя́ет ~ь నాకు సరిగా జ్ఞాపకముంటే, నాకు జ్ఞాపకమున్నంతవరకు 2. (*воспоминание*) స్మృతి, సంస్మరణ, జ్ఞాపకం; вéчер ~и писáтеля రచయిత సంస్మరణ సభ; дари́ть на ~ь జ్ఞాపకార్థం[గా] ఇచ్చు; оставля́ть о себé дóбрую ~ь మధుర స్మృతులు విడిచిపోవు ◇ по ~и జ్ఞాపకం మీద (ఆధారపడి); по стáрой ~и అలవాటు ప్రకారం; быть без ~и а) (*без сознания*) స్మృతి తప్పిపోవు (కోల్పోవు) б) (*от кого-л.*) ఒకరిని పిచ్చిగా ప్రేమించు, ఒకరిపట్ల పిచ్చి ఇష్టం కలుగు; учи́ть на ~ь కంఠస్థంగా నేర్చుకొను; приходи́ть комý-л. на ~ь ఒకరికి జ్ఞప్తికి (జ్ఞాపకం) వచ్చు

панáма *ж* (*шляпа*) పనామా [టోపీ]

панéль *ж* 1. (*тротуар*) పేవ్‌మెంటు, కాలిబాట 2. (*обшивка стен*) పానెల్ 3. (*строительная*) పానెల్

панéльный: ~ дом పానెల్ భవనం

панибрáтский *разг.* అతి చనువు [తీసుకునే]

панибрáтство *с разг.* అతి చనువు

пáник||а *ж* భయాందోళన, భీతావహం; впадáть в ~у భయాందోళితుడగు, భయభీతుడగు; вызывáть ~у భయాందోళనలు రేకెత్తించు (కలిగించు)

паникёр *м* భీతావహం కలిగించేవాడు (*распространяющий панику*); సులభంగా భయాందోళన పడేవాడు (*легко поддающийся панике*)

панихи́да *ж*: граждáнская ~ లౌకిక కర్మకాండ

пани́ческий భీతావహ; ~ страх భీతావహం, భయోత్పాతం

панорáма *ж* 1. [విశాల] దృశ్యం; отсю́да открывáется прекрáсная ~ гóрода ఇక్కడనుంచి నగరపు అద్భుత దృశ్యం కళ్లముందు పరుచుకొంటోంది 2. (*картина*) చిత్రం

пансиóн *м* 1. (*полное содержание*): жить на пóлном ~е у когó-л. ఒకరి ఇంట్లో వసతి భోజన సదుపాయాలు పొందు 2. (*закрытое учебное заведение*) బోర్డింగ్ స్కూలు

пансионáт *м* (*гостиница*) హాలిడే హోటల్

панталóны *мн.* 1. *уст.* (*брюки*) పాంట్, ట్రౌజరు 2. (*женские*) స్త్రీల డ్రాయరు

пантéра *ж* చిరుత పులి

пантоми́м||а *ж* మూకాభినయ ప్రదర్శన; игрáть ~у మూకాభినయం చేయు

пáнцирь *м в разн. знач.* కవచం

пáпа I *м разг.* (*отец*) నాన్న

пáпа II *м* (*глава католической церкви*) పోప్

папáха *ж* పపాహా (కకేషియన్ బొచ్చు టోపీ)

папáша *м разг.* 1. *см.* пáпа I; 2. (*обращение*) అయ్యగారూ

папирóса *ж* సిగరెట్టు; пáчка папирóс సిగరెట్ పాకెట్

папирóсн||ый సిగరెట్ ◇ ~ая бумáга ఉల్లిపొర కాగితం

папи́рус *м* భూర్జపత్రం

пáпка *ж* ఫైలు, కాగితాల కేసు

пáпоротник *м* ఫెర్న్

пар *м* ఆవిరి ◇ на всех ~áх శరవేగంతో

пáра *ж* 1. జత; ~ боти́нок జత బూట్లు 2. (*двое*) జంట; влюблённая ~ ప్రేమ జంట; супрýжеская ~ దంపతి; танцýющие пáры డాన్సింగ్ జంటలు 3. (*мужской костюм*) సూటు 4. *разг.* (*две штуки чего-л.*) రెండు; ~ я́блок రెండు ఆపిల్సు ◇ ~ пустякóв *разг.* చిటికెలో పని; два сапогá ~ *погов.* దొందూదొందే బాపతు వాళ్లు; он ей не ~ అతను ఆమెకు సరైన జోడు కాదు

парáбола *ж мат.* పరావలయం

парáграф *м* పేరగ్రాఫ్

парáд *м* పెరేడ్, కవాతు; воéнный ~ మిలిటరీ (సైనిక) పెరేడ్ (కవాతు); принимáть ~ సైనిక వందనం స్వీకరించు ◇ в пóлном ~е పూర్తి దుస్తుల్లో, ముస్తాబులో, ముచ్చటైన దుస్తుల్లో [వుండు]

парáдное *с* ముంగిలి

парáдн||ый 1. పండగ; ~ый костю́м పండగ సూటు; ~ая фóрма పూర్తి యూనిఫారమ్ 2. (*главный*): ~ый вход (подъéзд) సింహద్వారం 3. (*торжественный, пышный*) గేలా; ~ый спектáкль (концéрт) గేలా ప్రదర్శన; имéть ~ый вид ముచ్చటగా కనబడు

парадóкс *м* విరోధాభాస, వైపరీత్యం

парадоксáльный విపరీతమైన, విరోధాభాసప్రాయమైన

парази́т *м* 1. *биол.* పరాన్న జీవి (భుక్కు) 2. *перен.* పరాన్నభుక్కు, పరరక్తోప జీవి

паразити́зм *м* పరరక్త్ప (పరాన్న) జీవనం

паразити́ческий పరాన్నభుక్కులైన; ~ óбраз жи́зни జలగలాంటి బతుకు

парализо́ванн||ый 1. పక్షవాతం వచ్చిన, పక్షవాతంతో పడిపోయిన; ~ая рука́ పక్షవాతంతో పడిపోయిన (చచ్చు బడిన) చెయ్యి 2. *перен.* స్తంభించిపోయిన

парализова́||ть *несов. и сов.* (*вн.*) 1. పడిపోవు, (కి) పక్షవాతం వచ్చు; ~ло ру́ку చేతికి పక్షవాతం వచ్చింది, చేయి పడిపోయింది 2. *перен.* స్తంభింపజేయు

парали́тик *м* పక్షవాతం వచ్చినవాడు, పక్షవాత రోగి

парали́ч *м* పక్షవాతం, పక్షవాయువు; разби́тый параличо́м పక్షవాతం వచ్చినవాడు

параллели́зм *м* 1. *мат.* సమాంతరత 2. (*совпадение, повторение*) సారూప్యత

параллелогра́мм *м мат.* సమాంతర చతుర్భుజం, సమకోణ చతురస్రం

паралле́ль *ж* 1. *мат.* సమాంతర రేఖ 2. *геогр.* అక్షం 3. *перен.* సామ్యం తెచ్చు; проводи́ть ~ ме́жду че́м-л. వేటి మధ్య అయినా సామ్యం తెచ్చు

паралле́льно *нареч.* 1. *мат.* సమాంతరాల్లో 2. *перен.* (*одновременно*) అదే సమయంలో

паралле́льн||ый 1. *мат.* సమాంతర; ~ая ли́ния సమాంతర రేఖ 2. *перен.* (*одновременный*) ఏక కాలంలో 3. *перен.* (*сходный*) సమానమైన

па́рами *нареч.* జంట జంటలుగా, జంటల్లో

паранджа́ *ж* మేలిముసుగు

парапе́т *м* పిట్టగోడ

парафи́н *м* పేరఫిన్

парафи́новый పేరఫిన్

парашю́т *м* పేరషూట్, గాలి గుమ్మటం; пры́гать с ~ом పేరషూట్‌తో దిగు

парашюти́ст *м* పేరషూట్‌తో దిగేవాడు, పేరషూటిస్టు

парашю́тный పేరషూట్; ~ деса́нт పేరషూటిస్టుల దళం; ~ спорт పేరషూట్ క్రీడ

па́рен||ый ఆవిరిమీద ఉడకబెట్టిన ◇ дешéвле ~ой ре́пы చిల్లి గవ్వంత చౌక

па́рень *м разг.* అతగాడు, వాడు

пари́ *с нескл.* పందెం; держа́ть ~ на де́сять рубле́й పది రూబుళ్ళ పందెం కాయు (వేయు); держу́ ~, что... ...అని పందెం కాస్తున్నాను

пари́к *м* విగ్గు

парикма́хер *м* క్షురకుడు, మంగలివాడు (*мужской*); స్త్రీలకు హెయిర్ డ్రెసింగ్ చేసే మంగలి (*женский*)

парикма́херская *ж* క్షౌరశాల, మంగలిషాపు

пари́ровать *несов. и сов.* (*вн.*) 1. తిప్పికొట్టు; ~ уда́р దెబ్బ తిప్పికొట్టు 2. *перен.* తిప్పికొట్టు

парите́т *м* సమానత, సమానత్వం

парите́тны||й సమాన; на ~х нача́лах సమాన ప్రాతిపదికమీద

па́рит||ь *несов.* 1. (*вн.*; *варить на пару*) ఆవిరి మీద ఉడకబెట్టు 2. *безл.*: ~ ఉక్కగా వుంది

пари́ть *несов.* విహరించు, ఎగురు ◇ ~ в облака́х మబ్బుల్లో విహరించు

па́риться *несов.* 1. (*приготовляться на пару*) ఆవిరిమీద ఉడకబెట్టబడు 2. (*в бане*) ఆవిరి పట్టు (స్నానం చేయు)

парк *м* 1. పార్కు, ఉద్యానవనం; ~ культу́ры и о́тдыха సంస్కృతీ విశ్రాంతి పార్కు, వినోద పార్కు 2. (*место стоянки и ремонта*) పార్కు; трамва́йный ~ ట్రామ్‌ల పార్కు; тролле́йбусный ~ ట్రాలీ బస్సుల పార్కు 3. (*подвижной состав*): автомоби́льный ~ మోటారు వాహనాలు; тра́кторный ~ ట్రాక్టర్లు

парке́т *м* 1. *собир.* పార్కెట్; настила́ть ~ పార్కెట్ వేయు 2. (*пол*) పార్కెట్ నేల

парла́мент *м* పార్లమెంటు

парламентари́зм *м* పార్లమెంటరీ విధానం

парламента́рный పార్లమెంటరీ

парламентёр *м* యుద్ధ విరమణ దూత (పతాకధారి)

парла́ментск||ий పార్లమెంటు, పార్లమెంటరీ; ~ая делега́ция పార్లమెంటరీ ప్రతినిధివర్గం

парни́к *м* హాట్ బెడ్ (హౌస్)

парнико́вый హాట్ బెడ్ (హౌస్)లో పెంచిన

парно́||й: ~е молоко́ గుమ్మ పాలు; ~е мя́со తాజా మాంసం

па́рн||ый *в разн. знач.* జంట; జమిలి, జతగా వున్న (*расположенный парами*); ~ая гре́бля జంట తెడ్లవేత; ~ое ката́ние на конька́х జంట ఫిగర్ స్కేటింగ్; ~ые о́рганы *анат.* జమిలి అవయవాలు

паровóз *м* రైలు ఇంజన్

паровóзн||ый రైలు ఇంజన్; ~ое депó రైలు ఇంజన్ షెడ్

паровозоремо́нтный: ~ заво́д ఇంజన్ మరమ్మతు ఫాక్టరీ

паровозострои́тельный రైలు ఇంజన్ల నిర్మాణ

паров||о́й 1. ఆవిరి; ~а́я маши́на ఆవిరి యంత్రం;

~óе отопле́ние ఆవిరి హీటింగు 2. (*приготовленный на пару*) ఆవిరిమీద ఉడకబెట్టిన (తయారు చేసిన); ~ы́е котле́ты ఆవిరిమీద తయారు చేసిన కట్లెట్లు

пароди́йный పేరడీ, వికటానుకరణ, వ్యంగ్యానుకరణ

пароди́ровать *несов. и сов.* (*вн.*) హాస్యానుకరణ (వికటానుకరణ, పేరడీ) చేయు

паро́дия *ж* పరిహాసకృతి, వికటానుకరణ, పేరడీ

паро́ль *м* సంకేత (పెరోల్) పదం, సాంకేతిక శబ్దం

паро́м *м* పడవ, ఫెర్రీ

паро́мщик *м* పడవమనిషి, పడవ నడిపేవాడు

парообра́зный బాష్ప (ఆవిరి) రూపమైన

парохо́д *м* స్టీమరు, నౌక, ఓడ

парохо́дн||ый నౌక, ఓడ; ~ая прогу́лка నౌకా విహారం; ~ое сообще́ние నౌకా (ఓడ) రవాణా

па́рт||а *ж* బల్ల, డెస్కు, మేజా బల్ల ◇ сади́ться за ~у చదువు మొదలుపెట్టు

партбиле́т *м* (парти́йный биле́т) పార్టీ సభ్యత్వ కార్డు

партбюро́ *с нескл.* (парти́йное бюро́) పార్టీ కమిటీ (బ్యూరో)

партгрупо́рг *м* (руководи́тель партгру́ппы) పార్టీ బృందం (గ్రూపు) ఆర్గనైజరు (నాయకుడు)

парте́р *м* స్టేజిదగ్గర సీట్లు; ме́сто в ~е స్టేజి దగ్గర సీటు

партиза́н *м* గెరిల్లా, పార్టిజాన్

партиза́нск||ий గెరిల్లా; ~ий отря́д గెరిల్లా దళం; ~ая война́ గెరిల్లా యుద్ధం

парти́йность *ж* 1. (*принадлежность к партии*) పార్టీ సభ్యత్వం 2. (*в литературе, искусстве*) పాక్షికత, పార్టీ దృక్పథం, పార్టీతత్వం

парти́йн||ый 1. పార్టీ; ~ое собра́ние పార్టీ సభ 2. *в знач. сущ. м* పార్టీ సభ్యుడు

па́рти||я *ж* 1. పార్టీ, పక్షం; коммунисти́ческая ~я కమ్యూనిస్టు పార్టీ; оппозицио́нные ~и ప్రతిపక్షాలు; член ~и పార్టీ సభ్యుడు 2. (*группа, отряд*) బృందం, దళం 3. (*товара*) విడత సరుకులు, సరుకుల మొత్తం 4. (*в игре*) ఆట

партко́м *м* (парти́йный комите́т) పార్టీ కమిటీ

партнёр *м* పార్ట్నరు (*в игре, спорте*); భాగస్వామి, భాగస్తుడు, వాటాదారు (*в деле*)

парто́рг *м* (парти́йный организа́тор) పార్టీ ఆర్గనైజరు

парторганиза́ция *ж* (парти́йная организа́ция) పార్టీ శాఖ

партсобра́ние *с* (парти́йное собра́ние) పార్టీ సభ, పార్టీ సమావేశం

партсъе́зд *м* (парти́йный съезд) పార్టీ మహాసభ

па́рус *м* [ఓడ] తెరచాప; идти́ под паруса́ми తెరచాప విప్పి పయనించు; ста́вить (поднима́ть) паруса́ తెరచాప[లు] విప్పు ◇ на всех паруса́х పూర్తి (శర) వేగంతో

паруси́на *ж* తెరచాప (కాన్వాసు) గుడ్డ

паруси́новый కాన్వాస్

па́русник *м* తెరచాప ఓడ

па́русн||ый తెరచాప; ~ое су́дно తెరచాప ఓడ

парфюме́рия *ж собир.* పెర్ఫ్యూమరీ, పరిమళ ద్రవ్యాలు

парфюме́рны||й పెర్ఫ్యూమరీ, పరిమళ ద్రవ్యాలు; ~й магази́н పెర్ఫ్యూమరీ షాపు; ~е това́ры పెర్ఫ్యూమరీ సరుకులు

парши́в||ый *разг.* (*дрянной, плохой*) దరిద్ర[పు] గొట్టు ◇ ~ая овца́ всё ста́до по́ртит *посл.* ≅ కడివెడు పాలలో విషపు చుక్క, తులసి వనంలో గంజాయి మొక్క

пас I *в знач. сказ. разг.*: я ~ నేను పాస్; в таки́х дела́х я ~ ఇలాంటి పనులు నాచేత కావు, ఇలాంటి పనులనుంచి నన్ను వదిలేయండి

пас II *м спорт.* పాస్, అందించడం

па́сека *ж* తేనెటీగల పెంపక క్షేత్రం

па́сечник *м* తేనెటీగల పెంపకందారు

па́сквиль *м* దూషణ రచన

па́смурно *безл. в знач. сказ.* (*о погоде*) మబ్బుగా, మసకగా (మోడంగా, మసరగా) వుంది

па́смурн||ый 1. మసర, మసక; ~ая пого́да మసర (మసక, ముసురు) వాతావరణం 2. *перен.* చిర చిరలాడే, కోపంగా వుండే

пасова́ть I, спасова́ть (*отступать*) జంకు, వెనకదీయు, వెనుదీయు, వెనక్కి తగ్గు; ~ пе́ред тру́дностями కష్టాలను చూసి వెనకదీయు (వెనక్కు తగ్గు, జంకు)

пасова́ть II *несов. спорт.* అందించు

па́спорт *м* 1. పాస్‌పోర్ట్; заграни́чный ~ విదేశీ పాస్పోర్ట్ 2. (*оборудования и т.п.*) సర్టిఫికెట్

па́спортный పాస్‌పోర్ట్; ~ стол పాస్‌పోర్ట్ కార్యాలయం

пассажи́р *м* ప్రయాణికుడు, ప్రయాణీకుడు, ప్యాసెంజరు

пассажи́рский ప్యాసెంజర్; ~ по́езд ప్యాసెంజర్ రైలు

пасса́т *м* వ్యాపార పవనం

пасси́в *м* 1. *бухг.* రుణాలు, అప్పులు 2. *грам.* కర్మణ్యర్థకం

пасси́вность *ж* క్రియాశూన్యత, నిష్క్రియాపరత్వం

пасси́вный 1. క్రియాశూన్యమైన, అచేతన, జడాత్మకమైన 2. *бухг.* రుణ 3. *грам.* కర్మణ్యర్థక

па́ста *ж* పేస్టు; зубна́я ~ టూత్ పేస్టు

па́стбище *с* పచ్చిక బయలు, పశువుల బీడు

пасте́ль *ж* 1. (*каранда́ш*) పాస్టెల్ క్రేయాన్ 2. (*рису́нок*) పాస్టెల్ చిత్రం

пастериза́ция *ж* పాస్చరైజేషన్

пастеризо́ванн||ый పాస్చరైజ్డ్; ~ое молоко́ పాస్చరైజ్డ్ పాలు

пастеризова́ть *несов. и сов.* (*вн.*) పాస్చరైజ్ చేయు

пасти́ *несов.* (*вн.*) పశువులను మేపు

пастила́ *ж* పస్తిలా [పండ్లతో తయారుచేసిన మిఠాయి]

пасти́сь *несов.* మేయు

пасту́х *м* గొడ్ల (పశువుల) కాపరి, పశు పాలకుడు

пасту́шеский గొడ్ల (పశువుల) కాపరి

пасть I *сов.* 1. *см.* па́дать 5; 2. *высок.* (*поги́бнуть*) నేలకొరుగు 3. (*о го́роде, прави́тельстве*) కూలిపోవు, పడిపోవు

пасть II *ж* మూతి

па́сха *ж* (*христиа́нский пра́здник*) ఈస్టర్

па́сынок *м* 1. సవతి కుమారుడు (బిడ్డ) 2. *перен.* అస్పృశ్యుడు

пате́нт *м* పేటెంటు

пате́нтн||ый పేటెంటు; ~ое бюро́ పేటెంటు శాఖ (కార్యాలయం)

патенто́ванн||ый పేటెంట్; ~ое сре́дство పేటెంట్ ఔషధం

патентова́ть *несов. и сов.* (*сов. тж.* запатентова́ть; *вн.*) 1. (*получа́ть пате́нт*) పేటెంటు పొందు 2. (*выдава́ть пате́нт*) పేటెంటు ఇచ్చు

патети́ческ||ий ఉత్తేజకరమైన; ~ая речь ఉత్తేజకరమైన ప్రసంగం

патети́чный *см.* патети́ческий

патефо́н *м* గ్రామఫోన్

патефо́нн||ый గ్రామఫోను; ~ая пласти́нка గ్రామఫోను రికార్డు (ప్లేటు)

па́тока *ж* గుడం, బెల్లం

патологи́ческий 1. *мед.* పాథలాజికల్ 2. *перен.* విడ్డూరమైన

патоло́гия *ж* 1. *мед.* పాథాలజీ 2. *перен.* విడ్డూరం

патриа́рх *м* 1. (*глава́ ро́да*) గణపెద్ద (మూల పురుషుడు) 2. (*глава́ правосла́вной це́ркви*) పేట్రియార్క్

патриарха́льный 1. పితృస్వామిక; ~ строй పితృస్వామిక వ్యవస్థ 2. *перен.* (*ве́рный ста́рым обы́чаям, устаре́лый*) కాలదోషం పట్టిన, కాలం చెల్లిన

патриарха́т *м* పితృస్వామిక వ్యవస్థ

патрио́т *м* 1. దేశభక్తుడు 2. *перен.* కార్యనిరతుడు, అభిమాని; ~ своего́ заво́да తన ఫాక్టరీ అభిమాని

патриоти́зм *м* దేశభక్తి

патриоти́ческий దేశభక్తియుత, దేశభక్తిపూరిత[మైన]

патриоти́чный *см.* патриоти́ческий

патро́н I *м* 1. తూటా; холосто́й ~ ఖాళీ తూటా 2. *эл.* బల్బు హోల్డరు

патро́н II *м* పోషకుడు (*покрови́тель*); యజమాని (*хозя́ин*); ఛీఫ్, గార్డియన్ (*нача́льник*)

патро́нн||ый తూటా; ~ая ги́льза తూటా డొలక

патрули́ровать *несов.* (*вн.*) (చుట్టూ) గస్తీ తిరుగు

патру́ль *м* గస్తీ; ночно́й ~ రాత్రి గస్తీ

патру́льный 1. గస్తీ; ~ кора́бль గస్తీ నౌక; ~ самолёт గస్తీ విమానం 2. *в знач. сущ. м* గస్తీవాడు

па́уз||а *ж* విరామం; де́лать ~у విరామం తీసుకొను, ఆగు

пау́к *м* సాలీడు, సాలెపురుగు

паути́на *ж* సాలెగూడు, సాలెపట్టు

па́фос *м* ఉత్తేజం, ఉత్సాహం; ~ созида́ния సృజనాత్మక శ్రమోత్సాహం; говори́ть с ~ом ఉత్తేజంతో మాట్లాడు

пах *м* గజ్జ

па́хан||ый దున్నిన; ~ая земля́ దున్నిన భూమి

па́харь *м* భూమి దున్నేవాడు

паха́ть, вспаха́ть (*вн.*) దున్ను

па́хн||уть *несов.* (*тв.*) వాసన కొట్టు (వేయు); ~уть лу́ком ఉల్లి వాసన కొట్టు ◇ ~ сканда́лом రగడ జరిగేలా ఉంది; понима́ете ли вы, чем э́то ~ет? ఫలితం ఏమవుతుందో మీకు తెలుసా?

пахну́||ть *сов. разг.* (*тв.*) కొట్టు, వచ్చు; ~ло ды́мом పొగ తెర వచ్చింది; ~ло сы́ростью తేమగాలి కొట్టింది

пáхота *ж* **1.** (*действие*) సాగు చేయడం, దున్నడం **2.** (*вспаханное поле*) సాగు (దుక్కి) పొలం

пáхотн||ый: ~ая землá సాగు (దున్నదగిన) భూమి

пахýчий పరిమళంగల, వాసన కొట్టే

пациéнт *м* పేషెంటు, రోగి

пацифи́зм *м* సాత్వికవాదం, శాంతివాదం

пацифи́ст *м* సాత్వికవాది, శాంతివాది

пацифи́стский సాత్వికవాద, శాంతివాద

пáчка *ж* పాకెట్టు, పెట్టె, దొంతర; ~ газéт పత్రికల దొంతర (కట్ట); ~ сигарéт సిగరెట్ పాకెట్

пáчкать, вы́пачкать, запáчкать (*вн.*) మకిలి (మురికి, అశుభ్రం) చేయు, మాపు ◇ ~ чью-л. репутáцию ఒకరి పేరు పాడుచేయు, ఒకరిని అప్రతిష్ఠపాల్జేయు

пáчкаться, вы́пачкаться, запáчкаться మురికి (మకిలి) చేసుకొను, మాపుకొను, మలినం చేసుకొను

пáшня *ж* చేను, పొలం, దున్నిన (సాగు) భూమి

паштéт *м*: мяснóй ~ మాంసపు పేస్టు (ముద్ద); ры́бный ~ చేప పేస్టు (ముద్ద)

пáюсн||ый: ~ая икрá ప్రెస్డ్ కేవియరు

пая́льник *м* టంకం రాడ్

пая́льн||ый టంకం; ~ая лáмпа టంకం లాంప్

пая́ть *несов.* (*вн.*) [టంకం వేసి] అతుకు, మాటు వేయు

пая́ц *м* హాస్యగాడు, జోకరు

певéц *м* పాటగాడు, గాయకుడు

певи́ца *ж* పాటకత్తె, గాయని

певýчий శ్రావ్యమైన, మధురమైన

пéвч||ий పాడే; ~ая пти́ца పాడే పిట్ట

пéг||ий మచ్చల; ~ая лóшадь మచ్చల గుర్రం

педагóг *м* ఉపాధ్యాయుడు, గురువు

педагóгика *ж* విద్యాబోధనశాస్త్రం

педагоги́ческ||ий విద్యాబోధక; ~ое учи́лище ఉపాధ్యాయుల శిక్షణ కాలేజీ

педáль *ж* పెడల్; ~ велосипéда తొక్కుడు పెట్టె; нажимáть [на] ~ పెడల్‌ను తొక్కు

педáнт *м* ఛాందసుడు, శుష్కపండితుడు

педанти́зм *м* ఛాందసం, శుష్కపాండిత్యం

педанти́чность *ж* *см.* педанти́зм

педанти́чный ఛాందస, శుష్కపాండిత్యపర

педиáтр *м* పిల్లల డాక్టరు, పెడియాట్రిస్ట్

педиатри́я *ж* పెడియాట్రిక్స్

пейзáж *м* **1.** (*вид*) ప్రకృతి దృశ్యం; сéльский ~ గ్రామీణ ప్రకృతి దృశ్యం **2.** (*картина, рисунок*) ప్రకృతి చిత్రం

пейзажи́ст *м* ప్రకృతి దృశ్యాల చిత్రకారుడు

пейзáжн||ый ప్రకృతి; ~ая живопись ప్రకృతి చిత్రణం (చిత్రలేఖనం)

пекáрня *ж* బేకరీ

пéкарь *м* బేకర్

пéкло *с разг.* **1.** (*сильный зной*) నిప్పులు చెరిగే ఎండ, మండుటెండ **2.** *перен.* అగ్నిగుండం

пеленá *ж* తెర, పొర; снéжная ~ మంచు తెర (పొర) ◇ у негó слóвно ~ с глаз упáла అతని కంటిపొరలు తొలగిపోయినట్లున్నాయి

пеленáть, запеленáть, спеленáть *несов. и сов.* (*вн.*) గుడ్డలు చుట్టబెట్టు

пелён||ка *ж* పొత్తి గుడ్డ ◇ с ~ок అడ్డాల నాటి నుంచి

пельмéни *мн.* (*ед.* пельмéнь *м*) పెల్మేని [సైబీరియన్ వంటకం — మాంసం బూరెలు]

пéн||а *ж* నురగ, నురుగు, నుచ్చుళ్లు; мы́льная ~а సబ్బు నురుగు ◇ докáзывать с ~ой у рта ఆవేశంతో (ఉద్రేకంగా) వాదించు

пенáл *м* పెన్సిలు కేసు

пéние *с* పాట పాడడం, గానం; ~ петухá క్కొక్కొరొకొ, కోడి కూత; ~ птиц కూజితం

пéнистый బురబుర పొంగే, నురగలు వచ్చే, తెట్టుగట్టే

пéниться *несов.* తెట్టులు గట్టు

пеницилли́н *м* పెనిసిలిన్, పెన్సిలిన్

пéнк||а *ж* తోరక, తరక ◇ снимáть ~и నిగ్గు

пенсионéр *м* పింఛనుదారు, పెన్షన్ పుచ్చుకునేవాడు

пенсионéрка *ж* పెన్షన్ పుచ్చుకునే ఆమె

пенсиóнн||ый పెన్షన్, పింఛను; ~ый вóзраст పెన్షన్ వయస్సు; ~ое обеспечéние పెన్షన్ పోషణ

пéнси||я *ж* పెన్షన్; получáть ~ю పెన్షన్ పుచ్చుకొను

пенснé *с нескл.* పిన్స్‌నెజ్

пень *м* మొద్దు, మొరడు ◇ стоя́ть (сидéть) как ~ *разг.* మ్రాన్పడు, మొద్దులాగా నిలబడు

пенькá *ж* జనపనార

пенькóв||ый జనపనార; ~ая верёвка జనపనార తాడు

пéн||я *ж* జుల్మానా, అపరాధం; начисля́ть ~и అపరాధం కట్టు

пеня́||ть *несов. разг.* (*дт.*, на *вн.*) (గురించి) చివాట్లు పెట్టు; ~й на себя́! తప్పంతా నీదే!

пéпел *м* భస్మం, బూడిద ◇ обращáть в ~ బూడిద [పోగు] చేయు

пепели́ще *с уст.* బూడిద రాసులు (పోగులు)

пéпельница *ж* ఆష్‌ట్రే

пéпельны||й బూడిద [రంగు]; ~е вóлосы బూడిదరంగు జుట్టు

первéйший *разг.* 1. (*самый важный*) ప్రప్రధానమైన 2. (*самый хороший*) ఉత్తమమైన, ఉత్తమోత్తమమైన

пéрвенец *м* 1. మొదటి సంతానం, తొలి కాన్పు బిడ్డ 2. *перен.* మొట్టమొదటిది

пéрвенство *с* 1. ఆధిక్యత 2. *спорт.* చాంపియన్‌షిప్; ~ страны́ по футбóлу ఫుట్‌బాల్‌లో జాతీయ చాంపియన్‌షిప్

пéрвенствовать *несов.* ఆధిక్యతలో (అగ్రగామిగా) వుండు, ముందుండు; ~ в чём-л. దేనిలోనైనా ఆధిక్యతలో ఉండు

перви́чность *ж* ప్రాథమికత, ప్రాథమ్యత; ~ матéрии *филос.* పదార్థ ప్రాథమ్యత

перви́чн||ый *в разн. знач.* ప్రాథమిక[మైన]; ఆది, ప్రారంభక (*тк. исходный*); матéрия ~а, сознáние вторúчно పదార్థం ముందు, చైతన్యం తరువాత; ~ая партúйная организáция ప్రాథమిక పార్టీ యూనిట్ (శాఖ)

первобытнообщúнный: ~ строй ఆదిమ సమిష్టి వ్యవస్థ

первобы́тн||ый 1. ఆదిమ; ~ый человéк ఆదిమ మానవుడు; ~ое óбщество ఆదిమ వ్యవస్థ 2. (*нетронутый*): ~ая прирóда అచుంబిత ప్రకృతి

первоистóчник *м* మూలం

первоклáссник *м* ఒకటో క్లాసు అబ్బాయి, మొదటి తరగతి అబ్బాయి

первоклáссный శ్రేష్ఠమైన, ఉత్తమమైన, ఫస్ట్‌క్లాస్

первокýрсник *м* మొదటి ఏడాది విద్యార్థి, ఫస్ట్ ఇయర్ స్టూడెంట్

первомáйск||ий మేడినోత్సవ; ~ая демонстрáция మేడినోత్సవ ప్రదర్శన

первоначáльн||ый 1. [మొట్ట] మొదటి, ప్రప్రథమ, ప్రాథమిక, అసలు; ~ый проéкт మొట్టమొదటి ప్రాజెక్టు (డిజైన్) 2. (*являющийся началом, первой ступенью*) ఆదిమ, ప్రాథమిక; ~ое накоплéние ఆదిమ సంచయనం; ~ые знáния ప్రాథమిక జ్ఞానం

первоочередн||óй ప్రప్రథమ, జరూరు; ~áя задáча ప్రప్రథమ (జరూరు) కర్తవ్యం

первостепéнн||ый ప్రధాన, నిర్ణయాత్మకమైన; дéло ~ой вáжности అత్యంత ప్రాధాన్యం కలిగిన సంగతి

пéрв||ый 1. *числ.* తొలి, ప్రథమ, మొదటి, ఒకటవ; ~ый день нóвого гóда నూత్న సంవత్సరాది; ~ая главá మొదటి ప్రకరణం; ~ая мировáя войнá ప్రథమ (తొలి) ప్రపంచ యుద్ధం; в ~ый раз మొట్టమొదటి సారి 2. (*первоначальный; ближайший по времени*) మొదటి, ప్రాథమిక; ~ое впечатлéние మొదటి అభిప్రాయం; ~ое врéмя మొదట్లో, ఆదిలో; при ~ой возмóжности వీలైనంత తొందరగా 3. (*основной, лучший*) ప్రధాన, ప్రథమ, ఉన్నత; ~ый сорт ఉన్నత రకం, ఫస్టు క్వాలిటీ; ~ые рóли ప్రధాన పాత్రలు; ~ый заместúтель председáтеля ప్రథమ ఉపాధ్యక్షుడు; ~ый секретáрь ప్రధాన కార్యదర్శి ◇ игрáть ~ую скрúпку ప్రధాన పాత్ర వహించు

пергáмент *м* 1. చర్మపు కాగితం, చర్మ (భూర్జ) పత్రం 2. (*бумага*) ఆయిల్ పేపర్

пергáментн||ый: ~ая бумáга ఆయిల్ పేపర్

перебазúровать *сов.* (*вн.*) తరలించు, మార్చు

перебазúроваться *сов.* తరలు, మారు

перебáрщивать, переборщúть *разг.* అతి[గా] (అతిశయోక్తి) చేయు

перебегáть, перебежáть 1. (*вн.*, чéрез *вн.*) అటు (వైపుకు, అవతలికి) పరుగెత్తు; ~ чéрез дорóгу పరుగున రోడ్డు దాటు 2. *перен. разг.*: ~ к неприятелю, ~ на стóрону протúвника శత్రు పక్షంలో చేరిపోవు, ద్రోహిగా మారు

перебежáть *сов. см.* перебегáть

перебéжчик *м воен.* స్వపక్ష పరిత్యాగి, శత్రు పక్షంలో చేరేవాడు

перебесúться *сов. разг.* (*остепениться*) స్వైర జీవితానికి స్వస్తిచెప్పు

перебивáть I, перебúть (*вн.*) 1. (*убивать*) చాలమందిని (అందరినీ) చంపేయు 2. (*разбивать*) అన్నీ పగలగొట్టివేయు; перебúть всю посýду ప్లేట్లూ, కప్పులూ పప్పుపప్పు చేయు, ప్లేట్లూ, కప్పులూ అన్నీ పగలగొట్టివేయు 3. (*ломать*) [కాలు] విరగగొట్టు 4. (*обивать заново*) [ఫర్నిచర్‌కి] తొడుగులు తిరిగివేయు, [ఫర్నిచర్] కవర్లు మార్చు

перебивáть II, перебúть (*вн.*; *прерывать*) అడ్డగించు, అడ్డువచ్చు; ~ когó-л. ఒకరి మాటకు అడ్డువచ్చు, ఒకరి మాటను అడ్డగించు ◇ ~ аппетúт ఆకలి చంపు; ~ сон నిద్ర భగ్నం చేయు

перебивáться, перебúться *разг.* (*кое-как*

жить) కష్టంమీద పోషణ జరుపుకొను ◇ ~ с хле́ба на квас అర్ధాకలితో గడుపు

перебинтова́ть *сов.* (*вн.*; *заново или иначе*) కొత్త కట్టు కట్టు, కట్టు మార్చివేయు

перебира́ть, перебра́ть (*вн.*) **1.** (*пересматривать*) తిరగేయు; ఎగరవేయు (*сортируя*) **2.** *перен.* (*вспоминать*) గుర్తు చేసుకొను (చేయు); ~ в уме́ (па́мяти) గుర్తు చేసుకొను, జ్ఞప్తికి తెచ్చుకొను **3.** (*касаться пальцами*) మీటు, తిప్పు; ~ стру́ны తీగలు మీటు; ~ чётки రుద్రాక్షలు తిప్పు

перебира́ться, перебра́ться *разг.* **1.** చేరు[కొను], దాటు, దాటివేయు; он с трудо́м перебра́лся на друго́й бе́рег реки́ అతను కష్టంమీద అవతలి ఒడ్డుకు చేరుకున్నాడు; он перебра́лся че́рез руче́й అతను కాలువ దాటాడు **2.** (*переселяться*) మారు; ~ на но́вую кварти́ру కొత్త ఇంటికి మారు

переби́ть I, II *сов. см.* перебива́ть I, II

переби́ться *сов. см.* перебива́ться

перебо́||й *м* **1.** నిలిపివేత, విరామం, అంతరాయం (*в работе*); మధ్యమధ్య ఆగిపోవడం (నిలిపివేతలు) (*в работе мотора*); ~и в рабо́те се́рдца గుండె అసమంగా కొట్టుకోవడం; ~и в рабо́те పనిలో విరామాలు; пульс с ~ями విరామంతో కూడిన నాడి; торго́вля с ~ями అమ్మకంలో అంతరాయాలు

переболе́||ть *сов.* (*тв.*) **1.** జబ్బుపడు, [రోగంతో] తీసుకొను; он ~л все́ми де́тскими боле́знями అతను అన్ని శిశువ్యాధులతోనూ తీసుకున్నాడు; он ~л гри́ппом అతను ఫ్లూ పడ్డాడు **2.** *перен.* అధిగమించు; он уже́ ~л э́тими настрое́ниями ఈ మాదిరి మనో స్థితిని అధిగమించాడు

перебо́рка *ж* **1.** (*действие*) తిరగవేయడం **2.** (*перегородка*) అడ్డగోడ

перебо́ро́ть *сов.* (*вн.*) అధిగమించు; ~ страх తన భయాన్ని అధిగమించు; ~ себя́ కూడగట్టుకొను, పుంజుకొను

переборщи́ть *сов. см.* переба́рщивать

перебра́ниваться *несов. разг.* పరస్పరం తిట్టుకొను

перебра́нка *ж разг.* కొట్లాట, పోట్లాట

перебра́сывать, перебро́сить (*вн.*) **1.** మీదుగా విసురు; ~ че́рез забо́р కంచెమీదుగా విసురు; ~ че́рез плечо́ భుజంమీదుగా వెనక్కి విసురు **2.** (*перемещать*; *переводить*) తరలించు, బదిలీచేయు

перебра́сываться, перебро́ситься **1.** (*распространяться*) వ్యాపించు, విస్తరించు; ого́нь перебро́сился на сосе́дние дома́ మంటలు యిరుగు పొరుగు ఇళ్లకు వ్యాపించాయి (విస్తరించాయి) **2.** (*тв.*; *бросать друг другу*) విసురు; ~ мячо́м ఒకరికి మరొకరు బంతి విసురు ◇ перебро́ситься не́сколькими слова́ми [ఒకరు మరొకరితో] కొన్ని మాటలు మాట్లాడు

перебра́ть(ся) *сов. см.* перебира́ть(ся)

переброди́ть *сов.* పులిసిపోవు

перебро́сить(ся) *сов. см.* перебра́сывать(ся)

перебро́ска *ж* తరలింపు, పంపడం; ~ войск సైన్యం తరలింపు

перева́л *м* (*горный*) కొండ, కనుమ

перева́ливать, перевали́ть **1.** *разг.* (*вн.*; *перекладывать*) చేరవేయు, మార్చు **2.** (*вн.*, че́рез *вн.*; *переходить*) దాటు; ~ че́рез го́рный перева́л పర్వత లోయ దాటు **3.** *безл. разг.* (*переходить предел*) ప్రవేశించు, దాటు; ему́ перевали́ло за три́дцать నలభయ్యో పడిలో ప్రవేశించాడు; перевали́ло за́ полночь అర్ధరాత్రి దాటింది

перева́ливаться, перевали́ться **1.** జారు, జారి పడు; ~ че́рез забо́р కంచె పై నుంచి (మీదనుంచి) జారిపడు **2.** *разг.* (*поворачиваться*) దొర్లు; ~ с бо́ку на́ бок ఇటు అటు దొర్లు **3.** *тк. несов. разг.* (*ходить вразвалку*) ఊగుతూ నడుచు

перевали́ть *сов. см.* перева́ливать

перевали́ться *сов. см.* перева́ливаться 1, 2

перева́рива||ть, перевари́ть (*вн.*) **1.** (*варить заново*) మళ్లీ ఉడకబెట్టు **2.** (*слишком долго*) అతిగా ఉడకబెట్టు (ఉడకబెట్టి పాడుచేయు) **3.** (*о пищеварении*) జీర్ణించుకొను, జీర్ణంచేసుకొను ◇ он не ~ет лжи *разг.* అతను అబద్ధాలు సహించడు

перева́риваться, перевари́ться **1.** (*слишком долго вариться*) అతిగా ఉడికిపోవు **2.** (*усваиваться*) జీర్ణం అగు, జీర్ణమై పోవు

перевари́ть(ся) *сов. см.* перева́ривать(ся)

перевезти́ *сов. см.* перевози́ть

переверну́ть(ся) *сов. см.* перевёртывать(ся)

перевёртывать, переверну́ть (*вн.*) **1.** అటు తిప్పు (*другой стороной*); తిప్పివేయు, తిరగవేయు (*страницы*) **2.** *разг.* (*опрокидывать*) తలకిందులుగా పడగొట్టు **3.** *разг.* (*перевёртывать всё, многое*) (అన్నీ) చెల్లాచెదురు చేయు; ~ всё вверх дном అన్నీ చిందర వందర చేయు

перевёртываться, переверну́ться **1.** దొర్లు; ~

на́ бок పక్కకు దొర్లు 2. (*опрокидываться*) బోల్తా పడు, తలకిందులగు; маши́на переверну́лась కారు బోల్తా పడింది

переве́с *м* 1. *разг.* (*излишек в весе*) హెచ్చు తూకం 2. *перен.* ఆధిక్యత, ప్రాబల్యం; ~ голосо́в ఓట్లలో మెజారిటీ; ~ сил బలాధిక్యత; чи́сленный ~ సంఖ్యలో ఆధిక్యత, సంఖ్యాధిక్యత

переве́сить(ся) *сов. см.* переве́шивать(ся)

перевести́ *сов. см.* переводи́ть

перевести́сь I, II *сов. см.* переводи́ться I, II

переве́шивать, переве́сить 1. (*вн.*; *на другое место*) [వేరొక చోట] తగిలించు (వేలాడవేయు) 2. (*вн.*; *взвешивать заново*) మళ్లీ తూచు (తూకం వేయు) 3. (*вн.*; *быть более тяжёлым*) (కంటె) ఎక్కువ తూగు (తూకం ఉండు) 4. *перен. разг.* [దేనికైనా] మొగ్గు వచ్చు

переве́шиваться, переве́ситься మీదుగా వంగు; ~ че́рез пери́ла కమ్మీ మీదుగా వంగు

перевида́||ть *сов. разг.* (*вн.*) 1. చాలా సార్లు చూచు (*много раз увидеть*); చాలా చూచు (*увидеть многое*); చాలామందిని చూచు (*увидеть многих*) 2. (*многое испытать*): он мно́го ~л на своём веку́ జీవితంలో అతను చాలా చూశాడు

перевира́ть, перевра́ть *разг.* (*вн.*) వక్రీకరించు

перево́д *м* 1. (*перемещение*) తరలింపు, ట్రాన్స్‌ఫర్, బదిలీ; ~ часово́й стре́лки вперёд గడియారపు ముల్లు ముందుకు తిప్పడం; ~ часово́й стре́лки наза́д గడియారపు ముళ్లు వెనక్కి తిప్పడం 2. (*на другой язык*) అనువాదం; తర్జుమా (*устный*); ~ на ру́сский язы́к రష్యన్ అనువాదం (సేత) 3. (*денежное отправление*) మనియార్డర్, పోస్టల్ ఆర్డర్ (*почтовый*); టెలిగ్రాఫిక్ ఆర్డర్ (*телеграфный*) 4. *разг.* (*бесполезная трата*) వృథా (వ్యర్థం) చేయడం; ~ вре́мени కాలం వృథా చేయడం; ~ де́нег డబ్బు వృథా (దుబారా) చేయడం, డబ్బు తగలబెట్టడం

переводи́ть, перевести́ (*вн.*) 1. (*перемещать*) మార్చు, బదిలీ చేయు; ~ на другу́ю рабо́ту వేరొక ఉద్యోగంలోకి (పదవిలోకి) మార్చివేయు (బదిలీ చేయు); ~ стре́лку часо́в вперёд గడియారపు ముల్లు ముందుకు తిప్పు; ~ стре́лку часо́в наза́д గడియారపు ముల్లు వెనక్కి తిప్పు; ~ часы́ на час наза́д గడియారాన్ని ఓ గంట వెనక్కి తిప్పు 2. (че́рез *вн.*) దాటించి తీసుకెళ్లు; ~ че́рез у́лицу వీధిని దాటించి తీసుకెళ్లు 3. (*на другой язык*) అనువదించు, అనువాదం చేయు; తర్జుమా చేయు (*устно*); ~ с ру́сского языка́ на те́лугу రష్యన్ భాషనుంచి తెలుగులోకి అనువదించు (తర్జుమా చేయు) 4. (*пересылать*): ~ де́ньги మనియార్డర్ పంపించు, పోస్టల్ ఆర్డర్ పంపించు 5.: ~ из кла́сса в класс పై ఫార్మ్‌లో వేయు, పై ఫార్మ్‌కు ప్రమోట్ చేయు; его́ перевели́ в тре́тий класс వాడిని మూడవ ఫార్మ్‌కు ప్రమోట్ చేశారు; ~ на друго́й курс పై ఏడాదికి పంపు ◇ ~ разгово́р на другу́ю те́му సంభాషణ విషయం మార్చు; ~ де́ньги *разг.* డబ్బు తగలబెట్టు (వృథా చేయు, దుబారా చేయు); ~ дух (дыха́ние) ఊపిరి పీల్చుకొను; не переводя́ дыха́ния ఊపిరి పీల్చుకునేందుకు కూడా ఆగకుండా

переводи́ться I, перевести́сь [వేరొక చోటుకి] మారు, బదిలీ చేయబడు; ~ в друго́й го́род వేరొక నగరానికి మారు

переводи́ться II, перевести́сь *разг.* (*исчезать*) నిండుకొను, అయిపోవు; ры́ба в пруду́ перевела́сь చెరువులో చేపలు అయిపోయాయి (నిండుకొన్నాయి); у него́ де́ньги не перево́дятся అతని దగ్గర ఎప్పుడూ డబ్బు ఉంటుంది

переводн||о́й: ~а́я бума́га కార్బన్ పేపరు; ~ы́е карти́нки ట్రాన్స్‌ఫర్ బొమ్మలు

перево́дн||ый 1.: ~ый бланк పోస్టల్ ఆర్డర్ ఫారమ్ 2. (*переведённый с какого-л. языка*) అనువాద; ~ая литерату́ра అనువాద సాహిత్యం

перево́дчик *м* అనువాదకుడు; దుబాసీ, ఇంటర్‌ప్రెటర్ (*устный*)

перево́з *м* 1. (*действие*) చేరవేత, రవాణా 2. (*место*) పడవ (బల్లకట్టు) రేవు

перевози́ть, перевезти́ (*вн.*) 1. చేరవేయు, తీసుకువెళ్లు, రవాణా చేయు; ~ груз по желе́зной доро́ге రైలుమీద సామాను రవాణా చేయు; он перевёз дете́й с да́чи అతను పిల్లలను వేసవి గృహంనుంచి నగరానికి తీసుకువచ్చాడు 2. (че́рез *вн.*) దాటించి తీసుకెళ్లు; он перевёз их че́рез ре́ку అతను వాళ్లను ఏరు దాటించి తీసుకెళ్లాడు, అతను వాళ్లను ఏటి మీదుగా తీసుకెళ్లాడు

перево́зк||а *ж* రవాణా, సరఫరా, చేరవేత; железнодоро́жные ~и రైలు [మార్గాల ద్వారా] రవాణా; морски́е ~и సముద్ర నౌకా రవాణా; сто́имость ~и రవాణా ఛార్జీలు

перево́зчик *м* బల్లకట్టు, [పడవ] మనిషి, పడవవాడు

переволнова́ться *сов. разг.* ఆందోళనపడు, కలత చెందు, కలగుండుపడు

перевооружа́ть, перевооружи́ть *воен.* (*вн.*) కొత్త తీరు ఆయుధాలు సమకూర్చు, సైనిక బలాలు పెంచు

перевооружа́ться, перевооружи́ться *воен.* కొత్త తరహా ఆయుధాలు సమకూర్చుకొను, సైనిక బలాలు పెంచుకొను

перевооруже́ние *с воен.* పునరాయుధీకరణ, కొత్త తరహా ఆయుధాలు సమకూర్చడం

перевооружи́ть(ся) *сов. см.* перевооружа́ть (-ся)

перевоплоти́ться *сов. см.* перевоплоща́ться

перевоплоща́ться, перевоплоти́ться (в *вн.*) (గా) రూపాంతరం పొందు (చెందు), (లో) అవతరించు

перевоплоще́ние *с* రూపాంతరీకరణ, రూపాంతరం పొందడం, అవతరణ

перевора́чивать(ся) *несов. см.* перевёртывать(ся)

переворо́т *м* 1. (*перелом*) మౌలికమైన మార్పు 2. (*изменение в государственной жизни*) కుట్ర, తిరుగుబాటు; вое́нный ~ సైనిక కుట్ర; госуда́рственный ~ రాజకీయ కుట్ర

перевоспита́ние *с* తీర్చిదిద్దడం

перевоспита́ть(ся) *сов. см.* перевоспи́тывать (-ся)

перевоспи́тывать, перевоспита́ть (*вн.*) తిరిగి తీర్చిదిద్దు, పునశ్శిక్షితుని చేయు

перевоспи́тываться, перевоспита́ться పునశ్శిక్షితుడగు, తీర్చిదిద్దుకొను, మార్పు చెందు

перевра́ть *сов. см.* перевира́ть

перевы́борн||ый ఎన్నిక; ~ое собра́ние ఎన్నిక సభ (సమావేశం)

перевы́боры *мн.* (*периодические выборы*) ఎన్నికలు, పునరెన్నిక

перевыполне́ние *с* అధిగమించడం, మించిపోవడం; ~ пла́на на два́дцать проце́нтов ప్రణాళికను ఇరవై శాతం మించిపోవడం

перевы́полнить *сов. см.* перевыполня́ть

перевыполня́ть, перевы́полнить (*вн.*) అధిగమించు, మించిపోవు; ~ план ప్రణాళికను అధిగమించు; ~ план на де́сять проце́нтов ప్రణాళికను పది శాతం మించిపోవు

перевяза́ть *сов. см.* перевя́зывать

перевя́зк||а *ж* (*действие*) కట్టుకట్టడం; де́лать ~у కట్టు కట్టు

перевя́зывать, перевяза́ть (*вн.*) 1. కట్టు కట్టు; ~ ра́неного క్షతగాత్రుడికి కట్టు కట్టు 2. (*обвязывать вокруг*) చుట్టూ కట్టు 3. (*заново вязать*) తిరిగి (మళ్ళీ) అల్లు; ~ сви́тер స్వెట్టర్ తిరిగి అల్లు

пе́ревяз||ь *ж* గుడ్డ ఒడిసె; у него́ рука́ на ~и అతని చెయ్యి గుడ్డ ఒడిసెలో వుంది

переги́б *м* 1. (*сгиб*) మడత 2. *перен.* (*крайность*) దుష్కృత్యాలు, అతిశయోక్తి; допуска́ть ~ы దుష్కృత్యాలు జరుపు, అత్యాచారాలు చేయు

перегиба́ть, перегну́ть 1. (*вн.*) మడచు; ~ попола́м సగానికి మడచు 2. *перен. разг.* (*допускать крайность*) దుష్కృత్యాలు జరుపు, అత్యాచారాలు చేయు ◇ ~ па́лку *разг.* అతిగా పోవు

перегиба́ться, перегну́ться మడతపడు; మీదుగా వంగు (*о человеке*); лист перегну́лся కాగితం మడత పడింది; он перегну́лся че́рез пери́ла కమ్మి మీద నుంచి వంగాడు

перегля́дываться, перегляну́ться ఒకరు మరొకరి వైపు చూచుకొను, పరస్పరం చూపులు బరుపుకొను; они́ перегляну́лись వాళ్ళు పరస్పరం చూసుకున్నారు

перегляну́ться *сов. см.* перегля́дываться

перегна́ть *сов. см.* перегоня́ть

перегно́й *м* హ్యూమస్, కుళ్ళుడు

перегну́ть(ся) *сов. см.* перегиба́ть(ся)

перегова́риваться *несов.* పరస్పరం మాట్లాడుకొను, మాటలు చెప్పుకొను

переговори́ть *сов.* (с *тв.*) (ఒకరితో) మాట్లాడు; ~ по телефо́ну టెలిఫోన్‌లో మాట్లాడు

перегово́рный: ~ пункт ట్రంక్ కాల్ ఆఫీసు

перегово́ры *мн.* సంప్రతింపులు; ми́рные ~ శాంతి సంప్రతింపులు; вести́ ~ సంప్రతింపులు జరుపు, సంప్రతించు

перего́н *м* 1. (*скота*) తోలుకెళ్ళడం, మళ్ళవెయ్యడం 2. (*расстояние между станциями*) స్టేషనుకీ స్టేషనుకీ మధ్య దూరం

перего́нка *ж хим.* స్వేదనం, డిస్టిలేషన్; суха́я ~ అనార్ద్ర స్వేదనం, పొడి డిస్టిలేషన్

перегоня́ть, перегна́ть (*вн.*) 1. (*обгонять в беге, ходьбе*) దాటవేయు 2. *перен.* (*опережать*) అధిగమించు, మించిపోవు, వెనక్కి తోక్కేయు, దాటిపోవు 3. (*в другое место*) వేరొక చోటుకు తరలించు (తరిమివేయు, తోలుకెళ్ళు); ~ маши́ну కారును వేరొక చోటుకు నడుపుకు వెళ్ళు (నడిపించుకువెళ్ళు) 4. *хим.* స్వేదనం చేయు, డిస్టిల్ చేయు

перегора́живать, перегороди́ть (*вн.*) 1. అడ్డు

గోడతో విభాగాలు చేయు, అడ్డుగోడతో | విభజించు; ~ ко́мнату గదిని అడ్డుగోడతో విభజించు 2. *разг.* (*загора́живать*) (కు) అడ్డం పెట్టు; ~ доро́гу రోడ్డుకు అడ్డం పెట్టు

перегора́ть, перегоре́ть (బల్బు) కాలిపోవు (*об электри́ческой ла́мпочке*); (ఫ్యూజు) మాడిపోవు (*о про́бках, предохрани́теле*)

перегоре́ть *сов. см.* перегора́ть

перегороди́ть *сов. см.* перегора́живать

перегоро́дка *ж* అడ్డ గోడ, అడ్డు తడిక

перегрева́ть, перегре́ть (*вн.*) అతిగా వేడెక్కించు (వేడిచేయు)

перегрева́ться, перегре́ться 1. (*о чём-л.*) అతిగా వేడెక్కు 2. (*о ком-л.*) ఎండ దెబ్బ తిను

перегре́ть(ся) *сов. см.* перегрева́ть(ся)

перегружа́ть, перегрузи́ть (*вн.*) 1.: ~ с одного́ ме́ста на друго́е ఒక చోటునుంచి మరొక చోటుకు మార్చు; ~ я́щики с маши́ны в ваго́н లారీనుంచి పెట్టెలు రైల్వే వాగన్‌లో లోడ్ చేయు 2. (*чрезме́рно*) అధికంగా సామగ్రి ఎక్కించు 3. *перен.* (*тж.* ~ рабо́той) అధికంగా పని చేయించు 4. *перен.* (*подро́бностями и т.п.*) ఎక్కువ (అతిగా) నింపు (నింపివేయు); ~ статью́ цита́тами వ్యాసాన్ని ఎక్కువ ఉల్లేఖనలతో నింపు

перегружа́ться, перегрузи́ться *несов. и сов.* అధికంగా (అతిగా, మితిమీరి) పని చేయు

перегру́женность *ж* 1. (*гру́зом*) ఎక్కువ బరువు 2. *перен.* (*тж.* ~ рабо́той) అధికమైన (మితిమీరిన, ఎక్కువ) పని

перегру́женный 1. (*гру́зом*) ఎక్కువ బరువు వేయబడిన, ఓవర్‌లోడ్ చేయబడిన 2. *перен.* (*тж.* ~ рабо́той) మితిమీరి పని చేసే [వాడు]

перегрузи́ть(ся) *сов. см.* перегружа́ть(ся)

перегру́зк||а *ж* 1. (*перемеще́ние гру́за*) ఓవర్ లోడింగ్ 2. (*чрезме́рный груз*) ఓవర్‌లోడు 3. *перен.* మితిమీరిన పని, ఓవర్ వర్కు; ~а дви́гателя ఇంజన్ లోడు ఎక్కువ కావడం; испы́тывать косми́ческие ~и అంతరిక్ష భార భావం అనుభవించు

перегруппирова́ть *сов. см.* перегруппиро́вывать

перегруппиро́вка *ж* పునఃపొందిక, పునస్సమీకరణ, తిరిగి బృందాలు ఏర్పరచడం

перегруппиро́вывать, перегруппирова́ть (*вн.*) పునస్సమీకరించు, తిరిగి పొత్తులు పెట్టుకొను, తిరిగి బృందాలు ఏర్పరచు

перегрыза́ть, перегры́зть (*вн.*) కొరికి తెంపి వేయు ◇ он гото́в перегры́зть мне го́рло అతను నా పీక ఉత్తరించాలని చూస్తున్నాడు

перегры́зть *сов. см.* перегрыза́ть

перед, передо *предлог* (*тв.*) 1. (*о ме́сте*) ఎదర, ముందు, ఎదురుగా, ఎదుట; ~ до́мом ఇంటికి ఎదురుగా; стул стои́т ~ столо́м కుర్చీ టేబుల్ ఎదుట వుంది 2. (*о вре́мени*) (కి) ముందు, (కి) పూర్వం; ~ собра́нием సమావేశానికి ముందు 3. (*по сравне́нию*) మీద; их успе́хи бледне́ют ~ на́шими వాళ్ల విజయాలు మనవాటికి తీసికట్టు అవుతాయి 4. (*по отноше́нию*) కు, కి; он извини́лся ~ ней అతను ఆమెకు క్షమార్పణ చెప్పాడు; он отвеча́ет ~ зако́ном అతడు చట్టానికి జవాబుదారు (బద్ధుడు)

перёд *м* ముందరి (ఎదుటి) భాగం

передава́ть, переда́ть (*вн.*) 1. (*отдава́ть в ру́ки*) అందివ్వు, అందించు, అందజేయు, చేతిలో పెట్టు 2. (*отдава́ть, уступа́ть*) ఇవ్వు, ఇచ్చు 3. (*дели́ться*): ~ свой о́пыт кому́-л. తన అనుభవాన్ని మరొకరికి అందజేయు 4. (*отдава́ть во владе́ние*) అప్పగించు, బదలాయించు, దఖలు చేయు 5. (*сообща́ть*) అందజేయు, తెలియజేయు; ~ поруче́ние кому́-л. ఒక పని పురమాయింపు గురించి ఒకరికి తెలియజేయు; переда́йте, что я жду его́ నేను అతని కోసం ఎదురు చూస్తున్నానని తెలియజేయండి 6. (*инфе́кцию*) అంటించు 7. (*дава́ть бо́льше*) ఎక్కువిచ్చు; переда́ть три рубля́ మూడు రూబుళ్లు ఎక్కువిచ్చు ◇ ~ де́ло в суд కేసు కోర్టుకి తీసుకెళ్లు (పంపించు); ~ по телеви́дению టెలివిజన్ [ప్రోగ్రామ్]లో చూపించు

передава́ться, переда́ться (*дт.*) వారసత్వంగా వచ్చు (లభించు), వంశపారంపర్యంగా వచ్చు, సంక్రమించు (*насле́доваться*); సోకు, అంటుకొను (*о боле́зни*); ~ из поколе́ния в поколе́ние తరతరాలుగా (వంశ పారంపర్యంగా) వచ్చు, తండ్రి తాతలనుంచి పరంపరగా వచ్చు; любо́вь к му́зыке передала́сь ему́ от ма́тери సంగీతాభిమానం అతనికి తల్లినుంచి వారసత్వంగా వచ్చింది (లభించింది)

переда́тчик *м* (*аппара́т*) ట్రాన్స్‌మిటర్, వైర్ లెస్ సెట్

переда́ть(ся) *сов. см.* передава́ть(ся)

переда́ч||а *м* 1. (*де́йствие*) బదలాయింపు, అప్పగింత, అందివ్వడం; ~а иму́щества *юр.* అప్పగింత; ~а по насле́дству *юр.* సంక్రమణ; ~а во владе́ние

బదలాయింపు 2. (*по радио, телевидению*) ప్రసారం, ప్రోగ్రామ్; вёл ~у Петрóв ప్రసారకుడు (అనౌన్సరు, నాటక ప్రయోక్త) పెత్రోవ్ 3. (*в больницу*) పార్సెల్, బంగీ ◇ без прáва ~и మరొకరికి అందజేయ వీల్లేని

передвигáть, передвúнуть (*вн.*) 1. జరుపు; ~ стрéлку часóв ముల్లు తిప్పు 2. *перен. разг.* (*на другое время*) వాయిదా వేయు

передвигáться, передвúнуться 1. *тк. несов.* కదలు; నడుచు (*ходить*); ~ ползкóм పాకు; ~ на машúне కారులో వెళ్ళు 2. (*на другое место*) మారు

передвижéние *с* సంచారం, నడవడం (*пешком*); రాకపోకలు (*транспорта*)

передвúжка *ж*: библиотéка-~ *разг.* సంచార గ్రంథాలయం

передвижн||óй సంచార; ~áя кнúжная вы́ставка సంచార పుస్తక ప్రదర్శన

передвúнуть *сов. см.* передвигáть

передвúнуться *сов. см.* передвигáться 2

передéл *м* పునఃపంపకం, పునర్విభజన

передéлать *сов. см.* передéлывать

передéлк||а *ж* దిద్దుబాటు, సరిజేయడం; отдавáть чтó-л. в ~у దేనినైనా సరిచేయించుకొను ◇ попадáть в ~у *разг.* చిక్కుల్లో పడు (ఇరుక్కొను)

передéлывать, передéлать (*вн.*) తిరిగి చేయు; తిరిగి రాయు (*переписывать*); సరిచేయించుకొను (*отдавать в переделку*) ◇ ~ харáктер స్వభావం మార్చుకొను (దిద్దుకొను)

передёр||гивать, передёрнуть 1. *безл.*: егó ~нуло от отвращéния అసహ్యంతో అతని ఒళ్ళు జలదరించింది 2. *разг.* (*вн.*; *подменять с целью обмана*) వక్రీకరించు; ~гивать фáкты వాస్తవాలను వక్రీకరించు

передержáть *сов. см.* передéрживать

передéрживать, передержáть *фото* (*вн.*) ఎక్కువగా ఎక్స్‌పోజ్ చేయు

передёрнуть *сов. см.* передёргивать

перéдн||ий ముందరి, ఎదర, ఎదుటి; ~яя часть ముందరి (ఎదర, ఎదుటి) భాగం, ముందు; ~ие конéчности ముందరి కాళ్ళు, ముంగాళ్ళు ◇ ~ий край [оборóны] అగ్ర (ముందరి) రక్షణ శ్రేణి

перéдник *м* ఏప్రన్

перéдняя *ж* ముందరి గది

передо *предлог см.* перед

передовáя *ж* 1. (*статья*) సంపాదకీయం, ఎడిటోరియల్ 2. *воен.* అగ్రశ్రేణి

передовéрить *сов. см.* передоверя́ть

передоверя́ть, передовéрить (*вн.*) పురమాయించు, అప్పగించు

передовúк *м* అగ్రేసరుడు; ~ сéльского хозя́йства వ్యవసాయంలో అగ్రేసరుడు

передовúца *ж разг. см.* передовáя 1

передов||óй 1. అగ్ర, అగ్రగామి; ~óй отря́д అగ్రగామి దళం 2. *перен.* (*более развитой*; *прогрессивный*) అగ్రగామి, పురోగామి; ~óй мéтод పురోగామి పద్ధతి; ~ы́е стрáны అగ్రగామి (పురోగామి) దేశాలు ◇ ~áя статья́ సంపాదకీయం, ఎడిటోరియల్

передохнýть *сов. разг.* (*немного отдохнуть*) కొంచెం (స్వల్ప) విశ్రాంతి తీసుకొను

передрáзнивать, передразнúть (*вн.*) వెక్కిరించు

передразнúть *сов. см.* передрáзнивать

передря́г||а *ж разг.* సంకటం, చిక్కు; попадáть в ~у సంకటంలో చిక్కుకొను (ఇరుక్కొను)

передýмать *сов.* (*изменить своё решение*) తన మనస్సు మార్చుకొను

переды́шк||а *ж* విరామం; давáть ~у విరామం ఇచ్చు, ఊపిరి తీసుకునే వ్యవధి ఇచ్చు; не давáя ни минýты ~и ఒక్క నిమిషం విరామం లేకుండా, క్షణం కూడా ఊపిరి తీసుకునే వ్యవధి ఇవ్వకుండా; без ~и నిరంతరంగా, నిరంతరాయంగా

переéзд *м* 1. (*действие*) మారడం, మార్పడం; ~ на нóвую квартúру కొత్త వాటాలోకి మారడం 2. (*место*): железнодорóжный ~ రైల్వే క్రాసింగ్, రోడ్డు క్రాసింగ్

переезжáть, переéхать 1. (*вн.*, чéрез *вн.*) దాటు; ~ чéрез рéку నదిని దాటు 2. (*переселяться*) మారు; ~ из Москвы́ в Ленингрáд మాస్కో నుంచి లెనిన్‌గ్రాడ్‌కు మారు (వెళ్ళిపోవు); ~ на нóвую квартúру ఒకరి వాటా మారు 3. (*вн.*; *давить*) నలిగి పోవు; егó переéхал пóезд అతన్ని రైలు నలిపివేసింది

переéхать *сов. см.* переезжáть

пережáривать, пережáрить (*вн.*) 1. (*чрезмерно*) మాడ్చు 2. (*всё, многое*) అన్నీ వేయించి వేయు

пережáриваться, пережáриться అతిగా వేయించబడు

пережáрить(ся) *сов. см.* пережáривать(ся)

переждáть *сов. см.* пережидáть

пережевáть *сов. см.* пережёвывать 1

пережёвывать, пережевáть (*вн.*) 1. నమలు,

నెమరువేయు 2. *тк. несов. перен.* (*повторять одно и то же*) అదే పనిగా వల్లించు

пережива́ни||е *с* మానసిక వేదన; тяжёлые ~я దారుణమైన (దుస్సహమైన) వేదన

пережива́ть, пережи́ть **1.** (*вн.*; *жить дольше кого-л.*) ఒకరు చనిపోయిన తరువాత బతుకు; она́ пережила́ своего́ му́жа на де́сять лет [తన] భర్త చనిపోయిన తరువాత ఆమె పది సంవత్సరాలు బతికింది **2.** (*вн.*; *испытывать*) పడు; ~ го́ре దుఃఖపడు, దిగులుపడు; ~ ра́дость సంతోషపడు **3.** *тк. несов.* (*волноваться*): ~ из-за чего́-л. దేనికోసమైనా దిగులు పడు

пережида́ть, пережда́ть (*вн.*) ఆగు, వేచియుండు; ~ дождь వర్షం వెలిసేదాకా ఆగు (వేచియుండు)

пережи́ток *м* అవశేషం

пережи́ть *сов. см.* пережива́ть 1, 2

перезабы́ть *сов. разг.* (*вн.*) మరచిపోవు

перезаряди́ть *сов. см.* перезаряжа́ть

перезаряжа́ть, перезаряди́ть (*вн.*) మళ్లీ గుండు దట్టించు

перезимова́ть *сов. см.* зимова́ть

перезнако́мить *сов. разг.* (*вн.*) (కి) పరిచయం చేయు

перезнако́миться *сов. разг.* (తో) పరిచయం చేసుకొను

перезрева́ть, перезре́ть చెడమాగు, మిగల ముగ్గు

перезре́лый చెడమాగిన (మాగిపోయిన), మిగల ముగ్గిన

перезре́ть *сов. см.* перезрева́ть

переизбира́ть, переизбра́ть (*вн.*) మరల ఎన్నుకొను

переизбра́ние *с* మరల ఎన్నుకోవడం, రెండో సారి ఎన్నిక

переизбра́ть *сов. см.* переизбира́ть

переиздава́ть, переизда́ть (*вн.*) పునర్ముద్రించు, మరల అచ్చువేయు (వెలువరించు); ~ кни́гу పుస్తకాన్ని పునర్ముద్రించు

переизда́ние *с* **1.** (*действие*) పునర్ముద్రణ **2.** (*книга*) కొత్త కూర్పు, పునర్ముద్రణ

переизда́ть *сов. см.* переиздава́ть

переименова́ние *с* పేరు (నామం) మార్చడం

переименова́ть *сов.* (*вн.*) (ఒకరి) పేరు (నామం) మార్చు, (ఒకరికి) కొత్త పేరు పెట్టు

перейти́ *сов. см.* переходи́ть

перека́пывать, перекопа́ть (*вн.*; *заново*) తిరిగి (మరల) తవ్వు

перека́рмливать, перекорми́ть (*вн.*) అతిగా తినిపించు

перекати́ть(ся) *сов. см.* перека́тывать(ся)

перека́тывать, перекати́ть (*вн.*) దొర్లించు; ~ с одного́ ме́ста на друго́е ఒక స్థలంనుండి వేరొకదానికి దొర్లించు, ఒక చోటునుంచి మరో చోటుకి దొర్లించు

перека́тываться, перекати́ться దొర్లు; ~ с бо́ку на́ бок ఒక పక్కనుంచి మరొక పక్కకు దొర్లు

перекача́ть *сов. см.* перека́чивать

перека́чивать, перекача́ть (*вн.*) పంపు చేయు, తోడి వేయు

переквалифика́ция *ж* కొత్త వృత్తికోసం (క్వాలిఫికేషన్‌కోసం) శిక్షణ

переквалифици́ровать *сов.* (*вн.*) (కి) కొత్త వృత్తి పొందేందుకు శిక్షణ నిచ్చు

переквалифици́роваться *сов.* కొత్త వృత్తికోసం శిక్షణ పొందు

перекида́ть *сов. см.* переки́дывать I

переки́дывать I, перекида́ть *разг.* (*вн.*) (ఒకదాని తర్వాత మరొకటి) విసరివేయు, ఒకటొకటే విసిరేయు

переки́дывать II, переки́нуть (*вн.*, че́рез *вн.*) (మీదనుంచి) విసరు

переки́||дываться, переки́нуться **1.** (*тв.*; *кидать друг другу*) ఒకరు మరొకరికి విసురు, పరస్పరం విసురుకొను **2.** *перен. разг.* (*тв.*): ~нуться не́сколькими слова́ми పరస్పరం కొన్ని మాటలు చెప్పుకొను **3.** (*распространяться*) వ్యాపించు; ого́нь ~нулся на сосе́дние дома́ మంటలు ఇరుగుపొరుగు ఇండ్లకు వ్యాపించాయి

переки́нуть *сов. см.* переки́дывать II

переки́нуться *сов. см.* переки́дываться

перекиса́ть, переки́снуть చాలా పులిసిపోవు, బురిగిపోవు

переки́снуть *сов. см.* перекиса́ть

пе́рекись *ж хим.* పెరాక్సైడ్; ~ водоро́да హైడ్రోజన్ పెరాక్సైడ్

перекла́дина *ж* **1.** అడ్డదూలం **2.** *спорт.* హారిజాంటల్ బార్

перекла́дывать, переложи́ть (*вн.*) **1.** (*в другое место*) వేరొక స్థలంలో పెట్టు (ఉంచు), మరో చోటుకు మార్చు **2.** *перен.*: ~ вину́ на кого́-л. నేరం (తప్పు) మరొకరిమీద మోపు; ~ отве́тственность

на когó-л. ఒకరిపై బాధ్యతలను విడిచిపెట్టు; ~ рабóту на когó-л. ఒకరి పని వేరొకరికి పురామయించు 3. (*тв.*; *класть между*) మధ్యమధ్య పెట్టు; ~ посýду солóмой పింగాణీ సామాన్లకు మధ్యమధ్య గడ్డి పెట్టు 4. (*тж. рд.*; *класть слишком много*) ఎక్కువ వేయు; ~ сóли ఎక్కువ ఉప్పు వేయు ◇ ~ на мýзыку (కి) స్వరకల్పన చేయు

переклéивать, переклéить (*вн.*) తిరిగి (మరల) అంటించు (*заново наклеивать*); (వేరొక స్థలంలో) అంటించు (*на другое место*)

переклéить *сов. см.* переклéивать

перекликáться *несов.* (с *тв.*) 1. ఒకరు మరొకరిని పలకరించు (కేకవేయు, పిలుచుకొను) 2. *перен.* (తో) పోలికలు కలిగి ఉండు

перекли́чк||а *ж* పట్టీ ప్రకారం పేర్లు పిలవడం, హాజరు పిలవడం; дéлать ~у హాజరు పిలుచు

переключáтель *м* స్విచ్

переключáть, переключи́ть (*вн.*) 1. *тех.* స్విచ్ వేయు 2. *перен.*: ~ завóд на произвóдство автомоби́лей ఫాక్టరీని కార్ల ఉత్పత్తికి మార్చు; ~ разговóр на другýю тéму సంభాషణ విషయం మార్చు

переключ||áться, переключи́ться (*переходить на что-л. другое*) మారు; завóд ~и́лся на произвóдство автомоби́лей ఫాక్టరీ కార్ల ఉత్పత్తికి మారింది; он преподавáл англи́йский язы́к, а потóм ~и́лся на францýзский అతను ఇంగ్లీషు నేర్పుతూ ఉండేవాడు, తరువాత ఫ్రెంచికి మారాడు

переключéние *с* 1. *тех.* స్విచ్చింగ్ 2. *перен.* మార్చడం

переключи́ть(ся) *сов. см.* переключáть(ся)

переколоти́ть *сов. разг.* (*вн.*; *перебить*) పగల గొట్టు, పప్పుపప్పు చేయు; ~ все тарéлки ప్లేట్లన్నీ పగలగొట్టివేయు (పప్పుపప్పు చేయు)

перекопáть *сов. см.* перекáпывать

перекорми́ть *сов. см.* перекáрмливать

перекочевáть *сов. см.* перекочёвывать

перекочёвывать, перекочевáть తరలి వెళ్ళు, (వెళ్లిపోవు), సంచరించు

перекрáивать, перекрои́ть (*вн.*) మళ్లీ కత్తిరించు, తిరిగి తీర్చిదిద్దు ◇ ~ кáрту ми́ра ప్రపంచ పటాన్ని తిరిగి తీర్చిదిద్దు

перекрести́ть *сов. см.* крести́ть 3

перекрести́ться *сов. см.* крести́ться 2

перекрёстный: ~ допрóс క్రాస్ పరీక్ష (ఎగ్జామినేషన్); ~ огóнь *воен.* రెండు పక్కలనుంచి కాల్పులు

перекрёсток *м* కూడలి

перекричáть *сов.* (*вн.*) (తో) పోటీ[లు] పడి అరచు; дéти старáлись ~ друг дрýга పిల్లలు ఒకరితో ఒకరు పోటీపడి అరిచారు

перекрои́ть *сов. см.* перекрáивать

перекрути́ть *сов. см.* перекрýчивать

перекрýчивать, перекрути́ть *разг.* (*вн.*) 1. (*спутывать*) పెనవేయు, మెలిబెట్టు 2. (*портить кручением*) ఓవర్ కీ యిచ్చు

перекрывáть, перекры́ть (*вн.*) 1. (*заново*) కొత్తగా కప్పు 2. *перен. разг.* (*превышать*) మించు, అధిగమించు; ~ план ప్రణాళికను మించు 3. *перен.*: ~ движéние రాకపోకలు ఆపు; ~ дорóгу దారి అడ్డగించు; ~ рýсло реки́ (*плотиной*) నదికి ఆనకట్ట కట్టు

перекры́тие *с* (*опора крыши*) పైకప్పు ఆధారం

перекры́ть *сов. см.* перекрывáть

перекувырнýть *сов. разг.* (*вн.*) తలకిందులు చేయు

перекувырнýться *сов.* తలకిందులై పోవు

перекупáть, перекупи́ть *разг.* (*вн.*) [అడ్డంపడి] కొనివేయు

перекупи́ть *сов. см.* перекупáть

перекýпщик *м* మారు బేరగాడు

перекýр *м разг.* సిగరెట్లు కాల్చే విరామం

перекусáть *сов.* (*вн.*) చాలమందిని (అందరినీ) కరుచు

перекуси́ть *сов. см.* перекýсывать

перекýсывать, перекуси́ть 1. (*вн.*; *нитку и т.п.*) కొరికి తెంపివేయు 2. *разг.* చిరు తిండి తిను, ఫలహారం చేయు

перелáмывать, переломи́ть (*вн.*) విరుచు; ~ нáдвое రెండు ముక్కలుగా విరుచు 2. *перен.* (*преодолевать*) అధిగమించు, విదిలించుకొను; ~ сон నిద్ర విదిలించుకొను 3. *перен.* (*круто изменять*) మార్చుకొను; ~ свой харáктер తన స్వభావాన్ని మార్చుకొను ◇ ~ себя́ а) (*становиться иным*) తనను తాను మార్చుకొను б) (*подавлять в себе какое-л. чувство*) అణుచుకొను

перелáмываться, переломи́ться రెండు ముక్కలగు, సగానికి విరుగు

перелезáть, перелéзть (чéрез *вн.*) (మీదుగా) దాటిపోవు; он перелéз чéрез забóр అతను దడిమీదుగా దాటిపోయాడు

перелéзть *сов. см.* перелезáть

перелёт *м* 1. (*птиц*) తరలిపోవడం, ప్రదేశాంతర యాత్ర 2. (*самолёта*) ఫ్లైట్; беспосáдочный ~ నాన్ స్టాప్ ఫ్లైట్ 3. (*непопадание в цель*) గురికి పైన కాల్పు

перелет||áть, перелетéть 1. (чéрез *вн.*) (మీదుగా) ఎగిరిపోవు, దాటు 2. (*летя, перемещаться*) (మరో చోటుకి) ఎగిరిపోవు; птúца ~éла с одногó кустá на другóй పిట్ట ఒక పొదనుంచి మరో పొదకి ఎగిరిపోయింది

перелетéть *сов. см.* перелетáть

перелётн||ый: ~ая птúца వలసపోయే పక్షి

перелéчь *сов.* మరో చోట పడుకొను, (కి) మారు; ~ с дивáна на кровáть సోఫానుంచి మంచంలోకి మారు

переливáние *с* (*в другóй сосуд*) పోయడం ◇ ~ крóви రక్తం ఎక్కించడం

переливáть, перелúть (*вн.*) 1. పోయు, ఒంచి వేయు, ఒంపేయు; ~ из одногó стакáна в другóй ఒక గ్లాసునుంచి వేరొకదానిలో పోయు (ఒంచివేయు) 2. (*через край*) అంచుకుపైగా పోయు; он перелúл вóду чéрез край నీటిని పొర్లిపోనిచ్చాడు 3. (*отливать заново*) మరల పోతపోయు 4. *тк. несов.* (*о красках*) కదులాడు; ~ всéми цветáми рáдуги అన్ని రంగులూ కదులాడు ◇ ~ из пустóго в порóжнее ఊకదంపుడు ఉపన్యాసం చెప్పు

переливáться, перелúться 1. (*в другой сосуд*) ప్రవహించు 2. (*тж.* ~ чéрез край) పొర్లిపోవు 3. *тк. несов.* (*о красках*) (రంగులు) కదులాడు, భ్రమించు

перелистáть *сов. см.* перелúстывать

перелúстывать, перелистáть (*вн.*) 1. (*страницы*) తిప్పు, తిరగవేయు 2. (*бегло просматривать*) [పేజీలు] తిరగవేయు

перелúть *сов. см.* переливáть 1—3

перелúться *сов. см.* переливáться 1, 2

перелицевáть *сов. см.* перелицóвывать

перелицóвывать, перелицевáть (*вн.*) తిరగవేసి కుట్టు (*самостоятельно*); తిరగవేసి కుట్టించుకొను (*отдавать в перелицовку*)

переловúть *сов.* (*вн.*) పట్టుకొను; ~ всех птиц పక్షులన్నీ (పిట్టలన్నిటినీ) పట్టుకొను

переложéние *с муз.* స్వరకల్పన చేయడం, స్వరం కట్టడం

переложúть *сов. см.* переклáдывать

перелóм *м* 1. *мед.* విరగడం, ఫ్రాక్చర్, అస్థిభంగం 2. *перен.* మౌలికమైన మార్పు, తీవ్రమైన మలుపు (మారుఏ)

переломá||ть *сов.* (*вн.*) విరగగొట్టు; он ~л все игрýшки వాడు ఆట బొమ్మలన్నీ విరగగొట్టాడు

переломúть(ся) *сов. см.* перелáмывать(ся)

перелóмный: ~ момéнт మలుపు తరుణం, మూల మలుపు

перемáзать *сов. разг.* (*вн.*; *перепачкать*) మురికి (గలీజు) చేయు, మాపు

перемáзаться *сов. разг.* మురికి చేసుకొను

перемáлывать, перемолóть (*вн.*) నూరు, పొడి చేయు

перемáнивать, переманúть (*вн.*) తనవైపు ఆకర్షించుకొను (తిప్పుకొను, మళ్లించుకొను)

переманúть *сов. см.* перемáнивать

перемáтывать, перемотáть (*вн.*) 1. (на *вн.*) చుట్టు, చుట్టివేయు 2. (*заново*) మళ్లీ (తిరిగి) చుట్టు, మళ్లీ చుట్టివేయు

перемежáть *несов.* (*вн.*) మార్చి మార్చి చేయు, ఎడనెడ చేయు; ~ рабóту óтдыхом పని విరామాలను ఎడనెడ (మార్చి మార్చి) చేయు

перемежáющ||ийся: ~аяся лихорáдка ఎడనెడ కాసే (విడిచి విడిచి వచ్చే) జ్వరం

перемéна *ж* 1. మార్పు; ~ погóды వాతావరణపు మార్పు 2. (*между уроками*) విరామం, విడుపు

переменúть *сов.* (*вн.*) మార్చు[కొను]; ~ одéжду డ్రెస్సు (బట్టలు) మార్చుకొను; ~ полúтику విధానం మార్చుకొను

переменú||ться *сов.* మారు, మార్పు చెందు (పొందు, వచ్చు); ~ться к комý-л. ఒకరిపట్ల తన వైఖరి మార్చుకొను; ~ться к лýчшему మంచిగా మారు, బాగుపడు; вéтер ~лся గాలి మారింది; он óчень ~лся అతనిలో చాలా మార్పులు వచ్చాయి

перемéнн||ый (*непостоянный*) అస్థిరమైన, మారుతున్న, చంచలమైన; ~ый вéтер మారుతున్న గాలి; ~ая óблачность చంచలమైన మబ్బు ◇ ~ая величинá *мат.* అస్థిర పరిమాణం

перемéнчив||ый *разг.* అస్థిర, మారే, మారుతూన్న; ~ая погóда మారే (మారుతూన్న, అస్థిర) వాతావరణం

переместúть(ся) *сов. см.* перемещáть(ся)

переметнýться *сов. разг.*: ~ на стóрону врагá శత్రు పక్షానికి మారు

перемешáть(ся) *сов. см.* перемéшивать(ся)

перемéшивать, перемешáть (*вн.*) **1.** కలుపు, కలిపివేయు (*смешивать*); కలుపు (*ложкой*) **2.** (*приводить в беспорядок*) చిందరవందర (కిందుమీదు) చేయు, గందరగోళపరచు

перемéшиваться, перемешáться (*смешиваться*) (తో) కలిసిపోవు

перемещáть, переместúть (*вн.*) [వేరే చోటుకు] మార్చు (తరలించు), [మరో చోటుకు] పంపు (బదిలీ చేయు)

перемещáться, переместúться [మరో చోటుకు] మార్చబడు (తరలించబడు, బదిలీ అగు, పంపబడు)

перемещéние *с* జరపడం, మార్చడం; బదిలీ (*по службе*)

перемúгиваться, перемигнýться *разг.* (с *тв.*) (ఒకరు ఒకరికి) కన్ను కొట్టు

перемигнýться *сов. см.* перемúгиваться

перемúрие *с* తాత్కాలిక శాంతి సంధి, యుద్ధ విరమణ సంధి; заключáть ~ తాత్కాలిక శాంతి సంధి కుదుర్చుకొను

перемножáть, перемнóжить *мат.* (*вн.*) గుణించు

перемнóжить *сов. см.* перемножáть

перемолóть *сов. см.* перемáлывать

перемотáть *сов. см.* перемáтывать

перемывáть, перемы́ть (*вн.*) **1.** (*заново*) తిరిగి (మరల) కడిగివేయు **2.** (*всё*) అంతా కడిగివేయు

перемы́ть *сов. см.* перемывáть

перемы́чка *ж* **1.** (*соединение*) జాయింటు **2.** (*водонепроницаемое заграждение*) ఆనకట్ట

перенапрягáться, перенапрячься నిస్సత్తువ కలిగే దాకా శ్రమించు, చాలు వచ్చే దాకా శ్రమించు

перенапряжéние *с* చాలు రావడం, నిస్సత్తువ

перенапрячься *сов. см.* перенапрягáться

перенаселéние *с* అధిక జనాభా

перенаселённость *ж см.* перенаселéние

перенаселённый అధిక జనాభాగల (*о районе*); కిట కిటలాడే, ఎక్కువమంది వున్న (*о жилище*)

перенесéние *с* **1.** (*на другое место*) స్థాన భ్రంశం, స్థలం మార్పు **2.** (*на другой срок*) వాయిదా వేత (వేయడం)

перенестú(сь) *сов. см.* переносúть(ся)

перенимáть, перенять (*вн.*) అనుకరించు, అనుసరించు; ~ чéй-л. óпыт ఒకరి పద్ధతులు అనుసరించు; ~ чью-л. привы́чку ఒకరి అలవాటును అనుకరించు

перенóс *м* **1.** *см.* перенесéние **2.** (*части слова*) పదాన్ని విరవడం **3.** (*знак переноса*) హైఫన్ గుర్తు

переносúть, перенестú (*вн.*) **1.** (*на другое место*) తీసుకుపోవు (వచ్చు) **2.** (*на другой срок*) వాయిదా వేయు **3.** (*на другую строку*) [పదాన్ని] విరుచు **4.** (*выдерживать*) భరించు, తట్టుకొను; (తో) తీసుకొను (*болезнь*); он перенёс тиф అతను టైఫస్ జ్వరంతో తీసుకున్నాడు, అతను టైఫస్ జ్వరం పడ్డాడు; он не перенóсит жары́ అతను ఎండవేడి భరించలేడు, అతను ఎండవేడిని తట్టుకోలేడు **5.** (*распространять*) వ్యాపింపజేయు; кры́сы перенóсят чумý ఎలుకలు ప్లేగును వ్యాపింపజేస్తాయి

переносúться, перенестúсь **1.** *разг.* (*стремительно перемещаться*) శరవేగంతో ఒక చోటునుంచి మరో చోటుకి వెళ్ళు (వచ్చు) **2.** *перен.* (*мысленно*) ఆలోచనలు దేనికేసి అయినా వెళ్ళు; он перенёсся в дéтство ఆలోచనలు బాల్యంకేసి వెళ్ళాయి

перенóсица *ж* ముక్కుదూలం, సోణం

перенóска *ж разг.* తీసుకుపోవడం, మోసుకుపోవడం

перенóсн||ый **1.** (*портативный*) పోర్టబుల్, తేలికైన **2.** (*иносказательный*) ఉపమానంగా చెప్పబడిన; в ~ом смы́сле ఉపమానార్థం

перенóсчик *м*: ~ болéзни వ్యాధి వాహిక

переночевáть *сов.* రాత్రి గడుపు, రాత్రికి ఉండిపోవు

перенумеровáть *сов. см.* перенумерóвывать

перенумерóвывать, перенумеровáть (*вн.*) **1.** (*нумеровать*) సంఖ్య వేయు; ~ [все] странúцы పుటలన్నిటికీ సంఖ్య వేయు **2.** (*заново*) తిరిగి (మరల) సంఖ్య వేయు

перенять *сов. см.* перенимáть

переоборýдование *с* కొత్త (నూత్న) పరికరాలు (సాధనాలు) అమర్చడం, కొత్తగా ఏర్పాట్లు చేయడం

переоборýдовать *несов. и сов.* (*вн.*) కొత్త (నూత్న) పరికరాలు (సాధనాలు) అమర్చు[కొను], కొత్తగా ఏర్పాట్లు చేయు (చేసుకొను)

переобувáть, переобýть (*вн.*): ~ когó-л. ఒకరి పాదరక్షలు (బూట్లు) మార్చు; ~ ботúнки బూట్లు మార్చుకొను

переобувáться, переобýться బూట్లు (పాదరక్షలు) మార్చుకొను

переобýть(ся) *сов. см.* переобувáть(ся)

переодевáние *с* **1.** (*когó-л.*) (ఒకరికి) బట్టలు (దుస్తులు) మార్చడం **2.** (*чегó-л.*) దుస్తులు మార్చుకోవడం **3.** (*маскировка*) మారువేషం వేయడం

переодевáть, переодéть (*вн.*) **1.**: ~ когó-л.

плодон||оси́ть *несов.* కాయు, పుట్టు, ఫలించు; э́та я́блоня не ~о́сит ఈ ఆపిల్ చెట్టు కాయలు కాయదు

плодоно́сный పళ్ళు (కాయలు) కాసే, పళ్ళ నిచ్చే

плодоро́дие *с* భూ సారం, భూమి సత్తువ (ఫలదాయకత)

плодоро́дн||ый సారవంతమైన; ~ая земля́ సారవంతమైన భూమి

плодотво́рн||ый ఫలవంతమైన, ఫలప్రదమైన; ~ое сотру́дничество ఫలవంతమైన (ఫలప్రదమైన) సహకారం

пло́мб||а *ж* 1. (*на двери и т. п.*) సీలు 2. (*зубная*) మక్కు; ста́вить ~у పంటి తొర్ర పూడ్చు

пломби́р *м* ఐస్‌క్రీమ్

пломбирова́ть, запломбирова́ть (*вн.*) 1. (*опечатывать*) సీలు వేయు 2. (*зуб*) పంటి తొర్ర పూడ్చు

пло́ск||ий 1. చదునైన, సమమైన, బల్ల పరుపుగా వున్న, సమతలంగా వున్న; ~ая кры́ша చదునైన కప్పు; ~ая пове́рхность సమతలం, చదునైన, చాపకట్టు 2. (*банальный*) చప్పని, చప్పిడి; ~ая шу́тка చప్పని చమత్కారం, నిస్సారమైన జోకు

плоского́рье *с* పీఠభూమి, మిట్టభూమి

плоскогу́бцы *мн. тех.* కటింగ్ ప్లయర్

плоскосто́пие *с мед.* చదును పాదం

пло́скост||ь *ж* 1. *мат.* సమతలం; горизонта́льная ~ь క్షితిజ బల్ల; накло́нная ~ь వాలు బల్ల 2. *перен.* (*область, сфера явлений, отношений*) రంగం, దృక్కోణం; в то́й же ~и అదే దృక్కోణంలో 3. *ав.*: ~ь самолёта రెక్క ◇ кати́ться по накло́нной ~и దిగజారు

плот *м* తెప్ప, బల్లకట్టు

плоти́на *ж* ఆనకట్ట, డాము

пло́тник *м* వడ్లవాడు, వడ్రంగి, కార్పెంటరు

пло́тничать *несов.* వడ్రంగి (వడ్ల) పని చేయు. కార్పెంట్రీ చేయు

пло́тность *ж в разн. знач.* సాంద్రత; ~ жи́дкости ద్రవం సాంద్రత; ~ населе́ния జనాభా సాంద్రత

пло́тный 1. మొద్దు, దళసరి (*о материи*); మందమైన (*о бумаге*) 2. (*непроницаемый*) దట్టమైన; ~ дым దట్టమైన పొగ 3. (*о человеке*) దిట్టమైన 4. *разг.* (*сытный*) దిట్టమైన; ~ за́втрак దిట్టమైన బ్రేక్‌ఫాస్ట్

плотоя́дн||ый మాంసాహార; ~ое живо́тное మాంసాహార కార్నివోరా

плоть *ж* మాంసం, శరీరం ◇ ~ и кровь రక్తమాంసాలు; войти́ в ~ и кровь రక్తమాంసాలలో ఎక్కు, చీము రక్తంగా వంటబట్టి పోవు

пло́хо *нареч.* 1. బాగా లేదు, అధ్వాన్నంగా; ~ вести́ себя́ చెడుగా ప్రవర్తించు; ~ обраща́ться с

ке́м-л. ఒకరిని బాగా చూడకపోవు; чу́вствовать себя́ ~ ఒంట్లో బాగా లేదు, ఒంట్లో బాగుండకపోవు 2. *безл. в знач. сказ.* (*о недостатке, нехватке*) (ఏదైనా) కొరత కలిగివుండు, (కి) ఇబ్బందిగా వుండు; деньга́ми у нас бы́ло ~ మాకు డబ్బు ఇబ్బందిగా (కురదలాగా) వుంది 3. *безл. в знач. сказ.* (*о тяжёлом физическом и душевном состоянии*): ему́ ~ అతనికి ఒంట్లో బాగా లేదు, రోగి పరిస్థితి విషమంగా (గడ్డుగా) వుంది 4. *в знач. сущ. с нескл.* (*отметка*) తక్కువ మార్కులు; он получи́л ~ అతనికి తక్కువ మార్కులు వచ్చాయి

плох||о́й 1. చెడు, చెడ్డ, నాసి, అధ్వాన్నమైన, పాడు, దరిద్రపు; ~а́я пого́да పాడు (చెడ్డ, అధ్వాన్నమైన) వాతావరణం; ~а́я черта́ దుర్గుణం; ~о́е здоро́вье నాసి ఆరోగ్యం; больно́й в ~о́м состоя́нии రోగి పరిస్థితి గడ్డుగా వుంది 2. (*мрачный*) చిరాకుగా వున్న; быть в ~о́м настрое́нии చిరాకుగా వుండు 3.: ~о́е *в знач. сущ. с*: что тут ~о́го? దాని కేం?, దాంట్లో లోపం ఏమిటి?; దానికేం లోటు?; он не сде́лает тебе́ ничего́ ~о́го అతను నీ కడుపు కొట్టడు ◇ с ним шу́тки пло́хи అతన్ని అల్లాటప్పాగా తీసుకోకూడదు

площа́дка *ж* 1. గ్రౌండు, స్థలి, స్థలం; ~ для игр క్రీడా స్థలి, ప్లేగ్రౌండ్, ఆట స్థలం; баскетбо́льная и волейбо́льная ~ బాస్కెట్‌బాల్, వాలీబాల్ ప్లేగ్రౌండ్; строи́тельная ~ బిల్డింగ్ సైట్ 2. (*лестничная*) లాండింగ్ 3. (*в вагоне*) (రైలు బోగీ) ప్లాట్‌ఫార్మ్

пло́щадь *ж* 1. చౌకు, స్క్వేరు; Кра́сная ~ в Москве́ మాస్కోలోని రెడ్ స్క్వేరు 2. (*пространство*) విస్తీర్ణం; жила́я ~ నివాస విస్తీర్ణం; посевна́я ~ విత్తనం వేసే విస్తీర్ణం, సాగు భూమి విస్తీర్ణం 3. *мат.*: ~ кру́га వృత్త వైశాల్యం

плуг *м* నాగలి, దంపనాగలి; тра́кторный ~ ట్రాక్టర్ నాగలి

плут *м* మోసగాడు, దగాకోరు, టక్కరి

плута́ть *несов. разг.* దారి వెతుకుతూ తిరుగు

плу́тни *мн. разг.* జిత్తులు, కపటోపాయాలు, దగాకోరు ఉపాయాలు

плутова́тый మోసపు, మోసకారి, వంచకమైన; ~ взгляд వంచకమైన చూపు; ~ ма́льчик మోసపు అబ్బాయి, మోసకారి కుర్రాడు

плутова́ть, сплутова́ть *разг.* మోసం చేయు, మోసపుచ్చు, వంచించు, దగా చేయు

плутовство́ *с* జిత్తులు, కపటోపాయం, వంచన, దగా

плыть *несов см.* пла́вать

плю́нуть *сов. см.* плева́ть

плюс *м* 1. *мат.* (*знак*) ధన (కూడిక) గుర్తు 2. *перен. разг.* (*достоинство*) లాభం, మేలు; ~ы и ми́нусы э́той систе́мы обуче́ния ఈ విద్యా విధానపు లోపాలోపాలు (లాభనష్టాలు)

плю́хаться, плю́хнуться *разг.* (в *вн.*) కూలపడు

плю́хнуться *сов. см.* плю́хаться

плюш *м* ప్లష్ (మఖమలు లాంటి గుడ్డ)

плющ *м* ఐవీ (తీగ)

пляж *м* బీచ్

пляс *м разг.*: пуска́ться в ~ చిందుల్లోకి దిగు

пляса́ть, спляса́ть *разг.* చిందులు వేయు (తొక్కు) ◇ ~ под чью-л. ду́дку ఒకరి పాటకు చిందులు వేయు

пля́ск||а *ж* నృత్యం, తాండవం; анса́мбль пе́сни и ~и పాట, నృత్య బృందం; наро́дные ~и జానపద నృత్యాలు

пневмати́ческий న్యుమాటిక్, వాయుశక్తితో పనిచేసే

пнуть *сов. см.* пина́ть

по *предлог* I (*дт.*) 1. (*указывает на поверхность или пределы, где происходит действие*) మీద, వెంట; идти́ по доро́ге దారివెంట (రోడ్డుమీద) వెళ్ళు; е́хать по у́лице వీధి వెంట వెళ్ళు; ве́щи разбро́саны по всей ко́мнате సామాన్లు గది అంతా చిందరవందరగా వున్నాయి; хло́пнуть по плечу́ భుజం తట్టు 2. (*указывает на места, к-рые посещаются кем-л.*): ходи́ть по теа́трам థియేటర్లకు తిరుగుతూ ఉండు; бе́гать по магази́нам షాపులకు తిరుగు; путеше́ствовать по стране́ దేశం పర్యటించు, దేశాటనం చేయు 3. (*указывает то, на что направлено действие*): стреля́ть по врагу́ శత్రువు మీద కాల్పులు జరుపు; скуча́ть по де́тям పిల్లలను గురించి బెంగపెట్టు కొను 4. (*указывает на область или характер деятельности*): чемпио́н по ша́хматам చదరంగంలో చాంపియన్; рабо́тать по на́йму వేతన శ్రమ చేయు, కూలి పని చేయు; хлопота́ть по хозя́йству ఇంటి పనులు చూసుకొను; иссле́дование по матема́тике గణిత శాస్త్రంలో పరిశోధన 5. (*в направлении чего-л.*): плыть по тече́нию ప్రవాహం వాలున వెళ్ళు; идти́ по следа́м зве́ря జంతువు అడుగు జాడల్లో వెళ్ళు 6. (*в соответствии, согласно*) ప్రకారం, వల్ల, మేరకు, రీత్యా, బట్టి; по зако́ну చట్టం ప్రకారం; по национа́льности జాతి రీత్యా; по приглаше́нию ఆహ్వానం మేరకు; по пригово́ру

కోర్కు తీర్పు వల్ల (మేరకు); по призы́ву విజ్ఞప్తి మేరకు; по приказа́нию ఆజ్ఞ ప్రకారం (మేరకు); по профе́ссии వృత్తి రీత్యా; распределе́ние по труду́ పనినిబట్టి (పని ప్రకారం) పంపకం 7. (*посредством*) లో, ద్వారా; по во́здуху వాయు మార్గాన, విమానంలో; по по́чте పోస్టుద్వారా; передава́ть по ра́дио ప్రసారం చేయు; разгова́ривать по телефо́ну టెలిఫోన్‌లో మాట్లాడు 8. (*вследствие*) వల్ల, మూలంగా; по боле́зни అనారోగ్యం (అస్వస్థత) మూలంగా; по оши́бке పొరపాటువల్ల 9. (*при указании на отрезок времени*) పూట, లో, గా; по вечера́м సాయంత్రం వేళల్లో; по ноча́м రాత్రి పూట 10. (*в связи*) లో; по де́лу об уби́йстве бы́ли аресто́ваны тро́е హత్య కేసులో ముగ్గుర్ని అరెస్టు చేశారు II. *в сочет. с числ.* (*дт., вн.*) చొప్పున; по́ два రెండు (రెండేసి) చొప్పున; по́ двое ఇద్దరిద్దరు చొప్పున; по де́сять челове́к పదిమంది చొప్పున; по пять рубле́й шту́ка ఒక్కొక్కదానికి ఐదు రూబుళ్ళ చొప్పున III. (*вн.*; *вплоть до*) వరకు, దాకా; с ию́ня по сентя́брь జూన్ నుంచి సెప్టెంబరు వరకు (దాకా); вода́ по по́яс నీళ్ళు నడుం వరకు; по коле́но మోకాళ్ల వరకు (దాకా), మోకాలిబంటి IV. (*пр.*): по оконча́нии рабо́ты పని ముగింపు అనంతరం; по ме́ре того́, как приближа́лся день రోజు సమీపించేకొద్దీ

побагрове́ть *сов. см.* багрове́ть

поба́иваться *несов. разг.* (*рд. или инф.*) కొంచెం భయపడు; она́ поба́ивается туда́ идти́ అక్కడకు వెళ్లేందుకు ఆమె కొంచెం భయపడుతోంది; она́ поба́ивается ба́бушки ఆమెకు తన బామ్మ అంటే కొంచెం భయం

поба́ливать *несов. разг.* కొంచెం నొప్పిగా వుండు, కొంచెం నొప్పి పెట్టు (*немного*); అప్పుడప్పుడు నొప్పి పెట్టు (*иногда*)

побе́г I *м* (*бегство*) పరారీ, తప్పించుకుపోవడం

побе́г II *м* (*росток*) అంకురం, మొలక

побегу́шк||и *мн. разг.*: быть у кого́-л. на ~ах ఒకరివద్ద బాయ్‌గా (బంట్రోతుగా) పనిచేయు

побе́д||а *ж* **1.** విజయం; одe̍рживать ~у విజయం సాధించు (పొందు) **2.** (*в соревнованиях, на выборах*) గెలుచుకోవడం, గెలుపొందడం **3.** (*успех*) విజయం సాధించడం; ~а социали́зма в СССР సోవియట్ యూనియన్‌లో సోషలిజం విజయం

победи́тель *м* విజేత, గెలుపొందినవాడు

победи́ть *сов. см.* побежда́ть

побе́дный విజయ; ~ гимн విజయ గీతం

победоно́сный విజయోపేతమైన, విజయవంతమైన

побежа́ть *сов.* **1.** (*начать бежать*) పరుగెత్తనారంభించు **2.** (*обратиться в бегство*) కాళ్లకు బుద్ధి చెప్పు, పలాయనం చిత్తగించు

побежда́ть, победи́ть (*вн.*) **1.** (మీద) విజయం పొందు (సాధించు), దిగ్విజయం పొందు; ఓడించు (*наносить поражение*) **2.** (*одерживать победу на выборах, в игре*) గెలుచు[కొను], గెలుపు సాధించు, పరాజితం చేయు **3.** *перен.* (*преодолевать*) అధిగమించు; ~ боле́знь వ్యాధిని ఓడించు (పరాజితం చేయు); ~ тру́дности కష్టాలను అధిగమించు

побеле́ть *сов. см.* беле́ть 1

побели́ть *сов. см.* бели́ть

побе́лка *ж* **1.** (*действие*) సున్నం (వెల్ల) వేయడం **2.** (*слой мела*) సున్నం, వెల్ల

побере́жье *с* సముద్ర తీరం, సముద్రపు ఒడ్డు

побесе́довать *сов. см.* бесе́довать

поби́ть *сов.* (*вн.*) **1.** *см.* бить 2, 3 *и* 5; **2.** *разг.* (*в соревновании*) ఓడించు, అధిగమించు; ~ реко́рд రికార్డు అధిగమించు **3.** (*повредить посевы*) నష్టపరచు

поби́ться *сов.* (*разбиться*) పగిలిపోవు, పగులు ◇ ~ об закла́д పందెం వేయు (కాయు)

поблагодари́ть *сов. см.* благодари́ть

побла́жк||а *ж разг.* ఇష్టప్రకారం [చేయడం]; де́лать ~и ఇష్టప్రకారం వదలిపెట్టు

побледне́ть *сов. см.* бледне́ть

поблёкнуть *сов. см.* блёкнуть

побли́зости *нареч.* సమీపంలో, దగ్గరగా, అనతి దూరంలో; ~ от го́рода నగరం సమీపంలో, నగరానికి అనతిదూరంలో [వున్న]

побо́и *мн.* తన్నులు; переноси́ть ~ తన్నులు తిను

побо́ище *с* ఊచకోత, రక్తపాతంతో కూడిన యుద్ధం

поболта́ть *сов. разг.* కబుర్లు చెప్పుకొను; ~ полчаса́ с ке́м-л. ఒకరితో అరగంట కబుర్లు చెప్పుకొను

поборо́ть *сов.* (*вн.*) **1.** (*одержать верх*) ఓడించు, జయించు, (ఒకరి మీద) పైచేయి సాధించు **2.** (*преодолеть*) అధిగమించు; ~ себя́ ధైర్యం కూడదీసుకొను (పుంజుకొను)

побо́чный ఉప; ~ проду́кт ఉప ఫలితం (ఉత్పాదితం) ◇ ~ ребёнок *уст.* అక్రమ సంతానం

побоя́ться *сов.* (*рд. или инф.*) (చేయడానికి)

ధైర్యం లేకపోవు, సాహసించక పోవు, సాహసం లేకపోవు; ~ сказа́ть пра́вду నిజం చెప్పడానికి ధైర్యం లేకపోవు

побрани́ть *сов.* (*вн.*) కొంచెం చివాట్లు పెట్టు

побрата́ться *сов. см.* брата́ться

по-бра́тски *нареч.* సోదరభావంతో; раздели́ть ~ సోదరభావంతో పంచుకొను

побре́згать *сов. см.* бре́згать

побрести́ *сов.* కాళ్లు ఈడ్చుకొంటూ వెళ్లిపోవు (నడవసాగు)

побри́ть(ся) *сов. см.* бри́ть(ся)

побро́дить *сов.* కొంత కాలం తిరుగు, తిరిగి తిరిగి వచ్చు

поброса́ть *сов.* (*вн.*) 1. (*бросить в беспорядке*) చిందరవందరగా వదలివేయు 2. (*оставить*) విడిచి పెట్టు

побуди́тельн||ый పురికొల్పే, ప్రేరక; ~ая причи́на ప్రేరకం, పురికొల్పే కారణం

побуди́ть *сов. см.* побужда́ть

побужда́ть, побуди́ть (*вн.*) పురికొల్పు, ప్రలోభ పెట్టు, రేకెత్తించు; ~ к де́йствию కార్యాచరణకు పురికొల్పు

побужде́ние *с* ప్రేరణ, ప్రోత్సాహం

побыва́||ть *сов.* (*где-л.*) ఉండు, సందర్శించు; он ~л всю́ду అతను ప్రపంచమంతా తిరిగాడు

побы́ть *сов.* గడుపు, ఉండు; он по́был у меня́ о́коло ча́са అతను నాదగ్గర దాదాపు ఒక గంటసేపు గడిపాడు, అతను ఒక గంటసేపు నాతో వున్నాడు

пова́ди||ться *несов. разг.* మరుగు, అలవాటుపడు; ко́шка ~лась ходи́ть на ку́хню పిల్లి రోజూ వంటింటికి రాసాగింది (రావడానికి మరిగింది)

пова́дк||а *ж* జీవిత రీతి; ~и живо́тных జంతువుల జీవిత రీతులు

повали́ть I *сов. см.* вали́ть I

повали́||ть II *сов.*: ~л снег మంచు కుప్పలుగా పడసాగింది; из трубы́ ~л дым చిమ్నీనుంచి పొగ మేఘాలు రాసాగాయి

повали́ться *сов. см.* вали́ться

пова́льн||ый సార్వత్రిక, మూకుమ్మడి, సామూహిక; ~ая боле́знь సామూహిక (సర్వత్రా వ్యాపించే) వ్యాధి; ~ое увлече́ние సామూహిక వ్యామోహం

поваля́ться *сов.* 1. దొర్లు 2. *разг.* (*в постели*) [పక్కమీద] దొర్లు

по́вар *м* వంటవాడు, వంటమనిషి

пова́ренн||ый: ~ая кни́га వంటకాల (వంటలు, వార్పుల) పుస్తకం; ~ая соль ఉప్పు

повари́ха *ж* వంటమనిషి, వంటకత్తె

поварско́й వంటవాని; ~ колпа́к వంటవాని టోపీ

по-ва́шему *нареч.* 1. (*по вашему желанию*) మీ ఇష్టప్రకారం; он сде́лал ~ అతను మీ ఇష్టప్రకారం చేశాడు; пусть бу́дет ~, будь ~ మీ యిష్టం వచ్చినట్లే కానియ్యండి 2. *в знач. вводн. сл.* (*по вашему мнению*) [మీరేం] అంటారు, [మీరేం] అనుకుంటున్నారు; ~, он придёт? అతను వస్తాడంటారా?; ~, э́то хорошо́? ఇది మంచి పనేనా (పనేనంటారా)?

пове́дать *сов.* (*вн.*) చెప్పు, తెలియజేయు; ~ та́йну రహస్యం (రహస్యాన్ని) తెలియజేయు

поведе́ние *с* ప్రవర్తన, నడత, నడవడిక; плохо́е ~ దుష్ప్రవర్తన

повезти́ *сов. см.* везти́ II

повелева́ть, повеле́ть 1. *тк. несов.* (*тв.*; *править, управлять*) పాలించు, పరిపాలించు 2. (*приказывать*) ఆజ్ఞాపించు

повеле́ть *сов. см.* повелева́ть 2

повели́тель *м* పాలకుడు

повели́тельный ఆజ్ఞాపూర్వకమైన; ~ тон ఆజ్ఞాపూర్వక స్వరం

поверга́ть, пове́ргнуть (*вн.*) (లో) ముంచు, (కి) కలిగించు; ~ кого́-л. в уны́ние ఒకరిని క్రుంగదీయు; ~ кого́-л. в печа́ль ఒకరికి విచారం కలిగించు

пове́ргнуть *сов. см.* поверга́ть

пове́ренный *м* అటార్నీ ◇ ~ в дела́х *дип.* ఇన్‌ఛార్జి ఎంబాసడర్ (రాయబారి)

пове́рить *сов. см.* ве́рить *и* поверя́ть

пове́рка *ж* 1.: ~ вре́мени (*по радио*) టైమ్ సిగ్నల్ 2. (*перекличка*) హాజరు పిలుపు, రోల్ కాల్

поверну́ть(ся) *сов. см.* повора́чивать(ся)

поверте́ть *сов.* [చేతుల్లో] తిప్పు, అటు ఇటు తిప్పు

повёртывать(ся) *несов. см.* повора́чивать(ся)

пове́рх *предлог* (*рд.*) పై, పైన, మీదుగా, పైగా; ~ пла́тья на ней бы́ло наде́то пальто́ ఫ్రాకుపైన ఆమె కోటు ధరించింది; смотре́ть ~ очко́в కళ్లజోడు మీదుగా చూచు, సులోచనాల పైగా చూచు

пове́рхностны||й 1. ఉపరిభాగ, పై; ~й слой по́чвы మట్టి పై పొర 2. *перен.* పైపై, విడివిడి; ~е зна́ния పైపై (మిడిమిడి) జ్ఞానం

пове́рхность *ж* ఉపరిభాగం, ఉపరితలం

по́верху *нареч. разг.* ఉపరితలం మీదుగా (పైన)

пове́рье *с* నమ్మిక, మూఢ విశ్వాసం

поверя́ть, пове́рить (*вн. дт.*; *доверяя, сообщать*) (ఒకరికి ఏదైనా) చెప్పు[కొను], వెళ్లబోసుకొను; ~ кому́-л. своё го́ре ఒకరికి తన బాధ వెళ్లబోసుకొను (చెప్పుకొను)

пове́са *м разг.* విలాసపరుడు, విలాసవంతుడు, రంగేళీరాజా

повеселе́ть *сов.* ఉత్సాహపరుడగు, ఉత్సాహం పొందు (పుంజుకొను), సంతోషపరుడగు, (ఒకరికి) హుషారు వచ్చు

повесели́ться *сов.* ఉల్లాసంగా కాలం గడుపు, ఉల్లాసంగా కాలక్షేపం చేయు

пове́сить *сов. см.* ве́шать I

пове́ситься *сов. см.* ве́шаться

повествова́ние *с* 1. (*действие*) చెప్పడం, వివరించడం 2. *лит.* కథ, కథనం

повествова́тельный వివరణాత్మక, కథాకథన; ~ стиль వివరణాత్మక (కథాకథన) శైలి

повествова́ть *несов.* (о *пр.*) (గురించి) చెప్పు, వివరించు

повести́ *сов. см.* поводи́ть II

повести́сь *сов. разг.*: уж так повело́сь ఆచారం ఏమిటంటే, ఆచారం ప్రకారం

пове́стка *ж* 1. నోటీసు, సమన్లు; ~ в военкома́т సైనిక సమన్లు; ~ в суд కోర్టు సమన్లు 2. *разг.*: ~ дня చర్చనీయాంశాలు, ఎజెండా

по́весть *ж* కథ, నవలిక, చిన్న నవల

пове́шени||е *с* ఉరి, ఉరితీత; пригова́ривать к ~ю ఉరితీయాలని (ఉరితీసి చంపాలని) తీర్పు చెప్పు

пове́шенный *м* ఉరితీయబడినవాడు

пове́я||ть *сов.* (*подуть слегка*) వీచు; ~ло прохла́дой చల్లని (పిల్ల) గాలి (మందపవనం) వీచింది

повида́ть *сов. разг.* (*вн.*) 1. చూచు; мно́го ~ చాలా చూచు 2. (*пережить*) చాలా కష్టనష్టాలను చూచు 3. (*увидеться, встретиться*) కలుసుకొను, కలియు; я не смог ~ его́ అతన్ని కలవలేకపోయాను (కలుసుకోలేకపోయాను)

повида́ться *сов. см.* повида́ть 3

по-ви́димому *вводн. сл.* -అట్లు కనిపించు; ~, он не придёт అతను రానట్లు కనిపిస్తోంది, అతను వచ్చేటట్లు లేదు

пови́дло *с* జామ్

пови́нность *ж* విధి, బాధ్యత; во́инская ~ సార్వత్రిక సైనిక కొలువు; трудова́я ~ తప్పనిసరి శ్రమ

повинова́ться *несов. и сов.* (*дт.*) (ఒకరికి) లోబడు, (ఒకరి) ఆజ్ఞను పాటించు, ఆజ్ఞను మన్నించు

повинове́ни||е *с* లోబడిపోవడం, ఆజ్ఞానువర్తన, విధేయత; держа́ть кого́-л. в ~и ఒకరిని అదుపులో పెట్టుకొను

повиса́ть, пови́снуть 1. (на *пр.*) (కి) వేలాడు; ~ на верёвке తాడుకి (తాటికి) వేలాడు 2. (*свисать*) వేలాడు; во́лосы намо́кли и пови́сли జుట్టు తడిసి వేలాడి వుంది ◇ ~ в во́здухе అపరిష్కృతంగా వుండు

пови́снуть *сов. см.* повиса́ть

по́вод I *м* (*ремень, узда*) కళ్లెం ◇ быть на поводу́ у кого́-л. ఒకరికి పక్క తాళం వేయు

по́вод II *м* (*основание*) సందర్భం, కారణం; ~ к войне́ యుద్ధానికి కారణం; по како́му ~у? ఏ (దేని) సందర్భంగా?; без вся́кого ~а ఏ కారణం లేకుండా; дава́ть ~ к чему́-л. (దేనికైనా) ఆధారం (ఆస్పదం) ఇచ్చు

поводи́ть I *сов.* (*вн.*) తిప్పు; ~ кого́-л. по вы́ставкам ఒకరిని ప్రదర్శనలకి తిప్పు

поводи́ть II, повести́ (*тв.*) ఆడించు, కుదుపు; ~ бровя́ми కనుబొమలు ఆడించు (కదుల్చు); ~ плеча́ми భుజాలు కుదించు (కుదుపు)

пово́зка *ж* బండి

повора́чива||ть, поверну́ть 1. (*вн.*; *изменять положение*) దొర్లించు; ~ть на́ бок పక్కకు దొర్లించు; ~ть на́ спину వీపుపైన దొర్లించు 2. (*изменять направление*) మళ్లించు, తిప్పు, తిరుగు; ~ть наза́д వెనక్కు తిప్పు; река́ ~ет на юг నది దక్షిణానికి వంపు తిరుగుతోంది

повора́чиваться, поверну́ться తిరుగు, దొర్లు; ~ круго́м వెనక్కి తిరుగు; ~ на́ спину వీపుపైన దొర్లు ◇ де́ло поверну́лось к лу́чшему వ్యవహారం మంచిగా పరిణమించింది

поворо́т *м* 1. మలుపు; де́лать ~ మలుపు తిరుగు, మళ్లు; второ́й ~ напра́во కుడిపక్క రెండో మలుపు 2. *перен.* మార్పు, మలుపు; ~ к лу́чшему నిర్ణాయకమైన మంచి మలుపు

поворо́тный 1. *тех.* రొటేటింగ్; ~ круг తిరిగే చక్రం 2. *перен.* మలుపు; ~ моме́нт మలుపు ఘట్టం

повреди́ть *сов. см.* поврежда́ть *и* вреди́ть

поврежда́ть, повреди́ть (*вн.*) 1. (*портить*) పాడుచేయు, భగ్నం చేయు; ~ маши́ну కారుకి దెబ్బ తగిలించుకొను, కారుని పాడుచేయు 2. (*ранить*) (కు) దెబ్బ తగిలించుకొను; ~ но́гу కాలికి దెబ్బ తగిలించుకొను

повреждáться *несов.* దెబ్బ తిను

повреждéни||е *с* (*действие*) పాడుచేయడం, భగ్నం చేయడం 2. (*изъян, поломка*) లోపం, నష్టం; большие ~я భారీ నష్టాలు

повремéнн||ый గంట, రోజు, వారం; ~ая оплáта గంట (రోజు, వారం) వేతనం (కూలి)

повседнéвн||ый రోజువారీ; ~ые нýжды రోజువారీ అవసరాలు; товáры ~ого спрóса నిత్యావసరం (నిత్య వాడకపు) వస్తువులు

повсемéстно *нареч.* సర్వత్రా, అన్ని చోట్లా

повсемéстный సార్వత్రిక

повстáнец *м* పితూరీదారు, తిరుగుబాటుదారు

повстáнческ||ий పితూరీ, తిరుగుబాటు; ~ое движéние తిరుగుబాటు ఉద్యమం

повстречáть *сов. разг.* (*вн.*) కలుసుకొను, కలియు

повстречáться *сов.* (с *тв.*) కలుసుకొను, ఎదురుపడు

повсю́ду *нареч.* సర్వత్రా, అన్ని చోట్లా, ఎల్లెడలా

повторéние *с* పునశ్చరణ, వల్లెవేయడం

повтори́ть(ся) *сов. см.* повторя́ть(ся)

повторя́ть, повтори́ть (*вн.*) పునశ్చరణ చేయు, వల్లించు, వల్లె వేయు; скóлько раз нáдо ~ тебé? నీకు ఎన్ని సార్లు చెప్పాలి?

повторя́ться, повтори́ться 1. (*говорить одно и то же*) వల్లించు, చెప్పిందే చెప్పు 2. (*случаться вновь*) [మళ్లీ] వచ్చు, మరల (తిరిగి) సంభవించు (జరుగు); сердéчный при́ступ повтори́лся గుండె పోటు మళ్లీ వచ్చింది; [подзéмные] толчки́ повтори́лись భూ కంపనాలు మరల మరల జరిగాయి (సంభవించాయి)

повы́сить(ся) *сов. см.* повышáть(ся)

повышáть, повы́сить (*вн.*) 1. (*делать более высоким*) పెంచు, హెచ్చించు; ~ цéны ధరలు హెచ్చించు 2. (*усиливать, увеличивать*) పెంపొందించు; ~ акти́вность масс ప్రజాబాహుళ్యపు క్రియాశీలతను పెంపొందించు; ~ отвéтственность బాధ్యతను పెంపొందించు; ~ производи́тельность трудá శ్రమ ఉత్పాదకతను పెంపొందించు (పెంచు) 3. (*делать более значительным*) పెంపొందించు; ~ роль учи́теля ఉపాధ్యాయుని పాత్ర పెంపొందించు 4. (*по службе*) ప్రమోట్ చేయు ◇ ~ гóлос на когó-л. ఒకరితో గొంతు హెచ్చించి (పెంచి) మాట్లాడు

повышáться, повы́ситься 1. పెరుగు, పొంగు; ýровень воды́ повышáется నీళ్లు పొంగుతాయి 2. (*увеличиваться*) పెరుగు; жи́зненный ýровень повы́сился జీవన ప్రమాణాలు పెరిగాయి 3. (*улучшаться*) మెరుగగు; успевáемость повы́силась [స్కూల్] ప్రోగ్రెస్ మెరుగైంది 4. (*становиться более уважаемым*) పైకి ఎదుగు; ~ в чьём-л. мнéнии ఒకరి దృష్టిలో పైకి ఎదుగు 5. (*в должности*) పైకివచ్చు, ప్రమోట్ చేయబడు; ~ по слýжбе ఉద్యోగంలో పైకి వచ్చు (ప్రమోట్ చేయబడు)

повышéние *с* పెంపు, పెరుగుదల, పెంచడం; ~ жи́зненного ýровня జీవన ప్రమాణాలను పెంచడం, జీవన ప్రమాణాలలో పెరుగుదల; ~ зарплáты జీతం పెరుగుదల

повы́шенн||ый అధిక; ~ый интерéс అధికతరమైన ఆసక్తి; ~ая температýра హై టెంపరేచరు; ~ое кровянóе давлéние అధిక రక్తపు పోటు

повязáть(ся) *сов. см.* повя́зывать(ся)

повя́зка *ж* 1. [చొక్కా చేతి] పట్టీ (*нарукавная*); తలపట్టీ (*головная*) 2. (*бинт*) కట్టు, బ్యాండేజి

повя́зывать, повязáть (*вн.*) కట్టుకొను, కట్టు; ~ гáлстук టై కట్టుకొను, ముడి వేసుకొను; ~ гóлову платкóм తలకు రుమాలు కట్టుకొను; ~ платóк на шéю మెడకు రుమాలు కట్టుకొను

повя́зываться, повязáться (*тв.*): ~ платкóм తలను రుమాలుతో కప్పుకొను

погасáть, погáснуть ఆరు, చల్లారు, ఆరిపోవు; сигарéта погáсла సిగరెట్టు ఆరిపోయింది

погаси́ть *сов. см.* гаси́ть *и* погашáть

погáснуть *сов. см.* гáснуть *и* погасáть

погашáть, погаси́ть (*вн.*) 1. (*долги и т. п.*) తీర్చు [కొను], తీర్చివేయు 2. (*марки*) ముద్ర వేయు; ~ мáрку తపాలా బిళ్లపై ముద్రవేయు

погашéние *с* 1. (*долгов и т. п.*) తీర్చడం, తీర్చి వేయడం; ~ зáйма రుణం తీర్చివేయడం 2. (*марки*) ముద్ర వేయడం

погибáть, поги́бнуть 1. కూలిపోవు (*о самолёте*); ధ్వంసమైపోవు, నాశనమైపోవు (*о корабле*) 2. (*умирать*) నేలకొరుగు, ప్రాణం కోల్పోవు; ~ траги́ческой смéртью దుర్మరణం చెందు (పాలగు), (కు) బలి అగు; от наводнéния поги́бли двáдцать человéк వరదకు ఇరవైమంది బలి అయ్యారు, వరదలో ఇరవైమంది ప్రాణాలు కోల్పోయారు

поги́бнуть *сов. см.* погибáть

поги́бший *м* నేలకొరిగినవాడు

поглáд||ить *сов. см.* глáдить ◇ за э́то по голóвке не ~ят ఇలాంటి పని చేస్తే మెచ్చరు

поглáживать *несов.* (*вн.*) తట్టు, నిమురు

поглотúть *сов. см.* поглощáть

поглощ||áть, поглотúть (*вн.*) 1. (*принимать, вбирать в себя*) పీల్చు, పీల్చివేయు; ~áть вóду తాగివేయు; ~áть свет శోషించు, విచూషించు 2. *перен.* మింగు, కబళించు, ఆపోశన పట్టు; он ~áет ромáн за ромáном అతను నవలలు వరుసగా నమిలి మింగేస్తాడు 3. *перен.* (*всецело захватывать*) (లో) మగ్నమగు, నిమగ్నమగు, లీనమగు; он ~ён своéй рабóтой అతను పనిలో నిమగ్నుడవుతాడు (లీనమవుతాడు) 4. *перен.* (*требовать много времени, затрат и т. п.*) పట్టు, మింగు; э́та рабóта поглотúла мнóго врéмени ఈ పనికి చాలా కాలం పట్టింది, ఈ పని చాలా టైము మింగేసింది; строúтельство дóма поглотúло все срéдства గృహ నిర్మాణం డబ్బంతా మింగేసింది

поглощéние *с*: ~ воды́ నీళ్ళ పీల్చడం; ~ свéта కాంతి శోషణం (విచూషణ)

поглупéть *сов. см.* глупéть

поглядéть(ся) *сов. см.* глядéть(ся)

поглядывать *несов.* (వైపు) చూపులు విసురు; (ఒకరిని, దేనినైనా) చూసుకొను, (ఒకరిపై) ఓ కన్ను వేసి వుంచు (*за кем-л.*)

погнáть *сов. см.* гнать 1—4

погнáться *сов. см.* гнáться

погнушáться *сов. см.* гнушáться

поговорúть *сов.* (с *тв.*) (తో) మాట్లాడు, సంభాషించు

поговóрка *ж* సామెత

погóд||а *ж* వాతావరణం; хорóшая ~а మంచి వాతావరణం; прогнóз ~ы వాతావరణ జోస్యం ◇ э́то ~ы не дéлает దానికి నిర్ణాయక[మైన] ప్రాముఖ్యం లేదు; ждать у мóря ~ы వృథా ఆశలు పెట్టుకొని చేతులు ముడుచుకొని కూర్చొను

погод||úть *сов. разг.* ఉండు, వేచి వుండు, కాచుకొని వుండు, ఆగు; ~úте [немнóго] [కొంచెం సేపు] ఉండండి; немнóго ~я́ కొంచెం సేపు తరువాత; [ну] ~ú[те]! ఉండు (ఉండండి) చూపిస్తాను!

погóдки *мн.*: онú ~ వాళ్ళ మధ్య ఓ ఏడాది ఎడం వుంది

погóжий చక్కటి, మంచి; ~ день చక్కటి (మంచి) రోజు

поголóвно *нареч.* అందరూ, ప్రతివాడూ, ప్రతి ఒక్కరూ; все ~ సర్వులూ, ప్రతి ఒక్కరూ

поголóвный (*всеобщий*) సార్వత్రిక, సాధారణ

поголóвье *с* సంఖ్య; ~ скотá పశువుల సంఖ్య

погóнный లీనియర్, పొడవైన, ఏకఘాత; ~ метр లీనియర్ (ఏకఘాత) మీటర్

погóнщик *м* తోలేవాడు, నడిపేవాడు; ~ слонá మావటివాడు

погóня *ж* 1. (*преследование*) వెంటతరుమడం, వెంబడించడం, వెంటతరుము 2. (*группа преследующих*) వెంటతరిమేవాళ్ళ 3. *перен.* వేట, వాంఛ; ~ за мóдой ఫేషను వ్యామోహం; ~ за при́былью లాభాల వేట

погоня́ть *несов.* (*вн.*) 1. తోలు 2. *перен. разг.* (*торопить*) త్వరపెట్టు, వేగిరించు, తొందరపెట్టు

погоревáть *сов.* కొంత (ఒకింత) సేపు విచారించు

погорéлец *м* అగ్ని బాధితుడు

погорéть *сов.* (*лишиться имущества во время пожара*) అగ్ని బాధితుడగు, అగ్నిప్రమాదంలో సామానులన్నీ పోగొట్టుకొను

погорячúться *сов. см.* горячúться

погостúть *сов. см.* гостúть

погранúчник *м* సరిహద్దు దళ (గస్తీదళ) సైనికుడు

погранúчн||ый *в разн. знач.* సరిహద్దు; ~ая застáва సరిహద్దు గస్తీ చౌకీ; ~ая зóна సరిహద్దు ప్రాంతం; ~ая полосá సరిహద్దు రేఖ; ~ые войскá సరిహద్దు భద్రతా దళాలు

пóгреб *м* పాతర, నేల మాళిగ, సెల్లార్; ~ со льдом గడ్డమంచుతో నింపిన నేల మాళిగ

погребáльн||ый అంత్యక్రియ; ~ый обря́д అంత్యక్రియలు (కర్మకాండలు); ~ое шéствие అంత్యక్రియలు

погребáть, погрестú (*вн.*) పూడ్చు, పూడ్చిపెట్టు, ఖననం చేయు

погребéние *с* పూడ్చడం, పూడ్చివేయడం, ఖననం

погремýшка *ж* గిలక్కాయ

погрестú *сов. см.* погребáть

погрешúть *сов. см.* грешúть 2

погрéшность *ж* [చిన్న] లోపం, పొరపాటు, తప్పు

погрóм *м* హత్యాకాండ, దౌర్జన్యకాండ, కొల్లగొట్టడం, కొల్ల

погрóмн||ый 1. కొల్ల, దౌర్జన్యకాండ; ~ые рéчи దౌర్జన్యకాండను రెచ్చగొట్టే ఉపన్యాసాలు (ప్రసంగాలు) 2. *разг.* (*содержащий резкие выпады*) తీవ్ర ఖండనతో కూడిన; ~ая статья́ తీవ్ర ఖండనతో కూడిన వ్యాసం

погружáть, погрузúть (*вн.*) 1. (в *вн.*; *опу-*

скать в воду и т. п.) (లో) ముంచు **2.** (на *вн.*; *вещи, груз и т. п.*) (పైకి) ఎక్కించు, (లో) లోడ్ చేయు

погружáться, погрузи́ться **1.** (*опускаться*) (లో) లోతుకు పోవు, డైవింగ్ చేయు, మునుగు **2.** *перен.* (в *вн.*) (లో) మునుగు, మునిగిపోవు; ~ в сон నిద్రలో మునుగు; ~ в чтéние చదువులో మునిగిపోవు; гóрод погрузи́лся в тишину́ నిశ్శబ్దం నగరాన్ని అలుముకొంది, నగరం నిశ్శబ్దంలో మునిగిపోయింది **3.** (*садиться с грузом*) ఎక్కు

погрузи́ть *сов. см.* погружáть *и* грузи́ть 2

погрузи́ться *сов. см.* погружáться *и* грузи́ться

погру́зка *ж* [సామాన్లు] ఎక్కించడం, లోడింగ్ చేయడం

погрязáть, погря́знуть (в *пр.*) **1.** (*в чём-л. вязком*) (లో) చిక్కు[కొను] **2.** *перен.* (లో) మునుగు, క్కు[కొను]; ~ в долгáх అప్పుల్లో మునుగు (చిక్కుచికొను)

погря́знуть *сов. см.* погрязáть

погуби́ть *сов. см.* губи́ть

погуля́ть *сов. см.* гуля́ть 1 *и* 3

под, подо *предлог* I (*вн., тв.*) **1.** (*ниже чего-л.*) కింద, క్రింద; залезáть ~ стол బల్లకింద పాకు; сидéть ~ столóм బల్లకింద కూర్చొను; встать ~ дéрево చెట్టుకింద నిలబడు; стоя́ть ~ дéревом చెట్టుకింద నిలబడివుండు; спускáться ~ зéмлю భూగర్భంలోకి దిగు; рабóтать ~ землёй భూగర్భంలో పని చేయు **2.** (*около, ближе чего-л., в зоне действия чего-л.*) సమీపంలో, పరిసరాల్లో, దగ్గర, పొలిమేరలో; поéхать на дáчу ~ Москву́ మాస్కో సమీపంలో వేసవి గృహానికి వెళ్ళు; жить на дáче ~ Москвóй మాస్కో సమీపంలోని వేసవి గృహంలో ఉండు (గడుపు); би́тва ~ Москвóй మాస్కో పొలిమేరలో యుద్ధం; попадáть ~ дождь వర్షంలో చిక్కుకొను; гуля́ть ~ дождём వర్షంలో షికారు చేయు **3.** (*указывает на положение или состояние*) లో, కింద; попадáть ~ влия́ние ప్రభావంలో పడు, ప్రభావితుడగు; находи́ться ~ влия́нием ప్రభావం కింద వుండు; ~ арéстом నిర్బంధంలో, అరెస్టులో; находи́ться ~ наблюдéнием врачá డాక్టరు పర్యవేక్షణ కింద ఉండు **4.** (*для чего-л.*): отвести́ сарáй ~ дровá పాకను కట్టెలకు కేటాయించు; сарáй зáнят ~ дровá పాకలో కట్టెలు ఉన్నాయి (ఉంచబడుతాయి); им ну́жно помещéние ~ контóру వాళ్ళకి ఆఫీసుకోసం ఒక గది కావాలి II. (*вн.*) **1.** (*о времени*) ముందు (*накануне*); దాదాపు (*о возрасте*); ~ вéчер సాయంత్రం కాబోతుండగా; ~ Нóвый год సంవత్సరాది ముందు రోజున; **ей** ~ сóрок ఆమెకు దాదాపు నలభై ఏళ్ళు **2.** (*похожий, наподобие*) మాదిరి, పోలిన; ~ мрáмор చలువ రాయి మాదిరి (గా వున్న), చలువ రాతిని పోలిన **3.** (*в обмен на какое-л. ручательство*) మీద; ~ залóг బెయిల్‌మీద; сдавáть пакéт ~ распи́ску పాకెట్టు ముట్టినట్టు సంతకం [పెట్టించుకొను] **4.** (*в сопровождении*): ~ аплодисмéнты కరతాళధ్వనులు చేస్తూండగా; ~ зву́ки госудáрственного ги́мна జాతీయ గీతం మోగుతూండగా; петь ~ му́зыку వాయిద్యానికి అనుగుణంగా పాడు; писáть ~ диктóвку చెప్తూండగా (డిక్టేట్ చేస్తూండగా) రాయు III. (*тв.*; *при наличии признака, свойства*): пóд бокóм దగ్గర, పక్కన; быть ~ вопрóсом అపరిష్కృతంగా వుండు, తేల కపోవు; пóд гору కొండవాలుకి, దిగువకి; ~ знáменем Лéнина లెనిన్ పతాకకింద; ~ назвáнием పేరుగల, అనబడే; пóд носом у когó-л. ఒకరి కళ్ళ ముందు; быть ~ парусáми బయల్దేరడానికి సిద్ధంగా వుండు

подавáльщица *ж* (*в столовой*) సర్వరు, పరిచారిక, వెయిట్రెస్

подавáть, подáть (*вн.*) **1.** ఇచ్చివేయు, అందజేయు, అందించు; ~ кни́гу పుస్తకం అందించు (ఇచ్చివేయు); ~ пальтó కోటు వేసుకోవడంలో తోడ్పడు **2.** (*ставить на стол*) పెట్టు; ~ обéд భోజనం (డిన్నరు) పెట్టు **3.** (*автомашину и т. п.*) తెచ్చు; ~ маши́ну к подъéзду కారును వాకిలి దగ్గరకు తెచ్చు; пóезд подаду́т на втору́ю платфóрму రైలు రెండవ ప్లాట్‌ఫార్మ్‌కి వస్తుంది **4.** (*представлять в письменном виде*) పెట్టు[కొను]; ~ прошéние దరఖాస్తు పెట్టుకొను; ~ в суд కోర్టులో కేసు పెట్టు **5.** (*производить, делать и т. п.*) చేయు, ఇచ్చు; ~ комáнду ఆజ్ఞ ఇచ్చు, ఆజ్ఞాపించు; ~ сигнáл సంకేతం చేయు, సిగ్నల్ ఇచ్చు **6.** *спорт.* అందించు; ~ мяч బంతిని అందించు ◇ ~ гóлос నోరు విప్పు; ~ надéжду комý-л. ఒకరికి ఆశలు కలిగించు, ఒకరిని ఆశపెట్టు; ~ надéжды на чтó-л. ఆశ గొలుపు; ~ пóвод కారణం అగు; ~ примéр ఆదర్శం చూపించు; ~ совéт సలహా ఇచ్చు; ~ телегрáмму టెలిగ్రామ్ పంపించు; не ~ при́знаков жи́зни బతికి వున్న సూచన కనపరచకపోవు (చూపించకపోవు)

подава́ться, пода́ться **1.** వెనక్కు కదలు (జారు కొను) (*назад*); ముందుకు కదలు (*вперёд*) **2.** *разг.* (*уступать*) (కు) లొంగిపోవు **3.** *разг.* (*уезжать*) వెళ్ళిపోవు

подави́ть *сов. см.* подавля́ть

подави́ться *сов. см.* дави́ться

подавле́ние *с* అణచివేత, అదుపులో పెట్టడం

пода́вленность *ж* కుంగిపోవడం

пода́вленный **1.** (*приглушённый*) సన్నగా వినిపించే **2.** (*о восстании и т. п.*) అణచివేయబడిన **3.** (*о настроении*) కుంగిపోయిన

подавля́ть, подави́ть (*вн.*) **1.** (*мятеж, восстание*) అణచు, అణచివేయు, అణగదొక్కు, అదుపులో పెట్టు **2.** (*чувство*) అణచుకొను; ~ гнев కోపం అణచుకొను

подавля́ющ||ий **1.** (*превосходящий*) అధిక, అత్యధిక, గట్టి; ~ее большинство́ అత్యధిక (అధిక) మెజారిటీ **2.** (*гнетущий*) పీడించే, కుంగదీసే

пода́вно *нареч. разг.* అసలు, అంతకన్న, [ఒకరి] మాట చెప్పనే అక్కరలేదు

пода́гра *ж мед.* వాతరోగం

подагри́ческий వాతరోగ, వాత రోగానికి సంబంధించిన

подари́ть *сов. см.* дари́ть

пода́рок *м* కానుక, బహుమతి; получа́ть ~ కానుక (బహుమతి) పొందు

пода́тель *м офиц.* లేఖాహరుడు, లేఖ అందించేవాడు

пода́тливость *ж* **1.** లోబడే గుణం, మెత్తదనం **2.** *перен.* (*уступчивость*) లొంగిపోయే గుణం

пода́тливый **1.** (*о материале*) మెత్తని **2.** *перен.* (*уступчивый*) మెత్తని, మెతక

пода́ть(ся) *сов. см.* подава́ть(ся)

пода́ча *ж* **1.** (*заявления и т. п.*) పెట్టడం, సమర్పించడం **2.** *тех.* ఫీడ్ **3.** *спорт.* అందించడం, సర్వీస్ చేయడం ◇ ~ голосо́в ఓటింగు

пода́чка *ж разг.* లంచం, మామూలు

подба́вить *сов. см.* подбавля́ть

подбавля́ть, подба́вить (*вн.*) ఇంకా కొంచెం పెట్టు; కలుపు (*подмешивать*)

подба́дривать *несов. см.* подбодря́ть

подбега́ть, подбежа́ть (к *дт.*) (కు, దగ్గరకు) పరుగెత్తుతూ వచ్చు

подбежа́ть *сов. см.* подбега́ть

подбива́ть, подби́ть (*вн.*) **1.** (*обувь*) కొత్త సోల్ వేయు, రిసోల్ వేయు **2.** *разг.* (*делать подкладку*) లైనింగ్ వేయు; ~ ме́хом బొచ్చు లైనింగ్ వేయు **3.** *разг.* (*подстрекать*) రెచ్చగొట్టు; ~ на что́-л. దేనినైనా చేసుందుకు రెచ్చగొట్టు **4.** *разг.* (*повреждать*): ~ глаз ముఖం పగులగొట్టు; ~ самолёт విమానాన్ని కూల్చివేయు

подбира́ть, подобра́ть (*вн.*) **1.** ఏరు, పోగుచేయు; ~ коло́сья పరిగ ఏరు (పోగు చేయు); ~ ра́неных క్షతగాత్రులను పోగుచేయు **2.** (*выбирать*) ఎంపిక చేయు, ఎంచుకొను; ~ ка́дры по деловы́м ка́чествам వ్యవహార యోగ్యతలను బట్టి మనుషులను ఎంపిక చేయు; ~ что́-л. под цвет чего́-л. ఒకదాని రంగుకి అమరే దేన్నైనా ఎంపిక చేయు, ఒకదాని రంగుకి మాచ్ అయే మరో వస్తువును ఏరు

подбира́ться, подобра́ться **1.** (*составляться, образовываться*) ఏర్పరచుకొను, సెలెక్టు అగు, సమకూర్చబడు **2.** (*подкрадываться*) మెల్లగా దగ్గరకు వచ్చు, చడీ చప్పుడూ లేకుండా దగ్గరకు వచ్చు

подби́ть *сов. см.* подбива́ть

подбодри́ть *сов. см.* подбодря́ть

подбодря́ть, подбодри́ть (*вн.*) ఉత్సాహపరచు, (కి) ధైర్యం నూరిపోయు (చెప్పు)

подбо́р *м* **1.** (*действие*) ఎంపిక, సెలెక్షన్; ~ ка́дров సిబ్బంది ఎంపిక **2.** (*коллекция, собрание*) సేకరణ; хоро́ший ~ книг పుస్తకాల మంచి సేకరణ **3.** *полигр.*: в ~ రనాన్ ◇ как на ~ తీసిపోనిది (తీసిపోనివి, తీసిపోనివాళ్ళు); я́блоки как на ~ ఆపిల్సు ఒకదానికి ఒకటి తీసిపోనివి

подборо́док *м* గడ్డం; двойно́й ~ మడత (చీలు, పొట్ట) గడ్డం

подбра́сывать, подбро́сить (*вн.*) **1.** (*вверх*) పైకి విసురు **2.** (*добавлять*) ఇంకా వేయు; ~ дров в пе́чку కుంపటిలో (పొయ్యిలో) ఇంకా కట్టెలు వేయు **3.** (*тайком подкладывать*) గుప్తంగా (రహస్యంగా) పెట్టు; ~ письмо́ రహస్యంగా ఉత్తరం పెట్టు (వేయు)

подбро́сить *сов. см.* подбра́сывать

подва́л *м* **1.** బేస్‌మెంటు; నేల మాళిగ, సెల్లార్ (*погреб*) **2.** (*в газете*) పత్రికలో ప్రత్యేక వ్యాసం

подва́ливать, подвали́ть *разг.* (*вн.*; *насыпать*) ఇంకా కొంచెం వేయు (పోయు)

подвали́ть *сов. см.* подва́ливать

подва́льн||ый బేస్‌మెంటు, నేల మాళిగ; ~ое помеще́ние బేస్‌మెంటు (నేల మాళిగ) గదులు

подве́домственный ఒక శాఖకి సంబంధించిన (చెందిన), ఒక డిపార్ట్‌మెంటు అధికారం కింద వున్న

подвезти́ *сов. см.* подвози́ть

подверга́ть, подве́ргнуть (*вн. дт.*) విధించు, (కు) గురిపెట్టు, గురిచేయు; ~ опа́сности ప్రమాదానికి (ముప్పుకు) గురిచేయు; ~ прове́рке పరీక్షకు పెట్టు; ~ сомне́нию సందేహించు; ~ штра́фу జరిమానా విధించు (వేయు)

подверга́ться, подве́ргнуться (*дт.*) (కు) గురి అగు, గురి చేయబడు, లోనగు; ~ измене́ниям మార్పులకు లోనగు; ~ опа́сности ప్రమాదానికి గురి అగు

подве́ргнуть(ся) *сов. см.* подверга́ть(ся)

подве́рженный (*предрасположенный*) (కు) లోనయ్యే; ~ просту́дам జలుబుకు తేలికగా లోనయ్యే

подверну́ть(ся) *сов. см.* подвёртывать(ся)

подвёртывать, подверну́ть (*вн.*) 1. (*завёртывать, подтыкать*) దోపుకొను, మడచు; ~ одея́ло దుప్పటి దోపుకొను; ~ подо́л స్కర్టు అంచు పైకి మడచు 2. (*подвинчивать*) కొంచెం బిగించు 3. (*повреждать*) మెలిపడు; ~ но́гу కాలు మెలిపడు, కాలు మడతపడు

подвёртываться, подверну́ться 1. (*завёртываться*) మడతపడు; скате́рть подверну́лась టేబుల్ క్లాత్ మడతపడింది 2. (*о ноге*) మడతపడు; у него́ нога́ подверну́лась అతని కాలు మెలిపడింది (మడతపడింది) 3. *разг.* (*оказываться*) తగులు, చేతికి వచ్చు; ~ по́д руку చేతికి వచ్చు; подверну́лся удо́бный слу́чай అవకాశం తగిలింది (దొరికింది)

подве́сить *сов. см.* подве́шивать

подвесно́й వేలాడే, వేలాడుతున్న; ~ мост వేలాడే వంతెన

подвести́ *сов. см.* подводи́ть

подве́тренн||ый గాలి కొట్టుకునే, గాలివాలు దిశగా; ~ая сторона́ గాలి కొట్టుకునే (గాలివాలు) వైపు

подве́шивать, подве́сить (*вн.*) వేలాడవేయు, వేలాడదీయు

по́двиг *м* వీరకృత్యం, ఘన కార్యం; трудово́й ~ శ్రమలో ఘన కార్యం

подвига́ть, подви́нуть (*вн.*) జరుపు, జరిగించు; ~ вперёд ముందుకు జరుపు (జరిగించు)

подви́гать *сов.* (*вн.*) అటు ఇటు జరుపు (*с одного места на другое*); ముందుకు వెనక్కు జరుపు (*взад вперёд*)

подвига́ться, подви́нуться *прям., перен.* జరుగు, పురోగమించు; ~ вперёд పురోగమించు; рабо́та подвига́ется పని జరుగుతోంది (సాగుతోంది); она́ подви́нулась побли́же ко мне ఆమె నా దగ్గరకు జరిగింది

подвижн||о́й 1. *тех.* కదిలే; ~о́й блок కదిలే భాగం (బ్లాక్) 2. (*перемещающийся, изменяемый*) మారే; ~а́я шкала́ за́работной пла́ты మారే వేతనపు రేటు 3. (*живой, энергичный*) చురుకైన ◇ ~о́й соста́в *ж.-д.* పనిలో వున్న రైలు పెట్టెలు; ~ы́е и́гры ఔట్ డోర్ ఆటలు

подви́жность *ж* 1. చలనం 2. (*человека, лица, характера*) చురుకుదనం

подви́жный చురుకైన; ~ ребёнок చురుకైన బిడ్డ

подвиза́ться *несов.* (లో) కృషి చేయు; ~ в нау́ке విజ్ఞానశాస్త్ర రంగంలో కృషి చేయు; ~ на литерату́рном по́прище సాహిత్య రంగంలో కృషి చేయు

подвинти́ть *сов. см.* подви́нчивать

подви́нуть(ся) *сов. см.* подвига́ть(ся)

подви́нчивать, подвинти́ть (*вн.*) బిగించు

подвла́стный (కి) పరాధీన

подво́да *ж* బండి

подводи́ть, подвести́ (*вн.*) 1. (దగ్గరకు) తీసుకువెళ్ళు; ~ к вы́ходу ద్వారం దగ్గరకు తీసుకువెళ్ళు 2. (*подкладывать*) వేయు; ~ фунда́мент పునాది వేయు 3. *перен. разг.* (*ставить в неприятное положение*) ఇబ్బందిలో (చిక్కులో) పెట్టు ◇ ~ ито́ги ఫలితాలను బేరీజు వేయు (వేసుకొను)

подво́дник *м* 1. జలాంతర నిపుణుడు 2. (*водолаз*) డైవరు

подво́дн||ый జలాంతర; ~ый ка́мень జలాంతర శిల; ~ое тече́ние అంతర్ ప్రవాహం

подвози́ть, подвезти́ (*вн.*) 1. (*доставлять*) అందించు (*вещи*); దింపు (*человека*) 2. (*попутно*) బండిలో ఎక్కించుకొని కొంత దూరం తీసుకొనిపోవు

подво́х *м разг.* మోసం, కిలాడీ

подвяза́ть *сов. см.* подвя́зывать

подвя́зывать, подвяза́ть (*вн.*) 1. (*привязывать*) కట్టు, కట్టిపడవేయు 2. (*лишать возможности движения*) ఒడిలో ఉంచు[కొను]; ~ ру́ку చేతిని ఒడిలో ఉంచు[కొను]

подгиба́ть, подогну́ть (*вн.*) 1. (*загибать края чего-л.*) మడచు 2. (*но́ги*) మోకరిల్లు, మోకాళ్ల మీద కూర్చొను

подгиба́ться, подогну́ться మడచబడు

подгляде́ть *сов.* 1. *см.* подгля́дывать 2. (*вн.*; *случайно заметить*) గమనించు

подгля́дывать, подглядéть (в *вн.*, за *тв.*) (గుండా ఒకరిని) తొంగి చూచు

подгнива́ть, подгни́ть 1. (*гнить снизу*) కింది నుంచి కుళ్ళిపోవు (పుచ్చిపోవు) 2. (*немного*) కొంచెం కుళ్ళు

подгни́ть *сов. см.* подгнивáть

подгова́ривать, подговори́ть (*вн.*) [దేనినైనా చేసేందుకు] రెచ్చగొట్టు, ప్రేరేపించు; он подговори́л её на э́то ఆ పని చేసేందుకు ఆమెను వాడు రెచ్చగొట్టాడు

подговори́ть *сов. см.* подговáривать

подгоня́ть, подогнáть (*вн.*) 1. (*пригонять*) నడుపుకు వెళ్ళు, డ్రైవ్ చేసుకువచ్చు 2. (*торопить*) తొందరపెట్టు, త్వరపెట్టు 3. (*прилаживать*) అమర్చు, కుదుర్చు; ~ плáтье по фигу́ре ఫ్రాకు ఆకారానికి అమర్చు

подгора́ть, подгорéть 1. (*о пище*) కాల్చబడు, కాలిపోవు 2. (*гореть у основания, снизу*) కిందనుంచి (అడుగునుంచి) కాలు

подгорéлый కాస్త (కొంచెం) కాలిన

подгорéть *сов. см.* подгорáть

подгота́вливать, подготóвить (*вн.*) 1. సన్నద్ధం చేయు, తయారు చేయు, (కి) సిద్ధం (సన్నాహాలు) చేయు; ~ доклáд నివేదిక తయారు చేయు; ~ похóд యాత్రకు సన్నాహాలు (సిద్ధం) చేయు 2. (*обучать*) తర్ఫీదు చేయు, (కి) శిక్షణ ఇచ్చు; ~ кáдры సిబ్బందిని తర్ఫీదు చేయు, సిబ్బందికి శిక్షణ ఇచ్చు

подгота́вливаться, подготóвиться (к *дт.*) (కి) సన్నాహాలు చేసుకొను, తయారు అగు

подготови́тельн||ый సన్నాహక; ~ый комитéт ఆహ్వాన సంఘం, సన్నాహక కమిటీ; ~ая рабóта సన్నాహక కృషి

подготóвить(ся) *сов. см.* подготáвливать(ся)

подготóвк||а *ж* 1. (*действие*) సన్నాహం, సన్నాహాలు, తయారీ, తర్ఫీదు 2. (*запас знаний*) జ్ఞానం; получáть ~у జ్ఞానం పొందు; у негó хорóшая ~а по фи́зике భౌతిక శాస్త్రంలో అతనికి మంచి పునాది వుంది

подготовля́ть(ся) *несов. см.* подготáвливать (-ся)

поддава́ть, поддáть 1. (*ударять снизу*) దెబ్బ తీయు (కొట్టు), తన్ను; ~ ногóй мяч బంతిని తన్ను 2. *разг.* (*усиливать*): ~ жáру а) మంటలో కట్టెలు వేయు б) *перен.* తీవ్రతరం చేయు, ముమ్మరంచేయు

поддава́ться, поддáться (*дт.*) లొంగు, లొంగిపోవు; ~ отчáянию క్రుంగిపోవు, నిరుత్సాహపడు; дверь поддалáсь తలుపు ఊడి వచ్చింది; не ~ никаки́м уговóрам ఎంత నచ్చచెప్పినా లొంగకపోవు ◇ не ~ описáнию వర్ణనకు అతీతంగా వుండు, వర్ణనాతీతంగా వుండు

поддáкивать, поддáкнуть *разг.* (*дт.*) (కు) వంత పాడు

поддáкнуть *сов. см.* поддáкивать

пóдданный *м* పౌరుడు

пóдданств||о *с* పౌరసత్వం; лишáть ~а పౌరసత్వం లేకుండా చేయు, పౌరసత్వం రద్దుచేయు; принимáть ~о పౌరసత్వం స్వీకరించు

поддáть(ся) *сов. см.* поддавáть(ся)

поддевáть I, поддéть (*вн.*) 1. (*зацеплять*) (తో) గాలం వేసి పట్టు 2. *перен. разг.* (*говорить колкости*) సూటీ పోటీ మాటలు విసురు

поддевáть II, поддéть (*вн.*; *надевать подо что-л.*) కింద వేసుకొను (తొడుగుకొను)

поддéлать(ся) *сов. см.* поддéлывать(ся)

поддéлка *ж* 1. (*действие*) దగా (ఫోర్జరీ) చేయడం; ఫోర్జరీ (*документа*) 2. (*подделанная вещь*) నకిలీ, మిథ్యాకృతి

поддéлывать, поддéлать (*вн.*) దగా (ఫోర్జరీ) చేయు

поддéлываться, поддéлаться 1. *разг.* (под *вн.*; *подражать*) అనుకరించు 2. *разг.* (к *дт.*; *подлаживаться*) [ఒకరి] దయ కలుగునట్లు చేసుకొను

поддéльн||ый 1. నకిలీ, ఫోర్జరీ; ~ая пóдпись ఫోర్జరీ సంతకం 2. (*искусственный*) కృత్రిమమైన, నకిలీ, కృతక; ~ые драгоцéнности కృత్రిమమైన (నకిలీ) నగలు

поддержáть *сов. см.* поддéрживать

поддéрживать, поддержáть (*вн.*) 1. ఆన్చు, నిలబెట్టు, ఊతమిచ్చు 2. (*выражать согласие, выступать в защиту*) బలపరచు, సమర్థించు, (కి) అండదండలు (మద్దతు) ఇచ్చు, వెనకేసుక వచ్చు; ~ кандидату́ру అభ్యర్థిని బలపరచు; ~ предложéние ప్రతిపాదనను బలపరచు 3. (*не давать прекратиться*) నిలబెట్టు, -కుండా చూచు; ~ огóнь అగ్ని (మంట) ఆరిపోకుండా చూచు 4. (*продолжать*) నిలబెట్టు, కొనసాగించు, నిలుపుకొను; ~ отношéния с кéм-л. ఒకరితో సంబంధాలు కొనసాగించు; ~ перепи́ску ఉత్తరప్రత్యుత్తరాలు జరుపు; ~ разговóр సంభాషణను సాగించు

поддéржк||а *ж* (*помощь, содействие*) అండదం

дలు, తోడ్పాటు, మద్దతు; оказывать ~у кому́-л. ఒకరికి అండదండలను (మద్దతును) ఇచ్చు

подде́ть I, II *сов. см.* поддева́ть I, II

поддра́знивать, поддразни́ть *разг.* (*вн.*) వెక్కిరించు, ఏడిపించు

поддразни́ть *сов. см.* поддра́знивать

поддува́ло *с* బూడిద గుంట

поде́йствовать *сов. см.* де́йствовать 4

поде́ла||ть *сов. разг.*: ничего́ не ~ешь а) (*невозможно сладить*) చేయగలిగేది ఏమీ లేదు б) (*надо смириться*) ప్రయోజనం ఏమీ లేదు; ничего́ не могу́ с ним ~ть అతని విషయంలో యికనేను చెయ్య గలిగేది ఏమీ లేదు

подели́ть *сов. см.* дели́ть 1

подели́ться *сов. см.* дели́ться 2

поде́лыва||ть *несов. разг.*: что ты ~ешь? నువ్వు ఏం చేస్తున్నావు?

подённ||ый రోజు, దిన; ~ый рабо́чий రోజు కూలి వాడు; ~ая опла́та రోజు కూలి (వేతనం); ~ая рабо́та దిన (రోజు) పని

подёнщик *м* రోజు కూలివాడు

подёргать *сов.* (*вн.*; *потянуть*) లాగు, లాగివేయు; ~ за верёвку తాడును లాగు (లాగివేయు)

подёргива||ть I *несов.* **1.** అదురు; он ~л плечо́м అతని భుజం అదిరింది **2.** *безл. разг.* అదురు; гу́бы его́ ~ло అతని పెదవులు అదిరాయి

подёргивать II, подёрнуть (*вн. тв.*) అలుముకొను; о́зеро подёрнуло ря́бью సరస్సు అంతటా చిన్న అలలు అలుముకొన్నాయి

подёргива||ться I *несов.* (*о лице*) అదురు; у него́ ~ется лицо́ అతని ముఖం అదురుతోంది

подёр||гиваться II, подёрнуться (*тв.*) అలుముకొను; не́бо ~нулось облака́ми ఆకాశాన్ని మబ్బులు అలుముకొన్నాయి

подёржанн||ый సెకండ్‌హాండు; ~ое пальто́ సెకండ్ హాండు కోటు

подёрнуть(ся) *сов. см.* подёргивать(ся) II

подешеве́ть *сов. см.* дешеве́ть

поджа́ривать, поджа́рить (*вн.*) వేగించు, వేపు

поджа́риваться, поджа́риться వేగు, వేగించబడు, వేపించబడు

поджа́ристый *разг.* దోరగా కాలిన

поджа́рить(ся) *сов. см.* поджа́ривать(ся)

поджа́рый *разг.* శలాకవంటి, సన్నని (*о человеке*); బక్క (*о животном*)

поджа́ть *сов. см.* поджима́ть

поджелу́дочн||ый: ~ая железа́ *анат.* క్లోమ గ్రంథి, పాంక్రియస్

поджéчь *сов. см.* поджига́ть

поджига́тель *м* **1.** తగులబెట్టేవాడు, నిప్పు అంటించే వాడు, గృహదాహకుడు **2.** *перен.* ఉన్మాదవాది, ఉన్మాది; ~ войны́ యుద్ధోన్మాదవాది, యుద్ధోన్మాది

поджига́ть, поджéчь (*вн.*) **1.** (*зажигать*) వెలిగించు, అంటించు **2.** (*совершать поджог*) తగులబెట్టు; ~ дом ఇంటిని తగులబెట్టు, ఇంటికి నిప్పుపెట్టు (నిప్పు అంటించు)

поджида́ть *несов. разг.* (*вн.*) (ఒకరి కోసం) కాచుకొను, ఎదురుచూచు, నిరీక్షించు; ~ го́стя అతిథి కోసం ఎదురుచూచు

поджи́лки *мн. разг.*: у него́ ~ трясу́тся от стра́ха అతను భయంతో వణకుతున్నాడు (గజగజలాడుతున్నాడు)

поджима́ть, поджа́ть (*вн.*) ముడుచుకొను, ముడిబెట్టు, మెలిబెట్టు; ~ гу́бы పెదవులు ముడుచుకొను (ముడిబెట్టు); ~ хвост తోక ముడుచు; сиде́ть, поджа́в но́ги కాలు పైకి ముడుచుకొని కూర్చొను, మడత కాళ్లతో కూర్చొను

поджо́г *м* దహనకాండ, తగులబెట్టడం, నిప్పు ముట్టించడం

подзаголо́вок *м* ఉపశీర్షిక

подзадо́ри||вать, подзадо́рить *разг.* (*вн.*) ప్రేరేపించు; он ~л его́ на сканда́л అతన్ని పోట్లాటకు దిగేలా ప్రేరేపించాడు

подзадо́рить *сов. см.* подзадо́ривать

подзаты́льник *м разг.* మెడమీద చరుపు

подзащи́тный *м юр.* క్లయింటు, కక్షిదారు, పార్టీ

подземе́лье *с* భూగర్భం, బిలం, కందకం

подзе́мны||й భూగర్భ; ~й толчо́к భూప్రకంపన; ~е рабо́ты భూగర్భంలో పనులు

подзо́рн||ый: ~ая труба́ టెలిస్కోపు, దూరదర్శిని

подзыва́ть, подозва́ть (*вн.*) తన దగ్గరకు రమ్మను; రమ్మని సైగచేయు (*жестом*)

подиви́ться *сов. см.* диви́ться

подка́лывать, подколо́ть (*вн.*) [గుండు సూదితో, క్లిప్పుతో] తగిలించు

подка́пывать, подкопа́ть (*вн.*) కింద తవ్వు

подка́пываться, подкопа́ться **1.** కింద తవ్వుకొను **2.** *перен. разг.* కాలికింద గోయి తవ్వు, కూలదోయు;

под него́ не подкопа́ешься అతన్ని కూలదోయడం సాధ్యం కాదు

подкарау́ливать, подкарау́лить (*вн.*) [ఒకరి కోసం] కనిపెట్టుకొని (పొంచి, మాటువేసి) వుండు

подкарау́лить *сов. см.* подкарау́ливать

подка́рмливать, подкорми́ть (*вн.*) 1. *разг.* అదనపు తిండి తినిపించు, (కి) అదనపు తిండి పెట్టు; అదనపు మేత తినిపించు (*животных*) 2. (*удобрять*) ఎరువు పెట్టు (వేయు)

подкати́ть(ся) *сов. см.* подка́тывать(ся)

подка́тывать, подкати́ть (*вн.*) 1. (దగ్గరకు) దొర్లించి వెళ్ల (వచ్చు); ~ бревно́ దూలాన్ని దొర్లించుకు వచ్చు 2. *разг.* (*подъезжать*) [కారును] నడిపించుకు వచ్చు; ~ к са́мому подъе́зду నేరుగా ద్వారందగ్గరకు [కారును] నడిపించుకువచ్చు 3. *разг.*: у него́ ком подкати́л к го́рлу అతని గొంతు గద్గదికమైంది, అతనికి డగ్గుత్తిక పడింది

подка́тываться, подкати́ться కింద దొర్లు; ~ по́д ноги కాళ్లకింద దొర్లు

подки́дывать *несов. см.* подбра́сывать

подки́дыш *м* వదలివేయబడిన (వర్జింపబడిన) బిడ్డ, విసర్జిత శిశువు

подкла́дка *ж* లైనింగు, అస్తరు; ~ на пальто́ కోటు[కోసం] లైనింగు

подкла́дывать, подложи́ть (*вн.*) 1. (కింద) పెట్టు[కొను]; ~ поду́шку под го́лову తలకింద తలగడపెట్టుకొను 2. (*рд.*; *подбавлять*) ఇంకా పెట్టు; ~ дрова́ в печь పొయ్యిలో ఇంకా కట్టెలు పెట్టు ◇ ~ свинью́ кому́-л. *разг.* ఒకరిపై కుతంత్రం (కుయుక్తి) పన్ను

подкле́ивать, подкле́ить (*вн.*) 1. (*снизу*) కింద అంటించు 2. (*исправлять склеиванием*) అంటించి (అంటించుకొని) బాగుచేయు

подкле́ить *сов. см.* подкле́ивать

подключа́ть, подключи́ть *тех.* (*вн.*) స్విచ్ (ఆన్) చేయు; ~ к се́ти కనెక్షన్ ఇచ్చు

подключи́ть *сов. см.* подключа́ть

подко́ва *ж* [గుర్రపు] నాళం, లాడం, నాడా

подкова́ть *сов. см.* подко́вывать

подковообра́зный గుర్రపు నాడా ఆకారంగల

подко́вывать, подкова́ть (*вн.*) 1. నాడాలు వేయు 2. *перен. разг.* నలుగు, రాటుదేలు; челове́к, полити́чески подко́ванный రాజకీయాల్లో బాగా నలిగిన (రాటు దేలిన) మనిషి

подко́жн||ый చర్మంకింది; ~ая инъе́кция చర్మం కింది ఇంజెక్షన్

подколо́ть *сов. см.* подка́лывать

подкоми́ссия *ж* సబ్‌కమిటీ

подкомите́т *м* సబ్‌కమిటీ

подконтро́льный [ఒకరి, ఒక సంస్థ] అజమాయిషీలో వున్న

подко́п *м* 1. (*действие*) కింద తవ్వడం, తొలవడం 2. (*подземный ход*) భూగర్భ సొరంగం; вести́ ~ под тюрьмо́й జైలుకింద సొరంగం తవ్వు 3. *перен.* ఒకరి కాళ్లకింద గోయి తవ్వు

подкопа́ть(ся) *сов. см.* подка́пывать(ся)

подкорми́ть *сов. см.* подка́рмливать

подко́рмка *ж* ఎరువు వేయడం (*растений*); అదనపు మేత తినిపించడం (*животных*)

подкра́дываться, подкра́сться (к *дт.*) చప్పుడు లేకుండా [దగ్గరకు] వచ్చు, నిశ్శబ్దంగా (పిల్లిలా) సమీపించు

подкра́сить(ся) *сов. см.* подкра́шивать(ся)

подкра́сться *сов. см.* подкра́дываться

подкра́шивать, подкра́сить (*вн.*) (కు) రంగు పూయు (పూసుకొను, వేయు); ~ гу́бы పెదవులకు రంగు పూసుకొను

подкра́шиваться, подкра́ситься *разг.* మేకప్ చేసుకొను

подкрепи́ть(ся) *сов. см.* подкрепля́ть(ся)

подкрепле́ни||е *с* 1. (*едой, напитками и т. п.*) ఫలహారం 2. *перен.* (*подтверждение*) బలపరచడం, సమర్థించడం, ధృవీకరణ, ధృవీకరించడం; для ~я свои́х слов తన మాటలను బలపరచడానికి (ధృవీకరించడానికి) 3. *воен.* అదనపు బలం

подкрепля́ть, подкрепи́ть (*вн.*) 1. (*едой, питьём*) ఫలహారం పెట్టు 2. *перен.* (*подтверждать*) బలపరచు, నిరూపించు, ధృవపరచు; ~ слова́ дела́ми మాటలను చేతలతో బలపరచు

подкрепля́ться, подкрепи́ться (*едой, питьём*) ఫలహారం తిను

подкрути́ть *сов. см.* подкру́чивать

подкру́чивать, подкрути́ть (*вн.*): ~ усы́ మీసాలు మెలిపెట్టు (మెలితిప్పు, మెలివేయు)

по́дкуп *м* లంచం, లంచగొండితనం

подкуп||а́ть, подкупи́ть (*вн.*) 1. లంచం ఇచ్చు; ~а́ть свиде́теля సాక్షికి లంచం ఇచ్చు 2. *перен.*

చూరగొను; всех ~йла его искренность అతని మనస్ఫూర్తి అందరి హృదయాలనూ చూరగొన్నది

подкупить *сов. см.* подкупать

подламываться, подломиться [కింద] విరిగి పోవు

подле *предлог* (*рд.*) పక్కన; ~ стола стоял стул బల్ల పక్కన కుర్చీ వుంది; она села ~ него ఆమె అతని పక్కన కూర్చొంది

подлеж||ать *несов.* (*дт.*) -ఆలి; ~ать исполнению అమలులో పెట్టాలి, నిర్వహించాలి; ~ать суду కోర్టు విచారణలో పెట్టాలి; ~ать уничтожению నాశనం చేయాలి; не ~ит оглашению రహస్యంగా పెట్టుకోవాలి, (దాన్ని) బయటపెట్టకూడదు ◇ не ~ит сомнению సందేహం ఏమీ లేదు

подлежащее *с грам.* కర్త

подлезать, подлезть (под *вн.*) (కింద) పాకు, దేకు

подлезть *сов. см.* подлезать

подлец *м* దుర్మార్గుడు, బద్మాష్, నీచుడు

подлечивать, подлечить *разг.* (*вн.*) కొంచెం నయం చేయు, గాయం మాన్పించు

подлечиваться, подлечиться *разг.* కొంచెం నయమగు (మాను పట్టు)

подлечить(ся) *сов. см.* подлечивать(ся)

подливать, подлить (*вн.*) ఇంకా పోయు

подливка *ж* సంజాడు

подлиза *м и ж разг.* ఇచ్చకాలమారివాడు *м*, ఇచ్చకాలమారిది *ж*

подлизать(ся) *сов. см.* подлизывать(ся)

подлизывать, подлизать (*вн.*) నాకు, నాకి తిను

подлизываться, подлизаться *разг.* (к *дт.*) (కి) ఇచ్చకాలు చెప్పు, (దగ్గర) ఇచ్చకాలు ఆడు

подлинник *м* మూలం; మూల (అసలు) చిత్రం (*картина*); అసలు రాతప్రతి (*рукопись*); читать в ~е మూలం చదువు

подлинность *ж* ప్రామాణికత్వం, ప్రామాణికత, అసలైనది, మౌలికత

подлинный 1. (*неподдельный*) నికర, అసలు, మూల 2. (*истинный*) సిసలైన, నికార్సైన, నిజమైన; ~ учёный సిసలైన విజ్ఞానశాస్త్రవేత్త

подлить *сов. см.* подливать

подло *нареч.* నీచంగా; ~ обмануть నీచంగా మోసం చేయు

подлог *м* ఫోర్జరీ

подлодка *ж* (подводная лодка) సబ్‌మెరైన్, జలాంతర్గామి

подложить *сов. см.* подкладывать

подложны||й కూట, దగా, నకిలీ; ~е документы కూట (దగా, నకిలీ) పత్రాలు

подломиться *сов. см.* подламываться

подлост||ь *ж* 1. నీచత్వం; не терпеть ~и నీచత్వం సహించకపోవు 2. (*подлый поступок*) నీచమైన పని (ప్రవర్తన, చర్య)

подлый నీచమైన; ~ поступок నీచమైన పని; ~ человек నీచుడు

подмазать(ся) *сов. см.* подмазывать(ся)

подмазывать, подмазать (*вн.*) 1. (*подкрашивать — губы, брови и т. п.*) దిద్దుకొను, రాసుకొను 2. (*жиром*) కొవ్వు రుద్దు (పట్టించు), నూనె వేయు 3. *перен. разг.* (*подкупать*) ఒకరి చేయి తడిచేయు, లంచం ఇచ్చు

подмазываться, подмазаться *разг.* 1. (*подкрашивать — губы, брови и т. п.*) మేకప్ చేసుకొను, దిద్దుకొను 2. *перен.* (к *дт.*) (కి) ఇచ్చకాలు చెప్పు, (దగ్గర) ఇచ్చకాలు ఆడు

подманивать, подманить *разг.* (*вн.*) రమ్మని సంజ్ఞ (చేసైగ) చేయు

подманить *сов. см.* подманивать

подмастерье *м* పని నేర్చుకునేవాడు, అప్రెంటిస్

подмачивать, подмочить (*вн.*) కొంచెం తడుపు, చెమ్మ చేయు

подмена *ж* బదులుగా పెట్టడం (ఇవ్వడం), మారుగా ఉంచడం

подменивать, подменить (*вн.*) 1. బదులుగా పెట్టు (ఇచ్చు), మారుగా ఉంచు; ~ шапку ఒక టోపీ బదులుగా మరొకటి పెట్టు 2. *разг.* బదులుగా పనిచేయు; ~ дежурного డ్యూటీలో వున్న వాడి బదులుగా డ్యూటీ చేయు

подменить *сов. см.* подменивать

подменять *несов. см.* подменивать

подмерзать, подмёрзнуть కొంచెం చలికి గడ్డకట్టు

подмёрзнуть *сов. см.* подмерзать

подмести *сов. см.* подметать *и* мести 1

подметать, подмести (*вн.*) ఊడ్చు, ఊడ్చివేయు, తుడుచు, చిమ్ము; ~ комнату గదిని ఊడ్చు (తుడుచు, చిమ్ము)

подметить *сов. см.* подмечать

подмётк||а *ж* సోల్ ◇ он ему в ~и не годится *разг.* వాడి ముందు వీడు దిగదుడుపు

подмечáть, подмéтить (*вн.*) గమనించు

подмешáть *сов. см.* подмéшивать

подмéшивать, подмешáть (*вн., рд.*) (లో) కలుపు; ~ песóк в цемéнт సిమెంటులో ఇసుక కలుపు

подмúгивать, подмигнýть (*дт.*) (ఒకరి కేసి) కన్ను గీటు, (ఒకరికి) కన్ను కొట్టు

подмигнýть *сов. см.* подмúгивать

подмóга *ж разг. см.* пóмощь

подмокáть, подмóкнуть కొంచెం తడిసిపోవు (నాను, తడియు)

подмóкнуть *сов. см.* подмокáть

подморáживать, подморóзить *безл.*: подморóзило చలి వేసింది

подморóзить *сов. см.* подморáживать

подмóстки *мн.* 1. (*настил*) వేదిక 2. (*сцена*) [నాటక] రంగం, స్టేజి

подмóченный *разг.* (*о репутации и т. п.*) అప్రతిష్ఠపాలైన

подмочи́ть *сов. см.* подмáчивать

подмывá||ть, подмы́ть (*вн.*) 1. *разг.* (*мыть наскоро*) పైపైన కడుగు 2. (*размывать*) పైపైన తొలిచివేయు, కోసివేయు, కొట్టుకుపోవు 3. *тк. несов. безл. разг.*: меня́ так и ~ет сказáть э́то నాకా మాట చెప్పాలని నోరు గులగుల లాడిపోతోంది, నేనా మాట చెప్పాలని కొట్టుకుపోతున్నాను

подмы́ть *сов. см.* подмывáть 1, 2

подмы́шка *ж* చంక

поднебéсье *с*: в ~ ఆకాశంలో, గగనంలో

подневóльный 1.: ~ человéк పరాధీనుడు, అధీనుడు 2. (*принудительный*) బలాత్కారమైన, నిర్బంధ; ~ труд బలాత్కారమైన (నిర్బంధ) శ్రమ

поднести́ *сов. см.* подноси́ть

поднимáть, подня́ть (*вн.*) 1. (*подбирать*) ఎత్తు, పైకెత్తు; ~ лóжку చంచా పైకెత్తు 2. (*перемещать вверх*) ఎత్తు; ~ гóлову తలెత్తు; ~ флаг జండా పైకెత్తు, పతాకను ఎగురవేయు 3. (*помогать, заставлять встать*) లేపు; ~ когó-л. с постéли ఒకరిని మంచంనుంచి లేపు; ~ упáвшего కిందపడినవాడిని లేపు 4. (*производить, совершать какое-л. действие*) చేయు, లేవదీయు, సాగు; ~ восстáние తిరుగుబాటు లేవదీయు; ~ крик కేకలు వేయసాగు 5. (*увеличивать, повышать*) పెంచు, పెంపొందించు, యెగదోయు; ~ жи́зненный ýровень జీవన ప్రమాణాన్ని పెంపొందించు; ~ цéны ధరలను పెంచు (యెగదోయు) ◇ ~ вóлны ఉత్తుంగతరంగాలు లేపు; ~ всех нá ноги అందరినీ ఊదరగొట్టు; ~ пыль దుమ్ము ఎత్తు; ~ на вóздух పేల్చివేయు, బద్దలు చేయు; ~ на когó-л. рýку ఒకరిమీద చేయి ఎత్తు, ఒకరిపై చెయ్యి చేసుకొను; ~ настроéние ఉత్సాహపరచు, ఒకరికి ఉత్సాహం కలిగించు

полечи́ться *сов.* చికిత్స పొందు; емý нáдо ~ అతను చికిత్స పొందాలి

пóлзать *несов.* పాకు

ползкóм *нареч.* పాకుతూ

ползти́ *несов.* **1.** పాకు **2.** *перен. разг.*: пóезд ползёт రైలు నత్తనడకతో (నత్తలా) కదులుతోంది (పాకుతోంది); пó небу ползли́ тýчи వాన మబ్బులు ఆకాశంలో మెల్లగా కదులుతున్నాయి **3.** *перен. разг.* (*о слу́хах и т. п.*) వ్యాపించు **4.** *разг.* (*располза́ться — о ткани*) విడిపోవు, పోగులు పోగులుగా విడిపోవు

ползу́чи||й తీగ, క్రీపరు; ~е растéния తీగలు క్రీపర్లు

поли- *в сложн.* బహు, పాలీ

поливáть, поли́ть (*вн.*) పోయు; ~ водóй నీళ్లు పోయు; ~ цветы́ పూలమొక్కలకు నీళ్లు పోయు

поли́вка *ж* [నీళ్లు] చిమ్మడం; ~ у́лиц వీధుల్లో నీళ్లు చిమ్మడం

полигáмия *ж* బహు భర్తృత్వం

полиглóт *м* అనేక భాషలు తెలిసినవాడు, బహుభాషా వేత్త

полигóн *м воен.* [కాల్పుల] క్షేత్రం; испытáтельный ~ ప్రయోగిక క్షేత్రం (గ్రౌండ్)

полиграфи́ческ||ий అచ్చు, ప్రింటింగ్; ~ая промы́шленность అచ్చు (ప్రింటింగ్) పరిశ్రమ

полиграфи́я *ж* అచ్చు పరిశ్రమ

поликли́ника *ж* పాలీక్లినిక్

полимéры *мн.* (*ед.* полимéр *м*) *физ., хим.* పాలిమర్లు

полиня́лый రంగు మాసిన, మాసిపోయిన

полиня́ть *сов. см.* линя́ть 1

полиомиели́т *м мед.* పోలియోవ్యాధి, శిశు పక్షవాతం

поли́п *м* 1. *зоол.* పాలిప్ 2. *мед.* కంతి, కణిత, పాలిపస్

полиро́ванный పాలిష్ చేసిన, నున్నని

полирова́ть, отполирова́ть (*вн.*) పాలిష్ (నున్నగా) చేయు

полиро́вщик *м* పాలిష్ చేసేవాడు

по́лис *м* పాలిసీ; **страхово́й** ~ ఇన్స్యూరెన్స్ (భీమా) పాలిసీ

политбюро́ *с нескл.* పొలిట్ బ్యూరో

политехниза́ция *ж* పాలీటెక్నిక్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం

полите́хникум *м* పాలీటెక్నిక్ పాఠశాల

политехни́ческ||ий పాలీటెక్నికల్; ~**ий институ́т** పాలీటెక్నికల్ ఇన్స్టిట్యూట్; ~**ое обуче́ние** పాలీటెక్నికల్ విద్యా శిక్షణ

поли́тик *м* రాజకీయవేత్త

поли́тика *ж* రాజకీయాలు, విధానం; **вне́шняя** ~ విదేశీ విధానం; **вну́тренняя** ~ ఆంతరంగిక విధానం

полити́ческ||ий 1. రాజకీయ; ~**ая борьба́** రాజకీయ పోరాటం; ~**ое убе́жище** రాజకీయ ఆశ్రయం 2. (*государственно-правовой*) రాజకీయ; ~**ий строй** రాజకీయ వ్యవస్థ

политрабо́тник *м* రాజకీయ కార్యకర్త

политу́ра *ж* పాలిష్, వార్నిష్

поли́ть *сов.* 1. *см.* полива́ть 2. (*начать лить — о дожде*) కురియ నారంభించు

политэконо́мия *ж* అర్థశాస్త్రం

полице́йский 1. పోలీసు; ~ **уча́сток** పోలీస్ స్టేషన్ 2. *в знач. сущ. м* పోలీసు[వాడు]

поли́ция *ж* పోలీసు

поли́чн||ое *с*: **пойма́ть с** ~**ым** దొంగతనం చేస్తూ వుండగా [దొంగని] పట్టుకొను, కన్నంలో పట్టుకొను, దొంగ వస్తువుతో పట్టుకొను

полк *м* రెజిమెంటు; **пехо́тный** ~ ఇన్ఫెంట్రీ (కాల్బల) రెజిమెంటు

по́лка I *ж* 1. అర, షెల్ఫు; **кни́жная** ~ పుస్తకాల షెల్ఫు (అర); **ку́хонная** ~ వంటింటి అలమార 2. (*в ж.-д. вагоне*) బెర్తు; **ве́рхняя** ~ పై బెర్తు

по́лка II *ж с.-х.* కలుపు తీయడం

полко́вник *м* కల్నల్

полково́дец *м* సేనాధిపతి, సేనా నాయకుడు, జనరల్

полково́||й రెజిమెంట్[యొక్క]; ~**е зна́мя** రెజిమెంటు జెండా

полне́ть, пополне́ть బరువు ఎక్కు, లావు అగు

полно́ *нареч. разг.* (*много*) బోలెడు, నిండా; **у меня́** ~ **рабо́ты** నాకు చేతులనిండా (తలమునకలుగా) పని వుంది

полнове́сн||ый 1. పూర్తి బరువుగల; ~**ое зерно́** నాణ్యమైన ధాన్యం 2. *перен.* సౌష్ఠవమైన; ~**ый до́вод** సౌష్ఠవమైన వాదన

полновла́стный సర్వాధికారంగల, సర్వంసహాధికారంగల, ఏకచ్ఛత్రాధిపత్య; ~ **хозя́ин** సర్వాధికారి

полново́дный నిండైన, ఒడ్డులు ఒరిసిపారే

полнокро́вн||ый 1. (*здоровый, цветущий*) ఆరోగ్యకరమైన, పూర్ణ ఆరోగ్యవంతమైన, పూర్ణ ఆరోగ్యవంతుడైన 2. *перен.* బహుముఖమైన, సంపూర్ణమైన, సమగ్రమైన; ~**ая жизнь** సంపూర్ణమైన (సమగ్రమైన) జీవితం

полнолу́ние *с* పూర్ణిమ, పున్నమి

полномо́чи||е *с* అధికారం; **чрезвыча́йные** ~**я** అత్యవసర అధికారాలు; **превыша́ть свои** ~**я** తన అధికారం అధిగమించు, తన అధికారాన్ని దాటిపోవు; **срок** ~**й** పదవీ కాలం

полномо́чный సర్వాధికారయుత; ~ **представи́тель** సర్వాధికారయుత ప్రతినిధి

полнопра́вный సంపూర్ణ హక్కులుగల

по́лностью *нареч.* సమగ్రంగా, సమూలంగా, సాంగోపాంగంగా; ~ **гото́вый** సంసిద్ధంగా వున్న; ~ **иссле́довать** సాంగోపాంగంగా పరిశీలించు; **целико́м и** ~ సంపూర్ణంగా, పూర్తిగా

полнот||а́ *ж* 1. (*цельность*) సమగ్రం, సమగ్రత, సంపూర్ణత 2. (*высшая степень чего-л.*): ~**а́ вла́сти** సర్వాధికారం; **от** ~**ы́ чувств** హృదయపూర్వకంగా, నిండు హృదయంతో 3. (*тучность*) లావు, స్థూలత

полноце́нн||ый 1. పూర్తి విలువ[గల]; ~**ая валю́та** పూర్తి విలువ కరెన్సీ 2. *перен.* (*о работнике*) పూర్తి అర్హతలు గల

полно́чный అర్ధ రాత్రి

по́лночь *ж* అర్ధరాత్రి, మధ్యరాత్రి; **в** ~ అర్ధరాత్రి; **далеко́ за́ полночь** రాత్రి పొద్దుపోయిన తరువాత

по́лн||ый 1. నిండు, నిండిన, గంపెడు; ~**ый до краёв** అంచుల దాకా వున్న (నిండిన); ~**ый ваго́н** నిండు రైలుపెట్టె, మనుషులతో బిలబిలలాడే రైలుపెట్టె; ~**ая корзи́на я́год** గంపెడు పండ్లు; ~**ое ведро́** నిండు బాల్చీ 2. (*целый, весь*) సంపూర్ణ, పూర్తి; ~**ый компле́кт** పూర్తి సెట్టు; ~**ое собра́ние сочине́ний** సంపూర్ణ రచనలు; **кома́нда в** ~**ом соста́ве** టీము పూర్తిగా వుంది 3. (*абсолютный*) పూర్తి, పరమ, సం-

పూర్ణ; ~ый покóй పూర్తి విశ్రాంతి; ~ая незави́симость సంపూర్ణ స్వాతంత్ర్యం; выражáть ~ое одобрéние పూర్తి ఆమోదం వ్యక్తంచేయు 4. (*достигающий предела, наивысшего развития*): ~ое затмéние సంపూర్ణ సూర్య గ్రహణం; быть в ~ом расцвéте сил పూర్తి శక్త్యారోగ్యాలతో ఉండు 5. (*тучный*) లావుపాటి, స్థూల[మైన]; ~ый мужчи́на లావుపాటి మనిషి స్థూలకాయుడు; ◇ жить ~ой жи́знью నిండుబతుకు బతుకు; в ~ой мéре సాంగోపాంగంగా; идти́ ~ым хóдом (*о работе и т.п.*) ముమ్మరంగా సాగు

полны́м-полнó *нареч. разг.* క్రిక్కిరిసి వుంది; в автóбусе ~ нарóду బస్సు జనంతో క్రిక్కిరిసి వుంది; в кóмнате ~ ды́ма గదిలో పొగ దట్టంగా వుంది

пóло *с нескл.*: вóдное ~ వాటర్ పోలో

полови́к *м* [పీచు] మాట్

полови́н||а *ж* 1. (సగం) భాగం, అర్ధం; ~а я́блока సగం ఆపిల్; вторáя ~а XIX вéка 19వ శతాబ్ది ఉత్తరార్ధం 2. (*середина*) మధ్య; в ~е ию́ля జూలై మధ్యలో 3. (*середина часа*) అర; ~а трéтьего రెండున్నర [గంటలు] ◇ моя́ ~а *разг.* నా అర్ధాంగి

полови́нн||ый సగం; за ~ую цéну సగం ధరకు

полови́нчаты||й అరకొర, మధ్యే మార్గపు; ~е мéры అరకొర చర్యలు

полови́ца *ж* నేలపరుపు చెక్క (పలక)

полóвник *м разг.* పులుసు గరిటె

половóдье *с* వరద, నది పోటు

полов||óй I *биол.* లైంగిక, సంపర్క; ~ы́е óрганы జననాంగాలు; ~áя жизнь లైంగిక జీవితం; ~óе бесси́лие *мед.* నపుంసకత్వం

полов||óй II (*для пола*) నేల; ~áя тря́пка నేల తుడుచుకునే[ందుకు] గుడ్డ; ~áя щётка నేలబ్రష్షు

пóлог *м* మంచపు తెర

полóгий ఏటవాలైన; ~ бéрег ఏటవాలైన ఒడ్డు

положéни||е *с* 1. (*местонахождение*) చోటు, స్థానం; географи́ческое ~е భౌగోళిక స్థానం 2. (*поза*) భంగిమ; сидéть в однóм и тóм же ~и ఒకే భంగిమలో కూర్చొను 3. (*состояние*) పరిస్థితి, స్థితి; ~е больнóго серьёзное రోగి పరిస్థితి క్లిష్టంగా వుంది; быть в затрудни́тельном ~и చిక్కుల్లో (ఇబ్బందిలో) వుండు 4. (*обстановка, ситуация*) పరిస్థితి, సన్నివేశం; вну́треннее ~е страны́ దేశ అంతరంగిక పరిస్థితి; అంతర్జాతీయ పరిస్థితి (సన్నివేశం); чрезвычáйное ~е ఎమర్జెన్సీ (అత్యవసర) పరిస్థితి 5. (*социальное, общественное*) హోదా; по [занимáемому] ~ю హోదా ప్రకారం; он человéк с ~ем అతను ఉన్నత హోదాలో వున్న వ్యక్తి; занимáть высóкое ~е в óбществе సమాజంలో ఉన్నత హోదా కలిగివుండు 6. (*свод правил, законов*) నిబంధనలు; ~е о вы́борах ఎన్నికల నిబంధనలు 7. (*тезис*) సూత్రం, ప్రతిపాదన; основны́е ~я теóрии маркси́зма మార్క్సిస్టు సిద్ధాంత మౌలిక సూత్రాలు ◇ быть в ~и *разг.* కడుపుతో వుండు; входи́ть в чьё-л. ~е ఒకరి పరిస్థితిని అర్థంచేసుకొను; выходи́ть из ~я మార్గాంతరం కనుగొను

полóженный (*установленный*) నిర్ణీత; в ~ срок నిర్ణీత కాలంలో

полóжим *вводн. сл.* అనుకుందాం, అనుకోండి; ~, что вы прáвы మీరు చెప్పింది నిజమే అనుకుందాం (అనుకోండి)

положи́тельно *нареч.* 1. (*утвердительно*) సానుకూలంగా, ఔను; он отвéтил ~ అతను ఔనన్నాడు (అవునన్నాడు) (*согласился*); అతను [దానికి] ఒప్పుకున్నాడు, అతను సమ్మతించాడు (*разрешил*); отнести́сь ~ к чему́-л. దేనిపట్లనైనా సానుకూలంగా వుండు, దేనిపట్లనైనా సానుకూల దృక్పథం వహించు 2. (*совсем*) బొత్తిగా; он ~ ничегó не знáет అతనికి బొత్తిగా (ఏమీ) తెలీదు

положи́тельн||ый 1. (*утвердительный*) ఔననే, ఔనని చెప్పే, అంగీకారపూర్వక; సానుకూల (*благоприятный*); ~ый отвéт ఔనని చెప్పే జవాబు, అంగీకారపూర్వక జవాబు; ~ое решéние вопрóса సమస్య సానుకూల పరిష్కారం 2. (*обладающий нужными свойствами*) సానుకూల; ~ый герóй మంచి పాత్ర; ~ое влия́ние సానుకూల ప్రభావం 3. *физ., мат.* ధన, ధనాత్మక; ~ый заря́д ధన విద్యుత్తు

положи́ть *сов. см.* класть 1, 2 ◇ ~ начáло ప్రారంభం అగు, నాంది జరుగు (అగు)

положи́ться *сов. см.* полагáться II

поломáть *сов. см.* ломáть 2, 3

поломáться *сов. см.* ломáться 2

полóмка *ж* 1. (*действие*) పగలడం 2. (*поломанное место*) పగులు, బీట

полосá *ж* 1. చార; стальнáя ~ ఉక్కు పట్టీ (బద్దె) 2. (*пояс, зона*) ప్రాంతం; ~ воéнных дéйствий యుద్ధ ప్రాంతం; ~ степéй స్టెప్ మైదాన ప్రాంతం 3. *перен.* (*промежуток времени, пе-*

риод) వ్యవధి, దశ; ~ хорóшей погóды కొన్ని రోజుల తరబడి మంచి వాతావరణం 4. *полигр.* అచ్చు పేజీ

полосáт||ый చారల; ~ая ткань చారల గుడ్డ

полóск||а *ж* 1. చార 2.: ~а землú చీరవ ◇ ткань в ~у చారల గుడ్డ

полоскáние *с* 1. (*действие*) జాడించడం; పుక్కిలించడం (*горла, рта*) 2. (*жидкость*) పుక్కిలింత మందు

полоскáтельница *ж* ఉమ్మిదాను

полоскáть *несов.* (*вн.*) 1. (*бельё*) [బట్టలు] నీళ్లలో జాడించు 2. (*горло, рот*) పుక్కిలించు

полоскáться *несов.* 1. (*плескаться*) నీటిలో కొట్టుకొను (ఆడు[కొను]) 2. *перен.* (*о парусе, флаге и т. п.*) రెపరెపలాడు, తటతట కొట్టుకొను

пóлость *ж анат.* కుహరం; брюшнáя ~ ఉదర కుహరం; ~ рта నోటి కుహరం

полотéнце *с* తువ్వాలు; кýхонное ~ తొట్టెలు తుడుచుకునే గుడ్డ; махрóвое ~ టర్కిష్ తువ్వాలు; вытирáться ~м తువ్వాలుతో తుడుచుకొను

полотёр *м* నేల పాలిష్‌చేసేవాడు (*человек*); ఫ్లోర్ పాలిషర్ (*прибор*)

полóтнище *с* వెడల్పు, అద్దు; ~ знáмени జండా గుడ్డ

полотнó *с* 1. (*ткань*) లినెన్ 2. (*картина*) చిత్రం 3. (*дорожная насыпь*) కట్ట; ~ дорóги రోడ్డు పరుపు; железнодорóжное ~ రైలుకట్ట ◇ блéдный как ~ పాలులాగ తెల్లబారిన

полотнян||ый నార, లినెన్; ~ая рубáшка నార గుడ్డ చొక్కా

полóть, вы́полоть (*вн.*) కలుపు తీయు; ~ грядки ఆకుమడిలో కలుపు తీయు

полпрéд *м* (полномóчный представи́тель) *ист.* సర్వాధికారయుత ప్రతినిధి, రాయబారి

полпрéдство *с* (полномóчное представи́тельство) *ист.* సర్వాధికారయుత ప్రాతినిధ్యం, రాయబారం

полпути́ *м нескл.* మధ్యదారి, దారిమధ్య; на ~ మధ్య దారిలో; останáвливаться на ~ దారిమధ్యలో ఆగు

полти́нник *м разг.* యాభై కోపెక్కులు; యాభై కోపెక్కుల నాణెం (*монета*)

полторá *числ. м и с* ఒకటిన్నర; ~ часá ఒకటిన్నర గంటలు

полторáста *числ.* నూట యాభై

полторы́ *числ. ж см.* полторá

полу- *в сложн.* а) (*половина*) అర్ధ; полугодовóй అర్ధసంవత్సర б) (*наполовину*) అర్ధ, సగం; полубольнóй సగం రోగి, అంతగా బాగా లేని

полуботи́нки *мн.* (*ед.* полуботи́нок *м*) బూట్లు

полувековóй అర్ధ శతాబ్దపు; ~ гнёт అర్ధ శతాబ్దపు (యాభై సంవత్సరాల) పెత్తనం (దోపిడి)

полугóдие *с* ఆరు నెలల వ్యవధి, అర్ధ సంవత్సరం

полугоди́чн||ый అర్ధ సంవత్సర, ఆరు నెలల; ~е кýрсы ఆరు నెలల తరగతులు

полугодовáлый ఆరు నెలల వయస్సుగల

полугодовóй అర్ధ సంవత్సర; ~ отчёт అర్ధ సంవత్సర నివేదిక

полугóлый సగం దిస, అర్ధ నగ్న[మైన]

полугрáмотный *м* అర్ధ (సగం) అక్షరాస్యుడు

полýденный మిట్టమధ్యాహ్న[పు]; ~ зной మిట్టమధ్యాహ్నపు వేడి (ఎండ)

полуживóй ప్రాణం కడట్టిన, ప్రాణం సగం పోయిన

полузакры́т||ый సగం మూసిన; ~ая дверь సగం మూసిన తలుపు; ~ые глазá అర మూత కన్నులు, అర మోడ్పు కాళ్ల

полузащи́та *ж спорт.* హాఫ్ బ్యాక్

полузащи́тник *м спорт.* హాఫ్ బ్యాక్

полуколониáльный అర్ధవలస

полуколóния *ж* అర్ధవలస దేశం

полукрýг *м* అర్ధచక్రం, అర్ధవృత్తం, అర్ధవలయం

полукрýглый అర్ధచక్ర, అర్ధవృత్త, వలయ

полумéра *ж* అరకొర చర్య

полумёртвый ప్రాణం సగం పోయిన, ప్రాణం కడట్టిన

полумéсяц *м* అర్ధ చంద్రుడు

полумрáк *м* ముని చీకటి, అర్ధాంధకారం

полуоборóт *м* అర్ధచుట్టు

полуóстров *м* ఉపఖండం, ద్వీపకల్పం

полуоткры́тый సగం తెరచిన

полуофициáльный పాక్షికంగా లాంఛనప్రాయమైన

полупроводни́к *м физ.* సెమీకండక్టర్, అర్ధ వాహకం

полупрозрáчный అర్ధ పారదర్శక

полураздéтый సగం దిస, అర్ధ నగ్న[మైన]

полуслóв||о *с*: понимáть с ~а మాట సగంలో ఉండగానే అర్థంచేసుకొను; останáвливаться на ~е వాక్యం మధ్యలో ఆగిపోవు

полусмéрт||ь *ж*: изби́ть когó-л. до ~и ప్రాణం కడట్టేలా బాదు; испугáться до ~и భయంతో బిక్కచచ్చు

полусóнный అర్ధ నిద్రావస్థలో వున్న, సగం మెలకువగా వున్న

полуста́нок *м ж.-д.* చిన్న స్టేషన్

полу́торн||ый ఒకటిన్నర; в ~ом разме́ре ఒకటిన్నర రెట్లు

полутьма́ *ж* అర్ధాంధకారం, మసకచీకటి

полуфабрика́т *м* సగం తయారైన సరుకు; пищевы́е ~ы తయారైన ఆహారపదార్థాలు

полуфеода́льный అర్ధ భూస్వామ్య

полуфина́л *м спорт.* సెమీఫైనల్

полуфина́льный *спорт.* సెమీఫైనల్

получасово́й అరగంట; ~ переры́в అరగంట సేపు విరామం

получа́тель *м* (*адресат*) గ్రహీత

получа́ть, получи́ть (*вн.*) 1. అందు, వచ్చు; ~ де́ньги (ఒకరికి) డబ్బు ముట్టు; ~ рабо́ту పని సంపాదించుకొను; ~ разреше́ние అనుమతి లభించు; ~ све́дения సమాచారం లభించు; я получи́л письмо́ నాకు ఉత్తరం అందింది 2. (*вырабатывать*) చేయు, తయారు చేయు; ~ бензи́н из не́фти చమురునుంచి పెట్రోల్ ఉత్పత్తిచేయు (తయారు చేయు, పొందు) 3. (*заражаться*) అంటించుకొను 4. (*испытывать, подвергаться*) పొందు, చెందు, పడు; ~ вы́говор మందలించబడు; ~ ране́ние గాయపడు 5. (*становиться каким-л., приобретать какие-л. качества*) పొందు, చెందు, అగు; ~ призна́ние గుర్తింపు పొందు; ~ распростране́ние వ్యాప్తిలోకి వచ్చు, ప్రాచుర్యం పొందు

получ||а́ться, получи́ться 1. (*выходить, удаваться*) అగు, వచ్చు; сни́мок ~и́лся хоро́ший ఫొటో బాగా వచ్చింది; результа́ты ~и́лись неожи́данные ఫలితాలు అనుకోని విధంగా వున్నాయి 2. (*случаться, происходить*) జరుగు, తటస్థించు

получе́ни||е *с* పొందడం; распи́ска в ~и అందిన దానికి రశీదు; подтвержда́ть ~е అందినట్టు రశీదు ఇచ్చు, అందినట్లు తెలియజేయు

получи́ть(ся) *сов. см.* получа́ть(ся)

полу́чка *ж разг.* జీతం

полуша́ри||е *с* 1. *мат.* అర్ధగోళం, గోళార్ధం 2. *геогр.* అర్ధగోళం; се́верное ~е ఉత్తర అర్ధగోళం; ю́жное ~е దక్షిణ అర్ధగోళం ◇ больши́е ~я головно́го мо́зга *анат.* మస్తిష్క అర్ధగోళాలు

полуше́рсть *ж* ఉలు కలనేత

полушутя́ *нареч.* సగం హాస్యంగా

полцены́ *ж*: купи́ть что́-л. за ~ సగం (అర్ధ) ఖరీదుకు (ధరకు) కొను

полчаса́ *м* అర (అర్ధ) గంట

по́лчищ||е *с* 1. (*войско*) సైన్యం, మూకలు, దండు 2. *перен.*: ~а комаро́в దోమల తండా (దండు)

по́л||ый గుల్ల, గుల్లగా వున్న ◇ ~ая вода́ వరద నీరు

полынья́ *ж* [గడ్డకట్టిన] నది మధ్య నీటి పాడ

полысе́ть *сов. см.* лысе́ть

по́льз||а *ж* ప్రయోజనం; обще́ственная ~а ఉమ్మడి (సామాజిక) ప్రయోజనం; приноси́ть ~у సేవ చేయు; э́то не принесло́ ему́ ~ы దాన్నుంచి అతను ప్రయోజనమేమీ పొందలేదు ◇ счёт 5:2 в ~у «Спартака́» స్కోరు "స్పార్టక్"కి అనుకూలంగా 5 : 2 వుంది

по́льзовани||е *с* వినియోగం, ఉపయోగం, అనుభవం; пра́во ~я అనుభవ హక్కు; находи́ться в чьём-л. ~и ఒకరి అనుభవంలో (భుక్తంలో) వుండు

по́льзоваться, воспо́льзоваться (*тв.*) 1. వినియోగించుకొను, వాడుకొను; ~ ножо́м కత్తి వాడుకొను; ~ электроэне́ргией విద్యుచ్ఛక్తి వాడుకొను (వినియోగించుకొను) 2. (*извлекать выгоду*) వినియోగించుకొను, అవసరాగా తీసుకొను, ఆధారం చేసుకొను; ~ плода́ми труда́ కృషి ఫలితాలను అనుభవించు; ~ слу́чаем అవకాశం వినియోగించుకొను, అవకాశాన్ని అవసరాగా తీసుకొను 3. *тк. несов.* (*обладать, иметь*) అనుభవించు, కలుగు, పొందు; ~ мирово́й изве́стностью ప్రపంచ ప్రసిద్ధికి ఎక్కు, ప్రపంచ ప్రసిద్ధి పొందు (కలుగు); ~ успе́хом у кого́-л. ఒకరి అభిమానం చూరగొను

по́лька I *ж* (*женщина*) పోలండ్ (పోలిష్) స్త్రీ

по́лька II *ж* (*танец*) పోల్కా [నృత్యం]

по́льский పోలిష్; ~ язы́к పోలిష్ భాష

польсти́ть *сов. см.* льстить

полюби́ть *сов.* (*вн.*) (పట్ల, తో) ప్రేమలో పడు, ప్రేమ పెంచుకొను, అభిమానం కలుగు; (అంటే) ఇష్టపడు; ~ де́вушку అమ్మాయితో ప్రేమలో పడు; он полюби́л ру́сскую литерату́ру అతనికి రష్యన్ సాహిత్యం పట్ల అభిమానం కలిగింది, అతను రష్యన్ సాహిత్యమంటే ఇష్టపడ్డాడు

полюби́||ться *сов. разг.* (*дт.*) (కి) ఇష్టం, అభిమానం చూరగొను; он мне ~лся за прямоту́ తన చిత్తశుద్ధివల్ల నా అభిమానం చూరగొన్నాడు, తన చిత్తశుద్ధివల్ల అతనంటే ఇష్టపడ్డాను

полюбова́ться *сов. см.* любова́ться

по́люс *м в разн. знач.* ధ్రువం; Се́верный ~ ఉత్తర ధ్రువం; Ю́жный ~ దక్షిణ ధ్రువం; отрица́тельный ~ *физ.* ఋణధ్రువం; положи́тельный

~ *физ.* ధనధ్రువం; магни́тный ~ *физ.* అయస్కాంత ధ్రువం

поля́к *м* పోలండ్ దేశస్థుడు

поля́на *ж* [అడవి మధ్య]ఖాళీ (వెల్లడి) స్థలం

поляриза́ция *ж* 1. *физ.* ధ్రువకరణ 2. *перен.* నిశితమైన విభజన; ~ полити́ческих сил రాజకీయ శక్తుల మధ్య నిశితమైన విభజన

поля́рник *м* ధ్రువ అన్వేషకుడు, ధ్రువపరిశోధక బృంద సభ్యుడు

поля́рн||ый ధ్రువ; ~ая экспеди́ция ధ్రువ పరిశోధక యాత్ర ◇ Поля́рный круг ధ్రువ వలయం

пома́да *ж* లిప్‌స్టిక్ (*для губ*); పొమేడ్ (*для волос*)

пома́лкивать *несов. разг.* ఊరుకొను, నోరు మెదపకపోవు

помани́ть *сов. см.* мани́ть 1

пома́рка *ж* దిద్దుబాటు

пома́хивать *несов.* (*тв.*) ఆడించు, ఊపు, ఊపించు; ~ тро́сточкой చేతికర్ర ఆడించు; ~ хвосто́м తోక ఆడించు

помере́ть *сов. см.* помира́ть

помере́щиться *сов. см.* мере́щиться

помёрзнуть *сов.* (*погибнуть от холода*) చలితో నాశనమగు, చలిదెబ్బ తిను

поме́рить *сов. см.* ме́рить 2

поме́риться *сов. см.* ме́риться

поме́ркнуть *сов. см.* ме́ркнуть

помести́тельный విశాలమైన, ఎక్కువ సరుకులు పట్టే

помести́ть(ся) *сов. см.* помеща́ть(ся)

поме́стье *с* ఎస్టేటు, గడీ

по́месь *ж* 1. *биол.* సంకరజాతి 2. *перен. разг.* (*смесь*) కలగూరగంప, మిశ్రమం

поме́сячно *нареч.* నెలసరి, నెలవారీ, మాసవారీ

поме́сячн||ый నెలవారీ, మాస; ~ая пла́та నెలవారీ జీతం (వేతనం)

помёт *м* 1. పేడ (*животных*); రెట్ట (*птиц*) 2. (*приплод*) సంతానం, పిల్లలు

поме́т||а *ж* గుర్తు, నోటు, జ్ఞాపిక; кни́га с ~ами на поля́х మార్జిన్లో గుర్తులు (నోట్సు) గల పుస్తకం; де́лать ~ы в календаре́ కేలెండరులో జ్ఞాపికలు రాసుకొను

поме́тить *сов. см.* помеча́ть *и* ме́тить I

поме́х||а *ж* 1. ఆటంకం, అంతరాయం, అడ్డం; быть ~ой в чём-л. దేనికైనా ఆటంకంగా వుండు 2.: ~и *мн. радио* డిస్టర్‌బెన్స్

помеча́ть, поме́тить (*вн. тв.*) గుర్తు పెట్టు; తేదీ వేయు (*датой*); ~ га́лочкой గుర్తు పెట్టు

поме́шанный 1. పిచ్చి, వెర్రి, మతిపోయిన 2. *в знач. сущ. м* పిచ్చివాడు, మతిపోయినవాడు, ఉన్మాది

помеша́тельство *с* వెర్రితనం, పిచ్చితనం

помеша́ть I *сов. см.* меша́ть I

помеша́ть II *сов. см.* меша́ть II 1

помеша́ться *сов.* 1. మతిపోవు, పిచ్చి ఎక్కు, మతి కోల్పోవు 2. *перен. разг.* (на *пр.*) (ఒకరిని గురించి, దేని గురించైనా) పిచ్చివాడగు, వెర్రెక్కి పోవు

поме́шивать *несов.* (*вн.*) మెల్లగా కదిలించు

помеща́ть, помести́ть (*вн.*) 1. ఉంచు, పెట్టు; కూర్చోబెట్టు (*усаживать*); పడుకోబెట్టు (*укладывать*); ~ в гости́нице హోటల్లో ఉంచు (పెట్టు); ~ кни́ги на по́лку పుస్తకాలు అరలో పెట్టు (ఉంచు) 2. (*определять, устраивать куда-л.*) చేర్పు, చేర్పించు; ~ в больни́цу ఆస్పత్రిలో చేర్పు (చేర్పించు) 3. (*вкладывать, отдавать для хранения*) పెట్టు; ~ капита́л పెట్టుబడి పెట్టు 4. (*печатать, публиковать*) ప్రచురించు; ~ объявле́ние అడ్వర్టైజుమెంటు ఇచ్చు (ప్రకటించు); ~ статью́ в сбо́рнике సంకలనంలో వ్యాసం ప్రచురించు

помеща́||ться, помести́ться 1. పట్టు, సరిపోవు; в бо́чке ~ется два́дцать вёдер воды́ పీపాలో ఇరవై బాల్చీల నీళ్లు పట్టుతాయి; в ко́мнате ~ется де́сять челове́к ఈ గది పదిమందికి సరిపోతుంది 2. (*находиться*) ఉండు; изда́тельство ~ется в це́нтре го́рода ప్రచురణాలయం పట్టణ కేంద్రంలో ఉంది 3. (*поселяться*) బసచేయు; ~ться в гости́нице హోటల్లో బసచేయు

помеще́ни||е *с* 1. (*действие*) పెట్టడం, ఉంచడం; ~е капита́ла పెట్టుబడి పెట్టడం 2. (*здание, комната и т. п.*) గది, ఆవరణ; жило́е ~е గది; произво́дственные ~я పనిచేసే (ఆఫీసు) ఆవరణ

поме́щик *м* భూస్వామి

поме́щич||ий భూస్వామ్య; ~ья уса́дьба భూస్వామ్య ఎస్టేటు; ~ье землевладе́ние భూస్వామ్యం

помидо́р *м* 1. (*растение*) టొమాటో మొక్క 2. (*плод*) టొమాటో

поми́ловани||е *с* క్షమాపణ, క్షమార్పణ; про́сьба о ~и క్షమాపణకోసం విన్నపం (వేడికోలు, అర్జీ)

поми́ловать *сов.* (*вн.*) క్షమించు; ~ осуждённого నేరస్థుని క్షమించు

поми́мо *предлог* (*рд.*) 1. (*кроме, сверх*) దీనికి తోడు, అంతే కాకుండా, పైగా; కాక, అటుంచి (*исклю-*

чая); там бы́ло мно́го наро́ду ~ них వాళ్లే కాక అక్కడ చాల మంది ఉన్నారు; ~ други́х соображе́ний ఇతర కారణాలు అటుంచి **2.** (*без ведома, участия кого-л.*) ఒకరికి తెలియకుండా, ఎరుక లేకుండా; э́то бы́ло сде́лано ~ него́ ఈ పని అతనికి తెలియకుండా జరిగింది

помина́||ть, помяну́ть *разг.* (*вн.*; *упоминать*) ప్రస్తావించు; помяну́ть кого́-л. до́брым сло́вом ఒకరిని గురించి మంచిగా (మంచి మాట) చెప్పు; ◇ не ~й[те] меня́ ли́хом నన్ను గురించి చెడ్డగా తలవకండి; ~й как зва́ли (ఒకరి) ఐపూ పత్తా లేకపోవు

поми́нки *мн.* శ్రాద్ధ భోజనం

помину́тно *нареч.* అనుక్షణమూ, ప్రతి క్షణమూ, నిరంతరాయంగా; ~ звони́т телефо́н ప్రతి క్షణమూ ఫోను మోగుతూ వుంటుంది

помира́ть, помере́ть *разг.* మరణించు, ప్రాణం విడుచు ◇ ~ со́ смеху పొట్ట చెక్కలయేలాగ నవ్వు

помири́ть *сов. см.* мири́ть

помири́ться *сов. см.* мири́ться 1

по́мнить *несов.* (*вн.*, о *пр.*) (దేనినైనా, దేన్ని గురించైనా) జ్ఞాపకం ఉంచుకొను, (ఒకరికి) జ్ఞాపకం ఉండు; он по́мнит об э́том అతను దాన్ని [గురించి] జ్ఞాపకం ఉంచుకుంటున్నాడు; я по́мню всё, что прочита́л నాకు చదివిందంతా జ్ఞాపకం ఉంది ◇ не ~ себя́ от гне́ва కోపంతో మతిపోవు (ఒళ్లు మరచిపోవు); не ~ себя́ от ра́дости ఆనందంతో ఒళ్లు మరచిపోవు

по́мни||ться *несов.* (కి) జ్ఞాపకం (గుర్తు) ఉండు; ему́ хорошо́ ~лись э́ти стро́ки ఈ పంక్తులు అతనికి బాగా జ్ఞాపకం ఉన్నాయి

помно́гу *нареч.* ఎక్కువగా, దిట్టంగా; ~ говори́ть ఎక్కువగా (సుదీర్ఘంగా) మాట్లాడు; ~ есть ఎక్కువ (దిట్టంగా) తిను

помножа́ть, помно́жить (*вн.*) **1.** గుణించు; ~ на́ два రెండుతో గుణించు, రెట్టింపు చేయు **2.** *перен.* (*увеличивать*) హెచ్చించు, అధికం చేయు

помно́жить *сов. см.* помножа́ть *и* мно́жить 1

помога́ть, помо́чь (*дт.*) **1.** (కి) సహాయం (సాయం) చేయు, తోడ్పడు, దోహదం చేయు, అండదండలు ఇచ్చు; ~ друг дру́гу పరస్పరం (ఒకరు ఒకరికి) సహాయం చేసుకొను **2.** (*оказывать нужное действие*) పనిచేయు; э́то лека́рство хорошо́ помогло́ ఈ మందు బాగా పనిచేసింది

по-мо́ему *нареч.* **1.** (*по моему мнению*) నా అభిప్రాయంలో, నాకు తెలిసినంతవరకు **2.** (*по моему желанию*) నా ఇష్టం ప్రకారం, నాకిష్టం వచ్చినట్లు

помо́||и *мн.* మురికి నీళ్లు ◇ облива́ть кого́-л. ~ями ఒకరిమీద బురద చల్లు

помо́йка *ж разг.* చెత్తకుప్ప

помо́йн||ый మురికి; ~ая я́ма మురికి గుంట; ~ое ведро́ మురికి తొట్టి

помо́л *м* (*действие*) నూరడం, పొడిచేయడం; мука́ гру́бого ~а ముతక (ముతకగా పట్టిన) పిండి; мука́ ме́лкого ~а మెత్తటి పిండి

помо́лвка *ж* ప్రధానం, తాంబూలాలు పుచ్చుకోవడం

помоли́ться *сов. см.* моли́ться

помолоде́ть *сов. см.* молоде́ть

помолч||а́ть *сов.* కొంత సేపు మౌనం వహించు, కొంత సేపు మాట్లాడకపోవు; ~и́те! ఊరుకోండి, మాట్లాడకండి

помо́рщиться *сов.* ముఖం వికారంగా పెట్టు, ముఖం వెగటుగా చిట్లించు

помо́ст *м* వేదిక, ప్లాట్‌ఫారం

помочи́ться *сов. см.* мочи́ться

помо́чь *сов. см.* помога́ть

помо́щник *м* **1.** తోడునీడ, సహాయకుడు, వత్తాసుదారు; он мне хоро́ший ~ అతను నాకు తోడునీడగా వున్నాడు **2.** (*должностное лицо*) సహాయకుడు, అసిస్టెంటు; ~ дире́ктора అసిస్టెంటు డైరెక్టరు

по́мощ||ь *ж* సహాయం, సాయం; материа́льная ~ь ఆర్థిక సహాయం; приходи́ть кому́-л. на ~ь ఒకరికి తోడు వచ్చు, ఒకరికి సహాయం చేయు, ఒకరికి అండదండలు ఇచ్చు; на ~ь! రక్షించండి! (కాపాడండి!) ◇ пе́рвая ~ь ప్రాథమిక చికిత్స, ఫస్ట్ ఎయిడ్; при ~и, с ~ью *чего-л.* చే, తో

по́мпа I *ж* (*пышность*) ఆడంబరం, శోభ

по́мпа II *ж* (*насос*) పంపు

помрачне́ть *сов. см.* мрачне́ть

помути́ть(ся) *сов. см.* мути́ть(ся) 2

помутне́ние *с* మసకగా అవడం

помутне́ть *сов. см.* мутне́ть

помыка́ть *несов. разг.* (*тв.*) (ఒకరిమీద) దాష్టీకం చేయు

по́мысел *м* ఆలోచన (*мысль*); ఉద్దేశం (*намерение, замысел*)

помы́слить *сов. см.* помышля́ть

помы́ть(ся) *сов. см.* мы́ть(ся)

помышля́||ть, помы́слить (о *пр.*) (గురించి) ఆలోచించు, తలచు; కలలు కను (*мечтать*); он и не ~ет

о сла́ве కీర్తిని గురించి ఆలోచనే అతనికి రాదు, కీర్తిని గురించి ఆలోచించనే ఆలోచించడు

помяну́ть *сов. см.* помина́ть

понаде́я||ться *сов.* (на *вн.*) (మీద) ఆశపెట్టుకొను; я ~лась на него́, но он э́того не сде́лал నేను అతని మీద ఆశపెట్టుకున్నాను, కాని అతను అది చేయలేదు

пона́доби||ться *сов.* అవసరంగా వుండు, అవసరం; ему́ мо́жет ~ться э́та кни́га అతనికి ఈ పుస్తకం అవసరం కావచ్చు; ему́ не ~лась э́та кни́га ఈ పుస్తకం అతనికి అక్కరలేదు (అవసరం లేదు)

понапра́сну *нареч. разг.* **1.** (*напрасно, бесполезно*) వృథా; ~ тра́тить вре́мя కాలం వృథా చేయు **2.** (*зря*) కారణం లేకుండా, అకారణంగా, నిష్కారణంగా; она́ ~ беспоко́илась ఆమె కారణం లేకుండా కలవరపడింది

понаслы́шке *нареч. разг.* వినికిడి ద్వారా [తెలుసుకొని]

по-настоя́щему *нареч.* సరిగా, తగినట్లు

поначáлу *нареч. разг.* మొదట్లో, మొట్టమొదట

по-на́шему *нареч.* **1.** (*по нашему мнению*) మా అభిప్రాయంలో, మాకు తెలిసినంతవరకు **2.** (*по нашему желанию*) మా ఇష్టం ప్రకారం

понево́ле *нареч. разг.* [ఒకరికి] ఇష్టం వున్నా లేకపోయినా, ఆవశ్యకతను బట్టి (*по необходимости*); [ఒకరి] ఇచ్ఛకు వ్యతిరేకంగా (విరుద్ధంగా) (*против воли*)

понеде́льник *м* సోమవారం [రోజు]

понемно́гу *нареч.* **1.** కొంచెం కొంచెం, కాస్త కాస్త; он ест ~ అతను కాస్త కాస్త (కొంచెం కొంచెం) తింటాడు **2.** (*постепенно*) క్రమక్రమంగా; не́бо ~ проясни́лось క్రమక్రమంగా ఆకాశం వెల్లడైంది (తెరిపిన పడింది) **3.** *разг.* (*сносно*) ఫరవా లేదు; как вы пожива́ете? — Понемно́гу మీరు ఎలా వున్నారు? ఫరవా లేదు, ఓ మోస్తరుగా ఉన్నాను

понижа́ть, пони́зить (*вн.*) **1.** కిందికి దించు **2.** (*уменьшать*) తగ్గించు; ~ це́ны ధరలను తగ్గించు **3.** *разг.* (*в должности*) (ఒకరి) హోదా తగ్గించు

понижа́ться, пони́зиться **1.** దిగు **2.** (*уменьшаться*) పడు, దిగు, తగ్గు; це́ны пони́зились ధరలు తగ్గాయి (పడిపోయాయి)

пониже́ние *с* **1.** దిగిపోవడం **2.** (*уменьшение*) పడిపోవడం, తగ్గింపు; ~ давле́ния పీడనం తగ్గిపోవడం (దిగిపోవడం) **3.** *разг.* (*в должности*) హోదా తగ్గింపు

пони́женн||ый (*ниже нормы*) నార్మల్‌కి తక్కువ, బిలో నార్మల్; ~ая температу́ра సబ్ నార్మల్ టెంపరేచర్; ~ое давле́ние అల్ప పీడన, లో బ్లడ్ ప్రెషర్

пони́зить(ся) *сов. см.* понижа́ть(ся)

поника́ть, пони́кнуть వాలు; ~ голово́й కుంగిపోవు, నిరుత్సాహపడు

пони́кнуть *сов. см.* поника́ть

понима́ни||е *с* **1.** అవగాహన; э́то вы́ше моего́ ~я దీన్ని నేను గ్రహించలేను, నాకు ఇది బోధపడదు; ~е и подде́ржка సానుభూతి, అండదండలు **2.** (*толкование, точка зрения*) వ్యాఖ్యానం, వ్యాఖ్య, దృక్పథం; в маркси́стском ~и మార్క్సిస్టు దృక్పథంనుంచి; в моём ~и నా అభిప్రాయంలో

понима́||ть, поня́ть (*вн.*) **1.** అర్థం చేసుకొను, అవగాహన చేసుకొను, గ్రహించు; ~ю!, по́нял! అర్థమైంది!, అలాగే!, తెలిసింది!; я вас ~ю మీ పరిస్థితి నేనుఅర్థం చేసుకున్నాను; ~ть непра́вильно అపార్థం చేసుకొను; ~ть намёк సూచన అర్థంచేసుకొను **2.** (*быть сведущим, знать толк*) మెళుకువలు తెలిసివుండు; он ~ет му́зыку అతను సంగీతపు మెళుకువలు తెలిసినవాడు

по-но́вому *нареч.* కొత్త పద్ధతిలో (విధంగా); начина́ть жить ~ కొత్త జీవితం ప్రారంభించు

поно́с *м* అతిసారం, నీళ్ల విరేచనాలు

поноси́ть I *сов.* (*вн.*) **1.** చేతుల్లో ఎత్తుకొని తిరుగు; ~ ребёнка బిడ్డని చేతుల్లో ఎత్తుకుని కొంత సేపు తిరుగు **2.** (*одежду, обувь*) కొంత సేపు ధరించు; ~ пальто́ бра́та తమ్ముని కోటు [కొంత సేపు] ధరించు

поноси́ть II *несов.* (*вн.*; *бранить*) తిట్టు, దూషించు

поно́шенный వాడిన, చినిగిపోయిన

понра́виться *сов. см.* нра́виться

понто́н *м* పాంటూన్

понто́нный పాంటూన్; ~ мост పాంటూన్ బ్రిడ్జి

понуди́тельный ప్రేరేపించే

пону́дить *сов. см.* понужда́ть

понужда́ть, пону́дить (*вн.*) ప్రేరేపించు, బలాత్కారం చేయు

понужде́ние *с* బలవంతం, బలాత్కారం

понука́ть *несов.* (*вн.*) **1.** ముందుకు తోలు **2.** *перен. разг.* (*торопить*) త్వరపెట్టు, తొందరపెట్టు

пону́рить *сов.* (*вн.*): ~ го́лову కుంగిపోవు, నిరుత్సాహపడు

пону́риться *сов.* కుంగిపోవు

пону́рый నిరుత్సాహపడిన, నిరుత్సాహం చెందిన, కుంగిపోయిన

по́нчик *м* బజ్జీ

поны́не *нареч. уст.* ఇప్పటివరకు, ఇప్పటిదాకా

понюха́ть *сов. см.* ню́хать

поня́тие *с* 1. *филос.* భావన, భావం; ~ справедли́вости న్యాయం అనే భావం 2. (*осведомлённость*) అవగాహన; име́ть ~ о чём-л. దేన్ని గురించి అయినా అవగాహన కలిగివుండు

поня́тливый సూక్ష్మగ్రాహి అయిన, తెలివైన; он ~ учени́к వాడు సూక్ష్మగ్రాహియైన విద్యార్థి, వాడు తెలివైన విద్యార్థి

поня́тно *нареч.* 1. *тж. безл. в знач. сказ.* తెలిసింది; ~? తెలిసిందా?; ~, что... అనడం స్పష్టం...; само́ собо́й ~ సబబే, స్వయం విదితమే 2. *в знач. вводн. сл. разг.* (*коне́чно*) సహజంగా

поня́тный స్పష్టమైన, సుగ్రాహ్యమైన, సుబోధకమైన

поня́ть *сов. см.* понима́ть 1

пообе́дать *сов. см.* обе́дать

пообеща́ть *сов. см.* обеща́ть

по́одаль *нареч.* కొంచెం దూరంలో (దూరంగా)

поодино́чке *нареч.* ఒక్కొక్కరు చొప్పున, ఒక్కొక్కరే

поочерёдно *нареч.* [ఒకరి] వంతు ప్రకారం

поощре́ни||е *с* 1. ప్రోత్సాహం; для материа́льного ~я పదార్థిక ప్రోత్సాహం కోసం 2. (*похвала́*) ప్రోత్సాహం

поощри́тельный: ~ приз ప్రోత్సాహక బహుమతి

поощри́ть *сов. см.* поощря́ть

поощря́ть, поощри́ть (*вн.*) 1. ప్రోత్సహించు 2. (*хвали́ть*) ప్రశంసించు

попада́ние *с* తగలడం; прямо́е ~ సూటిగా తగలడం

попада́ть, попа́сть 1. (в *вн.*) తగులు, దూర్చు, పెట్టు; пу́ля попа́ла ему́ в но́гу గుండు అతని కాలికి తగిలింది; не ~ в цель గురి (సూటి) తప్పు; ~ ключо́м в замо́чную сква́жину తాళం చెవిని తాళంలో దూర్చు (పెట్టు) 2. (*ока́зываться где-л.*) ఉండడం తటస్థించు; వచ్చు, ప్రవేశించు (*проника́ть*); ~ за грани́цу విదేశాలలో ఉండడం తటస్థించు; ~ в дом ఇంట్లోకి వచ్చు как попа́сть на вокза́л? రైల్వే స్టేషన్‌కి ఎలా వెళ్లాలి?; попа́сть на по́езд రైలు అందుకోను; письмо́ попа́ло не по а́дресу జాబు తప్పు (పొరపాటు) చిరునామాకు వచ్చింది 3. (в, на, под *вн.*; *ока́зываться в каки́х-л. обстоя́тельствах, усло́виях*) (లో) చిక్కుకొను, పడు; (కి) దిగజారు; ~ в беду́ చిక్కులో పడు; ~ в зави́симость పారతంత్ర్యంలో పడు (చిక్కు కొను); ~ под дождь వర్షంలో చిక్కుకొను; ~ под суд కోర్టు విచారణకు గురి అగు 4. (в *вн.*; *быть при́нятым, назна́ченным*) (లో) చేర్చుకొనబడు, అగు; ~ в институ́т ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చుకొనబడు; ~ в директора́ డైరెక్టరు[గా] అగు 5. (в *вн.*; *неча́янно наступа́ть*) (లో) పడు; ~ в лу́жу కాలు గుంటలో పడు 6. *безл. разг.*: ему́ попадёт за э́то దీనితో అతనికి తిక్క కుదురుతుంది, దీనితో అతనికి శాస్తి అవుతుంది ◇ как попа́ло ఏదో విధంగా; где попа́ло ఎక్కడికి పడితే అక్కడ; кому́ попа́ло ఎవరికి పడితే వారికి

попада́ться, попа́сться 1. పట్టుబడు, దొరుకు, దొరికిపోవు; ~ с поли́чным నేరం చేసే స్థానంలో పట్టుబడు, కన్నంలో పట్టుబడు 2. *разг.* (*встреча́ться*) ఎదురుపడు, దొరుకు; он попа́лся мне по доро́ге అతను నాకు దారిలో ఎదురుపడ్డాడు; мне попа́лась э́та кни́га ఈ పుస్తకం నాకు దొరికింది ◇ не попада́йся мне на глаза́ నీ ముఖం నాకు మళ్లీ చూపించకు; ~ кому́-л. в ру́ки ఒకరి చేతికి తగులు

попа́рно *нареч.* జతల చొప్పున, ఇద్దరిద్దరు చొప్పున

попа́сть(ся) *сов. см.* попада́ть(ся)

попере́к 1. *нареч.*: перере́зать что́-л. ~ దేనినైనా వెడల్పుగా కోయు 2. *предлог* అడ్డంగా; ~ у́лицы వీధికి అడ్డంగా

попереме́нно *нареч.* వంతుల ప్రకారం, ఒకటి విడిచి మరొకటి

попере́чник *м* మధ్య వెడల్పు, వ్యాసం; пять ме́тров в ~е అయిదు మీటర్ల వ్యాసం

попере́чный అడ్డ, అడ్డు; ~ разре́з అడ్డ (అడ్డు) కోత

поперхну́ться *сов.* గొంతు పొలమారు

поперчи́ть *сов. см.* перчи́ть

попече́ни||е *с* రక్షణ; быть на чьём-л. ~и ఒకరి రక్షణలో వుండు; име́ть на ~и кого́-л. ఒకరి రక్షణ బాధ్యత వహించు

попечи́тель *м* ధర్మకర్త

попира́ть, попра́ть (*вн.*) 1. తొక్కు, తొక్కివేయు, మట్టు 2. *перен.* ఉల్లంఘించు (*наруша́ть*); చిన్నపుచ్చు (*унижа́ть*); ~ чьи́-л. права́ ఒకరి హక్కులను ఉల్లంఘించు

попи́ть *сов.* (*вн.*, *рд.*) తాగు, తాగివచ్చు

поплаво́к *м* బెండు

поплы́ть *сов.* 1. (*о пловце́*) ఈదనారంభించు 2. (*о су́дне*) వెళ్లు, బయలుదేరు

попо́зже *нареч.* కొంచెం [సేపు] తరువాత

попола́м *нареч.* 1. చెరిసగం; дели́ть ~ చెరిసగం

చేయు, సగానికి విభజించు 2. (*наполовину с чем-л.*) సగానికి సగం

поползновéние *с* ప్రయత్నం, ఆకాంక్ష

пополнéние *с* 1. (*действие*) భర్తీ చేయడం, తిరిగి నింపడం; ~ библиотéки గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు చేర్చడం; ~ боеприпáсами మందుగుండు సామగ్రిని భర్తీ చేయడం 2. *воен.* చేర్పు; при́было нóвое ~ కొత్త రిక్రూట్లు చేరారు

пополнéть *сов. см.* полнéть

попóлнить(ся) *сов. см.* пополня́ть(ся)

пополня́ть, попóлнить (*вн.*) భర్తీచేయు, నింపు; చేర్చు (*воен. — людьми*); ~ свои́ знáния తన జ్ఞానాన్ని సంపన్నం చేయు

пополня́ться, попóлниться తిరిగి నింపబడు, భర్తీ చేయబడు; кáсса попóлнилась కాష్ భర్తీచేయబడింది; мои́ знáния попóлнились నా జ్ఞానం సంపన్నం చేయబడింది

пополу́дни *нареч.* మధ్యాహ్నం; два часá ~ మధ్యాహ్నం రెండు గంటలు

пополу́ночи *нареч.* అర్ధరాత్రి; два часá ~ రాత్రి రెండు గంటలు

попóна *ж* గుర్రపు బొంత

поправи́м||ый బాగు చేయగలిగే, సర్దుకోగలిగే, దిద్దుకోగలిగే; ~ая оши́бка సర్దుకోగలిగే పొరపాటు (తప్పు)

поправить(ся) *сов. см.* поправля́ть(ся)

поправк||а *ж* 1. (*исправление*) దిద్దు, దిద్దుబాటు; సవరణ (*к законопроекту*); вноси́ть ~у సవరణను ప్రతిపాదించు 2. *разг.* (*здоровья*) కోలుకోనడం, మెరుగవడం; у негó дéло идёт на ~у అతనికి నయమవుతోంది

поправля́ть, попрáвить (*вн.*) 1. (*чинить*) మరమ్మతు చేయు, బాగు చేయు 2. (*исправлять*) సర్దు, దిద్దు; ~ оши́бки తప్పులు సర్దు (దిద్దు) 3. (*приводить в порядок*) సర్దుకొను; ~ причёску జుట్టు సవరించుకొను 4. (*улучшать, восстанавливать*) మెరుగుపరచు[కొను]; ~ свои́ делá తన వ్యవహారాలు మెరుగుపరచుకొను; ~ здорóвье కోలుకొను, తిరిగి ఆరోగ్యం పుంజుకొను

поправля́ться, попрáвиться 1. (*исправлять ошибку*) [తన పొరపాటును] దిద్దుకొను, సవరించుకొను 2. (*улучшаться*) బాగుపడు 3. (*выздоравливать*) కోలుకొను; он попрáвился అతనికి స్వస్థత చిక్కింది, అతను [అస్వస్థతనుంచి] కోలుకున్నాడు 4. *разг.* (*полнеть*) బరువు ఎక్కు

попрáть *сов. см.* попирáть

по-прéжнему *нареч.* మునుపటి లాగ, మామూలుగా

попрёк *м разг.* చివాట్లు, మందలింపు

попрекáть, попрекну́ть *разг.* (*вн.*) చివాట్లు పెట్టు, మందలించు

попрекну́ть *сов. см.* попрекáть

пóприще *с книжн.* [జీవిత] రంగం

попрóбовать *сов. см.* прóбовать

попроси́ть *сов. см.* проси́ть 1—3

пóпросту *нареч. разг.* సరళంగా, నిరాడంబరంగా, సూటిగా; ~ говоря́ సూటిగా (ఉన్నదున్నట్లు) చెప్పాలంటే

попрошáйка *м и ж разг.* బిచ్చగాడు *м*, బిచ్చకత్తె *ж*

попрошáйничать *несов. разг.* బిచ్చమెత్తుకొను

попря́тать *сов. разг.* (*вн.*) దాచు

попря́таться *сов. разг.* దాచుకొను

попугáй *м* చిలుక, శుకం

попугáть *сов. разг.* (*вн.*) కొంచెం బెదిరించు (బెదరగొట్టు, బెదురుపెట్టు)

попу́дрить *сов.* (*вн.*) [ముఖానికి] పౌడరు పూయు (అద్దు)

попу́дриться *сов.* [ముఖానికి] పౌడరు పూసుకొను (అద్దుకొను)

популяризáтор *м* సులభగ్రాహ్యంగా చెప్పేవాడు (రాసేవాడు)

популяризáция *ж* సులభగ్రాహ్యం చేయడం

популяризи́ровать *несов. и сов.* (*вн.*) 1. సులభగ్రాహ్యం చేయు 2. (*делать широко известным*) ప్రజారంజకం (జనరంజకం) చేయు

популя́рност||ь *ж* 1. (*доступность*) సుబోధకత, సుగ్రాహ్యత 2. (*известность*) ప్రజాదరణ, జనరంజకత; достигáть ~и ప్రజాదరణ పొందు

популя́рны||й 1. (*доступный*) సులభగ్రాహ్యమైన 2. (*известный*) జనరంజకమైన, ప్రసిద్ధికెక్కిన; станови́ться ~м జనరంజకమగు, ప్రసిద్ధికెక్కు, జనరంజకుడగు

попусти́тельств||о *с* చూచీచూడనట్లు ఊరుకుండడం, ఉపేక్ష; при ~е [ఒకరు] ఉపేక్షించడంతో, [ఒకరి] ఉపేక్షవలన

попусти́тельствовать *несов.* (*дт.*) చూచీచూడనట్లు ఊరుకొను, ఉపేక్షించు

пóпусту *нареч. разг.* వృథా[గా]; ~ трáтить врéмя కాలం వృథా చేయు; болтáть ~ వృథాగా మాట్లాడు

попу́тно *нареч.* 1. (*одновременно*) అదే సమయంలో 2. (*по дороге*) దారిలో

попу́тн||ый దారిన పోయే; ~ый вéтер వాలు గాలి; ~ая маши́на దారిన పోయే కారు

попу́тчик *м* సహప్రయాణికుడు, సహబాటసారి, తోటి ప్రయాణికుడు

попу́тчица *ж* సహప్రయాణికురాలు, తోటి ప్రయాణికురాలు

попыта́ть *сов.* *разг.*: ~ сча́стья అదృష్టం పరీక్షించుకొను

попыта́ться *сов.* *см.* пыта́ться

попы́тк||а *ж* ప్రయత్నం, యత్నం; неуда́чная ~а విఫల [ప్ర]యత్నం; де́лать ~у ప్రయత్నించు

попя́титься *сов.* *см.* пя́титься

попя́тный: идти́ на ~ *разг.* నాలుక మడతవేయు

по́ра *ж* [చర్మంలో] సన్నని రంధ్రం, రోమకూపం

пор||а́ *ж* **1.** కాలం, వేళ; ле́тняя ~а́ వేసవి[కాలం]; вече́рней ~о́й సాయంకాలం, సాయంత్రంవేళ **2.** *в знач. сказ.* వేళైంది; ~а́ идти́ ఇక వెళ్లేందుకు వేళైంది; вам ~а́ спать పడుకొనే (నిద్ర) వేళైంది ◇ с тех по́р అప్పటినుంచి; на пе́рвых ~а́х మొట్టమొదట; до ~ы́ до вре́мени తాత్కాలికంగా

порабо́та||ть *сов.* పనిచేయు; сего́дня мы хорошо́ ~ли ఈ రోజు బాగా (చాలా) పనిచేశాం

поработи́ть *сов.* *см.* порабоща́ть

порабоща́ть, поработи́ть (*вн.*) **1.** అణచు, బానిసగా చేయు **2.** (*подчинять своему влиянию*) లోబరచుకొను

порабоще́ние *с* బానిసీకృత స్థితి

поравня́ться *сов.* (с *тв.*) (ఒకరిని) చేరుకొను

пора́довать(ся) *сов.* *см.* ра́довать(ся)

поража́ть, порази́ть (*вн.*) **1.** కొట్టు; ~ цель గురిని కొట్టు **2.** (*побеждать*) ఓడించు, అపజయం పాల్జేయు, పరాజితమొనర్చు **3.** (*наносить удар*) (మీద) దెబ్బతీయు **4.** (*изумлять*) ముగ్ధుడిని (దిగ్భ్రాంతుని) చేయు; ~ неожи́данным изве́стием అనుకోకుండా వచ్చిన వార్తతో దిగ్భ్రాంతి చెందించు (కలిగించు)

поража́ться, порази́ться ముగ్ధుడగు, దిగ్భ్రాంతుడగు, ఆశ్చర్యచకితుడగు, (కి) ఆశ్చర్యం వేయు; он порази́лся разма́хом строи́тельства నిర్మాణ స్థాయిని చూసి ముగ్ధుడయ్యాడు, నిర్మాణ స్థాయిని చూసి అతనికి ఆశ్చర్యం వేసింది

пораже́ние *с* **1.** ఓటమి, అపజయం, పరాజయం; наноси́ть ~ ఓడించు, (మీద) దెబ్బతీయు; терпе́ть ~ (చేతిలో) అపజయం పొందు, ఓడిపోవు, దెబ్బతిను **2.** (*неудача*) వైఫల్యం, విఫలం ◇ ~ в права́х *юр.* హక్కులులేకకుండా చేయడం, హక్కులు తొలగించడం

порази́тельн||ый ఆశ్చర్యకరమైన, అపూర్వమైన, అబ్బురంగొలిపే, చకితమొనర్చే; ~ое схо́дство ఆశర్యకరమైన పోలిక

порази́ть(ся) *сов.* *см.* поража́ть(ся)

по-ра́зному *нареч.* భిన్న [భిన్న]విధాలుగా; сообще́ние бы́ло встре́чено ~ వార్త భిన్నభిన్న విధాలుగా స్వీకరించబడింది

пора́ниться *сов.* గాయపరచుకొను, గాయం చేసుకొను

пораста́ть, порасти́ (*тв.*) జీబురుగా పెరుగు; ~ траво́й గడ్డి జీబురుగా పెరుగు

порасти́ *сов.* *см.* пораста́ть

порва́ть *сов.* *см.* рвать I 3 *и* порыва́ть

порва́ться *сов.* *см.* рва́ться 1, 2

поредо́ть *сов.* *см.* редо́ть

поре́з *м* గాయం, కోత, గాటు

поре́за||ть *сов.* (*вн.*) **1.** కోయు, కోసుకొను; он ~л себе́ па́лец అతను వేలు కోసుకున్నాడు **2.** (*нарезать*) కోయు; он ~л мя́со на ме́лкие куски́ అతను మాంసం ముక్కముక్కలుగా కోశాడు

поре́заться *сов.* కోసుకొను, గాయపరచుకొను

порекомендова́ть *сов.* *см.* рекомендова́ть

порица́ние *с* ఆక్షేపణ, మందలింపు, అధిక్షేపణ; выноси́ть ~ మందలించు, అధిక్షేపించు

порица́ть *несов.* (*вн.*) ఆక్షేపించు, మందలించు; ~ кого́-л. за что́-л. ఒకరిని ఏదైనా చేసినందుకు ఆక్షేపించు (మందలించు)

по́рка I *ж* *разг.* బాదడం, కొట్టడం

по́рка II *ж* (*платья и т. п.*) విప్పడం

порнографи́ческий అశ్లీల

порногра́фия *ж* బూతు, అశ్లీలం

по́ровну *нареч.* సమానంగా, సమాన భాగాలుగా; дели́ть ~ సమానంగా (సమాన భాగాలుగా పంచు (విభజించు)

поро́г *м* **1.** ఇంటిగడప, గుమ్మం; переступа́ть ~ గుమ్మం (గడప) దాటు **2.** *перен.* కొన, కొస; быть на ~е сме́рти కొనప్రాణంలో వుండు **3.** (*речной*) వడి ◇ обива́ть ~и у кого́-л. *разг.* ఒకరిదగ్గరికి కాళ్ళు అరిగిపోయేలా తిరుగు; я его́ на ~ не пущу́ అతన్ని నా గుమ్మంలోకి అడుగు పెట్టనివ్వను

поро́да *ж* **1.** (*домашних животных*) జాతి, వంగడం; ~ скота́ పశువుల జాతి (వంగడం) **2.** (*деревьев*) జాతి **3.** *перен.* (*категория людей*) రకం, బాపతు, మాదిరి; э́та ~ люде́й ఇలాంటివాళ్ళు, ఈ మాదిరివాళ్ళు, ఈ బాపతువాళ్ళు **4.** *горн.* బెడ్‌రాక్, రాతి చట్టు

поро́дистый శుద్ధమైన, మేలి జాతి (వంగడం)

породи́ть *сов.* *см.* порожда́ть

породни́ть(ся) *сов. см.* родни́ть(ся) 1

порожда́ть, породи́ть (*вн.*) (కి) కారణమగు, కారణ భూతమగు, ఉత్పన్నం చేయు; ~ кри́зисы సంక్షోభాలకు కారణమగు, సంక్షోభాలు ఉత్పన్నం చేయు; ~ сомне́ния సందేహాలకు కారణమగు

поро́жний *разг.* ఖాళీ

по́рознь *нареч.* 1. (*не вместе*) వేర్వేరుగా, విడి విడిగా 2. (*не одновременно*) విడివిడిగా

порозове́ть *сов. см.* розове́ть

поро́й *нареч.* ఒకొక్కప్పుడు, అప్పుడప్పుడు

поро́к *м* 1. (*недостаток*) లోపం, దోషం; лжи́вость — большо́й ~ అబద్ధాలాడడం పెద్ద దోషం 2. (*физический недостаток*) దుర్గుణం; ~ се́рдца గుండె జబ్బు

поросёнок *м* పందిపిల్ల, పందికూన

порос́иться, опорос́иться పంది ఈను

по́росль *ж* 1. (*побеги*) కొమ్మలు, మొలకలు 2. *перен.* (*молодое поколение*) యువతరంవాళ్ళు 3. (*заросли*) లేత అడవి

поро́ть I, вы́пороть *разг.* (*вн.*; *сечь*) కొట్టు, బాదు, చితకబాదు

поро́ть II, распоро́ть (*вн.*; *платье и т. п.*) [కుట్లు] విప్పు

поро́ть III *несов. разг.* (*вн.*): ~ ерунду́ (чепуху́, вздор) బుద్ధిలేని మాటలు చెప్పు, చెత్త మాట్లాడు

по́рох *м* తుపాకిమందు

порохово́й తుపాకిమందు

поро́чить, опоро́чить (*вн.*) 1. అవమానపరచు, పేరు అప్రతిష్ఠ పాలుజేయు 2. (*осуждать, чернить*) ఖండించు

поро́чный 1. (*безнравственный*) అవినీతికరమైన 2. (*неправильный*) తప్పు[డు]

порошо́к *м* 1. పొడి; зубно́й ~ టూత్ పౌడర్, పళ్ల పొడి 2. *мед.* [మందు] పొట్లం ◇ стере́ть кого́-л. в ~ *разг.* ఒకరిని తుదముట్టించు (చిత్తుచేయు)

поро́ю *нареч. см.* поро́й

порт *м* పోర్టు, రేవు, డాక్

портати́вный పోర్టబుల్

портве́йн *м* పోర్టువైన్, ద్రాక్ష సారాయి

по́ртить, испо́ртить (*вн.*) 1. చెడగొట్టు, పాడుచేయు 2. (*ухудшать*) విషమింపజేయు; ~ здоро́вье రోగం పాడుచేయు; ~ отноше́ния సంబంధాలను విషమింపజేయు

по́ртиться, испо́ртиться 1. పాడుపడు 2. (*ухудшаться*) విషమించు

портмоне́ *с нескл.* పర్సు

портни́ха *ж* ఆడ దర్జీ

портно́вский దర్జీ

портно́й *м* దర్జీ

порто́вый రేవు, డాక్; ~ го́род రేవు పట్టణం

портре́т *м* పోర్ట్రెయిట్, రూపచిత్రం

портрети́ст *м* పోర్ట్రెయిట్ చిత్రకారుడు

портсига́р *м* సిగరెట్ పెట్టె

португа́лец *м* పోర్చుగల్ దేశస్థుడు, పోర్చుగీస్‌వాడు

португа́льский పోర్చుగీస్; ~ язы́к పోర్చుగీస్ భాష

портупе́я *ж* కత్తి బెల్టు, నడుం బెల్టు (*поясная*); వేస్ట్ బెల్టు (*плечевая*)

портфе́ль *м* పుస్తకాల సంచి, బ్రీఫ్ కేస్ ◇ министе́рский ~ మంత్రి పదవి

портье́ра *ж* తెర

портя́нка *ж* పాద కట్టు (పట్టీ)

поруга́ние *с высок.* అవమానం; అపవిత్రపరచడం (*святыни*); отдава́ть на ~ అవమానించు, అవమానపరచు

поруга́ть *сов.* (*вн.*) చివాట్లు పెట్టు

поруга́ться *сов. см.* руга́ться 2

пору́к||а *ж* బెయిల్; кругова́я ~а ఉమ్మడి హామీ (పూచీకత్తు); брать кого́-л. на ~и ఒకరికోసం హామీ (పూచీకత్తు) ఇచ్చు; отпуска́ть кого́-л. на ~и ఒకరిని బెయిల్‌మీద విడుదల చేయు

по-ру́сски *нареч.* రష్యన్, రష్యన్ భాషలో; говори́ть ~ రష్యన్ మాట్లాడు

поруч||а́ть, поручи́ть (*дт. вн.*; *давать поручение*) (కి) ఒప్పగించు (అప్పగించు), పురమాయించు; мне ~и́ли сде́лать э́ту рабо́ту ఈ పని నాకు ఒప్పగించారు (పురమాయించారు) 2. (*вверять*) ఒప్పచెప్పు, అప్పచెప్పు; я ~и́л сы́на забо́там ба́бушки నా కొడుకును అమ్మమ్మకి ఒప్పచెప్పాను

поруче́ни||е *с* ఒప్పగింత; дава́ть кому́-л. ~е ఒకరికి పని అప్పగించు (పురమాయించు, అప్పచెప్పు); по ~ю (ఒకరి) తరఫున

по́ручень *м* కమ్మీ

поручи́тель *м* హామీదారు, జామీనుదారు, పూచీదారు

поручи́тельство *с* హామీ, పూచీ, జామీను

поручи́ть *сов. см.* поруча́ть

поручи́ться *сов. см.* руча́ться

порха́ть, порхну́ть అలా అలా ఎగురు, విహరించు

порхну́ть *сов. см.* порха́ть

порцио́нн||ый: ~ое блю́до తాజా వంటకం, అప్పటికప్పుడు చేసిన వంటకం

по́рци||я *ж* 1. మోతాదు, భాగం 2. (*в ресторане, столовой*) డిష్, ప్లేటు; две ~и моро́женого రెండు ఐస్‌క్రీమ్‌లు; три ~и мя́са మాంసం మూడు ప్లేట్లు

по́рча *ж* 1. (*действие*) పాడుచేయడం 2. (*вред, ущерб*) హాని, నష్టం

по́ршень *м тех.* పిస్టన్

поршнево́й రెసిప్రొకేటింగ్; ~ насо́с రెసిప్రొకేటింగ్ పంపు (యంత్రం)

поры́в *м* 1. (*ветра*) [గాలి] విసురు, [గాలి] ఉధృతి 2. (*чувства и т. п.*) ఆవేశం; в ~е гне́ва కోపావేశంతో; в ~е ра́дости ఆనందావేశంతో

порыва́ть, порва́ть (с *тв.*) (తో) తెంచుకొను; ~ отноше́ния с ке́м-л. ఒకరితో సంబంధాలు తెంచుకొను

порыва́ться *несов. разг.* 1. ఉంకించు; ~ вперёд ముందుకు పరుగెత్త నుంకించు 2. *перен.* (*стремиться*) ప్రయత్నించు, ప్రయత్నం చేయు; ~ сказа́ть что́-л. దేనినైనా చెప్ప ప్రయత్నించు; ~ уйти́ వెళ్లిపోవడానికి ప్రయత్నం చేయు

поры́висты||й 1. (*о ветре*) ఉధృతమైన 2. (*резкий*) విసురైన; ~е движе́ния విసురైన కదలికలు

порыже́ть *сов. см.* рыже́ть

поря́дков||ый వరుసక్రమ; ~ый но́мер వరుసక్రమ సంఖ్య; ~ое числи́тельное *грам.* సార్వనామిక విశేషణం

поря́д||ок *м* 1. క్రమం; приводи́ть в ~ок ве́щи సామాన్లు సర్దు[కొను] (సక్రమంగా పెట్టు); приводи́ть себя́ в ~ок а) (*поправлять одежду*) బట్టలు సరిచేసుకొను (సవరించుకొను) б) (*поправлять причёску*) జుట్టు సరిచేసుకొను (సవరించుకొను); соблюда́ть (подде́рживать) ~ок (*в доме*) ఇంటిని క్రమపద్ధతిలో ఉంచు; обще́ственный ~ок శాంతిభద్రతలు; подде́рживать ~ок (*на улице, в городе*) శాంతిభద్రతలు నిలబెట్టు 2. (*система, строй*) వ్యవస్థ; крепостни́ческий ~ок భూదాస్య వ్యవస్థ 3. (*обычай*) ఆచారం; по заведённому ~ку ఆచారం ప్రకారం 4. (*последовательность*) వరుసక్రమం; в устано́вленном ~ке నిర్ణీత పద్ధతిలో (క్రమంలో) 5. (*способ, метод*) పద్ధతి, క్రమం; ~ок голосова́ния ఓటింగు పద్ధతి ◇ ~ок дня అజెండా, చర్చనీయాంశాలు; всё в ~ке అంతా బాగానే వుంది; в ~ке веще́й మామూలుగా

поря́дочно *нареч.* 1. (*честно*) చిత్తశుద్ధితో, నిజాయితీగా; вести́ себя́ ~ చిత్తశుద్ధితో ప్రవర్తించు 2. *разг.* (*достаточно, много*) చాలా, తగినట్టు, గణనీయంగా; мы верну́лись домо́й, ~ уста́в మేము చాలా అలసిపోయి ఇంటికి తిరిగి వచ్చాం; его́ давно́ нет? — Поря́дочно అతను ఎంత కాలం లేడు? — చాలా కాలం లేడు

поря́дочность *ж* నిజాయితీ, చిత్తశుద్ధి

поря́дочный 1. (*честный*) చిత్తశుద్ధిగల, నిజాయితీగల; ~ челове́к నిజాయితీపరుడు 2. (*довольно хороший*) ఫరవా లేదు 3. (*довольно большой*) ఓ మోస్తరుగా పెద్ద

посади́ть *сов. см.* сажа́ть

поса́дк||а *ж* 1. నాటడం; ~а карто́феля బంగాళదుంపలు నాటడం 2.: ~и *мн.* మొక్కలు, చెట్లు 3. (*на транспорт*) ఎక్కించడం; ~а на парохо́д నౌకకు ఎక్కించడం 4. *ав.* దిగడం; вы́нужденная ~а ఎమెర్జెన్సీ లాండింగు; производи́ть ~у దిగు

поса́дочн||ый 1. *с.-х.* నాటే 2. *ав.* దిగే; ~ая площа́дка దిగే ఫీల్డు

посва́тать(ся) *сов. см.* сва́тать(ся)

посвеже́ть *сов. см.* свеже́ть

посвети́ть *сов. см.* свети́ть

посветле́ть *сов. см.* светле́ть 1—3

посвисте́ть *сов.* ఈల వేయు

посви́стывать *несов.* ఈల వేస్తూ ఉండు

по-сво́ему *нареч.* తన ఇష్టం ప్రకారం, తన ఇష్టం వచ్చినట్లు, తన చిత్తం వచ్చినట్లు

посвяти́ть *сов. см.* посвяща́ть

посвяща́ть, посвяти́ть (*вн.*) 1. (в *вн.*) (కి) తెలియజేయు; ~ в та́йну ఒకరికి రహస్యాన్ని తెలియజేయు 2. (*дт.*; *труд, время*) అంకితం చేయు, అంకితమొనర్చు, అర్పించు, ధారపోయు; ~ свою́ жизнь иску́сству తన జీవితాన్ని కళకు ధారపోయు (అంకితం చేయు) 3. (*дт.*; *книгу и т. п.*) (కి) అంకితం చేయు

посвяще́ние *с* 1. (*в тайну и т. п.*) తెలియజేయడం 2. (*в книге*) అంకితం, అర్పణం

посе́в *м* 1. (*действие*) విత్తనం వేయడం 2. (*то, что посеяно*) విత్తనం; пло́щадь ~ов విత్తనం వేసే విస్తీర్ణం

посевна́я *ж* విత్తనాల కాలం

посевн||о́й విత్తనం వేసే; ~ы́е рабо́ты విత్తనం వేసే పని

поседе́ть *сов. см.* седе́ть

поселе́нец *м* నివాసి

поселе́ние *с* 1. (*действие*) స్థిరనివాసం ఏర్పరచుకోడం 2. (*посёлок*) నివాస స్థలం

поселить(ся) *сов. см.* поселять(ся)

поселковый పేట, గ్రామ; ~ совет పేట (గ్రామ) సోవియట్

посёлок *м* పేట, వాడ; рабочий ~ కార్మికుల పేట, కార్మిక వాడ

поселять, поселить (*вн.*) **1.** బసచేయు, నివాసం ఏర్పరచు (స్థిరపరచు) **2.** *перен.* (లో) జన్మింపజేయు; (కి) కలిగించు, పుట్టించు, పెట్టు; ~ в ком-л. надежду ఒకరికి ఆశ పెట్టు, ఒకరికి ఆశ కలిగించు

посел||яться, поселиться బసచేయు, నివాసం ఏర్పరచుకొను, స్థిరపడు; они ~ились в гостинице «Россия» "రష్యా" హోటల్‌లో బసచేశారు

посеребрить *сов. см.* серебрить

посередине 1. *нареч.* మధ్యలో; разрезать ~ మధ్యలో కోయు **2.** *предлог* (*рд.*) మధ్య[లో]; ~ комнаты стоял стол గది మధ్య టేబుల్ వుంది

посереть *сов. см.* сереть 1

посетитель *м* ఆగంతకుడు

посетительница *ж* ఆగంతకురాలు

посетить *сов. см.* посещать

посетовать *сов. см.* сетовать

посещаемость *ж* హాజరు; хорошая ~ అధిక సంఖ్యలో హాజరు

посещать, посетить (*вн.*) హాజరు అగు (*школу, лекцию*); దర్శించు, సందర్శించు (*друзей, больного*)

посещение *с* హాజరు [కావడం], హాజరీ (*школы, лекции*); దర్శనం (*визит*)

посеять *сов. см.* сеять

посильн||ый [ఒకరి] శక్తిలో వున్న, [ఒకరు] చేయగలిగిన; ~ая задача [ఒకరి] శక్తికి మించని కర్తవ్యం; оказывать кому-л. ~ую помощь ఒకరికి చేయగలిగినది (చేయగలిగిన సహాయం) చేయు

посинеть *сов. см.* синеть 1

поскакать *сов.* **1.** *см.* скакать 2; **2.** (*попрыгать немного*) కొంచెం గంతు లేయు

поскользнуться *сов.* [కాలు] జారు

поскольку *союз* (*так как*) కాబట్టి, కనుక; ~ он согласен అతను ఒప్పుకున్నాడు కనుక (కాబట్టి)

поскорее *нареч.* మరి కొంచెం త్వరగా, త్వరత్వరగా; ~! త్వరగా!

поскупиться *сов. см.* скупиться

послан||ец *м* దూత; ~цы мира శాంతి దూతలు

послание *с* సందేశం

посланник *м* దూత, ఉప (సహాయ) రాయబారి

послать *сов. см.* посылать

после 1. *нареч.* తరువాత, పిమ్మట, తదుపరి **2.** *предлог* (*рд.*) తరువాత, అనంతరం; он придёт ~ работы ఆఫీసు పని అయిపోయిన తరువాత వస్తాడు

послевоенный యుద్ధానంతర, యుద్ధం తరువాత

последить *сов.* (за *тв.*) చూచు; ~ за работой పని [ఎలా జరుగుతుందో] చూచు; ~ за ребёнком బిడ్డను చూచు

последн||ий 1. చివరి, కడపటి; самый ~ий కట్టకడపటి, చిట్టచివరి; ~яя глава చివరి ప్రకరణం **2.** (*предыдущий*) ఇటీవలి; в ~ее время ఇటీవలి కాలంలో, ఈ మధ్యలో **3.** (*самый новый*) తాజా, ఇటీవలి; ~ий номер журнала మేగజైన్ తాజా సంచిక; ~яя мода తాజా ఫేషన్ **4.** *разг.* (*самый плохой*) అతి హీన [మైన]; ~ий сорт అతి హీన రకం; ~ее дело పనికి మాలిన పని **5.** (*окончательный, бесповоротный*) తుది; это моё ~ее слово ఇది నా తుది నిర్ణయం ◇ ругаться ~ими словами మొరటు తిట్లు తిట్టు, మోటు కూతలు కూయు

последователь *м* అనుచరుడు, అనుయాయుడు

последовательно *нареч.* **1.** (*по порядку*) వరుసక్రమంగా **2.** (*логично*) నిలకడగా, పట్టువిడువకుండా, స్థిరంగా

последовательность *ж* **1.** వరుసక్రమం **2.** (*логичность*) నిశ్చితమైన అనుస్మ్యూతి, స్థిరత, స్థిరత్వం

последовательн||ый 1. (*непрерывно следующий*) వరుసక్రమ **2.** (*логичный*) తార్కికమైన; ~ый вывод తార్కికమైన నిర్ధారణ ◇ ~ая борьба పట్టువిడువుల్లేని (నిలకడ) పోరాటం

последовать *сов. см.* следовать 1—3

последстви||е *с* పర్యవసానం; దుష్పరిణామం (*болезни*); чреватый ~ями తీవ్ర పరిణామాలకు గురి అయిన, తీవ్ర పర్యవసానాలకు దారితీసిన; оставлять без ~й చర్యలు తీసుకోకపోవు

последующ||ий తరువాతి, అనంతర, తదనంతర; в ~ее время తరువాతి కాలంలో

послезавтра *нареч.* ఎల్లుండి

послеобеденный మధ్యాహ్న భోజనం తరువాతి; ~ отдых మధ్యాహ్న భోజనం తరువాతి [తీసుకున్న] విశ్రాంతి

послеродовой ప్రసూతి తరువాత (అనంతర)

послесловие *с* ఉపసంహారం, చివరి మాట

пословиц||а *ж* సామెత; войти в ~у సామెతగా మారు, సామెత అగు

послушание *с* వినయం, అడకువ, ఆజ్ఞానువర్తన

послу́шать *сов. см.* слу́шать 1, 2 *и* 4

послу́шаться *сов. см.* слу́шаться 1

послу́шный వినయమైన, విధేయమైన; విధేయుడైన (*м*)

послы́шаться *сов. см.* слы́шаться

посма́тривать *несов.* (వైపు, కేసి) చూచు; ~ по сторона́м అటు ఇటు చూచు

посме́иваться *несов.* నవ్వు; ~ про себя́ లోలోపల నవ్వు, పళ్ల సందున నవ్వు

посме́нный షిఫ్టుల ప్రకారం

посме́ртн||ый మరణానంతర, చనిపోయిన తరువాత; ~ое изда́ние сочине́ний [గ్రంథకర్త] చనిపోయిన తరువాత రచనల ప్రచురణ, మరణానంతరం రచనల ముద్రణ

посме́ть *сов. см.* сметь

посме́шище *с* **1.** నవ్వుల పాలైన పని (ప్రవర్తన); де́лать кого́-л. ~м ఒకరిని నవ్వుల పాల్జేయు **2.** (*издевательство*) ఎగతాళి, అపహాస్యం

посмея́ться *сов.* **1.** (చూసి) నవ్వు **2.** (над *тв.*; *подшутить*) పరిహసించు, పరిహాసం చేయు

посмотре́ть *сов. см.* смотре́ть

посмотре́ться *сов. см.* смотре́ться 1

посо́би||е *с* **1.** (*денежное*) భృతి, ఎక్స్‌గ్రేషియా, అలవెన్సు; ~е по вре́менной нетрудоспосо́бности తాత్కాలిక అశక్తత భృతి; ~я многоде́тным матеря́м ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులకు భృతి; назнача́ть кому́-л. ~е ఒకరికి అలవెన్సు (భృతి) మంజూరుచేయు **2.** (*учебное*) పాఠ్యగ్రంథం; ~е по исто́рии చరిత్ర పాఠ్యగ్రంథం; спра́вочное ~е రిఫరెన్సు బుక్కు

посо́бник *м* వత్తాసుదారు, కుమ్మక్కుదారు

посове́товать(ся) *сов. см.* сове́товать(ся)

посо́л *м* రాయబారి; чрезвыча́йный и полномо́чный ~ సంపూర్ణ అధికారంగల రాయబారి

посоли́ть *сов. см.* соли́ть

посо́льство *с* రాయబార కార్యాలయం, ఎంబసీ

поспа́ть *сов.* కునుకు తీయు, స్వల్పంగా నిద్రించు; ~ полчаса́ అరగంట కునుకు తీయు

поспева́||ть I, поспе́ть **1.** (*созревать*) పండు, పరిపక్వమగు, ముదురు; пшени́ца ~ет గోధుమ పండుతోంది (పండబారుతోంది, ముదురుతోంది) **2.** *разг.* (*о пище*) తయారు అగు

поспева́ть II, поспе́ть *разг.* టైము సరిపోవు; ~ на по́езд రైలు అందుకొను

поспе́ть I, II *сов. см.* поспева́ть I, II

поспеши́ть *сов. см.* спеши́ть 1

поспе́шно *нареч.* తొందరగా, ఆతురతగా, హటాహుటిగా

поспе́шность *ж* తొందర, ఆతురత, ఆత్రం, వేగిరపాటు, హడావుడి

поспе́шный తొందర, ఆతురత, హడావుడి

поспо́рить *сов. см.* спо́рить

посрами́ть *сов. см.* посрамля́ть

посрамля́ть, посрами́ть (*вн.*) అవమానపరచు, అవమానించు, సిగ్గుపరచు

посреди́[не] *см.* посереди́не

посре́дник *м* మధ్యవర్తి, దళారీ, మధ్యదళారీ

посре́дничать *несов.* మాధ్యస్థం చేయు, మధ్యవర్తిత్వం నెరపు (జరుపు)

посре́дничеств||о *с* మధ్యవర్తిత్వం, మాధ్యస్థం; при его́ ~е అతని మాధ్యస్థం (మధ్యవర్తిత్వం) ద్వారా (తో)

посре́дственно *нареч.* ఒక మోస్తరుగా; рабо́та вы́полнена ~ పని ఒక మోస్తరుగా చేయబడింది

посре́дственный ఒక మోస్తరు, అంత బాగా లేని

посре́дств||о *с*: при ~е кого́-л. ఒకరి ద్వారా, ఒకరి సహాయంతో; при ~е чего́-л. దేని ద్వారానైనా

посре́дством *предлог* (*рд.*) తో, చేత, ద్వారా

поссо́рить(ся) *сов. см.* ссо́рить(ся)

прекрати́ть(ся) *сов. см.* прекраща́ть(ся)

прекраща́ть, прекрати́ть (*вн.*) ఆపు, ఆపివేయు, స్తంభింపజేయు; అరికట్టు, అంతం చేయు, (కి) స్వస్తిచెప్పు (*класть конец чему-л.*); తెంచు, తెంచివేయు, కట్టిపెట్టు (*отношения и т. п.*); ~ войну́ యుద్ధాన్ని అంతం చేయు, యుద్ధానికి స్వస్తిచెప్పు; ~ игру́ ఆట కట్టిపెట్టు; ~ платежи́ చెల్లింపులు స్తంభింపజేయు; ~ пре́ния చర్చలు ముగించు; ~ рабо́ту పని ఆపు (స్తంభింపజేయు)

прекраща́ться, прекрати́ться ఆగు, స్తంభించిపోవు, కట్టిపెట్టబడు, ముగియు

прекраще́ние *с* ఆపడం, విరమణ, స్తంభన, స్వస్తి; ~ вое́нных де́йствий యుద్ధ విరమణ; ~ произво́дства а́томного ору́жия అణ్వస్త్ర ఉత్పత్తికి స్వస్తిచెప్పడం; ~ рабо́ты పని స్తంభన

преле́стный రమణీయమైన, మనోహరమైన, ముచ్చటైన

пре́лесть *ж* మనోహరత్వం; ~ улы́бки నవ్వు మనోహరత్వం; она́ ~ ఆమె మనోహరంగా ఉంది

преломи́ть(ся) *сов. см.* преломля́ть(ся)

преломле́ние *с* 1. *физ.* వక్రీభవనం; ~ све́та కాంతి వక్రీభవనం 2. *перен.* వ్యాఖ్యానం, భాష్యం

преломля́ть, преломи́ть (*вн.*) 1. *физ.* వక్రీభవింపజేయు; ~ свет కాంతిని వక్రీభవింపజేయు 2. *перен.* వ్యాఖ్యానించు, భాష్యం చెప్పు

преломля́ться, преломи́ться 1. *физ.* వక్రీభవనం పొందు 2. *перен.* వ్యాఖ్యానింపబడు

пре́лый కుళ్లిన, మాగిపోయిన

прельсти́ть(ся) *сов. см.* прельща́ть(ся)

прельща́ть, прельсти́ть (*вн.*) (తో) ఆకర్షించు, సమ్మోహితం చేయు; ~ кого́-л. обеща́ниями ఒకరిని వాగ్దానాలతో ఆకర్షించు (భ్రమింపజేయు)

прельща́ться, прельсти́ться (*тв.*) (తో) ఆకర్షింపబడు, వ్యామోహితుడగు

премиа́льны||й 1. బోనస్; ~й фонд బోనస్ నిధి 2.: ~е *в знач. сущ. мн.* బోనస్; получа́ть ~е బోనస్ పొందు

премирова́ние *с* బహూకరించడం, బహుమతి యివ్వడం

премирова́||ть *несов. и сов.* (*вн.*) (కి) బోనస్ ఇచ్చు, బహూకరించు, బహుమతి ఇచ్చు; его́ ~ли кни́гой అతనికి పుస్తకం బహుమతిగా ఇచ్చారు; его́ ~ли за хоро́шую рабо́ту బాగా పని చేసినందుకుగాను అతనికి బోనస్ ఇచ్చారు

пре́мия *ж* బోనస్; బహూకరణ, బహుమతి, ప్రైజు (*награда*); Междунаро́дная Ле́нинская ~ «За укрепле́ние ми́ра ме́жду наро́дами» అంతర్జాతీయ లెనిన్ శాంతి బహుమతి; поощри́тельная ~ ప్రోత్సాహక బహుమతి

прему́дрость *ж* వివేకం ◇ невелика́ ~ *разг.* దానికి పెద్ద[గా] వివేకం అక్కర్లేదు

премье́р *м* 1. *см.* премье́р-мини́стр 2. *театр.* ప్రధాన నటుడు

премье́ра *ж театр.* మొదటి ఆట

премье́р-мини́стр *м* ప్రధాన మంత్రి, ప్రధాని

пренебрега́ть, пренебре́чь (*тв.*) 1. నిర్లక్ష్యం చేయు; ~ свои́ми обя́занностями తన బాధ్యతలను నిర్లక్ష్యం చేయు 2. (*относиться без внимания*) తృణీకరించు, యేవగించుకొను, యేవగింపుతో చూచు; ~ опа́сностью ప్రమాదాన్ని తృణీకరించు (లెక్కచేయకపోవు); не ~ никаки́ми сре́дствами ఏ పద్ధతులను వినియోగించడానికైనా వెనుదీయకపోవు

пренебреже́ние *с* 1. (*невнимание*) నిర్లక్ష్యం 2. (*презрение*) తృణీకరణ, తృణీకారం, యేవగింపు

пренебрежи́тельный యేవగింపు, తృణీకారపూరితమైన; ~ взгляд యేవగింపు చూపు

пренебре́чь *сов. см.* пренебрега́ть

пре́ния *мн.* చర్చలు

преоблада́ние *с* ప్రాబల్యం (*преобладающее влияние, превосходство*); ఆధిక్యత (*господство*)

преоблада́ть *несов.* (над *тв.*, среди́ *рд.*) (మీద) ప్రబలంగా వుండు, ప్రాబల్యం కలిగివుండు, (లో) ఆధిక్యత కలిగివుండు

преобража́ть, преобрази́ть (*вн.*) మార్చు, మార్పు చేయు, రూపాంతరీకరించు

преобража́ться, преобрази́ться మార్పు చెందు, రూపాంతరం పొందు

преображе́ние *с* మార్పు [చెందడం], రూపాంతరీకరణ

преобрази́ть(ся) *сов. см.* преобража́ть(ся)

преобразова́ние *с* 1. (*перемена*) సంస్కరణ (*реформа*); రూపాంతరీకరణ, పునర్వ్యవస్థీకరణ (*реорганизация*) 2. *физ.*: ~ то́ка కరెంటు ట్రాన్స్‌ఫర్మేషన్

преобразова́тель *м* 1. సంస్కర్త, పునర్వ్యవస్థీకరణ కర్త 2. *физ.* ట్రాన్స్‌ఫార్మర్

преобразова́ть *сов. см.* преобразо́вывать

преобразо́вывать, преобразова́ть (*вн.*) 1. రూపాంతరీకరించు; పునర్వ్యవస్థీకరించు (*реорганизовывать*); ~ систе́му управле́ния మేనేజిమెంటు వ్యవస్థను పునర్వ్యవస్థీకరించు 2. *физ., мат.* ట్రాన్స్‌ఫార్మ్ చేయు

преодолева́ть, преодоле́ть (*вн.*) అధిగమించు; ~ страх భయాన్ని అధిగమించు

преодоле́ние *с* అధిగమనం

преодоле́ть *сов. см.* преодолева́ть

преодоли́мый అధిగమించగలిగే, అధిగమించ వీలైన

препара́т *м*: анатоми́ческий ~ అనటామికల్ కూర్పు; хими́ческий ~ రసాయనిక తయారీ

препари́ровать *несов. и сов.* (*вн.*) కోయు

препина́ни||е *с*: зна́ки ~я *грам.* విరామ చిహ్నాలు

препира́тельство *с* జగడం, వాదోపవాదాలు

препира́ться *несов. разг.* (с *тв.*) (తో) జగడ మాడు, వాదోపవాదాలు చేయు

препода́вание *с* బోధించడం, బోధన; ~ литерату́ры సాహిత్యాన్ని బోధించడం

преподава́тель *м* ఉపాధ్యాయుడు (*школы*); అధ్యాపకుడు (*университета, института*)

преподава́тельница *ж* ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని (*школы*); అధ్యాపకురాలు (*университета, института*)

преподава́тельский ఉపాధ్యాయ; ~ соста́в ఉపాధ్యాయ (అధ్యాపక) సిబ్బంది, అధ్యాపకులు

преподава́ть *несов.* 1. (*вн.*) బోధించు; ~ литерату́ру సాహిత్యాన్ని బోధించు; ~ кому́-л. ఒకరికి బోధించు 2. (*быть преподавателем*) అధ్యాపకునిగా (ఉపాధ్యాయునిగా) పనిచేయు

преподнести́ *сов. см.* преподноси́ть

преподноси́ть, преподнести́ (*вн. дт.*) (కి) అర్పించు, ప్రదానం చేయు ◇ преподнести́ кому́-л. сюрпри́з ఒకరిని అబ్బురపరచు; преподнести́ кому́-л. неприя́тную но́вость ఒకరికి చెడ్డవార్త తెలియజేయు

преподноше́ние *с* 1. (*действие*) అర్పించడం 2. (*дар*) ప్రదానం, బహుమతి

препроводи́тельный *см.* сопроводи́тельный

препроводи́ть *сов. см.* препровожда́ть

препровожда́ть, препроводи́ть (*вн.*) పంపించు, సాగనంపు, వెంటవెళ్ళు; పంపించు (*отправлять*)

препровожде́ние *с* వెంటవెళ్ళడం, పంపడం ◇ ~ вре́мени కాలక్షేపం

препя́тствие *с* 1. అడ్డం, ఆటంకం, అవరోధం 2. *перен.* ఆటంకం, అంతరాయం

препя́тствовать, воспрепя́тствовать (*дт.* в *пр.*) అరికట్టు, అడ్డగించు; (కి) ఆటంకపరచు, ఆటంకాలు కలుగజేయు; ~ разви́тию అభివృద్ధిని అరికట్టు, అభివృద్ధికి ఆటంకాలు కలుగజేయు; ~ приё́му кого́-л. в организа́цию ఒకరిని సంస్థలో చేరకుండా ఆటంకపరచు

прерва́ть(ся) *сов. см.* прерыва́ть(ся)

пререка́ни||е *с* మాటకి మాట ఎదురు చెప్పడం, వాదోపవాదాలు; вступа́ть в ~я వాదోపవాదాలకు దిగు

пререка́ться *несов.* (с *тв.*) (తో) వాదోపవాదాలు చేయు, (ఒకరి) మాటకి మాట ఎదురుచెప్పు, ప్రతివాదం (ఎదురువాదన) చేయు

прерогати́ва *ж* ప్రత్యేకాధికారం, విశేషాధికారం

прерыва́ть, прерва́ть (*вн.*) 1. (కు) అంతరాయం కలిగించు, విరమించుకొను; ~ железнодоро́жное сообще́ние రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించు; ~ отноше́ния సంబంధాలు తెంచు (తెంచివేయు); ~ рабо́ту పనికి అంతరాయం కలిగించు, పని విరమించుకొను; ~ [свою́] речь [ప్రసంగం] ఆపు; ~ телефо́нный разгово́р టెలిఫోన్ సంభాషణ మధ్యలో నిలిపివేయు (తుంచివేయు) 2. (*перебивать*) ఒకరి మాట అడ్డగించు, మాటకు అడ్డువచ్చు (అడ్డుతగులు)

прерыва́ться, прерва́ться 1. అంతరాయం కలుగు, తెగిపోవు 2. (*о голосе*) కుంటుపడు, రుద్ధమైపోవు

прерыва́ющийся రుద్ధ

прerýвист||ый: ~ый го́лос రుద్ధ (కుంఠిత) స్వరం; ~ая ли́ния విరామ గీతం

пересека́ть, пресе́чь (*вн.*) అరికట్టు, అణచు, అణచివేయు; он сра́зу пресё́к э́ти разгово́ры ఈ కట్టు కథలను వెంటనే అరికట్టాడు

пресека́ться, пресе́чься అరికట్టబడు

пресече́ни||е *с*: ме́ра ~я *юр.* నిర్బంధించడం

пресе́чь(ся) *сов. см.* пресека́ть(ся)

пресле́дование *с* 1. (*погоня*) వేట 2. (*притеснение*) వేట, పగసాధింపు, హింసాకాండ 3. (*стремление к чему-л.*) లక్ష్యసాధనకు కృషిచేయడం, లక్ష్యాన్ని సాధించేందుకు చూడడం ◇ суде́бное ~ *юр.* నేరారోపణ, ప్రాసెక్యూషన్

пресле́дователь *м* వెంటాడేవాడు, వేధించేవాడు

пресле́д||овать *несов.* (*вн.*) 1. (*гнаться*) వెంటాడు, వేటాడు 2. *перен.* (*донимать, мучить*) హింసించు, వేధించు, పీడించు; э́та мысль ~ует меня́

ఈ ఆలోచన నన్ను పీడిస్తూంది (వెన్నాడుతూంది) 3. (*притеснять*) పగసాధింపుకు గురిచేయు, వేధించు 4. (*стремиться к чему-л.*) చూసుకొను, (కు) కృషిచేయు; ~овать свои́ со́бственные интере́сы తన [సొంత] ప్రయోజనాలను చూసుకొను; ~овать цель లక్ష్యసాధనకు కృషిచేయు

пресловýтый అపఖ్యాత, అపఖ్యాతిపాలైన, రోసిపోయిన, కుఖ్యాత

пресмыка́ться *несов.* (*угодничать*): ~ перед ке́м-л. ఒకరి దగ్గర ఇచ్చకాలాడు, ఒకరి ఎదుట సాష్టాంగ పడు, ఒకరి కాళ్ళు పట్టుకొను

пресмыка́ющиеся *мн. зоол.* సరీసృపాలు

пресново́дн||ый 1. మంచినీటి; ~ое о́зеро మంచినీటి సరస్సు 2. (*живущий в пресной воде*) మంచినీటిలో వుండే (జీవించే); ~ая ры́ба మంచినీటిలో వుండే చేప

пре́сн||ый 1.: ~ая вода́ మంచినీళ్ళు 2. (*о пище*) చప్పటి 3. *перен.* చప్పటి, నిస్సార

пресс *м* ప్రెస్సు, ప్రెస్సింగ్ యంత్రం

пре́сса *ж* పత్రికలు, ప్రెస్

пресс-бюро́ *с нескл.* ప్రెస్ బ్యూరో

пресс-конфере́нция *ж* పత్రికా గోష్ఠి, ప్రెస్ కాన్ఫరెన్సు

прессова́ть, спрессова́ть (*вн.*) నొక్కు

пресс-папье́ *с нескл.* పేపర్ వెయిట్

престаре́лый వయస్సు మళ్ళిన, ముసలి

прести́ж *м* పేరుప్రతిష్ఠలు, పరువు; поте́ря ~а పేరుప్రతిష్ఠలు పోగొట్టుకోవడం, పరువు నష్టం; поднима́ть ~ పేరుప్రతిష్ఠలు పెంపొందించు

престо́л *м* సింహాసనం; возводи́ть кого́-л. на ~ ఒకరిని సింహాసనమెక్కించు; отрека́ться от ~а సింహాసనాన్ని విసర్జించు (త్యజించు), సింహాసన పరిత్యాగం చేయు; сверга́ть кого́-л. с ~а ఒకరిని సింహాసనం నుంచి పడదోయు, సింహాసనచ్యుతుని చేయు

преступа́ть, преступи́ть (*вн.*; *нарушать*) ఉల్లంఘించు, అతిక్రమించు

преступи́ть *сов. см.* преступа́ть

преступле́ние *с* నేరం, అపరాధం, ఘాతుకం; соверша́ть ~ నేరం చేయు

престу́пник *м* నేరస్తుడు; вое́нный ~ యుద్ధ నేరస్తుడు

престу́пност||ь *ж* 1. నేరం 2. (*наличие преступлений*) నేరాలు; рост ~и నేరాలు (నేరాల సంఖ్య) పెరిగిపోవడం

престу́пн||ый నేరపూరితమైన, నేరస్థప్రాయమైన, ఘోర; ~ое отноше́ние к свои́м обя́занностям తన బాధ్యతల నిర్వహణలో నేరపూరితమైన (ఘోర) నిర్లక్ష్యం

пресы́титься *сов. см.* пресыща́ться

пресыща́ться, пресы́титься (*тв.*) (తో) తృప్తి చెందు, తృప్తిపడు; తిండితో తనివి తీర్చుకొను (*пищей*)

пресыще́ние *с* తృప్తి చెందడం, తృప్తిపడడం; ముఖం మొత్తునట్టు తినడం, తృప్తిగా (వెక్కసంగా) తినడం (*пищей*)

пресы́щенность *ж см.* пресыще́ние

пресы́щенный సంతృప్తి చెందిన, ముఖంమొత్తిన, వెగటు చెందిన

претвори́ть(ся) *сов. см.* претворя́ть(ся)

претворя́ть, претвори́ть (*вн.* в *вн.*) 1. (గా) మార్చు 2. (*воплощать*) అమలులో పెట్టు, అమలు జరుపు (పరచు); ~ в жизнь అమలులో పెట్టు, వాస్తవమొనర్చు

претворя́ться, претвори́ться 1. (*превращаться*) మార్పు పొందు ((చెందు) 2. (*воплощаться*) అమలు పరచబడు (పెట్టబడు), నిజమగు

претенде́нт *м* అభ్యర్థి; ~ на зва́ние чемпио́на (*в шахматах*) ఛాలెంజర్; ~ на пост прези́дента అధ్యక్ష పదవికి అభ్యర్థి

претенде́нтка *ж* అభ్యర్థిని

претендова́ть *несов.* (на *вн.*) 1. తనదని వాదించు; ~ на террито́рию భూభాగం తనదని వాదించు 2. (*считать себя*) భావించు, అనుకొను; ~ на остроу́мие తాను చతురభాషినని భావించు (అనుకొను); ~ на учёность తాను పండితుడినని అనుకొను

прете́нзи||я *ж* క్లెయిమ్; необосно́ванная ~я నిరాధారమైన క్లెయిమ్; территориа́льные ~и భూభాగాలకోసం క్లెయిమ్; фина́нсовые ~и ఆర్థిక క్లెయిమ్‌లు ◇ челове́к с ~ями డాంబికుడు; он челове́к без ~й అతను నిరాడంబరుడు; быть не в ~и на кого́-л. ఒకరిమీద కక్ష పెట్టుకోకపోవు, ఒకరి గురించి పట్టించుకోకపోవు

претенцио́зн||ый డాంబికపు; ~ое поведе́ние డాంబికమైన ప్రవర్తన

претерпева́ть, претерпе́ть (*вн.*) 1. అనుభవించు, తట్టుకొను; ~ лише́ния నష్టకష్టాలను అనుభవించు, నష్టకష్టాలకు తట్టుకొను 2. (*подвергаться изменениям*) మార్పులు చెందు (పొందు)

претерпе́ть *сов. см.* претерпева́ть

прети́ть *несов.* (*дт.*) (కు) అసహ్యం కలిగించు (పుట్టించు); ఏవగింపు కలిగించు

преткнове́ни||е *с*: ка́мень ~я ఎదురు గొప్ప, అడ్డు, అడ్డగింత

преть 1. *сов.* сопре́ть (*гнить*) కుళ్ళిపోవు, పుచ్చిపోవు 2. *сов.* упре́ть (*вариться на медленном огне*) ఉడకబెట్టబడు

преувеличе́ние *с* 1. (*действие*) అతిశయోక్తి చేసి చెప్పడం, ఎక్కువ అంచనా వేయడం 2. (*преувеличенное*) అతిశయోక్తి, ఎక్కువ అంచనా

преувели́ченный అతిశయోక్తిగా చెప్పబడిన, అతిశయా కరింపబడిన, అతిశయింప చేయబడిన

преувели́чивать, преувели́чить (*вн.*) అతిశయా కరించు, (గురించి) ఎక్కువ అంచనా వేయు

преувели́чить *сов. см.* преувели́чивать

преуменьша́ть, преуме́ньшить (*вн.*) (గురించి) తక్కువ అంచనా వేయు, తక్కువ చేసి చెప్పు, తక్కువ పరచు

преуменьше́ние *с* తక్కువపరచడం, (గురించి) తక్కువ అంచనా వేయడం, తక్కువ చేసి చెప్పడం; ~ опа́сности ప్రమాదాన్ని తక్కువపరచడం

преуме́ньшить *сов. см.* преуменьша́ть

преуспева́ть, преуспе́ть 1. (в *пр.*) (లో) జయప్రదమగు, నెగ్గుకు వచ్చు, విజయం సాధించు 2. (*процветать*) వర్ధిల్లు, వృద్ధి పొందు; ~ в жи́зни వర్ధిల్లు

преуспе́ть *сов. см.* преуспева́ть 1

пре́фикс *м грам.* ఉపసర్గ

преходя́щий అశాశ్వతమైన, క్షణభంగురమైన

прецеде́нт *м* సందర్భం; не́ было тако́го ~а ఇలాంటి సందర్భం యింతకు పూర్వం (ముందు) లేదు

при *предлог* (*пр.*) 1. (*возле*) దగ్గర, వద్ద, చేరివున్న; он живёт ~ ста́нции అతను స్టేషన్ వద్ద నివసిస్తున్నాడు, అతను స్టేషన్‌ని చేరివున్న ఇంట్లో నివసిస్తున్నాడు; би́тва ~ Бородине́ బొరొదినో [వద్ద] యుద్ధం 2. (*присоединённый к чему-л.*) కింద, చేరివున్న; общежи́тие ~ институ́те ఇన్‌స్టిట్యూట్‌ని చేరివున్న నివాసగృహం (హాస్టల్) 3. (*в присутствии*) సమక్షంలో, ముందర, ఎదుట; ~ де́тях పిల్లల సమక్షంలో (ఎదుట); ~ посторо́нних పరాయివాళ్ల సమక్షంలో (ముందర); э́то на́до сде́лать ~ нём అతని సమక్షంలో అది చేయాలి 4. (*во время, в период, в эпоху*) సమయంలో, కింద; ~ Пу́шкине పూష్కిన్ కాలంలో; ~ социали́зме సోషలిజం కింద, సోషలిజంలో 5. (*с собой*) వద్ద, దగ్గర; у него́ ~ себе́ все докуме́нты కావలసిన అన్ని పత్రాలూ అతని వద్దనే ఉన్నాయి; у него́ нет ~ себе́ де́нег అతని వద్ద (దగ్గర) డబ్బు లేదు 6. (*при наличии*): он ~ деньга́х అతని దగ్గర డబ్బు ఉంటుంది; ~ всём моём уваже́нии к вам నాకు మీరంటే ఎంత గౌరవం ఉన్నప్పటికీ 7. (*с сопутствующим обстоятельством*) లో, అప్పుడు, తో; ~ дневно́м све́те పగటి వెలుతురులో; ~ перехо́де че́рез у́лицу వీధిని దాటేటప్పుడు; ~ по́мощи సహాయంతో; ~ его́ соде́йствии అతని సహాయంతో (తోడ్పాటుతో); ~ электри́честве విద్యుత్ కాంతిలో ◇ ~ всём том అయినప్పటికీ

приба́вить(ся) *сов. см.* прибавля́ть(ся)

приба́вка *ж* 1. (*действие*) ఇంక్రిమెంటు ఇవ్వడం, పెంచడం 2. (*надбавка*) ఇంక్రిమెంటు, పెచ్చు

прибавле́ние *с* 1. (*действие*) ఇంక్రిమెంటు చేర్చడం 2. (*то, что прибавлено*) ఇంక్రిమెంటు, పెచ్చు, చేర్చినది

прибавля́ть, приба́вить (*вн.*) 1. (*рд.*) (కు) [అదనంగా] చేర్చు 2. (*рд.*; *увеличивать*) పెంచు; ~ жа́лованье వేతనాలు పెంచు; ~ ско́рость వేగాన్ని పెంచు; ~ ша́гу నడక వేగం హెచ్చించు 3. *разг.* (*складывать*) కూడు, కలుపు, చేర్చు ◇ ~ в ве́се *разг.* బరువు ఎక్కు

прибавля́ться, приба́виться పెంచబడు, తోడగు; పొంగు (*о воде*) ◇ ~ в ве́се *разг.* బరువు ఎక్కు

приба́вочн||ый *эк.* అదనపు; ~ая сто́имость అదనపు విలువ

прибега́ть I, прибежа́ть పరుగెత్తుతూ వచ్చు

прибега́ть II, прибе́гнуть (к *дт.*) ప్రయోగించు, వినియోగించు; ~ к си́ле బలం ప్రయోగించు; ~ к чье́й-л. по́мощи ఒకరి సహాయం తీసుకొను

прибе́гнуть *сов. см.* прибега́ть II

прибедня́ться *несов. разг.* తన సామర్థ్యాన్ని తక్కువ చేసి చెప్పు

прибежа́ть *сов. см.* прибега́ть I

прибе́жище *с* ఆశ్రయం; находи́ть ~ где́-л. ఎక్కడైనా ఆశ్రయం తీసుకొను (పొందు)

приберега́ть, прибере́чь (*вн.*) దాచిపెట్టు, వాడుకోక మిగుల్చుకొను

прибере́чь *сов. см.* приберега́ть

прибива́ть, приби́ть (*вн.*) 1. (*гвоздями*) మేకుతో బిగించు 2. (*дождём, градом*) అణచివేయు, అణగకొట్టు; пыль приби́ло дождём వర్షం దుమ్మును అణచివేసింది (అణగకొట్టింది) ◇ ло́дку приби́ло к бе́регу పడవ ఒడ్డుకు కొట్టుకువచ్చింది

прибира́ть, прибра́ть *разг.* (*вн.*) 1. సర్దుకొను; ~ ко́мнату గది సర్దుకొను; ~ посте́ль మంచం

సర్దుకొను 2. (*прятать*) దాచిపెట్టు ◇ ~ к рука́м что́-л. దేనినైనా సొంతపరచుకొను

прибира́ться, прибра́ться *разг.* సర్దుకొను, సర్దు

приби́ть *сов. см.* прибива́ть

приближа́ть, прибли́зить (*вн.*) 1. దగ్గరగా తీసుకొను (పెట్టుకొను); ~ кни́гу к глаза́м పుస్తకం కళ్ల దగ్గరగా పెట్టుకొను 2. (*помеща́ть, располага́ть бли́же*) దగ్గర పెట్టు, దగ్గరకి తీసుకువచ్చు; ~ произво́дство к исто́чникам сырья́ ఉత్పత్తి కేంద్రాలు ముడిపదార్థాల వనరుల దగ్గర పెట్టు (దగ్గరికి తీసుకువచ్చు) 3. (*ускоря́ть наступле́ние чего́-л.*) త్వరితపరచు, దగ్గరకు తెచ్చు; ~ реши́тельный моме́нт నిర్ణయాత్మక తరుణాన్ని దగ్గరకు తెచ్చు 4. (*де́лать кого́-л. бли́зким себе́*) ఒకరిని తనకు సన్నిహితంగా చేసుకొను 5. (*де́лать бли́зким к чему́-л., схо́жим с чем-л.*) (తో) సమానంగా చేయు; ~ к вое́нным усло́виям యుద్ధ పరిస్థితులతో సమానంగా చేయు

приближа́ться, прибли́зиться 1. దగ్గర[కు] వచ్చు, సమీపించు 2. (*о сро́ке*) దగ్గరపడు 3. (*станови́ться похо́жим*) సమీపించు; ~ к и́стине సత్యాన్ని సమీపించు

приближе́ние *с* దగ్గర[కు] రావడం, సమీపించడం

приближённый *м* సన్నిహితుడు, పరిచారకుడు

приблизи́тельно *нареч.* సుమారు[గా], దాదాపు[గా], రమారమి[గా]

приблизи́тельный సుమారు, దాదాపు, రమారమి

прибли́зить(ся) *сов. см.* приближа́ть(ся)

прибо́й *м* ఒడ్డును కొట్టుకునే (తాకే) అల

прибо́р *м* 1. పరికరం; измери́тельный ~ కొలబద్ద పరికరం; отопи́тельный ~ హీటరు 2. (*компле́кт*) సెట్టు; ~ для бритья́ షేవింగ్ సెట్టు; пи́сьменный ~ డెస్క్ సెట్టు

приборострое́ние *с* పరికరాల నిర్మాణ పరిశ్రమ, పరికరాల నిర్మాణం

прибра́ть(ся) *сов. см.* прибира́ть(ся)

прибре́жный తీరప్రాంతపు (*у мо́ря*); ఒడ్డున (*у реки́*)

прибыва́ть I, прибы́ть వచ్చు

прибыва́ть II, прибы́ть *разг.* (*увели́чиваться*) పొంగు (*о воде́*); వృద్ధి అగు, పెరుగు (*о луне́*) ◇ на́шего полку́ при́было *разг.* మా (మన) సంఖ్య హెచ్చు అయింది

при́быль *ж* 1. లాభం; валова́я ~ మొత్తం లాభం; чи́стая ~ నికర లాభం; извлека́ть ~ из чего́-л. దేన్నుంచైనా లాభపడు; приноси́ть ~ లాభం తెచ్చు 2. (*увеличе́ние, прибавле́ние*) హెచ్చవడం, పెరగడం, పెరుగుదల; ~ воды́ నీళ్ల పొంగడం; ~ населе́ния జనాభా హెచ్చవడం (పెరగడం, పెరుగుదల)

при́быльный లాభదాయక[మైన]

прибы́ти||е *с* రాక, రావడం, ఆగమనం; по ~и రాగానే, వచ్చాక

прибы́ть I, II *сов. см.* прибыва́ть I, II

прива́л *м* మజిలీ; де́лать ~ మజిలీ చేయు, [దారిలో] ఆగు

прива́ливать, привали́ть (*вн.*; *прислоня́ть*) ఆనించు, ఆన్చు, చేరవేయు; ~ ка́мень к стене́ రాతిని గోడకు ఆనించు (ఆన్చు) ◇ сча́стье ему́ привали́ло అతనికి అదృష్టం కలిసివచ్చింది

привали́ть *сов. см.* прива́ливать

прива́ривать, привари́ть (*вн.*) (కు) అతుకు, వెల్డుచేయు

привари́ть *сов. см.* прива́ривать

привезти́ *сов. см.* привози́ть

привере́дливость *ж* ఓ పట్టాన తృప్తిచెందకపోవడం (నచ్చకపోవడం)

привере́дливый ఓ పట్టాన తృప్తిచెందని (నచ్చని)

привере́дник *м* ఓ పట్టాన తృప్తిచెందనివాడు (నచ్చనివాడు)

привере́дничать *несов. разг.* ఓ పట్టాన తృప్తిచెందకపోవు (నచ్చకపోవు)

приве́рженец *м* చేపట్టేవాడు; అనుచరుడు, అనుసరించేవాడు (*после́дователь*); ~ стари́ны పాత ఆచార వ్యవహారాలను చేపట్టేవాడు (అనుసరించేవాడు); ~ класси́ческой поэ́зии సాంప్రదాయిక కవిత అనుచరుడు

приве́рженность *ж* చేపట్టడం, అనుసరించడం; అంకిత బుద్ధి, విధేయత (*пре́данность*)

приве́рженный చేపట్టే, అనుసరించే; (కు) విధేయుడైన (*пре́данный*)

приверну́ть *сов. см.* привёртывать

привёртывать, приверну́ть (*вн.*) 1. (к *дт.*) (కు) బిగించు 2. (*убавля́ть пла́мя и т. п.*) తగ్గించు

приве́сить *сов. см.* приве́шивать

привести́(сь) *сов. см.* приводи́ть(ся)

приве́т *м* నమస్కారం, నమస్సు; передава́ть ~ నమస్కారాలు అందజేయు, అడిగినట్లు చెప్పు

приве́тливость *ж* సౌజన్యం, సౌమ్యం, సౌమ్యత

приве́тливый సౌజన్యమైన, సౌమ్యమైన; ~ челове́к సుజనుడు, సౌమ్యుడు

приве́тственн||ый అభినందన, స్వాగత; ~ая речь అభినందన సందేశం, స్వాగతోపన్యాసం

приве́тствие *с* అభివాదం, అభినందన, పరిచయ వాక్యం; స్వాగత పత్రం (సందేశం), స్వాగతోపన్యాసం (*приветственная речь и т. п.*); посыла́ть ~ అభినందన సందేశం పంపించు, అభినందించు

приве́тствовать *несов.* (*вн.*) నమస్కారం చెప్పు (*здороваться*); అభినందించు, స్వాగతం పలుకు (*официально*); [సైనిక] వందనం (*о военных*); ~ съезд от и́мени кого́-л. ఒకరి తరఫున మహాసభకు అభినందన సందేశమిచ్చు

приве́шивать, приве́сить (*вн.*) తగిలించు, వేలాడదీయు

прививать, приви́ть (*вн.*) 1. *мед.* (కి) టీకాలు వేయు 2. *с.-х.* (కు) అంటుకట్టు 3. *перен.* నేర్పు, అలవాటు చేయు; ~ привы́чку к труду́ ఒకరిని పనికి అలవాటు చేయు; ~ де́тям любо́вь к ро́дине పిల్లలలో మాతృదేశంపట్ల ప్రేమ పెంచు

прививаться, приви́ться 1. *мед.* పడు; о́спа хорошо́ привила́сь మసూచి టీకాలు బాగా పడ్డాయి 2. *с.-х.* (కు) అంటుకట్టబడు 3. *перен.* స్థిరపడు, వేరూనుకొను; э́то выраже́ние не привило́сь в ру́сском языке́ ఈ నుడికారం రష్యన్ భాషలో స్థిరపడలేదు

приви́вк||а *ж* 1. *мед.* టీకాలు, వాక్సినేషన్, ఇనాక్యులేషన్; де́лать кому́-л. ~у ఒకరికి టీకాలు వేయు 2. *с.-х.* అంటుకట్టడం

привиде́ние *с* భూతం, పిశాచం

привилегиро́ванн||ый అధిక సౌకర్యాలు గల, అధిక హక్కులు గల; ~ое положе́ние అధిక సౌకర్యాలు [కలిగి వుండడం]

привиле́гия *ж* ఆధిక్యత, అధిక సౌకర్యం, అధిక హక్కు

привинти́ть *сов. см.* приви́нчивать

приви́нчивать, привинти́ть (*вн.*) (కు) బిగించు

привира́ть, привра́ть *разг.* (*вн. или без доп.*) కొంచెం (చిన్న) అబద్ధమాడు

приви́ть(ся) *сов. см.* привива́ть(ся)

при́вкус *м* కొద్ది రుచి; име́ть ~ чего́-л. దేని రుచి అయినా కలిగివుండు

привлека́тельность *ж* మనోహరత్వం, ఆకర్షణీయత

привлека́тельный మనోహరమైన, ఆకర్షణీయమైన, కంటికి యింపుగా కనిపించే

привлека́ть, привле́чь (*вн.*) 1. ఆకర్షించు, ఆకట్టుకొను; ~ чьё-л. внима́ние к чему́-л. ఒకరి దృష్టిని దేనిమీదకైనా ఆకర్షించు (మళ్లించు) 2. (*к участию в чём-л.*) (లో) ఆకర్షించు, తిప్పు; ~ к рабо́те పనిలోకి ఆకర్షించు; ~ на свою́ сто́рону తన వైపుకు తిప్పు ◇ ~ к суду́ దావా వేయు, కేసు పెట్టు

привле́чь *сов. см.* привлека́ть

привнести́ *сов. см.* привноси́ть

привноси́ть, привнести́ (*вн.*) తెచ్చు, ప్రవేశపెట్టు

при́вод *м тех.* డ్రైవ్; ремённый ~ బెల్టు డ్రైవ్

приводи́ть, привести́ (*вн.*) 1. తీసుకువచ్చు; ~ кого́-л. с собо́й ఒకరిని తనతో తీసుకువచ్చు, ఒకరిని తనతో వెంటబెట్టుకొని వచ్చు; что привело́ вас сюда́? మీరు యిక్కడికి ఎందుకు వచ్చారు?, మీరిక్కడికి ఏం పనిమీద వచ్చారు?; доро́га привела́ нас к ста́нции దారి మమ్మల్ని స్టేషన్‌కు తీసుకెళ్లింది 2. (*в какое-л. состояние*) (కి) కలిగించు; ~ кого́-л. в восхище́ние ఒకరిని ముగ్ధుని చేయు (అబ్బురపరచు); ~ кого́-л. в изумле́ние ఒకరికి ఆశ్చర్యం కలిగించు 3. (*служить причиной*) తెచ్చు; (కి) కారణమగు, దారితీయు; ~ к войне́ యుద్ధానికి దారితీయు; ~ к ги́бели నాశనానికి కారణమగు, నాశనం తెచ్చు; ~ к пораже́нию ఓటమికి కారణమగు (దారితీయు) 4. (*факты, данные и т. п.*) పరచు, ఇచ్చు, దాఖలు చేయు; ~ доказа́тельства రుజువులు (దాఖలాలు) చూపు; ~ приме́р ఉదాహరణ చూపు ◇ ~ в исполне́ние అమలుపరచు, అమలు జరుపు, అమలులో పెట్టు; ~ кого́-л. в созна́ние ఒకరిని స్పృహలోకి తెచ్చు, ఒకరికి స్పృహ తెప్పించు

приводи́ться, привести́сь *разг. безл.* (*дт.*) తటస్థించు, సంభవించు; ему́ привело́сь быть там అతను అక్కడ ఉండడం తటస్థించింది; ей привело́сь испыта́ть мно́го го́ря ఆమె చాలా కష్టాలు అనుభవించింది, ఆమె చాలా బాధలు పడింది, ఆమె చాలా కష్టాలకు గురైంది

приводно́й *тех.* డ్రైవింగ్; ~ реме́нь డ్రైవింగ్ బెల్టు

приво́з *м* తీసుకురావడం; దిగుమతి (*из-за границы*)

привози́ть, привезти́ (*вн.*) తీసుకువచ్చు; దిగుమతి చేయు (*импортировать*)

привозно́й తీసుకువచ్చిన; దిగుమతి చేసిన (చేసుకున్న, చేసుకోబడిన) (*заграничный*)

приво́лье *с* 1. (*простор*) విస్తృత ప్రాంతం 2. (*свобода*) స్వేచ్ఛ

приво́льн||ый స్వేచ్ఛా; ~ая жизнь స్వేచ్ఛా జీవితం

приворожи́ть *сов.* (*вн.*) సమ్మోహితం చేయు

приврáть *сов. см.* привирáть

привставáть, привстáть (సగం) లేచు

привстáть *сов. см.* привставáть

привыкáть, привы́кнуть (к *дт.*) (కి) అలవాటు పడు

привы́кнуть *сов. см.* привыкáть

привы́чк||а *ж* అలవాటు, ఆచారం; по ~е అలవాటు ప్రకారం, అలవాటును బట్టి; вырабáтывать в себé ~у అలవాటు చేసుకొను; входи́ть в ~у అలవాటు అగు, ఆచారమగు, వాడుకలోకి వచ్చు; отучáть когó-л. от ~и ఒకరిని అలవాటునుంచి తప్పించు

привы́чный 1. (*ставший привычкой*) అలవాటైన **2.** (*известный, хорошо знакомый*) మామూలైన

привя́занность *ж* **1.** (పట్ల) ప్రేమ, ఆదరం **2.** (*объект симпатии*) ప్రేమ పాత్రుడు *м*, ప్రేమ పాత్రురాలు *ж*, ప్రేమ పాత్రమైన [జంతువు] *с*

привя́занный 1. (కు) కట్టబడిన **2.** (*преданный*) (పట్ల) విధేయమైన, ప్రేమాదరాలు గల

привязáть(ся) *сов. см.* привя́зывать(ся)

привя́звчивый *разг.* **1.** ఆత్మీయత కలిగివున్న **2.** (*надоедливый*) వేధిస్తున్న **3.** (*придирчивый*) పేచీ కోరు, గిల్లి కజ్జా పెట్టుకునే స్వభావం గల

привя́зывать, привязáть (*вн.* к *дт.*) **1.** (కు) కట్టు, బంధించు **2.** (*внушать привязанность*) ఆత్మీయుని చేసుకొను; ~ к себé ребёнка добротóй బిడ్డను దయతో మాలిమి చేసుకొను

привя́зываться, привязáться (к *дт.*) **1.** (కు) ఆత్మీయుడగు; он óчень к ней привя́зался అతను ఆమెకు బాగా ఆత్మీయుడయ్యాడు **2.** *перен. разг.* (*приставать*) వేధించు

при́вязь *ж* కట్టు

пригвозди́ть *сов.* (*вн.*): ~ к позóрному столбý కొరత వేయు, అవహేళన పాలు చేయు

пригибáть, пригнýть (*вн.*) వంచు

пригибáться, пригнýться వంగు

приглáдить *сов. см.* приглáживать

приглáживать, приглáдить (*вн.*) దువ్వు, నిమురు

пригласи́тельный ఆహ్వాన; ~ билéт ఆహ్వాన పత్రం, ఇన్విటేషన్ కార్డు

пригласи́ть *сов. см.* приглашáть

приглашáть, пригласи́ть (*вн.*) **1.** ఆహ్వానించు, పిలుచు; పిలుచు, రమ్మను (*врача и т. п.*); ~ на обéд డిన్నర్ కోసం ఆహ్వానించు (పిలుచు) **2.** (*предлагать сделать что-л.*) అని చెప్పు; ~ гóстя сесть అతిథిని కూర్చోమని చెప్పు; ~ когó-л. на тáнец ఒకరిని డాన్సుకి పిలుచు **3.** (*нанимать*) [పనిలో] పెట్టుకొను, [పనికి] ఆహ్వానించు; ~ на рабóту పని చూపు, పనిలో పెట్టుకొను

приглашéни||е *с* **1.** ఆహ్వానం; по ~ю когó-л. ఒకరి ఆహ్వానం మీద **2.** (*на работу*) పని చూపడం, పనికి ఆహ్వానించడం (ఆహ్వానం, పిలవడం)

приглашённый *м* ఆహ్వానితుడు

приглушáть, приглуши́ть (*вн.*) **1.** తగ్గించు **2.** *перен. разг.* (*стеснять, подавлять*) అణచు

приглуши́ть *сов. см.* приглушáть

приглядéть *сов. см.* пригля́дывать

приглядé||ться *сов.* **1.** *см.* пригля́дываться **2.** (*надоесть, приесться*) (కు) విసుగు పుట్టు; емý ~лись э́ти карти́ны ఈ చిత్రాలంటే అతనికి విసుగు పుట్టింది

пригля́дывать, приглядéть *разг.* **1.** (за *тв.*) చూచు; ~ за детьми́ పిల్లలను చూచు **2.** (*вн.*; *подыскивать*) చూచు, (కోసం) వెతుకు

пригля́дываться, приглядéться *разг.* (к *дт.*) **1.** [వైపు] తదేకంగా చూచు **2.** (*привыкать*) (కి) అలవాటుపడు; ~ к темнотé చీకటికి అలవాటుపడు

пригляну́ться *сов. разг.* (*дт.*) (ఒకరిని, ఒకరంటే) ఇష్టపడు, (ఒకరి) ఇష్టం చూరగొను, (ఒకరి) దృష్టిని ఆకట్టుకొను

пригнáть *сов. см.* пригоня́ть

пригнýть(ся) *сов. см.* пригибáть(ся)

приговáривать I *несов.* వల్లించు, పదేపదే చెప్పు

приговáривать II, приговори́ть (*вн.* к *дт.*) [శిక్ష] విధించు, [కోర్టు] తీర్పు చెప్పు; ~ к тюрéмному заключéнию జైలు శిక్ష విధించు

пригово́р *м* [కోర్టు] తీర్పు; по ~у కోర్టు తీర్పు వల్ల; выноси́ть ~ తీర్పు చెప్పు; приводи́ть ~ в исполнéние తీర్పు (శిక్ష) అమలుపరచు

приговори́ть *сов. см.* приговáривать II

пригоди́ться *сов.* (*дт.*) (ఒకరికి) పనికి వచ్చు, ఉపయోగపడు

пригóдность *ж* ఉపయోగం, యోగ్యత

пригóдный (కి) పనికి వచ్చే, ఉపయోగపడే

пригоня́ть, пригнáть (*вн.*) **1.** తోలుకొని వచ్చు **2.** (*прилаживать*) తగినట్లు చేయు, అమర్చు

пригор||áть, пригорéть కాటుపోవు, మాడిపోవు; молокó ~éло పాలు కాటు పోయాయి

пригорéлый మాడిపోయిన, కాటుపోయిన

пригоре́ть *сов. см.* пригора́ть

при́город *м* శివార్లు

при́городный 1. శివారు, పట్టణ పొలిమేరల్లో వున్న 2. (*о транспорте*) స్థానిక; ~ по́езд స్థానిక రైలు

пригóрок *м* దిబ్బ, తిప్ప

при́горшня *ж* పిడికెడు, గుప్పెడు

пригота́вливать, приготóвить (*вн.*) 1. తయారు చేయు; ~ посте́ль పడక పరచు (సిద్ధం చేయు) 2. (*пищу*) వంటకం చేయు (చేసుకొను)

приготови́тельный ప్రాథమిక

приготóвить *сов. см.* пригота́вливать *и* готóвить

приготóвиться *сов. см.* готóвиться 1

приготовле́ние *с* తయారు చేయడం; సిద్ధం చేయడం (*подготовка*); వంట చేయడం (చేసుకోవడం) (*пищи*)

приготовля́ть *несов. см.* пригота́вливать

пригрева́||ть, пригре́ть (*вн.*) 1. వెచ్చబరచు; сóлнце ~ло зе́млю సూర్యుడు భూమిని వెచ్చబరిచాడు 2. *перен. разг.* రక్షించు, లాలించు ◇ пригре́ть змею́ на груди́ పాముకి పాలు పోసి పెంచు

пригре́зиться *сов. см.* гре́зиться

пригре́ть *сов. см.* пригрева́ть

пригрози́ть *сов.* (*дт.*) బెదిరించు

придава́ть, прида́ть 1. (*вн.*) అదనంగా చేర్చు; ఒకరి నాయకత్వం కింద ఉంచు (*в распоряже́ние*); ఒక రెజిమెంటుకి చేర్చు (*воен.*) 2. (*рд.*; *прибавлять, усиливать*) (కు) కలిగించు, ఇచ్చు, ఎక్కించు, పురిగొల్పు; э́то при́дало ему́ си́лы ఇది అతనికి బలం కలిగించింది (ఎక్కించింది); ~ ду́ху ధైర్యం ఎక్కించు (కలిగించు, పురిగొల్పు) 3. (*вн.*; *какое-л. свойство, состояние*) (కి) కలిగించు, అబ్బించు, అబ్బజేయు; ~ нóвые черты́ కొత్త గుణాలు అబ్బించు (అబ్బజేయు); ~ значе́ние ప్రాముఖ్యం ఇచ్చు

придави́ть *сов. см.* прида́вливать

прида́вливать, придави́ть (*вн.*) (కు) బరువు పెట్టు; కిందికి నొక్కు (*книзу*); ~ ка́мнем బండ (రాయి) బరువు పెట్టు; две́рью придави́ло па́лец తలుపులో వేలు నలిగిపోయింది

прида́ное *с* [వర]కట్నం; брать ~ వరకట్నం పుచ్చుకొను

прида́ток *м* 1. ఉపాంగం, అనుబంధం; агра́рно-сырьево́й ~ వ్యావసాయిక ముడిపదార్థాల ఉపాంగం 2. *анат.* ఉపాంగం

прида́точн||ый: ~ое предложе́ние *грам.* ఉపవాక్యం

прида́ть *сов. см.* придава́ть

прида́ч||а *ж* 1. (*действие*) చేర్చడం 2. (*то, что прибавлено*) పెచ్చు; он получи́л ещё одну́ кни́гу в ~у దీనికితోడు అతను ఇంకొక పుస్తకం పొందాడు ◇ в ~у దీనికితోడు

придвига́ть, придви́нуть (*вн.*) (దగ్గరగా, దగ్గరకు) జరుపు; ~ стол к стене́ టేబుల్ గోడ దగ్గరకు జరుపు

придвига́ться, придви́нуться (దగ్గరగా, దగ్గరకు) జరుగు

придви́нуть(ся) *сов. см.* придвига́ть(ся)

придво́рный 1. ఆస్థాన, రాజ; ~ поэ́т ఆస్థాన కవి 2. *в знач сущ. м* రాజపరిచారకుడు, రాజాస్థానికుడు

приде́лать *сов. см.* приде́лывать

приде́лывать, приде́лать (*вн.* к *дт.*) (కు) అమర్చు

придержа́ть *сов. см.* приде́рживать

приде́рживать, придержа́ть (*вн.*) 1. [వెనక్కిలాగి] పట్టు 2. *перен. разг.* (*документы, товары и т. п.*) తొక్కిపట్టు ◇ придержа́ть язы́к *разг.* నోరు అదుపులో పెట్టుకొను

приде́рживаться *несов.* 1. (за *вн.*) చేతో పట్టుకొను 2. (*рд.*; *держаться ближе к чему-л.*) అంటిపెట్టుకుని ఉండు; ~ пра́вой стороны́ కుడిపక్కకు అంటిపెట్టుకుని ఉండు 3. *перен.* (*рд.*; *руководствоваться*) కలిగివుండు, చేపట్టు, అవలంబించు; ~ мне́ния అభిప్రాయం కలిగివుండు, అభిప్రాయానికి కట్టుబడివుండు; ~ пра́вила నియమాన్ని పాటించు (చేపట్టు); ~ устано́вленного поря́дка నియమాలను పాటించు; ~ поли́тики невмеша́тельства в дела́ други́х госуда́рств ఇతర రాజ్యాల వ్యవహారాల్లో జోక్యం తీసుకోక పోవడం అన్న విధానాన్ని అనుసరించు (అవలంబించు)

приди́ра *м и ж разг.* తప్పులెంచేవాడు, రంధ్రాన్వేషి

придира́ться, придра́ться (к *дт.*) 1. (ఒకరి) తప్పులు ఎంచు, తప్పు పట్టు, (ఒకరి విషయంలో) రంధ్రాన్వేషణ చేయు, కుశ్శంకలు వెలిబుచ్చు; он приди-ра́ется к ка́ждому сло́ву అతను మాట మాటకీ తప్పు పట్టుతాడు 2. *разг.* (*использовать как предлог*) సాకుగా తీసుకొను, దొరకపుచ్చుకొను; придра́ться к слу́чаю సందర్భాన్ని సాకుగా తీసుకొను, సందర్భాన్ని దొరకపుచ్చుకొను

приди́рка *ж* తప్పులు ఎంచడం, రంధ్రాన్వేషణ చేయడం, నెరుసులు వెతకడం

приди́рчивость *ж* రంధ్రాన్వేషణ (తప్పులు ఎంచే) స్వభావం

приди́рчивый తప్పులెంచే, రంధ్రాన్వేషణ చేసే

придоро́жный రోడ్డు పక్కన (వార); ~ рестора́н రోడ్డు పక్కన (వార) హోటలు

придра́ться *сов. см.* придира́ться

приду́мать *сов. см.* приду́мывать

приду́мывать, приду́мать (*вн.*) 1. (గురించి) ఆలోచించు, కనుగొను, కనిపెట్టు; он приду́мал, как э́то сде́лать దాన్ని ఎలా చేయాలో అతను కనిపెట్టాడు; он не мо́г приду́мать друго́го вы́хода అతనికి మార్గాంతరం తోచలేదు, అతను మార్గాంతరాన్ని ఆలోచించలేకపోయాడు 2. (*выдумывать*) కనిపెట్టు, ఆలోచించు; ~ отгово́рку సాకును ఆలోచించు (కనిపెట్టు)

придуркова́тый *разг.* తెలివితక్కువ

при́дурь *ж разг.*: с ~ю а) (*глуповатый*) కాస్త మతిమాలిన б) (*с причудами*) వింత [మనిషి]

придуши́ть *сов.* (*вн.*) (ఒకరి) గొంతు నులిమివేయు

приеда́ться, прие́сться *прям., перен.* (కి) విసుగు పుట్టు, ముఖం మొత్తు

прие́зд *м* రాక, ఆగమనం, రావడం; с ~ом! సుస్వాగతం!

приезжа́ть, прие́хать వచ్చు

прие́зж||ий 1. పైనుంచి వచ్చిన; ~ая тру́ппа పైనుంచి వచ్చిన నాటక బృందం 2. *в знач сущ. м* కొత్తవాడు, కొత్తగా వచ్చినవాడు, ఆగంతకుడు

приём I *м* 1. (*документов и т. п.*) తీసుకోవడం 2. (*гостей, посетителей*) కలుసుకోవడం, చూడడం; часы́ ~а а) కలుసుకొనే గంటలు б) (*у врача*) రోగులను చూసే గంటలు; торже́ственный ~ విందు, సన్మానం; устра́ивать ~ విందు జరుపు[కొను] (చేయు) 3. (*встреча*) స్వాగతం; ока́зывать раду́шный ~ హృదయపూర్వక స్వాగతం యిచ్చు 4. (*в партию, профсоюз и т. п.*) చేర్చడం 5. (*лекарства*) పుచ్చుకోవడం; на оди́н ~ (*доза*) మోతాదు 6. (*способ*) పద్ధతి; литерату́рный ~ సాహిత్య పద్ధతి ◇ в оди́н ~ ఒకే సారిగా; в два ~а రెండు దఫాలలో (విరకలలో)

приёмлемый అంగీకారయోగ్యమైన; ఆమోదయోగ్యమైన, యోగ్యమైన (*допустимый*)

приёмная *ж* రిసెప్షన్ రూమ్

приёмник *м радио* రేడియో [సెట్]

приёмн||ый 1. కలుసుకునే; ~ый день ఆగంతకులను కలుసుకునే రోజు; ~ые часы́ а) కలుసుకునే (రిసెప్షన్) గంటలు б) (*у врача*) రోగులను చూసే గంటలు 2. (*организованный для приёма*) ప్రవేశ; ~ая коми́ссия సెలెక్షన్ కమిషన్; ~ые экза́мены ప్రవేశ పరీక్షలు 3. (*усыновлённый или усыновивший*) పెంపుడు, దత్తు; ~ая мать పెంపుడు తల్లి; ~ый сын దత్తు (పెంపుడు) కొడుకు

приёмочный [ఏదైనా] తీసుకునే; ~ пункт [ఏదైనా] తీసుకునే కొట్టు

приёмщик *м* ఎగ్జామినర్ (*в цехе*); స్టోర్ గుమాస్తా (*на складе*); లాండ్రీ గుమాస్తా (*в прачечной*)

приёмыш *м разг.* పెంపుడు బిడ్డ, దత్త పుత్రుడు

прие́сться *сов. см.* приеда́ться

прие́хать *сов. см.* приезжа́ть

прижа́ть(ся) *сов. см.* прижима́ть(ся)

приже́чь *сов. см.* прижига́ть

прижива́лка *ж* చెలికత్తె

прижива́ться, прижи́ться 1. (కు) అలవాటుపడు 2. (*о растениях*) వేళ్లు పోసుకొను, నాటుకొను 3. (*об органах*) ఇముడ్చుకొను

прижига́ние *с мед.* కాటరైజేషన్

прижига́ть, приже́чь (*вн.*) కాటరైజ్ చేయు

прижи́зненн||ый (ఒకరు) బతికి వున్నప్పుడు, (ఒకరి) జీవిత కాలంలో; ~ое изда́ние రచయిత బతికి వుండగా వేసిన ముద్రణ

прижима́ть, прижа́ть (*вн.*) 1. (к *дт.*) (కు) నొక్కు[కొను]; ~ к груди́ రొమ్ముకు హత్తుకొను (నొక్కుకొను) 2. *перен. разг.* (*притеснять*) వేటాడు, హింసించు 3. *перен. разг.* (*уличать, разоблачать*) ఒకరిపై ఒత్తిడి చేయు, ఒకరిపై ఒత్తిడి చేసి ఒప్పించు (బయటపెట్టు); ~ кого́-л. к стене́ ఒకరికి గత్యంతరం లేని స్థితిని తెచ్చు, ఒకరిని గత్యంతరం లేని స్థితిలో పెట్టు

прижима́ться, прижа́ться (к *дт.*) (కు) నొక్కుకుపోవు, హత్తుకుపోవు; ~ к стене́ గోడకి నొక్కుకుపోవు; ~ к кому́-л. ఒకరికి హత్తుకుపోవు

прижи́мистый *разг.* లోభియైన, పిసినారి

прижи́ться *сов. см.* прижива́ться

приз *м* అవార్డు, బహూకరణ, బహుమానం; получа́ть ~ అవార్డు (బహూకరణ, బహుమానం) పొందు (స్వీకరించు)

призаду́маться *сов. см.* призаду́мываться

призаду́мываться, призаду́маться (గురించి) తలపోయు, తలపెట్టు, పర్యాలోచించు, ఆలోచనల్లో మునుగు

призва́ни||е *с* ప్రవృత్తి; худо́жник по ~ю ప్రవృత్తి రీత్యా చిత్రకారుడు; чу́вствовать ~е к чему́-л. ఒక విషయంపట్ల గాఢ ఆసక్తి కలిగివుండు

призва́ть *сов. см.* призыва́ть

приземле́ние *с ав.* లాండింగ్, దిగడం

приземли́ть(ся) *сов. см.* приземля́ть(ся)

приземля́ть, приземли́ть *ав.* (*вн.*) దించు

приземля́ться, приземли́ться *ав.* లాండ్ అగు, దిగు

призё́р *м* బహుమతి విజేత

при́зм||а *ж мат., физ.* ప్రిజమ్, పట్టకం ◇ сквозь ~у దృష్ట్యా

призмати́ческий ప్రిజం లాంటిది

признава́ть, призна́ть (*вн.*) **1.** (*утверждать своим согласием*) గుర్తించు; ~ прави́тельство ప్రభుత్వాన్ని గుర్తించు **2.** *разг.* (*узнавать*) గుర్తుపట్టు **3.** (*соглашаться*) అంగీకరించు

признава́ться, призна́ться (в *пр.*) (అని) ఒప్పుకొను, అంగీకరించు; ~ в свои́х оши́бках తన తప్పులు ఒప్పుకొను (అంగీకరించు); заста́вить призна́ться ఒప్పించు

при́знак *м* సూచన; ~ боле́зни వ్యాధి సూచన; без ~ов уста́лости అలసట లేశ మాత్రం కూడా లేకుండా, ఏ మాత్రం అలసట లేకుండా

призна́ние *с* **1.** గుర్తింపు, అంగీకారం; получи́ть всео́бщее ~ సార్వత్రిక గుర్తింపు పొందు **2.** (*заявление*) ఒప్పుకోలు; ~ в любви́ ప్రేమ వ్యక్తీకరణ; чистосерде́чное ~ ఇష్టపూర్వకమైన ఒప్పుకోలు

при́знанный **1.** గుర్తింపబడిన, గుర్తించిన, అంగీకృత; ~ факт అందరూ గుర్తించిన ఘటన, అందరికీ తెలిసిన ఘటన, అంగీకృత వాస్తవం (విషయం) **2.** (*известный*) ప్రసిద్ధికెక్కిన, ప్రసిద్ధిచెందిన; ~ писа́тель ప్రసిద్ధికెక్కిన రచయిత

призна́тельность *ж* కృతజ్ఞత

призна́тельный కృతజ్ఞుడైన, కృతజ్ఞతగల

призна́ть *сов. см.* признава́ть

призна́ться *сов.* **1.** *см.* признава́ться **2.** *в знач. вводн. сл.* నిజం చెప్పాలంటే

призово́||й బహుమతి; ~е ме́сто బహుమతి స్థానం

при́зрак *м* **1.** భూతం, పిశాచం **2.** (*иллюзия*) భ్రమ; ~ сча́стья సుఖ (సంతోష) భ్రమ

при́зрачн||ый భ్రమాత్మక, భ్రమగొలిపే; ~ая наде́жда భ్రమాత్మక (భ్రమగొలిపే) ఆశ

призы́в *м* **1.** (*действие*) విజ్ఞప్తి చేయడం, పిలుపు ఇవ్వడం **2.** (*просьба, мольба*) అర్థన, వేడికోలు; ~ о по́мощи రక్షణకోసం అర్థన, రక్షించమన్న వేడికోలు, కాపాడమన్న కేక **3.** (*обращение*) పిలుపు, విజ్ఞప్తి; నినాదం (*лозунг*); по ~у విజ్ఞప్తి మేరకు

призыва́ть, призва́ть (*вн.*) **1.** (కి) విజ్ఞప్తి చేయు, పిలుపు ఇవ్వు **2.** (*на военную службу*) [సైన్యంలో] రిక్రూట్ చేయు, భర్తీచేయు

призыва́ться *несов. разг.* [సైన్యంలో] రిక్రూట్ చేయబడు

призывни́к *м* సైనిక రిక్రూట్

призывно́й రిక్రూట్‌మెంట్; ~ во́зраст రిక్రూట్‌మెంట్ వయస్సు

призы́вный: ~ клич పిలుపు

при́иск *м* గని [క్షేత్రం]; золото́й ~ బంగారు గని క్షేత్రం [ప్రాంతం]

прийти́ *сов. см.* приходи́ть

прийти́сь *сов. см.* приходи́ться 1—5 *и* 7

прика́з *м* ఆజ్ఞ, ఉత్తరువు; отдава́ть ~ ఆజ్ఞ ఇవ్వు; по ~у ఆజ్ఞ మేరకు

приказа́ние *с* ఆజ్ఞ, ఉత్తరువు

приказа́ть *сов. см.* прика́зывать

прика́зывать, приказа́ть ఆజ్ఞాపించు, ఉత్తరువు చేయు

прика́лывать, приколо́ть (*вн.*) **1.** (*булавкой*) [గుండు సూదితో] తగిలించు **2.** (*убивать*) పొడిచిచంపు

прика́нчивать, прико́нчить *разг.* (*вн.*) **1.** (కి) స్వస్తి చెప్పు, ముగించు, అంతం చేయు **2.** (*убивать*) చంపు

прика́рмливать, прикорми́ть (*вн.*) **1.** (*животных*) [అదనంగా] మేత వేయు **2.** *тк. несов.* (*ребёнка*) [బిడ్డకి పాలకితోడు] ఇతర ఆహారం ఇవ్వు

прикаса́ться, прикосну́ться (к *дт.*) ముట్టు [కొను,] తాకు, స్పృశించు

прики́дывать, прики́нуть *разг.* (*вн.*) **1.** (*рассчитывать приблизительно*) దాదాపుగా (ఉందాజాగా) అంచనా వేయు **2.** (*примерять*) వేసి (తొడిగి) చూచు

прики́дываться, прики́нуться *разг.* (*пр.*) నటించు, కపటంగా ప్రవర్తించు; ~ больны́м జబ్బుగా వున్నట్లు నటించు

прики́нуть(ся) *сов. см.* прики́дывать(ся)

прикла́д *м* (*ружья*) [తుపాకి] మడమ

прикладн||о́й ప్రయుక్త; ~ы́е нау́ки ప్రయుక్త శాస్త్రాలు

прикла́дывать, приложи́ть (*вн.* к *дт.*) **1.**

దగ్గర పెట్టుకొను; ~ часы́ к у́ху గడియారం చెవి దగ్గర పెట్టుకొను 2. (*подавать вместе, прибавлять*) చేర్చు, జతచేయు; ~ к письму́ докуме́нт పత్రం జతచేయు 3. (*применять*) చేయు, వినియోగించు; ~ уси́лия ప్రయత్నాలు చేయు, ప్రయత్నించు; приложи́ть все си́лы శాయశక్తులా చేయు ◇ ~ печа́ть (మీద) ముద్ర (సీలు) వేయు; приложи́ть ру́ку к чему́-л. а) (*подписать*) తన సంతకం పెట్టు б) (*принять участие*) దేనిలోనైనా తను కూడా చేయి వేయు

прикла́дываться, приложи́ться (к *дт.*) 1. దగ్గర[గా] పెట్టబడు 2. (*почтительно целовать*) ముద్దుపెట్టుకొను

прикле́ивать, прикле́ить (*вн.*) (కు, మీద) అంటించు

прикле́иваться, прикле́иться అంటించబడు, అంటుకుపోవు

прикле́ить(ся) *сов. см.* прикле́ивать(ся)

приклепа́ть *сов. см.* приклёпывать

приклёпывать, приклепа́ть (*вн.*) (కు) తాపడం చేయు

приключ||а́ться, приключи́ться *разг.* సంభవించు, జరుగు, కలుగు, వాటిల్లు; с ним ~и́лось несча́стье అతనికి దుర్ఘటన జరిగింది, అతనికి విపత్తు సంభవించింది

приключе́ние *с* సాహసకృత్యం

приключе́нческий సాహసకృత్యాలతో కూడిన; ~ рома́н సాహసకృత్యాలతో కూడిన నవల

приключи́ться *сов. см.* приключа́ться

прико́ванный 1. (*цепью*) [గొలుసుతో] కట్టబడిన 2. *перен.*: ~ к посте́ли మంచం పట్టిన

прикова́ть *сов. см.* прико́вывать

прико́вывать, прикова́ть (*вн.*) 1. (*цепью*) [గొలుసుతో] కట్టివేయు 2. *перен.* ఆకట్టుకొను; ~ чьё-л. внима́ние ఒకరి దృష్టిని ఆకట్టుకొను

прикола́чивать, приколоти́ть *разг.* (*вн.*) [మేకుతో] కొట్టివేయు, బిగించు

приколоти́ть *сов. см.* прикола́чивать

приколо́ть *сов. см.* прика́лывать

прикомандирова́ть *сов. см.* прикомандиро́вывать

прикомандиро́вывать, прикомандирова́ть (*вн.* к *дт.*) (కు) అప్పగించు, (ఒకరి వద్దలో) వుంచు

прико́нчить *сов. см.* прика́нчивать

прикорми́ть *сов. см.* прика́рмливать 1

прикоснове́ние *с* స్పర్శ

прикосну́ться *сов. см.* прикаса́ться

прикра́сить *сов. см.* прикра́шивать

прикра́сы *мн. разг.*: без прикра́с ఉన్నది ఉన్నట్లుగా, నిరలంకారంగా, చిలవలు పలవలు లేకుండా

прикра́шивать, прикра́сить (*вн.*) చిలవలు పలవలు చేర్చు

прикрепи́тельный రిజిస్ట్రేషను; ~ тало́н రిజిస్ట్రేషను కార్డు

прикрепи́ть *сов. см.* прикрепля́ть

прикрепле́ние *с* 1. (*действие*) తగిలించడం 2. (*регистрация*) రిజిస్ట్రేషను; ~ к поликли́нике పాలిక్లినిక్‌లో రిజిస్ట్రేషన్ (పేరు నమోదు చేసుకోవడం)

прикрепля́ть, прикрепи́ть (*вн.* к *дт.*) 1. (కు) తగిలించు 2. (*передавать в чьё-л. ведение*) అనుబంధించు 3. (*регистрировать*) రిజిస్టర్ చేయు

прикри́кивать, прикри́кнуть (на *вн.*) (మీద) కేకలు వేయు

прикри́кнуть *сов. см.* прикри́кивать

прикрути́ть *сов. см.* прикру́чивать

прикру́чивать, прикрути́ть (*вн.*) 1. (к *дт.*; *привязывать*) (కు) కట్టు, బిగించు 2. *разг.* (*фитиль в лампе*) తగిలించు

прикрыва́ть, прикры́ть (*вн.*) 1. కప్పు[కొను], మూయు; ~ го́лову платко́м తలను రుమాలుతో కప్పుకొను; ~ дверь తలుపు సందు ఉంచి చేరవేయు, తలుపు మూయు; ~ кастрю́лю кры́шкой పాత్రపై మూత వేయు 2. *перен.* (*скрывать*) దాచు, మూయు; ముసుగులో కప్పిపుచ్చు; ~ безде́йствие гро́мкими фра́зами క్రియా శూన్యతను కప్పిపుచ్చుకునేందుకు పెద్దపెద్ద మాటలు వాడు 3. *воен.* (*защищать*) రక్షించు, కాపాడు; ~ отступле́ние కాల్పులు జరిపి తిరోగమనానికి వీలు కల్పించు; ~ фланг పార్శ్వాన్ని కాపాడు (రక్షించు) 4. (*заслонять*) అడ్డు పెట్టుకొను; ~ глаза́ руко́й от со́лнца కళ్లకి చేతిని అడ్డు పెట్టుకొను 5. *разг.* (*ликвидировать*) మూయు, మూసివేయు

прикрыва́ться, прикры́ться 1. (*покрываться*) కప్పుకొను, కప్పివేసుకొను 2. *перен.* (*скрывать*) ముసుగులో కప్పిపుచ్చుకొను 3. *разг.* (*закрываться*) మూయబడు

прикры́ти||е *с* 1. ముసుగు, మరుగు; для ~я ముసుగు (మరుగు) కోసం 2. (*защита*) ముసుగు, రక్షణ; под ~ем ముసుగులో, రక్షణలో 3. (*укрытие*) ముసుగు, మాటు

прикры́ть(ся) *сов. см.* прикрыва́ть(ся)

прикупа́ть, прикупи́ть (*вн., рд.*) ఇంకా కొంచెం (మరి కొంచెం) కొను; ~ са́хару ఇంకా కొంచెం పంచదార కొను

прикупи́ть *сов. см.* прикупа́ть

прику́ривать, прикури́ть అంటించుకొను, వెలిగించుకొను, ముట్టించుకొను; позво́льте прикури́ть! సిగరెట్టు ముట్టించుకోనిస్తారా (అంటించుకోనిస్తారా)?

прикури́ть *сов. см.* прику́ривать

прикуси́ть *сов. см.* прику́сывать

прику́сывать, прикуси́ть (*вн.*) కరచు; ~ язы́к а) నాలిక్కరుచుకొను б) *перен. разг.* నోటికి తాళం బిగించు, నోరు బిడాయించుకొను

прила́в||ок *м* కౌంటరు; за ~ком కౌంటరు దగ్గర; на ~ке కౌంటరు మీద ◇ рабо́тник ~ка సేల్స్‌మన్

прилага́емый చేర్చబడిన; జతచేయబడిన (*к письму, заявлению*)

прилага́тельное *с грам.* విశేషణం

прилага́тельн||ый: и́мя ~ое *см.* прилага́тельное

прилага́ть, приложи́ть (*вн.*) 1. *см.* прикла́дывать 2; 2. (*применять*): ~ все си́лы నానా తంటాలూ పడు; ~ уси́лия సకల ప్రయత్నాలూ చేయు, చేతనైనంతా చేయు

прила́дить *сов. см.* прила́живать

прила́живать, прила́дить (*вн.* к *дт.*) (కు) అమర్చు, ఇమిడించు

приласка́ть *сов.* (*вн.*) ముద్దులాడు, లాలించు; నిమురు (*погладить*)

приласка́ться *сов.* (к *дт.*) (ఒకరి దగ్గర) గారాలు కుడుచు

прилега́ть *несов.* 1. (*об одежде*) ఒంటికి అతుక్కుపోయినట్లు ఉండు 2. (к *дт.*; *примыкать*) (కు) చేరివుండు, సరిహద్దున ఉండు

прилега́ющий 1. (*об одежде*) ఒంటికి అతుక్కుపోయినట్లు వున్న 2. (*смежный*) (కు) చేరివున్న, పక్క ఉన్న

прилежа́ние *с* పరిశ్రమ, పట్టుదల, అనురక్తి

прилежа́щ||ий *мат.* అనుబంధిత; ~ая сторона́ అనుబంధిత పార్శ్వం, అనుబంధితమైన పక్క

приле́жно *нареч.* పరిశ్రమతో, పట్టుదలతో

приле́жный పట్టుదలగల

прилепи́ть(ся) *сов. см.* прилепля́ть(ся)

прилепля́ть, прилепи́ть (*вн.* к *дт.*) (కు) అంటించు

прилепля́ться, прилепи́ться (к *дт.*) (కు) అంటుకుపోవు, అంటుకొను

прилёт *м* రాక

прилета́ть, прилете́ть 1. వచ్చు, ఎగిరివచ్చు (*о птице*); ~ на самолёте విమానంమీద వచ్చు 2. *разг.* (*прибегать*) హడావిడిగా వచ్చు, రెక్కలు కట్టుకొని వచ్చు

прилете́ть *сов. см.* прилета́ть

приле́чь *сов.* పడుకొను; కునుకు తీయు (*ненадолго*); он прилёг на полчаса́ అతను అరగంట సేపు కునుకు తీశాడు

прили́в *м* 1. పోటు; ~ и отли́в ఆటు పోట్లు 2. *мед.* పోటు, రక్తప్పోటు 3. *перен.* (*нарастание, усиление*) ఉప్పొంగడం, ఉద్ధృతి; ~ го́рдости గర్వం ఉప్పొంగడం; ~ эне́ргии శక్తి పెల్లుబకడం; ~ национа́льного движе́ния జాతీయోద్యమ ఉద్ధృతి

прилива́ть, прили́ть ఎగదట్టు, ఎక్కు; кровь прилила́ к щека́м రక్తం బుగ్గలకు ఎగదట్టింది

прили́занный *разг.* (*гладко причёсанный*) నున్నగా దువ్విన

прилипа́ть, прили́пнуть (к *дт.*) 1. (కు) అంటుకుపోవు 2. *перен. разг.* (*неотступно следовать*) ఒకరి వెంటవెంట వుండు, ఒకరికి అంటి పెట్టుకునివుండు, ఒకరి తోకలా వెంట వుండు

прили́пнуть *сов. см.* прилипа́ть

прили́пчивый 1. అంటు, జిడ్డు 2. *перен. разг.* (*о болезни*) సోకే, అంటు[కొనే] 3. *перен. разг.* (*навязчивый*) పీడ, జిడ్డు, బోరు

прили́ть *сов. см.* прилива́ть

прили́чи||е *с* మర్యాద; соблюда́ть ~я మర్యాదలను పాటించు

прили́чный 1. మర్యాదగల 2. *разг.* (*удовлетворительный*) తగిన, తృప్తికరమైన, ఫరవాలేని; ~ перево́д ఓ మాదిరి (ఫరవాలేని) అనువాదం

приложе́ние *с* 1. అనుబంధం (*к журналу, газете и т. п.*); చేర్చబడినది, జతచేసినది (*приложенные документы*) 2. *грам.* సమానాధికరణం

приложи́ть *сов. см.* прикла́дывать *и* прилага́ть 2

приложи́ться *сов. см.* прикла́дываться

прилуне́ние *с* చంద్రుడి మీద దిగడం

прилуни́ться *сов. см.* прилуня́ться

прилуня́ться, прилуни́ться చంద్రుని మీద దిగు

примáнивать, приманúть *разг.* (*вн.*) **1.** ఎర చూపి ఆకర్షించు **2.** *перен.* ఆశ చూపి ఆకర్షించు

приманúть *сов. см.* примáнивать

примáнка *ж прям., перен.* ఎర

примелькáться *сов. разг.* బాగా పరిచితమగు

применéние *с* అన్వయించడం, ఉపయోగం, ప్రయుక్తం; **находúть ~ в чём-л.** దేనిలోనైనా (దేనికైనా) ఉపయోగపడు; получáть ширóкое ~ విస్తారంగా ఉపయోగపెట్టబడు (అన్వయించబడు)

применúмый ఉపయోగించబడిన, అన్వయించబడిన, వర్తింపజేసిన

применúтельно *нареч.* (కు) అన్వయింపజేసే, వర్తింపజేసే, వర్తించినంతవరకు

применúть(ся) *сов. см.* применя́ть(ся)

применя́ть, применúть (*вн.* к *дт.*) (కు) అన్వయించు, అన్వయింపజేయు, వర్తింపజేయు, ఉపయోగపెట్టు; ~ **нóвый мéтод** కొత్త పద్ధతిని అన్వయించు

применя́ться, применúться (к *дт.*) (కు) అన్వయించబడు, ఉపయోగపెట్టబడు; అలవాటు పడు (*приспосабливаться*)

примéр *м* **1.** నిదర్శన, ఆదర్శం; ~ мýжества సాహసానికి ఆదర్శం; брать ~ с когó-л. ఒకరి ఆదర్శాన్ని అనుసరించు; быть ~ом, покáзывать ~ ఒకరికి ఆదర్శప్రాయంగా ఉండు; лúчным ~ом సొంత ఆదర్శంతో **2.** (*частный случай*) ఉదాహరణ, నిదర్శన; приводúть историческúе ~ы చరిత్రకు సంబంధించిన ఉదాహరణలు ఇచ్చు ◇ к ~у *разг.* ఉదాహరణకు; не в ~ остальны́м он óчень мнóго рабóтает ఇతరుల మాదిరిగా కాకుండా అతను ఎక్కువగా పని చేస్తాడు

примерзáть, примёрзнуть (к *дт.*) గడ్డకట్టి, (కి) అంటుకు (కరుచుకు) పోవు

примёрзнуть *сов. см.* примерзáть

примéрить *сов. см.* примеря́ть

примéрка *ж* వేసి (తొడిగి) చూసుకోవడం (*на себя*); వేసి (తొడిగి) చూచు (*на другого*)

примéрно *нареч.* **1.** (*образцово*) ఆదర్శప్రాయంగా; вестú себя́ ~ ఆదర్శప్రాయంగా ప్రవర్తించు **2.** (*приблизительно*) దాదాపు[గా], రమారమి[గా], సుమారు[గా]

примéрный 1. (*образцовый*) ఆదర్శమైన, ఆదర్శప్రాయమైన **2.** (*приблизительный*) దాదాపు, రమారమి, సుమారు

примеря́ть, примéрить (*вн.*) వేసుకొని (తొడుగుకొని) చూసుకొను (*на себя*); తొడిగి చూచు (*на другого*) ◇ семь раз примéрь, а одúн отрéжь *посл.* ≅ పది సార్లు ఆలోచించి ఒక పని చెయ్యి

прúмесь *ж* కల్తీ

примéта *ж* **1.** (*отличительный признак*) గుణం, గుర్తు, విశిష్టత **2.** (*предзнаменование*) సూచన, శకునం; хорóшая ~ శుభ శకునం (సూచన); плохáя ~ దుశ్శకునం

приметáть *сов. см.* примётывать

примéтить *сов. см.* примечáть

примéтный కనబడే, గోచర[మైన], దృగ్గోచర

примётывать, приметáть (*вн.*) వదులు కుట్లతో కుట్టు

примечáние *с* వివరణ, వ్యాఖ్యానం

примечáтельный విశేషమైన, గమనించదగిన

примечáть, примéтить *разг.* (*вн.*) గమనించు, గ్రహించు

примешáть *сов. см.* примéшивать

примéшивать, примешáть (*вн.*) **1.** (*рд.*) (కు) కలుపు, కలిపివేయు **2.** *перен.* (*вовлекать*) (లో) ఇరికించు, చిక్కులో పెట్టు

приминáть, примя́ть (*вн.*) నలగగొట్టు; తొక్కు, మట్టు (*ногами*)

примирéнец *м* రాజీపడేవాడు, సమాధానపడేవాడు, రాజీ ధోరణి అనుసరించేవాడు, శాంతివాది

примирéние *с* రాజీచేయడం; రాజీపడడం (*интересов, взглядов*)

примирéнчески||й రాజీవాద; ~е тендéнции రాజీవాద ధోరణులు

примирéнчество *с* రాజీవాదం, రాజీ ధోరణి

примирúтель *м* రాజీ చేసేవాడు, సమాధాన పరిచేవాడు

примирúтельный రాజీచేసే, సమాధాన పరచే, శాంతి పరచే

примирúть *сов. см.* примиря́ть

примирúться *сов. см.* примиря́ться *и* мирúться 2

примиря́ть, примирúть (*вн.* с *тв.*) **1.** (*заставлять терпимо относиться*) పొసగించు, రాజీ చేయు (పరచు) **2.** (*мирить*) (ఇద్దరి మధ్య) సమాధానం పొసగించు ◇ ~ противоречúвые тóчки зрéния పరస్పర విరుద్ధాభిప్రాయాలను పొసగించు

примиря́ться, примирúться (с *тв.*) **1.** (*свыкаться*) (తో) సరిపుచ్చుకొను (సరిపెట్టుకొను); ~ со своúм положéнием తన పరిస్థితితో సరిపుచ్చుకొను **2.**

(*мириться*) (తో) రాజీపడు; они́ примири́лись వాళ్లిద్దరూ రాజీపడ్డారు

примити́в *м* ప్రాథమికమైన (సాదా) [నవల]

примити́вность *ж* ప్రాథమికం, ప్రాథమికత

примити́вный ఆదిమ; సరళమైన, ప్రాథమిక (*простой*)

примкну́ть *сов. см.* примыка́ть 1, 2

примо́рский సముద్ర తీర

примо́рье *с* సముద్ర తీర ప్రాంతం

примо́чк||а *ж* లోషన్; ~а для глаз ఐ లోషన్; де́лать ~у కాపడం పెట్టు, ఐ లోషన్ అద్దు

при́мус *м* ప్రైమస్ స్టౌ

примча́ться *сов.* దూసుకు (పరుగున, పరుగెత్తుతూ) వచ్చు

примыка́ть, примкну́ть (к *дт.*) **1.** (లో) చేరు; ~ к како́й-л. па́ртии ఒకరి పక్షాన (పక్షంలో) చేరు **2.** *перен.* ఒకరి పక్షం చేపట్టు (వహించు) **3.** *тк. несов.* (*прилегать*) (కు) చేరివుండు

примя́ть *сов. см.* примина́ть

принадлеж||а́ть *несов.* **1.** (*дт.*) ఒకరికి చెందు; не́дра земли́ ~а́т госуда́рству భూ వనరులు రాజ్యానికి చెంది వుంటాయి; карти́на ~и́т ки́сти Ре́пина ఈ చిత్రం రేపిన్ వేసినది **2.** (*дт.*; *быть свойственным, присущим*) [కలిగి]వుండు; Сове́тской стране́ ~и́т главе́нствующая роль в борьбе́ за мир సోవియట్ దేశం శాంతి పోరాటంలో నిర్ణాయక [మైన] పాత్ర కలిగివుంది **3.** (к *дт.*; *входить в состав*) (కు) చేరివుండు, చెందు; ~а́ть к како́й-л. па́ртии పార్టీకి చేరివుండు, పార్టీ సభ్యుడుగా వుండు

принадле́жност||ь *ж* **1.** చెందడం; ~ь к па́ртии పార్టీ సభ్యత్వం, పార్టీకి చెందడం; кла́ссовая ~ь వర్గానికి చెందడం **2.** (*предмет, входящий в комплект*) సామగ్రి, సామాను; ~и туале́та టాయిలెట్ సామాను (సామగ్రి); пи́сьменные ~и రాత సామగ్రి **3.** (*свойство, признак*) గుణం, విశిష్ట లక్షణం; любозна́тельность — ~ь мо́лодости ఉత్సుకత — యువతరం విశిష్ట లక్షణం

принаряди́ться *сов. см.* принаряжа́ться

принаряжа́ться, принаряди́ться మంచి దుస్తులు వేసుకొను

принести́ *сов. см.* приноси́ть

принижа́ть, прини́зить (*вн.*) **1.** తక్కువగా చూచు, చిన్నపుచ్చు **2.** (*умалять*) తక్కువపరచు, కించపరచు; ~ значе́ние чего́-л. దేని ప్రాముఖ్యాన్ని అయినా తక్కువపరచు

приниже́ние *с* **1.** చిన్నతనం కలిగించడం, చిన్నపుచ్చడం **2.** (*умаление*) తక్కువపరచడం

прини́женность *ж* వినయం, నమ్రత

прини́зить *сов. см.* принижа́ть

приника́ть, прини́кнуть (к *дт.*) (కి) గాఢంగా కరుచుకుపోవు, అనుకొను; ~ у́хом (కు) చెవియొగ్గు, చెవి ఆన్చు

прини́кнуть *сов. см.* приника́ть

принима́ть, приня́ть (*вн.*) **1.** అందుకొను, స్వీకరించు; ~ пода́рок కానుకను అందుకొను (స్వీకరించు) **2.** (*должность и т. п.*) స్వీకరించు; ~ пост мини́стра మంత్రి పదవి స్వీకరించు **3.** (*включать в состав*) (లోకి) చేర్చు; ~ в свой ряды́ తన శ్రేణుల్లోకి చేర్చుకొను **4.** (*посетителей и т. п.*) స్వాగతం చెప్పు, స్వాగతమిచ్చు, కలుసుకొను; раду́шно ~ госте́й అతిథులకు హృదయపూర్వక స్వాగతమిచ్చు **5.** (*соглашаться*) (కి) ఒప్పుకొను, ఆమోదించు, అంగీకరించు; ~ предложе́ние ప్రతిపాదన ఆమోదించు, ప్రతిపాదనకు ఒప్పుకొను; ~ вы́зов సవాలు స్వీకరించు (అందుకొను) **6.** (*утверждать голосованием*): ~ резолю́цию తీర్మానం చేయు (ఆమోదించు); ~ законопрое́кт బిల్లు ఆమోదించు **7.** (*вид, форму*) ధరించు, దాల్చు; ~ ва́жный вид డాబుసరి పోజు పెట్టు; его́ боле́знь приняла́ серьёзный хара́ктер అతని రోగం బాగా తీవ్రమైంది (గడ్డుగా మారింది) **8.** (*лекарство и т. п.*) [మందు] పుచ్చుకొను, వేసుకొను **9.** (*по ошибке за другого или другое*) పొరపడు; он при́нял его́ за това́рища Н. ఆయన్ని అతను కామ్రేడ్ ఎన్. [గా]అని పొరపడ్డాడు; ~ жела́емое за действи́тельное ఆకాంక్షించిన దానిని వాస్తవంగా పరిగణించు (భావించు) ◇ ~ бой పోరాటానికి తలపడు

принима́ться, приня́ться **1.** (за *вн. или инф.*) చేపట్టు, ఆరంభించు, (కు) పూనుకొను; ~ за рабо́ту పనికి పూనుకొను; он не зна́ет, как приня́ться за э́то ఇది ఎలా ఆరంభించాలో అతనికి తెలియదు **2.** *разг.* (за *вн.*; *начинать воздействовать*) [ఒకరిని] అదుపులోకి తెచ్చు **3.** (*о растениях*) పారు, వేరూనుకొను, వేరు పోసుకొను; куст приня́лся పొద వేరుపోసుకొంది **4.** (*о прививке*) [టీకాలు] బాగా పనిచేయు

принора́вливаться, приноровиться (к *дт.*) (తో) సరిపెట్టుకొను, (కు) అలవాటుపడు

приноровиться *сов. см.* принора́вливаться

приноси́ть, принести́ (*вн.*) **1.** తీసుకువచ్చు, పట్టు

просушить(ся) *сов. см.* просушивать(ся)

просушка *ж* ఎండబెట్టడం, ఆరబెట్టడం

просуществовать *сов.* 1. (*продлиться*) ఉండు, ఉండిపోవు 2. (*прожить*) బతుకు; на такую зарплату [вполне] можно ~ ఈ జీతంతో బొటా బొటీగా మాత్రమే బతకగలరు

просчёт *м* 1. (*действие*) లెక్కలు వేయడం 2. (*промах*) లెక్కల్లో పొరపాటు

просчитать(ся) *сов. см.* просчитывать(ся)

просчитывать, просчитать (*вн.*) లెక్కలు వేయడం

просчитываться, просчитаться 1. (*делать ошибки при подсчёте*) లెక్కల్లో పొరపడు (పొరపాటు చేయు) 2. (*ошибаться в предположениях*) తప్పుడు అంచనావేయు

просып *м разг.*: спать без ~у (~а) ఏకబిగిన నిద్రపోవు

просыпать *сов. см.* просыпать II

просыпать I, проспать (*просыпаться позже, чем нужно*) ఆలస్యంగా లేచు

просыпать II, просыпать (*вн.*) ఒలకపోయు

просыпаться *сов. см.* просыпаться II

просыпаться I, проснуться మేల్కొను, నిద్రలేచు

просыпаться II, просыпаться (నుంచి) ఒలికిపోవు

просыхать, просохнуть ఆరు, ఆరిపోవు

просьб||а *ж* 1. కోరిక, అభ్యర్థన, వేడికోలు; у меня к вам ~а మీకు నా వేడికోలు (అభ్యర్థన) ఒకటుంది; по чьей-л. ~е ఒకరి అభ్యర్థనపై; удовлетворять чью-л. ~у ఒకరి అభ్యర్థన (కోరిక) తీర్చు; ~а не курить! పొగ తాగ రాదు! 2. *уст.* (*прошение*) దరఖాస్తు; подавать ~у దరఖాస్తు పెట్టు

проталкивать, протолкнуть (*вн.*) 1. దోపు; ~ пробку в бутылку సీసాలో బిరడాని దోపు 2. *перен. разг.* (*ускорять*) [వ్యవహారం] కదుపు

проталкиваться, протолкнуться (через *вн.*) [గుండా] నెట్టుకుపోవు

протаптывать, протоптать (*вн.*) [తోవను] తొక్కు (నలగకొట్టు)

протаскивать, протащить (*вн.*) 1. (*тащить, проносить*) లాగుతూ తీసుకువెళ్లు, యీడ్చుకెళ్లు; ~ мешок в дверь బస్తాను తలుపు గుండా లాగుతూ తీసుకెళ్లు (లాగేయు, ఈడ్చుకెళ్లు) 2. *перен. разг.* (*проводить обманным путём*) చొప్పించు, దూర్చు; ~ кого-л. в председатели ఒకరిని అధ్యక్షుడుగా చొప్పించు (దూర్చు) 3. *перен. разг.* (*подвергать критике*) విమర్శించు

протащить *сов. см.* протаскивать

протез *м* కృత్రిమ అవయవం (*конечностей*); కృత్రిమ దంతాలు, కట్టుడు పళ్లు (*зубной*)

протека||ть, протечь 1. *тк. несов.* (*о реке, ручье*) ప్రవహించు 2. (*просачиваться*) కారు 3. (*пропускать воду*) ఓడుతూ (కారుతూ) ఉండు; крыша ~ет పైకప్పు కారుతోంది 4. *перен.* (*проходить*) గడుచు (*о времени*); జరుగు, కొనసాగు (*о событиях*); болезнь ~ет нормально వ్యాధి మామూలుగా కొనసాగుతూంది

протекторат *м* ప్రొటెక్టరేట్

протекционизм *м* వాణిజ్య రక్షణ విధానం

протекци||я *ж* పోషణ, ప్రాపకం; оказывать кому-л. ~ю ఒకరిని పోషించు, ఒకరికి ప్రాపకం ఇచ్చు

протереть(ся) *сов. см.* протирать(ся)

протест *м* 1. నిరసన; заявлять ~ против чего-л. దేనికైనా వ్యతిరేకంగా నిరసన తెలుపు (ప్రకటించు) 2. *юр.* నిరసన, అసమ్మతి, అభ్యంతరం; ~ прокурора ప్రొక్యురేటర్ నిరసన (అభ్యంతరం)

протест||овать *несов.* (против *рд.*) నిరసించు,

(కి, వ్యతిరేకంగా) నిరసన (అభ్యంతరం) తెలుపు; наро́ды ми́ра ~у́ют про́тив го́нки вооруже́ний ఆయుధ పోటీని ప్రపంచ ప్రజలందరూ నిరసిస్తున్నారు, ఆయుధ పోటీకి వ్యతిరేకంగా ప్రపంచమంతా ప్రజలు నిరసన తెలుపుతున్నారు

проте́чь *сов. см.* протека́ть 2—4

про́тив *предлог* (*рд.*) 1. (*напротив*) ఎదురు[గా], ముందర, అడ్డంగా; ~ шко́лы — сад స్కూలు ఎదురుగా (ముందర) తోట వుంది; сиде́ть друг ~ дру́га ముఖాముఖీ కూర్చొను, ఎదురు బదురుగా కూర్చొను; сиде́ть ~ све́та వెలుతురుకు అడ్డంగా కూర్చొను 2. (*навстречу движению*) (కి) ఎదురుగా; плыть ~ тече́ния ప్రవాహానికి ఎదురుగా ఈదు (*о человеке*); ప్రవాహానికి ఎదురు[గా] వెళ్ళు (*о судне*); ~ часово́й стре́лки అపసవ్యం[గా] 3. (*вопреки*) (కి) భిన్నంగా, వ్యతిరేకంగా; ~ ожида́ния అనుకున్నదానికి భిన్నంగా; поступа́ть ~ со́вести అంతరాత్మకి వ్యతిరేకంగా నడుచు (ప్రవర్తించు) 4. (*для борьбы, избавления*) మీద, (కి) వ్యతిరేకంగా; восста́ние ~ кого́-л. ఒకరిమీద తిరుగుబాటు, ఒకరికి వ్యతిరేకంగా తిరుగుబాటు; лека́рство ~ гри́ппа ఫ్లూ మందు; сре́дство ~ комаро́в దోమల మందు 5. (*по сравнению*) (తో) పోలిస్తే; де́сять ша́нсов ~ одного́ ఒకటికి పది పాళ్ళు; рост проду́кции ~ про́шлого го́да గత సంవత్సరంతో పోలిస్తే యీ సంవత్సరం ఉత్పత్తి పెరుగుదల 6. *в знач. сказ.* (*не согласен*) (కి) అభ్యంతరం; он не ~ э́того దానికి అతనికి అభ్యంతరం ఏమీ లేదు; ты согла́сен? — Нет, я ~ నువ్వు ఒప్పుకుంటావా? — ఊహుఁ, ఒప్పుకోను ◇ взве́шивать все за и ~ మంచి చెడ్డలన్నీ తర్కించి చూచు, అనుకూల ప్రతికూలాంశాలన్నీ తర్కించు

проти́вительный: ~ сою́з *грам.* అవ్యయము

проти́виться, воспроти́виться (*дт.*) వ్యతిరేకించు, నిరసించు, (కి) వ్యతిరేకంగా వుండు; ~ наси́лию దౌర్జన్యాన్ని వ్యతిరేకించు (నిరసించు); ~ реше́нию నిర్ణయానికి వ్యతిరేకంగా వుండు

проти́вник *м* 1. వ్యతిరేకి; ~ но́вых начина́ний కొత్తవాటికి వ్యతిరేకి 2. (*враг*) శత్రువు 3. *собир.* శత్రువు 4. (*соперник в состязании, борьбе*) అభ్యర్థి, ప్రత్యర్థి

проти́вно *нареч.* 1. చిరాకు పుట్టేలా, రోత కలిగించేలా; ~ па́хнуть కంపు కొట్టు; он о́чень ~ кричи́т వాడు చిరాకు పుట్టేలా అరుస్తున్నాడు 2. *безл. в знач. сказ.* అసహ్యం వేయు, రోత కలుగు; ~ смотре́ть на э́то దాన్ని చూడడానికి అసహ్యం వేస్తుంది

проти́вн||ый I 1. (*противоположный*): ~ый бе́рег అవతలి ఒడ్డు; ~ый ве́тер ఎదురు గాలి 2. (*враждебный*) ప్రతి[కూల], విరుద్ధ; ~ая сторона́ (*в суде*) ప్రతిపక్షం, ప్రతికక్షి; ~ое мне́ние విరుద్ధమైన అభిప్రాయం

проти́вный II (*отвратительный*) అసహ్యకరమైన; ~ за́пах కంపు, గబ్బు; ~ челове́к అసహ్యకరమైన వాడు, రోత మనిషి

противоа́томн||ый యాంటీ అటామిక్, అణ్వాయుధ వ్యతిరేక; ~ая защи́та అణ్వాయుధ వ్యతిరేక రక్షణ

противове́с *м тех.* సరిభారం, సరితూనిక ◇ в ~ чему́-л. దేనికైనా భిన్నంగా (ప్రతిబలంగా)

противовозду́шн||ый విమాన విధ్వంసక; ~ая оборо́на విమాన దాడి నిరోధక రక్షణ

противога́з *м* గ్యాస్ మాస్క్, రెస్పిరేటర్

противоде́йствие *с* ప్రతిచర్య; ока́зывать ~ వ్యతిరేకించు, ప్రతిఘటించు

противоде́йствовать *несов.* (*дт.*) వ్యతిరేకించు, ప్రతిఘటించు

противоесте́ственны||й అసహజ, విపరీత; ~е скло́нности విపరీత అభిరుచులు

противозако́нный చట్టవిరుద్ధమైన; ~ посту́пок చట్టవిరుద్ధమైన చర్య

противозача́точн||ый గర్భనిరోధక; ~ое сре́дство గర్భనిరోధక సాధనం

противообще́ственный సమాజ వ్యతిరేక (విరుద్ధమైన)

противопожа́рны||й అగ్ని ప్రమాద నిరోధక; ~е ме́ры అగ్ని ప్రమాద నిరోధక చర్యలు

противопока́зан||ный *мед.* వికటించే; э́то лека́рство ему́ ~о ఈ మందు అతనికి వికటిస్తుంది

противополо́жност||ь *ж* 1. వైరుధ్యం, విరుద్ధం; по́лная ~ь чему́-л. దేనికైనా పరమ విరుద్ధం 2. *филос.* వైరుధ్యం; еди́нство ~ей వైరుధ్యాల ఐక్యత (ఏకత్వం); борьба́ ~ей వైరుధ్యాల ఘర్షణ ◇ в ~ь кому́-л. (чему́-л.) ఒకరికి (దేనికైనా) భిన్నంగా

противополо́жн||ый 1. ఎదురు, ముందరి, అవతల; ~ый бе́рег అవతల (అవతలి) ఒడ్డు; в ~ом направле́нии ఎదురు (ఎదుటి) పక్కకు (వైపుకు) 2. (*несходный*) విరుద్ధ, భిన్న, విభిన్న; ~ое мне́ние భిన్న అభిప్రాయం; ~ые си́лы విరుద్ధ శక్తులు; ~ые социа́льные систе́мы విభిన్న సామాజిక వ్యవస్థలు

противопоста́вить *сов. см.* противопоставля́ть

противопоставля́ть, противопоста́вить (*вн.*)

1. (*сравнивать*) (కి) ప్రతిగా నెలకొల్పు, [ఒకరి నొకరికి, ఒకరికి మరొకరిని] పోటీపెట్టు 2. (*противодействовать*) (కి) వ్యతిరేకంగా (ప్రతిబలంగా) పెట్టు, పోటీగా నిలబెట్టు

противоракéтный రాకెట్ దాడి నిరోధక, యాంటీ రాకెట్

противоречи́вость *ж* పరస్పర వైరుధ్యం, అసంగతత్వం

противоречи́вы||й అంతర్వైరుధ్య పూరితమైన, పరస్పర విరుద్ధమైన; ~е слу́хи పరస్పర విరుద్ధమైన పుకార్లు; ~е трéбования పరస్పర విరుద్ధమైన డిమాండ్లు

противорéчие *с* వైరుధ్యం

противорéч||ить *несов.* (*дт.*) 1. (*возражать*) (తో) ఒప్పుకోకపోవు, (కి) బదులు (ఎదురు) చెప్పు; ~ить стáршим పెద్దవాళ్లకు ఎదురుచెప్పు, పెద్దవాళ్లతో ఒప్పుకోకపోవు (ఏకీభవించకపోవు) 2. (*не соответствовать*) (కు) విరుద్ధంగా (భిన్నంగా) ఉండు; ~ить действи́тельности వాస్తవికతకు భిన్నంగా (విరుద్ధంగా) ఉండు, వాస్తవ విరుద్ధంగా ఉండు; показáния ~ат друг дрýгу సాక్ష్యాలు ఒకదాని కొకటి (పరస్పర) విరుద్ధంగా ఉన్నాయి

противостоя́ть *несов.* (*дт.*) 1. ఎదుర్కొను, వ్యతిరేకించు; ~ вéтру గాలిని ఎదుర్కొను 2. (*быть противопоставленным*) (కి) విరుద్ధంగా (భిన్నంగా, పోటీగా, ప్రతిగా) ఉండు

противотáнковый టాంకు విధ్వంసక (*действующий против танков*); టాంకు దాడి నిరోధక రక్షణ (*защищающий от танков*)

противоя́дие *с* విరుగుడు

протирáть, протерéть (*вн.*) 1. (*продырявливать трением*) అరగదీయు, చింపివేయు (*одежду*); చెరుపు (*бумагу*) 2. (*вытирать*) తుడుచు 3. (*сквозь решето и т. п.*) రుద్దు (రాయు)

протирáться, протерéться చినిగిపోవు (*об одежде*); చిల్లుపడు (*о бумаге*)

проти́скивать, проти́снуть *разг.* (*вн.*) దోపు, దూర్చు, నెట్టు

проти́скиваться, проти́снуться *разг.* దూరివెళ్లు, చొరుచుకు వెళ్లు

проти́снуть(ся) *сов. см.* проти́скивать(ся)

проткнýть *сов. см.* протыкáть

протóк *м* 1. కాలువ 2. *анат.* నాళం, వాహిక; жёлчный ~ పిత్త వాహిక

протóка *ж см.* протóк 1

протокóл *м* 1. మినిట్స్; вести́ ~ మినిట్స్ రాయు; заноси́ть что́-л. в ~ దేనినైనా మినిట్స్‌లో చేర్చు (రాయు) 2. (*акт о нарушении общественного порядка*) వాస్తవాల రికార్డు 3. *дип.* ప్రొటొకోల్

протоколи́ровать *несов. и сов.* (*вн.*) మినిట్స్ రాయు, రికార్డుచేయు

протокóльный ప్రొటొకోల్; ~ отдéл ప్రొటొకోల్ విభాగం

протолкнýть(ся) *сов. см.* протáлкивать(ся)

протóн *м физ.* ప్రోటాన్

протоплáзма *ж биол.* ప్రోటోప్లాజమ్

протоптáть *сов. см.* протáптывать

проторённ||ый 1. (*протоптанный*) నలిగిన; ~ая дорóга నలిగిన దోవ 2. *перен.* (*привычный*) నలిగిన

прототи́п *м лит.* ప్రాగ్రూపం, మూల వ్యక్తి; ~ Анны Карéниной అన్నా కరేనినాకు ప్రాగ్రూపం (మూల వ్యక్తి)

протóчн||ый పారే, ప్రవాహ; ~ый пруд నీరు పారే చెరువు; ~ая водá పారే నీళ్లు, ప్రవాహ జలం

протрезвéть *сов. см.* трезвéть

протрезви́ть(ся) *сов. см.* протрезвля́ть(ся)

протрезвля́ть, протрезви́ть (*вн.*) మైకం పోగొట్టు (వదిలించు, దించు)

протрезвля́ться, протрезви́ться మైకం విదిలించుకొను (వదిలిపోవు, దిగిపోవు)

протруби́ть *сов. см.* труби́ть

протухáть, протýхнуть కుళ్లిపోవు, చెడిపోవు

протýхнуть *сов. см.* протухáть *и* тýхнуть II

протýхший కుళ్లిపోయిన, చెడిపోయిన

протыкáть, проткнýть (*вн.*) పొడుచు, గుచ్చు; ~ пáлец игóлкой సూదితో వేలు పొడుచు (గుచ్చు)

протя́гивать, протянýть (*вн.*) 1. విస్తరింపజేయు, లాగి (సాగదీసి) కట్టు; ~ верёвку తాడు లాగికట్టు; ~ телефóнную ли́нию టెలిఫోన్ లైన్ విస్తరింపజేయు 2. (*вытягивать*) చాచు, చాపు; ~ рýки చేతులు చాచు (చాపు) 3. (*подносить*) అందించు, చాచు; ~ газéту పత్రికను అందించు 4. *разг.* (*затягивать, задерживать*) జాగుచేయు 5. *разг.* (*просуществовать*) ఉండు, బతుకు ◇ ~ нóги *разг.* కాళ్లు చాచు

протя́||гиваться, протянýться 1. (*в пространстве*) విస్తరించు, వ్యాపించి వుండు 2. (*выставляться — о руках, ногах*) చాచబడు 3. *разг.* (*продолжаться*) [కొన]సాగు; э́тот разговóр дóлго не ~нется ఈ సంభాషణ ఎక్కువ కాలం సాగదు

протяжéни||е *с* 1. (*расстояние*) పొడవు; на ~и пяти́ киломéтров ఐదు కిలోమీటర్ల పొడవునా; на всём ~и రోడ్డు పొడవునా 2. (*промежуток времени*) పొడుగు; на ~и всегó гóда యేడాది పొడుగునా

протяжённость *ж* పొడవు; бéрег ~ю в пять киломéтров ఐదు కిలోమీటర్ల పొడవుగల సముద్ర తీరం

протя́жный సుదీర్ఘ[మైన]; ~ крик సుదీర్ఘమైన కేక

протянýть(ся) *сов. см.* протя́гивать(ся)

проучи́||ть *сов.* (*вн.*) 1. *разг.* (*наказать*) బుద్ధి చెప్పు, గుణపాఠం చెప్పు 2. (*учить какое-л. время*) [కొంత సేపు] నేర్చుకొంటూ ఉండు; он ~л урóки весь день అతను రోజంతా కూర్చుని పాఠాలు నేర్చుకున్నాడు

проучи́ться *сов.* చదువు[కొను], విద్యాభ్యాసం చేయు; ~ в инститýте пять лет ఇన్‌స్టిట్యూట్‌లో ఐదు సంవత్సరాలు చదువు (విద్యాభ్యాసం చేయు)

профа́н *м* అజ్ఞాని; в медици́не я ~ వైద్యశాస్త్రం అంటే నాకు ఏమీ తెలియదు, వైద్యశాస్త్రంలో నేను అజ్ఞానిని

профана́ция *ж книжн.* అపభ్రంశం [చేయడం]

профбюрó *с нескл.* (профсою́зное бюрó) ట్రేడ్ యూనియన్ బ్యూరో

профгрýппа *ж* (профсою́зная грýппа) ట్రేడ్ యూనియన్ గ్రూపు

профдвижéние *с* (профсою́зное движéние) ట్రేడ్ యూనియన్ ఉద్యమం

профессионáл *м* వృత్తి రీత్యా [గాయకుడు, నటుడు వగైరా]

профессионáльн||ый 1. వృత్తి; ~ая болéзнь వృత్తి జనిత వ్యాధి; ~ые шкóлы వృత్తి పాఠశాలు 2. (*являющийся профессионалом*) వృత్తిరీత్యా; ~ый спортсмéн వృత్తి[రీత్యా] క్రీడాకారుడు ◇ ~ый сою́з ట్రేడ్ యూనియన్

профéсси||я *ж* వృత్తి; по ~и он врач వృత్తిరీత్యా అతను వైద్యుడు

профéссор *м* ప్రొఫెసరు, ఆచార్యుడు

профéссорск||ий ప్రొఫెసరు, ఆచార్యుడు; ~ое звáние ప్రొఫెసరు హోదా

профессýра *ж* 1. (*должность*) ఆచార్యత్వం 2. *собир.* ప్రొఫెసర్లు, ఆచార్యులు

профилáктика *ж* నివారక (నివారణ) చర్యలు (విధానం)

профилакти́чески||й నివారక; ~е мероприя́тия నివారక చర్యలు

прóфил||ь *м* 1. ప్రొఫైల్, పక్క (సైడ్) దృశ్యం; сфотографи́роваться в ~ь ప్రొఫైల్ (సైడ్ పోజు) ఫొటో తీయించు 2. *тех.* సెక్షన్; ~ь дорóги రోడ్డు సెక్షన్; поперéчный ~ь క్రాస్ సెక్షన్ 3. (*совокупность специфических черт*) రకం; ~ь шкóлы పాఠశాల రకం; райóн сельскохозя́йственного ~я వ్యావసాయిక ప్రాంతం

профильтровáть *сов. см.* профильтрóвывать

профильтрóвывать, профильтровáть (*вн.*) వడపోయు

профкóм *м* (профсою́зный комитéт) ట్రేడ్ యూనియన్ కమిటీ

профóрг *м* (профсою́зный организáтор) ట్రేడ్ యూనియన్ ఆర్గనైజరు

профорганизáция *ж* (профсою́зная организáция) ట్రేడ్ యూనియన్ సంస్థ (సంఘం)

профориентáция *ж* వృత్తి ఎంపికలో మార్గనిర్దేశం

профóрм||а *ж разг.* లాంఛనం; для ~ы లాంఛనార్థం

профрабóтник *м* (профсою́зный рабóтник) ట్రేడ్ యూనియన్ కార్యకర్త

профсою́з *м* (профессионáльный сою́з) ట్రేడ్ యూనియన్

профсою́зн||ый ట్రేడ్ యూనియన్; ~ое собрáние ట్రేడ్ యూనియన్ సభ; ~ый билéт ట్రేడ్ యూనియన్ కార్డు

прохáживаться, пройти́сь అటు ఇటు పచారుచేయు

прохлáда *ж* చల్లదనం

прохлади́тельны||й చల్లని, కూల్; ~е напи́тки కూల్ డ్రింక్స్, చల్లని పానీయాలు

прохлáдно *нареч.* 1. చల్లగా 2. *перен.* ఎడముఖంగా, ఉదాసీనంగా; егó встрéтили ~ అతనికి ఉదాసీనమైన స్వాగతం ఎదురైంది (లభించింది)

прохлáдн||ый 1. చల్లని; ~ый день చల్లని రోజు; ~ая водá చల్లని నీళ్లు 2. *перен.* ఉదాసీన; ~ое отношéние к комý-л. ఒకరిపట్ల ఉదాసీన వైఖరి

прохлаждáться *разг.* 1. (*бездельничать*) సోమరిగా ఉండు 2. (*медленно делать что-л.*) [దేనినైనా] బద్ధకంగా (నెమ్మదిగా, యీడ్చుకుంటూ) చేయు

прохóд *м* 1. (*действие*) వెళ్లడం 2. (*место*) దారి; ~а нет దారి లేదు; оставля́ть ~ దోవ వదలు (విడిచిపెట్టు) ◇ зáдний ~ *анат.* మల ద్వారం; мне от негó ~а нет *разг.* అతన్ని వదిలించుకునే మార్గం లేదు, అతన్నించి తప్పించుకునే మార్గం లేదు; не давáть

кому́-л. ~а *разг.* ఒకరిని వేధించు, ఒకరి వెంటబడు

проходи́мец *м разг.* వంచకుడు, నీచుడు

проходи́мый దాటడానికి వీలైన

проходи́ть I, пройти́ 1. వెళ్ళు, నడచివెళ్ళు; ~ вперёд ముందుకు వెళ్ళు; ~ ми́мо దాటి వెళ్ళు; ~ к вы́ходу బయట దారికి వెళ్ళు; ~ по́ мосту వంతెన దాటి వెళ్ళు; ~ че́рез что́-л. దేనిగుండా అయినా వెళ్ళు 2. (*вн.*; *какое-л. расстояние*) దాటు, [దూరం] వెళ్ళు; ~ пять киломе́тров ఐదు కిలోమీటర్లు దాటు, ఐదు కిలోమీటర్ల దూరం వెళ్ళు 3. (*вн.*; *миновать, оставлять позади*) దాటు, దాటివెళ్ళు; по́езд прошёл ста́нцию రైలు స్టేషను దాటింది 4. *перен.* (*распространяться — о слухах*) వ్యాపించు 5. *перен.* (*в мыслях, воображении*) [మనస్సులో] కదలు; собы́тия проше́дшего дня прошли́ у меня́ перед глаза́ми ముందు రోజు జరిగిన ఘటనలు నా మనస్సులో కదిలాయి 6. (*появляться и исчезать*): по его́ лицу́ прошла́ грима́са бо́ли అతని ముఖం బాధతో మెలితిరిగింది (మెలికలు తిరిగింది) 7. (*пролегать*) వుండు, వెళ్ళు; здесь прохо́дит автостра́да ఇక్కడొక రాజబాట వుంది; тунне́ль прохо́дит сквозь го́ру సొరంగం పర్వతం గుండా వెళ్తోంది (పోతోంది) 8. (*выпадать — об осадках*) పడు; по о́бласти прошли́ дожди́ ప్రాంతమంతా వర్షాలు పడ్డాయి 9. *перен.* (*о времени*) గడుచు, గడిచి పోవు, అగు; прошёл год, как он уе́хал అతను వెళ్ళి పోయి ఒక ఏడాది అయింది (గడిచింది); не прошло́ и пяти́ мину́т, как... ఐదు నిమిషాల లోపల, ఐదు నిమిషాలు అయిందో లేదో, ఐదు నిమిషాలైనా కాకుండానే 10. (*прекращаться*) అయిపోవు, మానిపోవు; боль прошла́ నొప్పి మానిపోయింది; оби́да прошла́ కోపం అయిపోయింది; его́ боле́знь прошла́ అతని రోగం నయం (బాగు) అయింది 11. (*заканчиваться с каким-л. результатом*) జరుగు, ఉండు; пое́здка прошла́ хорошо́ పర్యటన బాగానే ఉంది; спекта́кль прошёл уда́чно నాటకం (ప్రదర్శన) బాగా జరిగింది 12. (*просачиваться*) (గుండా) కారు, పైకి వచ్చు 13. (*продвигаться — о предметах*) వెళ్ళు; шкаф прошёл че́рез дверь అల్మారా ద్వారం గుండా వెళ్ళింది 14. (*быть утверждённым*) ఆమోదించబడు; прое́кт резолю́ции прошёл తీర్మానం ముసాయిదా ఆమోదించబడింది 15. (*быть принятым, избранным*) ఎన్నుకోబడు, చేర్చుకోబడు; ~ в председа́тели అధ్యక్షుడుగా ఎన్నుకోబడు; ~ по ко́нкурсу పోటీలో గెలిచి చేర్చుకోబడు 16. *разг.* (*вн.*; *изучать*) నేర్చుకొను, పూర్తిచేయు; ~ фи́зику భౌతికశాస్త్రాన్ని నేర్చుకొను; пройти́ курс геогра́фии భూగోళ శాస్త్ర పాఠ్యకార్యక్రమాన్ని (సిలబస్) పూర్తిచేయు ◇ ~ вое́нную слу́жбу సైన్యంలో కొలువు చేయు; ~ лече́ние వైద్యం (చికిత్స) పొందు; пройти́ в жизнь అను భవంలోకి వచ్చు; э́то не пройдёт! ఇది కుదరదు

проходи́ть II *сов.* (*провести время в ходьбе*) నడచివెళ్ళు

проходн||о́й 1.: ~о́й двор రెండు వీధులు కలిపే ఆవరణ; ~а́я ко́мната ముంగిలి (వేరుకాని) గది 2.: ~а́я *в знач. сущ. ж* సెంట్రల్ పోస్ట్

прохожде́ние *с* వెళ్ళడం, నడవడం; ~ слу́жбы కొలువు చేయడం; ~ торже́ственным ма́ршем కవాతు చేస్తూ వెళ్ళు

прохо́жий *м* బాటసారి

прохрипе́ть *сов. см.* хрипе́ть

процвета́ние *с* శ్రేయస్సు, సంక్షేమం, వృద్ధి

процвета́ть వర్ధిల్లు, వృద్ధిపొందు, మూడు పూవులు ఆరుకాయలుగా వర్ధిల్లు

процвета́ющий వర్ధిలుతున్న

процеди́ть *сов. см.* проце́живать

процеду́ра *ж* 1. [కార్యక్రమం], తతంగం; ~ голосова́ния ఎన్నిక కార్యక్రమం 2. *мед.* చికిత్స

проце́живать, процеди́ть (*вн.*) వడియగట్టు, వడగట్టు; ~ сквозь си́то వడియగట్టు ◇ процеди́ть сквозь зу́бы ముభావంగా మాట్లాడు

проце́нт *м* 1. (*сотая доля*) శాతం, పాలు; выполня́ть план на 100 ~ов ప్రణాళికను 100 శాతం (నూటికి నూరు పాళ్ళు) నెరవేర్చు 2. *мат.* శాతం 3. (*доход с капитала*) వడ్డీ; под больши́е ~ы ఎక్కువ వడ్డీతో (వడ్డీకి)

проце́нтн||ый 1. (*выраженный в процентах*) శాతం; ~ая надба́вка రేటు పెరుగుదల 2. (*приносящий проценты*) వడ్డీ తెచ్చే; ~ые бума́ги వడ్డీని తెచ్చే సెక్యూరిటీలు

проце́сс *м* 1. క్రమం; ~ разви́тия అభివృద్ధి క్రమం 2. *мед.*: ~ в лёгких ఊపిరితిత్తులలో [క్షయ]వ్యాధి 3. *юр.* విచారణ, కేసు; гражда́нский ~ [సివిల్] దావా; уголо́вный ~ క్రిమినల్ కేసు (విచారణ)

проце́ссия *ж* ఊరేగింపు; похоро́нная ~ అంత్యక్రియల ఊరేగింపు; пра́здничная ~ పండగ (ఉత్సవ) ఊరేగింపు

процити́ровать *сов. см.* цити́ровать

прочеса́ть *сов. см.* прочёсывать

проче́сть *сов. см.* чита́ть

прочёсывать, прочесать (*вн.*) 1. [బాగా] దువ్వు 2. *перен.* గాలించు; ~ лес అడవిని గాలించు

проч||ий 1. ఇతర, తదితర 2.: ~ее *в знач. сущ. с* వగైరా 3.: ~ие *в знач. сущ. мн.* తదితరులు, ఇతరులు ◇ и ~ее ప్రభృతులు; сказать между ~им ప్రసంగవశాత్తూ (సందర్భవశంగా) చెప్పు; помимо всего ~его అంతేకాకుండా, అంతేగాక

прочистить *сов. см.* прочищать

прочитать *сов. см.* читать

прочищать, прочистить (*вн.*) 1. అడ్డు తొలగించు 2. (*прореживать — лес, заросли*) పల్చన చేయు

прочно *нареч.* స్థిరంగా, దిట్టంగా; ~ устраиваться స్థిరపడు; строить ~ దిట్టంగా కట్టు

прочность *ж* స్థిరత్వం, దృఢత్వం

прочн||ый 1. దిట్టమైన, మన్నికగల, గట్టి; ~ая мебель దిట్టమైన (మన్నికగల, గట్టి) ఫర్నిచరు; ~ая основа రాతి పునాది 2. (*надёжный*) సుస్థిర[మైన], దృఢ[మైన], బలమైన; ~ый и длительный мир సుస్థిర, సుదీర్ఘ (చిర) శాంతి

прочувствовать *сов.* (*вн.*) బాగా (పూర్తిగా) అర్థం చేసుకొను

прочь *нареч.*: убирать ~ తీసుకుపోవు; уходить ~ వెళ్లిపోవు; поди ~! పో!, వెళ్లిపో!; ~ с дороги! పక్కకి తొలుగు!; не ~ *разг.* అభ్యంతరం ఏమీ లేదు; он не ~ сделать это ఇది చేయడానికి అతనికి అభ్యంతరం ఏమీ లేదు

прошедш||ий 1. గత, పోయిన; ~ей зимой గత (పోయిన) శీతాకాలం 2.: ~ее *в знач. сущ. с* గతకాలం ◇ ~ее время *грам.* భూతకాలం

прошение *с* దరఖాస్తు; подавать ~ దరఖాస్తు పెట్టు

прошептать *сов. см.* шептать

прошивать, прошить (*вн.*) కట్టు

прошить *сов. см.* прошивать

прошлогодний గత (పోయిన) సంవత్సరానికి (ఏడాదికి) చెందిన, నిరుటికి చెందిన

прошлое *с* గతం, గత కాలం; далёкое ~ సుదూర గతం; славное ~ కీర్తివంతమైన (ఉజ్వల) గతం

прошл||ый గత, పోయిన; ~ый год నిరుడు; в ~ом году గత (పోయిన) సంవత్సరంలో, నిరుడు; на ~ой неделе గత వారంలో ◇ дело ~ое అయిందేదో అయిపోయింది

проштудировать *сов. см.* штудировать

прощай[те] సెలవు, ఉంటాను, ఉంటానండి

прощальный వీడ్కోలు; ~ визит వీడ్కోలు సందర్శనం; ~ обед వీడ్కోలు డిన్నర్

прощание *с* వీడ్కోలు; на ~ వీడ్కోలు సందర్భంగా (సూచకంగా); [по]махать рукой на ~ వీడ్కోలు సూచకంగా చేయి ఊపు (ఆడించు)

прощать, простить (*вн.*) 1. క్షమించు, మన్నించు; простите [меня] క్షమించండి 2. (*долг и т. п.*) మాఫీ [రద్దు] చేయు

прощаться, попрощаться, проститься (с *тв.*) పరస్పరం వీడ్కోలు చెప్పుకొను, ఒకరు ఒకరి దగ్గర సెలవు తీసుకొను; ~ перед разлукой [వెళ్లిపోయే ముందు] వీడ్కోలు చెప్పు[కొను]

прощени||е *с* క్షమాపణ; просить ~я క్షమాపణ చెప్పుకొను, క్షమించమని (మన్నించమని) కోరు ◇ прошу ~я! క్షమించండి (క్షమించాలి)

прощупать(ся) *сов. см.* прощупывать(ся)

прощупывать, прощупать (*вн.*) 1. ముట్టుకొని చూచు 2. *перен.* కదిలించు

прощупываться, прощупаться [చేతికి] తగులు

проэкзаменовать(ся) *сов. см.* экзаменовать(ся)

проявитель *м фото* డెవలపర్

проявить(ся) *сов. см.* проявлять(ся)

проявление *с* 1. వ్యక్తమవడం, వ్యక్తీకరణ, వెల్లడి; ~ храбрости సాహసం ప్రదర్శన (వెల్లడి) 2. *фото* డెవలప్ చేయడం

проявлять, проявить (*вн.*) 1. వ్యక్తం చేయు, ప్రదర్శించు; చూపించు (*показывать*); ~ героизм వీరత్వం వ్యక్తపరచు (ప్రదర్శించు); ~ заботу о ком-л. ఒకరిపట్ల శ్రద్ధ చూపించు; ~ интерес ఆసక్తి చూపించు (కనపరచు) 2. *фото* డెవలప్ చేయు; ~ плёнку ఫిల్మ్ డెవలప్ చేయు

проявляться, проявиться 1. వ్యక్తమగు, ద్యోతకమగు, వెల్లడి అగు 2. *фото* డెవలప్ అగు

проясниться *сов. см.* проясняться

проясн||яться, проясниться 1. (*становиться ясным, хорошо видимым*) స్పష్టమగు, స్పష్టంగా (బాగా) కనబడు 2. (*о погоде*) తెరిపి యిచ్చు, మెరుగు అగు 3. (*становиться понятным*) స్పష్టమగు; положение ~илось పరిస్థితి స్పష్టమైంది 4. (*о лице*) ప్రసన్నమగు, తెరిపినపడు 5. (*о мыслях, сознании*) స్పృహ తేరుకొను, (తెలివిలోకి) వచ్చు

пруд *м* చెరువు, కోనేరు

прудить, запрудить (*вн.*) అడ్డకట్ట వేయు; ~ ручей ఏటికి అడ్డకట్టవేయు ◇ хоть пруд пруди

разг. బోలెడు ఉండు; де́нег у него́ хоть пруд пруди́ *разг.* అతను డబ్బులో ఓలలాడుతున్నాడు

пружи́на *ж* బిస, స్ప్రింగు

пружи́нистый స్ప్రింగు లాంటి

пружи́нить *несов.* స్ప్రింగు లాగా వుండు

пружи́нный స్ప్రింగు; ~ матра́с స్ప్రింగు మాట్రెస్

прут *м* 1. (*ветка*) కొమ్మ 2. (*металлический стержень*) ఇనుప రాడ్

пры́гать *несов.* దూకు, గెంతు; ఎగురు (*о мяче*); ~ на одно́й ноге́ ఒంటి కాలితో గెంతు; ~ от ра́дости చంకలు కొట్టుకొను

прыгу́н *м* జంపర్

прыжо́к *м* గెంతు; ~ в во́ду డైవ్; ~ в высоту́ హై జంప్; ~ в длину́ లాంగ్ జంప్

пры́скать, пры́снуть *разг.* (*вн. тв.*) [నీళ్లు] చల్లు, చిలకరించు ◇ пры́снуть со́ смеху పక్కున నవ్వు

пры́снуть *сов. см.* пры́скать

пры́ткий *разг.* చురుకైన, చాకులాంటి; ~ ма́льчик చురుకైన (చాకులాంటి) కుర్రాడు

прыть *ж разг.* 1. (*быстрота*) శరవేగం; бежа́ть во всю ~ శరవేగంతో (శరవేగంగా) పరుగెత్తు 2. (*проворство*) చురుకుదనం; отку́да у него́ така́я ~? అతనికి ఈ చురుకుదనం ఎక్కడనుంచి వచ్చింది?

прыщ *м* మొటిమ; в ~а́х మొటిమల, మొటిమలు గల

прыща́вый మొటిమల, మొటిమలు గల

пряде́ние *с* నూలు వడకడం

пряди́льн||ый నూలు వడికే; ~ая маши́на నూలు వడికే యంత్రం; ~ая фа́брика నూలు వడికే ఫ్యాక్టరీ

пряди́льщик *м* నూలు వడికేవాడు (వడికే కార్మికుడు)

пряди́льщица *ж* నూలు వడికే కార్మికురాలు

прядь *ж* [వెంట్రుకల] కుచ్చు, పాయ

пря́жа *ж* నూలు; шерстяна́я ~ ఉన్ని నూలు

пря́жк||а *ж* బకిల్; ~а для по́яса బెల్టు బకిల్; застёгивать ~у బకిల్ పెట్టుకొను

пря́лка *ж* రాట్నం

прям||а́я *ж* సరళ రేఖ, తిన్నని గీత; проводи́ть ~у́ю సరళ రేఖ గీయు

пря́мо *нареч.* 1. తిన్నగా, నేరుగా; идти́ ~ తిన్నగా (నేరుగా) వెళ్లు 2. (*ровно*) నిటారుగా; сиде́ть ~ నిటారుగా కూర్చొను 3. (*непосредственно*) సూటిగా, ప్రత్యక్షంగా; приступа́ть ~ к де́лу సూటిగా పనికి పూను కొను 4. (*откровенно*) బాహాటంగా, నిర్మొగమాటంగా; говори́ть ~ నిర్మొగమాటంగా చెప్పు

прям||о́й 1. సరళ, తిన్నని; ~а́я ли́ния సరళ రేఖ 2. (*обеспечивающий прямую связь*) నేరు[గా]; ~а́я телефо́нная связь నేరుగా ఫోన్, డైరెక్టు ఫోను 3. (*непосредственный*) ప్రత్యక్ష; ~ы́е вы́боры ప్రత్యక్ష ఎన్నికలు 4. (*откровенный*) సూటి, నిర్మొగమాటమైన; ~о́й отве́т సూటి సమాధానం 5. (*верный*) శుద్ధ, పరమ; ~о́й убы́ток శుద్ధ (పరమ) నష్టం ◇ ~а́я противополо́жность чему́-л. దేనికైనా పచ్చి (పరమ) విరుద్ధమైనది; ~о́е дополне́ние *грам.* ప్రత్యక్ష కర్మ; в ~о́м смы́сле [э́того] сло́ва శబ్దార్థంలో

прямолине́йный నేరుగా వున్న, సరళ రేఖీయ ◇ ~ отве́т సూటి సమాధానం; ~ челове́к ముక్కుకి సూటి మనిషి

прямота́ *ж* నిజాయితీ, నిర్మొగమాటం

прямоуго́льник *м* దీర్ఘచతురస్రం

прямоуго́льный దీర్ఘచతురస్రాకార, సమకోణ; ~ треуго́льник లంబకోణ (సమకోణ) త్రిభుజం

пря́ник *м* కేకు; медо́вый ~ తేనె కేకు

пря́ность *ж* సుగంధ ద్రవ్యం

пря́ный సుగంధ; ~ за́пах మత్తెక్కించే వాసన

прясть, спрясть (*вн.*) [నూలు] వడుకు

пря́тать, спря́тать (*вн.*) దాచు, దాచిపెట్టు

пря́таться, спря́таться దాక్కొను, దాగు, తల దాచు కొను

пря́тки *мн.* (*игра*) దాగుడుమూతలు; игра́ть в ~ దాగుడుమూతలాడు

псевдо- *в сложн.* కుహనా

псевдонау́чный కుహనా శాస్త్రీయ

псевдони́м *м* మారుపేరు, కలం పేరు

психиа́тр *м* మనోరోగ వైద్యుడు

психиатри́ческ||ий మనోరోగ; ~ая больни́ца మనోరోగ ఆస్పత్రి, పిచ్చాస్పత్రి

психиатри́я *ж* మానసిక (మనో) రోగ శాస్త్రం, సైకియాట్రీ

пси́хика *ж* మనస్తత్వం

психи́ческ||ий మనో, మానసిక; ~ая де́ятельность మానసిక కృషి; ~ое заболева́ние మనోరోగం

психо́з *м мед.* మనోరోగం, పిచ్చి, ఉన్మాదం ◇ вое́нный ~ యుద్ధోన్మాదం

психо́лог *м* 1. (*специалист*) మనశ్శాస్త్రజ్ఞుడు 2. (*знаток человеческой психологии*) మనస్తత్వం తెలిసినవాడు

психологи́ческий మానసిక, మనోవైజ్ఞానిక, మనస్తాత్విక; ~ тест మనోవైజ్ఞానిక పరీక్ష; ~ фа́ктор మనస్తాత్విక అంశం

психоло́гия *ж* 1. (*наука*) మనోశాస్త్రం, మనస్తత్వ శాస్త్రం 2. (*душевный склад*) మనస్తత్వం

птене́ц *м* పక్షి పిల్ల

пти́ца *ж* పక్షి, పిట్ట

птицево́дство *с* కోళ్ల పెంపకం

птицево́дческий కోళ్ల పెంపక; ~ совхо́з కోళ్ల పెంపక ప్రభుత్వ క్షేత్రం

птицело́в *м* పక్షులు పట్టేవాడు

пти́ч||ий పక్షి; ~ий двор కోళ్ల దొడ్డి; ~ья клéтка [పక్షి] పంజరం ◇ то́лько ~ьего молока́ не хвата́ет *шутл.* పాలు తేనెల్లో మునిగి తేలు

пти́чник *м* 1. (*помещение*) కోళ్ల దొడ్డి 2. (*работник*) కోళ్ల పెంపకందారు

пти́чница *ж* కోళ్ళు పెంచే ఆమె

пу́блика *ж собир.* 1. *разг.* జనం 2. ప్రేక్షకులు (*зрители*); శ్రోతలు (*слушатели*)

публика́ци||я *ж* 1. (*действие*) ప్రచురించడం 2. (*то, что опубликовано*) ప్రచురణ 3. (*объявление*) అడ్వర్‌టైజ్‌మెంటు, ప్రకటన; дава́ть ~ю ప్రకటన యిచ్చు, అడ్వర్‌టైజ్ చేయు

публикова́ть, опубликова́ть (*вн.*) ప్రచురించు

публици́ст *м* పబ్లిసిస్టు, వ్యాసరచయిత, జర్నలిస్ట్

публицисти́ческий జర్నలిస్టిక్, పబ్లిసిస్టిక్; ~ жанр జర్నలిస్టిక్ శైలి

публи́чно *нареч.* బహిరంగంగా; ~ заявля́ть బహిరంగంగా ప్రకటించు

публи́чн||ый 1. బహిరంగ; ~ое выступлéние బహిరంగ సభలో ప్రసంగం 2. *уст.* (*общественный*) ప్రజా; ~ая библиотéка ప్రజా గ్రంథాలయం ◇ ~ый дом వ్యభిచార గృహం

пу́гало *с прям., перен.* దిష్టిబొమ్మ

пуга́ть, испуга́ть, напуга́ть (*вн.*) భయపెట్టు, గాభరాపెట్టు, బెదిరించు

пуга́ться, испуга́ться, напуга́ться (చూసి, అంటే) భయపడు, అదిరిపోవు, హడలిపోవు; ~ до́ смерти ప్రాణాలు ఎగిరిపోవు

пугли́вый పిరికి; ~ человéк పిరికివాడు, భీరువు

пу́говиц||а *ж* గుండీ; застёгивать на ~ы గుండీలు పెట్టు[కొను]

пу́динг *м* పుడ్డింగ్

пу́дра *ж* పౌడర్, పొడి ◇ са́харная ~ సన్న పంచదార

пу́дреница *ж* పౌడర్ డబ్బి

пу́дрить, напу́дрить (*вн.*) (కి) పౌడరు పూయు (అద్దు, రాయు)

пу́дриться, напу́дриться పౌడరు పూసుకొను (రాసుకొను)

пузырёк *м* 1. (*в жидкости*) గాలి బుడగ 2. (*бутылочка*) చిన్న బుడ్డి (సీసా)

пузы́рь *м* 1. బుగ్గ; мы́льный ~ నీటి బుగ్గ 2. (*волдырь*) బొబ్బ, పొక్కు 3. *анат.* తిత్తి, ఆశయం; жёлчный ~ పిత్తాశయం; мочево́й ~ మూత్రాశయం; пла́вательный ~ (*у рыб*) గాలి తిత్తి

пук *м*: ~ пру́тьев కర్రల కట్ట; ~ травы́ పిడికెడు గడ్డి; ~ цвето́в పూల బంతి

пулемёт *м* మరతుపాకి, మెషీన్ గన్; ручно́й ~ లైట్ మెషీన్ గన్

пулемётный మరతుపాకి; ~ ого́нь మరతుపాకి కాల్పులు

пулемётчик *м* మరతుపాకి సైనికుడు, మెషీన్ గన్నర్

пуленепробива́емый బులెట్ ప్రూఫ్

пульс *м* 1. నాడి; уда́ры ~а నాడీ స్పందనలు; частота́ ~а నాడీ వేగం; щу́пать ~ నాడి చూడు 2. *перен.* నాడి; ~ общéственной жи́зни సాంఘిక జీవితపు నాడి

пульса́ция *ж* స్పందన, కొట్టుకోవడం; ~ сéрдца గుండె కొట్టుకోవడం, హృదయ స్పందన

пульси́ровать *несов.* స్పందించు, కొట్టుకొను

пульт *м в разн. знач.* స్టాండు; ~ управлéния ఆపరేటరు స్టాండు; дирижёрский ~ కండక్టరు స్టాండు

пу́л||я *ж* [తుపాకి] గుండు ◇ вылета́ть ~ей *разг.* శరవేగంగా బయటికి దూసుకువెళ్లు (పరుగెత్తు)

пункт *м* 1. స్థలం; конéчный ~ చివరి స్థలం (స్టేషన్) 2. (*помещение*) కేంద్రం; корреспондéнтский ~ విలేకరి కేంద్రం; медици́нский ~ వైద్య కేంద్రం; призывно́й ~ రిక్రూటింగ్ స్టేషన్ 3. (*раздел документа, статьи и т. п.*) అంశం; ఆర్టికల్, క్లాజు (*в договорах, конституции*); чита́ть по ~ам అంశాల బట్టి (వారీగా) చదువు 4. (*отдельный момент в развитии*): исхо́дный ~ ఆరంభ స్థానం; кульминацио́нный ~ పరాకాష్ఠ ◇ населённый ~ నివాస స్థలం, జనావాసం, ఊరు

пункти́р *м* చుక్కల గీత (రేఖ); намеча́ть ~ом చుక్కల రేఖ గీయు

пункти́рн||ый: ~ая ли́ния *см.* пункти́р

пунктуа́льность *ж* సమయ పాలనం

пунктуа́льный సమయం పాటించే

пунктуа́ция *ж грам.* విరామపు గుర్తులు, విరామ చిహ్నాలు

пунцóвый ఎ(ర[ని]

пуповúна *ж анат.* బొడ్డు తాడు

пупóк *м* బొడ్డు, నాభి

пургá *ж* మంచు తుపాను

пýрпýрный నీలలోహిత, ముదురు కెంపు

пускáй *частица и союз разг. см.* пусть

пускáть, пустúть (*вн.*) **1.** వదలించు, విడిచిపెట్టు; ~ птúцу на вóлю పక్షిని వదిలివేయు (విడిచిపెట్టు); пустú мою рýку! నా చేతిని వదిలేయ్! **2.** (*разрешать идти или войти*) *инф.* + ఇవ్వు, వెళ్ళనివ్వు; ~ детéй в кинó పిల్లలను సినిమాకు వెళ్ళనివ్వు; ~ в кóмнату లోపలికి రానివ్వు **3.** (*приводить в действие, в рабочее состояние*): ~ вóду నీటి సరఫరా మొదలు పెట్టు; ~ завóд ఫాక్టరీ పని ప్రారంభించు (మొదలు పెట్టు); ~ мотóр మోటరు స్టార్ట్ చేయు; ~ часы́ గడియారానికి కీ ఇవ్వు **4.** *разг.* (*распространять*) వ్యాపింపజేయు; ~ слух పుకారు వ్యాపింపజేయు **5.** (*заставлять двигаться каким-л. образом или куда-л.*): ~ лóшадь шáгом గుర్రాన్ని సమాన (సమ) వేగంతో పోనివ్వు; ~ пóезд под откóс రైలు పట్టాలను తప్పింపజేయు **6.** (*бросать, направлять*) (మీద) విసురు; ~ кáмень (кáмнем) в окнó కిటికీమీదికి రాయి విసురు ◇ ~ кóрни వేళ్ళు పాతుకొను; ~ в продáжу అమ్మకానికి పెట్టు; ~ дéньги на вéтер డబ్బు వృథాగా ఖర్చుపెట్టు, డబ్బు దుబారా చేయు; ~ кровь комý-л. ఒకరి రక్తం ఓడ్చు; ~ пýлю в лоб కణతలపై కాల్చుకొను

пускáться, пустúться *разг.* **1.** (*отправляться*) (కు) బయలుదేరు; ~ в путешéствие ప్రయాణానికి బయలుదేరు; ~ в путь బయలుదేరు **2.** (в *вн.* или *инф.*; *начинать*) *инф.* + ఆరంభించు, ప్రారంభించు, (కు) దిగు; ~ бежáть పరుగెత్త నారంభించు; ~ в рассуждéния వివరాల్లోకి దిగు; ~ на улóвки జిత్తులకు దిగజారు

пустéть, опустéть **1.** ఖాళీ అగు **2.** (*становиться безлюдным*) నిర్జనమగు; ýлицы опустéли వీధులు నిర్జనమయ్యాయి

пустúть(ся) *сов. см.* пускáть(ся)

пýсто *безл. в знач. сказ.* ఖాళీగా వుంది; в кóмнате бы́ло ~ గది ఖాళీగా వుంది ◇ то гýсто, то ~ *разг.* ఉన్న రోజున విందు, లేని రోజున పస్తు; чтоб тебé ~ бы́ло! *разг.* నిన్ను తగలెయ్య!

пустовáть *несов.* ఖాళీగా వుండు (*о здании*); బంజరుగా (ఖాళీగా) వుండు (*о земле*)

пуст||óй 1. ఖాళీ **2.** *перен.* (*бессодержательный, несерьёзный*) వట్టి, శుష్క, పచ్చి; ~óе дéло తేలిక (చిల్లర) పని; ~óе обещáние వట్టి (లొట్ట, శుష్క) వాగ్దానం; ~ы́е слýхи పచ్చి పుకార్లు **3.**: ~óе *в знач. сущ. с* తేలిక పని ◇ с ~ы́ми рукáми వట్టి (ఖాళీ) చేతుల్తో; он ~óе мéсто అతను నిష్ప్రయోజకుడు

пустословие *с разг.* వాగుడు, ఊసుపోక కబుర్లు

пустослóвить *несов. разг.* వదరు, వాగు, ఊసుపోక కబుర్లు చెప్పు

пустотá *ж* **1.** ఖాళీ **2.** *физ.* శూన్యం

пýстошь *ж* బీడు నేల

пусты́нный 1. (*необитаемый*) నిర్జన **2.** (*тихий, малообитаемый*) నిర్జన, నిశ్శబ్ద

пусты́ня *ж* ఎడారి

пусты́рь *м* ఖాళీ స్థలం, జాగా

пусть 1. *частица* పోనీ, కానీయండి; ~ бýдет так అలా వుండనియ్యి (కానియ్యండి); ~ ухóдит అతన్ని పోనీ (పోనియ్యి, పోనీయండి) **2.** *союз* (*допустим, хотя*) అనుకోండి; ~ он ошúбся, но ошúбку мóжно испрáвить అతను పొరపాటు పడ్డాడనుకోండి, ఆ పొరపాటు సవరించవచ్చు

пустя́к *м* **1.** చిన్న విషయం; сердúться по пустякáм చిన్న విషయాలకు కోప్పడు **2.** *разг.* (*незначительный, нестоящий предмет*) చిన్న వస్తువు; он подарúл какóй-то ~ అతను [నాకు] చిన్న వస్తువు కానుకగా ఇచ్చాడు; трáтить дéньги на пустякú చిల్లర మల్లర వాటికి డబ్బు ఖర్చుపెట్టు ◇ пустякú! దాని దేముందిలే!; ~, всё улáдится అదే సర్దుకుంటుంది

пустякóв||ый *разг.* అల్ప, చిల్లర; ~ое дéло అల్ప (చిల్లర) విషయం

пустя́чный *см.* пустякóвый

пýтаница *ж* తికమక, గందరగోళం

пýтан||ый తికమక [అయిన], గందరగోళ[మైన]; ~ое объяснéние తికమక వివరణ ◇ ~ый человéк *разг.* తికమక (గందరగోళపు) మనిషి

пýтать, спýтать (*вн.*) **1.** పెనవేయు, చిక్కు (గజిబిజి) చేయు (*нитки и т. п.*); గందరగోళం (గజిబిజి, తలకిందులు) చేయు (*бумаги*) **2.** (*сбивать с толку*) గందరగోళపరచు, తికమకపెట్టు **3.** (*принимать за другого*) [ఒకర్ని మరొకరుగా] పొరపడు, కలగాపులగం చేయు **4.** *разг.* (*говорить сбивчиво*) గందరగోళంగా (గజిబిజిగా, గజిబిజిగా) మాట్లాడు **5.** *разг.* (*вмешивать,*

вовлекать) (లో) ఇరికించు 6. (*смешивать, соединять одно с другим*) కలగాపులగం చేయు

пу́таться *разг.* 1. పెనవేసుకొను, ముడి (చిక్కు) పడు (*о нитках и т. п.*); గజిబిజి (గలిబిలి, కిందు మీదులు, గందరగోళం) అగు (*о бумагах*) 2. (*сбиваться, ошибаться*) తికమకపడు 3. *разг.* (с *тв.*; *общаться с подозрительными людьми*) (లో) తగులు కొను, (తో) తగులాటం పెట్టుకొను, (తో) అంటే పెట్టు కొను

путёвка *ж* పాసు, సీటు; ~ в санато́рий శానిటోరి యంలో సీటు ◇ ~ в жизнь జీవితానికి ప్రవేశ మార్గం

путеводи́тель *м* గైడ్ [బుక్]

путево́дн||ый మార్గదర్శక ◇ ~ая звезда́ మార్గ దర్శక నక్షత్రం

путев||о́й యాత్రా; ~ы́е заме́тки యాత్రానుభవాల నోట్సు; ~а́я ка́рта మార్గ పటం, దారి మాప్

путём I *нареч. разг.* సరిగా; он никогда́ ~ не поест అతను ఎప్పుడూ సరిగా తినడు

путём II *предлог* (*рд.*; *посредством*) ద్వారా, చేత

путепрово́д *м* ఓవర్ బ్రిడ్జి

путеше́ственник *м* యాత్రికుడు, ప్రయాణికుడు

путеше́ственница *ж* యాత్రికురాలు, ప్రయాణికురాలు

путеше́ствие *с* ప్రయాణం, యాత్ర, పర్యటన; кругосве́тное ~ ప్రపంచం చుట్టూ ప్రయాణం

путеше́ствовать *несов.* ప్రయాణం చేయు, పర్య టించు; он лю́бит ~ ప్రయాణమంటే అతనికి ఇష్టం

пути́на *ж* చేపల వేట కాలం (రోజులు)

пу́тник *м* ప్రయాణికుడు, యాత్రికుడు, బాటసారి

пу́тн||ый *разг.* ప్రయోజనకరమైన; ~ый сове́т మంచి సలహా ◇ ничего́ ~ого из него́ не вы́йдет అతని వల్ల యేమీ కాదు, అతను శుద్ధ పనికిమాలినవాడు

путч *м* కుట్ర

пу́ты *мн.* 1. (*лошади*) తాడు, బంధం 2. *перен.* సంకెళ్లు, శృంఖలాలు

путь *м* 1. మార్గం, దారి, బాట, రోడ్డు; ~ в гора́х పర్వత మార్గం; широ́кий ~ వెడల్పు మార్గం (బాట); быть на пути́ к чему́-л. *прям.*, *перен.* దేనికైనా దారిలో (మార్గంలో) ఉండు, దేనినైనా సమీపించు; их пути́ разошли́сь వాళ్ల దారులు చీలాయి 2. (*место, где происходит передвижение*) దారి, మార్గం; возду́шные пути́ విమాన మార్గాలు; морско́й ~ సముద్ర రహదారి; пути́ сообще́ния రవాణా మార్గాలు 3. *ж.-д.* [రైల్వే] పట్టాలు, [రైల్వే] మార్గం; запасно́й ~ సైడింగు, సైడ్ ట్రాక్ 4. (*поездка, путешествие*) ప్రయాణం, పర్యటన; пуска́ться в ~ బయలు దేరు, ప్రయాణం మొదలుపెట్టు 5. (*направление, маршрут*) దారి; сбива́ться с пути́ దారి తప్పు 6. *перен.* (*направление развития, деятельности*) దారి, పంథా; социалисти́ческий ~ разви́тия సోష లిస్టు అభివృద్ధి పంథా 7. *перен.* (*способ*) విధం; ины́м путём భిన్నంగా; каки́м путём? ఏ విధంగా?; де́йствовать ми́рным путём శాంతియుతంగా వ్యవహరించు ◇ жи́зненный ~ జీవితం; счастли́вого пути́! [మీ] ప్రయాణం బాగా జరుగుగాక; нам не по пути́ మన మార్గాలు భిన్నం; встава́ть на пути́ кого́-л. ఒకరి దారికి అడ్డం వచ్చు

пух *м* సన్న ఈకలు, తూలికలు (*птичий*); మెత్తని బొచ్చు (*животного*) ◇ разбива́ть кого́-л. в ~ [и прах] *разг.* ఒకరిని తుత్తునియలు చేయు

пу́хлый బొండంలా ఉన్న, బొద్దుగా వున్న (*о ребёнке*); బూరెల్లా ఉన్న (*о щеках*)

пу́хнуть *несов.* వాచు

пухо́в||ый తూలిక; ~ая поду́шка సన్న తూలికలతో నింపిన తలగడ

пучегла́зый మిడి (తిరుగుడు) గుడ్లు గల

пучи́н||а *ж* 1. (*морская бездна*) సముద్రపు లోతులు 2. *перен.* అగాధం; вверга́ть кого́-л. в ~у войны́ ఒకరిని యుద్ధంలో ముంచివేయు

пучо́к *м* 1. గుత్తి, కట్ట; ~ травы́ పిడికెడు (గుప్పెడు) గడ్డి, గడ్డి కట్ట 2. (*лучей*) [కిరణ] పుంజం

пу́шечный ఫిరంగి; ~ вы́стрел ఫిరంగి ప్రేలుడు

пуши́нка *ж* తూలిక; ~ сне́га మంచు తరక

пуши́сты||й 1. [బొచ్చు] బొచ్చుగా వున్న; ~й мех ఉబ్బెత్తుగా వున్న బొచ్చు; ~й котёнок బొచ్చు బొచ్చుగా వున్న పిల్లిపిల్ల 2. (*мягкий, лёгкий*) మెత్తటి, పట్టు కుచ్చులాంటి; ~е во́лосы మెత్తటి (పట్టుకుచ్చులాంటి) జుట్టు

пу́шка *ж* ఫిరంగి, శతఘ్ని

пушни́на *ж собир.* బొచ్చు

пушно́й: ~ зверь బొచ్చు జంతువు; ~ про́мысел బొచ్చు వ్యాపారం

пушо́к *м* నూగు

пу́ща *ж* దట్టమైన అడవి

пу́щ||ий *разг.*: для ~ей ва́жности హంగుకోసం

пчела́ *ж* తేనెటీగ

пчели́ный తేనెటీగ; ~ у́лей తేనెటీగల గూడు, తేనె పట్టు

пчеловóд *м* తేనెటీగల సంపర్కం చేసేవాడు (పెంప కందారు)

пчеловóдство *с* **1.** తేనెటీగల పెంపకం **2.** (*хозяйство*) తేనెటీగల పెంపకం క్షేత్రం

пшени́ца *ж* గోధుమ

пшени́чн||ый గోధుమ; **~ый хлеб** గోధుమ బ్రెడ్డు; **~ая мукá** గోధుమ పిండి

пшённ||ый జొన్న; **~ая кáша** జొన్న అంబలి

пшенó *с* జొన్న

пы́жик *м* (*мех*) ధృవపు జింక పిల్ల బొచ్చు

пы́жиков||ый: **~ая шáпка** ధృవపు జింక పిల్ల బొచ్చు టోపీ

пыл *м* ఆవేశం, ఉద్రేకం; **в ~ý гнéва** కోపోద్రేకంలో; **в ~ý спóра** ఉద్రేకపూరిత వాదంలో

пылá||ть *несов.* **1.** మండిపోవు, తగలబడు; **дом ~ет** ఇల్లు మండిపోతోంది **2.** (*светиться*) [ఎండ] మిరుమిట్లు గొలుపు **3.** *перен.* (*о лице, ушах*) ఎర్రబారు, ఎరు పెక్కు; **щёки ~ют** బుగ్గలు ఎర్రబారుతాయి **4.** *перен.* (*тв.*) మండు, మండిపడు; **~ть гнéвом** (ఒకరికి) ఒళ్లు మండింది, కోపంతో మండిపడు

пылесóс *м* వాక్యూమ్ క్లీనర్

пыли́нк||а *ж* దుమ్ము రేణువు ◇ **сдувáть ~и с когó-л.** ≅ ఒకరిపై ఈగ వాలకుండా చూసుకొను

пыли́ть, напыли́ть దుమ్ము రేపు (రేగగొట్టు)

пыли́ться, запыли́ться దుమ్ము నిండు (కొట్టు కొను)

пы́лк||ий ఆవేశపూరిత[మైన]; **~ая речь** ఆవేశ పూరిత ప్రసంగం

пы́лкость *ж* ఆవేశం

пыль *ж* దుమ్ము; **выбивáть ~** దుమ్ము దులుపు ◇ **пускáть ~ в глазá** *разг.* కళ్లలో దుమ్ము చల్లు (కొట్టు)

пы́льник *м* (*плащ*) డస్ట్ కోటు

пы́льный దుమ్ము నిండిన (కొట్టుకున్న)

пыльцá *ж бот.* పుష్పరజస్సు (రజము)

пытáть *несов.* (*вн.*) చిత్రహింస పెట్టు

пытáться, попытáться ప్రయత్నించు, ప్రయత్నం చేయు

пы́тка *ж* చిత్రహింస

пытли́вый జిజ్ఞాసగల, జిజ్ఞాసాపరమైన, ఉత్సుకతగల, శోధించే దృష్టిగల; **~ взгляд** తీక్ష్ణమైన చూపు; **~ ум** శోధించే దృష్టిగల బుద్ధి

пыхтéть *несов.* రోజు, రొప్పు ◇ **~ над задáчей** *разг.* గణిత సమస్య పరిష్కారం కోసం కుస్తీ పట్టు (తంటాలు పడు)

пы́шка *ж* **1.** బన్ **2.** *перен. разг.* బొండాం

пы́шность *ж* శోభ, దివ్యత

пы́шн||ый **1.** రుప్పలాంటి (*о волосах*); మెత్తటి (*о хлебе*) **2.** (*великолепный, роскошный*) శోభాయమాన మైన, దివ్యమైన, ఘనమైన; **~ый дворéц** శోభాయ మానమైన (దివ్యమైన) రాజభవనం; **~ый приём** శోభా యమానమైన (ఘనమైన) విందు; **~ая растúтельность** శోభాయమానమైన వృక్షజాలం

пьедестáл *м* [విగ్రహపు] పీఠం, దిమ్మ

пьéса *ж* ఆట, నాటకం

пьянéть, опьянéть (కు) కైపెక్కు

пьяни́||ть, опьяни́ть (*вн.*) **1.** (కు) కైపెక్కించు, మత్తెక్కించు **2.** *перен.* తల దిమ్మెక్కించు; **свéжий вóздух ~л** తాజా గాలి తల దిమ్మెక్కించింది

пья́ница *м и ж* తాగుబోతు *м*, తాగుబోతురాలు *ж*

пья́нство *с* తప్ప (చెడ) తాగడం

пья́нствовать *несов.* తప్ప (చెడ) తాగు

пья́ный కైపులో వున్న, తప్ప తాగిన (తాగి వున్న)

пюрé *с нескл.* మెత్తగా చేసిన, చితక్కొట్టిన; **картóфельное ~** మెత్తగా చేసిన బంగాళదుంపలు, బంగాళ దుంపల గుజ్జు

пядь *ж уст.* జిట్టెడు ◇ **ни пя́ди** సూదిమొనంత కూడా, పిసరంత కూడా; **не отдавáть ни пя́ди земли́** భూమి సూదిమొనంత కూడా ఇవ్వకపోవు; **он семи́ пя́дей во лбу** బృహస్పతిలాంటివాడు

пят||á *ж* మడమ ◇ **ахиллéсова ~á** దుర్బల స్థానం; **быть под ~óй у когó-л.** ఒకరి చెప్పుకింద తేలులా వుండు; ఒకరికి అణిగి మణిగి వుండు; **гнáться за кéм-л. по ~áм** ఒకరి వెన్నంటి పరుగెత్తు; **с головы́ до пят** ఎగాదిగా, ఆపాద శిరఃపర్యంతం; **ходи́ть за кéм-л. по ~áм** ఒకరి వెంట పడు

пятáк *м разг.* ఐదు కోపెక్కుల నాణెం

пятачóк *м разг.* **1.** *см.* **пятáк** **2.** (*рыло у свиньи*) [పంది] మూతి, ముట్టె

пятёрк||а *ж* **1.** (*цифра*) ఐదు **2.** (*отметка*) ఉన్నత (ఉత్తమ) మార్కులు; **получáть ~у по истóрии** చరిత్రలో ఒకరికి అత్యధిక మార్కులు వచ్చు **3.** *разг.* (*пять рублей*) ఐదు రూబుళ్ల నోటు

пя́теро *числ. собир.* ఐదుగురు

пятидесятилéтие *с* **1.** (*годовщина*) ఏభైయవ జయంతి, స్వర్ణోత్సవం **2.** (*период*) ఏభై యేళ్లు, ఏభై యేళ్ల గడువు

пятидесятилéтний **1.** (*о сроке*) ఏభై యేళ్ల **2.**

(*о возрасте*) ఏభై యేళ్ల; ~ мужчи́на ఏభై యేళ్ల మనిషి

пятидеся́тый *числ.* ఏభైయవ

пятидне́вн||ый ఐదు రోజుల; ~ая рабо́чая неде́ля ఐదు రోజుల పని వారం; в ~ый срок ఐదు రోజుల్లోగా (రోజుల్లోపల)

пятиконе́чн||ый ఐదు కోణాల (కొనల); ~ая звезда́ ఐదు కోణాల (కొనల) నక్షత్రం

пятиле́тие *с* **1.** (*срок*) ఐదేళ్లు, ఐదు యేళ్లు **2.** (*годовщина*) ఐదవ వార్షికోత్సవం

пятиле́тка *ж* **1.** (*пятилетие*) ఐదుయేళ్లు (సంవత్సరాలు) **2.** (*пятилетний план*) పంచవర్ష ప్రణాళిక

пятиле́тний 1. (*о сроке*) ఐదు యేళ్ల (సంవత్సరాల); в ~ срок ఐదు యేళ్లలో (సంవత్సరాల్లో) **2.** (*о возрасте*) ఐదేళ్ల; ~ ребёнок ఐదేళ్ల బిడ్డ

пятиме́сячный 1. (*о сроке*) ఐదు నెలల; в ~ срок ఐదు నెలల్లో **2.** (*о возрасте*) ఐదు నెలల

пя́титься, попя́титься వెనక్కి తగ్గు (అడుగులువేయు)

пятиуго́льник *м* పంచ భుజి

пятиуго́льный ఐదు భుజాలుగల (కోణాలుగల)

пя́тк||а *ж* మడమ ◇ у него́ душа́ в ~и ушла́ అతని తల ప్రాణం తోకకు వచ్చింది; лиза́ть кому́-л. ~и *разг. презр.* ఒకరికి ఇచ్చకాలు ఆడు, ఒకరి బూట్లు నాకు; удира́ть так, что ~и сверка́ют ప్రాణంకోసం పరుగెత్తు, కాళ్లకు బుద్ధి చెప్పు, పలాయనం చిత్తగించు

пятна́дцатый *числ.* పదిహేనవ, పదైదవ

пятна́дцать *числ.* పదిహేను, పదైదు

пятна́ть, запятна́ть (*вн.*) మురికి (మరకలు) చేయు ◇ ~ чью-л. репута́цию ఒకరి పేరుప్రతిష్ఠలను పాడుచేయు, ఒకరిని అపఖ్యాతి పాలుచేయు

пятни́стый మచ్చల, చుక్కల

пя́тница *ж* శుక్రవారం; по ~м ప్రతి శుక్రవారం ◇ у него́ семь пя́тниц на неде́ле ≅ వాడిది అస్థిర బుద్ధి

пятно́ *с* **1.** మచ్చ, మరక, చుక్క; роди́мое ~ పుట్టు మచ్చ **2.** *перен.* మచ్చ; позо́рное ~ మాయని మచ్చ

пято́к *м разг.* ఐదు; ~ яи́ц ఐదు [కోడి] గుడ్లు

пя́тый *числ.* ఐదవ

пять *числ.* ఐదు

пятьдеся́т *числ.* ఏభై; ему́ ~ лет అతనికి ఏభై యేళ్లు

пятьсо́т *числ.* ఐదు వందలు; ~ рубле́й ఐదు వందల రూబుళ్లు

пя́тью *нареч.* ఐదు; ~ пять ఐదు ఐదులు; ~ три ఐదు మూళ్లు

Р

раб *м* బానిస

рабовладе́лец *м* బానిస యజమాని

рабовладе́льческ||ий బానిస యాజమాన్య; ~ий строй బానిస యాజమాన్య వ్యవస్థ; ~ое о́бщество బానిస సమాజం

раболе́пствовать *несов.* (перед *тв.*) (ఒకరితో) యిచ్చకాలు ఆడు (*льстить*); (ఒకరి) ముందర సాష్టాంగ పడు (సాగిలపడు) (*низкопоклонствовать*)

рабо́т||а *ж* **1.** పని [చేయడం]; ~а се́рдца గుండె పని [చేయడం] **2.** (*занятие, труд, деятельность*) పని, శ్రమ, కృషి; нау́чная ~а వైజ్ఞానిక రంగంలో కృషి (పని), పరిశోధనా కృషి; обще́ственная ~а సాంఘిక కృషి (కార్యకలాపాలు); у́мственная ~а బౌద్ధిక శ్రమ; физи́ческая ~а శారీరక శ్రమ **3.** (*служба, занятие*) పని, ఉద్యోగం; поступа́ть на ~у పనిలో చేరు, ఉద్యోగం దొరకు **4.:** ~ы *мн.* (*деятельность по созданию, обработке чего-л.*) పనులు; ороси́тельные ~ы నీటిపారుదల పనులు; сельскохозя́йственные ~ы వ్యవసాయం **5.** (*продукт труда*) రచన; печа́тные ~ы రచనలు; вы́ставка ~ худо́жника ఒక చిత్రకారుని చిత్రాల ప్రదర్శన **6.** (*качество, способ исполнения*) పని; ручна́я ~а చేతిపని

рабо́та||ть *несов.* **1.** పనిచేయు; заво́д ~ет ఫాక్టరీ పనిచేస్తుంది; магази́н сего́дня не ~ет ఈవేళ షాపు మూసివేయబడుతుంది; маши́на ~ет యంత్రం పనిచేస్తుంది **2.** (*заниматься чем-л.*) పనిచేయు; ~ть в по́ле పొలంలో పనిచేయు; ~ть над ру́кописью రాతప్రతులని చూచుకొను **3.** (*иметь должность, служить*) (లో) పనిచేయు; ~ть шофёром డ్రైవరుగా పనిచేయు; ~ть на заво́де ఫాక్టరీలో పనిచేయు

рабо́тник *м* కార్యకర్త, పనిచేసేవాడు; нау́чный ~ వైజ్ఞానిక రంగంలో పనిచేసేవాడు, శాస్త్రవేత్త; парти́йный ~ పార్టీ కార్యకర్త

рабо́тница *ж* కార్మికురాలు, కార్మికస్త్రీ; ~ текст́ильной фа́брики జౌళి ఫాక్టరీ కార్మికురాలు (కార్మిక స్త్రీ) ◇ дома́шняя ~ పనిమనిషి

работоспосо́бный 1. (*трудоспособный*) ఆరోగ్య వంతమైన, దృఢగాత్రుడైన, పని చేయగలిగే **2.** (*могущий много работать*) శ్రమశీల, ఎక్కువగా పనిచేసే సామర్థ్యంగల

работя́щий *разг.* శ్రమించే [స్వభావంగల], పాటుపడే

рабо́че-крестья́нский కార్మిక, కర్షక; కార్మిక, రైతు

рабо́чий I *м* కార్మికుడు

рабо́ч||ий II **1.** కార్మిక; ~ий класс కార్మికవర్గం; ~ее движе́ние కార్మికోద్యమం **2.** (*предназначенный для работы*) పని; ~ий день పని గంటలు (పని దినం); ~ее вре́мя పని గంటల కాలం, ఆఫీసు వేళ

ра́бский బానిస

ра́бство *с* **1.** (*строй*) బానిస వ్యవస్థ **2.** (*состояние, положение раба*) బానిసత్వం

ра́венств||о *с* సమానత, సమానత్వం; ~о перед зако́ном చట్టం ముందు (దృష్ట్యా) సమానత్వం ◇ знак ~а *мат.* సమానత్వ గుర్తు

равне́ние *с* వరుసలో నిలబడడం, బారు తీరడం; ~ нале́во! ఎడమవైపు బారు తీరండి!

равни́на *ж* మైదానం

равно́ *в знач. сказ.* సమం, సమానం; два плюс два ~ четырём రెండూ రెండూ కలిపితే నాలుగుకు సమానం ◇ мне всё ~ నాకు ఎలాగైనా ఒకటే; он всё ~ придёт అతను ఎలాగూ [రమ్మన్నా వద్దన్నా సరే] వస్తాడు

равнобе́дренный *мат.* సమ ద్విబాహు; ~ треуго́льник సమ ద్విబాహు త్రిభుజం

равнове́си||е *с* **1.** సమతూకం, స్థిరత్వం; сохраня́ть ~е స్థిరంగా వుండు; теря́ть ~е స్థిరత్వాన్ని కోల్పోవు **2.** *перен.* సమతాస్థితి; полити́ческое ~е రాజకీయ సమతాస్థితి **3.** *перен.* (*спокойствие*) మానసిక స్థిమితం; душе́вное ~е మనశ్శాంతి; вы́вести кого́-л. из ~я ఒకరిని కలవరపెట్టు

равноду́шие *с* నిర్లిప్తత, ఉదాసీనత, నిర్లక్ష్యం

равноду́шный నిర్లిప్త[మైన], ఉదాసీన, నిర్వికార[మైన]; ~ взгляд నిర్లిప్తమైన చూపు; ~ челове́к ఉదాసీనుడు

равнозна́чащий *см.* равнозна́чный

равнозна́чный ఒకే అర్థంగల, సమానార్థం[గల], సమానార్థక

равноме́рно *нареч.* సమానంగా; распределя́ть что́-л. ~ దేనినైనా సమానంగా పంచు; ~ уско́ренный *физ.* ఏకరీతిగా వేగిరపరచబడిన (వేగవంతం చేసిన)

равноме́рн||ый సమాన, ఒకే (సమ) రీతిన; ~ая ско́рость సమాన (ఒకే రీతిన) వేగం; ~ое разви́тие సమానమైన అభివృద్ధి; ~ое ускоре́ние ఒకే రీతిన అధికమయే (పెరిగే) వేగం

равнопра́вие *с* సమాన హక్కు, సమానత; ~ гра́ждан పౌరుల సమానత (సమానత్వం)

равнопра́вный సమాన హక్కులు గల

равноси́льный **1.** సమబల, తుల్యమైన **2.** *см.* равнозна́чный

равносторо́нний *мат.* సమబాహు; ~ треуго́льник సమబాహు త్రిభుజం

равноуго́льный *мат.* సమకోణ

равноце́нны||й **1.** (*одинаковый по стоимости*) సమాన విలువ గల; ~е това́ры సమాన విలువ గల సరుకులు **2.** (*одинаковый по ценности, качеству*) సమ (సమాన) యోగ్యత గల; ~е рабо́тники సమ (సమాన) యోగ్యత గల ఉద్యోగులు

ра́вн||ый సమ[మైన], సమాన; ~ое коли́чество సమమైన పరిమాణం (మొత్తం); ~ые права́ సమాన హక్కులు; на ~ых основа́ниях సమాన ప్రాతిపదికమీద ◇ ~ым о́бразом అంతే

равня́ть, сравня́ть (*вн.*) **1.** (*уравнивать*) సమం చేయు; сравня́ть счёт *спорт.* స్కోరు సమంచేయు **2.** (с *тв.*; *считать равноценным*) (కు, తో) సమంగా పరిగణించు; ~ кого́-л. с собо́й ఒకరిని తనతో (తనకు) సమంగా పరిగణించు

равня́ться, сравня́ться **1.** *разг.* (с *тв.*) (తో) పోల్చుకొను; никто́ не мо́жет ~ с ним అతను సాటిలేనివాడు **2.** (по *дт.*; *в строю*) వరుస దీరు; равня́йсь! వరుస దీరండి! **3.** *перен.* (на *вн.*, по *дт.*; *следовать примеру*) [ఆదర్శం] అనుసరించు; ~ на лу́чших అత్యుత్తముల ఆదర్శం అనుసరించు **4.** (*дт.*; *быть равным*) (కి) సమానం[గా ఉండు]; два́жды три равня́ется шести́ మూడు రెళ్లు ఆరుకి సమం (సమానం)

рад *в знач. сказ.* **1.** (*дт.*; *о чувстве радости*) సంతోషం[గా ఉంది], సంతోషదాయకం; я ~ с ва́ми встре́титься మిమ్మల్ని కలుసుకున్నందుకు సంతోషం[గా ఉంది] **2.** *разг.* (*с отриц.*; *о чувстве сожаления*) (కు) పశ్చాత్తాపపడు, విచారించు; я уж и не ~, что согласи́лся దానికి ఒప్పుకున్నందుకు నేనిప్పుడు విచారిస్తున్నాను (పశ్చాత్తాపపడుతున్నాను)

рада́р *м* రాడార్

ра́ди *предлог* (*рд.*) **1.** (*для кого-л., чего-л.*) కోసం; ~ о́бщего де́ла ఉమ్మడి ఆశయంకోసం; ~ меня́ నాకోసం **2.** (*в интересах кого-л., чего-л.*) కోసం; ~ дру́жбы స్నేహంకోసం; ~ чего́? దేని (ఎందు) కోసం?; ~ э́того దీని (ఇందు)కోసం **3.** *разг.* (*с целью чего-л.*) కోసం, అర్థం, వీలుగా; шу́тки ~ హాస్యార్థం,

పోస్యంకోసం; ~ о́тдыха విశ్రాంతికోసం ◇ ~ бо́га, ~ всего́ свято́го *разг.* నీకు పుణ్యం వుంటుంది గాని

радиа́тор *м* రేడియేటర్

радиа́ция *ж физ.* ప్రకాశం, వికీర్ణం, రేడియేషన్; со́лнечная ~ సూర్య ప్రకాశం (వికీర్ణం)

ра́дий *м хим.* రేడియం

радика́льн||ый 1. *полит.* రాడికల్, అతివాద; ~ая па́ртия రాడికల్ (అతివాద) పార్టీ 2. (*решительный*) తీవ్రమైన, నిర్ణాయకమైన; ~ое сре́дство పూర్తిగా నయం చేసే; ~ые ме́ры తీవ్రమైన చర్యలు

ра́дио *с нескл.* రేడియో; включа́ть ~ రేడియో ఆన్ చేయు, రేడియో పెట్టు; выключа́ть ~ రేడియో ఆపుచేయు, రేడియో కట్టివేయు; выступа́ть по ~ రేడియోలో ప్రసంగించు; передава́ть по ~ రేడియోలో ప్రసారం చేయు

радиоакти́вность *ж* రేడియోధార్మిక శక్తి

радиоакти́вн||ый రేడియోధార్మిక శక్తిగల; ~ое вещество́ రేడియోధార్మిక శక్తిగల పదార్థం

радиовеща́ние *с* రేడియో ప్రసారం

радиогра́мма *ж* రేడియోగ్రామ్

радиокоммента́тор *м* రేడియో వ్యాఖ్యాత

радиолока́тор *м* రేడియో లొకేటర్

радиолюби́тель *м* రేడియో ఔత్సాహిక ప్రసారకుడు

радиопереда́тчик *м* వైర్లెస్ ట్రాన్స్‌మిటర్, వైర్లెస్ సెట్టు (సెట్)

радиопереда́ча *ж* రేడియో ప్రసారం

радиоприёмник *м* రేడియో సెట్టు (సెట్)

радиопрогра́мма *ж* రేడియో కార్యక్రమం

радиосвя́зь *ж* వైర్లెస్ (రేడియో) సంబంధం

радиослу́шатель *м* రేడియో శ్రోత

радиоста́нция *ж* రేడియో స్టేషన్

радиофика́ция *ж* రేడియో సెట్టు నెలకొల్పు (పెట్టు); ~ сёл గ్రామాల్లో రేడియో సెట్టు నెలకొల్పు (పెట్టు)

радиофици́ровать *несов. и сов.* (*вн.*) రేడియో నెలకొల్పు

радиоэлектро́ника *ж* రేడియో యెలెక్ట్రానిక్స్

ради́ст *м* రేడియో ఆపరేటర్

ра́диус *м* 1. *мат.* వ్యాసార్ధం 2. *перен.* పరిధి; ~ де́йствия కార్యకలాపాల పరిధి

ра́довать, обра́довать, пора́довать (*вн.*) సంతోషపరచు, ఆనందపరచు, సంతోషం కలిగించు

ра́доваться, обра́доваться, пора́доваться సంతోషం పొందు, సంతోషపడు, ఆనందించు

ра́достн||ый 1. సంతోషమైన, సంతోషపూరితమైన; ~ое лицо́ సంతోషపూరితమైన (కాంతివంతమైన) ముఖం; ~ое настрое́ние ఉల్లాసం 2. (*вызывающий радость*) ఆనందదాయకమైన, సంతోషదాయకమైన; ~ое изве́стие శుభవార్త, ఆనందదాయకమైన వార్త

ра́дост||ь *ж* 1. సంతోషం, పరమానందం, ఆనందపారవశ్యం; доставля́ть ~ь кому́-л. ఒకరికి సంతోషం కలిగించు (కలగచేయు); вне себя́ от ~и ఆనందపరవశమై; с ~ью సంతోషంతో 2. (*то, что вызывает чувство радости*) సంతోషం, ఆనందం; ~и жи́зни జీవిత సుఖాలు సంతోషాలు; кака́я ~ь! ఓయ్, ఎంత (ఎలాంటి) ఆనందం! ◇ моя́ ~ь! నా బంగారు తల్లీ!; на ~ях *разг.* ఆనందాతిరేకంలో; с како́й ~и? *разг.* దేనికి? ఎందుకు?

ра́дуга *ж* ఇంద్రధనుస్సు, హరివిల్లు

ра́дужн||ый 1. సప్తవర్ణ, రంగురంగుల 2. *перен.* ఆశాపూరితమైన; ~ые наде́жды ఆశాపూరితమైన ఆకాంక్షలు; в ~ом настрое́нии ఉత్సాహవంతంగా

раду́шие *с* సహృదయత, అభిమానం

раду́шный హృదయపూర్వకమైన, మనఃపూర్వకమైన, హార్దిక; ~ приём హృదయపూర్వకమైన (హార్దిక) స్వాగతం

раз I *м* 1. సారి, మారు; ~ в день రోజుకు ఒక సారి; не́сколько ~ కొన్ని సార్లు (మార్లు); оди́н ~ ఒక్క సారి; в пе́рвый ~ మొదటి సారి, మొట్టమొదట; в про́шлый ~ పోయిన సారి 2. *нескл.* (*при счёте*) ఒకటి; ~, два, три ఒకటి, రెండు, మూడు ◇ ~ [и] навсегда́ *разг.* ఆఖరి సారిగా [చెబుతున్నాను]; в са́мый ~ *разг.* а) (*вовремя*) సకాలంగా б) (*впору*) సరిగ్గా [సరిపోవు]

раз II *нареч.* ఒకసారి, ఒకరోజు

раз III *союз. разг.* ఒకవేళ *или передаётся деепр. неопр. ф.*: ~ обеща́л — сде́лай వాగ్దానం చేసినప్పుడు చేయాలి; ~ он не пойдёт, то и я оста́нусь до́ма అతను వెళ్లకపోతే నేనూ వెళ్లను

разба́вить *сов. см.* разбавля́ть

разбавля́ть, разба́вить (*вн.*) పలచన చేయు; ~ водо́й నీళ్లు కలిపి పలచన చేయు

разбаза́ривать, разбаза́рить *разг.* (*вн.*) దుర్వ్యయం (వ్యర్థం) చేయు; ~ иму́щество ఆస్తిని దుర్వ్యయం చేయు

разбаза́рить *сов. см.* разбаза́ривать

разба́лтывать I, разболта́ть *разг.* (*вн.*) 1. (*размешивать*) కలుపు, కలిపివేయు 2. (*ослаблять, расшатывать*) వదులుచేయు

разба́лтывать II, разболта́ть *разг.* (*вн.*; *разглашать*) వాగు, చాటు

разба́лтываться, разболта́ться *разг.* 1. (*размешиваться*) కలిసిపోవు 2. (*о винте, болте и т. п.*) వదులగు; ఊగి (అల్లల్లాడి) పోవు (*о машине*) 3. *перен.* చెయ్యి జారిపోవు

разбе́г *м* పరుగు; ~ при взлёте *ав.* టేక్ ఆఫ్, రన్; пры́гать с ~а పరుగెత్తి గెంతు వేయు

разбега́ться, разбежа́ться 1. (*в разные стороны*) చిందరవందరగా (చెల్లాచెదురుగా) పరుగెత్తు; ~ по свои́м места́м తమతమ (వారివారి) చోట్లకు పరుగెత్తు 2. (*брать разбег*) పరుగున వెళ్లు ◇ у него́ глаза́ разбежа́лись *разг.* అతని కళ్లు చెదిరిపోయాయి

разбежа́ться *сов. см.* разбега́ться

разбереди́ть *сов. см.* береди́ть

разбива́ть, разби́ть (*вн.*) 1. (*раскалывать*) పగలగొట్టు, [ముక్కలుగా] విరగ్గొట్టు 2. (*повреждать*) బద్దలుచేయు, బద్దలగు, (కు) దెబ్బ తగులు, దెబ్బ తిను; он разби́л го́лову అతని తలకు దెబ్బ తగిలింది 3. (*разделять на части*) విభజించు, భాగాలుగా విడగొట్టు 4. (*побеждать*) ఓడించు, చిత్తుచేయు, మట్టికరిపించు; ~ на́голову తుత్తునియలు చేయు; ~ чьи́-л. до́воды *перен.* ఒకరి వాదనలను చిత్తుచేయు 5. *перен.* (*расстраивать*) భగ్నం (ఛిన్నాభిన్నం, చిత్తు) చేయు; ~ чьи́-л. пла́ны ఒకరి పథకాలను భగ్నం (ఛిన్నాభిన్నం, చిత్తు) చేయు; ~ чьи́-л. наде́жды ఒకరి ఆశలు భగ్నంచేయు 6. (*устраивать*) వేయు; ~ ла́герь శిబిరం వేయు; ~ пала́тку డేరా వేయు; ~ сад తోట వేయు ◇ его́ разби́л парали́ч అతనికి పక్షవాతం వచ్చింది

разбива́ться, разби́ться 1. విరిగిపోవు, బద్దలు అగు; самолёт разби́лся విమానం కూలి బద్దలైపోయింది 2. (*разделяться*) విభజింపబడు; ~ на отря́ды దళాలుగా విభజింపబడు 3. (*ушибаться*) దెబ్బ తిను, గాయపడు; он упа́л и разби́лся అతను పడి దెబ్బ తిన్నాడు, అతను పడి గాయపడ్డాడు

разбинтова́ть *сов. см.* разбинто́вывать

разбинто́вывать, разбинтова́ть (*вн.*) కట్టు విప్పు

разбира́тельство *с* విచారణ; суде́бное ~ [కోర్టు] విచారణ

разбира́||ть, разобра́ть (*вн.*) 1. తీసేసుకొను; కొని వేయు, అమ్ముడైపోవు (*раскупать*); все уче́бники в библиоте́ке разобра́ли లైబ్రరీలోని పాఠ్యగ్రంథాలన్నీ తీసేసుకున్నారు; газе́ты бы́стро разобра́ли పత్రికలు త్వరలో అమ్ముడైపోయాయి 2. (*на части*) విడదీయు, విడగొట్టు 3. (*сортировать*) సర్దుకొను; ~ть бума́ги కాగితాలను సర్దుకొను 4. (*рассматривать*) విచారించు 5. *грам.* విశ్లేషించు; ~ть предложе́ние వాక్యాన్ని విశ్లేషించు 6. (*различать*) గ్రహించు, అర్థం చేసుకొను; он не ~л вку́са я́блок ఆపిల్ రుచి గ్రహించలేదు; он не ~л по́черка దస్తూరీ అర్థం చేసుకోలేదు 7. *разг.* (*о чувствах*) నిండు, నిండిపోవు, ఉగ్గబట్టుకొను; его́ ~л смех నవ్వును ఉగ్గబట్టుకొన్నాడు

разбира́ться, разобра́ться 1. *тк. несов.* (*на части*) విడగొట్టబడు, విడదీయబడు 2. *разг.* (*приводить в порядок*) సర్దుకొను 3. *разг.* (в *пр.*; *рассматривать, понимать*) పరిశీలించు, పరిశీలించి అవగాహన (అర్థం) చేసుకొను; ~ в вопро́се సమస్యను పరిశీలించు (పరిశీలించి అర్థం చేసుకొను)

разби́ты||й 1. (*на куски*) పగిలిన 2. (*побеждённый*) ఓడింపబడిన, చిత్తుచేయబడిన 3. *разг.* (*усталый*) అలసిపోయిన, నీరసించిన; чу́вствовать себя́ ~м నీరసంగా ఉండు, అలసిపోవు

разби́ть(ся) *сов. см.* разбива́ть(ся)

разбогате́ть *сов. см.* богате́ть

разбо́й *м* దోపిడి, దారిదోపిడి, కొల్ల

разбо́йник *м* దారిదోపిడిగాడు, దోపిడిదొంగ, బందిపోటు

разбо́йнич||ий బందిపోటు దొంగల; ~ья ша́йка బందిపోటు దొంగల ముఠా

разболта́ть I, II *сов. см.* разба́лтывать I, II

разболта́ться *сов. см.* разба́лтываться

разбомби́ть *сов.* (*вн.*) బాంబులు వేసి ధ్వంసంచేయు

разбо́р *м* 1. (*рассмотрение*) విచారణ 2. *грам.* విశ్లేషణ 3. (*выбор*): без ~а విచక్షణా రహితంగా, విచక్షణ లేకుండా; брать без ~у విచక్షణా రహితంగా (విచక్షణ లేకుండా) తీసుకొను ◇ прийти́ к ша́почному ~у *разг.* ≅ విందు అయిపోయాక వచ్చు

разбо́рка *ж* 1. (*на части*) విడగొట్టడం, విడదీయడం 2. (*сортировка*) సార్టింగ్

разбо́рный విడగొట్టగలిగే

разбо́рчивый 1. (*чёткий*) స్పష్టమైన 2. (*требовательный*) వంకలుపెట్టే; ~ покупа́тель వంకలు పెట్టే కొనుగోలుదారు

разбра́сывать, разброса́ть (*вн.*) చిందరవందరగా (చెల్లాచెదరుగా) పారవేయు

разбреда́ться, разбрести́сь చెదిరిపోవు

разбрести́сь *сов. см.* разбреда́ться

разбро́санн||ый 1. చిందరవందరగా వున్న 2. *разг.* (*беспорядочный*) అసంగతమైన; ~е мы́сли అసంగతమైన ఆలోచనలు

разброса́ть *сов. см.* разбра́сывать

разбры́згать *сов. см.* разбры́згивать

разбры́згивать, разбры́згать (*вн.*) చల్లు, చిం కరించు

разбуди́ть *сов. см.* буди́ть 1

разбуха́ть, разбу́хнуть ఉబ్బు, ఉబ్బిపోవు

разбу́хнуть *сов. см.* разбуха́ть

разбушева́ться *сов.* 1. (*о буре, шторме*) [తుపాను] చెలరేగు, [సముద్రం] ఉప్పొంగు 2. *разг.* (*о человеке*) కోపోద్రిక్తుడగు, కోపంతో రెచ్చిపోవు

разва́ливать, развали́ть (*вн.*) 1. (*разрушать*) కూల్చు, కూల్చివేయు 2. (*приводить в упадок*) అస్తవ్యస్తం చేయు (చేసివేయు), ఖరాబుచేయు; ~ эконо́мику ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేయు; ~ рабо́ту పనిని ఖరాబుచేయు

разва́ливаться, развали́ться 1. (*рушиться*) కూలిపోవు, శిథిలాలగు 2. (*приходить в упадок*) [పని] ఖరాబు అగు 3. *разг.* (*сидеть развалясь*) కాళ్ళు పారజాపి చేర్లబడి కూర్చొను

разва́лины *мн.* (*ед.* разва́лина *ж*) శిథిలాలు

развали́ть(ся) *сов. см.* разва́ливать(ся)

разва́ривать, развари́ть (*вн.*) మెత్తగా (బాగా) ఉడకబెట్టు

разва́риваться, развари́ться మెత్తగా (బాగా) ఉడికిపోవు

развари́ть(ся) *сов. см.* разва́ривать(ся)

ра́зве *частица в разн. знач. не переводится:* ~ он уже́ прие́хал? అతను అప్పుడే వచ్చాడా?; ~ э́то необходи́мо? ఇదంతా తప్పనిసరా?; ~ сходи́ть в кино́? సినిమాకు పోతే బాగుంటుందేమో?; ~ съе́здить туда́ за́втра? రేపు అక్కడికి వెళ్తానేమో?; сего́дня не приду́, ~ за́втра ఈవేళ రాను, రేపు రావచ్చు; приду́т все, кро́ме ~ сосе́да అందరూ వస్తారు, కాని నా పక్కింటివాడు రాకపోవచ్చు

развева́||ть *несов.* (*вн.*) రెపరెపలాడించు; ве́тер ~ет знамёна గాలి జెండాలను రెపరెపలాడిస్తుంది

развева́||ться *несов.* రెపరెపలాడు; ~ются знамёна జెండాలు రెపరెపలాడుతున్నాయి

разве́дать *сов. см.* разве́дывать

разведе́ние *с* 1. (*выращивание*) పెంపకం, ప్రజననం 2. (*костра, огня*) మంట చేయడం 3. (*моста*) [వంతెనను] తెరవడం, ఎత్తడం

разведённый 1. (*о супругах*) విడాకులు తీసుకున్న 2. *разг. в знач. сущ. м* విడాకులు తీసుకున్నవాడు

разве́дка *ж* 1. *геол.* అన్వేషణ కార్యక్రమాలు; ~ не́фти నూనె అన్వేషణ కార్యక్రమాలు 2. (*сбор сведе́ний о противнике*) వేగుపని; боева́я ~ సైనిక వేగుపని 3. (*войсковая группа*) వేగు దళం 4. (*организация*) గూఢచారి సంస్థ

разве́дчик *м* 1. (*работник разведки*) గూఢచారి 2. *геол.* అన్వేషకుడు

разве́дывательн||ый 1. వేగు; ~ый полёт వేగు విమానయానం; ~ая слу́жба గూఢచారి శాఖ 2. *геол.* అన్వేషణ; ~ая па́ртия అన్వేషణ బృందం

разве́дывать, разве́дать (*вн.*) 1. *разг.* (о *пр.*; *узнавать*) (గురించి) కనుక్కొను 2. (*полезные ископаемые*) అన్వేషించు 3. (*сведения о противнике*) (శత్రువు గురించి) సమాచారం సేకరించు

развезти́ *сов. см.* развози́ть

разве́ивать, разве́ять (*вн.*) 1. చెదరగొట్టు; ~ дым పొగని చెదరగొట్టు 2. *перен.* పోగొట్టు; ~ миф భ్రమ బద్దలుకొట్టు; ~ печа́ль విచారాన్ని పోగొట్టు

разве́иваться, разве́яться 1. చెదిరిపోవు; облака́ разве́ялись మేఘాలు చెదిరిపోయాయి 2. *перен.* అదృశ్యమగు, మటుమాయమగు; все его́ стра́хи разве́ялись అతని భయాలన్నీ మటుమాయమయాయి

развенча́ть *сов. см.* разве́нчивать

разве́нчивать, развенча́ть (*вн.*) [పేరు] భ్రష్టు పట్టించు, అపఖ్యాతి పాల్జేయు; ~ знамени́тость ప్రసిద్ధ వ్యక్తి పేరును అపఖ్యాతి పాల్జేయు

развёрнут||ый 1. విపులీకరింపబడిన; ~ая резолю́ция విపులీకరింపబడిన తీర్మానం 2.: ~ый строй *воен.* బారు

разверну́ть(ся) *сов. см.* развёртывать(ся)

развёрстка *ж* కేటాయింపు; продово́льственная ~ ఆహార పదార్థాలపై పన్ను

развёртывание *с* 1. (*чего-л. свёрнутого*) విప్పడం, పరచ[వ]డం 2. *воен.* బారులు తీరడం 3. *перен.* (*развитие*) విస్తరింపజేయడం, అభివృద్ధి చేయడం, విస్తరణ; ~ жили́щного строи́тельства గృహ నిర్మాణ కృషి విస్తరణ; ~ социалисти́ческого соревнова́ния సోషలిస్టు పోటీని విస్తరింపజేయడం

развёртывать, разверну́ть (*вн.*) 1. విప్పు (*свёрток*); పరచు (*ковёр*) 2. *воен.* [సైనిక] బారు తీర్చు; ~ строй సైనికులను బారు తీర్చు; ~ полк రెజిమెం

టును బారు తీరు 3. *перен.* (*развивать*) పెంచు, విస్తరింపజేయు, విస్తృతం చేయు; шире ~ социалистическое соревнование సోషలిస్టు పోటీని విస్తృతంచేయు (విస్తరింపజేయు); ~ строительство నిర్మాణం అభివృద్ధి చేయు 4. (*поворачивать*) మళ్లించు; ~ самолёт విమానాన్ని మళ్లించు 5. (*организовывать*) ఏర్పాటు చేయు, నెలకొల్పు; ~ палаточный городок బిడారుల శిబిరం ఏర్పాటు చేయు; ~ торговлю книгами పుస్తకాల విక్రయం ఏర్పాటు చేయు

развёртываться, развернуться 1. (*о скатанном, сложенном*) విప్పబడు 2. *воен.* బారు తీరు 3. *перен.* (*развиваться*) అభివృద్ధి అగు, బయల్పడు; **его способности развернулись в полной мере** అతని శక్తిసామర్థ్యాలు సంపూర్ణంగా బయల్పడ్డాయి 4. (*делать поворот*) మళ్లు

развеселить *сов. см.* **веселить**

развеселиться *сов.* ఉల్లాసపడు, ఆనందపడు

развесистый కొమ్మలు విస్తరిస్తున్న

развесить I, II *сов. см.* развешивать I, II

развести(сь) *сов. см.* разводить(ся)

разветвиться *сов. см.* разветвляться

разветвление *с* (*дороги и т. п.*) [దారి] చీలడం

разветвляться, разветвиться 1. రెమ్మలు వేయు, కొమ్మలు విస్తరించు 2. *перен.* చీలిపోవు; дорога разветвилась దారి చీలిపోయింది

развешать *сов. см.* развешивать II

развешивать I, развесить (*вн.*; *на весах*) తూకంవేయు, తూచు

развешивать II, развесить, развешать (*вн.*; *по разным местам*) [వేరు వేరు స్థలాల్లో] వేలాడ గట్టు (దీయు); ~ бельё బట్టలు ఆరవేయు

развеять(ся) *сов. см.* развеивать(ся)

развивать, развить (*вн.*) 1. అభివృద్ధి చేయు, పెంచు, పెంపొందించు; ~ память జ్ఞాపక శక్తిని పెంచు; ~ промышленность పరిశ్రమను అభివృద్ధి చేయు 2. (*раскручивать*) మెలికలు విడదీయు ◇ ~ большую скорость వేగాన్ని బాగా పెంచు

развива||ться, развиться 1. అభివృద్ధి పొందు (చెందు); промышленность ~ется పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి 2. (*раскручиваться*) విప్పబడు

развилка *ж разг.*: ~ дерева పంగ దారి; ~ дороги దారి చీలడం

развинтить *сов. см.* развинчивать

развинчивать, развинтить (*вн.*) వూడదీయు

развитие *с в разн. знач.* అభివృద్ధి, వికాసం; ~ ребёнка పిల్ల పెరుగుదల; ~ промышленности పరిశ్రమ అభివృద్ధి; ~ событий పరిణామాలు; физическое ~ మానసిక, శారీరక వికాసం

развит||ой 1. అభివృద్ధి చెందిన, పురోగామి; ~ые страны పురోగామి దేశాలు 2. (*просвещённый*) సంస్కారవంతమైన

развить(ся) *сов. см.* развивать(ся)

развлекать, развлечь (*вн.*) 1. వినోదపరచు; ~ гостей అతిథులను వినోదపరచు 2. (*отвлекать от мыслей*) [దృష్టిని] మళ్లించు

развлекаться, развлечься 1. వినోదించు, ఉల్లాసంగా (సరదాగా) గడుపు, ఖుషీగా గడుపు 2. (*отвлекаться*) [దృష్టి] మళ్లించుకొను

развлечени||е *с* వినోదం, తమాషా, విలాసాలు; для ~я తమాషాకోసం

развлечь(ся) *сов. см.* развлекать(ся)

развод *м* విడాకులు; давать ~ విడాకులకు సమ్మతించు; получать ~ విడాకులు తీసుకొను

разводить I, развести (*вн.*) 1. దింపు, దిగబెట్టు, తీసుకెళ్లు; ~ детей по домам పిల్లలను వారివారి ఇళ్ల దగ్గర దింపు (దిగబెట్టు), పిల్లలను ఇంటింటికీ తీసుకెళ్లు 2. (*разъединять кого-л.*) వేరుచేయు, విడదీయు; судьба развела их జీవితం వాళ్లని వేరుచేసింది (విడదీసింది) 3. (*расторгать брак*) వివాహం రద్దుచేయు 4. (*направлять части чего-л. в разные стороны*) విడదీయు; ~ ветки కొమ్మలను విడదీయు 5. (*растворять*) పల్చన చేయు; ~ краску తైలవర్ణాన్ని పల్చన చేయు 6. (*выращивать*) పెంచు 7.: ~ огонь నిప్పు రాజపెట్టు ◇ ~ руками చేతులు పారజాపు (తేల వేయు)

разводиться, развестись 1. (с *тв.*; *расторгать брак*) (నుంచి) విడాకులు తీసుకొను 2. (*расплодиться*) పెంచబడు

разводной: ~ мост డ్రా బ్రిడ్జి, తెరచుకునే (పైకి లేచే) వంతెన; ~ [гаечный] ключ ఎడ్జస్టబుల్ స్పానర్

развозить, развезти (*вн.*) [వారివారి స్థలాలకు] తీసుకెళ్లు, [వారివారి స్థలాల దగ్గర] దింపు; ~ товары సరుకులు అందజేయు ◇ дорогу развезло రోడ్డు బురద బురద అయింది

разволноваться *сов.* ఆందోళన (ఉద్రేక, కలవర) పడు, కలతచెందు

разворовать *сов. см.* разворовывать

разворо́вывать, разворова́ть *разг.* (*вн.*) తరలించి వేయు

разворошить *сов. см.* ворошить

развра́т *м* దుర్నడత, దుశ్శీలం, కాముకత్వం

разврати́ть(ся) *сов. см.* развраща́ть(ся)

развра́тник *м* దుశ్శీలుడు, కాముకుడు

развра́тница *ж* దుశ్శీలవతి, కాముకి

развра́тничать *несов.* దుశ్శీలుడుగా వ్యవహరించు

развра́тный దుశ్శీల, కాముక

развраща́ть, разврати́ть (*вн.*) పాడుచేయు, భ్రష్టంచేయు

развраща́ться, разврати́ться చెడిపోవు, పాడైపోవు, భ్రష్టుడగు

развяза́ть(ся) *сов. см.* развя́зывать(ся)

развя́зк||а *ж* పరిష్కారం; де́ло идёт к ~е వ్యవహారం ఓ కొలిక్కి వస్తోంది

развя́зный అతి చనువు; ~ тон అతి చనువు **ధోరణి**

развя́зывать, развяза́ть (*вн.*) విప్పు; ~ у́зел ముడి విప్పు ◇ ~ войну́ యుద్ధం ప్రారంభించు

развя́зываться, развяза́ться వూడిపోవు; шнуро́к развяза́лся బూటులేసు వూడిపోయింది

разгада́ть *сов. см.* разга́дывать

разга́дка *ж* 1. (*действие*) విప్పడం 2. (*решение загадки*) పరిష్కారం

разга́дывать, разгада́ть (*вн.*) 1. (*отгадывать*) [పొడుపు కథ] విప్పు 2. (*понимать, уяснять*) గ్రహించు, అర్థంచేసుకొను

разга́р *м*: ле́то в по́лном ~е వేసవి నట్టనడిమిలో వుంది; рабо́та в по́лном ~е పని జోరుగా సాగుతోంది; в ~е борьбы́ పోరాటం ముమ్మరంగా ఉన్నప్పుడు; в ~е спо́ра తగాదా మధ్యలో

разгиба́||ть, разогну́ть (*вн.*) నిటారుగా వుంచు (చేయు), నిగుడదీయు; ~ть спи́ну వీపు నిటారుగా చేయు, వీపు నిగుడదీయు ◇ не ~я спины́ నడుం వాల్చకుండా (విరుచుకుని)

разгиба́ться, разогну́ться నిటారుగా నిలబడు (కూర్చొను)

разглаго́льствовать *несов. разг.* (о *пр.*) (గురించి) ఉపన్యాసం దంచు, నిర్విరామంగా మాట్లాడు, సాగదీసి మరీ వర్ణించి చెప్పు

разгла́дить(ся) *сов. см.* разгла́живать(ся)

разгла́живать, разгла́дить (*вн.*) 1. సాపు చేయు; ~ морщи́ны ముడుతలు సాపు చేయు 2. (*утюгом*) ఇస్త్రీ చేయు

разгла́||живаться, разгла́диться సాపు అగు; морщи́ны на его́ лбу ~дились అతని నుదుటిమీది ముడుతలు సాఫయ్యాయి (సర్దుకున్నాయి)

разгласи́ть *сов. см.* разглаша́ть

разглаша́ть, разгласи́ть 1. (*вн.*) బయటపెట్టు, వెల్లడించు; ~ та́йну రహస్యం బయటపెట్టు 2. (о *пр.*; *объявлять*) ప్రకటించు, చాటు

разглаше́ние *с* బయటపెట్టడం, వెల్లడి; ~ вое́нной та́йны సైనిక రహస్యం వెల్లడి చేయడం (బయట పెట్టడం)

разгляде́ть *сов. см.* разгля́дывать

разгля́дывать *несов.* (*вн.*) పరీక్షించు, పరిశీలించు; ~ со всех сторо́н అన్ని పక్కలనుంచీ పరిశీలించు

разгне́вать *сов.* (*вн.*) (కి) కోపం తెప్పించు

разгне́ваться *сов.* ఆగ్రహపడు, కోపపడు, కోపగించు

разгова́ривать *несов.* (с *тв.*) (తో) మాట్లాడు; ~ по-ру́сски రష్యన్‌లో మాట్లాడు; дово́льно ~! నోర్మూయ్!; не хочу́ с ва́ми ~ మీతో నేను మాట్లాడను

разгово́р *м* 1. సంభాషణ; ~ по телефо́ну టెలిఫోన్‌లో (టెలిఫోన్‌పై) సంభాషణ; завя́зывать ~ సంభాషణలోకి దిగు 2.: ~ы *мн. разг.* (*слухи, молва*) పుకారు ◇ без ли́шних ~ов బదులు చెప్పకుండా; без ~ов!, никаки́х ~ов! నోరు మూసుకుని చెయ్యి!; дово́льно ~ов! మాటలు చాలు!; ఇంక మాటలు కట్టిపెట్టు!

разгово́рный వ్యావహారిక, వాడుక; ~ язы́к వ్యావహారిక (వాడుక) భాష

разгово́рчивый మాటకారి

разго́н *м* 1. చెదరగొట్టడం; ~ демонстра́ции ప్రదర్శన చెదరగొట్టడం 2. *см.* разбе́г

разгоня́ть, разогна́ть (*вн.*) 1. చెదరగొట్టు; ~ толпу́ జనాన్ని చెదరగొట్టు; ~ ту́чи మేఘాలను చెదరగొట్టు 2. *перен.* పోగొట్టు; ~ тоску́ వ్యాకులత పోగొట్టు 3. (*ускорять ход*) వేగం పెంచు; ~ автомоби́ль కారు వేగం పెంచు

разгоня́ться, разогна́ться పూర్తి వేగం పుంజుకొను; ~ на велосипе́де సైకిల్ పూర్తి (అతి) వేగంగా తొక్కు

разгора́живать, разгороди́ть (*вн.*) విభజించు; ~ ко́мнату గది మధ్య గోడ (తడిక) అడ్డం పెట్టు

разгора́||ться, разгоре́ться 1. మండు, రగులుకొను, జ్వలించు; ого́нь ~ется నిప్పు రగులుకుంటున్నది; 2. *перен.* చెలరేగు; спор ~ется వివాదం చెలరేగుతోంది

разгоре́ться *сов. см.* разгора́ться

разгороди́ть *сов. см.* разгора́живать

разгорячи́ть *сов. см.* горячи́ть

разгорячи́ться *сов.* **1.** *см.* горячи́ться **2.** (*почувствовать возбуждение, жар*) ఒళ్లు వెచ్చపడు; он разгорячи́лся от ходьбы́ నడిచి వెళ్లినమూలంగా ఒళ్లు వెచ్చబడింది

разгра́бить *сов.* (*вн.*) కొల్లగొట్టు

разграниче́ние *с* **1.** (*размежевание*) వేరుచేయడం, హద్దులు పెట్టడం **2.** (*понятий*) వ్యత్యాసం (తేడా) చూడడం

разграни́чивать, разграни́чить (*вн.*) **1.** (*размежёвывать*) వేరుచేయు, హద్దులు పెట్టు **2.** (*понятия*) వ్యత్యాసం (తేడా) చూచు (చూపించు)

разграни́чить *сов. см.* разграни́чивать

разграфи́ть *сов. см.* разграфля́ть

разграфля́ть, разграфи́ть (*вн.*) రూళ్లు వేయు (గీయు)

разгреба́ть, разгрести́ (*вн.*) విడదీయు; కెలుకు (*руками*); ~ снег మంచు కుప్పను విడదీయు (కెలుకు); ~ стог се́на గడ్డిమోపు విడదీయు

разгрести́ *сов. см.* разгреба́ть

разгро́м *м* **1.** (*поражение*) ఘోర పరాజయం **2.** (*разорение*) [వి]నాశనం, కొల్ల; ~ го́рода పట్టణ నాశనం (కొల్ల) **3.** *разг.* (*беспорядок*) నానాకంగాళీగా ఉండడం, చిందరవందర అవడం; в ко́мнате по́лный ~ గదంతా నానాకంగాళీగా వుంది, గది మొత్తం చిందరవందర అయింది

разгроми́ть *сов. см.* громи́ть

разгружа́ть, разгрузи́ть (*вн.*) దింపు, దిగుమతి చేయు, అన్‌లోడ్ చేయు; ~ ве́щи సామాన్లు దింపు; ~ кора́бль ఓడనుంచి సరుకులు దింపి ఖాళీచేయు

разгружа́ться, разгрузи́ться [సరుకులు] దించుకొను

разгрузи́ть(ся) *сов. см.* разгружа́ть(ся)

разгру́зка *ж* [సామానులు, సరుకులు] దింపడం, అన్‌లోడింగు

разгрыза́ть, разгры́зть (*вн.*) కొరికి పగలగొట్టు

разгры́зть *сов. см.* разгрыза́ть

разгу́л *м* **1.** (*кутёж*) విచ్చలవిడి వ్యవహారం, స్వైర ప్రవర్తన **2.** (*безудержное проявление чего-л.*) విచ్చలవిడిగా (యథేచ్ఛగా) స్వైరవిహారం; ~ реа́кции ప్రగతి వ్యతిరేకత విచ్చలవిడి స్వైరవిహారం

разгу́ливать *несов. разг.* యథేచ్ఛగా (పనీపాటా లేకుండా) తిరుగు

разгу́ливаться, разгуля́ться **1.** (*о ветре, волнах и т. п.*) విజృంభించు, జోరగు; ве́тер разгуля́лся గాలి విజృంభించింది (జోరైంది) **2.** (*не хотеть спать*) నిద్ర చెడిపోవు (పాడగు); ребёнок разгуля́лся బిడ్డ నిద్ర చెడిపోయింది **3.** (*о погоде*) తేట (తేలిక) పడు; день разгуля́лся రోజు (వాతావరణం) మెరుగుపడింది (మెరుగైంది)

разгуля́ться *сов. см.* разгу́ливаться

раздава́ть, разда́ть (*вн.*) పంచి[పెట్టి] వేయు, ఇచ్చివేయు

раздава́ться I, разда́ться (*о звуке*) వినిపించు

раздава́ться II, разда́ться **1.** (*расступаться*) దారి యిచ్చు (చేయు) **2.** *разг.* (*расширяться*) వదులగు, వదులైపోవు; он разда́лся в плеча́х అతని భుజాలు వెడల్పయాయి **3.** *разг.* (*толстеть*) లావెక్కు, బరువెక్కు; ~ в та́лии కడుపు సాగు (పెరుగు)

раздави́||ть *сов.* (*вн.*) నలగగొట్టు నలిపివేయు; маши́на ~ла соба́ку కారు కుక్కని నలిపేసింది

разда́ть *сов. см.* раздава́ть

разда́ться I, II *сов. см.* раздава́ться I, II

разда́ча *ж* పంపకం, పంపిణీ

раздва́ивать, раздвои́ть (*вн.*) రెండుగా విభజించు (చీల్చు)

раздва́иваться, раздвои́ться రెండుగా చీలిపోవు (విడిపోవు)

раздвига́ть, раздви́нуть (*вн.*) [పక్కకు] జరుపు, లాగు, విడదీయు; ~ за́навес తెర [రెండు వైపులా] విడదీయు; ~ стол టేబుల్ లాగి పొడుగుచేయు

раздвига́||ться, раздви́нуться జరపబడు, లాగబడు; за́навес ~ется తెర ఇటు అటు లాగబడుతుంది

раздви́нуть(ся) *сов. см.* раздвига́ть(ся)

раздвои́ть(ся) *сов. см.* раздва́ивать(ся)

раздева́лка *ж разг.* క్లోక్ రూమ్

раздева́ть, разде́ть (*вн.*) బట్టలు విప్పు (తీయు)

раздева́ться, разде́ться బట్టలు విప్పు[కొను], తీసుకొను

разде́л *м* **1.** (*действие*) విభజన, పంపకం **2.** (*в книге, тексте*) భాగం

разде́лать(ся) *сов. см.* разде́лывать(ся)

разделе́ние *с* విభజన; ~ труда́ శ్రమ విభజన

раздели́тельный వేరుచేసే, విభజించే; ~ знак విభజించే గుర్తు ◇ ~ сою́з *грам.* వికల్పకావ్యయం

разделить *сов. см.* разделять *и* делить

разделиться *сов. см.* разделяться *и* делиться 1 *и* 3

разделывать, разделать (*вн.*) 1. (*тушу*) కోయు 2. *разг.* (*избивать*) బాదు

разделываться, разделаться (с *тв.*) 1. *переводится перфектным деепр. смыслового гл.* + వేయు; ~ с долгами అప్పులు చెల్లించివేయు; ~ с работой పని ముగించివేయు 2. (*расправляться*) ఒకరి పని పట్టు

раздельн||ый 1. వేరే; ~ое жительство వేర్వేరు నివాసాలు 2.: ~ое написание మాటలు విడివిడిగా రాయడం

разделять, разделить (*вн.*) 1. పంచు, పంపిణీ చేయు, విభజించు, భాగించు; ~ на две части రెండు భాగాలుగా విభజించు (చేయు); разделить между пятью учениками ఐదుగురు విద్యార్థులకి పంచు 2. (*разъединять*) విడదీయు, వేరుచేయు 3. (*убеждения*) (తో) ఏకీభవించు, (తో) పాలుపంచుకొను; ~ чьё-л. мнение ఒకరి అభిప్రాయంలో పాలుపంచుకొను, ఒకరి అభిప్రాయంతో ఏకీభవించు 4. *мат.* భాగించు ◇ ~ чью-л. участь ఒకరి అదృష్టంలో పాలుపంచుకొను

разделяться, разделиться 1. విభజింపబడు, విడిపోవు, విడివడు; отряд разделился на две группы దళం రెండు గ్రూపులుగా విభజింపబడింది (విడిపోయింది, విడివడింది) 2. *перен.*: мнения разделились భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి 3. (*прекращать совместную жизнь*) వేరుపోవు, వేరుపడిపోవు; ఆస్తి పంచుకొను (*производить раздел имущества*) 4. *мат.* భాగించబడు; это число разделится на три ఈ సంఖ్య మూడుచేత భాగించబడుతుంది

раздеть(ся) *сов. см.* раздевать(ся)

раздира||ть, разодрать (*вн.*) 1. *разг.* (*разрывать*) చీల్చివేయు, చింపు 2. *перен.* (*разделять*) చీల్చివేయు; классовые противоречия ~ют капиталистическое общество పెట్టుబడిదారీ సమాజం వర్గవైరుధ్యాలవల్ల చీల్చివేయబడుతోంది 3. *перен.* (*терзать*) చీల్చివేయు

раздираться, разодраться *разг.* చింపబడు

раздобывать, раздобыть *разг.* (*вн.*) సమకూర్చుకొను; ~ денег డబ్బు సమకూర్చుకొను

раздобыть *сов. см.* раздобывать

раздолье *с* 1. (*простор*) విస్తారం, వైశాల్యం 2. (*полная свобода*) పూర్తి స్వేచ్ఛ

раздор *м* కలత, కలహం; сеять ~ కలతలు పెట్టు (కలహం) ◇ яблоко ~а కలహానికి మూలం (కారణం)

раздражать, раздражить (*вн.*) చిర్రెత్తించు, చిరాకు పెట్టు; ~ неуместными шутками ఒకరిని అనుచిత జోకులతో చిరాకు పెట్టు; ~ глаза కళ్ళు మండు

раздража||ться, раздражиться 1. చిటపటలాడు, చిర్రుబుర్రులాడు, చికాకు పడు; ~ться из-за пустяков స్వల్ప విషయాలవల్ల చికాకు పడు 2. (*воспаляться*) మండిపడు; глаза ~ются от дыма పొగవల్ల కళ్ళు మండుతాయి

раздражение *с* 1. (*действие*) చికాకు పడటం, చిరాకుపెట్టడం 2. (*досада, злость*) చిరాకు 3. (*воспаление*) మండు, కంపరం

раздражительный ముక్కోపి

раздражить(ся) *сов. см.* раздражать(ся)

раздразнивать, раздразнить (*вн.*) 1. ఏడ్పించు (*человека*); రెచ్చగొట్టు (*животное*) 2. (*возбуждать*) ప్రేరేపించు, రేపు; раздразнить аппетит ఆకలి రేపు (ప్రేరేపించు)

раздразнить *сов. см.* раздразнивать

раздробить(ся) *сов. см.* раздроблять(ся) *и* дробить(ся)

раздроблен||ный 1. (*расколотый*) చీలికలైన, తునాతునకలైన, చిట్లిన; ~ая кость చిట్లిన ఎముక 2. (*расчленённый*) ఛిన్నాభిన్న; ~ое крестьянское хозяйство ఛిన్నాభిన్న రైతుల వ్యవస్థ

раздроблять, раздробить (*вн.*) 1. నలగగొట్టు, చితగ్గొట్టు, చిట్లగొట్టు; ~ кость ఎముకను చిట్లగొట్టు 2. (*расчленять*) ఛిన్నాభిన్నం చేయు

раздробляться, раздробиться 1. (*разбиваться*) నలిగిపోవు 2. (*расчленяться*) ఛిన్నాభిన్నమై పోవు

раздувать, раздуть 1. పూదు, విసురు; ~ огонь మంట పూదు (విసురు) 2. *перен. разг.* (*увеличивать*) మితిమీరి పెంచు; ~ военный бюджет సైనిక బడ్జెట్‌ను మితిమీరి పెంచు

раздуваться, раздуться 1. (*надуваться*) ఉబ్బు 2. (*распухать*) వాచు

раздум||ать *сов.* తన మనస్సు మార్చుకొను; он хотел пойти туда, но ~ал అక్కడికి వెళ్లాలని అనుకున్నాడు, కాని తన మనస్సు మార్చుకున్నాడు

раздумыва||ть *несов.* 1. (*размышлять*) యోచించు, పర్యాలోచించు, తలపోయు; он стоял ~я అతను

ఆలోచనలో మునిగివున్నట్టు నిలబడ్డాడు 2. (*колебаться*) సంకోచించు

раздýмье *с* 1. (*задумчивость*) ధ్యానం, యోచన, పర్యాలోచన, ఆలోచనా మగ్నత 2. (*колебание*) సంకోచం

раздýть(ся) *сов. см.* раздувáть(ся)

разевáть, разúнуть *разг.* (*вн.*): ~ рот నోరంతా తెరుచు; разúнуть рот *перен.* నోరు తెరుచుకొని చూచు

разжáлобить *сов.* (*вн.*) ఒకరిలో జాలి రేకెత్తించు

разжáловать *сов.* (*вн.*) హోదా తగ్గించు (దించు); ~ в солдáты సామాన్య సైనికుడి హోదాకు తగ్గించు (దించు)

разжáть(ся) *сов. см.* разжимáть(ся)

разжевáть *сов. см.* разжёвывать

разжёвывать, разжевáть (*вн.*) 1. నములు, నెమరు వేయు 2. *перен.* నెమరు[వేయు]

разжéчь(ся) *сов. см.* разжигáть(ся)

разжигáть, разжéчь (*вн.*) 1. రగుల్చు, రాజబెట్టు 2. *перен.* రేపు, యెగదోయు, రెచ్చగొట్టు; ~ национáльную рознь జాతీయ తగాదాలను యెగదోయు (రేపు, రెచ్చగొట్టు)

разжигáться, разжéчься 1. రగులుకొను, రాజుకొను; дровá разожглúсь కట్టెలు రాజుకున్నాయి 2. *перен.* రేగు; враждá разожглáсь శత్రుత్వం రేగింది

разжимáть, разжáть (*вн.*) విప్పు, తెరుచు (*кулак*); ఊడదీయు (*пружину*); ~ рýки చేతుల పట్టు విడుచు; не разжимáя губ పెదవులు విప్పకుండా

разжимáться, разжáться విడిపోవు, తెరుచుకొను (*о кулаке*); ఊడిపోవు (*о пружине*)

разжирéть *сов. см.* жирéть

разúнуть *сов. см.* разевáть

разúня *м и ж* పరధ్యానపు మనిషి

разúть I, сразúть (*вн.*; *ударять, поражать*) [నేలపైన] దెబ్బకొట్టు, పడగొట్టు

разú||ть II, *несов. безл. разг.* (*тв.*; *сильно пахнуть*) [ఘాటు వాసన, కంపు, గబ్బు] కొట్టు, వేయు; от негó ~ло винóм అతని దగ్గర సారా కంపు విపరీతంగా కొట్టింది

разлагáть, разложúть (*вн.*) 1. *хим.* విఘటనం చేయు, విడదీయు; ~ вóду на кислорóд и водорóд నీటిని ఆమ్లజని ఉదజనులుగా విఘటనం చేయు 2. *перен.* దుర్బలం చేయు, మనో నిబ్బరం చెడగొట్టు, అవినీతి పాల్జేయు; ~ áрмию протúвника శత్రు సైన్యపు మనో నిబ్బరాన్ని చెడగొట్టు

разлагáться, разложúться 1. *хим.* విడిపోవు, విఘటనమగు 2. (*гнить*) కుళ్ళిపోవు 3. *перен.* నైతికంగా పతనమగు, నైతిక దారుఢ్యం కోల్పోవు

разлáд *м* 1. (*несогласованность*) సమన్వయం లేకపోవడం 2. (*раздор*) కలత, కలహం, తగాదా

разлáдить(ся) *сов. см.* разлáживать(ся)

разлáживать, разлáдить (*вн.*) చెడగొట్టు, పాడు చేయు

разлáживаться, разлáдиться చెడిపోవు, పాడగు

разлáмывать, разломáть (*вн.*) 1. (*на части*) ముక్కలు ముక్కలుగా విరుచు (తుంచు) 2. (*разрушать*) ధ్వంసంచేయు

разлáмыва||ться, разломáться 1. (*на куски*) ముక్కలగు, తుంటలగు 2. *разг.* (*разрушаться*) ధ్వంసమగు ◇ головá ~ется *разг.* తల బద్దలవుతూంది (బద్దలైపోతోంది)

разлéниваться, разленúться బాగా సోమరి అగు

разленúться *сов. см.* разлéниваться

разлет||áться, разлетéться 1. (*улетать*) ఎగిరిపోవు; птúцы ~éлись పక్షులు ఎగిరిపోయాయి 2. *разг.* (*разбиваться*) పగిలిపోవు, పప్పుపప్పు అగు; чáшка ~éлась కప్పు పప్పుపప్పై పోయింది 3. *перен. разг.* అంతరించిపోవు, చెదిరిపోవు; ~áться в прах గాలిలో కలిసిపోవు; надéжды ~éлись ఆశలు చెదిరిపోయాయి

разлетéться *сов. см.* разлетáться

разлúв *м* 1. (*действие*) పోయడం; ~ метáлла по фóрмам కరిగిన లోహం మూసలలో పోయడం 2. (*половодье*) వరద, నది పోటు

разливáть, разлúть (*вн.*) 1. (*проливать*) ఒలకబోయు 2. (*наливать*) పోయు; ~ суп по тарéлкам సూపు పళ్ళేల్లో పోయు ◇ их водóй не разольёшь *разг.* వాళ్ళు ప్రాణ మిత్రులు

разливáться, разлúться 1. (*проливаться*) ఒలికిపోవు 2. (*выходить из берегов*) [గట్లు దాటి] పొంగి పొరలు

разлиновáть *сов. см.* разлинóвывать

разлинóвывать, разлиновáть రూళ్ళు గీయు

разлúть(ся) *сов. см.* разливáть(ся)

различáть, различúть (*вн.*) 1. (*устанавливать различие*) [భేదాన్ని, తేడాను] చూపించు, గమనించు, పేర్కొను, వింగడించు 2. (*распознавать*)

చూచు (*по виду*); విను (*по звуку*); పసిపట్టు (*по запаху*)

различа́ться *несов.* తేడా [కలిగి]వుండు; ~ длино́й పొడవులో తేడా వుండు

разли́чи||е *с* తేడా, అంతరం, విచక్షణ; ~е во взгля́дах అభిప్రాయ భేదం ◇ без ~я విచక్షణ లేకుండా; зна́ки ~я *воен.* హోదా గుర్తులు, హోదాను తెలిపే పట్టీలు

различи́ть *сов. см.* различа́ть

разли́чный 1. (*неодинаковый*) [వి]భిన్న, వేరు 2. (*разнообразный*) వివిధ, రకరకాల

разложе́ние *с* 1. (*на составные части*) విఘటనం 2. (*гниение*) కుళ్లడం 3. *перен.* పతనం, విచ్ఛిత్తి, శిథిలం అవడం; అవినీతి, నైతిక బలం కోల్పోవడం (*моральное*); ~ феода́льного стро́я ఫ్యూడల్ వ్యవస్థ విచ్ఛిత్తి (పతనం)

разложи́ть(ся) *сов. см.* разлага́ть(ся) *и* раскла́дывать(ся)

разлома́ть(ся) *сов. см.* разла́мывать(ся)

разлу́к||а *ж* 1. ఎడబాటు; жить в ~е с ке́м-л. ఒకరినుంచి ఎడబాసి జీవించు 2. (*расставание*) వీడ్కోలు; день ~и వీడ్కోలు రోజు

разлуча́ть, разлучи́ть (*вн.* с *тв.*) (ఒకరిని ఒకరి నుంచి) దూరం (వేరు) చేయు; ~ лю́бящих ప్రేమికులను వేరుచేయు, ప్రేమికులకు ఎడబాటు కల్గించు; ~ дете́й с роди́телямм పిల్లలను తల్లితండ్రులనుంచి వేరుచేయు (దూరంచేయు)

разлуча́ться, разлучи́ться (с *тв.*) (నుంచి) విడిపోవు, వేరగు, యెడబాటు కలుగు

разлучи́ть(ся) *сов. см.* разлуча́ть(ся)

разлюби́ть *сов.* (*вн.*) (పట్ల) ప్రేమ కోల్పోవు (*кого-л.*); ఇష్టం కోల్పోవు (*что-л.*)

разма́зать *сов. см.* разма́зывать

разма́зывать, разма́зать (*вн.*) రాయు, రుద్దు, పులుము; ~ грязь по лицу́ ముఖమంతటికీ బురద రాయు (పులుము)

разма́лывать, размоло́ть (*вн.*) రుబ్బు, నూరు

разма́тывать, размота́ть (*вн.*) విప్పు

разма́х *м* 1. ఊతం; со всего́ ~у ఊతంగా; уда́рить кого́-л. с ~у ఊతంకొద్దీ కొట్టు, సాచి కొట్టు 2. (*расстояние*) రెక్కల విస్తృతి; ~ кры́льев у самолёта విమానం రెక్కల విస్తృతి 3. (*амплитуда*) [కంపన] పరిధి 4. *перен.* విస్తృత స్థాయి, ఉధృతి; ~ движе́ния за мир శాంతి [కోసం] ఉద్యమ ఉధృతి; ~ де́ятельности విస్తృత స్థాయిలో కార్యకలాపాలు; ~ строительства విస్తృత స్థాయి నిర్మాణం

разма́хивать *несов.* (*тв.*) ఊపు, ఝళిపించు; ~ па́лкой కర్ర ఝళిపించు

разма́хиваться, размахну́ться చేయి ఊపు (సాచు); он размахну́лся и уда́рил его́ వాడు చేయి సాచి అతన్ని కొట్టాడు

размахну́ться *сов. см.* разма́хиваться

размежева́ние *с* 1. హద్దులు నిర్ణయించడం 2. *перен.* అభిప్రాయ భేదాలు తేల్చడం

размежева́ть(ся) *сов. см.* размежёвывать(ся)

размежёвывать, размежева́ть (*вн.*) 1. హద్దులు నిర్ణయించు 2. *перен.* అభిప్రాయ భేదాలు తేల్చు

размежёвываться, размежева́ться 1. ఎల్లలు (హద్దులు) నిర్ణయించుకొను (నిర్దేశించుకొను) 2. *перен.* కార్యకలాపాల పరిధి నిర్దేశించుకొను

размельча́ть, размельчи́ть (*вн.*) చూర్ణం చేయు, పొడి చేయు

размельчи́ть *сов. см.* размельча́ть

разме́н *м* 1. మార్చుకోవడం; ~ де́нег డబ్బు చిల్లర మార్చుకోవడం 2. *перен.* దూబరా (దుబారా) చేయడం, వృథా చేసుకోవడం 3. (*жилой площади*) పంచుకొ మార్చు కోవడం

разме́нивать, разменя́ть (*вн.*) 1. మార్చు[కొను]; ~ де́сять рубле́й పది రూబుళ్లు చిల్లర మార్చు[కొను] 2. *перен.* దూబరా చేయు, వృథా చేసుకొను; ~ тала́нт на ме́лочи ప్రతిభ దూబరా చేయు, ప్రతిభను చిల్లర పనులకు వెచ్చించు 3. (*жилую площадь*) పంచుకుని మార్చు

разме́ниваться, разменя́ться *разг.* (*тв.*) 1. మార్చుకొను; ~ пе́шками పరస్పరం బంట్లు చంపుకొను 2. *перен.*: ~ на ме́лочи చిల్లర (స్వల్ప), పనులపై శక్తిసామర్థ్యాలు పాడుచేసుకొను 3. (*разъезжаться, обменяв квартиру*) పంచుకొని మార్చుకొను

разме́нн||ый: ~ая моне́та చిల్లర

разменя́ть(ся) *сов. см.* разме́нивать(ся)

разме́р *м* 1. (*величина*) ప్రమాణం; సైజు (*мерка*); ~ уча́стка కమతపు ప్రమాణం; ~ боти́нок బూట్ల సైజు 2. (*масштаб*) పరిమాణం, ప్రమాణం, స్థాయి; в небольшо́м ~е స్వల్ప (చిన్న) ప్రమాణంలో; в широ́ких ~ах విస్తృత స్థాయిలో 3. (*стихотворный*) ఛందస్సు

разме́ренн||ый: సరిసమానమైన; ~ая похо́дка సరిసమానమైన నడక (అడుగులు)

размéрить *сов. см.* размерять

размерять, размéрить (*вн.*) కొలత వేయు, కొలుచు

размесить *сов. см.* размéшивать I

разместить(ся) *сов. см.* размещáть(ся)

размéтить *сов. см.* размечáть

размéтка *ж* 1. (*действие*) గుర్తులు వేయడం 2. (*метка*) గుర్తు

размечáть, размéтить (*вн.*) గుర్తులు పెట్టు (వేయు)

размешáть *сов. см.* размéшивать II

размéшивать I, размесить (*вн.*) (*тесто, глину*) పిసుకు

размéшивать II, размешáть (*вн.*; *растворять*) కలుపు

размещáть, разместить (*вн.*) 1. ఉంచు, ఉంచి వేయు; ~ товáры సరకులు ఉంచు 2. (*помещать*) వసతి కల్పించు (ఏర్పాటు చేయు), సీటు చూపు; ~ гостéй అతిథులకు వసతి కల్పించు (ఏర్పాటు చేయు); ~ пассажиров ప్రయాణీకులకు చోటు (సీట్లు) చూపు 3. (*распределять*) పంచు, పంపకం (పంపిణీ) చేయు; ~ заём రుణం పంపిణీ చేయు; ~ лотерéйные билéты లాటరీ టికెట్లు పంపకం (పంపిణీ) చేయు; ~ капитáл పెట్టుబడి పెట్టు

размещáться, разместиться సీట్లలో కూర్చొను; ~ в вагóне పెట్టెలో వారివారి సీట్లలో కూర్చొను; ~ в гостинице హోటల్‌లో బస చేయు

разминировать *несов. и сов.* (*вн.*) (నుంచి) మందుపాతరలు తీసివేయు

размину́ться *сов. разг.* (с *тв.*) 1. (*не встретиться*) (ఒకరిని ఒకరు) కలవకపోవు, చూడకుండా దాటిపోవు (దాటివెళ్లు) 2. (*разойтись, не столкнувшись*) [ఒకదాన్ని మరొకటి] దాటు

размножáть, размнóжить (*вн.*) 1. (*документ и т. п.*) (ఎక్కువ) కాపీలు తీయు (తీయించు) 2. *разг.* (*разводить*) పెంచు; ~ крóликов కుందేళ్లను పెంచు

размножáться, размнóжиться 1. (*увеличиваться в количестве*) సంఖ్య వృద్ధి అగు 2. (*о животных*) ఈను 3. *тк. несов. биол.* సంతానం కలుగు; ~ делéнием విభజన ద్వారా సంతానం కలుగు

размножéние *с* 1. (*документов и т. п.*) (ఎక్కువ) కాపీలు చేయడం (చేయించడం) 2. *биол.* సంతానోత్పత్తి

размнóжить(ся) *сов. см.* размножáть(ся) 1

размозжить *сов.* (*вн.*): ~ комý-л. гóлову ఒకరి తల బద్దలుకొట్టు

размóл *м* 1. (*действие*) నూరడం, పొడి చేయడం 2.: мукá крýпного ~а మొరుం (ముతక) పిండి; мукá мéлкого ~а సన్న (మెత్తటి) పిండి

размóлвка *ж* చిన్న జగడం; мéжду ними произошлá ~ వాళ్ల మధ్య చిన్న జగడం జరిగింది

размолóть *сов. см.* размáлывать

размотáть *сов. см.* размáтывать

размывáть, размы́ть (*вн.*) కోసివేయు, కరిగించి వేయు; рекá размы́ла берегá నది గట్లను కోసేసింది (కరిగించివేసింది)

размы́слить *сов. см.* размышлять

размы́ть *сов. см.* размывáть

размышлéни||е *с* పర్యాలోచన, తలపోయడం; нé было врéмени на ~е వెనుక ముందులు చూడడానికి వ్యవధి లేదు; по зрéлом ~и బాగా ఆలోచించిన మీదట; это навóдит на ~е ... అని అనిపిస్తోంది

размышлять, размы́слить (о *пр.*) (గురించి) ధ్యానం చేయు, తలపోయు, ఆలోచించు

размягчáть, размягчить (*вн.*) మెత్తన (మెత్తగా) చేయు, మెత్తబరచు

размягчáться, размягчиться మెత్తన అగు, మెత్తబడు

размягчить(ся) *сов. см.* размягчáть(ся)

разнáшивать, разносить (*вн.*; *обувь*) వదులు చేయు

разнáшиваться, разноситься వదులు అగు

разнести(сь) *сов. см.* разносить(ся) II

разнимáть, разнять (*вн.*) 1. *разг.* (*разъединять*) విడదీయు 2. (*дерущихся*) విడిపించు, విడదీయు

рáзниться *несов.* భేదించు, వేరై ఉండు; ~ в чём-л. దేనిలోనైనా భేదించు

рáзница *ж* తేడా, వ్యత్యాసం; ~ взглядов అభిప్రాయ భేదం; ~ мéжду чéм-л. కీ ... కీ మధ్య తేడా; ~ в ценé ధరలో తేడా; ~ в чём-л. దేనిలోనైనా తేడా

разнобóй *м* సమన్వయ లోపం (రాహిత్యం) (*в работе*); సంగతత్వ లోపం, సంగతత్వం లేకపోవడం (*в правописании*)

разновидность *ж* 1. *биол.* జాతి 2. (*деятельности, явления и т.п.*) వైవిధ్యం

разноглáсие *с* 1. (с *пр.*) భేదం, (లో) అనంగీకారం; ~ во мнéниях అభిప్రాయభేదం 2. (*противоречие*) వైరుధ్యం; ~ в показáниях సాక్ష్యంలో అసంగతత్వం

разнокали́берн||ый 1. *тех.*, *воен.* భిన్నభిన్న (వేర్వేరు) కాలిబర్ 2. *перен.* వేర్వేరు, రకరకాల; ~ая посу́да వేర్వేరు రకాల ప్లేట్లు, గిన్నెలు

разнообра́зи||е *с* వైవిధ్యం, నానాత్వం ◇ для ~я కొంచెం మార్పుకి

разнообра́зн||ый వైవిధ్యంగల, నానా రకాల; ~ая расти́тельность నానా రకాల వృక్షాలు

разноречи́вый వైరుధ్యం గల, పరస్పర విరుద్ధమైన

разноро́дный భిన్నభిన్న[మైన], వేరు రకమైన

разно́с *м* 1. (*доставка*) అందజేయడం 2. *разг.* (*выговор*) మందలింపు, చీవాట్లు

разноси́ть I *сов. см.* разна́шивать

разноси́ть II, разнести́ (*вн.*) 1. (*доставлять*) అందించు, అందజేయు; ~ пи́сьма ఉత్తరాలు అందించు (బట్వాడా చేయు) 2. (*рассеивать*) చెదరగొట్టు; ве́тер разнёс ту́чи గాలి మేఘాలను చెదరగొట్టింది 3. (*распространять среди многих*) వ్యాపింపజేయు; ~ зара́зу అంటు వ్యాధిని వ్యాపింపజేయు; ~ слу́хи పుకార్లు వ్యాపింపజేయు 4. *спец.* (*записывая, разместить*) నోట్ చేసుకొను 5. *разг.* (*разбить, разрушить*) ధ్వంసం చేయు; бу́ря разнесла́ ло́дку в щéпки తుపానువల్ల పడవ ధ్వంసమైంది 6. *разг.* (*разбранить, сделать выговор*) చీవాట్లు పెట్టు 7. *безл. разг.*: щёку разнесло́ [అతని] బుగ్గ వాచింది

разноси́ться I *сов. см.* разна́шиваться

разноси́ться II, разнести́сь 1. (*о слухах и т. п.*) వ్యాపించు 2. (*о звуках*) [మారు] మోగు, ప్రతిధ్వనించు

разно́ска *ж разг.* (*писем и т. п.*) అందించడం, బట్వాడా చేయడం

разносторо́нн||ий 1. బహుముఖ[మైన]; ~яя дéятельность బహుముఖ కార్యకలాపాలు 2. *мат.* విషమ; ~ий треуго́льник విషమ (బాహు) త్రిభుజం

ра́зность *ж* 1. *см.* разли́чие 2. *мат.* భేదం, లబ్ధం

разно́счик *м* చిల్లర వస్తువులను అందజేసేవాడు

разноцве́тный రంగురంగుల

разну́зданный *разг.* (*распущенный*) క్రమశిక్షణా రహిత

ра́зны||й 1. భిన్న; ~е взгля́ды భిన్న అభిప్రాయాలు; они́ ~е лю́ди వాళ్ళు భిన్న ప్రకృతి కలిగిన వ్యక్తులు 2. (*другой*) వేరే; они́ живу́т в ~х ко́мнатах వాళ్ళు వేరేవేరే గదుల్లో నివసిస్తున్నారు 3. (*разнообразный*) రకరకాల, వేర్వేరు; буке́т из ~х цвето́в రకరకాల పువ్వుల గుత్తి; собрали́сь ~е лю́ди రకరకాల జనం పోగయ్యారు 4. *разг.* (*всякие*) లేనిపోని, నానా రకాల, రకరకాల; ~е подозре́ния లేనిపోని అనుమానాలు

разня́ть *сов. см.* разнима́ть

разоблача́ть, разоблачи́ть (*вн.*) బయటపెట్టు, బట్టబయలు చేయు, గుట్టుకడగు; ~ престу́пника నేరస్థుని బయటపెట్టు

разоблаче́ние *с* బయలు పెట్టడం, బయట పెట్టడం

разоблачи́ть *сов. см.* разоблача́ть

разобра́ть *сов. см.* разбира́ть

разобра́ться *сов. см.* разбира́ться 2, 3

разобща́ть, разобщи́ть (*вн.*) వేరు (దూరం) చేయు; విడదీయు (*разъединять что-л.*)

разобще́ние *с* వేరు చేయడం (కావడం)

разобщённый వేరు చేసిన (చేయబడిన)

разобщи́ть *сов. см.* разобща́ть

разогна́ть(ся) *сов. см.* разгоня́ть(ся)

разогну́ть(ся) *сов. см.* разгиба́ть(ся)

разогрева́ть, разогре́ть (*вн.*) వెచ్చపరచు; ~ мото́р ఇంజను (మోటరు) వెచ్చపరచు; ~ обе́д భోజనం వెచ్చపరచు [చేయు]

разогрева́ться, разогре́ться వేడెక్కు

разогре́ть(ся) *сов. см.* разогрева́ть(ся)

разоде́тый *разг.* షోకైన దుస్తులు ధరించే

разоде́ть *сов. разг.* (*вн.*) షోకైన దుస్తులు వేయు

разоде́ться *сов. разг.* షోకైన దుస్తులు వేసుకొను

разодра́ть *сов. см.* раздира́ть 1

разодра́ться *сов. см.* раздира́ться

разозли́ть(ся) *сов. см.* зли́ть(ся)

разойти́сь *сов. см.* расходи́ться

ра́зом *нареч. разг.* 1. ఒక్కుమ్మడిగా; все ~ рассмея́лись అందరూ ఒక్కుమ్మడిగా నవ్వారు 2. (*в один приём*) ఏకబిగిన

разорва́ть *сов. см.* разрыва́ть I

разорва́ться *сов. см.* разрыва́ться

разоре́ние *с* 1. ధ్వంసం చేయడం (*разрушение*); కొల్లగొట్టడం (*разграбление*) 2. (*потеря состояния*) దివాలా, దివాళా, ఆస్తి కోల్పోవడం

разори́тельны||й నష్టకరమైన; ~е тра́ты అధిక ఖర్చులు

разори́ть(ся) *сов. см.* разоря́ть(ся)

разоружа́ть, разоружи́ть (*вн.*) నిరాయుధునిగా చేయు (మనిషిని), నిరాయుధం చేయు (దేశాన్ని)

разоружа́ться, разоружи́ться ఆయుధవిసర్జన చేయు, నిరాయుధుడగు (*о человеке*); నిరాయుధమగు (*о стране*)

разоруже́ние *с* నిరాయుధీకరణ

разоружи́ть(ся) *сов. см.* разоружа́ть(ся)

разоря́ть, разори́ть (*вн.*) 1. కొల్లగొట్టు; ~ пти́чьи гнёзда పక్షుల గూళ్లను ధ్వంసం చేయు 2. (*доводить до нищеты*) దివాలా తీయు

разоря́ться, разори́ться దివాలా ఎత్తు (తీయు), నాశనం అగు, చితికి (చెడి) పోవు

разосла́ть *сов. см.* рассыла́ть

разостла́ть(ся) *сов. см.* расстила́ть(ся)

разочарова́ние *с* ఆశాభంగం

разочаро́ванный ఆశాభంగం చెందిన

разочарова́ть(ся) *сов. см.* разочаро́вывать(ся)

разочаро́вывать, разочарова́ть (*вн.*) ఆశాభంగం కలిగించు

разочаро́вываться, разочарова́ться (в *пр.*) (విషయంలో, పట్ల) ఆశాభంగం చెందు (పొందు, కలుగు); я в нём разочарова́лся నేను అతని విషయంలో ఆశాభంగం చెందాను

разраба́тывать, разрабо́тать (*вн.*) 1. (*землю*) దున్ను, సాగుచేయు 2. (*тщательно готовить*) రూపొందించు, సూచనలు తయారుచేయు; ~ вопро́с సమస్యను పరిశీలించు; ~ ме́тоды పద్ధతులను రూపొందించు 3. (*полезные ископаемые*) ఖనిజ వనరులను సర్వేచేయు (తవ్వు)

разрабо́тать *сов. см.* разраба́тывать

разрабо́тка *ж* 1. (*земли*) దున్నడం, సాగుచేయడం 2. (*вопроса и т. п.*) రూపొందించడం 3. (*эксплуатация месторождения полезных ископаемых*) తవ్వకం 4. (*место добычи полезных ископаемых*) గని, క్షేత్రం

разра́внивать, разровня́ть (*вн.*) చదును (సమం) చేయు

разража́ться, разрази́ться 1. విజృంభించు, ప్రజ్వరిల్లు, భళ్లుమను; разрази́лась гроза́ తుపాను విజృంభించింది; разрази́лась война́ యుద్ధం ప్రజ్వరిల్లింది (ప్రారంభమైంది) 2. *перен.* (*тв.*) ఆరంభించు; ~ слеза́ми ఏడ్వనారంభించు; ~ сме́хом పగలబడి నవ్వనారంభించు

разрази́ться *сов. см.* разража́ться

разраста́ться, разрасти́сь 1. గుబురుగా పెరుగు, విస్తరించు; де́рево разросло́сь చెట్టు [కొమ్మలను] విస్తరించింది; ро́ща разросла́сь తోపు గుబురుగా పెరిగింది 2. *перен.* పెరుగు, విస్తరించు; го́род разро́сся నగరం పెరిగింది; де́ло разросло́сь వ్యాపారం విస్తరించింది (పెరిగింది)

разрасти́сь *сов. см.* разраста́ться

разреди́ть *сов. см.* разрежа́ть

разрежа́ть, разреди́ть (*вн.*) 1. (*лес, рассаду*) కలుపు తీయు, పల్చన చేయు 2. (*воздух*) [ప్రాణ వాయువు] తగ్గించు

разрежённый: ~ во́здух ప్రాణవాయువు తగ్గిన గాలి

разре́з *м* 1. (*порез*) గాయం 2. (*сечение*) సెక్షన్; попере́чный ~ క్రాస్ సెక్షన్; продо́льный ~ అనుదీర్ఘ సెక్షన్ 3. (*на одежде*) చింపు

разре́зать *сов. см.* разреза́ть *и* ре́зать 1

разреза́ть, разре́зать (*вн.*) కోయు

разреша́ть, разреши́ть (*вн.*) 1. (*инф.*) అనుమతించు, అనుమతి ఇవ్వు; ~ гуля́ть షికారు వెళ్లేందుకు అనుమతించు 2. (*исследуя, найти правильный ответ*) పరిష్కరించు; ~ вопро́с సమస్యను పరిష్కరించు 3. (*разъяснять, рассудить*) పరిష్కరించు, సర్దివేయు, సర్దు, తీర్చుకొను; ~ конфли́кт సంఘర్షణను పరిష్కరించు (సర్దు); ~ сомне́ния అనుమానం (సందేహం) తీర్చుకొను ◇ разреши́те войти́ లోపలికి రానిస్తారా?, రావచ్చునా?; разреши́те объяви́ть заседа́ние откры́тым సమావేశాన్ని ప్రారంభించేందుకు అనుమతించండి

разреша́||ться, разреши́ться 1. (*о вопросе, деле*) పరిష్కరింపబడు 2. (*о конфликте*) సర్దుకొను, సర్దివేయబడు, పరిష్కారమగు 3. *тк. несов. безл.* (*быть дозволенным*) అనుమతింపబడు; здесь кури́ть не ~ется ఇక్కడ సిగరెట్లు కాల్చడం నిషిద్ధం (అనుమతింపబడదు)

разреше́ни||е *с* 1. పరిష్కారం (*вопроса*); తీర్చుకోవడం (*сомнения*) 2. (*конфликта*) సర్దుబాటు, పరిష్కారం 3. (*позволение*) అనుమతి, పర్మిషను 4. *разг.* (*документ*) అనుమతి పత్రం ◇ с ва́шего ~я మీరు అనుమతిస్తే

разреши́мый పరిష్కార సాధ్యమైన, సర్దుకొనకలిగే

разреши́ть *сов. см.* разреша́ть

разреши́ться *сов. см.* разреша́ться 1, 2

разровня́ть *сов. см.* разра́внивать

разрóзненн||ый 1. సమన్వయం లేని, చెదురుమదురుగా వున్న; ~ые дéйствия సమన్వయం లేని చర్యలు 2. (*неполный*) విడివిడి, వేర్వేరు; ~ый комплéкт журнáла మేగజైన్ విడి సంచికలు; ~ое собрáние сочинéний సంపుటిలోని విడి గ్రంథాలు

разрóзнивать, разрóзнить (*вн.*) విడదీయు; ~ комплéкт журнáла మేగజైన్ సెట్టు విడదీయు

разрóзнить *сов. см.* разрóзнивать

разрубáть, разрубúть (*вн.*) నరికివేయు, చీల్చివేయు; ~ на чáсти ముక్కలు ముక్కలుగా నరికి (చీల్చి) వేయు

разрубúть *сов. см.* разрубáть

разрýха *ж* అస్తవ్యస్తం, వినాశం; экономúческая ~ ఆర్థిక అస్తవ్యస్తం

разрушáть, разрýшить (*вн.*) 1. ధ్వంసం (నాశనం) చేయు, నశించు; ~ гóрод నగరాన్ని ధ్వంసం చేయు; ~ дом ఇల్లు కూల్చివేయు 2. *перен.* వమ్ము (భగ్నం) చేయు; ~ здорóвье ఆరోగ్యాన్ని నాశనం చేయు; ~ надéжды ఆశలు భగ్నం చేయు; ~ плáны పథకాలు వమ్ము చేయు

разрушáться, разрýшиться 1. ధ్వంసమైపోవు, నాశనమగు, కూలిపోవు; стáрый дом разрýшился పాత ఇల్లు కూలిపోయింది 2. *перен.* వమ్మైపోవు, కూలిపోవు

разрушéни||е *с* ధ్వంసం, నాశనం, వినాశం; ~я, причинённые войнóй యుద్ధం తెచ్చిన వినాశం; пóлное ~е సర్వనాశనం

разрушúтельн||ый వినాశకర[మైన]; ~ый урагáн వినాశకరమైన తుపాను; ~ая сúла వినాశకర[మైన] శక్తి

разрýшить(ся) *сов. см.* разрушáть(ся)

разры́в *м* 1. తెగతెంపులు; ~ дипломатúческих отношéний దౌత్య సంబంధాల తెగతెంపులు 2. (*место отрыва*) తెంపు, తెగిపోయిన చోటు; ~ прóвода తీగ తెగిపోయిన చోటు 3. *перен.* (*отсутствие связи*) అగాధం, అగడ్త; ~ мéжду теóрией и прáктикой సిద్ధాంతానికీ ఆచరణకూ మధ్య అగడ్త

разрывáть I, разорвáть (*вн.*) 1. చింపు, చించి వేయు, తెంపివేయు; ~ письмó ఉత్తరం చించివేయు; ~ цéпи рáбства *перен.* బానిసత్వపు సంకెళ్ల తెంపివేయు (భేదించు) 2. *безл.*: котёл разорвáло బాయిలర్ బద్దలైంది 3. *перен.* (*прекращать*) (తో) తెంచుకొను, తెగతెంపు చేసుకొను; ~ с кéм-л. дипломатúческие отношéния ఒకరితో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకొను

разрывáть II, разры́ть (*вн.*) 1. తవ్వు, తవ్వివేయు (*лопатой*); కెలుకు, కెలికివేయు (*руками*) 2. *разг.* (*приводить в беспорядок*) తలకిందులు చేయు, చిందరవందరగా చేయు; ~ все бумáги కాగితాలన్నీ తలకిందులు చేయు

разрывá||ться, разорвáться 1. తెగిపోవు (*о верёвке*); చినిగి (చిరిగి) పోవు (*о платье*) 2. (*взрываться*) బద్దలైపోవు 3. (*о связях*) తెగిపోవు ◇ не разорвáться же мне నాకేమీ పది చేతులా, పది కాళ్లా లేవు; сéрдце ~ется గుండె అవిసిపోతోంది; хоть разорвúсь! నేను అష్టావధానం, శతావధానం చెయ్యాల్సివస్తోంది!

разрывнóй: ~ снаря́д పగిలే గుండు

разрыдáться *сов.* వెక్కివెక్కి ఏడ్వసాగు

разры́ть *сов. см.* разрывáть II

разрыхлúть *сов. см.* разрыхля́ть

разрыхля́ть, разрыхлúть (*вн.*) [నేల] తిరగవేయు

разря́д I *м* 1. (*род, категория*) రకం 2. (*степень квалификации*) తరగతి; тóкарь шестóго ~а ఆరవ తరగతి టర్నర్

разря́д II *м*: электрúческий ~ *физ.* విద్యుదుత్సర్గం, ఎలెక్ట్రికల్ డిశ్చార్జ్

разрядúть(ся) I, II *сов. см.* разряжáть(ся) I, II

разря́дк||а *ж* 1. *разг.* (*оружия*) [తుపాకి] కాల్చడం 2. *эл.* విద్యుదుత్సర్గం; ~а аккумуля́тора అక్యూములేటర్ విద్యుదుత్సర్గం 3. *перен.* సౌమనస్యం, సడలింపు, ఉపశమనం; ~а междунарóдной напряжённости అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపు (సౌమనస్యం); полúтика ~и సౌమనస్య (ఉద్రిక్తత సడలింపు) విధానం 4. *полигр.* స్పేసింగ్; набрáть заголóвок ~ой శీర్షిక స్పేసింగ్‌తో కంపోజ్‌చేయు

разряжáть I, разрядúть (*вн.*) 1. (*оружие*) [తుపాకి] కాల్చు 2. *эл.* విద్యుదుత్సర్గం చేయు 3. *перен.* సడలించు; ~ атмосфéру ఉద్రిక్తతను సడలించు 4. *полигр.* స్పేసింగ్ చేయు

разряжáть II, разрядúть *разг.* (*вн.*) షోకైన దుస్తులువేయు; ~ детéй పిల్లలకు షోకైన దుస్తులు వేయు

разряжáться I, разрядúться 1. (*об оружии*) [తుపాకి] కాల్చబడు 2. *эл.* వీకైపోవు, అయిపోవు 3. *перен.* తగ్గు, సడలించు

разряжáться II, разрядúться *разг.* షోకైన దుస్తులు వేసుకొను; ~ во всё нóвое కొత్త దుస్తులు వేసుకొను

разубедúть(ся) *сов. см.* разубеждáть(ся)

разубеждáть, разубедúть (*вн.* в *пр.*; *вн.* +

инф.) [దేనినైనా చేయకుండా] దిగదీయు, వెనక్కి లాగు, మనస్సు మార్చు

разубежда́ться, разубеди́ться (в *пр.*) (గురించి) మనస్సు (అభిప్రాయం) మార్చుకొను

разува́ть, разу́ть (*вн.*) ఒకరి బూట్లు తీయు (తీసి వేయు, విప్పు)

разува́ться, разу́ться విప్పు (తీయు)

разуве́рить(ся) *сов. см.* разуверя́ть(ся)

разуверя́ть, разуве́рить (*вн.* в *пр.*) (గురించి, ఒకరి) మనస్సు (అభిప్రాయం) మార్చు

разуверя́ться, разуве́риться (в *пр.*) (మీద) విశ్వాసం కోల్పోవు; он разуве́рился в свои́х друзья́х అతను తన మిత్రులపై విశ్వాసం కోల్పోయాడు

разукра́сить(ся) *сов. см.* разукра́шивать(ся)

разукра́шивать, разукра́сить (*вн.*) అలంకరించు, శృంగారించు, సింగారించు

раскра́шиваться, разукра́ситься అలంకరించుకొను, శృంగారించుకొను

ра́зум *м* వివేచన, హేతుజ్ఞానం ◇ у него́ ум за ~ зашёл *разг.* అతని బుర్ర చెడిపోయింది

разуме́||ться, *несов.*: ~ется а) *в знач. вводн. сл.* నిజమే б) *разг. в знач. утв. частицы* అలాగే, నిస్సందేహంగా

разу́мный 1. (*о человеке*) వివేకవంతుడైన 2. (*о поступке, высказывании*) వివేకవంతమైన

разу́тый వట్టి కాళ్లతో, దిసపాదాలతో

разу́ть(ся) *сов. см.* разува́ть(ся)

разу́чивание *с* నేర్చుకోవడం

разу́чивать, разучи́ть (*вн.*) నేర్చుకొను; ~ роль తన పాత్ర నేర్చుకొను

разучи́ть *сов. см.* разу́чивать

разъеда́ть, разъе́сть (*вн.*) [తుప్పు] పట్టు (*о ржавчине*); తినివేయు (*о кислоте*)

разъедини́ть *сов. см.* разъединя́ть

разъединя́ть, разъедини́ть (*вн.*) 1. (*отсоединять*) విడదీయు 2. (*разлучать*) వేరుచేయు

разъе́зд *м* 1.: ~ы *мн.* (*поездки*) తిరగడం; он всё вре́мя в ~ах అతను ఎప్పుడూ తిరుగుతూ ఉంటాడు 2. *ж.-д.* రైల్వే స్టేషన్, రైల్వే డబుల్ ట్రాక్

разъезжа́||ть *несов.* తిరుగుతూ ఉండు; он постоя́нно ~ет అతను ఎప్పుడూ తిరుగుతూ ఉంటాడు

разъезжа́ться, разъе́хаться 1. (*уезжать*) వెళ్లిపోవు; го́сти разъе́хались అతిథులు వెళ్లిపోయారు 2. (с *тв.* или без доп.; *не сталкиваться, не зацеплять друг друга*) దాటిపోవు; маши́ны с трудо́м разъе́хались на у́зкой доро́ге ఇరుకు రోడ్డులో ఒక కారు మరొకదాన్ని కష్టంమీద దాటింది 3. (с *тв.* или без доп.; *разминуться*) [ఒకరు ఒకరిని] చూడకుండా (కలుసుకోకుండా) దాటిపోవు 4. *разг.* (с *тв.* или без доп.; *переставать жить вместе*) విడిపోవు 5. *разг.* (*расползаться от ветхости*) చీకిపోవు

разъе́сть *сов. см.* разъеда́ть

разъе́хаться *сов. см.* разъезжа́ться

разъярённый కోపఘూర్ణితమైన (*о животном*); కోపఘూర్ణితుడైన (*о человеке*)

разъяри́ть(ся) *сов. см.* разъяря́ть(ся)

разъяря́ть, разъяри́ть (*вн.*) కోపఘూర్ణితుని చేయు (*человека*); కోపఘూర్ణితం చేయు (*животное*)

разъяря́ться, разъяри́ться కోపఘూర్ణితుడగు (*о человеке*); కోపఘూర్ణితమగు (*о животном*)

разъясне́ние *с* 1. (*действие*) విశదపరచడం, స్పష్టం చేయడం 2. (*объяснение*) స్పష్టీకరణ, వివరణ

разъясни́ть(ся) *сов. см.* разъясня́ть(ся)

разъясня́ть, разъясни́ть (*вн.*) (కి) వివరించు, స్పష్టపరచు, విశదపరచు; ~ кому́-л. зада́чу ఒకరికి లెక్క (సమస్య)ను విశదపరచు

разъясня́ться, разъясни́ться స్పష్టపడు, తేలిపోవు; де́ло разъясни́лось విషయం తేలింది (తేలిపోయింది)

разыгра́ть(ся) *сов. см.* разы́грывать(ся)

разы́грывать, разыгра́ть (*вн.*) 1. (*пьесу, роль*) నటించు, [పాత్ర] పోషించు 2. (*в лотерею*) చీట్లు వేసి [వస్తువులు] పంచు 3. *разг.* (*подшучивать над кем-л.*) హేళన (ఎగతాళి) చేయు; ~ прия́теля స్నేహితుణ్ణి హేళన (ఎగతాళి) చేయు

разы́грываться, разыгра́ться 1. (*увлекаться игрой*) ఆటలో ఉత్సాహం పుంజుకొను; де́ти разыгра́лись పిల్లలు ఆటలో ఉత్సాహం పుంజుకున్నారు 2. *разг.* ఉత్సాహం పుంజుకొను, మూడ్‌లోకి వచ్చు (*о пианисте, актёре*); ఫారంలోకి వచ్చు (*о спортсмене*); во второ́м де́йствии арти́ст разыгра́лся రెండవ రంగంలో నటుడు ఉత్సాహం పుంజుకొన్నాడు, రెండవ రంగంలో నటుడు మూడ్‌లోకి వచ్చాడు 3. *перен.* వీచు (*о ветре*); రేగు (*о буре*); కొలిక్కి వచ్చు (*о событиях*)

разыска́ть(ся) *сов. см.* разы́скивать(ся)

разы́скивать, разыска́ть (*вн.*) (కోసం) వెతుకు, గాలించు; కనుగొను, దొరుకు, వెతికి పట్టుకొను (*сов.*); ~ пропа́вшую кни́гу పోయిన పుస్తకంకోసం వెతుకు; ~ ро́дственников తన బంధువులకోసం వెతుకు

разыскива||ться, разыска́ться 1. కనుగొనబడు, దొరుకు; ве́щи разыска́лись సామాన్లు దొరికాయి 2. *тк. несов. юр.* వెతకబడు; он ~ется мили́цией మిలీషియా అతనికోసం వెతుకుతోంది

рай *м* స్వర్గం

райисполко́м *м* (райо́нный исполни́тельный комите́т) డిస్ట్రిక్ట్ (పేట) కార్యనిర్వాహక కమిటీ

райко́м *м* (райо́нный комите́т) డిస్ట్రిక్ట్ (పేట) కమిటీ

райо́н *м* 1. ప్రాంతం; го́рные ~ы పర్వత ప్రాంతాలు 2. (*административно-территориальная единица*) డిస్ట్రిక్ట్, జిల్లా; పేట (*часть города*); Пролета́рский ~ Москвы́ మాస్కోలోని ప్రొలెతార్స్కి పేట (డిస్ట్రిక్ట్) ◇ в ~е чего́-л. వద్ద, దగ్గర; бой в ~е вокза́ла రైల్వే స్టేషన్ వద్ద పోరాటం

райо́нный డిస్ట్రిక్ట్; ~ центр డిస్ట్రిక్ట్ (జిల్లా) కేంద్రం

ра́йск||ий 1. స్వర్గ 2. *перен.* స్వర్గంతో సమానమైన, స్వర్గప్రాయమైన; ~ая жизнь భూమిమీద స్వర్గంతో సమానమైన జీవితం, భూతల స్వర్గప్రాయమైన జీవితం

райсове́т *м* (райо́нный Сове́т) శ్రామిక ప్రజల డెప్యూటీల డిస్ట్రిక్ట్

рак I *м зоол.* గాజాంరొయ్య

рак II *м мед.* కేన్సరు

раке́т||а *ж* రాకెట్టు; మిస్సైల్ (*оружие*); сигна́льная ~а సిగ్నల్ రాకెట్; пуска́ть ~у రాకెట్టు ప్రయోగించు ◇ ~а-носи́тель వాహక రాకెట్టు

раке́тка *ж спорт.* రాకెట్; те́ннисная ~ టెన్నిస్ రాకెట్

раке́тн||ый రాకెట్టు, మిస్సైల్; ~ый дви́гатель రాకెట్టు ఇంజన్; ~ая ба́за మిస్సైల్ స్థావరం; ~ое ору́жие మిస్సైల్ ఆయుధం

ра́ковина *ж* 1. గవ్వ, శంఖం 2. (*водопроводная*) వాష్‌బేసిన్ ◇ ушна́я ~ *анат.* చెవిదొప్ప

раку́шка *ж* గవ్వ

ра́ма *ж* 1. చట్రం, ఫ్రేము 2. (*оконная*) కిటికీ చట్రం 3.: велосипе́дная ~ సైకిల్ ఫ్రేము

ра́мк||а *ж* 1. *см.* ра́ма 1; 2.: ~и *мн. перен.* పరిధులు, హద్దులు; в ~ах зако́на చట్టపు పరిధిలో; держа́ться в ~х హద్దుల్లో ఉండు

ра́н||а *ж* గాయం; получа́ть ~у గాయపడు, దెబ్బ తిను

ранг *м* హోదా

ра́нее *нареч. см.* ра́ньше

ране́ние *с* 1. (*действие*) ఒకరిని గాయపరచడం, ఒకరు గాయపడడం 2. *см.* ра́на

ра́неный 1. గాయపడిన, దెబ్బతిన్న, గాయం తగిలిన 2. *в знач. сущ. м* గాయపడినవాడు, గాయం తగిలినవాడు, క్షతగాత్రుడు

ра́нец *м* సంచి; солда́тский ~ సైనిక సంచి; шко́льный ~ పుస్తకాల సంచి

ра́н||ить *несов. и сов.* (*вн.*) 1. గాయపరచు, దెబ్బ తీయు; ~ть в ру́ку చేతిని గాయపరచు 2. *перен.* బాధించు, బాధ కలిగించు; твои́ слова́ ~ят мне се́рдце నీ మాటలు నా మనస్సును బాధిస్తున్నాయి, నీ మాటలు నాకు బాధ కలిగిస్తున్నాయి

ра́нн||ий 1. తొలి, పొద్దుటి; ~ее у́тро తొలి పొద్దు, పొద్దుటి పూట; ~им у́тром పొద్దున; ~ие расска́зы Толсто́го టాల్‌స్టాయ్ తొలి కథలు 2. (*происходящий раньше обычного*) అకాల, ముందుగా వచ్చిన; ~яя гроза́ ముందుగా వచ్చిన మెరుపు తుపాను; ~яя смерть అకాల మృతి; ~яя ста́рость అకాల వృద్ధాప్యం, అకాలంగా (ముందే) వచ్చిన ముసలితనం; наступи́ла ~яя зима́ శీతాకాలం ముందుగా వచ్చింది 3. (*появляющийся раньше других*) తొలి, మొదటి; ~ие о́вощи తొలి కూరగాయలు; ~ие цветы́ తొలి పువ్వులు

ра́но *нареч.* 1.: ~ ве́чером సాయంత్రం పెందరాళే; ~ у́тром పొద్దున [పూట], తెల్లవారు జామున; встава́ть ~ పెందరాళే లేచు 2. (*преждевременно*) అకాలంగా, ముందుగా; ~ умере́ть అకాలంగా మృతి చెందు; весна́ наступи́ла ~ వసంతకాలం ముందుగా వచ్చింది 3. *безл. в знач. сказ.*: обе́дать ещё ~ డిన్నర్ టైం ఇంకా కాలేదు ◇ ~ и́ли по́здно ఎప్పుడో ఒకప్పుడు

рань *ж* разг. పెందరాళే, పిశాచాలు మసిలే వేళ; в таку́ю ~! పిశాచాలు మసిలే వేళ[లో]!

ра́ньше *нареч.* 1. ముందు, అకాలంగా; не приду́ ~ шести́ часо́в ఆరు గంటలకు ముందు రాను, ఆరు గంటలు దాటాకే వస్తాను; она́ родила́ ~ сро́ка ఆమె అకాలంగా కన్నది 2. (*прежде другого*) కంటె ముందుగా; он ушёл ~ нас అతను మాకంటె ముందుగా వెళ్లిపోయాడు 3. (*в прежнее время, прежде*) పూర్వం; ~ он ча́сто заходи́л к нам పూర్వం అతను మాదగ్గరకి తరచుగా వస్తూండేవాడు; ~ и тепе́рь పూర్వమూ, ఇప్పుడూ

сала́т *м* 1. (*растение*) లెట్యూస్ 2. (*блюдо*) సలాడ్

са́ло *с* కొవ్వు

сало́н *м* 1. (*в гостинице, отеле и т. п.*) హాలు; సెలూన్ (*в парикмахерской*) 2. (*зал для демонстрации и продажи*) షో రూమ్ 3.: худо́жественный ~ ఆర్ట్ గ్యాలరీ, చిత్రప్రదర్శన శాల

салфе́тка *ж* [టేబుల్] నాప్కిన్

са́льн||ый 1. (*из сала*) కొవ్వు; ~ая свеча́ కొవ్వొత్తి 2. (*жирный*) జిడ్డు; ~ое пятно́ జిడ్డు మరక 3. *перен.* అసభ్యకరమైన, బూతైన ◇ ~ые же́лезы *анат.* తైలగ్రంధులు

салю́т *м* ఫిరంగి కాల్పు; произвести́ ~ ఫిరంగి కాల్పు; пра́здничный ~ బాణాసంచా

салютова́ть *несов. и сов.* (*дт.*) (సందర్భంగా) ఫిరంగులు (బాణాసంచా) కాల్చు

сам *мест. м переводится в соответствии с лицом, числом и родом*; я всё сде́лал ~ నేనే అంతా చేశాను; он вы́учил ру́сский язы́к ~ అతను రష్యన్ భాష స్వయం కృషితో నేర్చుకున్నాడు; выбира́йте ~и మీరే ఎంపిక చేయండి; в ~о́й А́зии ఆసియాలోనే ◇ ~о́ по себе́ а) (*самостоятельно*) తనంతట తనే б) (*как таковое*) స్వతహాగా; э́то ~о́ собо́й разуме́ется ఇది స్వయం బోధకమైనది (వ్యక్తం); э́то уж ~о́ собо́й అది అంతే కదా, దీన్ని గురించి వేరే చెప్పాల్సిన పనేముంది?

сама́ *мест. ж см.* сам

са́мбо *с нескл.* సాంబో

саме́ц *м* మగది

са́ми *мест. мн. см.* сам

са́мка *ж* ఆడది

само́ *мест. с см.* сам

самоана́лиз *м* ఆత్మపరిశీలన, ఆత్మావలోకనం

самобичева́ние *с* ఆత్మఖండన, ఆత్మదూషణ

самобы́тность *ж* విశిష్టత, ప్రత్యేకత

самобы́тн||ый విశిష్టమైన; ~ая культу́ра విశిష్టమైన సంస్కృతి

самова́р *м* సమొవార్ [నీటిని మరగించే రష్యన్ పాత్ర]; ста́вить ~ సమొవార్ వెచ్చచేయు

самовла́стие *с* నిరంకుశాధికారం

самовла́стный నిరంకుశాధికార[ం గల]

самовлюблённый స్వాతిశయపు

самовнуше́ние *с* తనకి తాను నచ్చచెప్పుకోవడం

самово́льно *нареч.* అనుమతి లేకుండా (తీసుకోకుండా)

самово́льн||ый 1. (*своенравный*) మొండి పట్టు పట్టే; చిత్తం (ఇష్టం) వచ్చినట్టు (*о поведении, поступках*) 2. (*неразрешённый*) అనుమతి లేని (లేకుండా); ~ая отлу́чка ఫ్రెంచ్ లీవు; уйти́ в ~ую отлу́чку ఫ్రెంచ్ లీవు కొట్టేయు

самого́н *м разг.* నాటు సారా

самоде́льный స్వయంగా చేసిన, ఇంట్లో తయారు చేసిన

самодержа́вие *с* నిరంకుశాధికారం, నిరంకుశత్వం; ца́рское ~ జారిస్టు నిరంకుశత్వం

самодержа́вный నిరంకుశ

самоде́ржец *м* నిరంకుశ పరిపాలకుడు, నిరంకుశాధికారి

самоде́ятельност||ь *ж* 1. సొంత చొరవ 2.: худо́жественная ~ь ఔత్సాహిక కళా కార్యకలాపాలు; ве́чер худо́жественной ~и ఔత్సాహిక సాంస్కృతిక కార్యక్రమం

самоде́ятельн||ый ఔత్సాహిక; ~ое иску́сство ఔత్సాహిక కళ; ~ый коллекти́в ఔత్సాహిక కళా బృందం

самодово́льн||ый స్వయంతృప్త; ~ый вид స్వయం సంతృప్త వైఖరి; ~ая улы́бка తృప్తితో కూడిన నవ్వు

самодово́льство *с* ఆత్మసంతృప్తి, సంతృప్తి పడడం

самозащи́та *ж* ఆత్మరక్షణ

самозва́нец *м* స్వయం ప్రకటితుడు

самозва́ный స్వయం ప్రకటిత

самоконтро́ль *м* ఆత్మ (ఇంద్రియ) నిగ్రహం

самокри́тика *ж* ఆత్మవిమర్శ

самолёт *м* విమానం

самолётостроéние *с* విమాన నిర్మాణం

самолюби́вый గర్విష్ఠి

самолю́бие *с* ఆత్మగౌరవం, ఆత్మాభిమానం; ло́жное ~ కుహనా గర్వం; заде́ть чьё-л. ~ ఒకరి ఆత్మగౌరవాన్ని గాయపరచు

самомнéние *с* అహంభావం, స్వాతిశయం

самонадéянно *нареч.* స్వాతిశయంగా, అహంకారంగా

самонадéянность *ж* స్వాతిశయం

самонадéянный స్వాతిశయ, స్వాతిశయంతో కూడిన

самообладáние *с* ఆత్మనిగ్రహం

самообмáн *м* ఆత్మవంచన

самооборо́на *ж* ఆత్మరక్షణ

самообразовáние *с* స్వయం [కృషితో] విద్యాభ్యాసం

самообслу́живани||е *с*: магази́н ~я స్వయంసేవ (ఎవరికి వారు సరుకులు తెచ్చుకునే) షాపు; столо́вая ~я ఎవరికి వారు వడ్డించుకునే క్యాంటీను

самоопределéние *с* స్వయం నిర్ణయం; пра́во на́ций на ~ జాతుల స్వయంనిర్ణయ హక్కు

самоотвéрженно *нареч.* నిష్ఠాపూర్వకంగా, నిస్వార్థ దీక్షతో, అంకిత భావంతో

самоотвéрженность *ж* నిస్వార్థత, నిస్వార్థదీక్ష, అంకిత భావం

самоотвéрженн||ый నిస్వార్థ, నిష్ఠాపూర్వకమైన, అంకితభావంతో కూడిన; ~ая любо́вь ఏకనిష్ఠ ప్రేమ; ~ый труд నిష్ఠాపూర్వకమైన (నిస్వార్థదీక్షతో కూడిన) కృషి (పని)

самоотво́д *м* తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొనడం

самоотречéние *с* సింహాసన పరిత్యాగం

самопожéртвование *с* ఆత్మత్యాగం, నిస్వార్థత

самопознáние *с* తనను తాను తెలుసుకోవడం

самопроизво́льный తనంతట తానే జరిగే, యాదృచ్ఛిక, అప్రయత్నపూర్వకమైన

самореклáма *ж* సొంత డబ్బా

саморо́док *м* 1.: золото́й ~ బంగారపు ముక్క 2. *перен.* వజ్రపు తునకలాంటి మనిషి, సహజ ప్రతిభాశాలి

самосвáл *м* టిప్ లారీ, డంప్ ట్రక్కు

самосовершéнствование *с* తనను తాను మెరుగు పరచుకోవడం (అభివృద్ధి చేసుకోవడం)

самосознáние *с* ఆత్మచైతన్యం; клáссовое ~ వర్గచైతన్యం

самосохранéние *с* ఆత్మరక్షణ, తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం

самостоя́тельно *нареч.* 1. (*независимо*) స్వతంత్రంగా 2. (*без посторонней помощи*) స్వయ కృషితో, స్వయంగా

самостоя́тельность *ж* 1. స్వాతంత్ర్యం, స్వతంత్రం; госуда́рственная ~ రాజ్య స్వతంత్రం (స్వాతంత్ర్యం) 2. (*способность к независимым действиям*) స్వతంత్రం

самостоя́тельн||ый 1. స్వతంత్ర; ~ое госуда́рство స్వతంత్ర రాజ్యం 2. (*способный к независимым действиям*) స్వతంత్ర[మైన] 3. (*о работе, мнении и т. п.*) స్వతంత్ర[మైన], స్వయం కృషితో [చేసిన]

самосу́д *м* మూక న్యాయం

самотёк *м* దాని మానాన (దారిన) అది పోవడం; пуска́ть дéло на ~ పనిని దాని మానాన దాన్ని వదిలేయు

самоуби́йство *с* ఆత్మహత్య; конча́ть жизнь ~м ఆత్మహత్య చేసుకొను

самоуби́йца *м и ж* ఆత్మహంత (*м, ж*); ఆత్మహత్యచేసుకున్నవాడు *м*, ఆత్మహత్యచేసుకున్న ఆమె *ж*

самоувéренно *нареч.* ఆత్మవిశ్వాసంతో, దృఢంగా

самоувéренность *ж* ఆత్మవిశ్వాసం

самоувéренный [అతి] ఆత్మవిశ్వాసంగల; ~ человéк అతి ఆత్మవిశ్వాసంగలవాడు; ~ го́лос ఆత్మవిశ్వాసంగల స్వరం

самоуправлéние *с* స్వపరిపాలన, స్వీయ (స్వయం) మేనేజిమెంటు

самоупрáвство *с* నిరంకుశత్వం

самоусовершéнствование *с* తనను తాను మెరుగు పరచుకోవడం

самоуспоко́енность *ж* తృప్తి

самоустрани́ться *сов. см.* самоустраня́ться

самоустраня́ться, самоустрани́ться (от *рд.*) తప్పించుకొను; ~ от рабо́ты పనిని తప్పించుకొను

самоучи́тель *м* స్వబోధిని

самохо́дн||ый స్వయంచలిత; ~ый комба́йн స్వయంచలిత కోత యంత్రం; ~ое ору́дие స్వయంచలిత శతఘ్ని (ఫిరంగి)

самоцвéт *м* (*драгоценный камень*) రత్నం

самоцéль *ж* పరమావధి

самочу́вствие *с* ఆరోగ్య పరిస్థితి; как вáше ~?

మీరు ఎలా ఉన్నారు?, మీరు బాగా ఉన్నారా?; у меня́ хоро́шее ~ నేను హాయిగా (బాగానే) ఉన్నాను

са́м||ый *мест.* 1. *передаётся эмфатическим* యే; э́та ~ая кни́га అదే పుస్తకం 2. (*в точности, как раз*) సరిగా; *передаётся тж. эмфатическим* యే *или удлинением конечной гласной*; с ~ого нача́ла ఆదినుంచీ; на ~ой верши́не శిఖరంమీదనే; э́та ша́пка бу́дет в ~ый раз ఈ టోపీ సరిగా సరిపోతుంది 3. (*служит для образования превосходной степени*) అతి, అత్యుత్తమ, మిక్కిలి; ~ый большо́й అతి (మిక్కిలి) పెద్ద; ~ый лу́чший друг అత్యుత్తమ (ఆప్త) మిత్రుడు ◇ в ~ом де́ле? నిజం? నిజమేనా?; тем ~ым అందువల్ల

санато́рий *м* శానిటోరియం

санда́лии *мн.* (*ед.* сандалия *ж*) చెప్పులు, శాండల్సు

са́ни *мн.* స్లెడ్జి, స్లెయ్ ◇ не в свои́ ~ не сади́сь *посл.* నీకు చేతకాని పనికి ఎగబడకూడదు

санита́р *м* ఆస్పత్రి పనివాడు

санита́рка *ж* [ఆస్పత్రిలోని] పనిమనిషి

санита́рный పారిశుధ్య

са́нк||и *мн. разг.* స్లెడ్జి; ката́ться на ~ах స్లెడ్జిమీద జారు

санкциони́ровать *несов. и сов.* (*вн.*) మంజూరు (శాంక్షను) చేయు, ఆమోదించు

са́нкци||я *ж* 1. అనుమతి, ఆమోదం, శాంక్షను; дава́ть ~ю на что́-л. దేనికైనా అనుమతించు 2. (*карательная мера*) అభిశంసన చర్య

са́нный స్లెడ్జి, స్లెయ్; ~ путь స్లెడ్జి మార్గం

сано́вник *м уст.* ఉన్నతాధికారి

санскри́т *м* సంస్కృతం

санте́хника *ж* (санита́рная те́хника) శానిటరీ వేర్ (సామాన్లు, సెట్లు)

сантиме́тр *м* 1. సెంటిమీటరు 2. (*лента для измерения*) కొలత టేపు

сану́зел *м* (санита́рный у́зел) బాత్ రూము, లవేటరీ

сапёр *м воен.* సాపర్, ఇంజనీరు

сапёрн||ый *воен.* ఇంజనీరింగ్; ~ые ча́сти ఇంజనీరింగ్ విభాగాలు (దళాలు)

сапо́г *м* బూటు ◇ быть под ~о́м у кого́-л. ఒకరి పిడికిట్లో (పాదాలకింద) వుండు

сапо́жник *м* పాదరక్షల తయారీ

сапо́жн||ый: ~ая щётка షూ బ్రష్

сапфи́р *м* నీలమణి, నీలం

сара́й *м* షెడ్డు

саранча́ *ж* మిడుత

сарафа́н *м* వేసవి దుస్తు

сарде́лька *ж* సాసేజ్

сарди́н[к]а *ж* సార్డిన్ [చేప]

са́ри *с нескл.* చీర

сарка́зм *м* ఎత్తిపొడుపు

саркасти́ческий ఎత్తిపొడుపుతో కూడిన

сателли́т *м* 1. *астр.* ఉపగ్రహం 2. *перен.* సేవకుడు, ఉపగ్రహం; госуда́рство-~ ఉపగ్రహ రాజ్యం

сати́н *м* శాటిన్ [గుడ్డ]

сати́ра *ж* 1. (*ирония*) వ్యంగ్యం, వెక్కిరింపు, వెక్కిరింత 2. వ్యంగ్య సాహిత్యం (*вид литературы*); వ్యంగ్య రచన (*произведение*)

сати́рик *м* వ్యంగ్య రచయిత

сатири́ческ||ий వ్యంగ్య; ~ое произведе́ние వ్యంగ్య రచన

Сату́рн *м астр.* శని [గ్రహం]

са́хар *м* పంచదార, చక్కెర, షుగర్

са́харница *ж* షుగర్ బౌల్

са́харный పంచదార, చక్కెర, షుగర్

сба́вить *сов. см.* сбавля́ть

сбавля́ть, сба́вить (*вн.*) తగ్గించు; ~ в ве́се బరువు తగ్గించు; ~ ско́рость వేగం తగ్గించు; ~ це́ну ధర తగ్గించు

сбе́гать *сов. разг.* 1. (కు) పరుగున వెళ్లివచ్చు; ~ на по́чту పోస్టు ఆఫీసుకు పరుగున వెళ్లివచ్చు 2. (за *тв.*) (కోసం) పరుగున వెళ్లివచ్చు; ~ за ке́м-л. వెళ్లి ఒకరిని తీసుకువచ్చు; ~ за хле́бом తొందరగా బ్రెడ్డు తీసుకువచ్చు

сбега́ть, сбежа́ть 1. (с *рд.*) (నుంచి) కిందకు పరుగున వచ్చు (*спускаться*); (మీదనుంచి) ప్రవహించు, పారు (*стекать*) 2. (от *рд.*; *убегать*) లేచిపోవు (*из дома*); (నుంచి) పారిపోవు, తప్పించుకొను (*из тюрьмы*); сбежа́ть с уро́ков పాఠాలు ఎగవేయు, క్లాసునుంచి ఫ్రెంచ్ లీవు తీసుకొను (కొట్టేయు)

сбега́ться, сбежа́ться పరుగున గుమికూడు (వచ్చు)

сбежа́ть(ся) *сов. см.* сбега́ть(ся)

сберега́тельн||ый: ~ая ка́сса సేవింగ్సు బాంక్; ~ая кни́жка సేవింగ్సు బుక్

сберега́ть, сбере́чь (*вн.*) 1. కాపాడు; ~ иму́щество ఆస్తిని కాపాడు; ~ вре́мя కాలం పొదుపు చేసుకొను (మిగుల్చుకొను); ~ си́лы శక్తులను పొదుపు

చేసుకొను 2. (*копить*) మిగుల్చు, దాచిపెట్టు (దాచు)

сбережени||е *с* 1. కాపాడడం, పొదుపు చేసుకోవడం, మిగుల్చుకోవడం 2.: ~я *мн.* (*накопленная сумма денег*) మిగులు డబ్బు

сберéчь *сов. см.* сберегáть

сберкáсса *ж* (сберегáтельная кáсса) సేవింగ్స్ బాంక్

сберкни́жка *ж* (сберегáтельная кни́жка) సేవింగ్స్ బుక్

сбивáть, сбить (*вн.*) 1. నేల కూల్చివేయు (పడగొట్టు); ~ самолёт విమానాన్ని కూల్చివేయు 2. *перен.* (*запутывать*) గందరగోళపరచు; ~ когó-л. со слéда ఒకరిని తప్పుదారి పట్టించు 3. (*масло, сливки, яйца*) చిలక్కొట్టు 4. (*сколачивать*) బల్లకట్టు ◇ ~ цéну ధర తగ్గించు; ~ каблуки́ చెప్పుల మడమలు అరగదీయు (అరిగిపోయేలా తిరుగు); ~ когó-л. с пути́ и́стинного ఒకరిని దారి మళ్లించు

сбивáться, сби́ться 1. (*сдвигаться с места*) జారు, జారిపోవు 2. (*отклоняться*) పక్కకి మళ్లు; ~ с пути́ దారి పక్కకి మళ్లు 3. (*ошибаться, путаться*) తప్పు, తప్పిపోవు; я сби́лся со счёта నేను లెక్క తప్పాను 4. (*собираться вместе*) గుమికూడు ◇ сбивáться с ног *разг.* కాళ్లు కల దొక్కుకొను

сби́вчивый: ~ расскáз తక్కిడిబిక్కిడి కథ

сби́ть(ся) *сов. см.* сбивáть(ся)

сближáть, сбли́зить (*вн.*) 1. (*придвигать, приближать*) దగ్గర పెట్టు, దగ్గరకు తెచ్చు 2. (*делать близким когó-л.*) సన్నిహితం చేయు 3. (*устранять различие*) మేళవించు, మేళవింపజేయు, మిళితం చేయు; ~ у́мственный и физи́ческий труд బౌద్ధిక, శారీరిక శ్రమను మేళవింపజేయు

сближáться, сбли́зиться 1. (*приближаться*) దగ్గరపడు 2. (*с кем-л.*) (తో) సన్నిహితమగు 3. (*становиться похожим*) సమానమగు

сближéние *с* 1. (*приближение, придвижение*) దగ్గర పెట్టడం, దగ్గరకు తేవడం 2. (*с кем-л.*) సన్నిహితమవడం, సాన్నిహిత్యం 3. (*сходство*) సమానత్వం, పోలిక

сбли́зить(ся) *сов. см.* сближáть(ся)

сбóку *нареч.* ఒక పక్కగా, ఓ మూల (*где-л.*); పక్క (పార్శ్వం)నుంచి (*откуда-то*); ~ от когó-л. ఒకరి పక్క

сболтну́ть *сов. разг.* (*вн.*) నోరు జారు

сбор *м* 1. పోగు చేయడం, సేకరణ; ~ налóгов పన్నుల వసూలు; ~ урожáя పంటలు మాసూలు చేయడం 2. (*то, что собрано*) పంట, ఫలం, ఫలసాయం; валовóй ~ зернá మొత్తం ధాన్యపు పంట 3. (*взимаемые или собранные деньги*) సుంకం, డ్యూటీ; тамóженный ~ కస్టమ్స్ సుంకాలు 4. (*встреча*) సమావేశం; мéсто ~а సమావేశ స్థలం; врéмя ~а సమావేశ కాలం; пионéрский ~ యువ పయనీర్ల సమావేశం (సభ) 5.: ~ы *мн.* (*приготовления*) సన్నాహాలు, సద్దుళ్లు ◇ все в ~е అందరూ వచ్చారు

сбóрище *с разг.* సమావేశం; జనం, మూక (*толпа*); весёлое ~ హుషారైన సమావేశం

сбóрка I *ж тех.* కూర్చడం, అసెంబుల్ చెయ్యడం; ~ станкá యంత్రాన్ని కూర్చడం (అసెంబుల్ చెయ్యడం)

сбóрка II *ж* (*мелкая складка на одежде*) కుచ్చె, మడత

сбóрная *ж разг.* జాతీయ జట్టు; ~ СССР సోవియట్ జాతీయ జట్టు

сбóрник *м* సంకలనం, సంపుటం; ~ задáч లెక్కల పుస్తకం; ~ стихóв పద్యాల సంకలనం

сбóрн||ый 1.: ~ый пункт సమావేశ స్థలం 2. (*из частей*) మిశ్రమ; ~ая комáнда మిశ్రమ జట్టు; ~ые домá ప్రీఫాబ్రికేటెడ్ యిళ్లు

сбóрочный అసెంబ్లీ, కూర్పే; ~ цех కూర్పే (అసెంబ్లీ) కార్ఖానా

сбóрщик *м* 1. పోగుచేతదారు, సేకరించేవాడు; ~ хлóпка పత్తి పోగుచేతదారు 2. *тех.* ఫిట్టరు

сбрáсывать, сбрóсить (*вн.*) 1. పడగొట్టు, తోసివేయు; ~ ездокá (*с лошади*) రౌతుని నేల కూల్చివేయు (పడగొట్టు); ~ в рéку నదిలో తోసివేయు; ~ и́го рáбства *перен.* బానిసత్వపు సంకెళ్లు విదిలించుకొను 2. *перен.* (*свергать*) కూలదోయు; ~ когó-л. с трóна ఒకరిని సింహాసనచ్యుతుని చేయు 3. *разг.* (*снимать с себя*) విప్పివేయు; రాల్చు (*листья*); విడుచు (*кожу*); ~ пальтó కోటును తీసివేయు ◇ ~ со счетóв లక్ష్యం చేయకపోవు, దృష్టిలోకి తీసుకోకపోవు

сбривáть, сбрить (*вн.*) [గడ్డం] గీసివేయు

сбрить *сов. см.* сбривáть

сброд *м собир. разг.* అలగా జనం (మూక)

сбрóсить *сов. см.* сбрáсывать

сбру́я *ж* ముస్తీబు, [గుర్రాన్ని బండికి] కట్టే సామాను

сбывáть, сбыть (*вн.*) 1. (*продавать*) అమ్ము, అమ్మివేయు 2. *разг.* (*отделываться от чегó-л.*) విదిలించుకొను

сбыва́ться, сбы́ться ఫలించు, నిజమగు; надéжды сбыли́сь ఆశలు ఫలించాయి (నిజమయ్యాయి)

сбыт *м* అమ్మకం; находи́ть ~ గిరాకీ తగులు; ры́нок ~а మార్కెట్

сбы́ть(ся) *сов. см.* сбыва́ть(ся)

сва́дебный పెండ్లి, పెళ్లి; ~ пода́рок పెండ్లి కానుక

сва́дьб||а *ж* పెండ్లి, పెళ్లి, వివాహం; справля́ть ~у పెళ్లి చేసుకొను (జరుపుకొను)

сва́ливать, свали́ть (*вн.*) 1. నేలకూల్చు, కూల్చి వేయు, పడగొట్టు; вéтер свали́л дéрево గాలి చెట్టును పడగొట్టింది (నేలకూల్చివేసింది); свали́ть кого́-л. с ног ఒకరిని నేలకూల్చివేయు (పడదోయు) 2. (*освободи́ться от чего-л.*; *тж. перен.*) వదిలించుకొను; свали́ть но́шу с плеч నెత్తిమీది భారం వదిలించుకొను; свали́ть с себя́ хло́поты (చిల్లర) బాధ్యతలు వదిలించుకొను 3. *перен. разг.* (*свергать*) కూలదోయు 4. *разг.* (*перекладывать на кого-л.*) (మీద) మోపు; ~ вину́ на кого́-л. ఒకరిమీద తప్పు మోపు, ఒకరిమీద నేరం ఆరోపించు 5. (*беспорядочно складывать в одно место*) పేర్చు; ~что́-л. в ку́чу దేనినైనా గుట్టగా (గలిబిలిగా) పేర్చు ◇ ~ с больно́й головы́ на здоро́вую వేరొకరిమీద తప్పు మోపు

сва́ливаться, свали́ться 1. పడు, పడిపోవు; కుప్ప కూలు (*о самолёте*) 2. *разг.* (*заболевать*) జబ్బు పడు, (కి) జబ్బు చేయు

свали́ть *сов. см.* сва́ливать *и* вали́ть I

свали́ться *сов. см.* сва́ливаться *и* вали́ться

сва́лка *ж* 1. (*мусорная*) పెంటకుప్ప 2. *разг.* (*драка*) పోట్లాట, దెబ్బలాట

сваля́ть *сов. см.* валя́ть 2

сваля́ться *сов.* పోగులుపడు

сва́ривать, свари́ть (*вн.*) *тех.* వెల్డింగ్ చేయు

сва́риваться, свари́ться *тех.* వెల్డింగ్ చేయబడు

свари́ть(ся) *сов. см.* вари́ть(ся) *и* сва́ривать(ся)

сва́рка *ж тех.* వెల్డింగ్

сварли́вый సణిగే, సణుగుడు

сва́рочный వెల్డింగ్; ~ агрегáт వెల్డింగ్ యంత్రం

сва́рщик *м* వెల్డరు

сва́тать, посва́тать, сосва́тать (*вн. дт. или* за *тв.*) ఒకరికి ఒకరితో పెళ్లిసంబంధం కుదుర్చు

сва́таться, посва́таться (к *дт.*, за *вн.*) (తో) పెళ్లి రాయబారం జరుపు

свéдени||е *с* 1. (*извещение, сообщение о чём-л.*) (గురించి) సమాచారం 2.: ~я *мн.* (*знания*) జ్ఞానం; элемента́рные ~я по фи́зике భౌతికశాస్త్రం గురించిన ప్రాథమిక జ్ఞానం (పరిజ్ఞానం) ◇ принима́ть что́-л. к ~ю దేనినైనా దృష్టిలో పెట్టుకొను, దేనినైనా దృష్టికి తీసుకొను; к ва́шему ~ю అన్నట్లు

свéдущи||й బాగా తెలిసిన; (విషయంలో) బాగా జ్ఞానంగల, (విషయ) పరిజ్ఞానం బాగా వున్న (*в какой-л. области*); ~е ли́ца బాగా తెలిసినవాళ్లు

свежева́ть, освежева́ть (*вн.*) చర్మం ఒలుచు

свежезаморо́женный క్విక్ ఫ్రోజెన్

свéжест||ь *ж* 1. తాజాతనం 2. *перен.* (*бодрость*) ఉత్సాహం, హుషారు 3. (*прохлада*) చల్లదనం ◇ не пéрвой ~и а) (*лежалый*) అంతగా తాజా కాని б) (*об одежде*) అంత మరీ శుభ్రంగాలేని

свежé||ть, посвежéть 1. చల్లనగు, చల్లబడు; на у́лице ~ет చల్లబడుతోంది 2. (*о человеке*) తాజాగా కనపడు

свéжи||й 1. తాజా, పచ్చి; ~е о́вощи పచ్చి కూరగాయలు; ~е фру́кты తాజా పళ్లు; ~й хлеб తాజా బ్రెడ్డు 2.: ~е но́вости తాజా వార్తలు; ~е си́лы కొత్త (తాజా) బలం 3. (*прохладный*) చల్ల; ~й вéтер చల్ల గాలి

свежо́ *безл. в знач. сказ.* చల్లగా వుంది; ~ в па́мяти స్మృతిలో ఇంకా పచ్చగా వుంది

свезти́ *сов. см.* свози́ть

свёкла *ж* బీట్‌రూట్; са́харная ~ షుగర్ బీట్

свёкор *м* మామ

свекро́вь *ж* అత్త

сверга́ть, свéргнуть (*вн.*) కూలదోయు, పదవీచ్యుతుని చేయు

свéргнуть *сов. см.* сверга́ть

сверже́ние *с* కూలదోయడం, కూలదోత

свéрить *сов. см.* сверя́ть

свéрка *ж* మూలప్రతితో సరిచూడడం

сверка́||ть, сверкну́ть [మిలమిల] మెరయు; мо́лния ~ет మెరుపు మెరుస్తోంది; его́ глаза́ ~ют от ра́дости అతని కళ్లు ఆనందంతో మిలమిల మెరుస్తున్నాయి

сверкну́ть *сов. см.* сверка́ть

сверли́льный డ్రిల్లింగ్; ~ стано́к డ్రిల్లింగ్ యంత్రం

сверли́льщик *м* డ్రిల్లర్

сверли́ть *несов.* (*вн.*) డ్రిల్

сверло́ *с тех.* డ్రిల్

свернýть(ся) *сов. см.* свёртывать(ся)

сверстáть *сов. см.* верстáть

свéрстник *м* సమవయస్కుడు; мы ~и మేము సమవయస్కులం (ఒకే వయస్సు వాళ్లం)

свёрток *м* ప్యాకెట్

свёртывание *с* 1. (*скатывание трубкой*) చుట్ట చుట్టడం 2. *перен.* (*сокращение*) తగ్గింపు, తగ్గించడం; ~ произвóдства ఉత్పత్తి తగ్గించడం; ~ дéятельности కార్యకలాపాల తగ్గింపు 3. (*молока и крови*) పేరుకోవడం, గడ్డకట్టడం

свёртывать, свернýть (*вн.*) 1. [చుట్ట]చుట్టు, చుట్టివేయు; ~ ковёр తివాచీని చుట్టు 2. *перен.* (*сокращать*) తగ్గించు, కుదించు; ~ произвóдство ఉత్పత్తిని తగ్గించు 3. (*повёртывать куда-л.*) (కు) మళ్లు; свернýть напрáво కుడివైపుకు మళ్లు ◇ свернýть шéю комý-л. *разг.* ఒకరి మెడ మెలితిప్పు (మెలి బెట్టు)

свёртываться, свернýться 1. [చుట్ట] చుట్టు కొను, ముడుచుకొను; ~ клубкóм చుట్ట చుట్టుకొను 2. (*о молоке, крови*) పేరుకొను, గడ్డకట్టు 3. *перен.* (*сокращаться*) తగ్గు

сверх *предлог* (*рд.*) 1. (*поверх*) (కి) పైగా 2. (*кроме*) కాకుండా, గాక, తోడు; ~ ожидáний అనుకోకుండా; ~ прогрáммы కార్యక్రమానికి (ప్రోగ్రాముకి) తోడు 3. (*более чего-л.*) మించి; рабóтать ~ сил శక్తిని (శక్తికి) మించి పనిచేయు

сверхзвуков||óй సూపర్‌సానిక్; ~áя скóрость సూపర్‌సానిక్ స్పీడ్ (వేగం)

сверхмóщный అత్యధిక శక్తివంతమైన

сверхплáнов||ый ప్రణాళికకు అదనంగా, ప్రణాళికను మించి; ~ая продýкция ప్రణాళికకు అదనంగా ఉత్పత్తి చేసిన సరుకులు

сверхприбыль *ж* అత్యధిక లాభం; ~ монопóлий గుత్త సంస్థల అత్యధిక లాభం

сверхскоростнóй అత్యధిక వేగంగల (వేగంతో వెళ్లే); ~ самолёт అత్యధిక వేగంగల విమానం

сверхсрóчн||ый: ~ая слýжба పొడిగించుకున్న సైనిక కొలువు

свéрху *нареч.* 1. (*с высоты, с верхней стороны*) పైనుంచి 2. *перен.*: предписáние ~ పైనుంచి ఆదేశాలు 3. (*наверху*) పై[న] ◇ смотрéть на когó-л. ~ вниз ఒకరిని తక్కువగా చూచు

сверхурóчн||ый ఓవర్ టైమ్; ~ая рабóта ఓవర్ టైమ్ పని

сверхштáтный సిబ్బందేతర

сверхъестéственный మానవాతీత[మైన]

сверчóк *м* కీచురాయి

сверя́ть, свéрить (*вн.* с *тв.*) సరిచూచు; ~ с оригинáлом మూలప్రతితో సరిచూచు

свéсить(ся) *сов. см.* свéшивать(ся)

свести́ I, II *сов. см.* сводúть I, II

свести́сь *сов. см.* сводúться

свет I *м в разн. знач.* వెలుతురు, వెలుగు, కాంతి; дневнóй ~ వెలుగు, వెలుతురు, పట్టపగలు; при ~е лáмпы దీపం వెలుగులో; при ~е луны́ వెన్నెల్లో చంద్రకాంతిలో; скóрость ~а కాంతి వేగం; загорáживать комý-л. ~ ఒకరి వెలుతురుకి అడ్డువచ్చు; выключáть ~ లైటు ఆర్పివేయు (ఆఫ్ చేయు) ◇ в ~е чегó-л. ఏదైనా దృష్ట్యా (దృష్టిలో పెట్టుకుని); ещё до ~а తెల్లవారేందుకు ముందు; чуть ~, ни ~ ни заря́ వేకువ జామున, తెల్లవారు జామున; выходи́ть на ~ బయటపడు, వెలుగులోకి వచ్చు; не взви́деть ~а от чегó-л. దేనితోనైనా మతిపోవు; представля́ть чтó-л. в благоприя́тном ~е దేనినైనా సానుకూలంగా ప్రదర్శించు; проливáть ~ на чтó-л. దేనినైనా విశదపరచు (వెలుగులోకి తీసుకువచ్చు)

свет II *м* 1. ప్రపంచం; чáсти ~а ప్రపంచపు భాగాలు; по всемý ~у ప్రపంచమంతటా 2. (*общество*) లోకం; э́то всемý ~у извéстно అది లోకమంతటికీ (అందరికీ) తెలుసు ◇ егó нет на ~е అతను మనకింక లేడు, అతను మరణించాడు; на том ~е పరలోకంలో; ни за чтó на ~е చచ్చినా; вы́йти в ~ (*о книге и т. п.*) వచ్చు, వెలువడు; выпускáть в ~ వెలువరించు; отправля́ть когó-л. на тот ~ ఒకరి అంతు చూచు; появи́ться на ~ а) (*о государстве, городе и т. п.*) ఆవిర్భవించు б) (*о человеке*) జన్మించు; ругáть когó-л. на чём ~ стоит తాత ముత్తాతల దగ్గర్నుంచీ ఒకరిని దుమ్మెత్తి పోయు

светá||ть *несов. безл.*: ~ет తెల్లవారుతోంది, తెలిరేకలు (తొలి వేకువ) విచ్చుకుంటున్నాయి (విచ్చుకుంటోంది)

свети́ло *с* 1. కాంతిగోళం; небéсное ~ ఆకాశంలోని కాంతిగోళం 2. *перен.* సుప్రసిద్ధుడు, ప్రముఖుడు; ~ медици́ны వైద్యరంగంలో సుప్రసిద్ధుడు

свети́льник *м* దీపం, లాంతరు

свети́||ть, посвети́ть 1. *тк. несов.* ప్రకాశించు;

~ло со́лнце సూర్యుడు ప్రకాశించాడు 2. (*дт.*) (కి) దీపం చూపు

свети́||ться 1. మెరియు; ప్రకాశింపజేయబడు (*быть освещённым*) 2. (*тв.*; *о лице, глазах*) మెరియు; её лицо́ ~лось ра́достью ఆమె ముఖం సంతోషంతో మెరిసింది

светле́||ть, посветле́ть 1. (*становиться светлым*) వెల్లడగు 2. *безл.* (*о наступлении рассвета*) తెల్లవారు, పొద్దు పొడుచు 3. *перен.* తేరుకొను, వెలుగు; его́ взгляд ~ет అతని ముఖం తేరుకుంటోంది (వెలుగుతోంది) 4. *тк. несов.* (*виднеться*) [కాంతి వంతంగా] కనిపించు; луна́ ~ла на не́бе చంద్రుడు ఆకాశంలో కాంతివంతంగా కనిపించాడు

светло́ *нареч.* 1. కాంతివంతంగా 2. *безл. в знач. сказ.*: мне ~ నాకీ వెలుతురు చాలు

светловоло́сый గోధుమ వన్నె జుట్టుగల

све́тл||ый 1. కాంతివంతమైన, వెలుతురుగా వున్న; ~ый день కాంతివంతమైన రోజు; ~ая ко́мната వెలుతురుగా వున్న గది 2. (*не тёмного цвета*) లేత; గోధుమ వన్నె (*о волосах*); ~ое пла́тье లేతరంగు ఫ్రాకు 3. (*чистый, прозрачный*) నిర్మలమైన 4. సంతోషమయమైన, ఉజ్వలమైన; ~ое бу́дущее ఉజ్వల భవిష్యత్తు; ~ое чу́вство సంతోషం ◇ ~ый ум బుద్ధిశాలి

светов||о́й కాంతి, వెలుతురు; ~а́я волна́ కాంతి తరంగం

светозащи́тны||й: ~е очки́ చలువ అద్దాలు, కూలింగ్ గ్లాసెస్, గాగుల్సు

светомаскиро́вка *ж* బ్లాకౌట్

светонепроница́емый లైట్‌ప్రూఫ్, కాంతి నిరోధక

светофо́р *м* ట్రాఫిక్ లైట్లు

светочувстви́тельн||ый: ~ая бума́га ఫొటో గ్రాఫిక్ పేపర్ (కాగితం)

све́тск||ий 1.: ~ий разгово́р తేలిక సంభాషణ; ~ий челове́к సంస్కారవంతుడు; ~ое о́бщество ఉన్నత సమాజం, హైసొసైటీ 2. (*не церковный*) లౌకిక; ~ая власть లౌకిక ప్రభుత్వం

светя́щ||ийся వెలిగే, ధగధగమనే; ~ийся цифербла́т రేడియం డయల్; ~аяся рекла́ма ధగధగమనే అడ్వర్‌టైజ్‌మెంట్

свеч||а́ *ж* 1. కొవ్వొత్తి, కాండిల్ 2. (*единица измерения силы света*) కాండిల్ [పవర్]; ла́мпочка в сто ~е́й నూరు కాండిల్ బల్బు

свече́ние *с* ప్రకాశం, తేజస్సు, దీప్తి

све́чка *ж см.* свеча́ I

свеша́ть *сов. см.* ве́шать II

све́шивать, све́сить (*вн.*) వేలాడేయు; ~ верёвку కిందికి తాడును వేలాడేయు; сиде́ть све́сив но́ги కాళ్ళు కిందికి వేలాడేసి కూర్చొను

све́шиваться, све́ситься (*перегибаться*) [మీదుగా] వంగి వేలాడు

свива́ть, свить (*вн.*) 1. (*скручивать*) మెలిపెట్టు, పేను 2.: ~ гнездо́ గూడును కట్టు 3. (*свёртывать трубкой*) చుట్టు చుట్టు

свива́ться, сви́ться పెనవేసుకొను, మెలిపడు

свида́ни||е *с* 1. సమావేశం, కలయిక 2. (*в больнице, тюрьме*) విజిటింగ్ ఏర్పాటు ◇ до ~я [వెళ్ళి]వస్తాను

свиде́тель *м в разн. знач.* సాక్షి

свиде́тельски||й: ~е показа́ния సాక్ష్యం

свиде́тельство *с* 1. (*показание*) సాక్ష్యం 2. (*доказательство*) నిదర్శన, రుజువు 3. (*документ*) సర్టిఫికెట్; ~ о рожде́нии బర్త్ సర్టిఫికెట్

свиде́тельств||овать *несов.* 1. (о *пр.*) వెల్లడి (రుజువు) చేయు; э́то ~ует о его́ тала́нтливости ఇది అతని ప్రతిభను రుజువు చేస్తుంది, ఇది అతనికి ప్రతిభ ఉన్నట్లు వెల్లడి చేస్తుంది 2. (*давать свидетельские показания*) సాక్ష్యం యిచ్చు (చెప్పు) 3. (*вн.*; *удостоверять подлинность чего-л.*) అటెస్టేషన్ చేయు; ~ую, что э́то его́ по́дпись సంతకం అతనిదే అటెస్టేషన్ చేస్తున్నాను

свина́рка *ж* పందుల్ని పెంచే ఆమె

свина́рник *м* పందుల దొడ్డి

свине́ц *м* సీసం

сви́нка *ж*: морска́я ~ గినీ పిగ్

свиново́д *м* పందుల పెంపకందారు, పందుల్ని పెంచేవాడు

свиново́дство *с* పందుల పెంపకం

свин||о́й పంది; ~а́я ко́жа పంది చర్మం; ~о́е са́ло పంది కొవ్వు

свинома́тка *ж* ఈతలు ఈనే పంది

свинофе́рма *ж* పందుల క్షేత్రం

сви́нский *разг.* 1. (*грязный, невежественный*) మురికి, మురికైన 2. (*низкий, подлый*) నీచ; ~ посту́пок నీచపు పని

сви́нство *с разг.* 1. (*грязь, беспорядок*) మురికి 2. (*низкий поступок*) నీచపు పని

свинцо́вы||й 1. సీసపు 2. (*о цвете*) కారు; ~е ту́чи కారు మేఘాలు

свинья́ *ж* 1. [ఆడ] పంది 2. *перен. разг.* శుద్ధ నీచుడు *м*, శుద్ధ నీచురాలు *ж*

свире́ль *ж* పిల్లన[గ్రోవి

свирепе́ть, рассвирепе́ть కోపఘూర్ణితమగు (*о животном*); కోపఘూర్ణితుడగు (*о человеке*)

свире́пость *ж* కోపఘూర్ణితత్వం, కోపాతిరేకం

свире́пствовать *несов.* 1. బీభత్సకాండ జరుపు 2. *перен.* స్వైరవిహారం (ప్రళయ తాండవం) చేయు

свире́пый 1. కోపఘూర్ణితమైన 2. (*очень сильный в своём проявлении*) భయంకరమైన, ప్రళయ ప్రభంజనం, విపరీత[మైన]; ~ моро́з విపరీతమైన చలి

свиса́ть *несов.* [కిందికి] వేలాడు

свист *м* ఈల

свиста́ть, свисте́ть *несов.* ఈల వేయు (*о человеке*) [కూత]కూయు (*о паровозе и т. п.*); ఈళ పెట్టు (*о ветре, пуле*)

сви́стнуть *сов.* ఈల వేయు

свисто́к *м* ఈల, విజిల్

сви́та *ж* పరివారం, పరిజనం

сви́тер *м* స్వెట్టర్, పులోవర్

свить *сов. см.* вить *и* свива́ть

сви́ться *сов. см.* свива́ться

свихну́ться *сов. разг.* 1. (*помешаться*) (కి) మతిపోవు 2. (*сбиться с правильного пути*) దారి తప్పిపోవు

свобо́д||а *ж в разн. знач.* స్వేచ్ఛ, స్వాతంత్ర్యం; ~а сло́ва, печа́ти, собра́ний వాక్, పత్రికా, సభా స్వేచ్ఛ [స్వాతంత్ర్యా]లు; гражда́нские ~ы పౌరస్వేచ్ఛలు; выпуска́ть на ~у విడిచిపెట్టు; предоставля́ть кому́-л. ~у вы́бора ఎంపికలో ఒకరికి స్వేచ్ఛనిచ్చు ◇ на ~е (*на досуге*) తీరిక ఉన్నప్పుడు

свобо́дно *нареч.* 1. నిర్నిబంధంగా, బలవంతం లేకుండా, స్వేచ్ఛగా 2. (*легко*) స్వేచ్ఛగా, ధారాళంగా; ~ говори́ть по-ру́сски రష్యన్ భాష ధారాళంగా మాట్లాడు; ~ чу́вствовать себя́ ఫ్రీగా (అరమరికలు లేకుండా) ఉండు 3. (*просторно*) వదులుగా, లూజుగా; сиде́ть ~ (*об одежде*) వదులుగా (లూజుగా) వుండు 4. *безл. в знач. сказ.*: в за́ле бы́ло ~ హాలులో చాలా ఖాళీలు (ఖాళీ సీట్లు) ఉన్నాయి

свобо́дн||ый 1. స్వేచ్ఛా[యుత]; ~ая торго́вля స్వేచ్ఛా[యుత] వ్యాపారం (వాణిజ్యం) 2. (*непринуждённый*) ఫ్రీ[గా వున్న] 3. (*незанятый*) ఖాళీ; ~ое вре́мя తీరిక; ~ые де́ньги ఖాళీ డబ్బు; ме́сто ~о? సీటు ఖాళీగా ఉందా?; телефо́н свобо́ден టెలిఫోన్ ఖాళీగా వుంది 4. (*не имеющий чего-л.*) లేని; ~ый от предрассу́дков దురభిమానాలు లేని; кни́га не ~а от недоста́тков పుస్తకంలో లోపాలు లేకపోలేదు 5. (*об одежде и т. п.*) వదులైన ◇ ~ая профе́ссия స్వేచ్ఛా (స్వతంత్ర) వృత్తి

свободолюби́вый స్వేచ్ఛా (స్వాతంత్ర్య) ప్రియుడైన

свободомы́слящий స్వతంత్ర యోచనాశీలుడైన

свод *м* 1. *архит.* ఆర్చి, కమాను 2. (*совокупность текстов и т.п.*) సంపుటి; ~ зако́нов చట్టాల సంపుటి, కోడ్ ఆఫ్ లాస్

своди́ть I, **свести́** (*вн.*) 1. (*вести вниз*) కిందికి తీసుకెళ్ళు; కిందికి సాయంపట్టు (*поддерживая*) 2. (*соединять*) తయారు చేయు; ~ что́-л. в табли́цу పట్టీగా తయారు చేయు 3. (*упрощая, доводить до чего-л. несложного*) (కి) కుదించు; ~ что́-л. к ми́нимуму దేన్నైనా కనీస స్థాయికి కుదించు; ~ разгово́р на что́-л. (к чему́-л.) సంభాషణను ఏ అంశం మీదకైనా (దేనిమీదకైనా) మళ్లించు 4. (*удалять*) తొలగించు 5. (*судорогой*): у него́ свело́ но́гу అతని కాలు బిగిసిపోయింది (పట్టేసింది); па́льцы свело́ от хо́лода చలివల్ల వేళ్లు బిగిసిపోయాయి ◇ ~ кого́-л. с ума́ ఒకరి[కి] మతిపోయేలా చేయు; ~ концы́ с конца́ми కష్టంమీద రోజులు వెళ్లమార్చు; ~ счёты с ке́м-л. ఒకరిమీద పగ తీర్చుకొను; ~ что́-л. на нет దేనినైనా నిర్వీర్యం (వమ్ము) చేయు; не ~ глаз с кого́-л. (чего́-л.) ఒకరిమీదనుంచి (దేనిమీదనుంచైనా) దృష్టి (చూపు) మరల్చకపోవు

своди́ть II *сов.* (*вн.*; *отвести и привести обратно*) తీసుకెళ్ళు; ~ кого́-л. в кино́ ఒకరిని సినిమాకు తీసుకెళ్ళు

своди́ться, свести́сь (к *дт.*) (కు) కుదించబడు; ~ к нулю́ నిర్వీర్యం (వమ్ము) చేయబడు

сво́дка *ж* రిపోర్టు, నివేదిక; ~ пого́ды వాతావరణ సూచన

сво́дник *м* తార్పుడుగాడు

сво́дный 1. సమీకృత, సమ్యక్; ~ отчёт సమ్యక్ నివేదిక; ~ орке́стр సమీకృత ఆర్కెస్ట్రా 2. (*о родстве*) మారు, సవతి; ~ брат మారు (సవతి) తల్లి (తండ్రి) కుమారుడు (కొడుకు)

своё *мест. с притяж. см.* свой 1

своево́льный మొండిపట్టుదల కలిగిన, హఠంగల

своевре́менно *нареч.* సకాలంగా, సమయోచితంగా

своевре́менный సకాల, సమయోచితమైన, సమయస్ఫూర్తితో కూడిన (తీసుకున్న)

своенра́вие *с* మొండితనం

своеобра́зие *с* విశిష్టత, ప్రత్యేకత, విలక్షణ స్వభావం

своеобра́зный 1. (*необычный, оригинальный*) విచిత్రమైన, విశిష్టమైన, ప్రత్యేకమైన 2. (*своего рода, как бы*) ఒక రకమైన (విధమైన), ఒక మాదిరి

свози́ть, свезти́ (*вн.*) *разг.* 1. (*в одно место*) [ఒకే చోటుకు] తీసుకువచ్చు 2. (*вниз*) [కిందికి] తీసుకువచ్చు 3. (*увозить*) తీసుకువెళ్లు

свои́ *мест. мн. см.* свой 1

сво́||й *мест. м притяж.*; своя́ *ж*, своё *с*, свои́ *мн.* 1. తన; తమ (*мн.*); жить ~и́м трудо́м సొంత కృషితో బతుకు; люби́ть ~ю́ Ро́дину తన మాతృదేశాన్ని ప్రేమించు; сде́лать что́-л. ~и́ми рука́ми దేనినైనా తన చేతులతో చేయు 2. (*личный, собственный*) స్వంత, సొంత; за ~й де́ньги సొంత డబ్బుతో; у меня́ есть ~й экземпля́р [кни́ги] నా సొంత కాపీ ఉంది 3. (*подходящий, свойственный чему-л.*): в ~ё вре́мя а) (*когда-то*) ఒకొక్కప్పుడు б) (*своевременно*) సకాలంలో, సరైన సమయంలో; всему́ ~ё вре́мя ప్రతిదానికీ దాని సమయం వుంటుంది 4.: ~и́ *в знач. сущ. мн.* (*родные*) చుట్టాలు, మావాళ్లు 5.: ~ё *в знач. сущ. с* (*напр. о мысли, деле*) брать ~ё తన ప్రభావాన్ని చూపించు; во́зраст берёт ~ё వయస్సు తన ప్రభావాన్ని చూపిస్తుంది; насто́ять на ~ём తన మాట నెగ్గించుకొను; сто́ять на ~ём తను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అను; ты опя́ть за ~ё? మళ్లీ అదే పని చేస్తున్నావ్! (*о делах*); మళ్లీ ఆ పాత పాటే పాడుతున్నావ్! (*о словах*) ◇ я сам не ~й (*от чего-л.*) (తో, మూలంగా) నేను కంగారు పడుతున్నాను (పడిపోతున్నాను); умере́ть ~е́й сме́ртью సహజ మరణం పాలగు, సహజమైన చావు చచ్చు

сво́йственн||ый స్వాభావికమైన; со ~ой ему́ и́скренностью అతనికి స్వాభావికమైన చిత్తశుద్ధితో; э́то ему́ ~о ఇది అతనికి స్వాభావికమైనది

сво́йство *с* స్వభావం, గుణం; లక్షణం (*положительное*); ధర్మం (*тж. хим., физ.*)

сво́ра *ж* 1. *собир.* (*охотничьи собаки*) [వేట కుక్కల] దండు 2. (*стая волков, собак*) తోడేళ్ల గుంపు 3. *перен.* ముఠా, గుంపు

свора́чивать, свороти́ть *разг.* (*вн.*) 1. (*сдвигать с места*) జరుపు 2. *перен.*: ~ го́ру మహత్కార్యాన్ని సాధించు 3. *см.* свёртывать 1, 2

свороти́ть *сов. см.* свора́чивать

своя́ *мест. ж см.* свой 1

своя́к *м* తోడల్లుడు

своя́ченица *ж* మరదలు (*младшая сестра жены*); వదిన (*старшая сестра жены*)

свыка́ться, свы́кнуться (с *тв.*) (కు) అలవాటుపడు; свы́кнуться с мы́слью, что... ... అన్న భావానికి అలవాటుపడు

свы́кнуться *сов. см.* свыка́ться

свысока́ *нареч.*: говори́ть с ке́м-л. ~ ఒకరితో మాట్లాడడం నామోషీ అన్నట్లు మాట్లాడు; смотре́ть на кого́-л. ~ ఒకరిని తక్కువగా చూచు

свы́ше 1. *нареч.* పై; де́лать что́-л. по прика́зу ~ దేనినైనా పై ఆదేశాల ప్రకారం చేయు 2. *предлог* (*рд.*) (కు) పైగా, పైచిలుకు, మించి; ~ ста челове́к వందమందికిపైగా; э́то ~ мои́х сил ఇది నా శక్తికి మించిన పని

свя́занн||ый: ~ая речь నత్తులతో మాట్లాడడం; ~ые движе́ния పట్టేసినట్లు ఉండే కదలికలు; быть ~ым обеща́нием వాగ్దానానికి (యిచ్చిన మాటకు) కట్టుబడి వుండు

связа́ть *сов. см.* свя́зывать *и* вяза́ть

связа́ться *сов. см.* свя́зываться

связи́ст *м воен.* సిగ్నలర్

свя́зка *ж* 1. కట్ట; ~ ключе́й తాళపు చెవుల గుత్తి; ~ книг పుస్తకాల కట్ట 2. *анат.* పాశం, కోప్యుల

связно́й *м* వార్తాహరుడు, మెస్సెంజర్

свя́зн||ый అనర్గళమైన; ~ая речь అనర్గళమైన వాక్ ప్రవాహం

связу́ющ||ий: ~ее веще́ство́ బైండింగ్ పదార్థం; ~ее звено́ అనుసంధానం, అనుసంధానపు లింకు

свя́зывать, связа́ть (*вн.*) 1. కట్టు; ~ что́-л. в у́зел మూట కట్టు 2. (*опутывать*) బంధించు, బంధించివేయు, కట్టు; ~ кого́-л. верёвкой ఒకరిని తాడుతో కట్టు (బంధించు) 3. *перен.*: ~ кого́-л. обеща́нием ఒకరిని వాగ్దాన బంధితుని చేయు 4. (*устанавливать сообщение*) (మధ్య) సంబంధాలు కల్పించు 5. (с *тв.*; *устанавливать связь*) (తో) సంబంధాలు పెట్టు (కల్పించు) ◇ ~ кого́-л. по рука́м и нога́м ఒకరి చేతులూ కాళ్లూ బంధించు; ~ себе́ ру-

ки తనను తనే (తానే) బంధించుకొను, తన చేతులకు తనే (తానే) సంకెళ్లు వేసుకొను

свя́зываться, связа́ться (с *тв.*) 1. (*устана́вливать связь*) సంబంధం పెట్టుకొను; ~ с ке́м-л. по телефо́ну ఒకరితో టెలిఫోన్‌లో మాట్లాడు 2. *разг.* (*входи́ть в отноше́ния*) (తో) సంబంధం పెట్టుకొను; лу́чше с ним не ~ వాడి మానాన వాణ్ణి వదిలేస్తే మంచిది, వాడి జోలికి పోకుండా ఉండడం మంచిది

связ||ь *ж* 1. సంబంధం; ~ь тео́рии и пра́ктики సిద్ధాంతానికీ ఆచరణకీ మధ్య వున్న సంబంధం 2. (*обще́ние*) సంబంధం, సాంగత్యం; дру́жеская ~ь స్నేహ (మైత్రీ) సంబంధాలు; держа́ть ~ь с ке́м-л. ఒకరితో సంబంధం పెట్టుకొని వుండు; устана́вливать ~и с ке́м-л. ఒకరితో సంబంధాలు పెట్టుకొను 3. (*любо́вная*) ప్రేమ సంబంధం 4.: ~и *мн.* (*знако́мые*) పరిచయాలు; испо́льзовать ~и పరిచయాలు ఉపయోగించుకొను 5. (*сре́дства обще́ния*) సంబంధాలు, కమ్యూనికేషన్; телефо́нная ~ь టెలిఫోన్ సంబంధాలు; ~ь с по́мощью иску́сственных спу́тников Земли́ కృత్రిమ ఉపగ్రహాలతో నెలకొల్పుకున్న సంబంధం (కమ్యూనికేషన్) 6.: министе́рство ~и కమ్యూనికేషన్(తంతి తపాలా, టెలిఫోను) మంత్రిత్వ శాఖ; отделе́ние ~и తంతి తపాలా ఆఫీసు ◇ в ~и́ с че́м-л. దేని సందర్భంగానైనా; పుణ్యమా అని (*вследствие*); в ~и́ с э́тим, в э́той ~и́ ఈ సందర్భంగా

свя́то *нареч.* పవిత్రంగా; ~ храни́ть па́мять о ко́м-л. ఒకరిని గురించి సంస్మృతులను పవిత్రంగా నిలుపుకొను

свят||о́й 1. పవిత్ర, పావనమైన; ~а́я любо́вь к Ро́дине మాతృదేశంపట్ల పవిత్ర ప్రేమ 2. (*исключи́тельный по значе́нию*) పవిత్ర[మైన], విధ్యుక్త; ~а́я обя́занность విధ్యుక్తధర్మం 3. *в знач. сущ. м* పావన (పుణ్య) పురుషుడు

свя́тость *ж* పవిత్రత, పావిత్ర్యం, పావనత్వం

святота́тство *с* అపచారం, అపవిత్రం చేయడం

святы́ня *ж* పవిత్ర వస్తువు; పుణ్య (పవిత్ర) స్థలం (*ме́сто*)

свяще́нник *м* మతగురువు, పురోహితుడు

свяще́нн||ый పవిత్ర; ~ая война́ ధర్మయుద్ధం

сгиб *м* మడత

сгиба́ть, согну́ть (*вн.*) 1. మడుచు, వంచు; ~ но́гу కాలు వంచు 2. *перен.* వంగు, కుంగదీయు; несча́стье не согну́ло его́ దురదృష్టం అతన్ని కుంగదీయలేదు

сгиба́ться, согну́ться వంగు; ~ под тя́жестью чего́-л. భారంకింద వంగు; согну́ться попола́м నడుం వంచు, బరువుకు [ఒకరి] నడుం వంగింది ◇ ~ в три поги́бели నడుం వంచు

сгла́дить(ся) *сов. см.* сгла́живать(ся)

сгла́живать, сгла́дить (*вн.*) 1. (*де́лать гла́дким*) నున్నగా (నునుపుగా) చేయు 2. (*смягча́ть, ослабля́ть*) సరిదిద్దు, సర్దుబాటు చేయు, సర్దివేయు; ~ противоре́чия వైరుధ్యాలను సరిదిద్దు (సర్దుబాటు చేయు)

сгла́живаться, сгла́диться 1. (*станови́ться гла́дким*) నున్నగా అగు 2. (*станови́ться незаме́тным, исчеза́ть*) పోవు

сгнить *сов. см.* гнить

сгнои́ть *сов. см.* гнои́ть

сгова́риваться, сговори́ться (с *тв.*) (తో) 1. ఏర్పాటు చేసుకొను; ~ с ке́м-л. о встре́че ఒకరితో సమావేశం ఏర్పాటు చేసుకొను 2. (*достига́ть взаи́много понима́ния*) అంగీకరానికి (అవగాహనకి) వచ్చు; с ним легко́ сговори́ться అతనితో అంగీకారానికి (అవగాహనకి) రావడం తేలిక

сго́вор *м* పరస్పర అంగీకారం; లాలూచీ (*та́йный*); быть в ~е с ке́м-л. ఒకరితో లాలూచీ పడి వుండు

сговори́ться *сов. см.* сгова́риваться

сгово́рчивый ఒప్పుకొనునట్టి, మన్నించే స్వభావంగల

сгоня́ть, согна́ть (*вн.*) 1. (నుంచి) తరిమివేయు, గెంటివేయు, గెంటు, తోసివేయు; согна́ть му́ху со стола́ టేబుల్‌మీదనుంచి ఈగను తోలివేయు 2. (*в одно́ ме́сто*) తోలు, చేరవేయు; ~ ста́до పశువుల మందను ఒక చోటుకు తోలు

сгора́ние *с* దహనం, దగ్ధమవడం; ~ то́плива ఇంధనపు దహనం (దగ్ధమవడం)

сгора́ть, сгоре́ть 1. దగ్ధమగు, తగులబడు; дом сгоре́л ఇల్లు దగ్ధమైంది (తగులబడి పోయింది) 2. *перен.* (от *рд.*) (తో) తహతహలాడు, కుతకుతలాడు; ~ от любопы́тства ఉత్సుకతతో తహతహలాడు; ~ со стыда́ సిగ్గుతో కుతకుతలాడు 3. (*высыха́ть — о расти́тельности*) ఎండిపోవు

сго́рбить(ся) *сов. см.* го́рбить(ся)

сго́рбленный వంగి పోయిన నడుంగల

сгоре́ть *сов. см.* сгора́ть *и* горе́ть 1

сгоряча́ *нареч.* క్షణికావేశంలో

сгребáть, сгрести́ (*вн.*) ఒక చోట పోగుచేయు (చేర్చు[కొను]); ~ лопáтой పారతో పోగుచేయు

сгрести́ *сов. см.* сгребáть

сгружáть, сгрузи́ть (*вн.*) దించు, అన్‌లోడ్ చేయు

сгрузи́ть *сов. см.* сгружáть

сгруппировáть(ся) *сов. см.* группировáть (-ся)

сгусти́ть(ся) *сов. см.* сгущáть(ся)

сгу́сток *м* **1.** గడ్డకట్టు; ~ кро́ви గడ్డకట్టిన రక్తం **2.** *перен.* పుట్ట; ~ противоре́чий వైరుధ్యాల పుట్ట

сгущáть, сгусти́ть (*вн.*) గట్టి (ఘనీభవింప) చేయు ◇ ~ крáски అతిశయోక్తి చేసి చెప్పు; ~ атмосфéру వాతావరణాన్ని ఉద్రిక్తపరచు

сгущáться, сгусти́ться చిక్కన అగు, చిక్కబడు; కమ్ము, కమ్మివేయు (*о тучах*)

сгущённ||ый: ~ое молоко́ కన్‌డెన్స్‌డ్ మిల్క్

сдавáть, сдать **1.** (*вн.*) అప్పగించు; ~ делá кому́-л. ఒకరికి ఛార్జి అప్పగించు; ~ что́-л. в эксплуатáцию దేనినైనా పనిలో పెట్టు; ~ хлеб госудáрству ప్రభుత్వానికి ధాన్యాన్ని అప్పగించు **2.** (*вн.*; *отдавать*; *помещать куда-л.*) ఉంచు, పెట్టు; తిరిగి ఇచ్చు (*возвращать*); ~ кни́гу в библиоте́ку పుస్తకాన్ని లైబ్రరీకి తిరిగి ఇచ్చు (ఇచ్చివేయు); ~ ору́жие ఆయుధాన్ని అప్పగించు; ~ пальто́ на ве́шалку కోటును క్లోక్ రూమ్‌లో పెట్టు (ఉంచు); сдать три рубля́ сдáчи మూడు రూబుళ్ల చిల్లర ఇచ్చు **3.** (*вн.*; *внаём*) అద్దెకు ఇచ్చు; కౌలుకు ఇచ్చు (*в аренду*) **4.** (*вн.*): ~ экзáмены పరీక్షకు కూర్చొను; сдать матемáтику గణితశాస్త్రంలో పరీక్ష ప్యాస్ అగు **5.** (*вн.*; *отдавать неприятелю*) అప్పగించివేయు; ~ гóрод పట్టణాన్ని అప్పగించివేయు **6.** *разг.* (*слабеть*) బలహీనపడు, నీరసపడు; వృద్ధాప్యం వచ్చు, ముసలాడు అగు (*стареть*); он си́льно сдал пóсле болéзни జబ్బు తరువాత అతను బాగా నీరసించిపోయాడు; глазá нáчали ~ చూపు క్షీణిస్తోంది (మందగిస్తోంది); он сдал за послéднее врéмя అతనికి ఈమధ్య బాగా వృద్ధాప్యం వచ్చింది ◇ ~ кáрты పేకముక్కలు పంచు; ~ кровь రక్తదానం చేయు

сдавáться, сдáться **1.** (కి) లొంగిపోవు; ~ в плен శత్రువుకు ఖైదీగా లొంగిపోవు **2.** (*отступать перед трудностями*) (కు) లోబడు, (వల్ల) కుంగు; ~ перед невзгóдами నష్టకష్టాలకు లోబడు, నష్ట కష్టాలవల్ల కుంగిపోవు **3.** (*уступать*) సమ్మతించు

сдави́ть *сов. см.* сдáвливать

сдáвленный (*о голосе, крике*) నులమబడిన

сдáвливать, сдави́ть (*вн.*) **1.** నొక్కు, నొక్కి వేయు; толпá сдави́ла егó గుంపు అతన్ని నొక్కేసింది **2.** (*стеснить горло, грудь*) ఊపిరి ఆడకుండా చేయు

сдáть(ся) *сов. см.* сдавáть(ся)

сдáч||а *ж* **1.** (*передача*) అప్పగింత, ఇచ్చివేయడం **2.** (*капитуляция*) లొంగిపోవడం, లోబడడం; ~а без бóя పోరాటం చేయకుండా లోబడడం **3.** (*деньги*) చిల్లర **4.** (*внаём*) అద్దెకు ఇవ్వడం; కౌలుకు ఇవ్వడం (*в аренду*) ◇ давáть ~и комý-л. *разг.* తిరిగి దెబ్బకొట్టు

сдвиг *м* **1.** (*перемещение*) మరొక స్థలానికి మార్చడం, జరపడం **2.** *перен.* మార్పు; социáльные ~и సాంఘిక మార్పులు

сдвигáть, сдви́нуть (*вн.*) **1.** జరుపు; ~ шля́пу на заты́лок టోపీని వెనక్కు జరుపు **2.** (*сближать*) దగ్గరగా పెట్టు (ఉంచు); ~ брóви కనుబొమలు చిట్లించు

сдвигáться, сдви́нуться **1.** జరపబడు; не сдви́нуться с мéста ఉన్న చోటునుంచి కదలకపోవు (జరగకపోవు) **2.** (*приближаться друг к другу*) దగ్గర[గా] పడు

сдви́нуть(ся) *сов. см.* сдвигáть(ся)

сдéлать(ся) *сов. см.* дéлать(ся)

сдéлк||а *ж* లావాదేవీ, బేరం; ఒప్పందం (*соглашение*); заключáть ~у లావాదేవీ (బేరం) కుదుర్చుకొను; торгóвая ~а వర్తక ఒప్పందం ◇ ~а с сóвестью అంతరాత్మతో రాజీ[పడడం]

сдéльно *нареч.*: рабóтать ~ పీస్‌రేటు [ప్రకారం] పనిచేయు

сдéльн||ый: ~ая оплáта కట్టుకూలి, పీస్‌రేటు వేతనం; ~ая рабóта పీస్‌రేటు పని

сдéльщик *м разг.* కట్టుకూలి పనివాడు, పీస్‌రేటు కార్మికుడు

сдéльщина *ж* పీస్‌రేటు పని

сдёргивать, сдёрнуть (*вн.*) లాగివేయు

сдéржанно *нареч.* సంయమనంతో, ఆత్మనిగ్రహంతో

сдéржанность *ж* సంయమనం, ఆత్మ నిగ్రహం

сдéржанн||ый **1.** (*владеющий собой*) ఆత్మనిగ్రహంగల **2.** (*подавляемый*) అణచుకున్న; ~ое волнéние అణచుకున్న ఆవేశం

сдержáть(ся) *сов. см.* сдéрживать(ся)

сдéрживать, сдержáть (*вн.*) **1.** అరికట్టు,

తొక్కిపట్టు, మందగింపజేయు, తట్టుకొని నిలబడు; ~ нáтиск протúвника శత్రువు దాడిని తట్టుకొని నిలబడు; ~ развúтие అభివృద్ధిని అరికట్టు (మందగింపజేయు); ~ толпý మూకని అదుపు చేయు 2. *перен.* (*затаивать*) అణుచుకొను; ~ гнев కోపం అణుచుకొను (అదుపులో పెట్టుకొను); ~ крик కేకను అణుచుకొను ◇ сдержáть слóво మాట నిలుపుకొను; не сдержáть обещáние మాట (వాగ్దానం) తప్పు

сдéрживаться, сдержáться తనను తాను అణుచుకొను (అదుపు చేసుకొను)

сдёрнуть *сов. см.* сдёргивать

сдирáть, содрáть (*вн.*) 1. ఒలుచు; ~ шкýру с медвéдя ఎలుగుబంటి చర్మం ఒలుచు 2. *разг.* (*срывать*) లాగివేయు; బట్టలు (దుస్తులు) లాగివేయు 3. *разг.* (*царапать кожу*) చర్మం గీసుకొను

сдóба *ж собир.* బన్నులు

сдóбн||ый: ~ая бýлка బన్

сдобровáть: емý не ~ అతనికి శాస్తి జరుగుతుంది

сдружú||ться *сов.* (с *тв.*) (తో) స్నేహం కుదుర్చుకొను; онú ~лись వాళ్ల మధ్య స్నేహం కుదిరింది, వాళ్లు స్నేహం కుదుర్చుకున్నారు

сдувáть, сдуть (*вн.*) ఊదు, ఊదివేయు, ఎగురగొట్టు; ~ пыль ధూళిని ఊదు; снег сдýло вéтром మంచు గాలిచేత ఎగురగొట్టబడింది

сдуть *сов. см.* сдувáть

сё *мест. указ.*: то да сё ఏదో ఒకటి; ни тó ни сё అదీ కాదు ఇదీ కాదు, మంచిదీ కాదు చెడ్డదీ కాదు

сеáнс *м* 1. ఆట, ప్రదర్శన; కూర్చోవడం (*у художника*); ~ одновремéнной игры́ [на 10 дóсках] [పది మందితో] ఒకే సారి ఆడిన ఆట 2. (*лечения и т.п.*) సారి

себé I *частица разг.*: он ~ идёт вперёд అతను మాత్రం ముందుకు వెళ్తూనే ఉన్నాడు; ничегó ~! [అతనికి] ఏం!; так ~! ఫరవా లేదు!

себé II *см.* себя́

себестóимост||ь *ж* అసలు (ఉత్పత్తి) ధర; по ~и అసలు ధరకి; снижéние ~и продýкции ఉత్పత్తి ధర తగ్గింపు

себя́ *мест.* తనను; తమను *мн.*; застáвить уважáть ~ తనను గౌరవపాత్రుని చేసుకొను; рассказывать всё про ~ తనను గురించి చెప్పుకొను; брать когó-л. с собóй ఒకరిని తనతో తీసుకెళ్లు; онá óчень довóльна собóй ఆమె తనపట్ల తాను సంతృప్తి పడుతుంది; пáртии достúгли мéжду собóй договорённости పార్టీలు తమలో తాము ఒప్పందం చేసుకున్నాయి ◇ от ~ [лúчно] తన తరఫున; мне бы́ло не по себé а) (*нездоровилось*) నాకు ఒంట్లో బాగా లేదు б) (*неудобно, неловко*) నాకు ఇబ్బందిగా వుంది; про ~ а) (*еле слышно*) మెల్లగా б) (*мысленно*) లోలోపల[నే]; дýмать про ~ తనలో అనుకొను; он у ~ [дóма] అతను లోపల (ఇంటిదగ్గర) వున్నాడు

себялюбúвый స్వార్థపరుడైన, ఆత్మాభిమాని

сев *м* నాట్లు (విత్తనాలు నాటే) కాలం

сéвер *м* ఉత్తరం; на ~ ఉత్తరాన; к ~у от (కు) ఉత్తరాన; с ~а на юг ఉత్తర దక్షిణాలుగా

сéверный ఉత్తర; ~ вéтер ఉత్తర గాలి; сáмый ~ ఉత్తరోత్తరా

сéверо-востóк *м* ఈశాన్యం

сéверо-востóчный ఈశాన్య

сéверо-зáпад *м* వాయవ్యం

сéверо-зáпадный వాయవ్య

севооборóт *м с.-х.* పైరు (పంట) మార్పు పద్ధతి

сегóдня *нареч.* 1. ఈరోజు, ఇవ్వాళ, ఈనాడు; ~ ýтром ఈ[రోజు] ఉదయం 2. *в знач. сущ. с нескл.* ఈవేళ, నేడు, ఈరోజు ◇ не ~-зáвтра *разг.* ఏ రోజైనా

сегóдняшн||ий ఈనాటి, ఇవ్వాళ్టి; с ~его дня ఇవాళ్టి (ఈనాటి)నుంచి ◇ жить ~им днём а) (*не отрываясь от настоящего*) కాలానికి వెనకబడకుండా ఉండు б) (*не думая о будущем*) రేపటి సంగతి ఆలోచించకుండా జీవించు (బతుకు)

седéть, поседéть జుట్టు ముగ్గుబుట్ట అగు, జుట్టు నెరియు (నెరిసిపోవు), తల పండిపోవు

сединá *ж* నెరిసిన జుట్టు

седлáть, оседлáть (*вн.*) జీను వేయు; ~ лóшадь గుర్రానికి జీను వేయు (తగిలించు), గుర్రంమీద జీను వేయు

сед||óй నెరిసిన (*о волосах*); నెరిసిన జుట్టుగల, తల ముగ్గు బుట్టలా[గ] వున్న (*о человеке*) ◇ ~áя старинá అతి ప్రాచీన కాలం

седóк *м* 1. (*всадник*) రౌతు 2. (*в экипаже*) పాసెంజరు

седьмóй *числ.* ఏడవ

сезóн *м* ఋతువు; సీజను (*время созревания чего-л.*); ~ дождéй వర్షఋతువు; быть одéтым не по ~у ఋతువుకు తగినవికాని దుస్తులు ధరించు

сезо́нны||й తరుణానికి సంబంధించిన, ఋతుసంబంధమైన; ~й биле́т సీజన్ టిక్కెట్టు; ~й рабо́чий ఆయా తరుణాల్లో పనిచేసే కార్మికుడు; ~е рабо́ты ఆయా తరుణాల్లో జరిగే పనులు

сей *мест. указ.*: сию́ мину́ту ఇప్పుడే; на ~ раз ఈ సారి; по ~ день, по сию́ по́ру ఈ నాటి వరకు; до сего́ вре́мени, до ~ поры́ ఇప్పటి వరకు; до сих по́р а) (*о времени*) ఇప్పటివరకు, ఇంతవరకు б) (*о месте*) అంతవరకు, ఇంతదాకా; 3-го ию́ня сего́ го́да *офиц.* ఈ యేడాది జూన్ 3వ తేదీన

се́йнер *м* సైనర్, చేపల్ని పట్టే ఓడ

сейсми́ческий భూకంప[న]

сейсмо́граф *м* సిస్మోగ్రాఫ్, భూకంప గ్రాహకం

сейсмоло́гия *ж* భూ[ప్ర]కంపన శాస్త్రం

сейф *м* ఇనప పెట్టె, ఐరన్ సేఫ్

сейча́с *нареч.* 1. ప్రస్తుతం, ఇప్పుడు; где он ~ живёт? ఇప్పుడు (ప్రస్తుతం) ఎక్కడ ఉన్నాడు (నివసిస్తున్నాడు)? 2. *разг.* (*только что, недавно*) ఇప్పుడే; я то́лько ~ поéл నేను ఇప్పుడే భోంచేశాను 3. (*скоро*) ఇప్పుడే (ఒక నిమిషంలో); я ~ приду́ నేను ఇప్పుడే (ఒక నిమిషంలో) వస్తాను 4. (*немедленно*) వెను వెంటనే, తక్షణం

секре́т *м* రహస్యం; вы́дать ~ రహస్యాన్ని బయట పెట్టు, రహస్యం నోరు జారు; говори́ть по ~у రహస్యంగా చెప్పు; держа́ть что́-л. в ~е దేనినైనా రహస్యంగా ఉంచు; ни для кого́ не ~, что... ...అని అందరికీ తెలిసిన విషయం

секретариа́т *м* 1. (*отдел*) సెక్రటేరియట్ 2. (*сотрудники*) సెక్రటేరియట్ సిబ్బంది 3. (*для ведения протоколов*) కార్యదర్శివర్గం

секрета́рша *ж разг.* [ప్రైవేట్] సెక్రటరీ

секрета́рь *м* కార్యదర్శి; ~ райко́ма డిస్ట్రిక్ట్ పార్టీ కమిటీ కార్యదర్శి; ~ собра́ния సభా కార్యదర్శి; ли́чный ~ ప్రైవేట్ సెక్రటరీ, ఆంతరంగిక కార్యదర్శి

секрете́р *м* ఫోల్డింగ్ రాత బల్ల

секре́тничать *несов. разг.* 1. (*держать в секрете*) ప్రతి విషయాన్నీ రహస్యంగా వుంచు 2. (*шептаться*) [ఒకరితో ఒకరు] గుసగుసలాడు, పరస్పరం చెవులు కొరుక్కొను

секре́тно *нареч.* రహస్యంగా; రహస్యం (*гриф на документе*)

секре́тн||ый రహస్య[మైన]; ~ый докуме́нт రహస్య పత్రం; ~ая слу́жба గూఢచారి శాఖ

секс *м* సెక్స్

сексуа́льный సెక్సువల్, లైంగిక

се́кта *ж* శాఖ

секта́нт *м* ఒంటెత్తువాది

секта́нтский ఒంటెత్తువాద

секта́нтство *с* ఒంటెత్తువాదం, ఒంటెత్తు పోకడ

се́ктор *м* 1. *мат.* [వృత్త] ఖండం 2. (*участок*) రంగం, రేంజి; ~ обстре́ла [ఫిరంగి] కాల్పుల రంగం 3. (*отдел учреждения*) విభాగం 4. (*отрасль*) రంగం; промы́шленный ~ పారిశ్రామిక రంగం; госуда́рственный ~ наро́дного хозя́йства ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ రంగం

секу́нд||а *ж* సెకండు ◇ ~а в ~у а) (*точно в срок*) కచ్చితమైన టైమ్‌కి б) (*одновременно*) ఒకే క్షణంలో; на ~у ఒక నిమిషం; в одну́ ~у కనురెప్పపాటులో, ఒక క్షణంలో

секу́ндн||ый సెకండు; ~ая стре́лка సెకండ్ల ముల్లు

секундоме́р *м* స్టాప్‌వాచ్

се́кци||я *ж* 1. కమిటీ, సెక్షన్, విభాగం; ~я бо́кса బాక్సింగ్ సెక్షన్; ~я гото́вого пла́тья రెడీమేడ్ దుస్తుల విభాగం (సెక్షన్) 2. (*одна из частей*) విభాగం; ~и жило́го до́ма ఇంటి విభాగాలు

селёдка *ж разг. см.* сельдь

селезёнка *ж анат.* ప్లీహం, స్ప్లీన్

се́лезень *м* మగబాతు

селекционе́р *м* కొత్త వృక్షజాతుల తయారీదారు (*растений*); కొత్త జంతుజాతుల తయారీదారు (*животных*)

селе́кция *ж* కొత్త [వృక్ష, జంతు] జాతుల తయారీ

селе́ние *с* నివాసస్థానం, జనావాసం; ఊరు (*село, деревня*)

сели́тра *ж хим.* సురేకారం

сели́ться *несов.* బస ఏర్పాటు చేసుకొను, స్థిర నివాసం ఏర్పరచుకొను

сел||о́ *с* ఊరు, పల్లె, గ్రామం; на ~е́ గ్రామసీమలో, పల్లెపట్టులో ◇ ни к ~у́ ни к го́роду అప్రస్తుతంగా

сельд||ь *ж* హెర్రింగ్ ◇ как ~и в бо́чке *разг.* ≅ ఇసుక వేస్తే కిందకు రాలనట్లు

се́льск||ий గ్రామీణ, గ్రామ, పల్లె; ~ий сове́т గ్రామ కౌన్సిల్; ~ая ме́стность గ్రామసీమ ◇ ~ое хозя́йство వ్యవసాయం

сельскохозя́йственны||й వ్యవసాయ, వ్యావసాయిక; ~е культу́ры పైరులు

сельсове́т *м* (се́льский сове́т) గ్రామ కౌన్సిల్

сема́нтика *ж лингв.* 1. (*значение слова*) అర్థం 2. (*наука*) శబ్దార్థశాస్త్రం

семафо́р *м* [ట్రాఫిక్] సిగ్నల్; железнодоро́жный ~ రైల్వే సిగ్నల్

сёмга *ж* సాల్మన్ [చేప]

семе́йн||ый 1. కుటుంబ; я ~ый నేను కుటుంబీకుణ్ణి; ~ый челове́к సంసారి, కుటుంబీకుడు 2. (*относящийся к семье*) కుటుంబ, కౌటుంబిక; ~ая жизнь కుటుంబ జీవితం, సంసారం; ва́ше ~ое положе́ние? వివాహితుడా కాదా? (*о мужчине*); వివాహితురాలా కాదా? (*о женщине*); по ~ым обстоя́тельствам కుటుంబ (గృహ) కారణాల మూలంగా

семе́йственность *ж* ఆశ్రిత (బంధు) పక్షపాతం

семе́йство *с* కుటుంబం, సంసారం

семени́ть *несов. разг.* చిన్న చిన్న అడుగులు వేయు

семенно́й విత్తనాల; ~ фонд విత్తనాల నిల్వ

семёрка *ж* 1. (*цифра*) ఏడు 2. *карт.* ఏడు

се́меро *числ.* ఏడుగురు; нас ~ మేము ఏడుగురం

семе́стр *м* సెమెస్టర్, టర్మ్

се́мечк||о *с* 1. విత్తు, విత్తనం, గింజ 2.: ~и *мн.* (*семена подсолнечника*) పొద్దు తిరుగుడు గింజలు

семидесятиле́тие *с* 1. (*период*) డెబ్బై సంవత్సరాలు 2. (*годовщина*) డెబ్బైయవ వార్షికోత్సవం; డెబ్బైయవ వర్ధంతి (*со дня смерти*)

семидесятиле́тний (*о сроке*) డెబ్బై సంవత్సరాల 2. (*о возрасте*) డెబ్బై ఏళ్ల వయస్సు [గల]

семидеся́тый *числ.* డెబ్బైయవ

семикра́тный ఏడంతలు, ఏడు రెట్లు

семиле́тний 1. (*о сроке*) ఏడు సంవత్సరాల, ఏడేళ్ల 2. (*о возрасте*) ఏడేళ్ల (సంవత్సరాల) వయస్సు [గల]

семина́р *м* సెమినార్, చర్చాగోష్ఠి

семисо́тый *числ.* ఏడువందలవ

семи́тски||й సెమిటిక్; ~е языки́ సెమిటిక్ భాషలు

семиуго́льник *м* సప్తభుజక్షేత్రం

семна́дцатый *числ.* పదిహేడవ

семна́дцать *числ.* పదిహేడు

семь *числ.* ఏడు, సప్త; се́мью ~ ఏడేళ్లు

се́мьдесят *числ.* డెబ్బై

семьсо́т *числ.* ఏడు వందలు

семь||я́ *ж* కుటుంబం, సంసారం; больша́я ~я́ గంపెడు సంసారం, పెద్ద కుటుంబం ◇ в ~е́ не без уро́да *посл.* ప్రతి మందలోనూ ఓ దొంగ గొర్రె వుంటుంది

семьяни́н *м* సంసారి, కుటుంబీకుడు; хоро́ший ~ మంచి సంసారి

се́мя *с* 1. *физиол.*, *биол.* రేతస్సు 2. *перен.* (*источник чего-л.*) విత్తు, బీజం; семена́ раздо́ра కలహ బీజాలు

сена́т *м* సెనేట్

сена́тор *м* సెనేటర్

се́ни *мн.* ముంగిలి

се́но *с* కోసి ఎండవేసిన గడ్డి, ఎండుగడ్డి

сенова́л *м* ఎండుగడ్డి పాక (షెడ్డు, అటక)

сеноко́с *м* 1. గడ్డిని కోయడం 2. (*время косьбы*) గడ్డి[ని] కోసే కాలం 3. (*место косьбы*) పచ్చిక బీడు

сенокоси́лка *ж* గడ్డి కోసే యంత్రం

сеноубо́рка *ж* గడ్డి కోత

сенсацио́нн||ый సంచలనాత్మక; ~ая но́вость సంచలనాత్మక వార్త

сенса́ци||я *ж* సంచలనం; вызыва́ть ~ю సంచలనం కలిగించు

сентимента́льность *ж* భావావేశ స్వభావం (తత్వం)

сентимента́льный భావావేశపూరిత

сентя́брь *м* సెప్టెంబరు

сентя́брьский సెప్టెంబరు

сень *ж*: под ~ю дере́вьев చెట్ల నీడలో; под ~ю зако́на చట్టం రక్షణకింద

сепарати́зм *м полит.* వేర్పాటువాదం

сепарати́ст *м полит.* వేర్పాటువాది

сепара́тный *полит.* వేరే, విడి; ~ догово́р వేరే (విడి) సంధి

сепара́тор *м с.-х.*, *тех.* సెపరేటర్

се́ра *ж* 1. *хим.* సల్ఫర్, గంధకం 2. (*в ушах*) గులిమి, కర్ణమలం

серва́нт *м* [గ్లాసు తలుపుల] బీరువా

серви́з *м* సెట్టు; столо́вый ~ డిన్నర్ సెట్టు; ча́йный ~ టీ సెట్టు

сервирова́ть *несов. и сов.* (*вн.*) [భోజనం బల్ల] అమర్చు; ~ стол భోజనం బల్ల అమర్చు

сервиро́вка *ж* 1. (*действие*) [భోజనం బల్ల] అమర్చడం 2. (*убранство*) [భోజనం బల్ల] అమరిక

серде́чно *нареч.* ఆప్యాయంగా, హృదయపూర్వకంగా, హార్దికంగా

серде́чн||ый 1. హృద్, గుండె; ~ая боле́знь

హృద్రోగం, గుండె జబ్బు; ~ое сре́дство హృద్రోగ ఔషధం **2.** (*добрый, отзывчивый*) ఆప్యాయమైన, హార్దిక; హృదయపూర్వక[మైన] (*доброжелательный*); ~ приём హృదయపూర్వకమైన స్వాగతం **3.** (*любовный*) ప్రేమ; ~ые дела́ ప్రేమ వ్యవహారాలు

серди́то *нареч.* కోపంగా; ~ отвеча́ть కోపంగా జవాబు చెప్పు

серди́т||ый కోప, కుపిత; ~ый го́лос కోప (కుపిత) స్వరం; ~ый челове́к కోపిష్ఠి; ~ое лицо́ చిరచిరలాడే ముఖం

серди́ть, рассерди́ть (*вн.*) (కి) కోపం తెప్పించు

серди́||ться, рассерди́ться (на *вн.*) (పై, మీద) కోపపడు, కోపగించు; не ~сь на меня́! నామీద కోప పడకు!

се́рдц||е *с* గుండె[కాయ], హృదయం ◇ Москва́ — ~е Росси́и మాస్కో రష్యాకి నడిబొడ్డు; ~е смягчи́лось హృదయం మెత్తబడింది; в ~áх కోపా తిరేకంలో; всем ~ем హృదయపూర్వకంగా; от всего́ ~а హృదయపూర్వకంగా; от чи́стого ~а మన స్ఫూర్తిగా, మనఃపూర్తిగా; с лёгким ~ем తేలిక హృద యంతో; с тяжёлым ~ем భారమైన హృదయంతో; у него́ до́брое ~е అతను సహృదయుడు; у него́ нет ~а అతనికి హృదయం లేదు; положа́ ру́ку на́ ~е నిర్మొహమాటంగా; принима́ть бли́зко к ~у హృదయానికి (మనస్సుకు) పట్టించుకొను; приходи́ться по́ сердцу кому́-л. ఒకరు అంటే ఒకరికి ఇష్టం; разби́ть чьё-л. ~е ఒకరి హృదయాన్ని (మన స్సును) వికలం (భగ్నం) చేయు; челове́к большо́го ~а విశాల హృదయుడు

сердцебие́ние *с* గుండె దడ

сердцеви́на *ж* **1.** (*ствола или корня растения*) దవ్వ, బెండు **2.** (*плода*) మధ్య ఈనె (భాగం) (*яблока*); గింజ (*ореха*) **3.** (*середина*) నడిమి [భాగం], నడిబొడ్డు **4.** *перен.* (*сущность*) నిగ్గు

серебри́стый వెండిలా మెరిసే

серебри́ть, посеребри́ть (*вн.*) (కి) వెండి పూత పెట్టు

